Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

# ఆంధ్రమునిత్రయ తత్త్వదర్శనము

ద్వితీయార్థము

DONATION

భాషాప్రవీణ

Dr. చిట్టావూరి శివరామకృష్ణ శర్మ. M.A. PhD

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Samaj Foundation Chenn

ఆంధ్రమునిత్రయతత్త్వదర్శనము 2

Domain. Gurukul Kangri Col

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

D-7484

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

DONATION

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

# ఆంధ్రమున నిత్రయ తత్త్వ దర్శనము

(ద్వితీయార్ధము)

पुस्तकालय
गुरुकुल कांगड़ी विश्वविद्यालय

నాగార్జున విశ్వవిద్యాలయము డాక్టరేట్ పట్టమునకు
ఆమోదించిన సిద్ధాంత గ్రంథము

07484
DONATION

తెలుగు విశ్వవిద్యాలయం ఆర్థిక సహాయముతో ముద్రితం

భాషాప్రవీణ
Dr. చిఱ్ఱావూరి శివరామకృష్ణశర్మ
ఆంధ్రోపన్యాసకుడు
C. B. R. Govt. Oriental College
ఏలూరు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రమోద - మధుమాసము - 1990

ప్రథమ ముద్రణము

సర్వస్వామ్యములు ప్రకాశకులవి

వెల : రు. 45-00

07484

ప్రతులకు :

శ్రీమతి Ch. కృష్ణవేణి,

C/o Dr. Ch శివరామకృష్ణశర్మ

4-5-3 అగ్రహారం,

ఏలూరు - 534001

ముద్రణ :

'ము ము క్షు వు'

పవరుపేట, ఏలూరు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

# విషయానుక్రమణిక

## ద్వితీయార్ధము


| | పుట |
|---|---|
| 1. ద్వితీయముని తత్త్వదర్శనము | 1 |
| అహోబలపతి తానే వికృతి వివేక కర్తనని సూచించెనా ? | 2 |
| అథర్వణుని భావముతో విభేదించిన యహోబలపతి | 10 |
| అహోబలపతి యథర్వణమత ఖండనము | 14 |
| కొన్ని ఆంతరంగిక ప్రమాణములు | 20 |
| 2. అహోబలపతికి బూర్వమే కారికావళి వ్యాఖ్య | 33 |
| ఆ టీక స్వరూపమేది ? | 36 |
| నృసింహుడు 'విరళాన్' ఇత్యాది శ్లోకమును వ్యాఖ్యానించెనా ? | 40 |
| 3. కారికావళి కాలము | 43 |
| వీరిరువురు భిన్నులే | 44 |
| ఇతని కాలము | 45 |
| కారికావళి కంటె ఆంధ్ర కౌముది ప్రాచీనము | 57 |
| ఆంధ్ర కౌముదీ శేషము | 61 |
| అప్పకవీయము కంటె నథర్వణ కారికావళి ప్రాచీనమా ? | 66 |
| 4. అథర్వణ కారికలు కూట సృష్టియా ? | 71 |
| ఇవన్నియు ననువాదములేనా ? | 73 |
| ఇవి యనువాదము లెట్లగును ? | 111 |
| అథర్వణుడు కవి సంజీవని మతము ననుసరించుట | 136 |
| పొసగని వ్రాతలు | 141 |
| ఏది మూలమేది యనువాదము ? | 148 |
| ఇవి యనుహాదములేనా ? | 152 |


CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri




పుట

కేవలాను వాదములన రాదు. 160

5. ఆంధ్రవైయాకరణుల పూర్వానుసరణము 163

6. మంచెళ్ళ వాసుదేవకవి కాలము 168

వాసుదేవకవి పొరపడెనా ? 179

ఈ వృత్తి వాసుదేవునిది కాదా ? 181

7. ద్వితింత్రిణి సీతారామకవి అథర్వణ కారికావళికి చేసినదేమి ? 184

8. కారికావళీ విశేషములు

అథర్వణ కారికావళి చింతామణికే శేష గ్రంథమా ? 188

ఆధార పరిశీలనము 196

అథర్వణ కారికావళి సమగ్రముగా లభించెనా ? 207

అథర్వణకారికావళి దురవగాహముగా నుండుటకు కారణము 213

అహోబలపతి కారికలు 217

కల్పిత వికృతి వివేక కారికలు 222

ఉప విభక్తులు నాప విభక్తికము పర్యాయములా ? 223

కఱకంఠుడు గ్రామ్యమా ? 228

కేలు నిత్యైకవచనమని రామన చెప్పెనా ? 236

ఇరులు నిత్యబహువచనమని రామన చెప్పెనా ? 238

మృదు భాషణీయ రూపము 241

సూరకవిపై సంస్కృతమున వ్రాయబడిన ఆంధ్రవ్యాకరణముల ప్రభావము 246

9. తృతీయ మునిత్త్వాదర్శనము 250

ఇతని పేరేమి ? 256

అహోబలపతి ఔద్ధత్యము కలవాడా ? 259

శుద్ధాంధ్ర వాగ్గుంభితా 264

అహోబలపతికి తెలుగు కృతులన్న చిన్నచూపా ? 269

10. కవిశిరోభూషణము సంస్కృతములో నేల రచింపబడెను ? 271

అహోబలపతి సకల శాస్త్ర పండితుడా ? 274


CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



పుట

అహోబలపతి వ్యాఖ్యాపద్ధతికి పునాదులు బాలసరస్వతి వేసినవి 282

బాలసరస్వతి నహోబలపతి పూర్తిగా అనుసరించెనా ? 283

చెందుర్తి ప్రతికారికలు కొన్ని కవిశిరోభూషణములో నేల లేవు ? 286

అహోబలపతి చింతామణి సూత్రములను కొన్నింటినే గ్రహించెను 299

అహోబలపతి రామన లక్షణము నేల దూషించెను ? 302

11. అహోబలపతి ప్రమాదాభాసములు 307

12. ఇది సరి కాదా ? 311

13. అహోబలపతి సవరించిన యప పాఠములా ? 313

14. ఈ సమన్వయము సరికాదా ? 316

ఇవి అసంగతములా ? 319

15. ద్రుత సంశ్లేష స్వత్వములు 323

16. కవిశిరో భూషణ విశేషములు

షష్ఠీ భవే ద్వితీయా తుల్యా 327

బాలరంగనిమెన్ 328

సంస్కృత వర్ణములలో ఞా కారము కలదా ? 330

17. సింహావలోకనము 335

18. అనుబంధము - అ : కేతన మల్లెను నిషేధించెనా ? 347

19. అనుబంధము - ఆ : ద్రుతము పూర్వాచ్చు నంటియుండుట సంశ్లేష మగునా ? 349

20. అనుబంధము - ఇ : చింతామణి స్పృశింపని ఆంధ్రభాషా భూషణ లక్షణములు 353

21. ఉపయుక్త గ్రంథాలు 355

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"Forwarded free of cost, and with the Compliments of the department of Education, Government of India, New Delhi."

"Forwarded free of cost, and with the Compliments of the department of Education, Government of India, New Delhi."

# ఆంధ్రమునిత్రయ తత్త్వదర్శనము

## తృతీయ విభాగము

## ద్వితీయ మునితత్త్వ దర్శనము

ఆంధ్రమునిత్రయమున రెండవ వాడథర్వణుడు. వికృత వివేక మీ శవి గ్రంథముగా ప్రసిద్ధి నందినది. ఆంధ్ర వ్యాకరణములలో నధికముగా దెలుగు పదములను వ్యాకరించిన ప్రాచీన గ్రంథమిది. దీని నథర్వణుడు రచించెనని పూర్వులు తలంచిరి.[1] వికృతి వివేకమునకు గల అథర్వణ కారికావళి యను పర్యాయ నామ మీయంశ మును బలపఱచును. కొందరహోబల పండితుడీ వికృత వివేకమును రచించి, దానికి ప్రామాణ్యమును గల్పించుటకై యథర్వణుని పేరిడెనని తలంచిరి.[2] ఈ విషయము నీతడే సూచించెనని వారు చెప్పుచున్నారు. అందలి నిగ్గును దేల్చుకొనవలెను.

1. కూచిమంచి తిమ్మకవి సార్వభౌముడు, సర్వ లక్షణసారసంగ్రహము ఏలూరు: మంజువాణీ ప్రెస్, (1927), 2-23 ప.
2. సం. ప్ర. వ్యాకరణాలు 397 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



## అహోబలపతి తానే వికృతి వివేక కర్తనని సూచించెనా ?

అకుటిల కీర్తి నిర్మలత నంచితు డౌబళ పండితుండు వే
శోకఁడగు శబ్దశాసనుఁ డహో ! యని మన్నన నేఁడు సేయగాఁ
బ్రకటము సాహసంబు కవిరాజులకెల్ల నదెట్టు లన్నఁ దా
వికృతికి మూలమై యతడు విశ్రుత వక్ర సమాఖ్యఁ గాంచడే. [1]

ఈ పద్యమున 'వికృతికిమూలమై' యని యుండుటచే నితడు తాను వికృతి వివేకమును వ్రాసితినని సూచించినట్లు కొందరు వ్యాఖ్యానించినారు. [2]

పూర్వము వ్యాకరణములను వ్రాసిన వారిని భాషా (వ్యాప్తి) హేతువులుగా ప్రశంసించుట కలదు. అహోబలపతియు నన్నయాథర్వణులను 'వికృతికి కారణముల'ని ప్రశంసించినాడు. [3] కావుననే ఆంధ్రశబ్ద చింతామణికి గొప్ప వ్యాఖ్యానమును వ్రాసినందువలన నహోబలపతి వికృతికి మూలముగా పేర్కొనబడెను. దీనినిబట్టి అహోబలపతి వికృతి వివేక కర్తయని చెప్పుటకు వీలులేదు.

ఇంతకు ఈపద్య మితనిదిగాదు. వేరొక విమర్శకుడు శ్లేష చమత్కృతితో నహోబలపతికి బిరుదము నిచ్చుట నాక్షేపించు పద్యమిది. ఆ విషయమును గ్రహించుట కచటి సందర్భమును గమనింపలెను.

అహోబలపతి గ్రంథాంతమున సంస్కృతాంధ్రములలో మంగళము పాడినాడు. అటు తరువాత కొన్ని పద్యములున్నవి. పై పద్యమున 'వేశోక శబ్దశాసనుడు' అనుమాట 'అభినవ నన్నయభట్టు'

---

1. కవిశిరో. గ్రంథాంత. ౯ ప.
2. సం. ప్ర. వ్యాకరణాలు 354 పు.
3. కవిశిరో. కృత్యాది. ౩౮ శ్లో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అను నహోబలపతి బిరుదును చెప్పుచున్నది. 'మన్నన నేడు నీయుగా' అను వాక్య మిదియొక సమ్మాన సన్నివేశమని సూచించును.

కవి శిరోభూషణ కృత్యాదిలో విద్వజ్జన ప్రశంస చేయు శ్లోకములున్నవి. అందు పండితులకు ధర్మపుత్రుడయిన తనయందు వారి కధిక కరుణ ఉండుననియు, వారి అనుగ్రహము వలన దోషములు గూడ గుణములగుననియు, తాను వారి పాదరేణువు ననియు చెప్పెను. పండితానుగ్రహము గల తన గ్రంథమునకు దుష్ట శంకా పిశాచి సోకదనెను.[1] కృత్యాదిలో సుకవులను ప్రశంసించు రీతి గలదుగాని తన అల్పత్వము నింతగా జెప్పుకొను పద్ధతి లేదు.

దీనిచే చింతామణి వ్యాఖ్యాన సందర్భమున వలసిన వివిధ శాస్త్ర విషయములను పండితుల వలన గ్రహించి, వారిని గౌరవించెడి వాడని తోచుచున్నది. ఇతడు సకలశాస్త్ర పండితుడైన యెడల, ఇతర పండితుల సహాయ మవసరము లేనివాడైన యెడల నింత వినయమును జూపనక్కరలేదు. కవి శిరోభూషణ గద్యలో 'నిరంతరారాధిత సంఖ్యావన్మణినా' అను దళమున్నది.[2] దీనిచే నహోబలపతి నిరంతరము పండితుల నారాధించెడివాడని తెలియును. 'నిరంతరారాధిత విచక్షణ శశాంక' అను సమాసము కాళిందీ కన్యా పరిణయ గద్యలో నున్నది.[3] ఇదికూడ పై భావమునే తెలుపును.

ఇతడు సంపన్నుడు కావచ్చును. తన కృతులను రెండింటిని శ్రీరామచంద్రుని కంకిత మొనరించినాడు. ఇట్టివాడు పండితుల

---

1. కవిశిరో. కృత్యాది. శ్లో. 57 నుండి 61 వరకు.
2. కవిశిరో. అజన్త పరిచ్ఛేదము చివర.
3. శ్రీ జయంతి రామయ్య పంతులు. 'అహోబలపతి' ఆం. సా. ప. పత్రిక. సంపు. 15, సంచిక 2, 70 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



నాదరించుట సంభవమే. పూర్వకాలమున సంపన్న పండితులు విద్యార్థులకు భోజనము పెట్టి చదువు చెప్పెడివారు. ఇతడుగూడ నట్లు చేసెనేమో !

కవిశిరోభూషణము వంటి గొప్ప వ్యాఖ్యను వ్రాసిన పిదప నితని పండిత మిత్రులును శిష్యులును సమ్మానసభ నేర్పాటు చేసి యుందురు. అప్పటి కహోబలపతి కాళిందీ కన్యా పరిణయమును వ్రాయలేదు. కవిగా లబ్ధప్రతిష్ఠుడు కాలేదు.

అతని గురువు మాధవ సోమయాజి షడ్దర్శనీపారగుడు. అతని యనుగ్రహము వలన నహోబలపతి కన్ని దర్శనముల సంప్రదాయములును కొంతవరకు తెలిసినవి. కాని యేదర్శనము నాతడుసమగ్రముగా చదువలేదు. ఇట్టివాని సమ్మాన విషయమున నాయా దర్శనములలో నిష్ణాతులయినవారి కాదరముండదు. మంచి కవులకుగూడ కేవల పండితులపై పెద్దగా నాదరభావముండదు. కావున నీ అహోబలపతి సమ్మాన సభకు కొందరు దూరము నుండియే తొలగియుందురు.

అహోబలపతి చేసిన విద్యాపరిశ్రమ అనన్య సామాన్యమయినది. అతడష్టభాషా పాండిత్యమును గడించినాడు.[1] అనేక శాస్త్ర సంప్రదాయముల నెఱిగినవాడు. సంస్కృతాంధ్రములలో నందముగా గవిత చెప్పగలవాడు. మంత్రశాస్త్ర రహస్యముల నెఱిగినవాడు. నవదుర్గా మహావిద్య నుపాసించుచున్నవాడు.[2] శ్రీరామచంద్రుని ఇలవేల్పుగా నారాధించుచున్నవాడు. ఇంతకృషి నొక వ్యక్తి చేయుట అరుదు. ఇట్టి తనకు సమ్మానము చేయుట కొందరకు కిట్టుటలేదను విషయమతనికి బాధ, కోపము తెప్పించినది. అట్టివారిలో తనచేత సమ్మానము నందినపుడు పొగిడినవారు గూడ నుండియుందురు.

1. కవిశిరో. కృత్యాది. 79 శ్లో.
2. అందే 84 శ్లో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఆ కుటిల వర్తనులను సభలో శ్లేష చమత్కారముతో నిట్లు తెగడి నాడు. "కవి శిరోభూషణంబన్నఁ గడు భయమున జిహ్మగులు గొందు లీగుట చిత్రమేమి ? కవిశిరో భూషణంబన్నఁ గడు భయమున జిహ్మగులు గొందు లీగుట సిద్ధమరయ" [1] (కవి=విషవైద్యుడు, కవిత్వమును వ్రాయువాడు. జిహ్మగులు = పాములు, కుటిలులు).

విషవైద్యుని యొద్ద గల విషహారమగు మణినిజూచి, పాములు భయముతో కన్నములో దూరి అదృశ్యమయినట్లు కొందరు కుటిల వర్తనులు 'కవిశిరోభూషణ ప్రశస్తి'ని విననొల్లక గొందులలో దూరు చున్నారని అహోబలపతి భావము. అంతటితో నాగళ కవిశిరో భూషణములో తానే యే శాస్త్రముల సంప్రదాయములను చొప్పించినాడో వివరించెను. [2] తనకు మాధవార్యుడు సంస్కృతాది భాషలను నేర్పెననియు. త్రిలింగ భాషా సామ్రాజ్య పట్టభద్రునిగా జేసెననియు తన అగ్వాంత చెప్పుకొనినాడు.

అప్పటి వరకు సంస్కృత పండితులు తన యింటి ఆతిథ్యమును బొంది, తమ పాండిత్యముతో నాతని సంతోషింపజేసి, సత్కారముల నంది వెళ్ళెడువారు కాబోలు! తెలుగు పండితు లీతనియొద్ద ఆంధ్రభాషా రహస్యముల నెఱిగెడివారు కాబోలు. కాని అతనికి సమ్మానము జరుగుచుండగా వారిలో కొందరు ముఖమును చాటు చేయుచున్నారు. ఈ విషయమున నీతని అభిమానము దెబ్బతిన్నది.

ఆదిమ భాష నన్ను ముదమందఁగఁ జేసి మదీయ మైత్రి సం
పాదనఁ జేసి మత్కృపకుఁ బాత్రతఁ డాసి జనుల్మెలంగగా

1. కవిశిరో. గ్రంథాంత. 5 ప.
2. కవిశిరో. గ్రంథాంత. 6 ప,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



రాదె, త్రిలింగ భాష కథ రాగ, మదీయ దయా నిరీక్షణా
సాదన దక్షులందరు విచారణ నన్యులు లేరు గాకిలన్.

అని ఉన్నది ఉన్నట్లు సభలో ననినాడు.[1]

ఇంక నంతటితో నతడాగడని యాకవి పండితులు సభలో ముందుకు వచ్చినారు. అచట నున్నవా రహోబలపతిని ప్రశంసింతురు గదా! అతడకుటిలుడని, కీర్తి కలవాడని, నిర్మలత్వము గలవాడనియు పొగిడి యుందురు. ఈ సభయందే అహోబలపతికి 'అభినవ నన్నయభట్టు' బిరుద మిచ్చియుందురు. ఈ వ్యవహారమంతయు కిట్టని వారికి చికాకు కల్గించి యుండును. వారిలో నొకకవి 'మరి యితని నింత అందలమెక్కించుట తగదని చమత్కారముగా నిట్లు చెప్పినాడు. అప్పుడే

"అకుటిల కీర్తి నిర్మలత నంచితుఁ డౌబళ పండితుండువే
లొకఁడగు శబ్దశాసనుఁ డహో యని మన్నన నేడు సేయగా
బ్రకటము సాహసంబు"

అని తన అభ్యంతరమును తెలిపెను.[2] కాని ఆక్షేపణము సహేతుకముగా నుండవలెను. లేనిచో నభిమాను లెదురొ్కందురు. కావున 'తా వికృతికి మూలమై యతడు విశ్రుత వక్ర సమాఖ్య గాంచడే' అని శ్లేషచే నాక్షేపించినాడు. అహోబలపతి అను పదమునకు వికృతి ఔబళుడు. అహోబలపతి యను సమాఖ్య (పేరు) విశ్రుతమైన వక్రముతో (ఓకారముతో) కూడినది. కావున నతడు వికృతికి మూలమగుట విశ్రుత వక్ర సమాఖ్య దాల్చుట సరిపడినది. సభలో కొందరి మనసుకు వికృతి గల్గుట కితని పలుకులే మూలము. అహోబలపతికి పేరులోనే వక్రత ఉండగా నిత డితరులను

1. కవిశిరో. గ్రంథాంత. 8 ప.
2. కవిశిరో. గ్రంథాంత. 9 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



'జిహ్మగులని' నిందించుట బాగులేదు. ఇట్టివానిని 'అకుటిల కీర్తి గలవాడని ప్రశంసించి, వేఱొక శబ్దశాసనుడని (అభినవ నన్నయ భట్టని) బిరుదము నిచ్చుట సాహసమని ఆ కవి హెచ్చరిక.

అహోబలపతికి గొంతుకలో పచ్చి వెలక్కాయ పడినట్లైనది. విరోధి తన పేరును చమత్కరించి నిందించినాడు. అహోబల పదము జౌబళ అను వికృతి పదమునకు మూలమైనది. కాని 'నన్నయ్య' పదము పూర్తి వికృతియే (తెలుగుపదమే) గదా! అదియే తనకిపుడు బిరుదముగా నిచ్చిరి. కావున పేరు వికృతియైన నేమి? గ్రంథమున గుణమును గ్రహించుట ముఖ్యమని తెల్పుచు

గాదిలి నన్నభట్టని వికారపుఁ బేరిది కూడదంచు లో
నా దరణంబు మానక మహామహులార! గుణగ్రహైక ద
త్తాదరులార! యాదర సహాయుల రాచు గనుంగొనుండు స
మ్మోద విధాన సాధన మపూర్వము ముద్రిత ప్రశక్తికన్

అని సమాధానము చెప్పినాడు.[1]

చింతామణిలో గుణము లుండవచ్చును. ఇతని వ్యాఖ్య గూడ మంచిదే కావచ్చును. పూర్వకాల మొక శాస్త్రమున పారంగతుడైన వానినో, ఒక మంచి కావ్యమును వ్రాసిన వానినో తప్ప సామాన్యులను ఘనముగా సత్కరించెడు వారు గాదు. ఇతని కే యర్హత కలదని సమ్మానము చేయుచున్నారు? ఈ ప్రశ్న సభలో రేగియుండును. అతని సమాధాన మిది.

వేరనలేరు ధారుణి నవీనతరాంధ్ర కవిత్వ సంపదా
ధార రసజ్ఞులైనఁ గవితల్లజులైన వినుండు పాండితీ
పారగులార! యో పరమ బంధువులార! తదీయశబ్ద సం
భారము పారముం దెలియఁ బాల్పడనే నసుఁడీ! జగంబునన్

1. కవిశిరో. గ్రంథాంత. 10 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



గట్టిగ నభినవ నన్నయ
భట్టాచార్యాభిధాన పటు బిరుదాంకం
బట్టిట్టనక వహించిన
దిట్టను నను బోల గల సుధీమణులేరీ? [1]

ఈ సమాధానము నిజమయినను శాస్త్ర సుధీమణులు దీనిని సహింపలేరు. శాస్త్రమును పూర్తిగా నధ్యయనము చేసినవా రొక విషయమును దప్పనినచో సామాన్య పండితుడు సమర్థింపలేడు. శాస్త్ర పరిచయ ముండుట వేరు, పరిణతి వేరు. అహోబలపతికి శాస్త్ర పరిచయమున్నదిగాని పరిణతి లేదు. కోప పూరితమయిన అతని సమాధానము శాస్త్ర పండితులను రెచ్చగొట్టినది కాబోలు. వారు కవిశిరోభూషణములో తప్పులు పట్టుటకు యత్నించియుందురు. అహోబలపతి నన్నయభట్ట వాఙ్మయమునందు పండితుడనని చెప్పుకొనెను గాని శాస్త్రములలో పరిణతుడనని చెప్పలేదుగదా! వారి పట్ల తనకు గల గౌరవము నిట్లు ప్రకటించినాడు.

దాక్షీపుత్ర ఫణీశ ముఖ్య కృతులన్ దప్పించు నొక్కొక్కచో
నాక్షేపింపగ జాలు వారలకు మీ కస్మత్కృతిం జూడగా
నాక్షేపంబులు పుట్టనేరవె సుధీ వార్యక్షులారా! వినుం
డాక్షేపంబును దప్పనా కృతియు మీ యంచ న్మనీషా గతుల్

తప్పనిచోట దప్పనుచు దప్పని యీరస మూనఁ బోకుఁ డీ
తప్పినఁ దప్పు గల్గెనని తప్పని సత్కృప మీర దిద్దుఁడీ
యొప్పదొకింత గల్గ మది నుబ్బుడు పండితులార! మీకు నేఁ
దప్పని శిష్యుడన్ గురులఁ దప్పనె శిష్యునకీర్తి కీర్తియున్

1. కవిశిరో. గ్రంథాంత. 11, 12 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అని ప్రార్థనా పూర్వకముగా వారి యాక్షేపములు తప్పులు పట్టు ధోరణితో లేవనెత్తినవే కాని గ్రంథమున నున్నవి గావని సూచించినాడు.[1]

ఇచట ఇతడుద్ధతుడా ? వినయవంతుడా ? అని ప్రశ్నకు గూడ సమాధానము లభించును. ఈ రెండు లక్షణములు నీతనికి సహజములు గావు. ఒక్కొక్క పరిస్థితి యందా లక్షణములు గలిగినవి. ఇతడు కవి, పండితుడు, అష్టభాషలయందు, విశేషించి ఆంధ్ర భాషా వ్యాకరణము లందు, నన్నయభట్టు ప్రయోగములందు బాగుగా కృషి చేసిన వాడు. కావున నన్నయభట్టంతటి వాడనను విశ్వాస మితనికి గలదు. అదియే కొన్నిచోట్ల వ్యక్తమయినది.

ఒక కవి మఱియొక కవి వంటివాడనని భావించుటలో నతనిపై ఇతనికిగల గౌరవము వెల్లడి యగును. మహాకవి యెపుడును మరొకని వంటివాడు కాడు. తనంతటి వాడు తానే యగును. మఱియొక కవి వంటివాడనని భావించువాడు ద్వితీయ శ్రేణి వాడే యగును. ఉపమేయము కంటె నుపమాన ముత్తమమే యగును గదా !

పై పరిశీలనముచే నహోబలపతి తాను వికృతి వివేక కర్తనని సూచింపలేదనియు, నీతని వైభవము నోపని పండితుడితనిని, వికృతికి మూలమైన వాడనియు, వక్ర నామము గలవాడనియు నాక్షేపించె ననియు స్పష్టమగును.

ఒక వ్యక్తి రెండు గ్రంథములను వ్రాసినచో శబ్దములు అర్థములు శైలి ఆ విషయమును నిరూపించుచుండును. అహోబలపతి కారికావళిని వ్రాసినచో నతని భావములు కారికావళిలో నుండవలెను. లేదా అతడు కవిశిరో భూషణములో ప్రతిపాదించిన దాని కవిరుద్ధము

1. కవిశిరో. గ్రంథాంత. 13, 14 ప.



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



లగు భావములయిన కారికావళిలో నుండవలెను. కాని కారికావళి చెప్పిన భావములకు అతని వ్యాఖ్యానమునకు వైరుధ్యము లుండరాదు. కొన్నిచోట్ల అహోబలపతి అథర్వణుని మతమును గ్రహింపక తాను నేనే అభిప్రాయమును ప్రతిపాదించినట్లు కన్పడును. ఆ ఘట్టమును చూచెదము.

## అథర్వణుని భావముతో విభేదించిన యహోబలపతి

సజీవమగు భాష నిరంతరము మారుచుండును. ఆయా కాల మందలి వైయాకరణులు తమ తమ కాలమందలి భాషా లక్షణములను గ్రహించుచుందురు. కాని పూర్వ లక్షణమునకు తమ కాలమునందలి లక్షణమునకు వైరుధ్యము వచ్చినపుడు పరిశీలకు లిబ్బందులకు లోనవుదురు. అనంతుడు

ద్విత్వమున కాది సర్ణంబు తెలుఁగునందు
నూద కుండును వలసిన నూదియుండు
జానకీ వల్లభుఁడు క్షమాశాలి యనఁగ
దశరథాత్మజుఁడు స్వామి ధాత్రి కనఁగ

అని చెప్పెను. ఇది యీ కాలమున విరుద్ధముగా గన్పించుట చేత పరిష్కర్తలు సంయోగే పూర్వాక్షరము దీర్ఘమయినచో నొత్తి పల్కినను దోషము లేదు. 'హ్రస్వమయినచో నొత్తి పలుకరాదు' అని భావించి 'దశరథాత్మజుడే స్వామి' అని పాఠమును మార్చిరి.[1] వావిళ్ళ ప్రతిలో 'దశరథాత్మజుడు స్వామి' అను పాఠమున్నను అథసూచికలో 'ఇందు'డు' గురువగుట చింత్యము' అని వ్రాసిరి.[2]

1. శ్రీ శ్రీ భాష్యం వేంకట నరసింహ భాష్యకారాచార్యులు 'తత్వ దర్శిని'ఛందో దర్పణము కాకినాడ: శ్రీ పతి ప్రెస్, (1968),64 పుట
2. శ్రీ రావూరి దొరస్వామి శర్మ అనంతుని ఛందము మద్రాసు : వావిళ్ళ ప్రెస్, (1968), 1.9 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అనగా సంస్కృత సంయుక్తమునకు ముందున్న తెనుగు వర్ణము నిత్యముగా లఘుత్వమును బొందనలయునని వీరి మతమన్నమాట. అనంతుడు మాత్రము వికల్పముగా లఘుత్వము నంగీకరించెననుట స్పష్టము. అథర్వణుడు

శ్లో. సంయుక్తే సంస్కృతాద్యేస్యా త్సర్వ మాంధ్ర పదం లఘు
భవేదాద్య సమాసేపి రేఫ యోగా త్పదం తథా
పదేపిచ తథాత్వం స్యాత్క్వ చిన్నైవ న రేఫయోః

సంస్కృత పదాదినున్న సంయుక్తము పరమగునపుడు దానికి ముందున్న తెనుగు పదమునకు జివరి వర్ణము లఘువగును. సంస్కృత పదము నందు గూడ రేఫ సంయుక్తమునకు పూర్వ వర్ణము లఘువగును. ఒకానొకచో నీ విధి ప్రవర్తింపదు. రేఫద్వయ సంయోగమునకు బూర్వాక్షరము లఘువు గాదు.)[1] అని చెప్పెను. ఇందు 'క్వచి న్నైవ' (ఒకానొకచో నీ విధి ప్రవర్తింపదు.) అను నిషేధము మొదటి రెండు విధులకును వర్తించునా? ఈ వాక్యమునకు ముందున్న రెండవ విధికి మాత్రమే వర్తించునా? యని ప్రశ్న.

మొదటి రెండు విధులకును వర్తింపజేసినచో నీ విధులు తరచుగా మాత్రమే ప్రవర్తించునను నర్థము సిద్ధించును. అహోబలపత్యాచార్యుడు "వర్రునిక ఇత్యాదులలో లఘుత్వ ముండదు" అని దీనిని వివరించెను. అనగా రెండవ విధికి మాత్రమే యీ నిషేధము నన్వయింప జేసెనన్న మాట.

మరియు నతడు "రావణుని ద్రోహి జంపగా రాదటయ్య"
"నిన్నె ప్రామి న్కగము లెల్ల నెన్ను నయ్య"
"శతతాళ దఘ్నహ్రాదమున బడియెన్"

1. కవిశిరో. సంజ్ఞ 18 సూ. వ్యాఖ్యలో ఆం. ర. సం. ముద్రణము (1965), 178 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



'అధ్రువ' అని రేఫ సంయుక్తమునకు బూర్వాక్షరము లఘువుగా నుండెనని చెప్పుటకే యుదాహరణముల నొసగెను.[1]

ఈ సందర్భమున నహోబలపతి "పాదాది సంయుక్తమునకు బూర్వమందున్న వర్ణము అటనట లఘు వగు" నను వృత్త రత్నాకర వచనమును,[2] అన్ని భాషలలో 'రహ' సంయుక్తములకు బూర్వమందున్న వర్ణములు వికల్పముగా లఘుత్వమును బొందునను సారావళి వచనము నుదాహరించెను.[3] 'ఇదియే వృత్త రత్నాకర మందలి వచనమునకు దాత్పర్య' మని సారావళి చెప్పెనని యితడనెను.

అహోబలపతి యిచ్చిన ఉదాహరణములను బట్టి యితనికి గూడ సారావళి మతమే సమ్మతమనిపించును. పై కారికావళి ప్రథమ పాదము సంస్కృత పదాది సంయుక్తమునకు బూర్వ మందున్న తెలుగు వర్ణము లఘువగు నని చెప్పగా వృత్త రత్నాకరము పాదాది సంయుక్తము పూర్వ పాదాంత్య వర్ణమునకు వికల్పముగా లఘుత్వమును గల్గించునని చెప్పినది.

అనంతుడు సంస్కృత పదాది సంయుక్తమునకు బూర్వమందున్న తెలుగు వర్ణము వికల్పముగా లఘువగునని చెప్పుటచేత పై కారికావళి అభిప్రాయమున గూడ సంస్కృత పదాదినున్న సామాన్య సంయుక్తమునకు బూర్వాక్షరము తెనుగయినచో నది క్వాచిత్కముగా లఘువగునని చెప్పుట ఉచితము.

---

1. అంటే.

2. పాదాదావిహ వర్ణస్య సంయోగః క్రమ సంజ్ఞితః, పురస్థితేన తేన స్యాల్లఘుతాపి క్వచిద్గురోః. (వృ. ర. ప్ర. 20) కవిశిరో. 179 పు.

3. సర్వాస్వపిచ భాషాసు రహ యుక్తేక్షరే పరే
పూర్వ వర్ణస్య లఘుతా వేష్టా మల్లాదికేష్వపిచ. అంటే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



బాల సరస్వతి పద్యమున "తెలుగు వ్యాకరణ" మను ప్రయోగ మున్నది.[1] ఇచట గు వర్ణము గురువు కానలేదు. కాని "సంయుక్తే" ఇత్యాది కారికను బట్టి లఘువగు చున్నది. అట్లయిన ఛందస్సు తప్పగు నను నుద్దేశ్యముతో నెవరో లేఖకులు "తెలుగు న్వ్యాకరణంబు" అని మార్చినారు. తెలుగున స్థిరమునకు ముందు ద్రుతి మండదుగదాయని శ్రీ వఝుల చిన సీతారామ స్వామి శాస్త్రి శంకించి తెలుగు వ్యాకరణంబు అనుచో స్థిర పరకత్వమునందు సమాగమము వచ్చుటయు గలదు. "సిబ్బెపునేర్మి తెలి" అని అల్లసాని పెద్దన ఉత్పలమాలను ప్రమాణముగా జూపిరి.[2]

వావిళ్ళ హరి బాల సరస్వతీయ ప్రతికంటె పరిషత్తు వారి బాలసరస్వతీయప్రతి మూలకర్త భాసమునకు దగ్గరగా నుండెనని లోక చోట నిరూపింపబడెను. పరిషత్తు వారి ప్రతిలో 'తెలుగు వ్యాకరణంబు' అను పాఠమే కలదు. శ్రీ చర్ల నారాయణ శాస్త్రి గారు పై యథర్వణ కారికను బట్టి గు వర్ణము గురువు కానేరదు గాన తెలుగౌ వ్యాకరణంబు అని దిద్దవలసియుండునని సూచించినారు'[3]

శ్రీనాథ మహాకవి గూడ సెట్టి స్థలమున బూర్వాక్షరమును గురువుగా వ్యవహరించినట్లు వారే తెలిపినారు.[4] అయినను గారికకు విరుద్ధముగా నుండుటచే నివి ప్రమాద పతితములుగాని వ్రాత పొరపాటులుగాని కావచ్చునని వారూహించినారు.[5] అనంతుడు చెప్పినట్లే విధి వికల్ప మని యంగీకరించినచో శ్రీ నాథ బాలసరస్వతుల పాఠములను మార్చ నక్కరలేదుగదా!

1. బాలస. పీఠిక వావిళ్ళ ప్రతి 4 పు.
2. అండే. 5 పు.
3. ప. బాలస. పీఠిక 3వ పుట.
4. 'సెట్టి శ్రేష్ఠుడు' హర విలాసము 2-8
5. ప. బాలస. పీఠిక 3వ పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఇచట నథర్వణుడు సంస్కృత పదాది సంయుక్తమునకు బూర్వ మందున్న ఆంధ్రాక్షరమునకు లఘుత్వమును జెప్పగా నహోబలపతి సంస్కృత ఛందో గ్రంథ వ్యాఖ్యల ననుసరించి రేఫ హకార సంయుక్తములకు చెందిన విధిగా దీనిని మలచుట గమనింపదగినది.

సంస్కృత పదాది సంయుక్తమునకు ముందున్న తెలుగు వర్ణమనంతుని కాలమున వికల్పముగా లఘువని గుర్తింపబడినదనియు, అథర్వణుని కాలమున నిట్టి సందర్భములో గురుత్వము క్వాచిత్కముగా నంగీకరింపబడెననియు, నహోబలపతి రేఫ సంయుక్తమునకు పూర్వము మాత్రమే యీ విధి వర్తించునని తలంచెననియు సారాంశము.

ఇచట నథర్వణుని భావము, నహోబలపతి భావమును వేఱుగా నుండుట స్పష్టము. ఈ స్థితిలో నహోబలపతి కారికావళికి గర్త యెట్లగును? అహోబలపతి కారికావళిని వ్రాసినచో దాని ద్వారా తన భావముల కాతడు ప్రామాణికత్వమును గల్గింపదలచెనని చెప్పవలెను. గ్రంథము తన పేర లేకున్నను, గ్రంథ కర్తృత్వ కీర్తి తనకు దక్కకున్నను, తన భావములు గౌరవింపబడుచున్నవి గదా యను నల్ప సంతుష్టి కొందరి కుండవచ్చును. అట్టి వారితరుల పేర గ్రంథములను రచింప వచ్చును. కాని కారికావళి మతము నహోబలపతియే ఖండించిన సన్నివేశమున్నది. తానే కారికావళికి కర్త యగుచో నిట్టి పరిస్థితి వచ్చునా? తాను ప్రామాణికత్వమును గల్గింపదలచిన గ్రంథమును తానే ఖండించునా? తన భావమును దానే ఖండించుకొను వాడుండునా?

## అహోబలపతి యథర్వణ మత ఖండనము

అహోబలపతి కారికావళి మతమును ఖండించిన సన్నివేశము నరయుదము.

అథర్వణుని కారికల ననుసరించి చనియెన్ అను రూపమును సాధించుటకు "ఇతాన్యద్భూత బహుత్వేపి దేశ్యే తూభయతో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



భవేత్" (భూత క్రియల బహువచనము నందికారము వచ్చును. దేశ్యక్రియల యందేకవచనమున, బహువచనమునగూడ వచ్చును.)[1] అను దానిచే ఇత్వమును, 'యస్స్యాద్దేశ్య క్రియాంత్యే తు భూత ఏకత్వ వాచకః' (దేశ్య క్రియలకు చివర భూతకాలైక వచనమున యకారము వచ్చును.) అను కారికచే యకారమును వచ్చును. చన్ + ఇ + య = చనియ అయినది. ఇపుడు 'డుడ్యాది వర్ణే భూతార్థే చాపి తద్వ ద్భవే త్సదా' [డు, డి వర్ణములు పరమయినపుడు భూతార్థమునందును ఎల్లపుడు నట్లే ఎత్వము వచ్చును.][2] అనుదానిచే ఎత్వమురాగా 'చనియె' అయినది. ఈ యథర్వణ ప్రక్రియ అహోబలపతికి నచ్చలేదు. ఇచట చని + ఎ అని యుండగా యడాగమమును జేసినచో 'చనియె' అను రూపము సిద్ధించును గాన యత్వ విధాన మనవసరమని యహోబలపతి ఖండించెను.[3] కావున నహోబలపతియే కారికావళిని వ్రాసెనను వాద మసంగతము. తాను వ్రాసిన వచనమును దానే ఖండించువాడుండడు గదా !

తన గ్రంథములోని లోతులను గ్రంథకర్తవలె బాగుగా వ్యాఖ్యానింప గలవాడుండడు. అహోబలపతియే కారికావళిని వ్రాసినచో అతని వ్యాఖ్య కారికావళిలోని రహస్యముల నందుకొని యందించవలెను. కాని అహోబలపతి కొన్ని కారికల భావమును సరిగా గుర్తించినట్లు కనబడదు. ఆ విషయమును బరిశీలింతము.

---

1. కవిశిరో. క్రియ. 17 సూ. వ్యాఖ్యలో.
2. అందే. 35 సూ. వ్యాఖ్యలో. 595 పుట.
3. "తత్సను క్రియాన్విత ఎత్వ మాత్ర విధానే లఘు యత్వ రూప సిద్ధిర్నిర్బాధైవేతి యత్వ విధానస్య ప్రయోజన మదృష్టమితి" అందే 51 సూ. వ్యాఖ్య. 623 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



చింతామణిలో 'ప్రథమావైభక్తిక మోర్బిందుశ్చ మహాన్ పతి క్రియార్థేషు' (పత్ ధాత్వర్థకములు పరముగా నున్నపుడు ప్రథమా విభక్తిమువర్ణమునకు బూర్ణబిందు లోపములు వికల్పములు) అని కలదు.[1]

ఇచ్చట పతిక్రియార్థేషు అని బహువచనమున్నను బాల సరస్వతి "పత్ గతౌ" అను ధాతువు నర్థము చెప్పు శబ్దము పరమౌచుండగా అని వ్రాసి, భయపడి యని యుదాహరించెను.[2] అనగా నతడు పడు అనుదానిని మాత్రమే పత్ ధాత్వర్థమును జెప్పు శబ్దముగా భావించెనన్నమాట. ఈ యర్థమునే చింతామణి యుద్దేశించి నచో బహువచనమేల వాడును? అహోబలపతి గూఢ బహు వచనమును గణింపక "పత్ ధాత్వర్థాభి ధాయక దేశ్యశబ్దే పరే (పత్ ధాత్వర్థమును దెలుపు దేశ్య శబ్దము పరముగా నుండగా) అని యర్థమును జెప్పి సంతోషపడి యిత్యాది పడు ధాత్వంతముల నుదాహరించినాడు.[3] అనగా నతడును బాలసరస్వతినే యనుసరించె నన్న మాట.

వీరిద్దరి వ్యాఖ్యలును మూలమందలి బహువచనమునకు పై యర్థ్యమును గలిగించినవి.

పడెఁ బలిచేఁ బెట్టె బాటన
నిడదగు సంస్కృతిము తుద మదేభము మొసలిం
గడు భంగ పెట్టె సంకట
పడె నాకుల పఱిచె దుఃఖ పాటొనరించెన్[4]

1. కవిశిరో. సంధి. 16 సూ.
2. బాలస. వావిళ్ళ ప్రతి, సంధి. 15 సూ.
3. కవిశిరో. సంధి. 16 సూ.
4. కవి. సం. మద్రాసు : వావిళ్ళ ప్రతి, (1972), 3-4 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అని రామన పడె, పఱచె, పెట్టె, పాటు అనువానితో భంగపెట్టె, సంకటపడె, ఆకులపరచె, దుఃఖపాటు అను రూపములను సాధించి నాడు. అథర్వణుడు

'ఆదంత పాదిశబ్దేతు పత్యర్థే బిందు లోపకౌ
వర్ణకస్యాత్ర కథితౌ క్వచి త్సుకవి సమ్మతేః'

(ఆదంత పాది శబ్దము, పత్యర్థము పరముగా నున్నపుడు ఒకచో సుకవి సమ్మతిచే ముపర్ణమునకు లోప బిందువులు చెప్ప బడినవి.) అని వ్రాసెను.[1] రామన యిచ్చిన ఉదాహరణములలో 'పాటు' కృదంత రూపము. తక్కినవి ధాతువులు. పాటు ఆదంతపాది శబ్దము, తక్కినవి పత్యర్థములు. ఇచట జాత్యేక వచనము వాడ బడెను. కాగా రామన చెప్పినవాని నన్నిటిని నథర్వణుడు సంగ్రహించి నట్లయినది. పడ్వాదుల నన్నిటిని పత్యర్థము లనవచ్చునా యనిప్రశ్న.

'పత్ల్ గతౌ' అథస్సంయోగానుకూలే, 'క్రిందబడుట' అని ధాత్వర్థము.[2]

చింతామణి 'పత్రిక్రియార్థేషు' అని బహువచనమును వాడు టచే పడుట అను దానినేకాక మరికొన్నిటిని గూడ నిది యుద్దేశించె ననవలెను. అవియేవి ?

ఒక్క భాషయందే పర్యాయ పదములుగా గ్రహింపబడిన వానిలో సాధారణముగా గొంచెమర్థ భేదముండును. ఇక భిన్న భాష లలో నొకపదమున కర్థముగా వేరొక పదమును జూపునపుడు సరి యగు పర్యాయమును జెప్పుట అన్నిచోట్ల సాధ్యముగాదు. కొంచె

1. కవిశిరో. సంధి. 16 సూ.
2. శ్రీ మామిడి వెంకటార్యులు, శబ్దార్థ కల్పతరువు 926 పుట.



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



మర్థభేదము కల్గినవానినిగూడ బర్యాయములుగా గ్రహించుచుందురు. శ్రీకృష్ణుడు దేవకీదేవి కుమారుడు. వికుంఠాదేవి కుమారుడు వైకుంఠుడు. మూర్తిదేవీ పుత్రుడు నారాయణుడు. ఈ మూడు మూర్తులు నొక విష్ణుతత్త్వము యొక్క అవతారములగుటచే పై మూడు నామములను బర్యాయములుగా నిఘంటువులు చెప్పినవి. [1]

అల్లే, పడు, పెట్టు, పఱచు, పట్టు అనునవి కొంచె మర్థభేదమును గలిగియున్నను పత్ల్ ధాత్వర్థములుగా వ్యవహరింప బడినవని తోచుచున్నది. వీనికి నిఘంటువులు చూపిన అర్థము లివి.

పడు, స. క్రి. పొందు; [2] పట్టు, స. క్రి. పొందు; [3] పెట్టు = పొందించు; [4] పఱుచు = (పడు)పఱచు, పడఁజేయు. [5]

అహోబలపతి కొన్ని కారికలకు గవిజన సంజీవని మూలమని యెరుగనివాడగుటచేతి గాబోలు ఆదంత పాదియయిన పత్ల్ ధాత్వర్థక శబ్దము పరముగా నున్నపుడు మాత్రము ముపర్ణమునకు లోప బిందువులు వచ్చునని యథర్వణుడు నియమించినట్లు వ్యాఖ్యానించెను. [6]

దీనిచే రెండిబ్బందులు వచ్చినవి. ఆదంత పాదియైన పత్ల్ ధాత్వర్థ శబ్దము పాటు అనునది మాత్రమే. అది పరమగునపుడు సంతోషపాటు వంటి రూపములు మాత్రమే సాధువులగును. భయ

---

1. అమర సింహుడు అమరకోశము వావిళ్ళ ప్రతి, (1934), ప్రథమ. 18 శ్లో.
2. సూ. ని. ఏసం. (1982), 101 పు.
3. అందే 77 పు.
4. అందే 543 పు.
5. అందే 229 పు.
6. కవిశిరో. సంధి. 16 సూ. 11 వ్యాఖ్య.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



పడు మొదలగునవసాధువులు కావలసి వచ్చును. వానిని సాధువులు చేయుటకు ఆదంతపాది శబ్దమునుచోట అ + ఆత్ = ఆత్ అని సవర్ణ దీర్ఘము చేసి అకారము, ఆకారము అంతమందు గల్గిన ప రాది శబ్దములని యర్థమును రాబట్టెను. కావున పడు, పఱచు, పట్టు, అను రూపములను గూడ సాధించగల్గెను. ఇట్లొక యిబ్బంది తీరినది. కాని యిట్టి క్లిష్ట కల్పనమును గారికాకర్త ఉద్దేశించె ననుటకు ప్రమాణము లేదు. ఇక 'పెట్టు' అను రూపము మిగిలిపోయినది. కావున నారూప మసంగతమేయని నిరాకరించెను. [1]

ఇతని వ్యాఖ్య సరికాదనుటకు మూడు ప్రబలాధారము లున్నవి.

(1) కారికలో 'ఆదన్త పాది శబ్దే. పత్యర్థే' అను రెండు పదము లకు నడుమ 'తు' శబ్దమున్నది. తు అను నవ్యయమునకు భేదము, అవధారణము, పూజ, హేతువు అను నర్థములు గలవు. ఈ యర్థము లేవియు సరిపడనిచో పాదపూరణమునకు ప్రయోగింపబడెనని కూడ చెప్పవచ్చును. [2] ఆదంతపాది శబ్దమునకు, పత్యర్థమునకు భిన్నత చెప్పుట కిట 'తు' శబ్దముపయోగించును. తక్కిన యర్థముల కిట ప్రసక్తిలేదు. కావున వీనిని విశేషణ విశేష్యములుగా నన్వయింపరాదు.

(2) కవిజన సంజీవనిలోని లక్షణములను గొన్నిటి నథర్వణుడు సంస్కృతీకరించుకొనెను. రామన చెప్పిన యీ విశేషమును వదలుటకు కారణము కనబడదు.

(3) అథర్వణుడు కృష్ణమరాజు, అయ్యపరాజు, రామానాయుడు తిమ్మశెట్టి ఇత్యాది వ్యావహారిక జననామములలోగల మత్వ పత్వ

1. అందే.
2. అమరకోశ సంస్కృతాంధ్ర వ్యాఖ్య.
నానార్థా వ్యయ వర్గము 243 శ్లో. 853 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ములు అత్వేత్వములు మొదలగునవిగూడ విధించినవాడు.[1] మఱియు 'వాడు అవమాన పెట్టంగ'[2] మొదలగు మహాకవి ప్రయోగములలో పెట్టు'తో కూడిన రూపములను తిరస్కరించె ననుట తగదు. కావున నీ కారిక భావము నహోబలపతి గుర్తించలేదని చెప్పుటయే న్యాయ్యము.

## కొన్ని ఆంతరంగిక ప్రమాణములు

ఇంతవరకు జేసిన పరిశీలనము వలన నహోబలపతి కారికావళికి కర్తకాదను విషయమే వెల్లడియైనది. మఱికొన్ని ఆంతర హేతువు లీవిషయమునే దృఢపఱచుచున్నవి.

కవి స్వభావాదులు రచనలో ప్రతిఫలించుట సహజము. సూక్ష్మముగా బరిశీలించినచో కవిశిరో భూషణ, వికృతి వివేక కర్తల స్వభావములలో, శైలులలో సుస్పష్టమైన భేదము గోచరించును. అథర్వణుడు లక్ష్యచక్షుష్కుడు. 'తత్తత్పదం పరిగ్రాహ్యం యద్యత్స హృదయేఽహితమ్' (సహృదయులు కోరిన పదములన్నియు గ్రహింప దగినవే.)[3]

శ్లో. భాషేయ మమితా తత్ర దేశ్యాచిత్ర స్వభావయుక్
తచ్చిత్రతాతు ద్రష్టవ్యా పూజ్య పాదసుభాషితే.

(ఈ తెనుగు అమితమైన భాష. అందు దేశ్య పదజాలము చిత్ర స్వభావము కలది. ఆ వైచిత్రి పూజ్యులయిన కవుల సుభాషితము

1. కవిశిరో. అజన్త. 85 సూ. 443 పుట.
2. ఆం. భా. ఆశ్రమ. 1-184.
3. కవిశిరో. అజంత. 85 సూ. వ్యాఖ్య; ఆం. ర. సం. ముద్రణము (1965), 436 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



లందు చూడవలెను.) [1] 'ప్రయోగస్తత్ర కారణమ్' ఆ విషయమున ప్రయోగము కారణము.) [2] 'నిదానం తత్ర సద్వచః' (ఆ విషయమున సత్కవుల వాక్యము మూలహేతువు. [3] 'ప్రయోగశ్శరణం కవేః' (కవి ప్రయోగము శరణము.) [4]

07484

శ్లో. యథాశాస్త్రం యథాశక్తి యథాశోభితానురఞ్జనమ్
యథా ప్రసిద్ధి సర్వత్ర శబ్దానాం కల్పనామతా

(శాస్త్రమును, శక్తిని అనుసరించి, చెవికింపుగా, ప్రసిద్ధి ననుసరించి అంతటను శబ్దకల్పనము ఇష్టము.) [5] 'దుర్లోప జీవినశ్శబ్దాః కేచిత్సుకవి సమ్మతాః' (దుర్లోప జీవి శబ్దములు కొందరు సుకవులకు సమ్మతములు.) [6] ఆదేశాః కేవలా శ్చైషాం భావో ఽభావః ప్రయోగతః [7] (ఇవి ఆదేశముగను కేవలముగను వచ్చును. ఇవి వచ్చుట రాకుండుట ప్రయోగమువలన నెఱుగవలెను). 'క్వచిద్రేఫగస్య స్యాదుతో లోపః ప్రయోగతః' (ఒకానొకచో ప్రయోగము వలన రేఫ యందున్న ఉత్తునకు లోపము వచ్చును.) [8] 'క్వచిన్నైవ ప్రయోగతః' (ప్రయోగమువలన నొకచో నిదిరాదు.) [9] 'క్వచి ద్దూర్ఘ్యాపి సాధుత్వం దృశ్యతే కవిభాషితే' (ఒకచో కవి ప్రయో

1. అందే. క్రియ. 51 సూ. వ్యాఖ్యలో.
2. అందే. అజంత. 44 సూ. వ్యాఖ్యలో 339 పుట.
3. అందే. సంజ్ఞ. 19 సూ. వ్యాఖ్యలో.
4. అందే. సంధి. 31 సూ. వ్యాఖ్యలో.
5. అందే. క్రియ. 39 సూ. వ్యాఖ్యలో.
6. అందే అజంత. 85 సూ. వ్యాఖ్యలో, 422 పుట.
7. అందే 79 సూ. వ్యాఖ్యలో, 403 పుట.
8. అందే అజన్త 75 సూ. వ్యాఖ్యలో.
9. అందే 69 సూ. వ్యాఖ్యలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



గనుక రూఢి చేత గూడ సాధుత్వము కనబడుచున్నది.)[1] అని యథ ర్థ్వణుడు ప్రయోగములకు ప్రాధాన్యము నిచ్చినాడు.

'క్వచిన్మత్వం యథాయోగ మన్యచ్చ వ్యవహారతః' (కొన్ని చోట్ల మత్వమును, కొన్నిచోట్ల నితర వర్ణములును వ్యవహారము ననుసరించి వచ్చును. [2] వ్యావహారిక భాషలోని జననామములలో గనబడు కృష్ణమరాజు, రామిశెట్టి, అయ్యపరాజు మొ॥ శబ్దములను గూడ సాధించిన వాడితడు. కొందరు పండితులలో కావ్య గౌరవము నందని పదములకు పాటలకు నీతడు లక్షణ నిర్దేశమును జేసెను.

శ్లో. "సంగీత కవితాయాం తు గణాదౌ యతి రుచ్యతే"

(సంగీత కవితలో గణాది యందు యతి యుండును.)

"గీతే తాలానుగుణ్యేన హ్రస్వ స్యాద్దీర్ఘ సంశ్రుతిః"

(గీతమందు తాళమున కనుగుణముగా గొన్నిచోట్ల హ్రస్వము దీర్ఘమువలె వినబడును.) [3] మున్నగు కారికలలో నిట్టి లక్షణములు కలవు.

అహోబలపతి లక్షణైక చక్షుష్కుడు. లక్షణమునకు భిన్నముగా గన్పించినచో తిక్కనాది మహాకవుల ప్రయోగములను గూడ నిర్మూలములనుట కీతడు వెనుకాడడు. [4] 'టాది విభక్తౌ నిర్నైత్యేకే' (తృతీయాది విభక్తులు పరమగునపుడు 'ని' అను నాగమమురాదని కొందరి

1. అందే క్రియ. 48 సూ. వ్యాఖ్యలో.
2. అందే అజన్త. 85 సూ. వ్యాఖ్యలో 443 పుట.
3. అందే 442 పు.
4. పాండు భూవరునకుఁ గోడలైతి (ఉద్యో. 3-108) నిత్యాది వచనం త్వనాకర మేవ' అందే హలన్త. 37 సూ. వ్యాఖ్యలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



యభిప్రాయము) అని చింతామణి చెప్పుటచే నిగాగమము లేని 'రాముఁడు' అను రూపము గూడ సిద్ధించునని బాల సరస్వతి భావించెను.[1] అహోబలపతి దీని నంగీకరింపక 'రామాయణముగ రచించి ప్రాచేతసుఁడు' అను భాస్కర రామాయణ ప్రయోగమును, 'వంతుఁడు వచ్చు సత్య గరుడంబు' అను నంది తిమ్మన ప్రయోగమును నిరాకరించెను.[2] చింతామణిలోను కారికావళియందు గూడ నగాగమము కనబడుటచే నగాగమము లేని రూపములు లక్షణ విరుద్ధములని యీతని భావము.[3] కాని వానిని సాధింపదలచినచో బాలసరస్వతికి వలె జింతామణిచేగాని, 'సర్వేషా మేవ చోదన్త శబ్దానాం క్వాపరే భవేత్, నః ప్రాయ స్స్యా ద్వికారాచ్చ సర్వ పణ్డిత సమ్మతేః' అను కారికలోని ప్రాయశ్శబ్దముచే గాని సాధించు నవకాశము లేకపోలేదు.

"అన్ని ఉదంత శబ్దములకు 'ఁడు' వర్ణకము పరమగునపుడు నకారము ప్రాయికముగా వచ్చును. సర్వ పండిత సమ్మతిచే నిది ఋకారమునకు గూడ వచ్చును." అని పై కారికకు దాత్పర్యమును జెప్పవచ్చును. అహోబలపతి నగాగమ విధిని నిత్యముగా జెప్పి, ప్రాయశ్శబ్దముచే నీ 'న' గాగమము ఊదంతమునకుంటెగూడ వచ్చునని వ్యాఖ్యానించెను.[4]

'నఃకా' అను సూత్రము ఊదన్త శబ్దములకు వర్తించుట కభ్యంతరము కానరాదు. అహోబలపతి 'ఆదన్త పాది శబ్దే' అను కారికలో' అ+ఆత్ = ఆత్ అని పదచ్ఛేదము చేసెను.[5] అట్లే

1. ప. బాలస. అజన్త. 6 శ్లో.
2. కవిశిరో. అజన్త. 24 సూ. వ్యాఖ్యలో.
3. అంకే.
4. కవిశిరో. అజంత. 24 సూ. వ్యాఖ్యలో.
5. అంకే సంధి. 16 సూ. వ్యాఖ్యలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



'సర్వేషామేవచ + ఊదన్త శబ్దానాం' అనుచోట 'ఊ + ఉత్ + అన్త = ఊదన్త అని పదచ్ఛేదము చేయవచ్చును. తకార ముచ్చారణార్థ మగును. ఇట్లు 'ఊ' అంతమున గల శబ్దములకు నగాగమము చేయుట కవకాశమున్నందున ప్రాయ శ్శబ్దమున కీ ప్రయోజనమును జెప్పనక్కరలేదు. కావున లక్షణ విరుద్ధమని భావించినచో మహాకవి ప్రయోగములను గూడ నిరాకరించుట యీతని స్వభావము నందున్న విషయమని పై సన్నివేశము వెల్లడి చేయును.

ఇతడు చింతామణి సూత్రములకు, అథర్వణ కారికలకు, నన్నయ్యగారి భారత ప్రయోగములకు మాత్రము ప్రామాణ్యము నంగీకరించెను. ఒకచో నథర్వణ మతమును గూడ దిరస్కరింపక పోలేదు.

ఇతడీ లక్షణములచే సాధింప బడనివిగా దలంచిన మహాకవి ప్రయోగములను లక్షణ వాక్యములందున్న చకారాదులవలన సాధించునేగాని స్వతంత్ర లక్షణములను సామాన్యముగా వ్రాయడు. తాను మున్నగు పదములందలి ఉకారమునకు 'సలోలోశ్చ' (లకార యుక్తమగు న లుకారము యొక్క 'ఉ' కారమునకు లోపము గలుగును.) అను సూత్రమందున్న చకార బలముచే లోపమును జెప్పెను.[1] ఇచట 'తాను' శబ్దమునకు సందర్భమేమియు లేనందున ఆ అర్థమును చింతామణి యుద్దేశించె ననుట కాధారములేదు.

చింతామణిచేగాని కారికావళిచేగాని సాధించుటకు వీలుగాని ప్రయోగములు నన్నయ భారతమున నున్నచో నన్నయ ప్రయోగించుటచేతనే అవి ప్రామాణికములని యతడు చెప్పెను. 'షష్ఠీ విశేషణానాం ప్రథమా స్యాత్' (షష్ఠ్యంత శబ్దముల విశేషణములకు

1. కవిశిరో. అజంత. 75 సూ. వ్యాఖ్య.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ప్రథమ వచ్చును.)[1] అను సూత్రవ్యాఖ్యలో 'విశేష్యము సమాసమందున్నపుడు గూడ నిట్టి విశేషణము వాడవచ్చును.

'ప్రల్లదుండైన యొక్క కుల పాంసను చేసిన దాన దత్కులంబెల్ల' మన్నగు నాచార్య ప్రయోగ మిచట ప్రమాణము' అని చెప్పెను.[2]

చింతామణి లక్షణములకు భారత ప్రయోగము విరుద్ధముగా గనపట్టినపుడు నన్నయ ప్రయోగించుటచే తన్మాత్రమే సాధువనియు, నన్యలు లక్షణవిరుద్ధముగా వాడరాదనియు నితడు నిర్దేశించును.

'అనుతాం స్త్రీణాం సమానాం సర్వస్య స్త్రీ సమస్యచ సులోపః' (ఉదంతములుగాని తత్సమ స్త్రీలింగ శబ్దములకు, అన్ని స్త్రీసమ శబ్దములకు ప్రథమైక వచన ప్రత్యయము లోపించును.) అను సూత్రము ఉదంతమైన 'జరత్కారు' శబ్దమునకు సులోపమును జెప్పదు.[3] అదంత శబ్దములకు సుస్థానమున ‌వుర్ణకము విధింపబడినది. బహువచనాదులు పరమగునపుడు వుగాగమము వచ్చును. ఈవుర్ణక వుగాగమాలను రెండిటిని 'సర్వత్రో దోత్రో ర్వ్య ర్భవతి మువత్' (అకారాన్తములకు ఓకారాన్తములకు నంతట 'వు' వచ్చును. ఇది 'ము' వర్ణకమునకు వలె ప్రథమైక వచనమున విభక్తిగను, ప్రథమా బహువచనాదులు పరమగునపుడాగమముగను వచ్చును.) అను సూత్రము విధించును.[4] వుర్ణక వుగాగమము లొక సూత్రముచే నేక ముఖ

---

1. కవిశిరో. అజంత. 55 సూ.
2. 'విశేష్య స్యాభిన్నత్వే పీవం విశేషణమ్. 'ప్రల్లదుండైన యొక్క కులపాంసను చేసిన దాన దత్కులంబెల్ల 'ఇత్యాద్యాచార్య వచనమత్రమానమ్' అండే వ్యాఖ్య.
3. కవిశిరో. అజంత. 80 సూ.
4. కవిశిరో. అజంత. 43 సూ.

(4)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

ముగా విధింపబడుట వలన వువర్ణమునకు వచ్చులోపము వుగాగమము నకు గూడ గలుగునని యహోబలపతి తలంచెను. ఉదంత స్త్రీలింగము లకు సులోపము రాదుగావున వానికి వువర్ణక వుగాగమములు లోపింప రాదు; నన్నయభట్టు 'జరత్కారున్ మదీయానుజన్' [1] అని వుగా గమ రహితముగా ప్రయోగించెను. ఆయన ప్రయోగించుటచే నా ప్రయోగమునకు మాత్రము సాధుత్వము గలుగునని యహోబల పతి చెప్పెను. [2]

సంస్కృత వ్యాకరణ విరుద్ధముగ నన్నయగారి ప్రయోగము కన్పించినచో దానిని గూడ నితడు మార్చుటకు ప్రయత్నించును. సఖి శబ్దము సంస్కృతమున ఇకారాంతము. దానికి తెలుగులో 'సఖి' అని రూపము. నన్నయ 'సఖుడు సంబంధి శిష్యుడు సవ్యసాచి' అని ప్రయోగించెను. దానినీతడు 'సఖియు' అని మార్చవలసినదని సూచించెను. [3] పూర్వ లక్షణైక చక్షుష్కుడగు నహోబలపతి, వ్యావ హారిక రూపములకు గూడ సాధుత్వమును గల్పించిన వికృతి వివేక మును వ్రాసెననుట పొసగదు.

అథర్వణుని కారికావళి చింతామణ్యాది పూర్వలక్షణములకు బూరక గ్రంథము. అహోబలపతి చింతామణి వికృతి వివేకములను గలిపి బృహద్గ్రంథముగా గూర్చెను. ఆ కూర్పులో నొక సూత్రము క్రింద నుండవలసిన కారిక మఱియొకచోట కానవచ్చు చున్నది.

1. ఆం. భా. ఆది. 2-154 ప.
2. కవిశిరో. అజంత. 45 సూ. వ్యాఖ్యలో.
3. 'సఖుడు సంబంధి శిష్యుడు సవ్యసాచి' ఇతి భీష్మపర్వ వచనే సఖియు ఇత్యేవ పాఠః సాధుః' కవిశిరో. అజంత. 39 సూ. వ్యాఖ్యలో.

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



'దారార్థే ఉత ఉదపి రః' (అదంత పదముః అకారమునకు ఆలు శబ్దము పరమగునపుడు ఉకారమును రేఫయును వచ్చును.)[1] ఇది సంధి పరిచ్ఛేదములో గలదు. దీనికి బూరకమనదగిన

'అజ్ఝలో రా లు శబ్దేన సమానార్థః తా యది
సమాసే తత్ర చోద్రస్యా ద్రేఫ ఏవ క్వచి ద్భవేత్'

(అజంత హలంత శబ్దములకు ఆలు శబ్దముతో సామానాధికరణ్య మున్నపుడు సమాసమున ఉత్వము రేఫయు వచ్చును. ఒకచో రేఫ మాత్రమే వచ్చును.) అను కారిక హలన్త పరిచ్ఛేదమున నున్నది.[2] పై సూత్ర కారికలకు సంబంధ మెంత స్పష్టముగా గనబడుచున్నను నీ వ్యాఖ్యాత సరిగా సంధింపక పోవుటకు హేతువేమిః సూత్రమును వ్యాఖ్యానించునపుడు కారిక స్ఫురణమునకు వచ్చి యుండదు. తరువాత కారిక గుర్తుకు వచ్చుటచే నేదో సంబంధమును గల్పించుకొని కారిక నాతడు జేర్చుకొని యుండును. కారికావళికి కవిశిరో భూషణమునకు గర్త ఒకడే యగుచో నిట్టి వ్యత్యయ మేర్పడుటకు హేతువుండదు. ఇక్లే'అహ మాదీనాం ద్విత్వమ్'(అనుకరణము నందచ్చు పరమగునపుడు 'అహమ్' మొదలగు శబ్దముల చివరి మకారమునకు ద్విత్వము వచ్చును.)[3] అను సూత్ర వ్యాఖ్యలో 'తత్రాచ్యుతో భవేన్నిత్య మత్ర తత్క్వచి దిష్యతే' అనుకారికను జేర్చెను. దీనికి సూత్రముతో గల సంగతి, అర్థము భగవానుని కెరుక. ఈ కారిక నొకరు 'తత్రోతో పుర్భవేన్నిత్యంమస్య తత్క్వచి దిష్యతే' అని మార్చి 'ఇయంధేనువనిమె' మొదలగు రూపములను సాధించిరి.[4]

1. కవిశిరో. సంధి. 34 సూ.
2. అందే హలంత. 10 సూ. వ్యాఖ్య.
3. కవిశిరో. సంధి. 19 సూ.
4. శ్రీ ద్వితింత్రిణి సీతారామకవి అథర్వణ. టీక సంధి. 10 శ్లో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అథర్వాణుడు చింతామణిని, తత్కర్తను నామ మాత్రముగనైన స్మరింపలేదు. అహోబలపతి చింతామణి కర్తను, వికృతి వివేక కర్తను గ్రంథాదిలో స్మరించినాడు, నమస్కరించినాడు.[1] ఈ స్వభావ భేదము గుర్తింపదగినది.

వికృతి వివేకములో నెచ్చటను దైవ స్మరణాదికము లేదు. అహోబలపతి గ్రంథాదిలో 35 శ్లోకములచేత, నడుమ ప్రతి పరిచ్ఛేదమున కాదియందు, చివర నైదు శ్లోకములచేత, 14 పద్యములచేత దైవమును ప్రార్థించెను. అటనట దాను కల్పించు నుదాహరణములందు గూడ దన ఇష్ట దైవమగు శ్రీరామచంద్రుడు ప్రత్యక్షమగు చుండును.

అథర్వాణుడు చేయనట్టి పూర్వకవి స్తుతి, గురు ప్రశంస అహోబలపతి చేసెను. చింతామణి వ్యాఖ్యాతయగు బాలసరస్వతిని గూడ నితడు స్తుతించెను.[2]

అహోబలపతి కవి. అతని వ్యాకరణ వ్యాఖ్యలో గూడ కవిత ఉన్నది. గ్రంథాద్యంత పద్యములందు, అతని స్వీయోదాహృతుల యందు, నీ విషయము స్పష్టమగును. అతడు చేసిన పాణిని స్తుతి చూడుడు.

యద్వ్యాకరణ వైద్యేన హృతా లోకాపవాగ్రుజా
విద్వత్సహస్ర నేత్రం తం దాక్షీ సూను ముపాస్మహే.

(వ్యాకరణ వైద్యముచే జనుల అపశబ్దములనెడు రోగములను దొలగించినవాడు, విద్వాంసులయందు సహస్రాక్షుడు నైనవాడునగు పాణినిని ఉపాసించు చున్నాము.[3]

1. కవిశిరో. కృత్యాది 35 శ్లో.
2. కవిశిరో. కృత్యాది 30 నుండి 55 వరకు.
3. కవిశిరో. కృత్యాది 36 శ్లో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అతని వచనశైలి గూడ నుద్దండ సంస్కృత వ్యాఖ్యాతల పోకడలతో మనోహరముగా నుండును. వచన రచన చేయునపు డాశువుగా వెల్వడిన శ్లోకములు గూడ వ్యర్థపద రహితములై స్పష్టార్థముతో నుండును.

సూత్రద్వయే సవర్ణత్వాద్ గృహ్యేతే దన్త్యజౌ చజౌ
సా సంజ్ఞైవ తయో స్తేన నాన్యా సంజ్ఞా ప్రవర్తతే.

('కచటతపాః పరుషాఖ్యాః, గజడదబాస్తు సరళాః' అను రెండు సూత్రములందు గల చ, జ అను తాలవ్యవర్ణములకు సవర్ణములగుటచే చ, జ, అను దంత్య వర్ణములు గూడ గ్రహింపబడును. కావున చ జ లకు గూడ (క్రమముగా) పరుష సరళ సంజ్ఞలే వర్తించునుగాని యితర సంజ్ఞ (స్థిరము) వర్తించదు.)[1]

వికృతి వివేకకర్త లాక్షణికుడు మాత్రమే. కవిగాడు. ఈ విషయమును బలు కారికలు వెల్లడించును. మచ్చున కొక కారికను జూచెదము.

మహాత్తో ఉమస్తు నిర్లక్స్యా దన్యత్ర స్వతి) నుర్భవేత్
ఇదాదిభ్యస్తు నిత్యం లుగుదన్తాత్తు సవా భవేత్.

(మహాద్వాచకముల ద్వితీయైక వచనమునకు నివర్ణకము వచ్చును. దానికి లోపమును వచ్చును. అమహద్వాచకముల ద్వితీయైక వచనమునకు నువర్ణకము వచ్చును. ఇదంతాదులకు నివర్ణకము నిత్యము. దానికిని లోపము వచ్చును. ఉదంత శబ్దములకు నువర్ణకము వికల్పము.)[2] ఇట 'ఇదంతాదులకు నివర్ణకము నిత్యము. దానికి లోపమును వచ్చును' అను వాక్య సారము 'ఇదంతాదులకు నివర్ణకము

1. కవిశిరో. సంజ్ఞ. 35 సూ. వ్యాఖ్యలో.
2. కవిశిరో. అజంత. 16 సూ. వ్యాఖ్యలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వికల్పము' అని. ఇట చెప్పురీతిలో 'ఢాంక తిరుగుడు' కలదనుట స్పష్టము.

అహోబలపతి అథర్వణుడు చెప్పిన వానిలో గల పెక్కు విశేషములను చింతామణి యందు గల పద సారస్యముచే సిద్ధింపజేసి 'అథర్వణే నా వ్యుక్తమ్' (అథర్వణునిచే గూడ చెప్పబడినది) అని చివర నథర్వణ కారికలను వ్రాయుచుండును. అనగా సూత్రము నందున్న అర్థమునే యథర్వణుడు విశద పరచునని యహోబలపతి భావమన్నమాట. అథర్వణుడట్లు వివరించిన ఘట్టములు లేక పోలేదు గాని విశేషాంశములు చెప్పినచోట గూడ వానిని వివరణ ప్రాయము లని చెప్పుట న్యాయ్యము గాదు గదా! చింతామణి 'మహతోని లా విభక్త్యౌ టాదా వచన ద్వయే క్రమేణాస్తః' (మహ ద్వాచకమునకు తృతీయాది విభక్తులు పరమగునపుడు ఏక వచన బహువచనములందు క్రమముగా నిలలు ఆగమములగును) [1]అని చెప్పెను. ఇచట అమహ ద్వాచక ప్రసక్తి గానరాదు. అథర్వణుడు

శ్లో. శస స్స్యా దుభయత్రాపి ల స్తస్మాట్టాది రుచ్యతే

(మహదమహదర్థములు రెండింటి యందు ద్వితీయా బహు వచనమునకు 'ల' అనునది వచ్చును. ఆ లకారము కంటె బరముగా తృతీయాది విభక్తులు వచ్చును.) అని యమహద్వాచకములకు 'ల'డాగమమును విధించెను. [2]

చింతామణి సూత్రమున 'విభక్త్యౌ' అను నేకవచన ముండుటచే నిగాగమము మాత్రము మహ దేకవచనమున వచ్చుననియు, లడాగమము మాత్ర మమహత్తులకుగూడ ప్రాప్తింపవచ్చునని సూచింపబడెననియు, 'అన్నలతో సరిగెదయ్య అడవులకు' (సభా. 2-88)

1. కవిశిరో. అజన్త. 18 సూ.

2. అందే వ్యాఖ్యలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



మొదలగు నన్నయ్య ప్రయోగములు 'శసస్యాత్' ఇత్యాద్యథర్వణ కారికయు నీ విషయమున బ్రమాణమనియు నహోబలపతి చెప్పెను.[1] ఇట్లు కారిక స్పష్టముగా జెప్పుచున్న విషయమును సూత్రమందలి 'విభక్త్యౌ' అను నేక వచనముచే జ్ఞాపనము చేయుట, ఆ విషయమున నన్నయ ప్రయోగమును జూపుట 'నన్నయ వైయాకరణత్వము సమగ్ర' మని చెప్పుటకే. తానే కారికావళిని వ్రాసి దానికి ప్రామాణ్యమును, గౌరవమును కలిగింపదలచినచో నిట్టిచోట్ల తదనుగుణముగా వ్రాయవలెనేకాని దానికి గలుగవలసిన గౌరవమును సూత్రకారుని కేల సమర్పించును ?

శ్లో. శబ్దానా మన్త్యభాగేషు యోనుస్వారః ప్రదృశ్యతే
తస్యాచి పరతో మస్స్యా త్సర్వత్ర కవిసమ్మతేః

(శబ్దములకు జివర కనబడు ననుస్వారమున కచ్చు పరమగు నపుడు ముకారము వచ్చును.) అను కారిక అహోబలపతి మతమున వ్యర్థము. 'అహమ్' మొదలగు సంస్కృత శబ్దములు మకారాన్తములే. వానికి కారిక అవసరము లేదు.

ఝుం ఝుం మొదలగు నవ్యక్తానుకరణ శబ్దముల కీకారికచే మకారమును జెప్పవలెను. 'ఝుం ఝుం' మొదలగునవి మకారాన్తము లేయని యంగీకరించినచో వానికి గూడ నీకారిక అవసరముండదు. అట్లు చెప్పినచో నష్టముండదు. కాని యథర్వణ వచనమును నిరాకరించుటకు వీలు లేనందున వాని ననుస్వారాన్తములుగా నంగీకరింపవలెనని యహోబలపతి చెప్పెను.[2] ఇచట ఝుం ఝుం మొదలగు వానిని మకారాన్తములుగా నంగీకరించినచో కారిక అక్కరలేక పోవుచుండగా

1. కవిశిరో. అజంత. 18 సూ. వ్యాఖ్యలో.
2. 'తథాత్వే, బాధకా భావే ప్యథర్వణ వచనస్య నిరాకర్తు మశక్యత్వాత్' కవిశిరో. సంధి. 19 సూ. వ్యాఖ్యలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



నథర్వణా కారిక వ్యర్థముగాకుండుటకై వానిని బింద్వంతములుగా నంగీకరింపవలెననుచున్నాడు. తానే కారికలను వ్రాసియున్నచో నిట్టి కారికను వ్రాయుటేల? గ్రంథకర్త గౌరవమునకు భంగము దెచ్చు నిట్టి సమాధానమును జెప్ప నేల?

‘అపరాన్తే సమాసే చ శబ్దే నో బిందురిష్యతే’ (అపరాన్తమున, సమాసమున, శబ్దమున నకారమునకు బిందువు ఇష్టమగును.) అను కారికను వివరించుచు ‘అపరాన్తమనగా బద్య సమాప్తి. అచటనున్న నకారమునకు బిందువు వచ్చునని కారిక చెప్పును. కాని దానికి ప్రయోగ ప్రసిద్ధిలేదు.’ అని వ్రాసెను. [1] ‘ప్రయోగ శరణం వ్యాకరణమ్’ అని కదా ఆర్యోక్తి! ప్రయోగ ప్రసిద్ధి లేనిదానికి లక్షణమును వ్రాయుటేల? తానే కారికావళిని వ్రాసినచో నిట్టి లక్షణమును వ్రాయునా?

ఈ కారికను వేఱొక రీతిగా వ్యాఖ్యానింప వచ్చును. ‘పరము గానిది యపరము. అనగా పూర్వము. దాని యన్తము అని వ్యుత్పత్తి చెప్పినచో బద్య పూర్వార్ధ మగును. పద్య పూర్వార్ధమున కంతమున ద్రుతమునకు బిందువు వచ్చుట కలదు. [2] దీనినే యథర్వణుడు చెప్పి యుండును. ఈ వ్యాఖ్య ప్రకారము అథర్వణుని లక్షణమునకు ప్రయోగ ప్రసిద్ధి లేదని నిరాకరింప నక్కర లేదు. కావున నథర్వణ కారికావళి కర్త అహోబలపతి కాదనియు, నతడు చింతామణి వికృతి విశేషములను గొంతవరకు జోడించి నన్నయ ప్రయోగముల ద్వారా పలు

1. ‘అపరాన్తః పద్య సమాప్తిః. తత్ర స్థితస్య నస్య బిందుః. తస్య న ప్రయోగ ప్రసిద్ధిః’ కవిశిరో. సంధి. 27 సూ. వ్యాఖ్య.
2. “————నా ద్రుపదు దేశములం (ఇది ద్వితీయ పాదాన్తము) బొలుపున నొండు దేశములు ————” నన్నయ భట్టు ఆం. భా. ఆది. 7-8 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



విశేషములను గ్రహించుచు దెనుగున నొక మంచి వ్యాకరణ ప్రస్థానమును బ్రసాదించె ననియు జెప్పవలెను.

ఈ పరిశీలనముచే నథర్వణాహోబలపతుల శీలము, శైలి భిన్నములనియు, కారికల నహోబలపతి చింతామణి సూత్రములతో గొన్నియెడల సరిగా జోడింప లేదనియు, నతఁడు కొన్ని కారికలను వ్యర్థములుగా భావించెననియు, కావున కారికావళి కాతఁడు కర్త కానేరఁడనియు విశదమయ్యెను.

అహోబల పండితీయము ద్వారముననే కారికావళి మొట్టమొదట లోకము మొగము చూచెననియు, దానిలో నుండి ఎత్తి వ్రాసినవే తప్ప విడిగా అథర్వణ కారిక లెవరికి లభ్యము కాలేదనియు పరిశోధకులు చెప్పుచున్నారు.[1] కారికావళి నహోబలపతియే వ్రాసెనని ప్రతిపాదించువారి కీవిషయము గూడ నొక ముఖ్య ప్రమాణమగును. కాని అహోబలపతికి పూర్వమే కారికావళి కొక టీక ఉన్నట్లు అహోబల పండితీయము ద్వారముననే వ్యక్తమగుచున్నది. అది సత్యమయినచో కారికావళి నహోబలపతి వ్రాసెననుట అసంబద్ధము కదా! కావున నా విషయమును బరిశీలింతము.

## అహోబలపతికి బూర్వమే కారికావళికి వ్యాఖ్య

చింతామణి 'అహమాదీనాం ద్విత్వమ్' (అనుకరణ మందచ్చు పరమగు నపుడు 'అహమ్' మొదలగు శబ్దముల చివరి వర్ణమునకు ద్విత్వము వచ్చును.) అని చెప్పినది. నున్నకు ద్విత్వము రానేరదు గనుక మకారము చేసికొనునది. అహమ్మని, కిమ్మని, ఝుమ్మని' అని బాలసరస్వతి వివరించెను.[2]

---

1. సం. ప్ర. వ్యాకరణాలు ౩60 పు,
౨. ప. బాలస. సంధి. ౭ శ్లో. వ్యాఖ్య.

(5)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



"రామదాసోహమ్' ఇత్యాది సంస్కృత వాక్యములకు వాల్లు పరముగా లేనందున మకారాంతత్వము నిర్వివాదముగా నుండును. వాని ననుకరించునపుడు సున్నకు మకారమును చేసికొనుట ఆవశ్యక ముగాదు" అని యహోబలపతి బాలసరస్వతి మతమును ఖండించెను.[1] కాని అథర్వణుడు గూడ

శ్లో. శబ్దానా మన్త్య భాగేషు యోనుస్వారః ప్రదృశ్యతే,
తస్యాచి పరతో మస్స్యా త్సర్వత్ర కవి సమ్మతేః

(కవులందఱు నంగీకరించుటచేతి శబ్దము చివర కనబడు ననుస్వారమున కచ్చుపరముగునపుడు మకారము వచ్చును.) అని చెప్పెను.[2] కావున సున్నకు మకారము వచ్చుట 'ఝుం ఝుం' మొదలగు నవ్యక్త ధ్వని ననుకరించు చోట, 'రామేసుం' మున్నగు బిందువంత ప్రాకృత శబ్దముల ననుకరించుచోట అవసరమగును. అహోబలపతి యీ కారిక నిట్లే సమన్వయించుచు 'వ్యాఖ్యలో నట్లే ఉదాహరింపబడెనని' చెప్పెను.[2] ఇచట వ్యాఖ్యాపదముచే కారికావళి వ్యాఖ్యానమే చెప్పబడెననుట స్పష్టము.[3] తనకు పూర్వమున్న వ్యాఖ్య విషయము నహోబలపతి చెప్పెను గాన అతనికి బూర్వమే కారికావళికి వ్యాఖ్య కలదనవలెను.

కొందరిచటి వ్యాఖ్యా పదముచే బాల సరస్వతీయము చెప్ప బడినదని భావించిరి.[4] బాల సరస్వతి చెప్పిన దాని నహోబలపతి

1. కవిశిరో. సంధి. 19 సూ. వ్యాఖ్య.
2. అందే.
3. 'కింతు ఝుం ఝుం ప్రముఖా వ్యక్తా నుకరణ శబ్దానా మనుకరణే ఏతద్వచనమ్. రామేసుం ఇత్యాది బింద్వన్తానా మనుకరణే ప్యస్య వినియోగ ఇతి బోధ్యమ్; వ్యాఖ్యాయాం తథైవో దాహృతత్వాచ్చ'
4. కవిశిరో. సంధి. వ్యాఖ్యానువాదము ఆం. ర. సం. ముద్రణము (1965), 245 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఖండింపనే ఖండించినాడు. పిదప కారికను సమన్వయించునపుడే వ్యాఖ్యా ప్రసంగమును దెచ్చినాడు. కావున నీ వ్యాఖ్య కారికావళికి చెందినదని చెప్పుట యుక్తము. 'ఝుం ఝుం మొదలగు నవ్యక్తానుకరణ శబ్దములను గూడ మకారాన్తములే యనుకొనినచో నీ విధి యనవసరమగును గదా! అని శంకించుకొని 'అట్లయినచో బాధ ఉండదుగాని ఆథర్వణ వచనమును నిరాకరించుట కశక్యము గావున వీనిని బింద్వంతములుగానే గ్రహింపవలె'నని యహోబలపతి చెప్పెను.[1] ఈ ప్రసంగము గూడ ప్రస్తుత విషయము కారికావళికి జెందినదియని సూచించును.[2] ఝుం ఝుమ్మని, రామేసుం అను నుదాహరణములు బాలసరస్వతీయములో లేవు. అహోబలపతి యీ పదముల నుదాహరించి 'వ్యాఖ్య యందట్లే ఉదాహరింపబడిన'దనుటచే 'బాలసరస్వతీయము వేరు; ఈ వ్యాఖ్య వేఱు' అని సూచితమగుచున్నది.

మఱికొన్నిచోట్ల గూడ కారికావళి వ్యాఖ్యా ప్రసక్తి కనబడును. అథర్వణుడు

శ్లో. చంద్ర శార్దూల నాగాద్యాః పరే శ్రేష్ఠార్థగోచరాః
ముడుజ్జన్తో మహాత్మార్థే ఽమహాత్మార్థే రుచిర్యది.

(చంద్ర శార్దూల నాగాది పదము లుత్తర పదముగా నుండి శ్రేష్ఠత్వమును దెలుపును. రుచి ఉన్నచో విశేష్యము మహాత్మార్థమున నున్నపుడు ముపర్ణకము, విశేష్య మమహాత్మార్థమున నున్నపుడు డుజ్వర్ణకమును గూడ ప్రవర్తింపవచ్చును.) అని చెప్పెను. 'విశేష్య మమహాత్మగా నున్నపుడు స్వార్థమున డుజ్ వచ్చుటకు కాంతా

1. 'నచ తేషా మపి మాన్తత్వమ్. తథాత్వే బాధకా భావే ప్యథర్వణ వచనస్య నిరాకర్తు మశక్యత్వాత్' కవిశిరో. సంధి. 19 సూ. వ్యాఖ్యలో.

2. కవిశిరో. అజన్త. ఆ. ర. సం. ముద్రణము, (1965), 292 పుట,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



చంద్రుడు అని వ్యాఖ్యాత లుదాహరించి'రని అహోబలపతి చెప్పెను.[1] ఇది గూడ అహోబలపతికి పూర్వము కారికావళికి వ్యాఖ్య కలదనుటకు ప్రమాణము.

'ప్రాకృతే తద్భవే చాపి చజౌ దన్త్యభవౌ స్మృతౌ' (ప్రాకృత మున తద్భవమున చజలు దన్త్యములు) అను కారికలో ప్రాకృత పదమునకు ప్రాకృత సమమను నర్థమును నృసింహుని గ్రంథము చెప్పి నదట. అహోబలపతి మొదట దాని ననువదించి పిదప ప్రాకృత శబ్దము ప్రాకృత పరమే యని తన అభిప్రాయమును జెప్పెను.[2] ఈ విషయ ముచే వికృతి వివేకమునకు అహోబలపతికంటె పూర్వమే వ్యాఖ్యాన మున్నట్లు స్పష్టమగుట మాత్రమేకాక తత్కర్త నృసింహుడను విష యము గూడ వెల్లడి అయినది.

కావున నహోబలపతి కంటె పూర్వమే కారికావళికి వ్యాఖ్య గలదనుట సత్యసమ్మతము.

## ఆ టీక స్వరూప మేది ?

అహోబలపతికి బూర్వమే అథర్వణ కారికావళి కొక టీక కలదని నిరూపింపబడినది. దాని స్వరూపమును గనుగొనవలయును.

ఆ టీక కారికలకు బూర్తి వివరణమును జేసెననుటకు వీలులేదు. కొన్ని కారికలహోబలపతికి సరిగా నర్థము కాలేదు. టీక కారికార్థ

---

1. 'విశేష్యస్యాఽ మహత్త్వే పి స్వార్థే వృత్తా వుదాహరణం కాన్తా చంద్రుడు ఇతి వ్యాఖ్యాతృభి రుదాహృతమ్' అంధ్ర 294 పుట.
2. ప్రాకృత తద్భవే చాపీ త్యథర్వణ సూత్రే) ప్రాకృత శబ్దస్య ప్రాకృత సమ పరత్వం నృసింహ గ్రంథ రీత్యా వ్యాఖ్యాతమ్. వస్తుతస్తు ప్రాకృత శబ్దస్య ప్రాకృత పరత్వమేవ. అంధ్ర సంజ్ఞ. 156 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



మును బూర్తిగా వివరించినచో నహోబలపతి కారికలను బూర్ణముగా నర్థము చేసికొనెడివాడు గదా !

అపరాన్తే సమాసేచ శబ్దేనో బిందు రిష్యతే

(అపరాన్తమున, సమాసమున, శబ్దమున నున్న నకారమునకు బిందువు వచ్చుట ఇష్టము) అను కారిక యొద్ద అహోబలపతి 'అపరాన్తః పద్య సమాప్తిః. తత్ర స్థితస్య నస్య బిందుః. తస్య నప్రయోగ ప్రసిద్ధిః" (అపరాన్త మనగా బద్య సమాప్తి. అచట నున్న నకారమునకు బిందువు వచ్చును. దానికి ప్రయోగ ప్రసిద్ధిలేదు) అని వ్రాసెను.[1] 'ప్రయోగ శరణం వ్యాకరణమ్' అని ఆర్యోక్తి. ప్రయోగములు లేనిచో నీ లక్షణము నథర్వణుడేల చెప్పును ? టీకలో దీనికి సరియగు వివరణమున్నచో నహోబలపతి కారిక విలువను దగ్గించునట్టి పై వ్రాత నేల వ్రాయును ?

జని చాత్ర భవే దేని రిత్యాహ మృదుభాషణః

అనుకారిక యొద్ద "మృదు భాషణీయం రూపంతు న ప్రసిద్ధమ్' (మృదు భాషణీయ రూపము ప్రసిద్ధముగాదు) అని వ్రాసి టీకను వ్రాయలేదు.[2] ఇచట మృదుభాషణుడు చెప్పిన రూపమేదో వ్రాసి, పిదప నది యప్రసిద్ధమని చెప్పినచో బాగుండెడిది. అథర్వణు డిష్టపడని 'తేలింపు' వంటి ఇంప్వంతములను, 'పొందడము' వంటి అడ ప్రత్యయాంతములను గూడ అప రూపములుగా నుదాహరించిన అహోబలపతి[3] మృదుభాషణీయ రూపమునప్రసిద్ధమని చెప్పి ఉదాహరణము నీయ కుండుట వింతగాదా ? ఆటీక ఉదాహరించినచో మృదు భాష

1. అం.దే. సంధి. 17 సూ. వ్యాఖ్యలో.
2. కవిశిరో. అజంత. 52 సూ. వ్యాఖ్యలో, ఆ. ర. సం. నాగరి ప్రతి (1965), 360 పుట.
3. అం.దే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ణీయ రూపము నతడు గూడ ఉదాహరించి యుండెడివాడే. కావున కారికావళి టీక సమగ్ర వివరణమును జేయలేదనుట స్పష్టము.

ప్రాకృతే తద్భవే చాపి చజౌ దన్త్యభవౌస్మృతౌ

(ప్రాకృతమున, తద్భవమందు చజలు దంత భవములుగా దలపబడినవి.) [1] అను కారికయొద్ద ప్రాకృతే= ప్రాకృత సమే (ప్రాకృత సమమందు) అని యర్థమును వ్రాసెను. ఒక 'పేరాగ్రాఫు'నకు దరువాత

"ప్రాకృతే తద్భవే చాపీత్యథర్వణ సూత్రే ప్రాకృత శబ్దస్య ప్రాకృత సమ పరత్వం నృసింహ గ్రంథ రీత్యా వ్యాఖ్యాతమ్. వస్తుతస్తు ప్రాకృత శబ్దస్య ప్రాకృత పరత్వమేవ. 'చజౌతజ్జే ప్రాకృతేచ దన్త్యావేన న సంశయః' ఇత్యధోక్షజాచార్య వచనాత్"

("ప్రాకృతే తద్భవే చాపి"అను నథర్వణ సూత్రమందు ప్రాకృత శబ్దమునకు ప్రాకృత సమమని నరసింహుని గ్రంథము ననుసరించి వ్యాఖ్యానింపబడినది. "తద్భవమున, ప్రాకృతమందు చజలు దన్త్యములు గలవు. సంశయములేదు." అను నధోక్షజాచార్యుల వచనమువలన పై సూత్రములోని ప్రాకృత శబ్దము ప్రాకృత భాషనే తెలుపును.) అని వ్రాసెను. [2] దీనివలన నరసింహ పండితుడు కొన్ని పదముల కర్థమును వివరించెనని తెలియును. ఇతడే టీకా కర్త.

అహోబలపతి నమశ్శబ్దము ననుకరించు విషయమున నృసింహ మతము నిట్లు చెప్పెను."అత్రనృసింహేనోక్తమ్. 'హరయే జిత మరుదరయే' ఇత్యాది రామాభ్యుదయ పద్యే 'దేవ దేవాయ నమో' ఇతి ప్రయుక్తమ్. అత్ర నమో ఇత్యోదన్త మవ్యయమ్.

---

1. అందే, సంజ్ఞ 11 సూ. వ్యాఖ్యలో. ఆం. ర. సం. ముద్రణము 155 పుట.
2. అందే 156 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



యద్యప్యథర్వణ గ్రంథే 'నమశ్శబ్ద విసర్గస్య లోప ఓత్వమపీష్యతే' ఇత్యుక్తమ్. తథాపి శుద్ధ సంస్కృతే తదయోగాత్ పృథ గవ్యయమే వేతిజ్ఞేయమ్. వైకృతపద ప్రయోగే సత్యనుకృతౌ ఓదన్తా వ్యయస్య ప్రయోగో నాస్తీతి జ్ఞాపయత్యా థర్వణ మోత్వ విధానమ్. అన్యథా ఫలైక్యే సతో ర్యత్వ విధానం వృథాస్యాదితి, తేన హరయే జిత మరుదరయే ఇత్యాది పద్యేషు తస్య ప్రయోగేపి 'పాశహస్తాయ నమో నమో యనుచు దక్షత వారికి మ్రొక్కి వెండియున్' ఇత్యాదావోత్వమేవేతి నిర్ణయః"[1]

'హరయే జిత మరుదరయే' అను రామాభ్యుదయ పద్యమందు చివర నమో అను ఓదంత సంస్కృతావ్యయము ప్రయోగింపబడిన దనియు, 'పాశ హస్తాయ నమో నమో యనుచు దక్షత వారికి మ్రొక్కి' అను ప్రయోగమున 'నమశ్శబ్ద విసర్గస్య' ఇత్యాదికారికచే ఓత్వము వచ్చుననియు పై నృసింహుని చర్చకు సారాంశము. దీనిచే అథర్వణ కారికావళి టీకలో అటనట చర్చలు, కొన్ని యుదాహరణములు గలవని తెలియుచున్నది. అహోబలపతికి బూర్వమందున్న టీకలో అథర్వణ కారికలందున్న కొన్ని పదముల కర్థములు, అవసరమైనపుడు చర్చలు, కొన్ని యుదాహరణములు గలవని యీపరిశీలనముచే సిద్ధించిన విషయము.

అహోబలపతి చింతామణిని ప్రధానముగా వ్యాఖ్యానించుచు విషయ సమగ్రత కొఱ కథర్వణ కారికలను గొన్నిటిని జేర్చుకొనినాడు. నృసింహ పండితుడు కారికావళిని వ్యాఖ్యానించుచు నట నట చింతామణి సూత్రములను గూడ నుదాహరించినాడు.

భవంతి కేచిచ్ఛబ్దాస్తు సాజ్గ త్యైనైవ సాధవః

(కొన్ని శబ్దములు సంధి చేతనే సాధువులగును) అను కారికచే 'చింతాకంత నెపంబు' అను రూపము సాధువైనదని నృసిం

1. కవిశిరో. సంధి. 20 సూ. వ్యాఖ్యలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



హుడు చెప్పెను. [1] ఈ కారికచే ఆ రూపమును సాధింపనిచో 'షష్ఠ్యా ఉతో ఽచి నుమ్మే'(షష్ఠ్యేక వచన సమాసమున ఉకారాంత పదమున కచ్చు పరమగునపుడు 'నుమ్' వచ్చును) [2] అను సూత్రముచే రాదగిన 'నుమ్' 'చింతాకంత' అను రూపమున కానరానందున నీరూప మసాధు వనవలసి వచ్చునని నృసింహుడు చెప్పెనట. [3]

పై సందర్భమున కారికా వివరణమున చింతామణి సూత్రము నాతడుదాహరించెనను విషయము స్పష్టమే. కారికా సంబంధము లేకుండ చింతామణిని నృసింహుడు వివరించిన ఘట్టము గాని, చింతామణిని వివరించు సందర్భమున నాతడు కారిక నుదాహరించిన ఘట్టము గాని కవిశిరో భూషణములో మనకు లభింపదు.

కావున నృసింహుడు కారికావళికి టీకను వ్రాయుచు నడుమ కొన్ని చింతామణి సూత్రములనుగూడ నుదాహరించెనని చెప్పుట ఉచితమనిపించును.

## నృసింహుడు 'విరకాన్' ఇత్యాదిశ్లోకమును వ్యాఖ్యానించెనా?

వికృతి వివేకమును నృసింహ పండితు డహోబలపతికిపూర్వమే వ్యాఖ్యానించెననియు, కొన్ని కారికలకు చింతామణితో సంబంధ ముండుటచే నట నట చింతామణి సూత్రములను గూడ నుదాహరించె ననియు గ్రహించితిమి.

---

1. కవిశిరో. సంధి. 2వ సూ. వ్యాఖ్య.
2. అందే 17 సూ. వ్యాఖ్య.
3. 'ఏత ద్వచనసామర్థ్యా దేవ చింతాకంత నెపంబు ఇత్యాదేః సాధుత్వమ్. అన్యథా 'షష్ఠ్యా ఉతో ఽచి నుమ్మే' ఇతి ప్రాప్త నుమ భావాత్ . . . అసాధుత్వ మేవ స్యాత్ . . . ఇతి నృసింహః' అందే 8 సూ. వ్యాఖ్యలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఒకరు 'విరళాన్' ఇత్యాది శ్లోకమును అప్పకవి బాలసరస్వతుల వివరణములను జూచి నృసింహుడు వ్యాఖ్యానించెనేమో అని యనుమానించుచున్నారు.[1] అది నిజమగుచో నృసింహుడు చింతామణికి గూడ వ్యాఖ్యాత అని చెప్పవలసి యున్నది. కావున నా విషయమును బరిశీలింతము.

'ఇహాతు ప్రవ్యాహార్యం సంకేతిత సుప్రసిద్ధమేవ పదమ్' అను 'విరళాన్' ఇత్యాది శ్లోకభాగము "సంస్కృతమునందలి సంకేతిత సుప్రసిద్ధ పదమునే తెనుగునకు దెచ్చుకొనవలెను" అని చెప్పినది. ఇచట 'ప్రవ్యాహార్యమ్' అను పదమున 'యత్' అను కృత్య ప్రత్యయమున్నది. దీనికి విధి అర్థము. 'ప్రవ్యాహార్యమ్' అను దానికి 'ప్రయోగింపవలెను' అను నర్థము చెప్పి, అట్టి పదములను తప్పక ప్రయోగింప వలెనను విధి గోచరించుచున్నదనియు, 'సుప్రసిద్ధ మేవ' అను చోట 'ఏవ' అను నిశ్చయార్థముండుటచే సంకేతము లేనట్టివియు అప్రసిద్ధము లయినవియు నగు పదములను వాడరాదను నిషేధము ద్యోత్యమగుచున్నదనియు నహోబలపత్యాచార్యుడు చెప్పెను.[2]

బాల సరస్వతి సంకేతిత సుప్రసిద్ధ పదములను వాడవలెనను మాటకు 'ప్రయోగ ప్రసిద్ధ మయినచో గ్రామ్యమయినను ప్రయోగార్హమే' యని ప్రతిపాదించెను.[3] దాని నప్పకవి యంగీకరించి "పినెన్, కనెన్, చేసెన్ మొదలగు రూపములు గ్రామ్యములయినను ప్రయోగార్హములే" యని తెల్పెను.[4] అహోబలపతి

1. ఆం. వ్యా. వికాసము ప్రథమ. 428 పుట.
2. కవిశిరో. సంజ్ఞ. 43 సూ. వ్యాఖ్యలో.
3. ప. బాలస. సంజ్ఞ. 16 సూ. వ్యాఖ్య 13 పుట.
4. కవిశిరో. సంజ్ఞ. 43 సూ. వ్యాఖ్యలో.

(6)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



యీ రూపములను కారికలచే సాధించి "ఇవి గ్రామ్యములు గావు. కావున బాలసరస్వతి చెప్పిన గ్రామ్యమునకు 'నీ వెఱ్ఱి బంగారు గాను,' మొదలగు గ్రామ్యములుదాహరింప దగినవి" యని తెల్పెను.[1]

సంస్కృతమున నిష్ఠ్యూతము, ఉద్గీర్ణము, వాంతము మొదలగు శబ్దములు క్రమముగా ఉమ్మి, త్రేనుపు, క్రక్కు అను నర్థములలో గ్రామ్యములయినను గౌణ లక్షణచే వీనిని ప్రయోగింప వచ్చునని దండి మహాకవి చెప్పెను.[2] వీని వలెనే తెలుగున గల 'క్రక్కు' అనునది గూడ స్వార్థమున గ్రామ్యమగుచున్నది. 'అపాంగ మాలికల్ మెఱుగులు గ్రక్కన్' అను ప్రయోగములో 'క్రక్కు' అను పదము గ్రామ్యము. ఇది ప్రయోగ ప్రసిద్ధము. గ్రామ్య మయినను ప్రయోగార్హము అను బాల సరస్వతి సిద్ధాంతము ప్రకారము సాధువగునని యహోబలపతి చెప్పెను.[3] నృసింహ పండితుడు దండివలె నిది గౌణ లక్షణచే సాధువనెనట.[4] ఇచట గమనింపదగిన విషయమిది. గ్రామ్యత శాబ్దికము, ఆర్థికము అని రెండుగా విభజింపవచ్చును. చింతామణి సంకేతిత సుప్రసిద్ధ శబ్దములనే వాడవలె ననినది. బాలసరస్వతి 'చింతామణి ప్రసిద్ధ శబ్దములకు ప్రాధాన్య మిచ్చినందున ప్రసిద్ధ గ్రామ్యములు గూడ వాడదగినవే' యనెను. అప్పకవి దాని నంగీకరించి విసెన్, కసెన్ అను నుదాహరణముల నొసగెను. ఇచట బాల సరస్వతి, అప్పకవి శాబ్దిక గ్రామ్యములను గూర్చి ప్రసంగించిరి, ఆర్థిక గ్రామ్యతగల నిష్ఠ్యూతము, ఉమ్మి మొదలగు శబ్దములు వ్యాకరణమునుబట్టి అసాధువులు కావు. కాని కావ్యములలో నివి వాచ్యార్థమున జుగుప్సావహముగా నుండును. కావున గౌణ లక్షణచే నర్థాం

---

1. అందే.
2. అందే.
3. అందే.
4. అందే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



రమున వానిని వాడవచ్చునని దండి చెప్పెను. దానిని నృసింహుడంగీకరించెను. కావున బాలసరస్వత్యప్పకవులు చెప్పిన దానికి దండి నృసింహులు చెప్పినదానికి సంబంధమే లేదు. చింతామణి చెప్పిన సంకేతిత సుప్రసిద్ధములనుగూర్చి నృసింహు డెత్తుకొనలేదు.

వచ్చిన సమస్య పేదనగా గ్రామ్యముగా నప్పకవి యిచ్చిన కనెను, వినెను అను వాని నహోబలపతి సాధించి గ్రామ్యతను తొలగించెను.[1] కావున బాల సరస్వతి వచనమునకు ప్రయోగార్హము లయిన గ్రామ్యముల నాతడుదాహరింపవలసి యుండెను. అందుచే శాబ్దికార్థిక గ్రామ్యతల నేకము చేసి క్రక్కు మున్నగు వానిని యుదాహరించెను. కాగా నన్నయ బాలసరస్వత్యప్పకవుల వచనములకు నృసింహుని మతమునకు నేమియు సంబంధము లేదనియు, నహోబలపతి వచనముచేతనే యీ రెండింటికి సంబంధమున్నట్లు భాసించెననియు తేలుచున్నది. కావున నృసింహుడు 'విరళాన్' ఇత్యాది శ్లోకమును వ్యాఖ్యానింప లేదని స్పష్టమైనది. ఈ పరిశీలనముచే నృసింహుడు కారికావళికి టీక వ్రాసెనేకాని చింతామణికి గాదని వెల్లడి యగును.

## కారికావళి కాలము

అహోబలపతి కారికావళిని వ్రాయలేదని నిర్ణయమైనది. మరి దానికి కర్త ఎవరు? అతని కాలమేది అను విషయములు పరిశీలింపదగినవి.

అహోబలపతి కారికావళికి కర్త అథర్వణుడని చెప్పెను. కారికలకు టీకను వ్రాసిన నృసింహ పండితుడీ కారికల నథర్వణ కృతములుగా వ్యవహరించెను. కావున నథర్వణుడే దీనికి కర్తయనియంగీకరించుట యుక్తము.

1. కవిశిరో. సంజ్ఞ. 20 సూ. వ్యాఖ్య.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



## వీరిరువురు భిన్నులే

తెలుగు వ్యాకరణములలో త్రిలింగ శబ్దాను శాసనము, వికృతి వివేకము, అథర్వణుని పేర వినబడు గ్రంథములు. ఈ రెండు గ్రంథములకు కర్త ఒకడా, భిన్నులా అను విషయము పరిశీలింప దగినది.

త్రిలింగ శబ్దాను శాసనము 10 కాండముల గ్రంథము.[1] దీనిలో 103 శ్లోకము లున్నవి. ఇందు కృతి కర్త చతుర్వేద విదులలో శ్రేష్ఠుడనియు,[2] చతుష్షష్టి కళాధుర్యుడనియు,[3] ప్రశంసింపబడెను. గ్రంథము సర్వ లక్షణ లక్షితమని చెప్పబడెను.[4]

వికృతి వివేకమున 242 శ్లోకములున్నట్లు తెలియును. కాని అందు కృతి కర్త ప్రసక్తిలేదు. కృతిని గూర్చి ప్రశంస కానరాదు. త్రిలిఙ్గ శబ్దాను శాసనమున ఇతర వైయాకరణుల వచనములు నామ ప్రదర్శన పురస్సరముగా నుద్ధరింపబడినవి.[5] వికృతి వివేకములో నితరుల అభిప్రాయములను గ్రంథకర్త తన శ్లోకములతో సంగ్రహించెను గాని వారి వాక్యములను యథా తథముగా నుద్ధరింపలేదు. త్రిలింగ శబ్దాను శాసనము స్వతంత్ర గ్రంథము. వికృతి వివేకము శేష గ్రంథము. త్రిలింగ శబ్దాను శాసనమునకు వికృతి వివేకమునకు శైలిలో భేదమున్నది. త్రిలింగ శబ్దాను శాసనమున పరుష సరళ సంజ్ఞలు లేవు. వికృతి వివేకమున కలవు.[6] త్రిలిఙ్గ శబ్దాను శాసన

1. కాకినాడ యందున్న ఆంధ్ర సాహిత్య పరిషత్తు ప్రతియందు 9 కాండములే యున్నవి.ఇది విభజన వైవిధ్యముచే నేర్పడిన భేదము.
2. త్రిలింగ శబ్దాను శాసనము 1- కాం. 2 శ్లో.
3. అందే గద్య.
4. అందే 4 శ్లో.
5. త్రిలింగ శబ్దాను శాసనము. 8 కాండ, బాహ్య స్వత్వ సూత్రములు.
6. కవిశిరో. సంధి. 31 శ్లో. వ్యాఖ్యలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



మున పేర్కొనబడిన హేమచన్ద్రి, కణ్వ, పుష్పదన్త, పౌలస్త్య రావణ, బృహస్పతి అను వైయాకరణుల నామములు వికృతి వివేకములో లేవు. వికృతి వివేకములో నున్న శృంగార భూషణ, హరి, శౌరి, శ్రీకవి మొ॥ వైయాకరణ నామములు త్రిలింగ శబ్దానుశాసనమున గానరావు.

త్రిలింగ శబ్దానుశాసనము కంటె ఆంధ్ర శబ్ద చింతామణి, బాల సరస్వతీయము, కవిజన సంజీవని, అప్పకవీయము విస్తృతి గల వ్యాకరణములు. వీనికి శేష గ్రంథమైనది వికృతి వివేకము. కావున త్రిలింగ శబ్దానుశాసన వికృతి వివేకములకు కర్త ఒకడు కానేరడు. వీరిలో వికృతి వివేకకారుడు ప్రాచీనుడు కావలెను.

## ఇతని కాలము

ఇతని కాలము నెఱుంగవలెను. దీనికి వికృతి వివేకములో గానవగు కొన్ని యాంతరములగు నాధారములను జూచెదము. అథర్వణ కారికావళిలో సంగీత కవితను గూర్చి,

శ్లో. సంగీత కవితాయాంతు గణాదౌ యతి రుచ్యతే
ప్రాసోహి నాతి సామీప్యే నాతి దూరే విధీయతే

(సంగీత కవిత యందు గణమున కాదిని యతి చెప్పబడును. దీనికి మిక్కిలి దూరముగను మిక్కిలి దగ్గరగను గాకుండ ప్రాసము విధింపబడుచున్నది.) అని కలదు. ఇది పద కవితకు సామాన్య లక్షణమని యహోబలపతి చెప్పెను. [1]

గీతే తాలానుగుణ్యేన హ్రస్వస్యాపి దీర్ఘ సంశ్రుతిః
హ్రస్వ శ్రుతిస్తు దీర్ఘస్య దోష ఇత్యుచ్యతే బుధైః

1. కవిశిరో. అజంత. 85 సూ. వ్యాఖ్యలో, నాగరి లిపి ప్రతి, ఆం. ర. సం. (1965), 442 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



(పాట యందు తాళము ననుసరించి హ్రస్వము దీర్ఘము వలె పొడవుగా వినబడ వచ్చును. దీర్ఘము హ్రస్వముగా వినబడుట దోషమని పెద్దలందురు.) [1] ఇది సంగీత కవితకు జెందిన లక్షణము. తెనుగున నిట్టి కవితకు గౌరవమును దెచ్చిన ఘనత తాళ్ళపాక అన్నమాచార్యులది. (క్రీ. శ. 1424-1503). ఆయనకు దరువాత దీనికి లక్షణ మేర్పడి యుండవచ్చును. అదియే నిజమయినచో కారికావళి అన్నమాచార్యులకు దరువాతి దగును. కారికావళిలో రేఫఱకారములకు చెందిన విశేషములను దెలుపు కారికలు కొన్ని కలవు.

శ్లో. క్రియాన్తే చాన్యవర్ణే చ లఘురేఫాః ప్రకీర్తితాః
ద్వివిధా దిదుతశ్చస్య రయవౌచ కగౌ తథా
చజౌ పబౌ తదౌ వర్ణాసనరౌ వన సంయుతాః
ఏతేద్వితయ సంయుక్తా రేఫోన్యత్రతు సమ్మతః [2]
లఘుర్నాస్తి జకారస్యా ఽలఘుస్స స్యాత్కదాపి న,
లఘువ శ్శిఖి శైలాగ్నయో ఽన్యే ఖగజ బర్హిషః
వేదాశ్చైతే ప్రయోగేషు స్యురుచ్చారణ భేదతః
యథా యథం ప్రయోగార్హా రేఫా స్సర్వే ప్రయోగతః
అన్యేన్తరితు సదృశో న్యే నయుక్తాః కదాపి చ
కేచి ద్వదన్తి చ లఘూన్ బిందు బాణ శిలీముఖాన్
తథా వదన్తి కేచిత్తు హర్యఙ్ఘ్రిత్రిశరాన్ పరాన్
అనిశ్చయో భవేద్యత్ర గ్రామ మానుష నామసు
రేఫయో ర్నిశ్చయ స్తత్ర రేఫమాత్రైక గోచరః

1. అంతే.
2. ఇచట ఆ. ర. సం. వారి కవిశిరోభూషణములో (1965) 'రేఫో ప్యత్రతు సమ్మతః' అని యున్నది. కాని వారి అనువాదమున 'రేఫోన్యత్రతు సమ్మతః' అను నదియే వ్యాఖ్యానింపబడెను. కావున మూలమందలిది ముద్రణ స్ఖాలిత్యమని భావించి, వారి అనువాద పాఠ మిచట జూపబడెను. కవిశిరో. 184, 185 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వీనిలో "లఘువశ్శిఖిశైలాగ్నయః" ఇత్యాదికారికలు సాధుశకటరేఫల సంఖ్యను తెల్పునవని కొందఱు వ్యాఖ్యానించిరి.[1] వఝుల చిన సీతారామస్వామి శాస్త్రిగారు సాధు శకటరేఫలుగల కొన్ని పదములకు శైలాది పదములు వాచకములని వ్యాఖ్యానించిరి. వారు నన్నయ భారత భాగమందలి రేఫ ఱకారములనే యీ కారికలు చెప్పుచున్నవని భావించినారు. కాని వారి యూహకు కొన్ని యాటంకములున్నవి. పై కారికలలో 'కేచిత్' అను పదముచే నితరుల మతములు సూచింపబడినవి. కేవలము నన్నయ భారతస్థ రేఫఱకారములనే యాతఁడు విశదీకరింపదలచినచో నితరుల మతములను జేర్కొనుట కుదురదుగదా!

మఱియు శ్రీ వఝులవారీ కారికలకు సముచితమైన వ్యాఖ్య చేయుటకు కొన్ని మార్పులను జేసినట్లు స్వయముగా దెల్పియున్నారు.[2] ఏ ప్రతిలోను గానరాని విధముగా పాఠములను మార్చినచో తమ అభిప్రాయములు దెలియును గాని మూలకర్త ఉద్దేశ్యములు వెల్లడిగావుగదా! వారి వ్యాఖ్య ప్రకారము 'లఘువశ్శిఖిశైలాగ్నయః' ఇత్యాది కారికలు గ్రంథకర్త అస్వరసముగా జెప్పినవి.[3] అవ్యాప్త్యాది దోష దూషితములు, ఏక దేశమాత్ర నిరూపకములగుటచే ప్రయోజనకారులుగానివి.[4] తన కారిక లిట్టివని యెఱిగిన యే గ్రంథకర్తయైనను వానిని తన గ్రంథము నుండి యేల తొలగింపకుండును?

1. కవిశిరో. సంజ్ఞ. 19 సూ. వ్యాఖ్య.
2. 'నా జేసిన యలంతి సవరణములు శంకాస్పదములుగా నేరవనియు"
'నా సవరించిన యల్పమగు సవరణము చేయక తీరదనియు"
వై. పా. 475, 419 పుటలు.
3. అందే. 468 పు.
4. అందే. 469 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కావున వీరి వ్యాఖ్య సముచితమనుటకుగాని, గ్రంథమునకు గౌరవ మును గలిగించునని కాని చెప్పుటకు వీలులేదు.

పై కారికలలో రేఫఱకార నిర్ణయమున నితరుల మతములు పేర్కొనబడినవి. అనగా నా కారికలకు ముందు రేఫఱకార నిర్ణయ గ్రంథములు కొన్ని వెలువడి యుండవలెను. వానికి కారికలు సవరణ మునుగాని, సంగ్రహీకరణమునుగాని జేసియుండవచ్చును. తెలుగు లక్షణ వాఙ్మయములో 16వ శతాబ్ది పూర్వార్ధమున నుండిన తాళ్ళపాక తిరు మలయ్య, చిత్రకవి పెద్దన రేఫఱకార నిర్ణయములను వ్రాసినారు. అంతకు ముందున్న ఆంధ్ర భాషా భూషణము, కవిజనాశ్రయము, కావ్యాలంకార చూడామణి, అనంతుని ఛందము మొదలగువానిలో రేఫఱకార నిర్ణయములు లేవు. అప్పకవి 'తాళ్ళపాకాన్వయోదంచత్ పూర్ణ ధవళ దీక్షితి పెద్ద తిరుమల దేశికుండు' మొదలయినవారు రేఫ ఱకార నిర్ణయములను రచించినారని తెల్పుటచేత నిట్టి రచనములను చేసిన వారిలో తిరుమలయ్యయే యాద్యుడుగావచ్చును.[1] ఇతడు "...... రేఫలును ఱాలు వర్ణించెదమున్ మెచ్చగ నాదికవీశ్వరు లచ్చ పదంగృతుల జెప్పినటువలె ......"[2] అని పూర్వకవులు ప్రయో గించిన రేఫఱకార ఘటిత పదములను పట్టికగా నిచ్చినారు. అందు వలన "పెఱమూకలు, పెఱచేతను"[3] అను విధముగా ఇచ్చిన పదములే శబ్దాంతర సంయోగమున మరల నుదాహరింపబడినవి. ఇట్లు చేయుట యిది ప్రాథమిక యత్నమని సూచించును. ఇట్టి గ్రంథములు కొన్ని వెలువడి నచో దరువాత సాధు రేఫ ఘటిత ధాతువులు బండి ఱాలతో గూడిన ధాతువులు నుదాహరించుట పై పద్ధతికన్న మంచిపద్ధతియని తోచును.

1. అప్పక. 2 ఆ. 196 ప.
2. రేఫఱకార నిర్ణయము ఆం. సా. ప. పత్రిక, కాకినాడ: శ్రీ కలువల పల్లి సత్యానందంగారి గ్రంథాలయం, ఏలూరు: 147 సం. 429 పు.
3. అం.దే. 37 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



బద్దెపూడి భద్రన్న గూడ రేఫఱకార నిర్ణాయక పద్యములను వ్రాసి నట్లు తెలియుచున్నది. [1] కాని యాతడేకాలమువాడో స్పష్టముగా తెలియదు. తిరుమలాచార్యులకు తరువాత అప్పకవి, కూచిమంచి తిమ్మకవి మొదలగువారు రేఫఱకార నిర్ణయ పద్యములను వ్రాసినారు. తిరుమలయ్య, చిత్రకవి పెద్దనల రేఫఱకార నిర్ణయములలోనిభావములు, కారికలలోని భావములు కొంతవరకు సంపదించుచున్నవి.

కారికలలో నితరులమతములు చెప్పబడినవి. తాళ్ళపాక వారు చిత్రకవి పెద్దన తను మతములనే చెప్పిరి. పై విషయములు తిరుమల య్యకు, చిత్రకవి పెద్దనకు తరువాతివే యథర్వణ కారికలని సూచించు చున్నవి. కారికలకు పైలాక్షణికుల గ్రంథములకుగల పోలికలను పరిశీలించెదము. తిరుమలయ్య రచనలో వర్ణసమామ్నాయ క్రమ ములో అచ్చులకు, హల్లులకు దరువాత వచ్చిన సాధురేఫ పదముల పట్టిక మొదట ఈయబడినది. తరువాత అల్లే శకటరేఫయుత పదముల పట్టిక ఈయబడినది. ఈ పదములన్నియుగందములలో గూర్చబడినవి.

ఇచ్చిరి తెచ్చిరి యనియెడి
యచ్చ తెలుంగులఁ గ్రియా పదాంతంబులపై.
వచ్చినవి యెల్ల రేఫలు
అచ్చలు (గ్రంథపాతను) రచనలు కృష్ణా! [2]

ఇందు క్రియాపదాంతములయందు సాధు రేఫ లున్నట్లు చెప్ప బడినది.

'క్రియాన్తే ...... లఘు రేఫాః ప్రకీర్తితాః'

1. కళాప్రపూర్ణ వఝల చిన సీతారామస్వామి శాస్త్రిగారు, నై. పా. 464 పు.
2. రేఫ ఱకార నిర్ణయము తి ప.



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అను కారికా భాగమీవిషయమునే చెప్పుచున్నది. తిరుమలయ్య 373 సాధు రేఫ పదములను, 380 శకట రేఫ పదములను పట్టికగా నిచ్చెను.

లఘువశ్శిఖి శైలాగ్న యోన్యే ఖగజ బర్హిషః [1]

(లఘువులు (కలపదములు) 373, ఇతరములు (అలఘు రేఫలు కల పదములు) 380 అని కారిక చెప్పెను. [2]

1. కవిశిరో. సంజ్ఞ. 19 సూ. వ్యా. 184 పుట.

2. (కాకుల లెక్క-బోలు నిష్ప్ర)యోజనమగు నీ సంఖ్యాగణనము పై అథర్వణ కారికల కర్థమనుట యెంతమాత్రమును విశ్వసనీయము గాదని యొకరు భావించినారు. (వై. పా. 474 పుట) ఈ కారికల నహోబలపతి సంఖ్యా వాచకములని సూచించినాడు. కవిశిరో. సంజ్ఞ. 19 సూ. వ్యాఖ్యలో 184 పుట) చిత్రకవి పెద్దన తాను రేఫ అకార ఘటిత పదముల నిచ్చుచు వాని సంఖ్యను దెలిపి యున్నాడు. (ల. సా. సం. 3-ఆ.) అందలి విషయములను గూడ నథర్వణుడు గ్రహించెననుట కాధారము లున్నవి.

అథర్వణుడు తన పూర్వులగు వైయాకరణుల మతములను సంక్షిప్తపరచి చెప్పుట పలు తావులలో గానవచ్చును. కావున తిరుమలయ్య చెప్పిన రేఫ అకార పదములను లెక్కించి యథర్వణుడు చెప్పుటలో వింతలేదు. ఇక దీని ప్రయోజన మందురా? ఈ విషయమున పలువురు తెల్పిన అభిప్రాయములను సంక్షేపముగా సూచించుటయే ప్రయోజనము. విద్వాన్ రావూరి దొరసామిశర్మగారు కూడా ఈ కారికలను సంఖ్యాపరము లనియే తెల్పిరి. (లక్షణ శిరోమణి పీఠిక ఆం. సా. ప. ముద్రణము(1979), 133 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



చిత్రకవి పెద్దన సాధు శకట రేఫలకు మైత్రి చేసినవాడు కుకవి యని నిందించెను.[1] అథర్వణుడు గూడ రఅల మైత్రిని కూర్చిన కవి దుష్కవి యనబడునని చెప్పెను.[2] పెద్దన

"అద్వయి ఇద్వయి ఎద్వయి ఒ ఔ(ఓ) లు
కగచజ తద పభాక్షరము లెన్న
నమర వసల లిన్ని యమర నిర్వది రెండు
వీనిపై రా రేఫ యితతు లాదవు" అని చెప్పెను.[3]

అనగా నీవర్ణముల తరువాత సాధు రేఫగాని శకట రేఫ గాని యుండవచ్చునన్నమాట.

ద్వివిధాదిదుతశ్చ స్వరయవోచకగౌ తథా
చజౌ తదౌ పవౌ (బౌ) వర్ణౌ సనరౌ (నమరౌ?) వన (వస?)
సంయుతాః,ఏతే ద్వితయ సంయుక్తా రేఫో ప్యత్రతు (ఽ న్యత్ర?)
సమ్మతః.

(రెండు విధములయిన అ ఇ ఉ లును ఎ, ఒ, క, గ, చ, జ తదప (బ) వ, స, న ర (న, మ. ర) వన (వస) లతో గూడిన పద ములు సాధు శకట రేఫలు రెండింటితో నుండును. రేఫ మిటగూడ (ఇతర స్థలములందు) సమ్మతము) అని యథర్వణుడు చెప్పెను.[4]

---

1. ల. సా. సం .ఆం.సా. ప. పత్రిక, కాకినాడ: (1938), 3-4 ప. 81పు.
2. అనయో స్సంగతిం యస్తు కరోతి కవితా కృతౌ
అస్యా అత్యన్త దోష త్వా ద్దుష్కవి స్సహి కథ్యతే.
3. ల. సా. సం. 3-10.
4. కవిశిరో. సంజ్ఞ. 19 సూ. 184 పుట.

ఆంధ్ర రచయితల సంఘమువారు ముద్రించిన యీ కవిశిరో భూషణ పాఠమున వ, స, అను వర్ణములకు బునరుక్తి వచ్చుటయు, బ, మ అను వర్ణములు వీడుటయు జరిగినది. కళ్యాపపూర్ణ వర్షుల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఇందధర్వణుడు చెప్పిన విషయము, పెద్దన విషయము మిక్కిలి సదృశముగా నున్నవి. వఝులవారి లిఖితప్రతి ననుసరించినచో పై ఇద్దరి రచనలును నీ సందర్భమున ఒకదానికి వేఱొకటి ప్రతిరూపమని చెప్పవచ్చును.

చిత్రకవి పెద్దన వర్ణమాలా క్రమమున అకారాదులపై గల సాధు రేఫ పదములను శకట రేఫ పదములను తెలుపుచు వాని సంఖ్యను గూడ నిచ్చినాడు. కావున తిరుమలయ్య రేఫ అకార నిర్ణయము వలె సీతని రేఫ అకార నిర్ణయము గూడ ఒక ప్రణాళికలో స్పష్టభావము గలదై యున్నది.

పెద్దన "అద్వయి మొదలగు వానిపై ఆ రేఫ వితతులౌదవు" అని స్పష్టముగా చెప్పుటచే, అకారాది వర్ణముల తరువాత సాధుశకట రేఫలు గల పదముల నాతడుదాహరించుట చేత, (ఉదా :-అరిగొను,

---

51 అధసూచిక పుట తరువాయి

చినసీతా రామస్వామిశాస్త్రిగారి యొద్దనున్న లిఖిత కవిశిరోభూషణ ప్రతిలో 'చ జౌ ప బౌ త దౌ వర్ణ సమరా వన సంయుతాః ఏతే ద్వితయ సంయుక్తా రేఫోన్యత్రతు సంమతః' అని కలదు. (వై. పా. 420 పుట.)

ద్వి రేఫ దర్పణ కర్త ఉదాహరించిన అథర్వణ కారిక పాఠము 'చ జౌ ప బౌ తదౌ వర్ణా నమరా వస సంయుతాః' అని యున్నది. (అందే).

ఈ రెండు పాఠములలోను పునరుక్తి లేకుండుటయే కాక చిత్రకవి పెద్దన పద్యభావముతో సంవాదము కలుగుచున్నది. 'ఏతే ద్వితయ సంయుక్తాః (ఇవి ద్వివిధ రకారములతో గూడినవి) అని చెప్పుటచే 'రేఫోన్యత్ర త సమ్మతః' అను పాఠమే సముచిత మనవలెను. ఇతర ప్రదేశములలో రేఫమే తగినదని భావము వచ్చును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అరదాన, అరిగెను, అరవాఱు, అఱవలు, అఱకట, అఱెముఱె, అఱువది మొ.)

అతని గ్రంథము నర్థము చేసికొనుటకు శేఱోక వివరణ మవసర ముండదు. కాని కారికలలో "ద్వి విధము లయిన అకారాదులు కకా రాదులు ద్వితయ సంయుక్తములు" అను రచనమున నస్పష్టత ఉన్నది.

చిత్రకవి పెద్దన చెప్పిన సాధు రేఫ పదములు 366, శకట రేఫ పదములు 374, అథర్వణుడు

కేచిద్వద న్తి చ లఘూన్ బిందు బాణ శిలీ ముఖాన్
తథా వద న్తి కేచిత్తు పార్శ్యక్షీ) ఖశరాన్ పరాన్

(కొందరు సాధు రేఫము (గల శబ్దము) లయిదు వందలయేబది యనియు, శకట రేఫము (గల శబ్దము) లయిదు వందలనియు చెప్పు చున్నారు.) [1]

అని చెప్పెను. పెద్దన చెప్పిన పద సంఖ్య కంటె నథర్వణుడు చెప్పిన సంఖ్య మిక్కిలి పెరిగినది. అనగా పెద్దన తరువాత నిట్టి పరి శ్రమను మఱి కొందరు గూడ చేసిరనియు, వారు మఱికొన్ని సాధు శకట రేఫ యుక్త పదములను సంపాదించ గల్గిరనియు, వానినిగూడ చూసిన యథర్వణుడు చేర్కొన్నాడనియు స్పష్టమగుచున్నది గదా! కావున పెద్దనకు దరువాతనున్న అజ్ఞాతలాక్షణికునకు గూడ తరువాత నథర్వణు డుండెనని చెప్పవచ్చును.

పెద్దన 'జకారానకు లఘు రేఫలు లేవు' అని చెప్పినాడు. [2] అథర్వణుడు 'లఘుర్నా స్తి జకారస్య' అని యీ విషయమును చెప్పెను. [3]

1. కవిశిరో. సంజ్ఞ. 19 సూ. వ్యాఖ్యలో 184, 185 పుటలు.
2. ల. సా. సం. 3-24.
3. కవిశిరో. సంజ్ఞ. 19 సూ. వ్యాఖ్యలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



"కడమ యిరువది తొమ్మిదక్కరముల తుదగదిసి రేఫలు కలిగిన గలిగెనేని మఱి అకారంబు లేదెందు మాధుత సుత!"

అని పెద్దన తాను పేర్కొనిన వర్ణములకంటె భిన్నములగు నిరువది తొమ్మిది వర్ణముల తరువాత సాధు రేఫలు మాత్రమే ఉండు నని స్పష్టము చేసెను.[1] దీనినే యథర్వణుడు 'రేఫోన్యత్రతు సమ్మతః' అను పాదముచే చెప్పియుండును. పెద్దన 'రేఫ క్రిందట ద్విత్వమూ రేఫ లేదు, ఘన అకారంబె ద్విత్వ అకారమగును.' అని చెప్పెను.[2] దీని నథర్వణుడు 'అన్యైనయుక్తాః కదాపిచ' (ఇతరములు (సాధు రేఫలు) ఎప్పుడును ద్విత్వములుగావు) అని చెప్పెను.[3] పెద్దన చెప్పిన విషయములేకాక చెప్పని విషయములు గూడ కారికలలో కన్పించును.

'అలఘు స్సస్యకదాపిన (సకారము తరువాత నలఘు రకారము లేదు.) అనియథర్వణుని వచనము. దీనిని పెద్దన చెప్పలేదు.[4]

1. ల. సా. సం. 3-10 ప.
2. అందే 3-13 ప.
3. కవిశిరో. సంజ్ఞ. 19 సూ. వ్యాఖ్యలో.
4. ఒకరు "సకారానకు ఱాలు లేవు" అని యిచ్చుట చిత్రకవి పెద్దన చెప్పియే యుండుననియు, లేఖకుల ప్రమాదం వలన ఆచిన్న వచన ఖండం జారిపోయి ఉంటుందనియు ఊహించినారు. (డా॥ ఆరు రాతి పున్నారావు సం. ప్ర. వ్యాకరణాలు 408 పుట) పెద్దన "జకారానకు రేఫలు లేవు" అను వచనమునకు 24 సంఖ్య నిచ్చి నాడు. అట్లే 'సకారానకు రేఫలు లేవు' అను వచనమును వ్రాసి నచో దానికిగూడ తేలు సంఖ్యనిచ్చి యుండవలెను; కాని యట్లు జరుగలేదు. 47వ పద్యమున వకారమునకు దరువాతనున్న శకట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అనిశ్చయో భవే ద్యత్ర గ్రామ మానుష నామసు
రేఫయోర్నిశ్చయ స్తత్ర రేఫ మాత్రైక గోచరః

---

54 అథస్నూచికకు తరువాయి

రేఫలు చెప్పబడినవి. 48వ పద్యమున నకారమునకు తరువాతను సాధు రేఫలు చెప్పబడినవి. నడుమ నేదేని జాతిపోయినచో గ్రంథ పాతమని చూపబడి యుండవలెను: అట్లు జరుగలేదు. నకార పూర్వక రేఫ యుక్త పదములు 48, 49 పద్యములలో జెప్ప బడినవి. 49 పద్యము పూర్వార్ధముతో ఆ పదముల పట్టిక ముగిసినది.

గీ, సిరియసంగను లక్ష్మి యా సీసి రనఁగ
నే సరులనెక్కి తన సరి నేసి రనఁగ
సప్త దశ రేఫలయ్యె సాక్షరము మీద
జానకీ జాని చరణాబ్జ చంచరీక (3-49)

ఇందు చివరిపాదము పద్యపూరణము కొఱకు వ్రాయబడినది. కావున నందు 'సాకు పిదప ఱాలుండవు సవిత్రు శిష్య' అని చెప్ప వచ్చును; కాని చెప్పలేదు.

సాధు రేఫ పదములను శకటరేఫ పదములను వేఱువేఱు పద్య ములతో జెప్పుటకీ పద్యములో చెప్పలేదనుకొందుమా? 30వ పద్యమున సగము నకార పూర్వక సాధు రేఫ పదములను, సగము నకార పూర్వక శకటరేఫ పదముల నిచ్చినాడు. కావున అట్లన రాదు. పాత్తపి వెంకటరమణ కవి తన లక్షణ శిరోమణియందు పెద్దన లక్షణ సార సంగ్రహములోని రేఫ ఱకార నిర్ణయ పద్యముల బూర్తిగా వ్రాసెను. అందుగూడ "సకారంబుపై ఱాలు లేవ"ను వాక్యము లేదు. కావున పెద్దన 'సకారానకు ఱాలు లేవు" అను వాక్యమును వ్రాయలేదనుట నిర్ణయము. (లక్షణ శిరోమణి సాహిత్య అకాడమీ ముద్రణము (1979), 4-567, 568 ష.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

(ఊళ్ళ పేళ్ళయందు మనుష్యుల పేళ్ళయందు సాధురేఫము గలదా? బండిఱా గలదా? అని సందేహము గల్గినచో సాధురేఫమే గలదని భావింపవలెను.)[1] ఇవేమియు పెద్దన చెప్పలేదు. పూరణము చేయుట అథర్వణుని కలవాటే. తిరుమలయ్య, పెద్దన, చెప్పిన విశేషములతో పాటు మరికొన్ని విషయములను జేర్చి చెప్పుటచే కారికావళి వీరిద్దరికి దరువాతిదని చెప్పవలసియున్నది.

అన్నమయ్యగారి కుమారుడు తిరుమలాచార్యుడు. 16వ శతాబ్ది పూర్వార్ధమందున్నవాడు చిత్రకవి పెద్దన. కాన వీరిద్దరికి దరువాత కారికావళి బయలుదేరెనని చెప్పవచ్చును. అథర్వణుడు

శ్లేషే సఖండ నిర్బిందోర్మేళనం కృతచిన్మతం
ప్రశ్నార్థకస్య చాన్యస్య స్వరయో శ్లిష్టతా మతా

(శ్లేషయందొకానొకచో ఖండానుస్వారముతో గూడిన పదమునకు నిరనుస్వార పదమునకు నభేద మిష్టము. ప్రశ్నార్థక స్వరమునకు నితర స్వరమునకు మేళనము గూడ ఇష్టము.) అని చెప్పెను.[2] దీనికి వ్యాఖ్యాత పింగళి సూరన రాఘవ పాండవీయ ప్రయోగము నుదాహరించెను.[3]

ద్వ్యర్థి కావ్యములలో శ్లేషకొఱకిట్టి సద్దుబాట్లవసరమగును. సూరనకు బూర్వము ద్వ్యర్థి కావ్యము జాడ తెలియదు. భీమన వ్రాసెనను మాటయేగాని ఆ కావ్యము దొఱకుట లేదని సూరనయే చెల్ల

1. కవిశిరో. సంజ్ఞ. 19 సూ. వ్యాఖ్య 18½ పుట.
2. కవిశిరో. సంధి. 27 సూ. వ్యాఖ్య ఆం. ర. సం, (1965), నాగరి లిపి ప్రతి 255 పుట.
3. 'అనఘ శ్రీ ధరణీశుడొప్పెస గురూఢా పూర్వ సత్కీర్తితోన్' రాఘ. పాం. మద్రాసు : ఆర్. వెంకటేశ్వర అండ్ కో. 3-14 ప.

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



డించెను.[1] కావున రాఘవ పాండవీయమునకు దరువాత కారికావళి బయలుదేరి యుండవచ్చును.

## కారికావళికంటె ఆంధ్ర కౌముది ప్రాచీనము

కొన్ని విషయము లాంధ్ర కౌముది యందు, నథర్వణ కారికావళియందు గలవు. వీనిలో నేది ముందు గ్రంథమో పరిశీలింపవలెను.

చింతామణి "స్యాదమహతాం విభక్తౌ సోక్చము' 'తదుపరి పునర్మ్బూ ప్రాచామ్' అను సూత్రములచే 'వనము ము' వనము బు' అని రూపములను జేసినది. ఈ స్థితిలో "బౌ పరే మస్య బిందు స్స్యాన్మ్మే పరే మేళనం భవేత్"[2] (బు వర్ణము పరమగుపుడు మకారమునకు బిందు వగును. మువర్ణము పరమగునపుడు మకారములు రెండును కలిసిపోవును) అని యథర్వణుడు చెప్పెను. దీనిచే వనంబు, వనమ్ము అను రూపములు సిద్ధించును.

లక్ష్మీ నృసింహ కవిగూడ 'ముబ్వోరను స్వారః ప్రాచామ్' 'ప్రాచాం మతే మకార స్యాదేశ పూర్ణ బిందు స్స్యాన్ముబ్వోః పరయోః, 'వనంము, వనంబు' (ప్రాచీనుల మతమున ముకారమునకు (మకార) ఆదేశ పూర్ణ బిందువులు వచ్చును.) అని యీ విషయమును జెప్పినాడు.[3] ఇతడు 'క్రియా నామ్నా' మిత్యాది సూత్రముచే వనము + ము, వనము + బు అను రూపములలో ఉకార లోపము చేయుట ద్వారా వనమ్ము వనమ్బు అను రూపములను సాధించినాడు.[4]

1. రా. పాం. పీఠిక 1-11 ప.
2. కవిశిరో. అజన్త. 34, 35 సూ.
3. ఆంధ్ర కౌముది. శబ్దాః163 సూ. వృత్తి.
4. ఆంధ్ర కౌముది అజన్తాః, 62 సూ. వృత్తి.

(8)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వీనిలో 'వనము, వనమ్బు' అను రూపములు లేఖనమున నున్నను వీనిని ప్రత్యేకముగా సాధించుటచే నొక చిక్కు గలుగును. ఇంము, నెంమి మొదలగు రూపములలో ప్రాచీన లేఖనమున బిందువు వ్రాయుటకలదు. వీనికి ఇమ్ము నెమ్మి వంటి రూపములు నేటి వాడుకలో నున్నవి. సంస్కృత లేఖన మర్యాద ననుసరించినచో అమ్బరము కమ్పము అనురీతిగా తత్సమ పదములలో మకారమును గూడ వ్రాయ వచ్చును. ప్రాచీన శాసన లేఖనములో నిట్లు వర్గపఞ్చమాక్షర లేఖనము గానవచ్చును.[1] ఈ స్థితిలో మువర్ణకము పరముగా నున్నపుడు ముకారమునకు బిందువును విధించినచో ఇంము నెంమి వంటి రూపములను వదలినట్లగును. వానికి మాత్రమేల విధింపరాదు? కావున నథర్వణు డీపద్ధతిని వదలి

శ్లో. 'కే చిద్వద న్త్యభేదత్వ మనుస్వార మకారయోః'

(కొందరనుస్వార మకారముల కభేదమును జెప్పుదురు.) అని చెప్పినాడు.[2] దీనిచే వనము వంటి రూపములే గాక నెంమి వంటివి గూడ సాధింపబడుచున్నవి. విధి క్వాచిత్కమగుటచే ప్రయోగములున్నచోట మాత్రమే దీనికి ప్రాప్తి గలుగును. కావున లక్ష్మీనృసింహాకవి పద్ధతి కంటె నథర్వణుని రీతి విస్తృతమైనది.

లక్ష్మీనృసింహ కవి 'వాయు రిదేతో స్సోః' ఇదేతో రిదంతైదంతయో స్సో ర్వికల్పేన యు స్స్యాత్' (ఇకారైకారాంత శబ్దములకు ప్రథమైక వచనమున 'యు' వర్ణమము వికల్పముగా వచ్చును. హరియు, గిరియు మొ॥) 'అమహతోతశ్చ' అత అదంతస్య మహత్వదస్య సోశ్చ వికల్పేన యుస్స్యాత్. (అదంతమైన అమహత్వదము

1. శ్రీ ఎం, కంచప్ప సెట్టి, 'శాసన భాషా పరిణామం,' తె. భా. చ. హైదరాబాదు: ఆం. సా. అ. (1974), 103 పు.
2. కవిశిరో. సంధి. సూ. వ్యాఖ్యలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ప్రథమకు వికల్పముగా 'యు' వచ్చును. గోడ, గోడయు)[1] అని యువర్ణకమును విధించెను. కారికావళి

శ్లో. యువర్ణకస్స్యాద్యాంతాత్తు నువర్ణక ఉతో భవేత్
ద్యోతకా వర్థ భేదస్య చాన్యత్రాపి క్వచిద్భవేత్
యునూ సుస్యేవ నియతా వయుతా వచి సంయుతౌ

(అకారేకారాన్త శబ్దములకంటె యువర్ణకము వచ్చును. ఉదంత శబ్దములకంటె నువర్ణకము వచ్చును. ఇవి అర్థభేదమును దెలుపును. ఇవి యితర ప్రదేశమునందు క్వాచిత్కముగా వచ్చును. యును వర్ణములు రెండును ప్రథమా విభక్తి యందే వచ్చును. ఇవి అయుతములును అచ్చు పరమయినపుడు సంయుతములు నగును)[2] అని చెప్పెను.

కౌముదిలో లేని నువర్ణక విధి యిందుండుటయే గాక మరి కొన్ని విశేషములు గూడ నిందున్నవిగదా! మఱి కౌముదిలో చెప్పబడిన ఎకారాన్తముల ప్రసక్తి కారికలో లేదేమి యని ప్రశ్న 'అన్యత్రాపి క్వచిద్భవేత్' అనికారిక చెప్పినది. ఎకారాంతములను దీనిచే సూచించియుండును. 'అన్యత్రాపి'అను దళమునకు అర్థ భేదము లేనిచోట గూడ 'యును', వర్ణకములు ప్రాప్తించునని వ్యాఖ్యాతలు వివరించిరి.[3] 'ద్యోతకా వర్థ భేదస్య' అను పాదమునకు దరువాత 'అన్యత్రాపి' యనున దున్నది. కాని 'అన్యత్రాపి' యను దానిని దానికి పూర్వమందున్న రెండింటితో గూడ నన్వయింప వచ్చును. అట్లు చేసినచో పైని దెలిపిన నియమములు కొంత సడలింపవచ్చునని

1. ఆంధ్ర కౌముది శబ్దాః, 177 సూ. వృత్తి.
2. కవిశిరో. అజంత. 40 సూ. వ్యాఖ్యలో.
3. ఆచార్య అమరేశం రాజేశ్వర శర్మగారు. కవిశిరో. అజంత. ఆం. ర, సం, 335 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



తెలియును. కావున 'తల్లిందండ్రియు నన్ను గానక' ఇత్యాది ప్రయోగములలో ఇకారాన్తములకంటె 'ను' వర్ణక ప్రాప్తినిగూడ ఆదరించ వల్లగును. [1] అట్లే ఎదంత శబ్దమునకు గూడ యువర్ణకమును జెప్పు కొనవచ్చును.

'క్వచిద్ధలి విభక్త్యచ్యుతో నుమ్' సమాసే హలి పరే ... విభక్తే రచి పరే చోదంత స్యోకారస్య క్వచిన్నుమాగమ స్స్యాత్. (సమాసమునందు హల్లు పరమగునపుడు విభక్తికి చెందిన అచ్చు పరమగునపుడును ఉదంత శబ్దము యొక్క ఉకారమునకుఒకానొకచో నుమాగమము వచ్చును.) [2] అని లక్ష్మీనృసింహకవి చెప్పెను. అథర్వణుడు దీనిని మరింత విస్తరించి,

శ్లో. సరళే పరుషే చైవ సమాసే నుముతో భవేత్
అద్రుతా త్సర దండు పట్టి కూర్చి విభక్తిషు
తనే చ కుత్రచిదతో వికారా చ్చాపి కేచన
అమిశ్రే స్త్రీ సమాసేऽచి త్వప్రియోగ శ్శరణం కవేః

(సమాసమునందు ఉదంతమునకు పరుష సరళములు పరమగునపుడు నుమాగమము వచ్చును. అందు పట్టి కూర్చి విభక్తులును తన వర్ణకము పరమయినపుడును, సరసమయినదియు, ద్రుతము లేనిదియునయిన దానికంటె నుమాగమము వచ్చును. ఒకచో అకారాంతము కంటెను, పుంప్వాదేశ వికారము కంటెను నీనుమాగమము కలదని కొందరనిరి. మిశ్రసమాసమునందు స్త్రీసమముకంటెను నుమ్ కలదని కొందరి మతము. ఈ విషయమున కవి ప్రయోగమే శరణము.) [3] అని వ్రాసినాడు.

1. కవిశిరో. అజంత. 384 పుట.
2. ఆంధ్ర కౌముది సంధి. 102 సూ.
3. కవిశిరో. సంధి. 31 సూ. వ్యాఖ్యలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఈ పెంపుదల తరువాతి గ్రంథము నందే సాధ్యము. కావున ఆంధ్ర కౌముది తరువాతనే యథర్వణ కారికావళి బయలుదేరెనని చెప్పవలెను. కాని కారికావళిలో లేని విశేషములు కౌముదిలో లేవా ? ఉన్నచో పౌర్వాపర్య నిర్ణయము చేయుటెట్లని ప్రశ్నింపవచ్చును.

ఆంధ్ర కౌముది స్వతంత్ర గ్రంథము: కారికావళి శేష గ్రంథము. దాని రచనా ప్రణాళిక కవిజన సంజీవని వంటిది. అనగా తనకు బూర్వ వైయాకరణులు చెప్పిన విషయములలో సవరించుట, సంక్షేపించుట, పూరించుట అవసరమయినచో చేయును. తాను కొరె చెప్పదగు విషయ విశేషము లేనపుడు ప్రాచీనుల విషయమునే యెత్తుకొనదు. కావున ఆంధ్ర కౌముదిలోనే గాదు : మరియేపూర్వ వ్యాకరణములోని విషయమును కారికావళి చెప్పకున్నను బాధలేదు. అత డెత్తుకొనలేదనగా నా విషయమున నథర్వణుడు క్రొత్తగా చెప్పదగిన విశేషము లేదనియే భావము. కావున ఆంధ్ర కౌముది కంటె నథర్వణ కారికావళి తరువాతిదని చెప్పవచ్చును.

## ఆంధ్ర కౌముదీ శేషము

అథర్వణ కారికావళి శేషగ్రంథము. అది తనకు బూర్వ మందున్న పలు వ్యాకరణములకు బూరణాదికము చేసినది. దానిచే బూరింపబడిన దానిలో నాంధ్ర కౌముది యొకటి.

చింతామణి వాడు మొదలగు కొన్ని సర్వనామములకు బ్రక్రియను చెప్పలేదు. లక్ష్మీనృసింహకవి ప్రాకృత వ్యాకరణ పద్ధతిలో కొన్ని సర్వనామ రూపములను నిపతించుచు, గొన్నిటికి స్వల్ప ప్రక్రియను తెల్పుచు, గొన్ని సర్వనామములకు ప్రక్రియను చెప్పెను.

'వాడు తదర్థే పుంసి' తచ్ఛబ్దార్థస్య ఏకవచనేపుంసి వాడుస్స్యాత్.[1]

1. ఆంధ్ర కౌముది హలన్తాః 280 సూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



(తచ్ఛబ్దార్థమునకు పుంలింగైక వచనమున వాడు వచ్చును.) 'పూజ్యార్థేఽతడు స్తస్య' నాడు శబ్దస్య శ్రోత్రార్థే అతడు స్యాత్. (వాడు శబ్దమునకు శ్రోత్రార్థమున అతడు వచ్చును.) [1] 'ఏతదర్థే వీడు' ఏతచ్ఛబ్దార్థస్య ఏకవచనే పుంసి వీడు స్స్యాత్. (ఏతచ్ఛబ్దార్థమునకు పుంలింగైక వచనమున వీడు వచ్చును. [2] 'యదేతయోరతద్వ్యేతడు' యచ్ఛబ్దైతచ్ఛబ్దార్థయోః, ఎవ్వాడు, వీడు శబ్దయోః ఏతడు ఇతడు ఇతిస్యాత్ క్రమేణ. (ఎవ్వాడు వీడు శబ్దములకు ఏతడు ఇతడు అనునవి వచ్చును.) [3] అని నాలుగు సూత్రములలో జెప్పబడిన వానిని లాఘవ ప్రియుడగు నథర్వణుడు

భవేత్తదాది శబ్దేభ్యో డు జాదిస్తు భవేన్నచోత్' (తదాది శబ్దములకు డు జాదులు వచ్చును గాని ఉత్వము రాదు.) అని యొక శ్లోకార్థముతో సంగ్రహించెను. [4]

లక్ష్మీనృసింహకవి 'వారుశ్చ'[5] 'వీరుశ్చ[6]' అని చెప్పిన దాని కథర్వణుడు

'జసః స్థానే రురత్ర స్యా త్క్వచిదత్వం భవేల్లులే'

(ఇచట ప్రథమా బహువచనమున రువర్ణము వచ్చును. ఒకచో 'లు, ల' లు పరముగా నున్నపుడు దీనికి అత్వము వచ్చును.) [7] అని

1. అందే 290 సూ.
2. అందే 292 సూ.
3. అందే 294 సూ.
4. కవిశిరో. అజంత. 52 సూ. వ్యాఖ్యలో, ఆం. ర.సం. ముద్రణము (1965), 353 పు.
5. ఆంధ్ర కౌముది హలన్తః 287 సూ.
6. అందే 293 సూ.
7. కవిశిరో. అజంత. 52 సూ. వ్యాఖ్యలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



సంగ్రహించుటయేగాక వారలు, వారల వంటి రూపములను గూడ సాధించి పూరణమును జేసెను. అంతేగాక కూతురు కూతురులు అను రూపములను గూడ తరువాతి కారికచే సాధించెను.

లక్ష్మీనృసింహకవి 'యదేతత్తదామేదీద్యదీని స్త్రీ నపుంస కార్థే' యదే తచ్ఛబ్దానాం త్రయాణాం స్త్రీ నపుంసకయోరర్థే వాచ్యే క్రమాత్ ఎదీ ద్యదీని త్రీణ్యపి దేశ్యేస్యుః ప్రథమావిభక్తౌ (యత్, ఏతద్, తత్ అను మూడింటికి తెనుగున స్త్రీ నపుంసకార్థ మును చెప్పునపుడు ప్రథమలో క్రమముగా ఎది ఇది అది అనునవి వచ్చును.)

'తేషా మమాదా దేని దీని దానిస'

(దానికి ద్వితీయాది విభక్తులు పరముగా నున్నపుడు దేని, దీని, దాని అనునవి క్రమముగా వచ్చును.)[1] అని చెప్పిన దానిని గ్రహించి యథర్వణుడు

దన్తాత్తదాది శబ్దా త్స్యా ద్బహుత్వే తు నివర్ణకః
దేనిర్దాని ర్దీని రమి వేన్యాది శ్చసి తూచ్యతే

(ది వర్ణ మంతముగా గల అది మొదలగు వానికి బహువచ నమున నివర్ణకము వచ్చును. ద్వితీయైక వచనమున దేని, దాని, దీని, అనునవియు, ద్వితీయా బహువచనమున వేని మొదలగునవియు నుండు నని చెప్పబడు చున్నది.) [2] అని వేని, మొదలగు బహువచన రూప ములను జెప్పి లక్ష్మీనృసింహకవి లక్షణమునకు బూరణము జేసినాడు.

లక్ష్మీనృసింహకవి 'నిత్యం జశ్శసో ర్లు లౌ' (వాడు, వీడు శబ్దములకు ప్రథమా ద్వితీయా విభక్తుల బహువచనములందు లు, ల

1. ఆంధ్ర కౌముది హలన్తాః, 270, 271 సూ.
2. కవిశిరో. అజంత. 52 సూ. వ్యాఖ్యలో 359 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వర్ణకములు నిత్యముగా వచ్చును.) అని వాండ్లు వీండ్లు వంటి రూపములు సాధించెను. [1] అథర్వణు డవి నచ్చక కాబోలు

'నిత్యం లులౌరురౌ స్యాతా ముల్లోపో బహుతాడుజామ్'

(నిత్యముగా లులలు రురలగును. బహువచనమున డు జ్జులకు ఉల్లోపము వచ్చును.) [2] అని వాండ్రు వంటి రూపములనే యంగీకరించెను. ఇవి గాక తచ్ఛబ్దములకు చెందిన మఱికొన్ని విశేషములను గూడ నథర్వణుడు చెప్పినాడు. [3] లక్ష్మీనృసింహకవి చెప్పిన దీర్ఘ హ్రస్వ విధులు, సమాసాది విధులు నీ కారికలలో సందర్భాంతరమున సంగ్రహింపబడినవి. మఱికొన్ని విషయములలో గూడ కారిక లాంధ్రకౌముదికి శేషములుగా వర్తించినవని సందర్భాంతరమున నిరూపింపబడును. [4]

పై పరిశీలనముచే నథర్వణ కారికావళి చింతామణికే గాక మఱి కొన్ని గ్రంథములకు గూడ శేషముగా వ్యవహరించినదని స్పష్టమైనది. దీనిచే కారికావళి ఆంధ్ర కౌముదికి దరువాతి దనియు వెల్లడి యగుచున్నది.

శ్రీ మండ లక్ష్మీనృసింహకవి 'యు' వర్ణమును గూడ ప్రథమా విభక్తి ప్రత్యయముగ భావించి 'వాయు రిదేతోస్సోః' ఇదన్తైదన్తయోః సోః వికల్పేన యుస్స్యాత్. (ఇదన్తములకు, ఎదన్తములకువచ్చు 'సు' ప్రత్యయమునకు వికల్పముగా యువర్ణకము వచ్చును.) అని విధించెను. అతడిచ్చిన ఉదాహరణములలో కన్నెయు న్నెయు లంజె యు ననునవి గూడ కలవు. [5] ఈ భావము ప్రాచీనకాలము నుండి కూడ

1. ఆంధ్ర కౌముది హలన్తః, 285 సూ.
2. కవిశిరో. అజంత. 72 సూ. వ్యాఖ్య 383 పుట.
3. కవిశిరో. ఆం. ర. సం. ముద్రణము. 383, 387, 495, 359 పుటలు.
4. ఇవన్నియు ననువాదములేనా ? అను వ్యాసము.
5. ఆంధ్ర కౌముది 176 సూ. చూ. అనుబంధము అ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వచ్చుచున్నదేమో! మల్లికా మొదలగు సంస్కృత శబ్దములకు మల్లియ వంటి తద్భవ రూపము లేర్పడుచున్నవి. వీనికి దేశ్య పదము లయిన గద్దియ, ఒల్లియ వంటి వానికి, యువర్ణకాంతములకు నభేదమును భావించి కొందఱు మల్లెయు, లంజెయు గద్దెయు, ఒల్లెయు అనురీతిగా ప్రయోగించిరి కాబోలు. కేతన

మల్లెయులంజెయు గద్దెయు
నొల్లెయు నను పగిది పలుకు లొప్పవు కృతులన్
మల్లియ లంజియ గద్దియ
యొల్లియ యని పలికి రేని నొప్పుంగృతులన్

అని 'మల్లెయు' వంటి వానిని నిషేధించెను.[1]

లక్ష్మీ నృసింహాకవి 'అమహాతో తశ్చ' అదన్తస్య అమహాత్పదస్య సోశ్చ వికల్పేన యుః స్యాత్ (అదంతమైన అమహాత్పదము యొక్క 'సు' కు వికల్పముగా యు వర్ణకము వచ్చును.) అని చెప్పెను.[2] అథర్వణునకు సముచ్చయాద్యర్థకమైన యు వర్ణకము నిట్లు సువిభక్తి కాదేశముగా విధించుట నచ్చలేదు కాబోలు.

"యు వర్ణక స్స్యా దన్తాత్తు నువర్ణక ఉతో భవేత్
ద్యోతకా వర్థ భేదస్య చాన్యత్రాపి క్వచిద్భవేత్
యునూ సుస్యైవ నియతా వయుతా వచి సంయుతౌ"

(అకారాంత శబ్దముల కంటె యువర్ణకము వచ్చును. ఉదంతము కంటె నువర్ణకము వచ్చును. ఇవి అర్థభేదమును గూడ దెలుపును. ఒకచో నితర ప్రదేశ మందు వచ్చుట కలదు. యు, ను, వర్ణకములు ప్రథమా విభక్తి యందే వచ్చును. ఇతర విభక్తులతో

1. ఆం. భా. భూ. 177 ప. చూ. అనుబంధము అ.
2. ఆంధ్ర కౌముది. 177 సూ.



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



నవికూడవు. అచ్చుపరముగా నున్నపుడివి రెండును కలిసి వచ్చును.)[1] అని విధించెను. ఇతడు సుస్థానము నందుగాక అదంతే దంతో దంత ములకంటె ప్రథమా విభక్తి యందు (ఏకవచన బహువచనముల యందు రెండింటను) విధించుట గమనింపదగినది.

'అన్యత్రాపి క్వచి ద్భవేత్' (ఒకచో నితర ప్రదేశమందును వచ్చును.) అనుదానిచే పూర్వ పాదములందు చేర్కొనబడిన అదంతే దంతో దంత భిన్నములను, అర్థ భేద రహిత స్థలమును గ్రహింపవలెను. తెలుగున ఎకారాంత పదములు స్వల్పమగుటచే వీనిని గూడ 'క్వచిత్' అను దానిచే గ్రహింపవచ్చును. ఇచట గూడ ఆంధ్ర కౌముది చెప్పని యనేక విశేషములను కారికలు చెప్పుటచే నివి గూడ పూరకము లనవచ్చును. కావున కారికావళి ఆంధ్ర కౌముదికి తరువాతిదని చెప్ప వచ్చును.

## అప్పకవీయముకంటె నథర్వణ కారికావళి ప్రాచీనమా?

కారికావళిలో నప్పకవి పేరు లేదు. అప్పకవీయమున నథర్వణుని పేరున్నది. అందునను అప్పకవీయమునకు మూలగ్రంథమైన చింతామణిలోనే అతని పేరుండుట విశేషము. "నుమ్మోచ్చాతో హ్యల్యథర్వణా చార్య మతాత్" ఈ సూత్రము చింతామణిలో ప్రక్షిప్తమని పండితులనిరి.[2] నిజమే, అట్లు ప్రక్షిప్తము చేసిన వాడప్పకవికి ముందటివాడు కావలెను. కాగా అప్పకవి కథర్వణుడను వైయాకరణుని పేరు తెలియు ననక తప్పదు. ఏలనన ఆ సూత్రము నతడనువదించెను.

"అథర్వణ మత సంధులు :- మూ. సూ. 'నుమ్మోచ్చాతో హ్యల్యథర్వణాచార్య మతాత్'

1. కవిశిరో. అజంత. 40 సూ. వ్యాఖ్య.
2. శ్రీ చర్ల నారాయణశాస్త్రి గారు ప. బాలస పీఠిక 7 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



తే. గీ. సమసమునఁ నామాంత శృంగముల కెల్ల
హల్లు గడియు స్వార్థంబునఁ బొల్లు దుగితము
వికృతి నాగమమై ద్రుత ప్రకృతి పగిదిఁ
గాంచు సంధి నథర్వణ కవి మతమున

కం. చనుఁ గనకుఁజనుంగవ యనఁ
దనరుఁ దలిరు జొంపమునరుఁ దలిరుం జొంపం
బనవచ్చు ననుఁగు వెలదికి
ననుఁగు న్వెలది యన శ్లిష్టమగు స్థిర పరతన్. [1]

పై సూత్రమున కప్పకవి యనువాదమిది. 13వ శతాబ్ది వాడుగా ప్రసిద్ధుడైన అథర్వణుడు త్రిలింగ శబ్దానుశాసనము వ్యాకరణమును వ్రాసెను. అందీ విషయమిట్లు లేదు. కారికావళిలో పై సూత్రమునకు మూలముగా గన్పించు కారికలున్నవి.

సరళే పరుషే చైవ సమాసే నుముతో భవేత్
అద్రుతాత్సరసా దందు పట్టి కూర్చి విభక్తిషు
తనే చ క్వచిదత్తో వికారా చ్చాపి కేచన
అమిశ్రే స్త్రీసమా శ్చేచ్ఛి త్ప్రియోగ శ్శరణం కవేః.

(సమాసమున ఉదంతమునకు సరళము పరుషము పరమగుచుండగా నుమ్ వచ్చును. ద్రుతాంతముగాని సరసమైన శబ్దముకంటె అందు, పట్టి, కూర్చి యను విభక్తులు, తనయను తద్ధిత ప్రత్యయము, పరముగా నున్నపుడు 'నుమ్' వచ్చును. అకారాంతము కంటెను పుంప్వాదేశ వికారము కంటెను గూడ 'నుమ్' వచ్చునని కొందరనిరి.

మిశ్రముగాని సమాసమునందు, స్త్రీసమ శబ్దముకంటె నుమ్ వచ్చునని కొందరి యభిప్రాయము. ఈ నుమాగమ విషయమున కవి

1. అప్పక. 5 ఆ. 33 సూ. 129, 130 ప,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ప్రయోగములే శరణములు.)[1] ఇందు మొదటి పాదమున సమాసమున బరుష, సరళములు పరమగునపుడు నుమాగమము చెప్పబడినది.

మూడవ పాదమున బుంప్వాదేశ వికారముకంటె 'నుమ్' వచ్చునని చెప్పబడినది. ఈ పుంపులు సమాసమున వచ్చునవే. ఈ పుంపులకు బరముగా నుండదగిన వర్ణములేవో చెప్పబడలేదు.

చివరి పాదమున అమిశ్ర సమాసమున స్త్రీసమముకంటె సీయాగమము వచ్చునని చెప్పబడినది గాని యా స్త్రీ సమమున కేమి పరముగా నుండవలెనో చెప్పబడలేదు.

మొదటి పాదములోని సరళే, పరుషే, సమాసే అనునవి ఆ పాదములోనికి మాత్రమే అన్వయించును. 'అందు' అనునది అజాదిగనుక రెండవ పాదములోనికి 'సరళే' పరుషే' అను దళము లన్వయించరాదు. రెండవ పాదము నందే యన్వయించనపుడు నాలుగు పాదములలోని కవి యన్వయింపవని వేరే చెప్పనక్కరలేదు.

కాగా తరువాతనున్న యీ విధులు స్థిరము పరముగా నున్నపుడు ప్రవర్తించినను దోషములేదు.

అథర్వణాచార్యులు చెప్పినను పూర్వ కావ్యములలో లేనందున సంస్కృతీయమునకు సంధి నంగీకరింపని చిన్నయసూరి గూడ 'గఱువపున్మరువు' అను రూపము నంగీకరించెను.[2]

బహుగ్రంథ పరిశోధన దక్షుడైన అప్పకవి 'అనుగున్వేలది' అనురూపము నుదాహరించెను.[3] చింతామణి టీక 'సరసపున్మరువు'

1. కవిశిరో. సంధి. 31 సూ. వ్యాఖ్యలో.
2. బాలవ్యా. సంధి. చెన్నపురి : వావిళ్ళప్రతి, (1987), 28 సూ. వృత్తిలో.
3. అప్పక. 5-130.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అను రూపము నిచ్చినది.[1] కావున పుంప్వాదేశముకంటె స్థిరము పరమయినపుడు గూడ నుమ్ వ్యాచిత్కముగా ప్రవర్తించుచున్న దనుట నిశ్చితమే.

పై విషయములను బెక్కింటిని ఒక మాటలో సంగ్రహించు నుద్దేశ్యముతో 'నుమ్వాతో హల్య థర్వణాచార్య మతాత్' అను సూత్రము బయలుదేరి యుండనచ్చును. సరళములు, పరుషములు, స్థిరములు మూడును పరమయినపుడు వచ్చుననుట కంటె హల్లు పరమయినపుడు వచ్చుననుటలో సౌలభ్యము కలదు కదా!

కారికలో సమాసములందు అంద్వాది విభక్తులు పరమగునపుడు గూడ నుమాగమము చెప్పబడినది. కావున నిమిత్తములను విడివిడిగా జేర్కొనవలసి వచ్చెను.

ప్రక్షిప్త చింతామణి సూత్రమున సమాసమునకు సంబంధించిన నుమాగమము మాత్రమే చెప్పబడుటచే హల్లును నిమిత్తముగా జెప్పుట కుదిరెను. ఇట్లాలోచించినచో నప్పకవీయము కంటె కారికావళి ప్రాచీనమని తోచును.

కాని యిచటి చింతామణి సూత్రముకంటె, నప్పకవి పద్య వివరణము కంటె కారికలు విశేషములతో నున్నవి. వానిని ప్రక్షిప్త చింతామణికారుడు, నప్పకవియు నేల వదలెదరను ప్రశ్న బయలు దేరును. ఇచట లక్షణ విస్తృతిని బట్టి కారికాలక్షణమే అర్వాచీనమని తోచును.

అథర్వణుని త్రిలింగ శబ్దానుశాసనములో 'స్వార్థే నకారో వక్తవ్యః' (స్వార్థమున నకారము చెప్పదగినది) అనిసామాన్యాకారముగ నుగాగమము చెప్పబడినది.[1]

1. ఆం. శ. చిం. టీక వావిళ్ళ ప్రతి, సంధి, 31, 33 పుటలు.
2. త్రిలింగ శబ్దానుశాసనము, మద్రాసు, అముద్రిత గ్రంథాలయము. డి/1245, 8 కాం, 4 శ్లో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అప్పకవి "నుమోచ్చతో......" ఇత్యాది సూత్రము ననువదించునపుడు......స్వార్థమున(బొల్లదు)తము వికృతి నాగమమై..." అని వ్రాసెనుగదా! 1 ఈ రెండుచోట్ల స్వార్థ పదముండుట గమనింప దగినది. కావున నప్పకవి యనువాదముపై త్రిలింగ శబ్దానుశాసనకర్తయగు నథర్వణుని ప్రభావము కలదేమో యను సంశయము కల్గును.

లక్ష్మీనృసింహకవి 'క్వచిద్ధలి విభక్త్యచ్యుతః' సమాసే హలి పరే, విభక్త్యచి ఉదంతోకారస్య క్వచి న్నుమాగమ స్స్యాత్. (సమాసమున హల్లు పరమగునపుడు, విభక్తికి చెందిన అచ్చు పరమగునపుడు ఉదంత శబ్దముయొక్క ఉకారమునకు ఒకచో నుమాగమము వచ్చును.) అని చెప్పెను, 2 ఇందు 'హలి' అను దళమున్నది. త్రిలింగ శబ్దానుశాసన పాదముకంటె నిది ప్రక్షిప్త చింతామణికిదగ్గరగానున్నది. విషయ విస్తృతినిబట్టి చూచినచో 'నుమోచ్చతో హల్యథర్వణాచార్య మతాత్' అను ప్రక్షిప్త చింతామణి సూత్రముకంటె పై లక్ష్మీనృసింహకవి సూత్రము, దీనికంటె 'సరళే పరుషే చైవ'ఇత్యాది కారికలలోను క్రమాభివృద్ధి కలదు. కావున ఆంధ్ర కౌముది కంటె, అప్పకవీయము కంటె అథర్వణ కారికావళియే అర్వాచీన మనిపించును. కొన్ని అప్పకవీయలక్షణము లనుకారికావళి బూరించినది. 3

కావున ప్రక్షిప్త చింతామణిలోని అథర్వణపదము కారికావళి అప్పకవీయము కంటె ప్రాచీనమని నిరూపించలేక పోవుటయేగాక అచటి లక్షణము కారికావళి అర్వాచీనమని కూడ వెల్లడి చేయుచున్నది.

---

1. అప్పక. 5-33 సూ. 129. 130 ప.
2. ఆంధ్ర కౌముది సంధి. 162 సూ.
3. ఏది మూలమేది యనువాదమను వ్యాసము చూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



పూర్వ లక్షణముల కంటె దరువాతి లక్షణములు విస్తృతముగా నుండుట సహజము. కావున కారికావళి అప్పకవీయమునకు (1650 ప్రాంతము) దరువాతిది కావలెను.

నృసింహకవి వ్రాసిన అథర్వణ కారికావళి టీకలోని విషయములు కొన్ని కవిశిరోభూషణములో నుదాహరించబడినవి. కవిశిరోభూషణ కర్తయగు నహోబలపతి 1700 ప్రాంతమువాడు. అతడు నృసింహుని అభిప్రాయములను పెక్కుచోట్ల ఖండించెను. సమకాలికులలో నిట్టి స్పర్ధాభావము తఱచుగా గనబడును. కాగా నృసింహు డహోబలపతి కించుమించుగా సమకాలికు డనుకొనవచ్చును. సమకాలికుల గ్రంథములకు వ్యాఖ్యలు వ్రాయుట అరుదు. కాగా నథర్వణుడు వీరిద్దరి కంటె బూర్వుడే. కావున నథర్వణుడు అప్పకవికి, (1650) వీరికి (1700) నడిమివాడని (1675) చెప్పవచ్చును.

కారికావళి కర్తృత్వము, కాలము నిర్ణయమైనవి. కారికావళిపై పలు నారోపణములున్నవి. అందలి సత్యాసత్యముల నెఱుంగవలెను.

## అథర్వణ కారికలు కూటసృష్టియా ?

పరిశోధకు లొకరు 'అథర్వణ కారికలను కూటసృష్టియని భావించినారు.[1] వారట్లు భావించుటకు కారణము కొన్ని కారికలకు పూర్వలక్షణ గ్రంథములలో మూలములు కనబడుట. ఇతరుల లక్షణముల నుదాహరించుట ఒక దోషముకాదు. అయినను అథర్వణుడు పూర్వలక్షణములకు సవరణము, వివరణము, సంగ్రహణము, పూరణము చేసి మాత్రమే స్వీకరించెనని వేరొకచోట నిరూపింపబడును.[2]

పూర్వ లాక్షణికుల విషయమును తమ కృషికి జోడించి తమ గ్రంథములను సంపూర్ణములుగా జేసికొనుటకు బలువురు ప్రయత్నించి

1. సం. ప్ర. వ్యాకరణాలు 390 పు.
2. 'ఇవన్నియు ననువాదములేనా?' అను వ్యాసము చూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



నారు. బాలప్రౌఢ వ్యాకర్తలు కూడ ఇట్లు గ్రహించినవారే.[1] ఇతర లాక్షణికుల విషయమును గ్రహించియు వారి నామములను వ్రాయకుండుట యీ పరిశోధకులకు బాధ కల్గించి యుండును. ఇది నేటి మన స్తత్త్వము. నేడు ఏ వ్యక్తియెంత కృషి చేసినాడని, విలువ కట్టుటకు ప్రయత్నములు జరుగుచుండుటచే నిట్టి విచారము కలుగవచ్చును.

కాని పూర్వులు విషయమునకు ప్రాధాన్యమిచ్చిన వారే కాని వ్యక్తులకు గాదు. తమను గుఱించి యేమియు జెప్పుకొనని మహాకవులు మన వాఙ్మయ చరిత్రలో నున్నారు.

సంస్కృత వ్యాఖ్యానములందు గూడ ఇతరుల అభిప్రాయముల ననువదించుచు 'కేచిత్, ఆహుః, అన్యే, ఏకే, ఇత్యాది పదములతో నవి యితరులవని సూచించు సంప్రదాయము సుప్రసిద్ధము.[2] అథర్వ ణుడీ పద్ధతుల నవలంబించెను. కొన్నిచోట్ల ఇతర లాక్షణికులకు సంకేతము ను కూడ ఇతడు వాడెను.

నామము వ్రాయకున్నను ఒక శాస్త్రమున ఆయా గ్రంథములను బూర్తిగా జదివినవారికి కవి సుసరి అభిప్రాయములో తెలియుచునే

1. శ్రీ వఝల చిన సీతారామ స్వామిశాస్త్రి అథర్వణ. 'అ. కా. విమర్శనము' 11 పు.
2. 'నియమ విధి రితి కేచిత్' శ్రీ మదప్పయ్య దీక్షితులు . సి. లే. సంగ్రహము ప్రథమ పరిచ్ఛేదము, మైసూరు : ధర్మాధికారి చక్రవర్త్యయ్యంగార్, (సన్ 1904), 22 పు.
'కేచిదత్ర భవతి యోగ మభ్యు పేత్యాహుః' తత్త్వబోధినీ వ్యాఖ్య సిద్ధాంత కౌముది (ప్రథమ శ్లోక వ్యాఖ్య) 2 పు.
'అన్యేతు ఆ రాదరః పరిభవః పరీభావ స్తిర స్క్రియా' ఇతి కోశాత్పరి పూర్వ కాచ్ఛత తేర్ఘ ఇ న్నాదేవ తిరస్కార ప్రతీతి ర్నాన్యస్మాదిత్యా శఙ్క్యాత్ర నా స్తీ త్యాహుః' అండే శివ పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఉండును. నామములను వ్రాసినచో శాస్త్ర సంప్రదాయములను బూర్తిగా జదువనివారు, కేవలము ఖండన వాక్యములను మాత్రము గ్రహించి గొప్ప ఉద్గ్రంథములను వ్రాసిన వారిని గూడ అల్పులుగా దీని జేయు సిబ్బంది కలదు.[1] కావున ప్రాచీను లీపద్ధతి నవలంబించి యుందురు. ఇంతకు అథర్వణ కారికావళిని కూట సృష్టిగా జెప్పుట సరికానేరదు.

## ఇవన్నియు ననువాదము లేనా ?

ఇక కారికావళి యనువాద గ్రంథమను నారోపణము పరిశీలింప దగినది. పూర్వ వైయాకరణుల భావములు కారికావళిలో నున్నవని డాక్టర్ ఆకురాతి పున్నారావుగారు గుర్తించినారు. వారు కారికావళి ఒక గ్రంథమే కాదను నూహ గలవారగుటచే ఆంధ్రభాషాభూషణము మొదలుకొని వాసుదేవ వృత్తి వరకు గల లక్షణ గ్రంథముల యనువాద భాగములే కారికావళి రూపమును దాల్చినవని ప్రతిపాదించిరి. వాసుదేవ వృత్తి అహోబలపతికి దరువాతిది.[2] కావున కవిశిరోభూషణ మండలి కారికల భావములనే వాసుదేవుడు గ్రహించెనని చెప్పవలెను.

ఏది యనువాద మేది కాదను విషయమును నిర్ణయించుటకు ముందు కారికల లక్షణములను బరిశీలించుట మేలు. కారికావళి శేష గ్రంథము. ఇందు పూర్వుల లక్షణమును గొంత యనువదించి, సపరం

1. ఒక విద్యార్థి శ్రీమాన్ రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మగారి 'తిక్కన తీర్చిన సీతమ్మ' వ్యాసమును జదివి, తిక్కన గారిపై తేలిక భావము నేర్పరచుకొనినాడు. ఒకచోట తిక్కనపై ఉపన్యాసపు పోటిలో బాల్గొని, ఆయన నల్పునిగా జెప్పినాడు.
2. మంచెళ్ళ వాసుదేవ కవి కాలమను వ్యాసము చూ.



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



చుటయో, వివరించుటయో, సంక్షేపించుటయో, పూరించుటయో జరుగుచుండును. ఇట్లు వివరణాదికమును జేసిన వానిని, ఏదో బాదరాయణ సంబంధము గలవాని ననువాదములుగా జెప్పినచో గ్రంథకర్తకపచారము చేసినట్లే. డాక్టర్ పున్నారావుగారు పూర్వ లాక్షణికుల గ్రంథములనుండి 69 లక్షణముల నుదాహరించి, వానికి కారికలు సంస్కృతీకరణములని చెప్పినారు.[1] వారు కారికలలోని విషయములు పూర్వ గ్రంథములందు కొంత కన్పడుటచే కారికలు పూర్వలక్షణములకు సంస్కృతీకరణములని చెప్పిరి. కాని పూర్వలక్షణముల కథర్వణుడు చేర్చిన విషయములను వారు గుర్తింపలేదు. మనమా విశేష విషయములను గుర్తించినచో కారికావళి సంస్కృతీకరణ గ్రంథము కాదు; శేష గ్రంథమని వెల్లడి కాగలదు.

పూర్వ లక్షణముల కంటె కారికలలో స్పష్టముగా విశేషములు గనబడుచోట శేషత్వము స్ఫుటముగా నుండును. కావున నట్టివానిని వేరే పరిశీలింప నక్కఱలేదు.

సందర్భమునుండి వేఱు చేయుటచేగాని, యితర హేతువులచే గాని, కారిక చెప్పిన విశేషములస్పష్టముగా నున్నచోట పరిశీలన మవసరమగును. అట్టివానిలో గల విశేషముల నిట గమనింతము. క్రిందిది ముద్దరాజు రామనలక్షణము.

తాఁ మొదలయి నుమ్మెయ్యలయుఁ బమ్మెయ్యదయుఁదక్కఁ
గలుగ దెత్వంబు మధ్య యకారములకుఁ
దుదను గ్రిఁదక్క నెత్వంబుఁగదియ దాది
నత్వ మొందదు తెనుగుల నబ్జ నాభ.[2]

1. ఇవిగాక మఱి 55 లక్షణముల ననువాదములని చెప్పిరి. అవి అప్పకవివి; వాసుదేవ కవివి. అప్పకవి లక్షణములను, కారికలను దులనాత్మకముగా పరిశీలించి అందేవి మూలములో దరువాత నిర్ణయించుదము. వాసుదేవకవి అహోబలపతికి దరువాత వాడు.
2. కవి. సం. 1-117 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఇందలి పూర్వార్ధమును 'ఢోలా భూషో త్తరీయాణివినై త్వం నాస్తి మధ్యమే' అను కారిక అనువదించినది. 'తుదను గ్రియ దక్క సత్వంబు గదియదు.' అను వాక్యమును స్వతంత్రముగా నన్వయించినచో అందె, గాదె' వంటి రూపములలో ఎత్వముండదను ననిష్టార్థము వచ్చును. పై పాదమున యకార ప్రసంగము వచ్చెను గనుక ఇచటగూడ 'క్రియలలో చివరదప్ప యకారమునకు ఎత్వము రాదు' అని వ్యాఖ్యానించిన సరిపడును.

కాని క్రియలలో నడుమ 'యెకార' ముండరాదను నపార్థమేకాక ఏ క్రియలలో చివర యెకార ముండునో తెలియక పోవుట జరుగుచున్నది. కావున 'భావి క్రియాసు యస్య స్యాదే త్వమేవ ప్రయోగతః' (భావి క్రియలలో గల యకారమునకు ప్రయోగము వలన ఎత్వమేయున్న దనవలెను.) అని పోయెదరు ఇత్యాదులలో ఎత్వమున్నట్లు తెల్పెను. ఇట్లు పై రెండు ప్రశ్నల కీకారిక సమాధానము చెప్పుచున్నదై రామన పద్యమునకు వివరణ రూపమైనది. రామన

తెలుగుల నై దారక్షర
ములపై సంస్కృత పదంబు పొసగింపఁదగున్
గలిమి చెలి చెలిమి విభునకు
వెలసిరి పదినూరువేల ప్రియులు ననంగన్.

అని చెప్పెను. [1] ఇచట లక్ష్య లక్షణములు రెండింటియందును తెలుగుపదముపై సంస్కృత పదమును జేర్చవచ్చునని మాత్రమే కలదు.

అథర్వణుడు

'ఆంధ్రం షడ్వర్ణ పర్యంతం పదంస్యాత్కర్మ ధారయే'

1. కవి. సం. 3-8 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



(కర్మధారయమున ఆరు వర్ణముల తెనుగు పదముండవచ్చును.) అని తెనుగు పదము పూర్వోత్తర స్థానములలో నెచటనైన నుండుటకు వీలుగా రామన చెప్పిన స్థాన విషయమును ద్రోలగించినాడు.[1] ఇది పూరణమగును గదా ! రామన

తెనుగు కృత స్త్రీ లింగం
బునకు విశేషణము పున్నపుంసకము లచే
తనమునఁ జెల్లె యశోదా
తనయుఁ గృపాదృష్టి సౌఖ్యదాయక మనఁగన్.[2]

అని అచేతనార్థమున స్త్రీలింగ శబ్దమునకు పుంనపుంసక విశేషణములు వాడవచ్చునని చెప్పెను. అథర్వణుడు

అప్రాణి వాచినా మత్ర భవే దమహతాం స్త్రియామ్
ద్విధా విశేషణం తత్ర మానం సువచసాంవచః.

(అప్రాణి వాచక స్త్రీలింగామహత్తులకు రెండు రకముల విశేషణములను వాడవచ్చును. ఈ విషయమున మంచి వాక్కు గలవారి వచనములు (ప్రమాణములు) అని చెప్పెను.

రామన అచేతనార్థక స్త్రీలింగ శబ్దమునకు పుంలింగ విశేషణమును వాడవచ్చుననినాడు. అతడు 'యశోదా తనయుని కృపాదృష్టి' యని పుంలింగ విశేషణమునకు వ్యధికరణ సమాసము నుదాహరించినాడు, ఆ సమాసమున విశేష్యమున కున్న లింగము విశేషణమున కుండనక్కర లేదు. సమానాధికరణ సమాసమున అప్రాణి వాచక స్త్రీలింగా మహత్తులకు పుంలింగ విశేషణము చేరుటలేదు.[3] కాన

1. కవిశిరో. హలంత. 48 సూ. వ్యాఖ్యలో.
2. కవి. సం. 2-35 ప.
3. ఇచట శ్రీ చిన్నయసూరి "మహతీ తరంబులగు స్త్రీలింగంబుల విశేషణంబులకుఁ గ్లీ బత్వంబు విభాషనగు (బాలవ్యా. తత్సమ. 25 సూ. అని చెప్పుట గమనింప దగినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



దాని నీతడు వదలినాడు. అది అప్రాణి వాచక మగుటచే మువర్ణ కాంత విశేషణమును, స్త్రీలింగ మగుటచే స్త్రీలింగ విశేషణమును వాడవచ్చునని,యథర్వణుని సూచన మన్నమాట.అది సవరణమగును.

లక్ష్మీనృసింహకవి చింతామణి యందలి 'ఉభయ విధ మమహతీనామ్' అను సూత్రమందున్న "అమహతీనాం" అను దళమున స్త్రీలింగములయిన పశుజడ వాచకములను గ్రహించి "లలిత సుమ భరితమీలత, తరుణ వత్సయుతము దేవతా సురభి" అని యుదాహరించెను.[1] ఇందచేతన వాచకము లేదు. రామన అచేతన వాచకమయిన 'కృపాదృష్టి'ని గ్రహించెనుగదా! వీని నన్నిటిని సంగ్రహించుచు నథర్వణు డీ కారికను వ్రాసెను. 'అప్రాణి వాచినాం' అను దళముచే 'అచేతనార్థకములు' 'అమహతాం స్త్రియాం' అను దళముచే లతా పశు వాచకములు గూడ గ్రహింపబడిన వన్నమాట.

ఈకారిక 'ఉభయ విధమమహతీనామ్' అను చింతామణిని వివరించుచున్న దికూడ. సూత్రములో 'అమహతీనామ్' అను పదము కారికలో 'అమహతాం స్త్రియామ్' అనియు, 'ఉభయ విధమ్' అనునది 'ద్విధా' అనియు గ్రహింప బడినవి. ఈ పదానుకరణములు చింతామణీ శేషత్వమును బట్టి యిచ్చుచున్నవి.

ఇవి లక్ష్మీనృసింహకవి, రామన చెప్పినవేగాని తాను సొంతముగా జెప్పినవికావు. అవసర విషయమైనందున నొకచోటజేర్చుటకై గ్రహింపబడినవి. కావున 'మానం సువచసాం వచః' అనుదానిచే నితరుల మతముగా సూచింప బడినది.

తన లక్షణములకు ప్రాచీన కావ్యములనుండి లక్ష్యములనిచ్చు పద్ధతిలో ముద్దరాజు రామనయే అగ్రగామి గావున నతని చూచియే

1. ఆంధ్ర కౌముది అజంతా. 191 సూ. వృత్తి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



యిట్టి వాక్యములను (పూర్వకవుల వాక్యములే ప్రమాణములని చెప్పు పద్ధతిని) స్వీకరించెనని విమర్శకులు భావించినారు.[1]

ఇతర కవుల లక్ష్యముల నుదాహరించు పద్ధతి గౌరన కంటె పూర్వమున గల శ్రీ ధరచ్ఛందమునందే కలదని తెలియుచున్నది. కాని ఆ ఛంద మలభ్యము. లభించు చున్న వానిలో వెల్లంకి తాతంభట్టు కవి చింతామణిలో నీ పద్ధతి కన్పడుచున్నది.[2] కావున రామన నుండియే యీ విషయమును గ్రహించనక్కరలేదు.

లాక్షణికుడు మహాకవుల ప్రయోగములను జూచియే ప్రతి లక్షణమును గుర్తించును. అచట వారి ప్రయోగముల నుదాహరించ వచ్చునుగాని "మానం సువచసాం వచః" అను రీతిగా వ్రాయుట నారంభించినచో ప్రతి శ్లోకమున నీ మకుటము తప్పనిసరి యగును.

ఇచట నితరుల మతముల ననువదించునపుడు 'మానం సువచసాం వచః' వంటి వాక్యములు కానవచ్చినవి గదా! కావున ఇట్టి వాక్యములచే నితరుల మతముల ననువదించె ననుటయే యుక్తము. ఈ పరిశీలనముచే అథర్వణ కారికలు పెక్కు విశేషాంశములను వెల్ల డించునవే గాని వట్టి భాషాంతరీకరణములు గావని స్పష్టమైనది.

ఈ విమర్శకులు ఆంధ్ర భాషా భూషణము, కావ్యాలంకార చూడామణి గ్రంథములలోని లక్షణములను గూడ అహోబలపతి భాషాంతరీకరణము చేసెనని యారోపించినారు.[3] మనమిచట కేతన, పెద్దనల పద్యములతో పాటు కారికలను బరిశీలించుచు కారికలు చెప్పిన విశేషాంశములను గమనింతము. కేతన

1. సం. ప్ర. వ్యాకరణాలు 389 పుట.
2. కవి చింతామణి భాషా లక్షణ. 80 ప.
3. సం. ప్ర. వ్యాకరణాలు 390 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



"...............పటువును మనువును
బటువుఁ డులకుఁ బాసి పఱగుచుండు" [1]

అని చెప్పెను. పెద్దన

మను కటు పటు శబ్దాదుల
నొనరింప డుకార మెపుడు నుండదు కవితం
దెనిగించి చెప్ప చోటం
దనరు వుకారంబ యర్థ దాయక మగుచున్

అని దీని ననుసరించెను. [2] అథర్వణుడు

'మను పట్వాది శబ్దానాం నడుజ్ నిశ్చ ప్రయుజ్యతే' (మను పటు మొదలగు శబ్దములకు డుజ్ నివర్ణకములు ప్రయోగింప బడుట లేదు.) అని నివర్ణకము గూడ రాదను విశేషమును దెలిపెను. [3] కేతన

"............శర్మ వర్మ నాఁగ శర్ముఁడనఁగ
వర్ముఁడనఁగఁజెల్లు ......—" అని చెప్పెను. [4] పెద్దన

వలసి నపుడు శర్మ వర్మ శబ్దంబుల
పై డుకార మెక్కఁ బాసిపోవు
రామశర్ముఁడనఁగఁ గామ వర్ముఁడనంగ
వసుధ శర్మయనఁగ వర్మ యనఁగ [5]

అని సమాసములో గూడ శర్మాదులకుడుజ్వర్ణకము వైకల్పిక మని సూచించెను. అథర్వణుడు

1. ఆం. భా. భూ. 40 పుట.
2. కావ్యా. చూ. 9-29 ప.
3. కవిశిరో. అజంత. 44 సూ. వ్యాఖ్యలో.
4. ఆం. భా. భూ. 40 ప.
5. కావ్యా. చూ. 9-43.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



క్వచిన్మనుజ సంజ్ఞాయాం డు జ్ఞాన్తాన్న విధీయతే"

(ఒకచో నకారాన్తముల కంటె మనుజ సంజ్ఞయందు డు జ్ విధింపబడుటలేదు.) అని విధిని మరింత విస్తృతము చేసి, అశ్వత్థామ యను రూపమునుగూడ సాధించెను. [1] కేతన

ప్రార్థనార్థంబుచోటను ప్రశ్న చోట
సంశయంబుండు చోట నిశ్చయము చోటఁ
దెగడు చోటను నెత్వంబు తెనుఁగునందు
నో యొ లొందును సంశయంబందు చోట

అని ఏ, ఒ, ఓ లను గూర్చి చెప్పెను. [2] పెద్దన

మొల్లమ్ముగ నెల్లెడలను
హల్లులపై నిడుపులగుచు నా యీ యే యో
లుల్లసితా కృతి నిలుపం
జెల్లుం బ్రశ్నానునయ విశేషము లందున్[3]

అని 'ఆ, ఈ' లనుగూడ జేర్చినాడు. అథర్వణుడు

అచ్చతుష్టం భవే త్ప్రాణి స్థితం ప్రశ్నాది వాచకమ్
తత్రాదిచ్చ భవద్దీర్ఘం ఏదోతా వుభయాత్మకౌ
క్వచి దూ చ్చ భవే దర్థ విశేష ఇతి కేచన

(హల్లులపై జేరు నాలుగచ్చులు ప్రశ్నాది వాచకములు. వానిలో అత్ ఇత్ లకు దీర్ఘము గూడ వచ్చును. ఏ, ఓ కారములు హ్రస్వ దీర్ఘాత్మకములుగా నుండును. కొన్నిచోట్ల ఊకారము గూడ నర్థ విశేషమందు వచ్చునని కొందరందురు.) అని అర్థ విశేషమున

1. కవిశిరో. హలంత. 10 సూ. వ్యాఖ్య.
2. ఆం. భా. భూ. 154 ప.
3. కావ్యా. చూ. 9-64 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అ, ఇ, ఏలకు గూడ హ్రస్వ దీర్ఘములు రెండు నుండ వచ్చునను విశేషముతో పాటు ఉకారమును జెప్పిన వేఱొక లాక్షణికుని మతమును గూడ జేర్చినాడు. [1] కావున నిది పూరకము. కేతన

పోఁడిగ బహువచనంబులు
వీఁడనుచో వీండ్రు వీరు వీరలు నయ్యెన్
గాఁడనఁగాండ్రనగాఱన
వాడునకున్ వాండ్రు వారు వారలు నయ్యెన్

అని చెప్పెను. [2] పెద్దన

వాఁడు వీఁడను నవి బహు వచనములను
వారు వారలు వాండ్రును వీరు వీండ్రు
వీరలును నాఁగ నెందును విస్తరిల్లు
గాఁడునకు గారు గాండ్రును గలుగు నండ్రు [3]

అని దీని ననువదించెను. అథర్వణుడు

భవే త్తదాది శబ్దే భ్యో డుజా దిస్తు భవే న్న చోత్
జసః స్థానే రు రత్రిస్యాత్ క్వచిదత్వం భవేల్లులే
ఏకత్వేచ భవే ద్వారు స్తథా లౌచ క్వచి ద్భవేత్

(తదాదీ శబ్దములకు డుజాదులు వచ్చును; గాని ఉత్వము రాదు. ఇచట జస్ స్థానమున రువర్ణకము వచ్చును. ఒకచో లులలు పరమగునపుడు రువర్ణమున కత్వము వచ్చును. ఒకచోట ఏకత్వ

1. కవిశిరో. అజంత. 85 సూ. వ్యాఖ్యలో. ఆం. ర. సం. ముద్రణము (1966), 422 పుట.
2. ఆం. భా. భూ. 72 ప.
3. కావ్యా - చూ - 9-85 ప.



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



మందు గూడ రువర్ణకము వికల్పముగా వచ్చును. అట్లే లులలు పరమయినపుడు గూడ నీరువర్ణకము (ప్రాప్తించును)[1] అని చెప్పెను.

చింతామణి మహద్వాచకముల కుత్వడుజ్జులను విధించుటచే నీతడు వాడు మొదలగువానికి డు వచ్చినను ఉత్వము రాదని వేరే చెప్పి యుండును. పై కారికలో మొదటి శ్లోకము పూర్వుల విషయము ననువదించెను. చివరి శ్లోకార్థము కేతన, పెద్దన చెప్పని విశేషములు కలది. కూతురు అనుచోట ఏకత్వమున రువర్ణకము వికల్పముగా బ్రాప్తించును. లు వచ్చునపుడుగూడ రువర్ణకము వచ్చును. కూతురు, కూతురులు అనున వుదాహరణములు. కావున నది పూరకమే కాని కేవలాను వాదము కాదు. కేతన

'చేను పేను మీననునివి పెక్కులైన
చేలుఁబేలు మీలు సనఁగఁబోలు జగతి'

"............ యిలకుఁదిలు వొందు నొక కొన్ని యిలనడంచి
లుల బహుత్వమునన్ దుది మెలగు చుండు"
చేయి వాయినేయి యనుచుఁజెప్పు చోటఁ
బ్రీతిఁజేతులు వాతులు నేతులయ్యె
తాయి రేయిశేయి యనుచో తాలు రేలు

---

1. కవిశిరో. అజంత. 52 సూ. వ్యాఖ్యలో 357 పుట.
ఇచట ఏకవచనంలో గూడ 'వారు' వికల్పంగా వస్తుంది. (ఎవ్వారు) లు పరమయినపుడు గూడ అలాగే (ఎవ్వారలు) అని యీ విమర్శకులర్థమును వ్రాసిరి. ఆ పక్షమున గూడ 'వారు' ఏకవచనములో వాడవచ్చునను విశేషమునథర్వణుడు తెలిపెననవలెను. అహోబల పతి కూతురు, కూతురులు అను నుదాహరణముల నొసగెను. (సం. ప్ర. వ్యాకరణాలు 392 పుట.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



తేలు నానొప్పు బహువచో తేకలందు [1]
అని వ్రాసెను. పెద్దన
వరుస నేయి చేయి వాయను పలుకుల
తుదలఁ బెరుఁగఁ జెప్పఁదులు జనించుఁ
బ్రీతినేతు లనఁగఁ జేతులు వాతులు
నాఁగఁ జెల్లు నెల్ల నాట సంద్రుఁ
"వేయి తాయి దోయనియెడి వీని బహుత
నోలిఁదుద లుత్వ మొనఁగూడు తేలు తాలు
దోలు నా ............" [2] అని చెప్పెను. అథర్వణుడు
కేషాంచ ద్యన్త శబ్దానాం లు తీస్యాతాం యథోచితమ్
క్వచిత్త్వాదేశ ఏవస్యా త్క్వచిన్నైవ ప్రయోగతః
వర్ణ స్యాన్త్యస్య లోపస్స్యాల్లులయోః ప్రాయశః క్వచిత్

(కొన్ని 'యి' ప్రత్యయాంత శబ్దములకు యథోచితముగా 'లు' గాని 'తి' గాని వచ్చును. ఒకచో 'తి' అను నాదేశమే వచ్చును. ఒకచో ప్రయోగము ననుసరించి 'తి' రానేరదు. 'లు' లలు పరమయి నపుడు చివరి వర్ణమునకు తరచుగా లోపము వచ్చును) అని వచించెను. [3] అహోబలపతి తివర్ణాదేశము రాకుండుటకు పోయి పోయులు, 'తి, లు' వర్ణకములు రెండును వచ్చుటకు దాయి, దాతులు, అంత్య వర్ణలోపమునకు రేయి, రేలు: అంత్య వర్ణలోప వికల్పతకు దోయి, దోయులు/దోలు అను వాని నుదాహరించెను. 'తి' ఆదేశము మాత్రమే వచ్చుట కుదాహరణము నీయలేదు. అదియేది ?

ఔపవిభక్తిక సంజ్ఞ చింతామణికి బూర్వ వ్యాకరణములలో లేదు. చింతామణి టింట్యాదులౌపవిభక్తికము లనినదిగాని ఆది

1. ఆం. భా. భూ. 76, 77 ప.
2. కావ్యా. ఘూ 9-89. 90 ప.
3. కవిశిరో. అజంత. 69 సూ. వ్యాఖ్యలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



పదముచే గ్రహింపదగినదేదియో చెప్పలేదు. తరువాత సహోబలపతి తివర్ణము నాప విభక్తికములలో జేర్చినాడు. అదియే యీకాశికలో గూడ గ్రహింపదగినది. [1] అపుడగోతిని ఉదాహరణమగును.

కేతన చేయి మొదలగు వాని 'యి'కారమునకు 'తిలు' విధింపగా పెద్దన 'తులు'ను విధించినాడు. ఇచట 'తులు' 'తిలు' అనువానిలో నేమియున్నదని ప్రశ్న. 'చేతికి' ఇత్యాదులలో 'తివర్ణమే కనబడు చున్నందున 'తిలు' సరియైనదనవలెను. కాని లు వర్ణము పరముగా నున్నపుడు 'తు' అను న్కారముతోనే కనబడు చున్నందున 'తు' అను రూపమును కాదనరాదు. చేరినది తివర్ణకమే అని స్పష్టపరచుట కథర్వణుడు 'లు' 'తి' అనునవి యథోచితముగా వచ్చుననినాడు. ద్వితీయాది విభక్త్యేక వచనము పరమగునపుడు తివర్ణమును, బహువచనము పరమగునపుడు 'తిలు' రెండును వచ్చు చున్నవి. అపుడు 'ఉద్బహుత్వే' (ఇత్తునకు బహువచనము పరమగు నపుడుత్వము వచ్చును.) [2] అను సూత్రముచే తి> తుగా మారును.

ఇచట నథర్వణుడు (1) ఒకచో (ఏకవచనమున) తివర్ణకము మాత్రమే వచ్చును. (2) ఒకచో తివర్ణకము రాదు. (3) ఒకచో నంత్యవర్ణమునకు లోపము వచ్చును. (ఆవు + లు> ఆలు, జాములు> జాలు మొదలగునవి) అను విశేషములను తెల్పినాడు.

కే లేక వచన మరయఁగఁ

బాలును దెమ్మెరలు సహజ బహువచనంబుల్

అని పెద్దన చెప్పెను. [3] అథర్వణుడు

1. కవిశిరో. అజంత. 69 సూ. వ్యాఖ్యలో, ఆం. ర. సం. ముద్రణము (1965), 381 పుట.
2. కవిశిరో. అజంత. 37 సూ.
3. కావ్యా. చూ. 9-81 ప,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



బహుత్వం క్వచిదేకత్వం బహుత్వ ప్రత్యయః క్వచిత్

(ఒకచో బహుత్వము, ఒకచో ఏకత్వము, ఒకచో బహుత్వ ప్రత్యయము వచ్చును). అని చెప్పెను. [1] పెద్దన కేలు పాలు తెమ్మెరలు అనువాని గుఱించియే చెప్పెను. కారిక వీనినే ఉద్దేశించెననుట కాధారము లేదు. ఒకవేళ వీనినే యుద్దేశించెనని భావించినను కారిక లోని 'బహుత్వమునకు' బహుత్వ ప్రత్యయమునకును భేదము చెప్పవలెను. ఉదాహరణముల నీయవలెను. అప్పటికిగాని కారిక కర్థమును నిర్ణయింపరాదు. మొత్తముపై పద్యముకంటె కారిక విశేషమును జెప్పుట సత్యము. [2] కేతన

అని యగు గుణి పిఱుదగుణం
బనువుగ బోధించు చోట నదిగాదే న
ట్లన కార ముందు నల్లని
కనుఁగవ యన నల్ల కనుఁగవ యనఁ జనుటన్.

అని గుణివాచకమునకు వెనుక గుణవాచకమును ప్రయోగించునపుడు 'అని/అ' అనునవి చేరునని చెప్పెను. [3]

(నల్ల + అని + కలువ) నల్లని కలువ, (నల్ల + అ + కలువ) నల్ల కలువ, పెద్దన

గుణి గుణంబు చెప్ప గొఱలు విశేషణ
పదముపై నికార మొదవుఁబాయు
నాతి కెల్లనాడు నల్లని కనుఁగవ
నల్ల కనుఁగవ యనంగ వరుస

1. కవిశిరో. అజంత. 72 సూ. వ్యాఖ్యలో, (1965), 392 పు.
2. కారికార్థము "కేలునిత్యైక వచనమని రామన చెప్పెనా?" అను వ్యాసమున నున్నది.
3. ఆం. భా. భూ. 114 ప,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అని యిట్టి నివర్ణకమును మాత్రము వికల్పముగా జెప్పి నల్లని కలువ, నల్లకలువ అను రూపములను సాధించెను. అథర్వణుడు

నివర్ణకస్యాన్య ద్బహుళ మదన్తా ద్గుణ వాచకాత్

(అదంత గుణ వాచకముకంటె నివర్ణకము బహుళముగా నగును) అని చెప్పెను. ఇచట

1. ఇది అదంత గుణవాచకములకు వచ్చును.

2. ఈ విధి బహుళము అనున పథర్వణుడు చెప్పిన విశేషములు. బహుళ గ్రహణముచే చక్కనివాడు అనుచోట నివర్ణకలోపము రాలేదు.

క్వాచిత్కముగా ఉదంతముకంటె గూడ నీవిధి ప్రాప్తించినది. నవురు + ని + వాడు నవురనివాడు.

ఇచట ఉకారమునకత్వము వచ్చుట విశేషము. కారికలో అదంత గుణవాచకమునకే యిది వర్తించుచున్నందున వెలిదమ్మి, వెలిదామర ఇత్యాదులలో నివర్ణకము నివారింప బడినది. పద్య విషయమును కారిక మరింత వివరించి విశేషములను చెప్పుట స్పష్టమే. కేతన

ఇల్లు కల్లు ముల్లు పల్లును విల్లును
కన్ను మున్ను వెన్ను చన్ను నాఁగఁ
బఱఁగు శబ్దములకుఁ బైహలాదులతోడ
నదుకు నపుడు జడ్డ లడఁపఁ జెల్లు

అని ఇల్లు మొదలగు వాని జడ్డలకు లోపమును జెప్పెను. అతడు లక్షణములో జెప్పలేదుగాని ఇలు వడి, పనిగలువంటి సమాసములను, విలుకాడు అను తద్ధితము నుదాహరించెను. [1] పెద్దన

1. ఆం. భా. భూ. 121, 122 ప,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఇలఁబల్లు ముల్లు నిల్లును
హలాదుల నడుకుచోట నడగును జడ్డల్
పలువరుసయు ములు మోదుగు
విలుకాడు ననంగ నెందువిశ్రుత మగుటన్

వెన్ను కన్ను చన్ననియెడి వీనిజడ్డ
లుడుపు టొప్పు సమాస నియోజనములఁ
దనర వెనుగాడి కనుదోయి చను మొలకలు
నా సమాసంబు లొప్పు నానా విధముల [1]

అని హలాది పదములతో నడుకునపుడు సమాసమున నీజడ్డ లోపము వర్తించునని చెప్పెను. అథర్వణుడు

క్వచిద్భవే త్సమాసేపి ప్రాణి మాత్రస్య సంశ్రుతిః

(ఒకచో సమాసమున గూడ హల్లు మాత్రము వినబడును.) అని వ్రాసెను. [2]

ఈ కారికగూడ పైపద్యముల కనువాదమని విమర్శకు లనిరి గాని అది పొరపాటు. కేతన పెద్దనలు పలువరుస ఇత్యాదులలో జడ్డకు లోపమును జెప్పిరి. కావున కనుదోయివంటి రూపములు సాధువులయినవి. అథర్వణుడు ప్రాణి మాత్రమే వినబడుననుటచే అచ్చుగూడ లోపించిన 'చన్దోయి, కన్దోయి' వంటి రూపములుగూడ సాధువు లగును. అహోబలపతి అచ్చులోపించిన రూపములనే యుదాహరించెను. కనుదోయివంటి అచ్చుగూడిన రూపములను సాధించుటకీకారిక యవసరము లేదు. 'ప్రథమ లుగవిద్వినుల్యోః' (న్నల్లు అను వానియందు మొదటి 'న్' 'ల్, అనునవి వికల్పముగా

1. కావ్యా. చూ. 9-130, 131 ప.
2. కవిశిరో. హలంత. 23 సూ. వ్యాఖ్యలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



లోపించును) అనుచింతామణిచేత నది సాధువగును. [1] ఆ సూత్రము నథర్వణుడు చూడకపోలేదు. దానికి పూరకముగా

అన్యత్రాపి భవే దైక్యం క్వచి త్సుకవిసమ్మతేః

(సుకవి సమ్మతిచే ఇతర ప్రదేశములందుగూడ ఐక్యము (ద్విత్వములో నొకటి లోపించుట కలుగును. ఉదా. తలిదండ్రులు) అను కారికను గూడ వ్రాసెను. [2] కావున పై పద్యమునకు కారికకు సంబంధము లేదు. కేతన

ఈడు బాసఁదెల్పు నీడు గుణముఁదెల్పు
నీడు కులముఁదెల్పు నెల్లయెడల
గన్నడీఁడు నాఁగఁ గపటీఁడు నాఁగ సా
లీఁడు నాఁగ వేఱులేక చనుట

ఇండి యనుట లేదనుటయె
యొండొక యర్థంబు గలుగ నోపదు ధరము
కిండియు వెఱపిండియు వ్రా
యిండియు నుప్పిండి యనఁగ నేర్పడి యునికిన్

ఆడు నరియును నధమ కార్యములు దెలుపు
బొంకు లాడు తగవు లాడు అంకులాడు
... ... ... ... [3]

అని 'ఈడు' భాష, కులము గుణములను దెలుపునపుడు వచ్చు ననియు, ఇండి అభావార్థకమనియు, ఆడు, అరియు అధమ కార్యములను దెలుపునవియు వ్రాసెను.

---

1. కవిశిరో. సంధి. 36 సూ.
2. అందే వ్యాఖ్యలో.
3. ఆం. భా. భూ. 163, 164, 165.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



"అరియిఁడీఁ కాఁడా డ అ యన
ధరలో నొకకొన్ని చెల్లుఁదద్ధిత పదముల్......
... ... ... ... ..."

"... ... ... ... ...
నీటు కాఁడె డ కాఁడు పోటుకాఁడు
దురు లా డించు లాఁడెప్పుడు నీతఁడనఁగ
... ... ... ..."

అని పెద్దన, కేతన చెప్పిన అర్థములను వదలి, వీనిని తద్ధిత ప్రత్యయములుగా చెప్పెను. [1] అథర్వణుడు

కాఁడుర్గాఁడు ర్భవే ఽఁడు ర స్తిత్వా ద్యర్థ బోధకాః
ఏకత్వ వాచకాత్ పుంసి స్యాదాడు స్త్వన్యథామతః
స్త్రియా మాడి ర్బహుత్వే స్యా త్పుంసి దీర్ఘా న్నిరుచ్యతే
ఉతో లోపశ్చ లులయో స్తయోః పుంసి రురా మతౌ

(కాఁడు, గాఁడు, ఈఁడు అస్తిత్వము మొదలగునర్థములను దెలుపును. ఇవి పుంలింగమున నేకత్వ వాచక శబ్దము కంటె వచ్చును. ఆడు బహువచన ప్రత్యయాంతము కంటె వచ్చును. స్త్రీ లింగమున బహువచనమున 'ఆడి' వచ్చును. పుంలింగమున దీర్ఘాంతము కంటె 'ని' వర్ణకము వచ్చును. పుంలింగమున 'లు, ల' లు పరమయినపుడు ఉత్తునకు లోపము వచ్చును. ఆలు ల, లకు 'రు, ర' లాదేశములగును.) అని వ్రాసెను. వన్నె కాఁడు, కన్న గాఁడు, కపటీఁడు, మాయలాఁడు, వన్నెకాని, వన్నెకాండ్రు, వన్నెలాఁడి మున్నగున వుదాహరణములు.

ఇందు అస్తిత్వార్థము, స్త్రీ లింగమున ఆడి వచ్చుట, వన్నెకాఁడు మున్నగు వానికి వన్నెకాని, వన్నెకాండ్రు వంటి రూపములుండుననుట అథర్వణుడు చెప్పిన విశేషములు.

1. వా లీ॰ చూ. 9. 142, 143 ప.



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



పెద్దన

మొదలం జెప్పిన యది తుద
యది యాదేశంబు విధికి నవ్వచనములం
బొదలి ప్రథమ మధ్యమలకుఁ
దుద నుత్తమ పురుషమునకు దొంటట్ల యగున్

అని తాను భవిష్యత్క్రియలలో మొదట జెప్పిన చేయున్ అనుదానికి జివర 'అది' చేర్చినచో విధ్యర్థక మగునని చెప్పి, 'చేయునది' రూపమును సాధించెను. [1] అథర్వణుడు

తద్ధర్మ ప్రథమైకత్వ వాచకాద్ధి క్రియాపదాత్
అది శబ్ద ప్రయోగస్స్యా ద్విశేషార్థే నిరీక్షితే

(తద్ధర్మ ప్రథమైకత్వమును దెలుపు క్రియాపదమునకు విశేషార్థమున అది శబ్దము ప్రయోగింపబడును) అని చెప్పెను.

పెద్దన భవిష్యదర్థకముగా వ్యవహరించు క్రియను చింతామణి మార్గము తద్ధర్మముగా వ్యవహరించును. స్పష్టత కొఱకు పై వచనమును వేరె చెప్పవలసిన అవసరమున్నది. పెద్దన విధ్యర్థమును మాత్రము చెప్పగా నథర్వణుడు విశేషార్థమున నీరూప మేర్పడుననెను. అచట నున్న ఉదాహరణములు రెండు. 'పలుకునది, అనుష్ఠించునది.' ఇవి నన్నయ భారత మందలి ప్రయోగములు. అందు 'పలుకునది' అనునది యయాతి తనకుమారుడగు పూరునకు ధర్మమును బోధించు సందర్భములోనిది. [2] ఇచట నిట్టి ప్రయోగము లనేకములున్నవి. ఇవి విధ్యర్థకములుగా గ్రహింపదగినవి. 'అనుష్ఠించునది' అనునది దుర్యోధనుడు ధృతరాష్ట్రునితో బలికినది. [3]

1. కావ్యా. చూ. 9-156 ప.
2. ఆం. భా. ఆది. 3-205 ప.
3. అందే, 8-24 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



పాండవులు ద్రౌపదిని వివాహమాడి, ద్రుపద పురమున నుండిరని విదురుడు ధృతరాష్ట్రునకు జెప్పగా నతడు సంతోషించినట్లు నటించి లోపల బాధపడుచుండెను. పిదప నంతఃపురమున కేగిన ధృతరాష్ట్రుని కడకు కర్ణ దుర్యోధను లేగి యిట్లనిరి;

రేయును బగలును విదురుఁడు
నీ యొద్దన యునికిఁ జేసి నేరము పలుకన్
మా యిష్టం బెఱిగింపగ
ధీయుత యెడఁగంటి మిన్ని దివసంబులకున్

అని పలికి విదురుడు పాండవ హితుడనియు, నతని మాట మీరు విందురనియు, అతడు మీ కిష్టుడనియు తమ బాధను వెల్లడించిరి. ధృతరాష్ట్రుడు పైకి పాండవుల యందు ప్రీతి గలిగినట్లు ప్రవర్తించినను లోపల మీ తలపులు నా తలపులు సమానములే యని వెల్లడించి, మీ యిష్టమును జెప్పుడనగా దుర్యోధనుడు "అవనినాథ! చిత్తగింపుము' అని యారంభించి పాండవుల కపకారమును జేయు పెక్కు మార్గములను సూచించి, చివరకు భీముని చంపి, పాండవుల బలహీనుల జేయుద మనెను.

"ఈ యుపాయంబులలో నెయ్యది యుచితంబును నపగత దోషంబును నదీర్ఘ సూత్రంబునగు నట్టి దానిం జెచ్చెర ననుష్ఠించునది" అని పల్కెను. ఇచట 'అనుష్ఠించునది' అనునది విధ్యర్థకము కానేరదు. కుమారుడు మహారాజగు తండ్రి కిట్లాజ్ఞాపించెననుట ఉచితము గాదు. దుష్ట చేష్టితుడగు దుర్యోధను డట్టి పనికి వెనుదీయ డనవచ్చును. కాని యప్పటికింక నాతడు మహారాజు నాజ్ఞాపించునంతటి వాడు కాలేదని సందర్భము స్పష్టపరచుచున్నది.

విదురుడు మహారాజు చెంత నున్నపుడు మహారాజుతో స్వేచ్ఛగా మాట్లాడుటకు జంకుట, తన యిష్టము నెఱిగించుటకు మహారాజు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఒంటిగానుండు సమయమున్నకై ఎన్నో రోజులు ఎదురుచూచి చివరకు రహస్యముగా నివేదించుట, 'చిత్తగింపుము' అనుచు వినయ పూర్వకముగా సంభాషించుట, అతడింకను మహారాజు నాజ్ఞాపింపగల వాడు కాలేదనుటకు నిదర్శనములు. పాండవులపై దండెత్త దలచిన దుర్యోధనుని భీష్మద్రోణులు మందలించుటయు, విదురుని మాటపై ధృతరాష్ట్రుడు పాండవుల కర్ధరాజ్యము నిచ్చుట కొడంబడుటయు, నప్పటికింకను దుర్యోధనుడు రాజు నాజ్ఞాపింపగలవాడు కాలేదనుటకు నిదర్శనములు. కావున నిట 'అనుష్ఠించునది' అనునది విధినిగాక, ఏదో ఒక ఉపాయము నాచరించవలసిన ఆవశ్యకమును మాత్రమే తెలియ జేయును. ఈ విశేషార్థమును గూడ దృష్టిలో నిడుకొని యథర్వణుడు "విశేషార్థే నిరీక్షితే" అని చెప్పి యుండును. పెద్దన

తెలుఁగుఁబలుకులు పునరుక్తిఁ బలుకుచోట
గదిసి రెండవ పదమున మొదలి వ్రాతఁ
దనరు గిత్వంబు ప్రాసంబుఁ దప్పకుండ
వర్ణములు దీర్ఘ హ్రస్వ ప్రవర్తులగుచు [1]

అని చెప్పినాడు. అథర్వణుడు

క్వచిత్సర్వ శబ్దానాం పునరుక్తి ర్నదోష కృత్
తత్ర స్యా ద్గిత్వ మాద్యస్య సమతా హ్రస్వ దీర్ఘయోః

(ఒకచో నెల్ల శబ్దములకు పునరుక్తి దోషము కాదు. అచట మొదటి వర్ణమునకు గిత్వము వచ్చును. మొదటి పదమున కాద్యక్షరము హ్రస్వముగా నున్నచో దానికి హ్రస్వ గివర్ణము, అది దీర్ఘాదిగా నున్నచో దానికి దీర్ఘ గివర్ణమును వచ్చును) అని వ్రాసెను.

పెద్దన తెలుగు బలుకుల కీవిధి గల్గునని చెప్పినాడు. కాని అతడిచ్చిన యుదాహరణములలో బలవంతుడు, గిలవంతుడు అనునది గూడ ఉన్నది.

1. కావ్యా. సూ. 9-167 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

అథర్వణుడు తత్సమ శబ్దములకు తెనుగు శబ్దములకు గూడ నీవిధి వర్తించ వచ్చునని స్పష్టము చేయుటకు 'సర్వ శబ్దానాం' అని ప్రయోగించెను. ఇచట నున్న ఉదాహరణములు హరిగిరి, వహ్ని గిహ్ని అను తత్సమ శబ్దములు.

పెద్దన ప్రాసంబు దప్పకుండ నుండవలె ననినాడు. అతడు పులి, గిలి; కరి, గిరి; అను ద్వ్యక్షర పదములను జూచుటచే, రెండవ అక్షరము గూడ మొదటి పదమందలి రెండవ అక్షరముతో సమమై యుండుటచే ప్రాస సామ్యతను విధించినాడు. కాని బలవంతుడు, గిలవంతు డనుచోట మొదటి వర్ణమునకు మాత్రేతప్ప తక్కిన వర్ణము లన్నియు సమము గనే ఉన్నవి కదా! కావున నథర్వణుడు ప్రాస ప్రసక్తిని వదలినాడు. ఇది అన్ని పునరుక్తులకు వర్తించునది గాదు. ఒకానొక చోట గలుగు బునరుక్తి కే వర్తించునని యథర్వణుడు నియమించెను. ఆచోటు నిందార్థమని చిన్నయసూరి మరింత స్పష్టము చేసెను.[1]

ఈ పరిశీలనము వలన పెద్దన లక్షణమునకు నథర్వణుడు పూరణాదికమును జేసెనే కాని కేవల సంస్కృతీకరణము చేయలేదని స్పష్టముగా తెలియుచున్నది.

కేతన వ్రాసిన ఆంధ్ర భాషా భూషణములోని కొన్ని లక్షణముల నథర్వణుడు సంస్కృతీకరించి కారికలుగా జేసెనని విమర్శకుల వాదము. వానిని గూడ బరిశీలింతము. కేతన

పెక్కిటి కొక క్రియ యిడుచో
నొక్కడఁ దుది నొండె మొదల నొండెను మఱి యొ
క్కొక్కటి కొండెను బెట్టుదు
రక్కట క్రియ నడుమ బెట్ట రాంధ్రకవీంద్రుల్

1. బాల వ్యా. ప్రకీర్ణక. 22 సూ.

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కరి యరిగె దురగ మరిగెను
గరియున్ దురగంబు నరిగెఁ గ్రక్కున నరిగెన్
గరియును దురగము ననఁదగుఁ
గరియరిగెన్ దురగ మనఁగఁ గైకొన రార్యుల్ [1]

పెక్కు కర్తల కొక క్రియ నిడినచో ఆ కర్తలకు మొదటగాని చివరగాని క్రియ నుంచవలెను. లేదా ప్రతి కర్తకు వేరుగా క్రియ నుంచవలెను. రెండు కర్తలకు నడుమ క్రియ నుంచరాదని తెలిపెను.

కేతన పద్యమున 'కర్త' యను మాట ప్రయోగింప బడకున్నను "మఱి యొక్కొక్కటి కొండెను' అనుదళ మీ విషయమును సూచించును. అనేక కర్తలు లేనపుడు ఒక్కొక్క పదమున కొక్కొక్క క్రియ వాడుట యనవసరము గదా! అతడిచ్చిన ఉదాహరణములు నీవిషయమును బలపఱచుచున్నవి. కావున అనేక క్రియలు వాడదగిన చోట నొక క్రియ వాడినప్పుడు కేతన నియమము వర్తించునని చెప్పవలెను. అథర్వణుడు

క్రియాయాస్తు ప్రయోగ స్స్యాత్కారకాద్యంత భాగయోః
మధ్య భాగే తత్ప్రయోగో నసాధు హృదయంగమః

(కారకమునకు మొదటగాని, చివరగాని, క్రియను ప్రయోగింపవలెను. నడుమ ప్రయోగించుట సహృదయ హృదయంగమము కాదు.) అని తెల్పెను.

చింతామణి విశేషణ విశేష్యములకు వ్యవధానము నంగీకరించినది. అథర్వణుడు ప్రకృతార్థము వెల్లడి చేయగల వ్యవధాన మంగీకరింపదగినదని పూరణమును జేసెను. [1]

1. ఆం. భా. భూ. 186, 187 ప.

1. కవిశిరో. అజంత. 56 సూ. వ్యాఖ్య.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అనేక విశేషణములున్న వాక్యమున రెండు విశేషణములకు నడుమ క్రియా పద ప్రయోగము బాగుండదు. సుందరుడు వచ్చెను ధర్మాత్ముడు రాముడు అని ప్రయోగింపరాదు. 'సుందరుడు ధర్మాత్ముడు నగు రాముడు వచ్చెను' అనిగాని 'వచ్చెను సుందరుడు ధర్మాత్ముడునగు రాముడు' అనిగాని వాడవచ్చును. ఈ విషయమును గూడ సూచించుట కథర్వాణు డీ కారికను వ్రాసియుండును. కావున నిది పూరకమగును. ఇట్టిచోట పై కేతన పద్యము వర్తింపదు. కేతన

ఏకవచనపుఁదుదలందు నెలసి నిలుచు
నుత్వ మత్వమూ నిత్వమ్ము నీత్వ మొందు
నార బహువచనంబు పైఁజేరి నిలుచు
హ్రస్వములు నిడుపులగుఁ గవ్యనుమతమున [2]

అని చెప్పెను. అథర్వణుడు

సంబోధనే వా దీర్ఘ స్స్యాత్ ప్రయోగస్య తథా గతేః
భవే దతాదితామేవ దీర్ఘత్వం వికృతే శ్శుచేః
సంబోధనే ప్లుతం ప్రాహుః కేచిద్దూరాదికే భితః

(ప్రయోగము ననుసరించి సంబోధనమున దీర్ఘము వికల్పముగా వచ్చును. ఈ తెనుగున ఆ దీర్ఘము అదంతములకు ఇదంతములకు మాత్రమే వచ్చును. సంబోధనమున దూరాదికమునందు అంతట ప్లుతము వచ్చునని కొందరు చెప్పుదురు.) అని వ్రాసెను. ఇందు అకారమునకు దీర్ఘము వచ్చుట, సంబోధనమున దీర్ఘము వచ్చుట ఇతడు చెప్పిన విశేషములు. కేతన

దీవెనకగు నెడుఁ గాతను
గావుతనున్ దెనుఁగు కవుల కబ్బంబులలో

1. ఆం. భా. భూ. 102 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



శ్రీ వెలిగెడు మధిపుఁడు మే
ల్గావించుంగాత మేలు కావుతమనఁగన్

అని లక్షణమును జెప్పి యుదాహరించెను. ఇందు లక్షణములో ఎడున్, కాతన్, కావుతన్ అనునవి ఆశీరర్థకములని ఉన్నది. ఉదాహరణములలో డుమ, కాత, కావుతము, అనునవి కలవు. అథర్వణుడు

'డుమకాతౌ కావుతాద్యాః ఆశీరర్థేతు సమ్మతాః' అను కారికచే 'డుమ, కాత, కావుత' అనువాని వేరొండని, మఱికొన్ని యున్నవని చెప్పినాడు. ఇచట అహోబలపతి కారికలోని ఆది శబ్దముచే 'డు, తన్' మొదలగునవి గ్రహింపబడునని చెప్పెను. [1] చిన్నయసూరి ఆశీస్సులో దీర్ఘాయువగుము. దీర్ఘాయులగుఁడు' అని యుదాహరించుట గమనింపదగినది. [2] ఇది పూరకమనుట స్పష్టము. కేతన

అందు నిందు నను నర్థములు మఱి
యటయు నిటయు నెటయు నను క్రమమునఁ
గ్రియల రాకపోకలయి మీద నుండిన
నుత గుణాభిరామ నూత్నదండి !

అటఁ బోయెడి నిట వచ్చెడి
నెట కరిగెడి ననుట ఉచిత మిటువలెఁగాదే
యట నాడెడి నిటఁ బాడెడి
నెటఁ గూర్చున్నాఁడనంగ నెసఁగవు కృతులన్ [3]

అని చెప్పెను. అందు అను నర్థము గల అట శబ్దమును రాకపోకల సందర్భమున అటఁబోయెడి అను తీరుగా వాడవలెనే గాని

1. కవిశిరో. అజంత. 85 సూ. వ్యాఖ్యలో,
ఆం. ర. సం. ముద్రణము, (1965 సం॥), 415 పు.
2. బాల వ్యా. క్రియ. 29 సూ. వృత్తి.
3. ఆం. భా. భూ. 174, 175 ష.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఆప్రదేశమున ననునర్థము వచ్చునట్లు 'అటనాడెడి' వంటి ప్రయోగము కూడదని కేతన అభిప్రాయము. అట్లే ఇట ఎట శబ్దముల విషయము గూడ గ్రహింపవలెను. అథర్వణుడు

ఉదంతటాన్తాః స్థానార్థ వాచకాః యుక్త బోధకాః
కాపరే తు భవే దత్వం ల్వాన్తో లాన్తః ప్రకారియుక్

(ఉదంతమైన టకారమంతమందు గల) అటు, ఇటు, ఎటు, అను శబ్దములు స్థానార్థమును తెల్పును. యుక్తతను (కూడికను) బోధించును. వానికి కువర్ణకము పరమైనచో అత్వము వచ్చును. ఇవి లు, ల వర్ణములంతమందు గల్గినచో ప్రకారమను నర్థముతో గూడి యుండును.) అని చెప్పెను.[1]

కేతన చెప్పిన 'అటబోయెడి, ఇట వచ్చెడి' అను చోట్ల ఇచ్చట నుండి అచ్చటకు బోయెడి, అచ్చటనుండి ఇచ్చటకు వచ్చెడి; అని అర్థములు. ఇందు అచ్చటనుండి ఇచ్చటకు, ఇచ్చట నుండి అచ్చటకు కూడిక గోచరించును. ఈ కూడికను బోధించునని తెలుపుట కథర్వణుడు 'యుక్తబోధకాః' అని చెప్పెను. అట నాడెడిన్ = ఆస్థానమునందాడుచున్నాడని యర్థము. ఇది తప్పని కేతన యభిప్రాయ పడెను. కేతన కాలమున కిది గ్రామ్య వ్యవహారము కాబోలు. కావుననే "ఎసగవు కృతులన్" అని నిషేధించెను. అథర్వణుని కాలమునాటి కా ఉదాహరణములు సాధువులయినవి. కావున స్థానార్థవాచకత్వమును గూడ నీతడంగీకరించెను. మరియు 'కు' వర్ణము పరమైనపు డత్వము వచ్చుట, అట మొదలగువానికి 'లు, ల' లు వచ్చినపుడు ప్రకారార్థము (అటులు = ఆ ప్రకారము) వచ్చుట అథర్వణుడు చెప్పిన విశేషములు. ఇది సవరణమును బూరణమును జేయునది. కేతన

1. కవిశిరో. అజన్త. 78 సూ. వ్యాఖ్య.



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



తే. గీ. పెక్కు సంస్కృత శబ్దంబు లొక్క పదము
క్రిందఁదద్విశేషణము పెంపొందఁగూర్చి
తెలుఁగు తత్సమ సమాసము క్రిందఁగలుగు
నపు డగ్ర పదముతో సిలనగు నర్థఘటన

కం. నీ సంస్కృతంబు తోడ స
మాసించును నీ వినూత్న మణి నూపుర శ
బ్దాసక్త చిత్తహంస
త్రాస కరాంబుదము నాగదళపై యనికిన్

అని చెప్పెను. ఈపద్యములకు

'సమాసయుగ్ భపదాద్య ఆత్మాదిక విభక్తిగః'

(సంస్కృతపదము విభక్త్యంతములగుతాను మొదలగువానితో సమాసమునందును.) [1] అను కారిక సంస్కృతీకరణమని విమర్శకుల ఊహ.[2] కేతన మొదటిపద్యమున అనేక సంస్కృత శబ్దములను సమాసముగా జేసి, దానిని తత్సమ సమాసముగా గ్రహించునపుడు సమాసమందలి పూర్వపదముతో దెనుగుపదమున కన్వయము పనికి వచ్చునని చెప్పెను. సాధారణముగా సమాసమందలి ఉత్తర పదముతో ఆ సమాసమున లేని పదముల కన్వయము జెప్పుదురు. ఉదా :-ఆ రాజపురుషుడు వచ్చెను. ఇచట 'ఆ' అను దానికి పురుషుని లోని కన్వయము. రాజశబ్దములోని కిది యన్వయించుట యేక దేశా న్వయము. దీని నటనట మాత్రమే యంగీకరింతురు. కేతన 'తన విశిష్ట కులాచారధర్మము' మొదలగు నుదాహరణముల నిచ్చెను. ఇచట సమాసమందలి పూర్వపదమైన విశిష్ట పదముతో తన శబ్దమున కన్వయము గల్గినది. కావున నీ పద్యమునకు కారికకు సంబంధమే లేదు.

1. ఆం. భా. భూ. 130, 135 పు.
2. సం. ప్ర. వ్యాకరణాలు 89 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



రెండవ పద్యమున 'నీ' అనునది సంస్కృత శబ్దముతో సమాసము నందునని యున్నది. ఇది 'నీ' యనుదానికి పరిమితముగాదు. పైన 'తన విశిష్ట కులాచార ధర్మము' అనుచోట 'తన' శబ్దమునకు గూడ సంస్కృత శబ్దముతో సమాసము గలిగెను గదా! నా బుద్ధి పాటవము. నీమహోదారత, ఈ గుణ సంపద మొదలగు చోట్ల తెలుగు పదముతో సంస్కృత పదమునకు సమాసము చెప్పెను గదా! కావున నీవిధి మరింత విస్తృతమైనదని యథర్వాణుడు వెల్లడించెను.[1] కేతన

విసెఁగసెఁగొనె నను పగిదిం
జను పలుకుల నుండు నడఁగు సంబంధంబుల్
వినియెఁ గనియెఁగొనియె ననఁగ
ననువై వర్తిల్లుఁగాన నభినవ దండీ [2]

అని చెప్పెను. అథర్వాణుడు

యస్స్యాద్దేశ్య క్రియా న్తేతు భూత ఏకత్వ వాచకః
ఇత ఏవ పర స్ససాస్య దిద్భవే న్నాన్తకాత్పరే.

(దేశ్య క్రియల చివర భూతకాలమున ఏకవచనమున యకారము వచ్చును. ఈ యకారము ఇత్వము కంటె పరముగా వచ్చును. ఈ ఇత్వము నాన్త క్రియలకు పరముగా వచ్చును.) అని వ్రాసెను. ఇది పై పద్యమునకు సంస్కృతీకరణమని విమర్శకుల ఆరోపణము.[3]

పద్యము విని వినియె వంటి రెండు రూపములు కలవనుచుండగా గారిక 'వినియె' అను రూపమునకు ప్రక్రియను జెప్పినది. అందుగూడ నకారాంత దేశ్యక్రియ లందు భూత కాలికైక వచనముననే 'వినియె

1. ఆం. భా. భూ. 182 ప.
2. ఆం. భా. భూ. 182 ప.
3. సం. ప్ర. వ్యాకరణాలు 400 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వంటి రూపములుండునని తెలిపినది. కావున నిచట కేవలానువాద మనుట కుదురదు. కేతన

అన్యులనువుచో నుత్తమైన శబ్ద
మచ్చుపై నున్న మ త్తింత మగుట నిజము
మొనసి పొడువరి సేనల ననఁగఁజనదు
పొడువు మరి సేన ననుటయె పోలుఁగాని

అని ఇతరుల బనుచునపుడు 'పొడువు' వంటి క్రియా రూపము లుండు ననియు వాని కచ్చు పరమగునపుడు పొడువుము అను రూపమే ఉండునననెను.[1] అథర్వణుడు

ప్రార్థనార్థే మురేకత్వే కథ్యతే మధ్య మార్థకః
విభాషా తు వదన్త్యేకే న ప్రాణే తు కదాచన

(ప్రార్థనార్థమున మధ్యమ పురుషైక వచనమున ము వర్ణకము చెప్పబడుచున్నది. ఇది వికల్పమని కొందరనిరి. అచ్చు పరమగునపుడు మువర్ణకము లోపింపదు.) అని చెప్పెను.[2]

చింతామణి ప్రార్థనార్థమున ఏక బహు వచనములందు 'ము,డుజ్' లను విధించెను.[3] అది కొందరి మతమున వికల్పమనియు, అచ్చు పరమగునపుడు ఈలోపము రాదనియు నథర్వణుడు చెప్పెను. ఇది చింతామణీ శేషము. ఈ వర్ణక లోపము వికల్పమనుట కేతన కంటె నితడధికముగా జెప్పిన విషయము. కేతన

ఒక కర్త చేయు పనులకుఁ
బ్రకటితముగ మొదలనయిన పని యిత్వాంతం

1. ఆం. భా. భూ. 172 ప.
2. కవిశిరో. క్రియా.39 సూ. వ్యాఖ్యలో, ఆం. ర. సం. ముద్రణము (1965 సం), 593 పుట.
3. అదే, 28 సూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



బకృతం బయినను కాంతం
బకుటిల కర్తవ్య కార్య మన్వంత మగున్

ఒక కర్త చేయు పని మొదలయి (పూర్తికానపుడు) ఇత్వము, అది చేబడలేదనినపుడు 'క' వర్ణకము, కర్తవ్యమని తెలుపుటకు 'అన్' వచ్చునని చెప్పెను. పోయి (ఇ) పెట్టక (క) వేయకొనన్ (అన్) అను నుదాహరణము లిచ్చెను. [1] వేఱొకచో

అమిలేమికి నిమి కల్మికి
నమరంగాఁ దనము ధర్మ మగుటకుఁదగఁగా
నమి వినమి తాల్మి కూరిమి
తమ మంచితనంబు లోభితన మనఁజనుటన్

అని 'అమి' లేమిని దెలుపు ప్రత్యయముగా జెప్పెను. మొదటి పద్యములోని క వర్ణమును దరువాతి పద్యములోని 'అమి'ని గ్రహించి,

"క్త్వార్థే తు వ్యతిరేకార్థేకః, ధాతోః స్త్రైవ మిర్భవేత్' అని

సంస్కృతీకరణము చేసెనని విమర్శకుల వాదము. [2] ఈ కారిక భాగములో నొక వర్ణ మధికము. ఇది అనుష్టుప్ శ్లోకార్ధము. 16 వర్ణములుండవలెను. కాని యిందు 17 ఉన్నవి. ఈ పాఠము వీరికెక్కడ దొరకినదో? కవిశిరోభూషణ మందుగాని, కవిశిరోభూషణ వివృతి యందుగాని, లిఖత ప్రతిలోగాని యీ పాఠము కనబడలేదు. దీనికి కవిశిరోభూషణ పాఠమిది.

భవేత్క-(స్త్రీ) సమానార్థమ్నః ఉత్వం తస్మిన్ పరే భవేత్
క్త్వార్థేతు వ్యతిరేకార్థే ధాతోః స్త్రైవ మిర్భవేత్

1. ఆం. భా. భూ. 157, 158 ప.
2. సం. ప్ర. వ్యాకరణాలు. 401 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



స్త్రీ సమనామము కంటె కవర్ణకము వచ్చును. అది పరమగు నపుడు ఉత్వము వచ్చును. వ్యతిరేక క్త్వార్థమునందు ధాతువు కంటె కవర్ణకము వచ్చును. ఆ అర్థమునందే మి వర్ణకము వచ్చును.[1] ఇది

నామ్నః కవర్ణ కస్స్యా త్స్వార్థే స్యాదుత్వమని పరే తస్మిన్

నామమునకు స్వార్థమున కవర్ణకము వచ్చును. అది పరమగు నపుడుత్వమును వచ్చును.) అను చింతామణి సూత్రమునకు బూరణము చేయునది.[2] ఈ సూత్రము విధించిన కవర్ణకము స్త్రీ సమనామము నకు వర్తించునదియని యథర్వణుని బూరణము. కవర్ణక విధాన సందర్భ మును బట్టి వ్యతిరేక క్త్వార్థమున కవర్ణకము వచ్చునని తెలిపెను. వ్యతిరేక క్త్వార్థమున ప్రత్యయ విధాన సందర్భమును బట్టి ఆ అర్థము నందే మివర్ణకము వచ్చుననెను.

కేతన 'అకృతంబయిన కాంతంబు' అనుటలో అస్పష్టత ఉన్నది. 'లేమి' అను నర్థమున అమి విధింపబడెనుగాని యిందలి అవర్ణము లేమి లోనే లేదుగదా! కావున దీనిని మి వర్ణకమనుట ఉచితమని యథర్వ ణుని తలంపు. కావున అస్పష్టతను దొలగించుటకు, సవరించుటకు నథర్వణుడీ కారికను రచించియుండును. కేతన

తినుటకును దింటయును నగుఁ
గొనుటకుఁ గొంటయగుఁ గనుటకుం గంటయగున్
వినుటకు వింట యగున్
దానునుటకు నంటయగు నలసినపుడు కృతులన్

అని చెప్పెను.[3] అథర్వణుడు

1. కవిశిరో. క్రియ. ఆం. ర. సం. ముద్రణము, (1965), 617 పుట.
2. అందే, హలంత. 29 సూ.
3. ఆం. భా. భూ. 159 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



టవర్ణకః క్రియాన్తే స్యాద్భావార్థే సా సమాసయోః
పూర్వస్య న వికారో నో స్తస్మిన్ లోపశ్చ కస్యచిత్
విభక్తి మాత్రం సర్వత్ర మహితం స్యాట్టవర్ణకాత్
కేచి న్నాన్తాచ్చ గుర్వాదేః ద్వ్యక్షరా త్పట్టి మూచిరే

(భావార్థమున క్రియాన్తమున టవర్ణకము వచ్చును. అది సమాసమున గూడ వచ్చును. దానికి ముందున్న నుకారమునకు వికారము గాదు. ఒకని మతమున ఆ 'ను'వర్ణక మందలి ఉకారమునకు లోపమును వచ్చును. ఈ టవర్ణకము కంటె విభక్తులు మాత్రము వచ్చుట హితము. కొందరు నాంతములయిన గుర్వాదులకంటె, ద్వ్యక్షరములకంటె 'పట్టి' అనునది వచ్చునని చెప్పిరి.)[1] అని పలు విశేషములను దెలిపెను.

ప్రాచీన వైయాకరణుండగు కేతన 'తినుటకు దింటయగు' అని చెప్పెను. శ్రీనాథుడు 'పనిగొంట' అని ప్రయోగించెను.[2] అథర్వణుడు కృష్ణమరాజు, అయ్యపసెట్టి, రామానాయడు, రామిసెట్టి మొదలగు జననామములలోని 'మ' 'ప' ఆ, ఇ' మొదలగువానికి గూడ సాధుత్వమును గల్గించిన విశాల హృదయుడు.[3] అట్టివాడు 'పూర్వస్య నవికారోనోః' అని నిషేధించి, కేతన శ్రీనాథాదుల కిష్టమయిన తింట కొంటవంటి రూపముల నేల నిషేధించెనని ప్రశ్న. 'ఇతడు టవర్ణకాంత పదములపై విభక్తులు వచ్చునని చెప్పినవాడు. పూర్వనువర్ణము వికారము నందిన రూపములపై విభక్తులు వచ్చుట బాగుండదు. కావున నిషేధించెను.

---

1. కవిశిరో. క్రియ. ఆం. ర. సం. ముద్రణము, (1965సం.) 613 పుట.
2. శృం. నైషధము. రాజమండ్రి : దాసరి వీరభద్రుడు, 3-125 ప.
3. కవిశిరో. అజంత. 85 సూ. ఆం. ర. సం. ముద్రణము, (1965, 448 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అహోబలపతి "తస్మిన్ లోపశ్చ కస్యచిత్' అను పాదమున కర్థమును వ్రాయలేదు. ఉదాహరణమును ఇవ్వలేదు. తచ్ఛబ్దము పూర్వమును బరామర్శించును. అంతకు ముందు నువర్ణమునకు వికారము రాదని చెప్పబడినది. కాన తస్మిన్ = ఆనుకారమందలి (ఉకారమునకు) లోపశ్చ=లోపముగూడ అని చెప్పవలెను. నువర్ణ మందున్నది ఉకారము గనుక దానికి లోపమునుగూడ నంగీకరించె ననవలెను. 'కస్యచిత్' అనుదానికి ఒకానొక పదము యొక్క అని గాని, 'ఒకానొకనియొక్క మతమున' అనిగాని చెప్పనలెను. కేతన తింట వంటి 5 రూపములను పేర్కొనెను. కావున "ఒకానొకనియొక్క మతమునందు" అను నర్థము చెప్పినచో వాని నన్నిటిని మతాంతర మున నీతసంగీకరించినట్లగును.

మన కిప్పుడు కేతన పద్యమున తింట, వింట వంటి పదములలో బిందువు కాన వచ్చుచున్నది. అథర్వణుడు చూచిన భాషా భూషణ ప్రతిలో నది తిన్న విన్న అని నకార సంయుక్తములుగా నుండెనేమో? కావుననే ఉకారమునకు లోపమును మాత్రము చెప్పి యూరకుండె నని తోచుచున్నది. అట్లు గానిచో గ్రామ్యరూపములను దప్పని నిర సించు నలవాటులేని యథర్వణుడు మహాకవుల వాక్కును నిరసించునా? ఇట్లు చెప్పనిచో "తస్మిన్ లోపశ్చ కస్యచిత్' అను పాదమున కింత కంటె యుక్తతరమగు నర్థమును కనుగొనవలసి యుండును.

అహోబలపతి వికృతి వివేక కారికలను రచించి యున్నచో 'తస్మిన్ లోపశ్చ కస్యచిత్' అను దళమున కర్థమును వ్రాయ కుండుట, ఉదాహరణముల నీయకుండుట అసంబద్ధమగును. ఆ పాద మునకు నేనూహించిన యర్థమే నిజమగునేని అతడు "తినుబడు, తింటయగు" అను కేతన లక్షణమును, "మనుకైటభారాతి మఱది రమ్మని పిల్చి పనిగొంట" అను శ్రీనాథ ప్రయోగమును ఎత్తి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



జూపి, ఖండించుటచే నతడు కారికావళికి కర్తయగుట అసంభవమని యీ కారికలే నిరూపించును. కేతన

కం. "తెనుఁగులఁ గొన్నిటిలో మును
కొని జడ్డలతోడ నిలిచి క్రొన్నెలు కృతికిన్
బనివడి క్రొత్తయు నెఱయును
ననుటఁ దెలియ జెప్పు వరుస నవి యెట్లన్నన్.

కం. క్రొన్నెల క్రొమ్మెఱుగులు నాఁ
గ్రొన్నన క్రొక్కారు నాఁగఁ గ్రొత్తమ్ములు నా
నెన్నడుము నెమ్మొగము నా
నెన్నడ నెత్తావి యనఁగ నెన్నుదురనఁగన్.

కం. తెలుఁగున కెంచెమ్ములు మును
గల వాక్యము లరుణ కాంతి గావించును గెం
దలిరులు కెందమ్ములు నాఁ
జెలువుగఁ జెంగల్వ లనఁగ జెందీవలనన్.

కం. పేరనియెడు శబ్దంబే
పారన్ దెనుఁగులకు మొదల నధికతఁ దెలుపున్
బేరాకలి పేరామని
పేరాముదపాకులనఁగఁ బేరంపనఁగన్.[1]

అను పద్యములలో క్రొ, నె, అనునవి పూర్వమందు గల క్రొన్నెల, నెన్నడుము వంటి రూపాలను, కెం, చెం, అనునవి పూర్వమందున్న కెందలిరులు, చెంగలువలు మొదలగు వానిని, పేరు మొదటగల పేరాముదము మొదలగు వానిని సాధించెను. అథర్వణుడు

1. ఆం. భా. భూ. 124, 125, 126, 127 ప.



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



శ్లో॥ శబ్దానామాది భాగేషు నూతనత్వాది బోధకాః
నేకద్వివర్ణకాశ్శబ్దాః అర్థ భేదేపి చక్వచిత్
వైపుల్య వాచకత్వేన పేరుశబ్దో విధీయతే.

(శబ్దములకు మొదట నూతనత్వము మొదలగు నర్థములను దెలుపు ఒకటి రెండు వర్ణములు గల శబ్దములున్నవి. అవి ఒకచో నర్థ భేదమున గూడ గలవు. 'పేరు' శబ్దము వైపుల్యార్థమున విధింపబడు చున్నది.) అని చెప్పెను. "క్రొన్నన, క్రొంజిగురు, నెన్నడుము చెంగలువ, నెత్తావి, నెత్తమ్మి, పొందామర; ప్రాతచదువులు, ప్రా జదువులు, వేవేలు, వేనవేలు, రాయంచ, రాచిలుక ఇత్యాది. రాతెరు ణులు, రాకుమారులు, ఇందనుక, ఇంతదనుక ఇత్యాదీనామప్యే తత్సూత్ర ఏవోదాహరణతా జ్ఞేయా. పేరాముదము పేరురము" అని దీనికి కవిశిరోభూషణము నందలి ఉదాహరణములు.[1]

ఇందథర్వణుడు కేతన చెప్పినవే గాక మఱికొన్ని శబ్దములు చెప్పెను. అందులో కొన్నిటికి మొదట నొక వర్ణమును, గొన్నిటికి రెండు వర్ణములునుండును. కేతన 'పేరుశబ్దమునకు' అధికమని యర్థమును జెప్పెను. కాని అథర్వణుని కాలమున పేరు శబ్దమునకు వైపుల్యమను నర్థమే ప్రచారమున గలదు కాబోలు. 'వేషేలు' అను దానికి పెక్కు-వేలు అను నర్థమును జెప్పుచున్నాముగాని పదిలక్షలని చెప్పుట లేదుగదా ![2] ఇట్లర్థ భేదము వచ్చుట గూడ గలదని చెప్పెను.

ఇచట అహోబలపతి కొన్ని శబ్దములనుదాహరించి 'ఇత్యాది' అని వాక్యమును పూర్తిచేసి, మరికొన్ని శబ్దములను గూడ నుదా

1. కవిశిరో. అజంత. 85 సూ. ఆం. ర. సం. ముద్రణము, (1965 సం.) 417 పుట.

2. సూ. [illegible] 7 సం. 445 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



హరించి యివిగూడ ఉదాహరణములగు నని తెల్పెను. ఇట్టి పద్ధతి మతికొన్ని కారికల కడ గూడ గాననగును. మొదటివి తనకు బూర్వ మున్న కారికావళి టీకలోని యుదాహరణములు; తరువాతివి తాను చెప్పినవి కావచ్చును. అట్లు కానిచో వేరుగా జూపవలసిన అవసరము కనబడదు. కేతన

ఆలికి రాలగు దిగువ గు
ణాలి నిలిపి పలుకు చోట ననువగు నెడ గో
డ్రాలు జవరాలు పాతకు
రాలు గెడపురాలు ముద్దరాలనఁ జనుటన్

అని వ్రాసెను.[1] అథర్వణుడు

అజ్ఝలోరాలు శబ్దేన సమానార్థకతా యది
సమాసే తతి చోది స్స్యాత్ రేఫ ఏవ క్వచి ద్భవేత్

(అజంత హలంత శబ్దములకు ఆలు శబ్దముతో సామానాధికరణ్య మున్నప్పుడు అత్వమున కుత్వము, రేఫ వచ్చును. ఒకచో రేఫయే వచ్చును.) అని చెప్పెను.[2]

కేతన గుణ వాచకములకు దరువాతనున్న ఆలు రాలగుననినాడు. చింతామణి 'దారార్థేఽత ఉదపిరః' (ఆలు శబ్దము పరముగానున్నపుడు అదంత పదము యొక్క అకారమునకు ఉకారమును, రేఫయును వచ్చును.) అని చెప్పినది. దానికి బూరణము చేయుచు నథర్వణుడు

i ఇది కర్మధారయమున వచ్చు కార్యము. ii బుద్ధిమంతురాలు వంటి రూపములుండుటచే నిది గుణ వాచకములపై వచ్చు కార్యమని నియమింపనక్కర లేదు. iii హలంత శబ్దములపై గూడ

1. ఆం. భా. సం. 168 ప.
2. కవిశిరో. హలంత. 10 సూ. వ్యాఖ్య.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



నీకార్యము ప్రవర్తించును; అను విశేషములను వెల్లడించెను. ఇందు i మరియు iii విషయములు చింతామణికి బూరకములు. ii విషయము ఆంధ్ర భాషా భూషణమును సవరించునది. కేతన

కం. అట్టి ట్టిం తంబులపై
యుట్టగు నన్నయును దల్లియును నను క్రియ నా
యుట్టింతమొందు చోటుల
నుట్టగు మనుమఁడును నందనుండును ననఁగన్ [1]

అని చెప్పెను. అథర్వణుడు

యువర్ణక స్స్యాదద్యన్తాత్తు నువర్ణక ఉతో భవేత్
ద్యోతకా వర్థ భేదస్య చాన్యత్రాపి క్వచి ద్భవేత్ [2]

(అదంతేదంతములకంటె యువర్ణకము వచ్చును. ఉదంతము కంటె నువర్ణకము వచ్చును. ఇవి అర్థ భేదమును తెలుపును. ఒకచోనివి యితర ప్రదేశమందు గూడ వచ్చును.) [3] అని చెప్పెను. ఇవి అర్థ విశేషము నందును, అర్థ విశేషము లేనపుడును వాడవచ్చునను విశేషము నథర్వణుడు తెలిపెను. కేతన

కం. మానయు జేనయు లోనగు
నా నా పరిమాణములు జనము గొలుచునెడన్

---

1. ఆం. భా. భూ. 67 ప.
2. కవిశిరో. అజంత. 40 సూ. వ్యాఖ్య.
3. ఈ విమర్శకు లీకారికకు "అదంతమునకు యు ప్రత్యయము, ఉదంత మునకు ను ప్రత్యయము విశేషార్థమును దెలుపుచు (సముచ్చయార్థమును) కొండొక చోట వచ్చు" నని వ్రాసినారు. (సం. ప్ర. వ్యాకరణాలు 403 పుట) ఇట్లర్థమును జెప్పినచో 'అన్యత్రాపి' అను దళమును వీడినట్లగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



మానెడు జేనెడు నను క్రియ
మాన కెడుల నెందు మీద ప్రమానయ కేతా!

అని చెప్పెను. [1] అథర్వణుడు

మానార్థా న్నిత్య మేకత్వే ఎడు స్స్యా త్పరిమాణకే

(పరిమాణార్థమున మానార్థకశబ్దము కంటె నిత్యముగా నేకత్వమున 'ఎడు' వచ్చును.) అని చెప్పెను. [2] కేతన చెప్పిన విధి ఏకత్వము నందే వర్తించుననుట అథర్వణుడు చెప్పిన విశేషము. కేతన

ఉనుదురు లారులకు జెప్పను
దన రంగ దువుదురు లెదిరికి దనకు దునుదుము లగున్

అని చెప్పెను. [3] అథర్వణుడు

ఉన్ స్యాద్భవిష్య దర్థే వా బహుత్వే తు దురుర్భవేత్

(భవిష్య దర్థమున (ఏకవచనమున) ఉన్, బహువచనమున 'దురు' వికల్పముగా వచ్చును.) [4]

అని వ్రాసెను. వీనిచే నేడు తద్ధర్మార్థకములుగా వాడబడు చున్న చేయున్, చేయుదురు మున్నగువానిని నాడు భవిష్య దర్థకములుగా సాధించి రన్నమాట. చింతామణి చేయగలడు, చేయగలరు వంటి 'కలజ్యనుబంధముతో' గూడినవానిని భవిష్య దర్థకములని తెలిపెను. కాని అంతకుముందు కేతన, పెద్దన చేయును చేయుదురు వంటి వానినే భవిష్య దర్థకములని చెప్పిరి. పింగళి సూరన, కేతన చెప్పిన భవిష్య ద్రూపములనే భవిష్య దర్థకములుగా ప్రయోగించెను. [5] దాదాపు 16వ

1. కవిశిరో. సంధి. 5 సూ. వ్యాఖ్య.
2. ఆం. భా. భూ. 189 ప.
3. ఆం. భా. భూ. 145 ప.
4. ప. బాలస. క్రియ. 51 పుట.
5. కళాపూర్ణ మద్రాసు: వావిళ్ళ, (1968), 5-60 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



శతాబ్ది చివర వరకు చేయును వంటివానికి భవిష్యద్వ్యవహారము న్నదనుటకిది గ్రాంథి కాధారము. కావున నథర్వణుడు చింతామణి రూపములను గూడ నంగీకరించుటకు వీలుగా కేతన చెప్పిన వానిని వికల్పములనెను.

ఈ పరిశీలనముచే అథర్వణుడు కేతన గ్రంథమునకు పూరణాదికమును జేయుచు గొన్ని కారికలను రచించెను; గాని కేవల సంస్కృతీకరణమును జేయలేదని వెల్లడియగుచున్నది.

వెల్లంకి తాతంభట్టు కవి చింతామణిలోని 'ఆది లఘువుమీద నర్ధ బిందువు నిలునదు' అను వాక్యమునథర్వణుడు సంస్కృతీకరించెనని విమర్శకులనిరి.[1] దీని నథర్వణుడు

'నఖండః ప్రథమాద్ధ్రస్వాద్వ్యాకృతేతి కదాపిచ'

(ఈ తెలుగులో నెపుడును మొదటి హ్రస్వముమీద అరసున్న ఉండదు.) అని గ్రహించెనని వారి యారోపణము. తాతంభట్టు చెప్పిన పూర్తి పద్యమిది.

ఆది లఘువు మీద నర్ధబిందువు నిల్వ
దొండెఁబైఁడకార మున్నఁగలుగు
నరయఁదఱుముగా ననాది వకారంబు
కవిత మెప్పుగాఁగకార మగును.[2]

ఇందు బూర్వార్థమున టకారము పరమగునపుడు మొదటి హ్రస్వముమీద నర్ధ బిందు వుండవచ్చునని చెప్పబడినది. అంట అను నది దీని కుదాహృతి కావలెను. ఈ విశేషమును గారిక చెప్పలేదు.

1. సం. ప్ర. వ్యాకరణాలు 404 పుట.
2. కవిచింతామణి. హైదరాబాదు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాచ్య లిఖిత గ్రంథాలయం, (1982), వర్ణ నిర్ణయ 13 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కావున నథర్వణుడీ పద్యమును జూచి తన లక్షణమును వ్రాసెననుట అసంగతము. ఒకరి విషయము ననువదించుకొనుచు నందలి విశేషాంశముల నకారణముగా విడనాడు వాడుండడుగదా!

## ఇవి యనువాదము లెట్లగును?

కారికావళి దనకు బూర్వమున్న వ్యాకరణములకు శేష గ్రంథముగా రచింపబడుటచే కేతనాదుల లక్షణము లిందను వదింపబడుట, పిదప విశేషములు చెప్పబడుట యుక్తమే. కాని కారికావళిలో గొన్ని కారికలప్పకవి పద్యములకు కేవల సంస్కృతీకరణములని విమర్శకులు వాదించుచున్నారు.[1] అందు సత్యమెంతవరకు గలదో బరిశీలింతము.

"అద్రువ విద్రువ అను క్రియాపదములయందు వట్రుసుడులు లేవు. కారకొమ్ములున్నవి" అని అప్పకవి చెప్పెను.[2] ఇది "పదేపిచ తథాత్వం స్యాత్" (ఒకచో నేక పదమందుగూడ సంయుక్తమునకు బూర్వ వర్ణము గురువుకాదు.)[3] అను కారికకు మూలమని విమర్శకులు చెప్పిరి.[4] కాని యీ రెండింటికి సంబంధము లేదు. అప్పకవి అద్రువ విద్రువ అనుచోట వట్రుసుడిని నిషేధించి కారకొమ్ము వ్రాయవలెననగా, కారిక అద్రువవంటి యుదాహరణములలో ద్రువర్ణమునకు ముందున్న వర్ణము గురువు కాదనుచున్నది.

ఇచట అప్పకవి వాడిన 'అద్రువ' అను పదమున 'ద్రు'వర్ణమునకు పూర్వాక్షరము లఘువుగా బ్రయోగింప బడినందున దానిని

1. సం. ప్ర. వ్యాకరణాలు. 420 పు.
2. అప్పక. 2-71 ప.
3. కవిశిరో. సంజ్ఞ. 18 సూ. వ్యాఖ్యలో.
4. సం. ప్ర. వ్యాకరణాలు 424 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



గమనించి యీ కారిక బయలుదేరె నందు రేమో! అప్పుడది యను వాద మెట్లగును? విశేషాంశ కథన మగును. అయినను అదు)వ వంటి 4 పదములలో దు)వర్ణమునకు బూర్వాక్షరమును నాచన సోముడు లఘువుగా బ్రయోగించెను. కావున నప్పకవీయము నుండియే యీ విషయమును గ్రహించెనన నాధారములేదు. [1]

'క్వచి ద్గ కారోవః' (ఒకచోట గకారము వకారమగును.) అని బాల సరస్వతీయ చింతామణి పాఠము. [2] అప్పకవీయ చింతామణిలో 'వాస్యాత్క్వచిద్వకారో నాదిగత స్యాద్య వర్గ సరళస్య' (పదాదియందు లేని కవర్గాక్షర సరళమునకు (గకారమునకు) ఒక చోట వకారము వికల్పముగా వచ్చును.) అను ప్రక్షిప్త పాఠము చేరినది. దాని నప్పకవి

తీగియలు తీవియలు పయిఁ దిగిచెఁ దివిచె
ననుచు నిబ్బంగి నొకవేళ నాది వర్ణ
ములకుఁ దక్కఁగఁ గొన్ని మాటలను గృతులఁ
బ్రథమ సరళంబులకు వకారములు వచ్చు [3]

అని యనువదించినాడు. ఇది 'అన్యగస్య గకారస్యవకారస్తుసదృశ్యతే' అను కారికకు మూలమని విమర్శకుల తలంపు. [4]

ఈ కారికకు వికృతి వివేక వ్యాఖ్యాతలు 'పదాదియందు గల గకారమునకు వకారము కనుపట్టదు; అని తాత్పర్యము వ్రాసిరి. [5]

1. ఎద్రిచిన, అద్రిచిన, విద్రుపగ, విద్రుపలు, ఉత్తర హరి వంశము. చెన్నపురి : వావిళ్ళ ముద్రణము, (1957), 4 ఆ. 109 ప.
2. ప. బాలస. అజంత. 16 శ్లో.
3. అప్పక. 2-112 ప.
4. సం. ప్ర. వ్యాకరణాలు 428 పుట.
5. అథర్వణ. అజంత. 47 కారికా వ్యాఖ్య. కవిశిరో. అజంత. ఆం. ర. సం. (1945), 379 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఈ యర్థమునే గ్రంథకర్త ఉద్దేశించినచో ప్రక్షేప చింతామణి పాఠము లోని విశేషము నథర్వణుడు గ్రహింపలేక పోయెనని చెప్పవలెను.

క్వచిద్గకారోవః (ఒకచో గకారము వకారమగును.)అని బాల సరస్వతీయ పాఠము. ప్రోగులు ఇత్యాది కొన్ని యుదాహరణములలో మాత్రమే యీ విధి ప్రవర్తించుచున్నది. కావున 'క్వచిత్' అను దళము సార్థకము. కాని వీనిలోగూడ నీ విధి వికల్పముగా ప్రవర్తించుట విశేషము. పదాదిలో నిది ప్రవర్తించకపోవుట మఱి యొక విశేషము. ఈ విశేషములను దెలుపుచు 'వాస్యాత్క్వచి ద్వకారో నాది గత స్యాద్యవర్గ సరళస్య' (పదాదియందు లేని కవర్గ సరళమునకు (గకారమునకు) ఒకచోట వకారము వికల్ప ముగా వచ్చును.) అని ప్రక్షిప్త చింతామణి పాఠము బయలుదేరినది. ఇందలి 'వా' అను దళము కారికలో లేదు. నూతన విషయమును జెప్పకపోయినను బూర్వులు చెప్పిన దానినిగూడ నుదుకొనకుండుటలో నౌచిత్యమేమి? తెలుగునకు జెందిన అనేక వ్యాకరణాంశములను గుర్తించిన లాక్షణికాగ్రేసరుడగు నథర్వణుడు స్పష్టముగా గన్పట్టు నీ విశేషము నేలవదలును?

ఆదియందుండునది ఆద్యము. దానిని బొందినది ఆద్యగము. గరిక మొదలగు వానిలో గకార మాద్యము. దానికి వకారమురాదని నిషేధించిన చాలును. ఆద్యగ మనుచోట గమ్ ధాతు ప్రయోగము వ్యర్థము. కావున వ్యాఖ్యాత లుద్దేశించిన అర్థమునే అథర్వణుడు వ్రాయదలచినచో 'నపదాది గకారస్య వకారస్తు ప్రవర్తతే' అను తెరుగా వ్రాసియుండును.

ఆద్య పదము 'ఆద్యా మహార్హా సామూలం" ఇత్యాది కారికలలో సంస్కృత పరముగా వాడబడినది.[1] ఇచటగూడ నా యర్థ

1. కవిశిరో. సంజ్ఞ. 31 సూ. వ్యాఖ్యలో.

(15)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



మును జెప్పినచో సంస్కృతపదములందున్న గకారమునకు వకారము రాదను నిషేధము సిద్ధించును. తెలుగున సంస్కృత పదమనగా సంస్కృత సమములగును. చింతామణి యందలి అజన్త పరిచ్ఛేదములో నిది 67వ సూత్రము. అంతకుముందు సూత్రము తత్సమ సంబంధమైనది. అంతవరకు పెక్కు సూత్రములలో సంస్కృత పదములు తత్సమములగు పద్ధతులు తెల్పబడినవి. కావున నీ 'వకార విధానము' గూడ సంస్కృత సమ సంబంధమైనదని భ్రాంతి పడుదురేమో యని శంకించి, దానిని వారించుటకై యీ కారికను వ్రాసి యుండును.

ఇట్లు వ్యాఖ్యానించినచో నిది ప్రక్షేప చింతామణి పాఠమునకు గూడ పూరకమగును. అపుడిది అప్పకవీయానువాదము కానేరదు. ఈ యర్థము నంగీకరింపనివారు ప్రక్షేప చింతామణి పాఠములోని విశేషము నథర్వణు డందుకొనకుండుటకు, కారికలో ననవసరముగా గమ్ ధాతు ప్రయోగము చేయుటకు కారణమును జూపవలసియుండును.

దీర్ఘః స్యాద్వర్ణ నిర్దేశే ప్రత్యయోన్యత్ర చ క్వచిత్
కేషాం చిత్ప్రత్యయేనైవ తత్ప్రయోగస్తు సమ్మతః
ద్వంద్వేతు స్త్రీవ దిష్టం స్యాత్క్వచిద్రూపం మునాపి చ

(ఒకచో వర్ణ నిర్దేశమున దీర్ఘము వచ్చును. ఒకచో ప్రత్యయము గలుగును. ప్రత్యయము తోడనే దాని ప్రయోగము కొందఱికిష్టము. ద్వంద్వమున నొకచో స్త్రీ సమరూపము, ఒకచో ము వర్ణకాంత రూపము గూడ ఇష్టమగును). అను నథర్వణ కారిక

"రాదక్క సకలాక్షరముల మీదను కార,
కదియ నకార ఋకారము లన

1. కవిశిరో. అజంత. 85 సూ. వ్యాఖ్యలో, ఆం. ర. సం. (1965), 420 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



నట రవర్ణమున కొక్కటికిని బైనిఫ
యని నిల్చుటను రేఫ మనఁగఁబఱఁగి" [1]

అను నప్పకవి పద్యభాగమున కనువాదమని విమర్శకుల ప్రతిపాదనము.[2] అప్పకవి అన్ని వర్ణములకు కార ప్రత్యయమును 'ర' వర్ణమునకు 'ఇఫ' ప్రత్యయమును విధించినాడు. ఈ విధానము సంస్కృతమున వరరుచి మునిచే జేయబడినది.[3] దీని ననంతుడుగూడ జెప్పినాడు.[4] అథర్వణుడు వర్ణ నిర్దేశమున దీర్ఘమును, నొకచో ప్రత్యయము తోడనే తత్ప్రయోగము నిష్టమనినాడు. మఱియు ద్వంద్వమున స్త్రీ సమరూపము మువర్ణకాంత రూపముగూడ నుండవచ్చునని నాడు. వర్ణ నిర్దేశమున దీర్ఘమును బలువురు చేసియున్నారు.

ఉదా :- 'జ్ఞాకు దద్భవంబు నాధరిత్రి' [5] 'జకారంబు పై దొడ్డ టాలు' [6] మఱియు ద్వంద్వమున స్త్రీ సమ, మువర్ణకాంత రూపములు ప్రాచీనులు ప్రయోగించినవే. [7]

1. అప్పక. 2-196 రేఫ సీసమాలిక 428 పుట.
2. సం. ప్ర. వ్యాకరణాలు 427; 428 పుటలు.
3. సిద్ధాంత కౌముది ఉత్తర కృదంతము, 3285 సూ. వృత్తిలో.
4. రాదొరంగి సమస్తాక్షరముల మీఁదఁ
గారమగు గకారంబు క్షకార మనఁగ
నట ర వర్ణంబు పై నిఫ యనఁగఁబరగుఁ
గాన నిది రేఫ యని పలుకంగవలయు. ఛందో. 4-128 ప.
5. ఛందో. 1-114 ప.
6. చిత్రకవి పెద్దన ల. సా. సంగ్రహము కాకినాడ : ఆం. సా. పత్రిక, (1938 ఆగస్ట్, సెప్టెంబరు సంచిక), 3-25 ప.
7. శషసలొందు నండ్రు చఛ జఝంబులతోడ, అనంతుడు, ఛందో. 1-107 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వీని నన్నిటిని గమనించిన అథర్వణుడు పై కారికలను వ్రాసి యుండును. కాగ, ఇఫ ప్రత్యయవిధి అప్పకవికి బూర్వమే యుండుట, కారికలో నింకను ననేక విశేషములుండుట, ఆ ప్రత్యయములు కారికలో చేర్చ-నక పోవుట అను హేతువులచే నీకారిక లప్పకవి పద్యమున కనువాదములు గావని చెప్పనలెను.

అప్పకవి రేఫ అకారములు రెండును గల పదములను గొన్నింటిని చేర్చె-నెను. ఆ విషయము నథర్వణుడు

శ్లో. లఘుర్భవేద్గురుః క్వచిద్గురుశ్చ లఘు స్తథా
ఉచ్చారణస్య కల్ప్యత్వా న్నిదానం తత్ర సద్వచః

(ఒకచో లఘు రేఫ గురు రేఫ యగును. అట్లే గురు రేఫ లఘువగును. సాధు శకట రేఫల ఉచ్చారణము కల్పింపదగిన దగుటవలన నీ విషయమున సత్కవుల వాక్క-లే ప్రమాణము.) అని సంస్కృతీకరించెనని బరిశోధకులు తెల్పినారు. [1]

ఒకే పదమున రేఫ అకారములు రెండునుండుటను చిత్రకవి పెద్దన గుర్తించి తన రేఫ అకార నిర్ణయములో నుదాహరించినాడు. [2] కావున నీ కారికలు కేవల మప్పకవీయానువాదములని చెప్పలేము. అప్పకవీయ వచనమునకు సంస్కృతీకరణమే అయినచో "కుఱుచల మీది రేఫ అకారములు రెండును అయినవానికి లక్ష్యములు."

1. సం. ప్ర. వ్యాకరణాలు. 428 పుట.
2. అరి గొనె నరదాన నరిగెను ల. సా. సం. 3-15.
అఱ లేక యఱుగును అందే 3-16. చిరిమేన వచ్చిరి చెరిపిరి అందే 3-22. చెఱకు విల్లు చెఱపు సేయుట చెఱచుట పలు తెరగు బనులు అందే 3-26.
"తెఱగు గల్గుట" తఱిమియని సేసె దెఱగొప్ప. అందే 3-27, 28 పద్యాలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



"నిడుదల మీఁది రేఫ అకారములు రెండును అయిన వానికి లక్ష్యములు"[1] అని యతఁడు చెప్పినట్లే సంస్కృతీకరించి యుండును. కారికలలో 'కుఱుచ, నిడుద" అనునవి లేవు. వాని నేల వదలెను? అకారాదుల కంటె బరముగా నున్న రేఫ అకారములను గురించి చెప్పిన వాఁడు హ్రస్వ దీర్ఘముల దరువాత నున్న రేఫ అకారములను గూర్చి యేల వదలును? కావున నీకారిక లప్పకవి వచనములకు కేవల మనువాదములు గావు. సంగ్రహీకరణ మనవచ్చును. అప్పకవి

చెల్లునని ముందు భీమన చెప్పెననుచు
గలుపుదురు రేఫములును అకారములును
దుష్టకవులవి యొకటైనఁదొంటి పెద్ద
లందఱును నేల విభజింతురని తెలియరు

"తొలుతటి వారలు వాడని, తెలుఁగుల పలుకుల గలద్వితీయాంతస్థం,బులు గూర్పరు తద్భేదం,బులు దెలియమి బుధులు ప్రాసములకు యతులకున్"[2] అని చెప్పెను. ఇది

కశ్చిద్వదతి సాంగత్యం యతౌ వేవానయోస్తథా
అపర శ్చాత్ర సాంగత్యం ప్రాసేష్వపిచ కశ్చన
అనయోస్సంగతిం యస్తు కరోతి కవితా కృతౌ
అసౌ అత్యన్త దోషత్వాద్దుష్కవి స్సహికథ్యతే[3]

(ఒకఁడు యతి యందే రఱలకు మైత్రిని చెప్పెను. అట్లే వేఱొకఁడు ప్రాసలందు గూడ వీనికి మైత్రిని చెప్పెను. వీనికి మైత్రి చేయుట

1. అప్పక. 2-198 పద్యమునకు పైన, 208 పద్యమునకు దరువాత.
2. అప్పక. 2-232, 218 ప.
3. కవిశిరో. సంజ్ఞ. 22 సూ. వ్యాఖ్యలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



మిక్కిలి దోషము కాన వీనికి మైత్రిని చేసిన కవి దుష్కవి అన బడును.) అని సంస్కృతీకరింపబడెనని విమర్శకుల వాదము. [1]

అప్పకవి భీమన రేఫ అకారమైత్రి చెప్పెనను వాదము నిట్లు ఖండించెను.

వలసిన రేఫ అకారము లలవడు దామొకటి కొక్కటని భీమనయే
పలుకుట గలిగిన నాతడు గలిపిన లక్ష్యమొకటైనఁ గనబడకున్నే [2]

అంతటితో నాగక కవిజనాశ్రయము, (ఇది భీమన రచించెనని యప్పకవి యభిప్రాయము) అనంతుని ఛందము, కావ్యాలంకార చూడామణి, సర్వలక్షణ సార సంగ్రహము ఎక్కటి వళులని జెప్పిన పద్యముల నిచ్చినాడు. ఎక్కటి వళులలో రేఫకు రేఫ, అకారమునకు అకారము మాత్రమే చెల్లుననునది గూడ గలదుగదా! ఈ ప్రసంగ ముచే భీమన ర-అలకు యతిని చెప్పలేదని యప్పకవి స్పష్టము చేసెననుట తెల్లము.

ఈ స్థితిలో 'కశ్చిద్వదతి సాంగత్యం యతావేవా నయో స్తథా' (ఒకడు యతి యందే ర-అలకు మైత్రిని జెప్పెను) అను శ్లోకార్థము అప్పకవి వాక్యమున కనువాద మెట్లగును? ప్రాస ప్రసంగ మిచట అప్పకవీయములో లేనేలేదు. ర అలకు ప్రాసను వేయవచ్చునని చెప్పిన లాక్షణికుడెవరో తెలియదు.

అప్పకవి 31 లక్షణ గ్రంథములను బేర్కొని యింకను లక్షోప లక్షలు గలవనినాడు. [3] విద్వాన్ రావూరి దొరసామి శర్మగారొక చోట 73 లక్షణ గ్రంథములను బేర్కొని యింకను గలవనినారు.

1. సం. ప్ర. వ్యాకరణాలు 429 పుట.
2. అప్పక. 2-233 ప.
3. అప్పక. 1-5 వచనము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అందు పెక్కు నేడలభ్యములని వారే తెలిపిరి. [1] అథర్వణుడిచట నెవరి మతమును దెలిపెనో కాలాంతరమున బయట పడవలెను. కావున శేష అక్షర మైత్రీ నిషేధములు పై రెండు గ్రంథములయందు నున్నను అప్పకవి పద్యములకు గారికలనువాదమను మాట మాత్రము కుదురదని సారాంశము.

ఈ నిషేధమును చిత్రకవి పెద్దనగూడ జేసెను. [2] అథర్వణుడు ర ఱ ల విషయమున తాళ్ళపాక పెద్ద తిరుమలయ్య, చిత్రకవి పెద్దన చెప్పిన విశేషములను గొన్నిటిని సంగ్రహించి, మఱికొన్ని విశేషములను గూడ జెప్పెనని వేఱొకచోట నిరూపింపబడెను. [3] చిత్రకవి పెద్దన

"అరయ వైకృతోక్తుల బదాదుల యందు యకారముండదా తీరున బల్కు వ్రాత గణుతింపగ నచ్చగు" [3] అని చెప్పినాడు. దీనిని 'ఆద్య వర్ణాస్తు హాత్త్వేన నగృహ్యన్తే కదాపిచ'

అని సంస్కృతీకరించుట జరిగెనని విమర్శకుల యారోపణము. [5]

పై కారిక కహోబలపతి యర్థమును వ్రాయలేదు. కవిశిరోభూషణానువాదకులు "పదాది యకారము లెన్నడు హల్లులుగా గ్రహింపబడ"పను నర్థమును వ్రాసిరి. [6] కళాప్రపూర్ణ వఝ్ఝల చిన సీతారామస్వామి శాస్త్రిగారు అచ్చ తెనుగు పదమున కాదియందున్న

1. లక్షణ శిరోమణి పీఠిక 20, 21 పుట.
2. ల. సా. సం. 3, 4, 5 ప.
3. ఇతని కాలము" అను వ్యాసము చూ.
4. అప్పక. 5-40 ప.
5. సం. ప్ర. వ్యాకరణాలు. 432 పు.
6. కవిశిరో. సంజ్ఞ. ఆం. ర. సం. ముద్రణము (1965), 21 సూ. వ్యాఖ్య,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అ, ఆవర్ణములు (యడాగమము గల్గియున్నను) ఒకప్పుడును హల్లులుగా గ్రహింపబడ"వని యర్థమును వ్రాసిరి. అనగా వీరు దీనిని సంధిలేని చోట గలుగు యడాగమమునకు జెందిన విధిగా వ్యాఖ్యానించిరి. కారికలో 'వర్ణాః' అని బహువచనమున్నది. 'పదాది యకారము' "అ ఆ వర్ణములు" అని వ్యాఖ్యలు చెప్పిన వానిలో నొక దానిని గ్రంథకర్త ఉద్దేశించినచో ఏక వచనమును గాని, ద్వివచనమును గాని ప్రయోగింపక బహువచనము నేల వాడును ? చిత్ర కవి పెద్దన

ఆంధ్ర సంస్కృత పదములయందు మొదలి
నైన ఉ ఊలు ఓకార మనెడు లిపులు
స్వరములగును గాని హల్లులై చొరవు గనుక
వాకు నుత్వోత్వముల నవి వ్రాయరాదు

ఉల్ల మువిద యుదుటు నూరును నోపిక
యనెడు పలుకులెల్ల దెలుఁగు లాను
ఉదధి యున్నతంబు నూర్వశి యోంకార
మమరుననఁగ సంస్కృతముసఁజెల్లు

అని పదాదిని ఉ ఊ ఒ ఓలు స్వరము లగుగాని హల్లులయి చొరవని వ్రాసినాడు.[1] అట్లే 'తెలుగుల మొదళ్ళ నెయిలివి

యల హల్లులుగావు స్వరములగు వ్రాయంగన్' అని లక్షణము వ్రాసి,

'ఎఱుక, ఇఱవ'నంగ నీరెండు వర్ణంబు

లచ్చులగును హల్లులాదిగావు" అని లక్ష్యమును జూపినాడు.[2]

1. ల. సా. సం. 3-8, 9 పద్యములు.
2. అందే 6, 7 పద్యభాగాలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఆనాటినుండి యీనాటి వరకు 'ఎవడు, ఇతడు' ఇత్యాదులలో పదాదిని లఘు యకారము, ఊరు ఓడ ఇత్యాదులలో పదాదిని లఘు వకారము వినబడుచున్నవి. కాని సంస్కృత వ్యాకరణ ప్రభావము గల మన ఆంధ్ర వైయాకరణులు ప్రక్రియా లాఘవమును దృష్టిలో నిడుకొని వీనిని నిషేధించుచున్నారు. చింతామణిని వ్యాఖ్యానించిన బాలసరస్వతి ఉచ్చారణ విరోధమగుచున్నందున 'యెవరు' ఇత్యాదులలో హల్లే వ్రాయవలెనని నిర్ణయించెను.[1] చింతామణిలో పదాది యకారమున కజ్వద్భావము విధింప బడినది గనుక 'యెవడు' ఇత్యాదులలో బదాదిని యకారము నంగీకరించినచో నల్లే పదాదిని వినబడు వు వూ వొ వో ల మాట యేమి ? వానికి నజ్వద్భావము విధించు కొందురా ? కావున 'అచ్చులు హల్లులుగా నొకచో నుచ్చరింపబడు చున్నను హల్లులుగా గ్రహింపరాదను భావముతో "ఆద్యవర్ణాస్తు" అను కారికను కారికాకర్త వ్రాసియుండును. అచ్చులకు ఆదులు అను వ్యవహార మున్నది.[2] అ + ఆదులు = అకారమాదిగా గలవర్ణములు (స్వరములు) అని దీని యర్థము.

పెద్దన ఉ, ఓలకు హ్రస్వ దీర్ఘములను గ్రహించినను 'ఇ, ఎ' లకు హ్రస్వమును వ్రాసి యూరకుండెను. దీనిచే పదాదిని యీ యే లుండ వచ్చునను భ్రమకలుగుట కవకాశమున్నది. దానిని గూడ నివారించుచు పదాదినున్న అకారాదులు (అచ్చులు) (హల్లులుగా వినబడుచున్నను) హల్లులుగా గ్రహింపబడవని యథర్వణుడు వ్రాసి యుండును.

అప్పకవీయమున "యకార ముండదు" అని ఏక వచనాంత ముండగా కారికలో 'ఆద్యవర్ణాః' అని బహువచనాంతమున్నది. అప్ప

1. బాలస. వావిళ్ళ ప్రతి సంధి. 26 శ్లో. వ్యాఖ్యలో.
2. కేతన ఆం. భా. భూ. 16 ప.

(16)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కవి వచనమున కిది యనువాదమే యగుచో ననవసరముగా నీ బహు వచనము నేలవాడును ? అప్పకవీయ వాక్యమునకీకారిక అనువాదమని భావించు విమర్శకులు 'ఆద్య వర్ణాః' అను కారికలకు "మొదటి వర్ణాలు హల్లులుగా స్వీకరింపబడవు." అని యర్థమును దెల్పి "మొదటి వర్ణాలు హల్లులుగా ఉండకపోవడమేమిటి? గంట గంప ఇత్యాది పద జాలంతో మొదటి వర్ణాలు హల్లులు గావా ? కారికాకర్త ఉద్దేశం పదాదిలో యకారం ఉండదనే. పదాదులయందు యకారముండదనే మాటను పదాదిలో హల్లు ఉండదన్నట్లు అనువదించాడు" ఇత్యాదిగా విమర్శించినారు. [1] కారికా భావమును సరిగా గ్రహింపకుండుటచే గలిగిన చికాకులివి. ఇంతకు నీకారిక అప్పకవి పద్యమున కనువాదము కానేరదు. అప్పకవి

కం. ధరణి ద్రుత ప్రకృతులపై
స్వర పూర్వ పదములు గదిసి సంధిఁ గలయుచో
నరకాసుర దమన ! ద్రుతా
క్షరములు లోపములు గాక కడపల నిలుచున్ [2]

అని చెప్పెను. ద్రుత ప్రకృతికములకు అజాది పదములు బరమగు నపుడు ద్రుతమునకు లోపము రాదని దీని భావము. దీనికి

అచాం సంధౌ ద్రుతో దృశ్యః స్థితోపిచ భవేత్సదా

(ఎల్లప్పుడు ద్రుత ప్రకృతికము నంటిపెట్టుకొని యున్నను అచ్చులకు సంధి జేయునపుడు ద్రుత మదృశ్య మగును.) అను కారిక అనువాదమని విమర్శకుల వచనము. [3] ద్రుతము లోపించదని అప్పకవి

1. సం. ప్ర. వ్యాకరణాలు 432 పుట.
2. అప్పక. 5-46 ప.
3. సం. ప్ర. వ్యాకరణాలు 433 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



చెప్పెను. ద్రుతము లోపించు (అదృశ్యమగు) నని యథర్వణుడను చున్నాడు. దీనికది మూల మెట్లగును? అప్పకవి

తే. గీ. ఉర్విఁ దద్ధర్మమునఁ బ్రథమోత్తమాఖ్య
పురుషముల నేకవచనముల్ పోవ విడిచి
కడమ పదములు తిఙ్మధ్యకములు గానఁ
గొమ్ములనుఁ బ్రాణ సంధులు గూర్చుటొప్పు

కం. నదలక తద్ధర్మములను
బొదవెడు ప్రథమోత్తమాఖ్య పురుషైకవచః
పదములు ద్రుత ప్రకృతులగుఁ
బదరును నతఁడోర్తు నేనుఁ బలుమరు ననఁగన్.

అని తద్ధర్మ క్రియలలో బ్రథమోత్తమైక వచనములు ద్రుత ప్రకృతులగు ననియుఁ దక్కిన వాని ఉకారమునకు సంధి వచ్చు ననియు జెప్పెను.[1] అథర్వణుడు

ప్రథమ శ్చోత్తమశ్చైవ తాసు తద్ధర్మ సంజ్ఞికా
భూతాద్య విషయా తత్ర చైక త్వార్థాభిధాయకా
ఉదన్తాచ సకారాన్తా నసంధి స్తత్ర కల్ప్యతే [2]

అనుకారికలచే దద్ధర్మ ప్రథమోత్తమైక వచనములందు సంధిని నిషేధించెను. ఈ శ్లోకములు పై పద్యముల కనువాదములని విమర్శకుల ఆరోపణము [3]

సంధిని విధించు పద్యములకు సంధిని నిషేధించు కారిక లను వాదము లెట్లగును? ఇచట అప్పకవి ప్రణాళికకు కారికావళి ప్రణాళికకు సంబంధము లేదు.

1. అప్పక. 5-73, 75 ప.
2. కవిశిరో. హలంత. 39 సూ. వ్యాఖ్య.
3. సం. ప్ర. వ్యాకరణాలు 433, 434 పుటలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అప్పకవి పద్యములో ధ్వనించిన విషయము నథర్వణుడు గ్రహించెననుట తప్పుగాదు.

వారి జాత నేత్ర ! క్త్వా ప్రత్యయాంతార్థ
ములు వచింతుఁ దెలుఁగు పలుకులకును
బై స్వరంబు లుండు పట్టులఁ బ్రకృతి
భావంబుగాని సంధి వాట్ల పడదు.

అని యప్పకవి క్త్వా ప్రత్యయాంతములకు సంధిని నిషేధించెను. అథర్వణుడు 'క్త్వార్థేతో నభవే త్సదా' (క్త్వా ప్రత్యయార్థమునకు జెందిన ఇత్తున కెప్పుడును సంధి రాదు.) అని చెప్పెను. ఇది పై పద్యమునకు సంస్కృతీ కరణమని విమర్శకుల వాదము. [1]

పై పాదము గల్గిన కారిక యిది.

"ప్రథమేచోత్తమేచైవ క్రియేతో వా భవే చ్చ్యుతిః
నిత్య మన్యస్య వికృతౌ క్త్వార్థేతో న భవేత్సదా"

(తెలుగున ప్రథమోత్తమ పురుషల క్రియలందు (చివర) ఇకారము వికల్పముగా లోపించును. మధ్యమ పురుష క్రియేకారమునకు లోపము నిత్యము. క్త్వార్థేకారమున కెపుడును లోపమురాదు.)[2]

చింతామణి 'నిత్యమనుత్తమ పురుష క్రియా స్వితః"

(ఉత్తమ పురుష భిన్న క్రియల ఇకారమునకు సంధి నిత్యము) అని చెప్పినది. [3] దీనిచే ప్రథమ పురుషమునకు సంధిరాకుండుట తప్పయినది. కావున నప్పకవి

---

1. సం. ప్ర. వ్యాకరణాలు 435 పు.
2. కవిశిరో. సంధి. 4 సూ. వ్యాఖ్యలో.
3. అందే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



"విరచించెను శ్రీనాథుఁడు
ధరణిని శృంగార నైషధంబున గూర్చం
డీరి యొండొరునని గానక
పరపురుష క్రియలఁ బ్రకృతి భావము గలదే. [1]

అని ప్రథమ పురుష క్రియకు సంధి చేయనందున శ్రీనాథుని దప్పు పట్టినాడు. కాని కారిక ప్రథమ పురుషక్రియకు గూడ సంధివైకల్పిక తనంగీకరించి శ్రీనాథ ప్రయోగమును సాధించుచున్నది. కారికలో మూడు పాదము లప్పకవి యెఱుగని విశేషమును దెల్పుచున్నవిగదా! నాల్గవ పాదమున రెండు గ్రంథములందు నొక విషయము కలిగిన మాత్రముచేత పద్యమునకు గారిక యనువాదమని నిర్ణయించుటయేనా? ప్రథమ పురుషకు సంధి వైకల్పికత గలదని కనుగొనిన అథర్వణుడు క్త్వార్థేకారమునకు సంధిలేదని కనుగొనలేడా? విశేషాంశము లేని కేవలానువాదమగుచో నది అప్పకవి వచనమున కనువాద మన వచ్చును గాని విశేషాంశ కథన మున్నచోట ననువాద మని చెప్పుట న్యాయ్యముగా నేరదు. ఇవి చింతామణికి పూరకములనదగిన కారికలు. వీనిని చూచినచో అప్పకవి శ్రీనాథ ప్రయోగములను దిరస్కరింపడు. కావున నప్పకవి కారికావళిని జూడలేదని నిర్ణయింపవచ్చును.

అప్పకవి 'సూక్ష్మపుఁగాను, సూక్ష్మంపుఁగాను' అను నుదాహరణము పుంప్వాదేశమున కిచ్చెను. అందు పు వర్ణమునకు బిదప నుమ్ ప్రయోగింపబడుట చూచి "వికారాచ్చాపి కేచన" (పుంప్వాదేశ వికారము కంటె నుమాగమము వచ్చునని కొందరనిరి) [2] అను కారిక బయలుదేరెనని విమర్శకులు చెప్పిరి. [3]

1. అప్పక. 5-64 ప.
2. కవిశిరో. సంధి. 31 సూ. వ్యాఖ్యలో.
3. సం. ప్ర. వ్యాకరణాలు, 435 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



'మిరియపుంబొళ్ళతో' వంటి మహాకవి ప్రయోగములు అప్పకవి కంటె పూర్వమే కలవు. [1] ఒకవేళ అప్పకవి ప్రయోగమును జూచియే అథర్వణుడీ వ్యాకరణ విశేషమును గుర్తించినచో నది గుణమగునే కాని దోషము కానేరదు. కావ్యములుందుగాని, లక్షణగ్రంథములందుగాని ఉన్న ప్రయోగములను జూచి లాక్షణికులు లక్షణములను గ్రహింతురు. అట్లు గ్రహించుటను కేవలానువాదముగా జెప్పినచో నిక ప్రతి లాక్షణికుడును ననువాదకుడే యగును. కావున నీకారిక వీరి యాక్షేపమునకు లక్ష్యము కాజాలదు.

"అప్పకవి 'వాక్యాన్త గత పదానా ఞ్చ (వాక్యమునకు చివరనున్న పదములకు జెందిన ద్రుతమునకు వికల్పముగా లోపము వచ్చును.) అనే సూత్ర వ్యాఖ్యలో "తదంత్య పదము తుదఁ బొసగు నకారంబు పొల్లు పోవు న్నిలుచున్" అని వ్రాశాడు. తదంత్య మంటే వాక్యాంతమని అర్థం. అహోబలపతి ఆమాటను

వాక్యావసాన గస్య స్యాల్లోపో నః ప్రాయశోऽత్ర హి

(తెలుగున వాక్యావసాన మందున్న నకారమునకు తరచుగా లోపము వచ్చును గదా!) అని సంస్కృతీకరించె" నని విమర్శకుల వాదము. [2] ఇచట సూత్రము నందు, నప్పకవి పద్యమునందు, కారిక యందు నొకే భావమున్నది. అప్పకవి పై చింతామణి సూత్రమునకు పద్యమున వివరణమును జేసెను. కారిక చింతామణిలో జెప్పబడిన విషయము ననువదించి యీ విధి తరచుగా బ్రవర్తించునని విశేషమును సూచించెను. పై చింతామణి సూత్రమునకు శేషముగా వ్రాయబడిన యీ కారికను బట్టుకొని అప్పకవి పద్యమునకు సంస్కృతీకరణ మనుట

1. శ్రీ కృష్ణదేవరాయలు, ఆముక్తమాల్యద మద్రాసు : వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ (1969), 1-82 ప.
2. సం. ప్ర. వ్యాకరణాలు. 435 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



యేమి ధర్మము ? చింతామణిలో లేని విషయము నప్పకవి స్వతంత్రించి చెప్పగా అట్టి అర్థమే కారికలో గనబడినచో దేనికేదిమూలమేది యనువాదమని పరిశీలింపవలెనుగాని ఇట్లు అప్పకవీయము, కారిక స్పష్టముగా చింతామణి సూత్రము నాధారముగా జేసికొని రచన చేసిన చోట అప్పకవీయమునకు కారిక సంస్కృతీకరణమని యారోపించుట యుక్తికి దూరము. అప్పకవి

పూనె నెగసెంబొదవెంబొనరెంబొందెనటన్న
పలుకులందు మొదలఁగలుగునట్టి
వ్యంజనంబు లడఁగి వానిపై స్వరములు
నిలుచు వలసినపుడు నీరజాక్ష [1]

అని పూనె మొదలగు నైదు పదములలో మొదటి యక్షరము వికల్పముగా లోపించునని తెలిపినాడు. 'క్వచిదంత్యస్య చాన్యస్య లోపో దీర్ఘశ్చ కుత్రచిత్' (ఒకచో చివరి వర్ణమునకు, ఇతర వర్ణమునకు లోపము, దీర్ఘమును వచ్చును.) అను కారికకు పై పద్యమే మూలమని విమర్శకుల వాదము. [2] పద్యములో నాద్యక్షరమునకు లోపము చెప్పబడెను. కారికలో నంతాక్షరమునకు, తదితరమునకు లోపము కలుగునని యున్నది. తదితర మనగా మధ్యాక్షరము గావచ్చును, ఆద్యక్షరము కావచ్చును. కావున కారికలో ఉన్న "అన్యస్య" అను దళముచే నప్పకవి చెప్పిన 'పూనె' మొదలగుచోట్ల గూడ మొదటి హల్లుకు లోపమును జెప్పవచ్చును. కాని కారిక ప్రధానముగా నిర్దేశించిన దంతాక్షర లోపమును మాత్రమే. ఇతర శబ్దముచే మధ్యాక్షరమును నిర్దేశించెనని భావించినచో నీకారిక 'పూనె' మొదలగు చోట్ల వర్తించదు గదా!

1. అప్పక. 2-75 ప.
2. సం. ప్ర. వ్యాకరణాలు 425 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఈ స్థితిలో పద్యమునకు గారిక సంస్కృతీకరణమని భావించు టెట్లు కుదురును? అహోబలపతి పై కారికకు 'అప్పకవీయ పద్యము లోనున్న పూనె మొదలగు వాని నుదాహరించుటచే, అప్పకవీయ మునే అతడు సంస్కృతీకరించినట్లు తెలియుచున్నదని విమర్శకులు చెప్పిరి.[1]

అహోబలపతి పై కారికకు మొగసాల - మోసల, మొగము - మోము, దిగులుపడి- డీలుపడి, చానేసెన్ - చావనేసెన్, నో నాడెన్- నొవ్వ నాడెన్, మఱాక - మఱవక, మఱక, అని లోపదీర్ఘములు రెండును వచ్చిన ఉదాహరణముల నొసగెను. మరియు నెలవు కొనియె, నెలకొనియె మొదలగు లోపము మాత్రమే వచ్చిన లక్ష్యములను, నన్నొల్లాడు - నన్నొల్లడు వంటి దీర్ఘము మాత్రమే వచ్చిన లక్ష్య ములను నాతడిచ్చెను. తరువాత నప్పకవి యిచ్చిన పూనెవంటి వానిలో హల్మాత్రమునకు గూడ దీసిచే లోపము గలుగవచ్చునని సూచించెను.[2]

ఈ స్థితిలో నుదాహరణములను బట్టి పద్యమునకు గారికకు సంబంధము కట్టుటయేమి? గ్రంథమును సమగ్రము చేయదలచిన అహో బలపతి అప్పకవి చెప్పిన ఉదాహరణములను గూడ కారిక వద్ద జేర్చెను. అంత మాత్రముచే కారిక కప్పకవీయము మూలమనుట యుక్తి రహితము. అప్పకవి

రెండర్థంబుల పద్యము
లుండెడిచో నొంటి యచ్చు నొక యర్థమునన్
నిండారు హల్లునగు మఱ
ఖండన! వలసినను లఘు యకారము కృతులన్.

అని చెప్పినాడు.[3]

1. అండే.
2. కవిశిరో. అజంత. 85 సూ. వ్యాఖ్య. 433 పుట.
3. అప్పక. 2-224 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

"ప్రాణాత్ప్రాగ్యో లఘుర్య స్స్యాత్స హల్పూర్వశ్చ భవే త్క్వచిత్,
చేద్యత్వం తస్య కల్ప్యం స్యాత్........"

అనుకారిక పై పద్యమునకు సంస్కృతీకరణమని విమర్శకుల ఆరోపణము. పద్యము శ్లేషకు సంబంధించినది. కారికలో శ్లేషప్రసక్తి కానరాదు. పద్యమునకు కారిక యనునాదమయినచో

"ద్వ్యర్థి పద్యస్థలఘు యః స్వరో వా వ్యఞ్జనం భవేత్"

అనురీతిగా రచింపబడి యుండును. అట్లు లేదు. కావున పద్యమున కిది సంస్కృతీ కరణమే యని నిర్ణయించుట కాధారము నుగ్యము. ఈ విమర్శకులే

కం. అచ్చు తుది యచ్చు పట్టున
వచ్చి యకారంబు నిలుచు వలసిన యెడఁదా
నచ్చయి యిత్వోత్వంబుఁ
జొచ్చు నని చిత్రార్థవాద సూచక మగుచున్ [1]

అను విన్నకోట పెద్దన పద్యమున కిది సంస్కృతీకరణమని వేఱొకచో నూహించినారు. [2]

అప్పకవి పద్య భావముకంటె నిందలి భావము కారికకు దగ్గరగా నున్నది. కాని కారికలోని 'లఘు యకార'పదము పై పద్యములో లేదు.

'యశ్రుతి మార్యా లఘు యం ప్రవదన్తి ప్రాణతః పరం
ప్రాణమ్" [3]

1. కావ్యా. చూ. 1-47 ప.
2. సం. ప్ర. వ్యాకరణాలు. 391 పుట.
3. కవిశిరో. సంజ్ఞ. 21 సూ.

(17

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



(అచ్చుకంటె బరముగా నున్న అచ్చును యకార శ్రవణము గలదనియు, నది లఘుయకార మనియు నార్యులు చెప్పుదురు.) అను సూత్రము నీ కారిక వివరించును. ఇందలి 'లఘుయమ్' 'ప్రాణ' పదములు గూడ కారికలో గ్రహింపబడినవి. మఱి చింతామణి విషయము ననువదించు టెందులకు? అనువదించకుండ విశేషమును జెప్పినచో నీ విశేషమేసందర్భమునకు జెందినదో తెలియదు గదా! వ్యాఖ్యానము వ్రాయువారు మూల గ్రంథమందలి పదముల నెత్తుకొని పిదప తమ వ్యాఖ్య వ్రాయుదురు. అట్లే కారికాకర్త చింతామణి వాక్యమును దనమాటలతో ననువదించి వివరించెను.

'శౌరి ఇచ్చు' ఇత్యాదులలో సంధి వికల్పము. అచ్చట యడాగమము వచ్చును. సంధి చేయదలచినచో నా యకార మచ్చగును. కావున 'సహాల్చాచ్చ భవేత్క్వచిత్" (అదియొకచో హల్లును అచ్చును నగును.) అని చెప్పుకొనెను. చింతామణి అచ్చున కచ్చు పరమగునపుడు యడాగమమును జెప్పినది. దానికి (సంధి) కార్యము చేయు స్థలములో నాయకార మచ్చువంటి దనినది.[1]

ఇచట 'అచ్చునంటి దనుటకంటె' అచ్చేయనుట' మంచిది. అచ్చుగనే వినబడును. అట్లే కనబడును. అచ్చు పరముగా నున్నపుడు గలుగు సంధి కార్యము లిచట ప్రవర్తించునుగదా! కావున కారిక 'అజ్వత్' అనుదానిని 'అచ్' అని సవరించినది.

'చేద్యత్వం తస్య కల్ప్యంస్యాత్"[2] అను పాదము లఘుయకారమునకు సహజ యకార ధర్మమును కల్పించుకొనవలెనను

1. కవిశిరో. సంజ్ఞ. 21 సూ. సంధి. 28 సూ.
2. 'వేద్యత్వం తస్య కల్ప్యంస్యాత్' అని ఆం. ర. సం. ముద్రణ పాఠము, కాని యిది పై పాఠమువలె సరసముగా లేదు. 'చేద్యత్వం' అను పాఠమునే కళాప్రపూర్ణ వక్షల చిన సీతారామ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



విశేషమును దెలిపినది. ఈ కల్పనచే సహజ యకారమునకు వలె దీనికిని హల్త్వము, స్థిరత్వము ప్రాణి సంజ్ఞ కలుగును. లఘువలలకు విధింపని యీ విధి యశ్రుతికే యేల విధింపవలసి వచ్చినదని ప్రశ్న. యశ్రుతి యకారము లఘు యకార మగుటయే గాక అచ్త్వము గూడ గలది. ఇట్టి విశేషము వ, ల, ర అను వానికి లేదు. కావున దీనికి సహజ యకారత్వము కల్పించుకొనవలెనని యథర్వణుడు చెప్పి నాడు. చింతామణి "నాన్యేషాం వైధర్మ్యం' (లఘ్వ లఘువులయిన యవలలకు వైధర్మ్యము లేదు) అని చెప్పుకొనినందున లఘు యకార మునకు యత్వమును విధింప నక్కర లేదని భావించి యుండును. ఇట్టి భావముగల యీ కారికకు నప్పకవి పద్యమునకు సంబంధమేదియు లేదనుట స్పష్టము. అప్పకవి

కం. నలినాక్ష ! తెలుగు పద్యం
బుల కడపల నుండు నలల పొల్లులకు మహీ
స్థల గుడుసులు శృంగములును
నిలుపరు చదువునెడ లాక్షణికు లెచ్చోటన్. [2]

120 పుట అధస్సూచిక తరువాయి

స్వామి శాస్త్రి, శ్రీ ఆకెళ్ళ అరుణాచల శాస్త్రి. శ్రీ శ్రీపాద లక్ష్మీ నారాయణ శాస్త్రి గారలు గ్రహించిరి. (వై. పా. 561 పుట. కవిశిరో భూషణ వివృతి 148 పుట. కవిశిరో భూషణ చంద్రిక 138 పుట.) మద్రాసు ప్రాచ్య లిఖిత భాండాగార మందలి డి. సం. 828 అథర్వణ కారికావలి ప్రతిలోగూడ "చేద్యత్వమ్" అను పాఠమే కలదు. (21 కారిక) కావున దీనినే గ్రహించుట సముచిత మనిపించును.

1. అప్పక. 5-139 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అని చెప్పెను. దీనికి పద్యాంతమున నుండు ను, లు, ని, లి అను వర్ణములలోని అచ్చులు నిలువవని యర్థము తోచును. దాని నహోబలపతి "పద్యావసానే సర్వేషాం స్వత్వం నాప్నోతి సాధుతామ్" (పద్యము చివర స్వత్వము సాధువు కాదని పలుకుటకు అభిప్రాయము)[1] అని కారికగా మార్చెనని విమర్శకుల అభిప్రాయము.[2]

కారికలోని భావముకంటె పద్య భావము విస్తృతమైనది. పద్యమున "నిలినులు" అను వర్ణములలోని అచ్చుల విషయము చెప్పబడినది. కారికలో పద్యాంతమున స్వత్వ రూపము సాధువు గాదని చెప్పబడినది.

పూర్వ గంథము లందు స్వల్పముగా నున్నవి తరువాతి గ్రంథములందు విశేషాంశములతో విస్తర మగునుగాని విశేషాంశములతో నున్నవి తరువాతి గ్రంథములలో నల్పాంశములుగా మారవు గదా! ఒక వేళ ఏదేని ప్రత్యేక పరిస్థితిలో పూర్వులు చెప్పిన విషయములలో గొన్నింటిని విడనాడ వచ్చును. పద్యాంతమున 'ను, ని, లు, లి' వర్ణములు నన్నయ భారతమునందే కానవచ్చుచున్నవి.[3] కావున నప్పకవి పద్యమునకు పద్యాంతమందలి 'ను, లు, ని,లి' వర్ణములలోని అచ్చులు నిలువవను భావము చెప్పరాదు. పద్యమున 'లాక్షణికులు చదువునెడల నలల పొల్లులకు గుడుసులు శృంగములు నిలుపరు' అని

1. కవిశిరో. సంధి. 27 సూ. వ్యాఖ్యలో.

2. సం. ప్ర. వ్యాకరణాలు. 436 పుట.

3. 'పోఁడిగా నీకు నీఁగల వాఁడ నేను' నన్నయభట్టు ఆం. భా. సభా. 2-174 ప.

"ఉర్వీపతులలో నధికుడై యుండెనేని' అందే 2-25 ప.

'అనిరి వీని నాద్యులయిన మునులు' అందే సభా. 2-49 ప.

'వారలెల్ల తలలు వాంచి రడలి' అందే 2-293 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కలదు. రాగ సౌకర్యమునకో, ఉచ్చారణ సౌకర్యము కొఱకో కొందరు 'న్, ల్' అను హల్లులకు 'ఉ, ఇ' అను నచ్చులను చేర్చెడి వారన్నమాట. అట్టి రీతి లక్షణ వేత్తలకు దగదని అప్పకవి భావము. కావున నీ పద్యమునకు గారిక సంస్కృతీకరణము కానేరదు. అప్పకవి

పోడిమియు నురవడియును నాడెమనను౯
బలుకుల౯ ద్రుతీయ సరళముల్ వలసినపుడు
భువి స్వకీయానునాసికంబులును గా౯గ౯
బలుక౯బడు నాదికవుల కబ్బముల కలిమి

అని కొన్ని పదములలో డకారము ణకార మగునని చెప్పెను.[1] అతడే

వెతికి వానికతికె౯ జటికిల బడి యావు౯
బితుక చీరలుతికె౯గొతికె ననుచు౯
బలుకుచో౯ దకారములును
వలసెనేని నిలుపవచ్చు౯ గృతుల

అని కొన్ని పదములందు తకారము వికల్పముగా దగార మగునని చెప్పెను.[2]

వేఱొకచోట నతడే

దాక దగ్గఱ దిగ్గియ దాయ దోయ
దాపలను దిగ్గుమను వైకృతముల మొదల
డాక, డగ్గఱ, డిగ్గియ డాయ, డోయ
డాపలను డిగ్గుమని డాకడంగి నిలుచు [3]

1. అప్పక. 2-161 ప.
2. అప్పక. 2-166.
3. అందే 2-149.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అను పద్యమున దకారమునకు డకారమును విధించెను. పై మూడింటిని గలిపి 'క్వచిత్తో దః క్వచిద్దో ణః దృష్టో డుస్తు క్వచిచ్ఛ్రితః (ఒకచోట తకారమునకు దకారము, ఒకచో డకారమునకు ణకారము కన్పడుచున్నది. ఒకచో డు వర్ణమే వినబడుచున్నది. దానికి ణుకారము వచ్చుటలేదని భావము) అని యహోబలపతి సంస్కృతీకరించెనని విమర్శకుల తలపు.[1] కారిక దకారమునకు డకారము నకు విధింపనే లేదు. కావున పై యప్పకవి పద్యములు మూడింటిలో మూడవదానికిట ప్రసక్తి లేదు. కారికలో "డుస్తు క్వచి చ్ఛ్రితః" అను భాగ మప్పకవి పద్యములలో లేదు.[2] పై పద్యముల కీకారిక యనువాదమయినచో నిట్టి స్థితి యేల సంభవించును?

ఈ కారికలో కొంత భాగమునకు మూల మాంధ్ర కౌముదిలో నున్నది.

"క్వచిద్దో డః" క్వచిద్ద కారస్య డస్యా దాంధ్రపదేషు. (తెనుగు పదము లందొకచో దకారమునకు డకారము వచ్చును. దాయదు - డాయదు, దాపల - డాపల, దగ్గర - డగ్గర, దిగ్గియ - డిగ్గియ) అని శ్రీ మండ లక్ష్మీ నృసింహ కవి చెప్పెను.[3]

ఈ విధి క్వాచిత్కము. 'డెబ్బదికి' దెబ్బది యను రూపము నిఘంటువులలో లేదు. దాయు ధాతువు పై దాసి అను నసమాపక క్రియ లేదు. కావున నీ విషయమును స్పష్టము చేయుచు, కేచిత్తు

1. సం. ప్ర. వ్యాకరణాలు. 427 పుట.
2. దీనికి 'కొన్నిచోట్ల దాని స్థానంలో డా కనిపించింది' అని ఒకరర్థమును వ్రాసిరి, కాని యా యర్థమా పాదములో లేదు. సం. ప్ర. వ్యాకరణాలు - 427 పుట.
3. ఆంధ్ర కౌముది అజంతాః, 202 - సూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వైకృతాశ్శబ్దాః డా దిత్వేనైవ సాధవః (కొన్ని తెలుగు శబ్దములు డకారాదులు గనే సాధువులు) [1] అని కారిక చెప్పెను.

'అనాదిణశ్చ' అనాదౌ వర్తమానస్య ణస్య చ వాడకార స్స్యాత్. అణఁకువ - అడఁకువ, వెణఁతురు, వెడఁతురు, వణఁకు - వడఁకు, అణఁగె-అడఁగె, బొమణిఁక - బొమడిఁక, కణజము-కడజము, పణఁతి-పడఁతి పూఁబోణి - పూఁబోడి. (ఆది యందు లేని ణకారము గూడ వికల్పముగా డకారమగును.) [2] అని యిచట ణకారమునకు డకారము విధింపడెను. కాని చాలామంది వైయాకరణులు డకారమునకే ణకారము వచ్చునని తలఁచిరి. పైన అప్పకవి "తృతీయ సరళముల్ వలసినపుడు స్వకీయాసు నాసికంబులును గాఁగఁ బలుకఁబడు" అని చెప్పెనుగదా !

చిన్నయ సూరి "అడంగ్వాదుల డాకు ణకారంబు విభాషనగు" నని చెప్పెను. [3] అథర్వణుడు గూడ నట్లే భావించుటచే "క్వచిడ్డోణః' (ఒకానొకచో డకారము ణకారమగును.) [4] అని మండ లక్ష్మీనృసింహ కవి సూత్రమును సవరించెను. అథర్వణుడు 'వికృత్యాదౌ భవేన్నణః" (తెనుగు పదాదియందు ణకారముండదు.) [5] అను నిశ్చయము గల వాడగుటచే ఆంధ్ర కౌముది యందలి 'అనాదిణశ్చ' అను సూత్రమునందున్న 'అనాది' యను పర్యుదాసమును వదలినాడు.

వేడుక, మాడు, పాడు ఇత్యాదులలో ణత్వము వచ్చుటలేదు. కావున 'డుస్తు క్వచి చ్ఛ్రితః" (ఒకచో డువర్ణము వినబడుచున్నది.

1. కవిశిరో. అజంత. 85 సూ. వ్యాఖ్యానన్తరము.
2. ఆంధ్రకౌముది. అజన్తాః, 203 సూ.
3. బాలవ్యా. ప్రకీర్ణక. 13 సూ.
4. కవిశిరో. అజంత. 85 సూ. వ్యాఖ్యానన్తరము.
5. కవిశిరో. సంజ్ఞ. 21 సూ. వ్యాఖ్యలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అనగా ణత్వము వచ్చుటలేదని భావము.) అని సవరణమును జేసినాడు. కావున నీకారిక లాంధ్ర కౌముదికి శేషములని స్పష్టపడుచున్నది: గాని విమర్శకు లూహించినట్లప్ప కవీయ సంస్కృతీకరణములు గావు.

## అథర్వణుడు కవిసంజీవని మతము ననుసరించుట

కవిజన సంజీవినిలో నథర్వణ కారికలకు మఱికొన్ని మూల పాఠములు గలవని పరిశోధకులు తెల్పిరి.[1] ఆంధ్ర భాషా భూషణాదులకు వికృతి వివేకము శేషగ్రంథముగ వ్యవహరించినట్లే కవిజన సంజీవనికిగూడ శేషగ్రంథముగా వ్యవహరించినది. కావున కవిజన సంజీవనిలోని లక్షణములు కొన్ని కారికావళిలో స్పృశింపబడును.

అథర్వణుడు విషయమును సంస్కృతీకరించినట్లే గ్రంథకర్తల నామములనుగూడ సంస్కృతీకరించుటచే నస్పష్టత కలిగి యపార్థములకు దారి తీసినది.

"సంధి గూర్పంగఁ బ్రథమాంత శబ్ద వితతి
పైఁగచటతపలకు వికల్పంబు చెల్లు
గాకుఁ సంబోధనావ్యయ కర్మధార
యంబుల నచేతనంబుల నబ్జనాభ ![2]

అను రామన పద్యమును
పరుషావా స్వరూపేణ ప్రథమాన్తోపరిస్థితాః
కాకా సంబోధనే చాపి హ్యవ్యయే కర్మధారయే
అచేతనార్థకే శబ్దే ఇతి శృంగార భూషణః.

(కా కు స్వ ర సంబోధనావ్యయ కర్మధారయములకు, అచేతనార్థక శబ్దమునకు మొదటనున్న పరుషములు ప్రథమాంతమునకు

1. డాక్టర్ ఆకురాతి పున్నారావుగారు సం. ప్ర. వ్యాకరణాలు 373 పుట.
2. ముద్దరాజు రామన కవిజన. సం. ప్రథమ. 12 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



బరముగ నున్నపుడు వికల్పముగా గసడదవ లగునని శృంగార భూషణుడు చెప్పెను.) అని యథర్వణుడనువదించెను.[1] గసడదవాదేశ విషయమున దాను చెప్పదగిన విషయమును దరువాతి కారికలలో దెలిపెను. ఇచట ముద్దరాజు రామన లక్షణ మతని యభిప్రాయమునే చెప్పుచున్నట్లున్నది. అథర్వణుని లక్షణము శృంగార భూషణుని మతము ననువదించినది. శృంగార భూషణుడను లాక్షణికుడు మన వాఙ్మయ చరిత్రలో కానరాడు. ఇది యొక తెలుగు లాక్షణికునకు సంకేతము కావచ్చును. అథర్వణునకు నితర లాక్షణికులను సంకేత నామములతో వ్యవహరించు నలవాటున్నది. పై పద్యమునకుశ్లోకము స్పష్టమయిన అనువాదము.

పద్యలక్షణము స్వతంత్రముగా నుండుట, శ్లోకమితరుల అభిప్రాయమును దెలుపుచుండుట అను హేతువులచే ముద్దరాజు రామనకు శృంగార భూషణుడను సంకేతము నథర్వణుడు వాడెనని చెప్పవచ్చును.

వాచ్య వాచకముల కభేదమును భావించి ముద్దయనుదానికి బర్యాయముగా శృంగార పదము నథర్వణుడు వాడియుండును.[2] శృంగార పర్యాయమయిన ముద్దపదము భూషణముగా గలవాడనగా నింటిపేరుగా గలవాడు అను నర్థము నతడుద్దేశించి యుండును.

అథర్వణుడు ముద్దరాజు రామన అభిప్రాయమిది యనియే చెప్పరాదా? ఆ పేరు నస్పష్టముగా సంస్కృతీకరించి శృంగార భూషణుని యభిప్రాయమిదియని చెప్పుట యేల అని ప్రశ్న.

1. కవిశిరో. సంధి 24 సూ. వ్యాఖ్యలో.
2. ముగ్ధా (సం) - ముద్ద (ప్రా) - ముద్ద (తె) సూ. ని. 6 సం. (1982), 352 పు. ముగ్ధ = ఒక శృంగార నాయిక, ముగ్ధము = చక్కనిది. సుందరమైనది, అందే 321 పు.



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఇతనికి కుటిల దృష్టి ఉన్నచో నెవరి పేరును వ్రాయరాదు. తాను క్రొత్తగా కనుగొని చెప్పుచున్నట్లే వ్రాసియుండును. అట్లు చేయలేదుగదా! ఇది యితరులు కనుగొనిన విషయమని వెల్లడించెను. కనుగొనినవాడు శృంగార భూషణుడని కూడ తెల్పెను.

రామనకు లక్షణ రచనచే గల్గిన కీర్తిని చెడగొట్టి, శృంగార భూషణుడను మఱియొక కల్పిత వ్యక్తికి కీర్తి నంటగట్టగోరి యిట్లు వ్రాయగూడదా అని వాదింపవచ్చును.

అట్టి ఆరోపణము చేయుటకు ముందు అథర్వణుడు, రామన సమకాలికులనియు, వారిద్దరికి వైరుద్ధ్యము లున్నవనియు నిరూపింపవలెను. ఇట్టివి గలవని యింతవరకు వినరాలేదు. పైపెచ్చు అథర్వణుడు రామనకు దరువాతివాడని తెలియుచున్నది.[1]

అథర్వణు డిట్లు ప్రాచీన వైయాకరణులకు ప్రత్యేక సంకేతము లేర్పరచుట కొక హేతువు కన్పట్టును. తెలుగు భాషకు సంస్కృతి వ్యాకరణ మర్యాదలతో సంస్కృతములో లక్షణమును వ్రాయువారికి రెండు ప్రధాన సమస్య లుత్పన్నమగును. తెలుగు పదములను, సంజ్ఞలను సంస్కృతీకరింపవలెనా? లేక యథాతథముగనే వానిని సంస్కృతములో బ్రయోగింపవచ్చునా? యథాతథముగ నుపయోగించినచో నచ్చట సంస్కృత సంధులను చేయవలెనా? తెలుగు సంధులనొనరింపవలయునా? ప్రాచీన వైయాకరణులు తెలుగు పదములను సంస్కృతీకరించి తమ గ్రంథములలో వాడిరి. తాము క్రొత్తగా గల్పించు సంజ్ఞలను గూడ సంస్కృత మందే కల్పించిరి.

'వాత్మాస్మదో ర్ద్వితస్య స్యాల్లుక్' అను సూత్రమున తాను నేను పదములు సంస్కృతీకరింపబడినవి.[2] పరుషము సరళము

1. ఇతని కాలమను వ్యాసము చూ.
2. కవిశిరో. సంధి. 40 సూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



మున్నగు సంజ్ఞలు సంస్కృతమందే కల్పింపబడినవి గదా ! నామము సంస్కృతీకరించుట కష్టము. 'కేతన' ను సంస్కృతీకరించు టెట్లు ? ఈ స్థితిలో తెలుగు నామములకు సంస్కృత సంకేతముల నేర్పరచి, వాడిన వాడథర్వణుడు.

ఆ యా గ్రంథకర్తల నామములను దమ గ్రంథములలో నుదాహరించుట గౌరవముచే చేయు పనియేకదా! కాని దీనిచే నస్పష్టత కలిగినది. పూర్వకాలములో ప్రాచీన వ్యాకరణములతో బరిచయము కలవారికి యెవరి మత మెచట సూచించబడెనో తెలిసినను రానురాను వ్యాకరణము లధికమగుచున్న కొలది యీ పద్ధతి యర్థముగాకుండ పోయినది.

కావున దరువాతి వ్యాకర్తలు సంశయము కలుగుచోట తెలుగు పదములనే వాడుచు, కొన్నిచోట్ల సంస్కృతీకరణముగూడ సాగించినట్లు కన్పడును. వాసుదేవుడు

సూ. యుష్మ దస్మదో స్సుసీ త్యేకే

వృ- సుసి పరే యుష్మ దస్మదోరాదేర్హాలో వాలుగితి కేచి దాచార్యాః. ఈవు.

(ప్రథమా విభక్తి పరముగానుండగా యుష్మ దస్మచ్ఛబ్దములకు తెలుగు పర్యాయములయిన నానీ శబ్దముల ఆది హల్లునకు వికల్పముగా లోపము వచ్చునని కొందరాచార్యులు చెప్పిరి.) [1] అని నానీ శబ్దములను సంస్కృతీకరించెను. ఇతడే మఱియొకచోట తెనుగు పదములను వాడెను.

సూ. చెన్ను, పొన్ను, మున్ను, కెంపు, క్రొత్తానాం చెం, పొం, ముం, కెం, క్రొం సమాసే (సమాసమున చెన్ను మున్నగు

1. వైకృత చంద్రిక స్యాది ప్రక్రియ, హలంత. 80 సూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వానికి చెం మొదలగు రూపము లగును)[1] తెనుగు పదములకు సంస్కృత సంధులనుగూడ నితడు చేసెను. 'ఏన్వా తేడ్వేనిమిది తొమ్మిది పది షట్సంజ్ఞకానామ్'[2] ఇందు తెనుగు పదములకు యణా దేశము చేయబడెను. చిన్నయసూరిగూడ నీ పద్ధతుల నంగీకరించెను.[3]

పిదప తెలుగు సూత్ర వ్యాకరణములలోగూడ దెనుగు పదములను సంస్కృత సమాగములలో జొప్పించి సంస్కృత సంధులను చేయుచు సూత్రరచన సాగించిరి.[4] మొదట సంస్కృత భాషలో, తరువాత తెలుగు భాషలో సంస్కృత వ్యాకరణ మర్యాదలతో వ్యాకరణ రచన చేయుటకు దెలుగు వైయాకరణులలో వచ్చిన క్రమ పరిణామమిది.

పైచర్చవలన తేలిన సారమిది. అథర్వణుడు ముద్దరాజు రామన మతమును సంస్కృతీకరించి శృంగార భూషణుని మతమని చెప్పెను. శృంగార భూషణ నామ మథర్వణుడు రామనకు బెట్టిన సంకేతము. తెలుగు పదములను సంస్కృతములో వాడు కొనుటకే సంకేత పద్ధతి నవలంబించ బడెను. తరువాతి వైయాకరణు లీపద్ధతిని కొంతవరకు వీడిరి. ఇంతకు నథర్వణుడు చేసిన దితర మత ప్రదర్శనము.

1. వైకృత చంద్రిక సమాస. 17 సూ.
2. అందే, స్వాది, హలంత. 20 సూ.
3. 'ఏకాద్యేవుగ్నుకౌ' కారక 13 పుట.
'ఇర్వీద్దరౌ' సమాసః 13 పుట, సం. సూ. వ్యాకరణమ్ ఆం. సా.ప ముద్రణము.
4. 'అరమురాదులకు స్వార్థంబు నందిక వర్ణకంగు' శ్రీ చిన్నయసూరి బాలవ్యా. తద్ధిత. 9 సూ.
'వునర్ణకం బులియాద్యులకగు' శ్రీ బహుజనపల్లి సీతారామాచార్యులు, ప్రౌఢ. కృదంత. 6 సూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



దీనిచే నథర్వణుడు రామనకు దరువాతి వాడని స్పష్టము. ఈ సందర్భమున నథర్వణుడు మఱి నలుగురి మతములను గూడ బ్రదర్శించెను.[1] కావున నివి సంక్షేప కారికలన వచ్చును.

## పొసగని వ్రాతలు

రామన వ్రాసిన

పరగును గొన్నిటం దిర్యక్పరమైన పదంబు పురుష వాచక పదమై
యురగులు సముద్రుడుం బనంగా నురగములు సముద్రమనం
బరూజదళాక్షా!

అను పద్యమునకు[2]

వినక్షాతః ప్రవృత్తిశ్చ ప్రత్యయస్య క్వచిద్భవేత్

(ఒకచో బ్రత్యయ ప్రవృత్తి వక్త ఇచ్చనుబట్టి కలుగును)[3]
అను కారిక సంస్కృతీకరణమని విమర్శకులారోపించినారు.[4]

పద్యములో తిర్యక్పదము పురుష వాచకమగునని స్పష్టముగా నున్నది. కారికలో నీ పదములే లేవు. వక్త ఇచ్చను బట్టి ప్రత్యయము ప్రవర్తించునని మాత్రమున్నది. "తిర్యక్పదం కుత్రచిచ్చ భవేత్పురుషవాచకమ్" అనియున్నచో పద్యమునకిది యనువాదమగును. అట్లు లేదు. కావున అనువాదమనుట కవకాశము తక్కువ. రామన వ్రాసిన

చెల్లు తిర్యక్పదము లెల్ల శ్రేష్ఠ శబ్ద
సంయుతము లైన పురుష వాచకములట్లు

1. కవిశిరో. సంధి. 24 సూ. వ్యాఖ్యలో.
2. కవిజన. సం. 2-15 ప.
3. కవిశిరో. అజంత. 12 సూ. వ్యాఖ్యలో.
4. సం. ప్ర. వ్యాకరణాలు, 381 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



పన్నగేంద్రుఁడు మృగరాజు పతగ నాథుఁ
డనఁగ నశ్వోత్తముఁడనంగ నబ్జనాభ [1]
అను పద్యమునకు

క్వచిదర్థ విశేషేతు క్లీబే పృ్యభయ రూపతా

(ఒకచో నర్థ విశేషమున నపుంసక పదముల కుభయరూపములు నుండును) అను కారిక సంస్కృతీకరణ మనిరి. [2]

తిర్యక్పదము శ్రేష్ఠ వాచక పదముతో గూడి పురుష వాచక పదమువలె (ఉత్వదుజ్జులతో) నుండునని పద్యము తెల్పగా, నపుంసక శబ్దముల కర్థ విశేషమునందుభయ రూపములు (పుంనపుంసక రూపములు) నుండునని కారిక చెప్పినది. ఇది గూడ పై పద్యమున కను వాదమనుట కుదురదు.

ఇచట మొదటి కారిక చేతనే రామన తరువాతి పద్యములో జూపిన లక్ష్యములను గూడ గ్రహింపవచ్చునని వారికి దోచినది. ఈ స్థితిలో రెండు కారికలుగా నేల వెలయించెనని విమర్శకులకు ప్రశ్న కలిగినది. దానికి వారు చెప్పుకొనిన సమాధానమిది. "అతని పూర్వ లక్షణంతోనే ఈ లక్ష్యాన్ని గూడా గతార్థం చేయవచ్చు. కాని అహోబలపతి యీ క్రొత్తగా కన్పించే లక్షణాన్ని సంస్కృతీకరించ కుండా నిగ్రహించుకోలేక పోయినాడు." ఈ సందర్భములో "ఏ పాటి క్రొత్తదనం తనకు పూర్వమున్న తెలుగు వ్యాకరణాల్లో భాసించినా దాన్ని సంస్కృతీకరించి అథర్వణాంకితం చేయకుండా ఉండలేడు - అతడు" అని యీ విమర్శకు లొక విచిత్ర వాదమును జేసినారు. [3]

1. కవిజన. సం. 3-1 ప.
2. సం. ప్ర. వ్యాకరణాలు. 385 పుట.
3, సం. ప్ర. వ్యాకరణాలు 386 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



బాలసరస్వతీయ చింతామణిలో లేని విశేషములు కొన్ని అప్పకవీయ చింతామణిలో నున్నవి. వానిలో నాతడు కొన్నింటినే గ్రహించెను. [1] చెందుర్తి బాలసరస్వతీయ ప్రతిలో పలుకారికలున్నవి. వానిలో నహోబలపతి కొన్నిటినే గ్రహించెను. [2] బాలసరస్వతి స్వతంత్రముగా నేర్పరచిన 'సౌమ్య' సంజ్ఞ నీతడు గ్రహింపనే లేదు. [3] చింతామణిలోని 50 శ్లోకములకు నప్పకవి 1602 గద్య పద్యములను వ్రాసినాడు. అందులో దశాంశమును గూడ నహోబలపతి గ్రహించి యుండడు. కావున విమర్శకుల యీ విచిత్ర వాదము సత్యదూరము.

ఇచట గారికలలో బునరుక్తి ఉన్నట్లు తోచును. కావుననే విమర్శకులట్టి విచిత్ర వాదమునకు దిగిరి. అహోబలపతికి గూడ నిచట గారికలలో బునరుక్తి గనిపించినది. "వివక్షాత ఇత్యనేనైవ సిద్ధే 'భవేదమహాత' ఇతి 'కేచిచ్చామహాత' ఇతి వచన ద్వయం స్పష్టార్థమ్" (వివక్షాతః అను కారికచేతనే లక్ష్యములు సిద్ధించుచుండగా 'భవేదమహాతః' 'కేచిచ్చామహాతః', అను కారికలు స్పష్టత కొఱకు రచింపబడినవి) అని వ్రాసెను. [4]

కారికా కర్త అహోబలపతియే యైనచో గొన్ని కారికలను వ్రాయడు. స్పష్టత కొఱకు మఱి రెండు కారికలను వ్రాయవలసి వచ్చుచున్నందువలన 'వివక్షాతః' అను కారిక నాతడు వ్రాయరాదు. ఒకవేళ దానిచేతనే రూపముల నన్నిటిని సాధింపదలచినచో తక్కిన

1. 'అతడు చింతామణి నెట్లతిశయిల్ల జేసెను?' 'లిపి సంస్కారము' అను వ్యాసములు చూ.
2. ప. బాలస. క్రియ, 46, 49, 51 మొదలగు పుటలలోనున్న కారికల నహోబలపతి గ్రహింపలేదు.
3. ప. బాలస. సంజ్ఞ. 2 శ్లో. వ్యాఖ్య.
4. కవిశిరో. అచంత. 12 సూ. వ్యాఖ్య.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



రెండు కారికల నయిన వదలవలెను. అనవసరమని తెలిసియు బునరుక్తులు రచించుట కతడు మూర్ఖుడుగాడు. సంస్కృతాంధ్ర పండిత ప్రకాండుల నలరించినదియు గొన్ని శతాబ్దులకాలము నిలిచినదియునగు 'కవిశిరోభూషణము' ను రచించినవాడు. కావున కారికావళి నితడు వ్రాయ లేదని చెప్పక తప్పదు.

అహోబలపతి కారికలను సూత్రములుగా వ్యవహరించుటచే పై సమాధానము చెప్పుకొనవలసి వచ్చెను. సూత్రములలో బునరుక్తు లుండరాదు. నిజమున కథర్వణుడు కారికలను సూత్రములుగా వ్రాయ లేదు. మొదట నొక విషయమును సంగ్రహముగా దెలిపి, తరువాత దానిని వివరించుట వ్యాసభగవానుని నుండి నేటి వ్యాస పద్ధతి వరకు నలవాటులోనున్నది. [1]

'వివక్షాతః ప్రవృత్తిశ్చ ప్రత్యయస్యక్వచిద్భవేత్' అనునది సంగ్రహ కారిక. ఆ వివక్ష యెట్టిది ? ఏ ప్రత్యయ ప్రవృత్తిని గూర్చి యిట్లు చెప్పబడినది? అను ప్రశ్నలకు జవాబులు తరువాతి కారికలు చెప్పును.

క్వచి దర్థ విశేషేతు క్లీబే పృథయరూపతా
విచక్షణ మనో మోద కారిణీ శబ్దకల్పనా [2]

ఇచట నర్థ విశేషమందు నపుంసక శబ్దము పుంలింగ రూపముతో గూడ నుండవచ్చునని తెల్పబడినది. ఇట్టివి క్వాచిత్కములని చెప్పబడి నది. సామాన్యముగా 'క్వచిత్' అనుమాట ఆ విషయమున బూర్వుల ప్రయోగములు తక్కువగా నున్నవని సూచించును. అట్టి నూతన

1. సమాస వ్యాసయోగతః 'అధ్యాయార్థ సంగ్రహశ్లోకాః' శ్రీ మద్భాగవతము 2 సం. మద్రాసు : వావిళ్ళ ప్రతి (1927), 9 పుట.
2. కవిశిరో. అజంత. 12 సూ. వ్యాఖ్యలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ప్రయోగమును గూడ నందముగా గల్పింపవచ్చు ననుటకు 'శబ్దకల్పనము పండిత హృదయానందకరముగా నుండవలె'నని చెప్పబడినది.

నపుంసక లింగ శబ్దములయిన మిత్రమ్, పాత్రమ్ అనునవి క్రమముగా స్నేహితుడు, యోగ్యుడు నను నర్థములందు మిత్రుడు/మిత్రము, పాత్రుడు/పాత్రము అను నుభయ రూపములను బొందును. వీని నుద్దేశించి 'క్వచిదర్థ విశేషేతు' అను కారిక బయలుదేరినది. పుంలింగమయిన మిత్ర శబ్దము సూర్యుని దెలుపును. దానికి మిత్రమను రూపములేదు. రామన

'పరగును గొన్నిట దీర్ఘ్యక్స్వరమైన పదంబు పురుష వాచక పదమై
యురగులు సముద్రుండనగా నురగములు సముద్రమనఁబరో
జదళాక్షా!' అని వ్రాసెనుగదా! దానిని మండ లక్ష్మీనృసింహకవి

"క్వచిదమహన్మహాత్" అమహత్పదం క్వచిన్మహత్పదం స్యాత్......" సముద్రుడు సముద్రము, హిమవంతుడు హిమవంతము, ఘనుడు ఘనము, ఉరగుడు ఉరగము ఇత్యాది"అని అమహత్పదములు మహత్పదములగునని వ్రాసెను.[1] వీరిద్దరి మతములలో దేనినో కాని

కేచి చ్చా మహాత శబ్దా మతే కవిశిఖామణేః
పురుషాఖ్యా భవ న్త్యత్ర ప్రయోగ స్త్రత్రకారణమ్

(కవి శిఖామణి మతమున కొన్ని అమహ ద్వాచక శబ్దములు పురుషవాచకములగుచున్నవి. ఇట్లు చెప్పుటకు ప్రయోగములే కారణము) అని యథర్వణు డనువదించెను. ఇది యితరుని యభిప్రాయముగా ననువదింపబడినది. కావున నతనికి గ్రంథచౌర్యము నంటగట్టు

1. ఆంధ్ర కౌముది అజన్తాః, 113 సూ. 136 సూ. వ్యాఖ్యః



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



టకు వీలులేదు. అమహద్వాచకములకు మహత్ప్రత్యయమును జేర్చు సందర్భము గనుక విషయము నొకచో సమగ్రముగా జేర్చుటకై పై విషయమును గ్రహించి యుండును. ఇది నేడితరుల మతమునుద్ధరించి చూపు పద్ధతి వంటిదే. రామన

చెల్లు తిర్యక్పదములెల్ల శ్రేష్ఠ శబ్ద
సంయుతములైన పురుష వాచకములట్లు"

అని చెప్పెనుగదా ! దానికి

శ్రేష్ఠతాయా మమహతః క్వచిడ్డుజపి సమ్మతః
(శ్రేష్ఠతయందమహత్తునకొకచో డుజ్జుగూడ సమ్మతమే)

అను కారిక గూడ సంస్కృతీకరణమని విమర్శకులారోపించిరి.[1]

'క్వచిదర్థ విశేషేతు' అను కారిక పై పద్యమున కనువాదమని చెప్పిరిగదా! ఒక పద్యమున కొక కారిక అనువాదమనవచ్చును. విభిన్నార్థములు గల రెండు కారికలొక పద్యమున కనువాదములెట్లగును? 'క్వచిదర్థ విశేషేతు'అను కారిక పై పద్యమున కనువాదము కాజాలదని లోగడ చెప్పబడినది.

ఇచట పద్యములో శ్రేష్ఠవాచక శబ్ద సంయుతములయిన తిర్యక్పదములు పురుష వాచక పదము వలె (ఉత్వ డుజ్జులతో) నుండునని కలదు. దానికి పన్నగేంద్రుడు, పతగనాథుడు, అశ్వోత్తముడు అనునవుదాహరణములు. ఇచట ఇంద్రాది శ్రేష్ఠవాచక శబ్దములు చేరుటచే పన్నగేన్ద్రుడు మొదలగు వాని కుత్వడుజ్జులు చేరినవి. ఇది తిర్యక్పదములకన్నింటికి జెందినవిధి. తిర్యక్పదములకు జివర శ్రేష్ఠవాచక పదములు లేకున్నను శ్రేష్ఠార్థమున 'డుజ్' రావచ్చును. గరుడుడు అనునది కారికకు సరియగునుదాహృతి. దీనిని రామన లక్షణమునకు బూరకమనవలెనుగాని యనువాదమను టెట్లు?

1. సం. ప్ర. వ్యాకరణాలు 336 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఈ సందర్భమున నథర్వణుడు మఱికొన్ని విశేషములను దెల్పి నాడు. విమర్శకులు వానిని రామన చెప్పిన 'పరగును కొన్నిటి' 'చెల్లు తిర్యక్పదములెల్ల' అను రెండు లక్షణముల భావమే వివిధ భంగి ములలో నావిష్కరింపబడి నట్లూహించినారు.[1] కాని యది యట్టిది కాదు.

చంద్రశార్దూల నాగాద్యాః పరేశ్లేషార్థగోచరాః
ముడుజన్తో మహాత్మార్థేఽమహాత్మార్థేరుచిర్యది

(చంద్ర శార్దూల నాగ మొదలగు పదములు పరముగా (ఉత్తర పదముగా) శ్లేషార్థమున నుండునవి.[2] రుచియున్నచో నివి మహా త్మార్థమున, నమహాత్మార్థమున క్రమముగా ముడుజ్ వర్ణాన్తము లగును) అని యథర్వణుడు చెప్పెను.[3]

రామన తిర్యక్పదములు 'ఇంద్ర, నాథ, ఉత్తమయను మూడు శ్లేష శబ్దములతో గూడినచో నవి పురుషవాచకము వలె నుండు ననెను. చంద్ర, శార్దూల, నాగ మొదలగు శబ్దములు గూడ నుత్తర పదములయి చేరవచ్చునని యథర్వణుడు తెలిపెను. మఱియు మహా త్మార్థమున మువర్ణకము, నమహాత్మార్థమున డుజ్ వర్ణకమును రావచ్చునని చెప్పెను. శప్త చంద్రుడు దక్షుడు ఇత్యాద్యుదాహరణ ములలో చంద్రాది శబ్దములు స్వార్థ ప్రాధాన్యమును గోల్పోవును. కావున నిట్టిచోట విశేష్యమును బట్టి ముడుజ్ వర్ణకములు ప్రవర్తింప వలెనుగాని రుచినిబట్టి కాదు. అథర్వణుడు స్వార్థపదముద్వారా

1. అందే.
2. ఇచట ఉపమేయ వాచకము కంటె బరముగా నని యహోబలపతి చెప్పెనుగాని కారికలో నా పదము లేనందున నాయర్థము చేయ్య బడలేదు.
3. కవిశిరో. అజంత, 12 సూ. వ్యాఖ్య.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



సూచించిన విశేషమిది. కావున నీకారికలు కేవలానువాదములు గావనియు విశేషాంశములను దెల్పునవనియు జెప్పక తప్పదు.

## ఏది మూల మేది యనువాదము ?

కవిశిరో భూషణమున లిపికి సంబంధించిన కొన్ని శ్లోకము లున్నవి. అప్పకవీయమున లిపికి సంబంధించిన పద్యములు కొన్ని ఉన్నవి. ఈ రెండింటియందును భావము సమానముగా నున్నది. వీనిలో ముందేవి బయలుదేరెనో తెలిసికొనుట కేదిమూలమో యేది యనువాదమో గుర్తింపవలెను. అప్పకవి చెప్పిన పద్యమిది.

సీ. శంఖ శార్ఙ్గద్విపాశన దశాంకుశ పన్నగాకృతులను మీద నడ్డరేఖ
వలపలనొక్కటి నిలుపంగ బరుషంబులై దునువరుసఁజెన్నారుచుండుఁ
గ్రిందఁగంబము పోల్కి గీటొక్కటిడిన నాద్యములు రెండవ లిపులై పొసంగుఁ
బైనున్న గీటు లిబ్బడి సేయఁ బ్రథమాక్షరంబులు సరళ వర్ణంబులగును

తే. గంబ మొక్కటి రేఖా యుగంబు క్రింద
వ్రాసినఁ దృతీయమును జతుర్థంబు నగును
నిలువు గీటలు రెండునుంగలసి తమ్ముఁ
గదియఁ దొల్లింటివను నాసికంబు లగును.[1]

కారికలివి "పఞ్చవర్గాదయో వర్ణా శఙ్ఖ శార్ఙ్గాది సన్నిభాః
తిర్యగ్రేఖాయుజ శ్చోర్ధ్వం దణ్డ రేఖాన్వితా అధః
త ఏవ చ ద్వితీయా స్స్యు రూర్ధ్వ రేఖా ద్వికాన్వితాః
ప్రథమాస్తు తృతీయా స్స్యు స్తృతీయా స్తే చతుర్థకాః
మిళద్దణ్డ ద్వయోపేతాః ప్రథమా లిపయస్స్మృతాః' [2]

1. అప్పక. 2-34 తరువాత.
2. కవిశిరో. సంజ్ఞ. 43 సూ. వ్యాఖ్యలో, 221 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఈ కారికలలో "తిర్యగ్రేఖాయుజ శ్చోర్ధ్వం" అనునది పై కన్వయింపవలెనా, తరువాతి కన్వయింపవలెనా ? అని సంశయము. శ్లోకరచనమును జూచినచో పై దళముతో పాటు 'దణ్డ రేఖాన్వితా అధః' అను దళముకూడ 'త్తే' అనుదానికి విశేషణములని తోచును. కాని అహోబలపతి" తిర్యగ్రేఖాయుజః" అనునది పూర్వపాదముతో నన్వయించునని వ్యాఖ్యానించెను. [1] ఆ వ్యాఖ్యను జూడనిచో నీభావము కలుగదు. అప్పకవి పద్యమున సందిగ్ధత లేదు. కారికలు వివరణమును గోరుచున్నవి. అప్పకవి శంఖ శార్ఙ్గాద్యాకృతులకు మీద కుడివైపు అడ్డగీతగీయగా పరుషము లగుననియు, వానికి క్రింద స్తంభమువంటి నిలువుగీతను బెట్టగా నవియే వర్గ ద్వితీయాక్షరములగుననియు జెప్పెను.

సామాన్యముగా స్వతంత్ర రచన సూటిగా నుండును. అనువాదమున మూలకారుని భావము సూటిగా వచ్చుట పరిశ్రమసాధ్యము గాన నస్పష్టత చోటుచేసికొన్నను వింతలేదు. ఈ లక్షణమునుబట్టి పరిశీలించినచో నప్పకవి పద్యములే మూలమగును.

అప్పకవి పద్యములకు మూలమైన చింతామణిలో

దరశార్ఙ్గ పిప్పల దళాంకుశ పన్నగ సన్నిభాః క్రమాత్పరుషాః
స్తమ్భ విలేఖ్యాధికై స్తమేవ వర్గ ద్వితీయ వర్ణాద్యాః [2]

(పరుషములు క్రమముగా శంఖము, శార్ఙ్గము, రావియాకు, అంకుశము, పన్నగము ననువానితో సమానములు. వీనికి స్తంభాకార రేఖను వ్రాయగా నివి వర్గద్వితీయ వర్ణాదులగును) అని కలదు.

1. 'తిరశ్చ(గ్రేఖాయుజశ్చోర్ధ్వ మిత్యస్య పూర్వేణాన్వయః' కవిశిరో. అందే.
2. అప్పక. 2-5 శ్లో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



(అ) ఇందువర్గ తృతీయ చతుర్థ పంచమ వర్ణములను గురించి స్పష్టముగా చెప్పబడలేదు. వ్యాఖ్యాతకు మూలములోని ఆద్య శబ్దమును వివరింపవలసిన బాధ్యత ఉన్నది గదా! కావున నప్పకవి వివరించుచు మూలమేర్పరచని వానికి లిపుల నేర్పరచుటలో ఔచిత్యమున్నది.

(ఆ) బాలేందు పరిధీత్యాది స్వర లిపిని దెలుపు శ్లోకమును వివరించునప్పుడు గూడ నప్పకవి యిట్లే స్వతంత్రించి వివరణమును జేసెను.[1] అప్పకవి పద్ధతి యిట్లుండుట వలన నతని పద్యములే లిపి కారికలకు మూలము లనిపించుచున్నవి. స్వర లిపిని గూర్చి వికృతి వివేక కారికలు లేనేలేవు. అథర్వణుడు తాను చెప్పదలచిన విశేష మున్నచో వ్రాయునుగాని చింతామణిని వ్యాఖ్యానించు భారమును నెత్తి కెత్తుకొనలేదు.

(ఇ) చింతామణిలో దర శార్ఙ్గాదులుండగా నప్పకవి శంఖ శార్ఙ్గాదుల నెత్తికొనినాడు. కారికలోగూడ శంఖ శార్ఙ్గాదులు పేర్కొనబడినవి. ఇది గమనింపదగిన విషయము. దీనిచే కారికాకర్త అప్పకవీయమునో, అప్పకవి కారికావళినో చూచెననవలెను.

(ఈ) చింతామణి పరుషములకు శంఖ శార్ఙ్గాదులవంటి ఆకృతులను జెప్పెనేకాని వానిపై అడ్డుగీతను జెప్పలేదు. నేటి తలకట్టు ప్రాచీన శాసన భాషలో అడ్డుగీతకు సన్నిహితమయిన ఆకృతితో గన్పట్టును. అందుచే నప్పకవి దీనిని గ్రహించెనేమో ?

అథర్వణునకు సవరణము మొదలగు వానిని జేయుట అలవాటు. శ్లోక రచనమును బట్టి చూచినచో 'తిర్యగ్రేఖాయుజశ్చోర్ధ్వం' అను

1. ఇచట చింతామణిలో అ, ఇ, మొదలగువాని లిపి చెప్పబడగా నప్పకవి అకారమునకే గుడి, కొమ్ము మొదలగు వాని నిచ్చుటచే తక్కిన అచ్చులేర్పడెనని స్వతంత్రించి వ్రాసెను. ( అప్పక. 2-21ప

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



దళము వర్గ ద్వితీయముల లోనికే అన్వయించు నట్లనిపించుచున్న దను కొంటిమి. అట్లయినచో నథర్వణుడప్ప కవి చేసిన సంస్కరణములలో చింతామణికి విరుద్ధమయిన పరుషాక్షర సంస్కరణమును వీడి ఆ సంస్కరణమును వర్గ ద్వితీయములకు జేర్చి, తక్కినవానిని స్వీకరించెనన వచ్చును. శేష గ్రంథమయిన కారికావళి కిట్టి పని ఉచితమే. దీనిచే ప్రాచీన సంప్రదాయమును వ్యర్థముగా మార్చు పద్ధతిని వదలి, ప్రయోజనకరమయిన నవీన పూరణమునీతడు గ్రహించినట్లయినది.

(ఉ) అప్పకవీయమును బట్టి యప్పకవి స్వభావమును బరిశీలించినచో నితని కితరుల ప్రామాణిక శ్లోకములు దొరకినచో వాని నుదాహరించి, తన గ్రంథ ప్రామాణ్యమును బెంచుకొనుననని తెలియును. [1] కావున నీకారికల నతడు చూచినచో దన గ్రంథమున నుదాహరించెడివాడే.

పై హేతువులచే నీలిపి కారికలప్పకవి పద్యముల కనువాదము లని చెప్పవచ్చును. చింతామణి సంస్కృతమున నున్నది. తన కారికావళియు నంతే. చింతామణిలో (వర్గ ద్వితీయ వర్ణా ద్యాః) వర్గ ద్వితీయాదులకు స్తంభ లేఖాధిక్యము చెప్పబడినదిగాని వివరణము లేదు. అప్పకవి వివరణము చేసెనుగదా! దానిని సంస్కృతీకరించినచో లిపి లేఖనము సంస్కృతమందే సమగ్రమగునని యథర్వణుడు భావించుటచే గూడ నీలిపి కారికలను రచించియుండవచ్చును.

ఇచట లిపి కారికలలో 'స్మృతాః' అను పదమున్నది. ఇది స్మృధాతువునకు భూతార్థకమయిన 'క్త' ప్రత్యయము జేరుటచే

1. అప్పక. 4-15 పద్యము తరువాత, ఉక్తాది ఛందములు,
2-392 ప. తరువాత మాతృకా నిర్ణయము.
2-388 ప. తరువాత మాతృకార్చన విధానము.
2-304 ప. తరువాత, 2-286 ప. తరువాత మొదలగునవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



నేర్పడిన రూపము. 'స్మరింపబడినవి' అని దీని అర్థము. అనగా చింతామణి యేర్పరచిన లిపికి సంస్కరణము కారికా రచన కాలమునకు ముందే జరిగిపోయెనన్నమాట. ఈ పదము అప్పకవి పద్యము ప్రాచీనము, కారిక అర్వాచీనమని సూచించును. ఇది యితరుల మతమని గూడ నీ పదమే సూచించును.

## ఇవి యనువాదము లేనా?

అప్పకవీయ లక్షణములను బెక్కింటి నహోబలపతి సంస్కృతీకరించి కారికలుగా జేసెనని డాక్టర్ ఆకురాతి పున్నారావుగారు చెప్పినారు. [1] ఈ విషయమును ప్రమాణీకరించుటకు వారిచ్చిన 22 ఉదాహరణములలో బెక్కు కేవల సంస్కృతీకరణములు గావనియు, బూరకాదికమును చేయు లక్షణములనియు సవిమర్శముగా నిరూపింపబడినది. రెండు మూడు లక్షణములు మాత్ర మనువాదములుగా గన్పట్టుచున్నవి. వానిని బరిశీలింతము. అప్పకవి "హల్లులను బంచవర్గంబులందు మొదటి వర్ణములకును మూడవ వర్ణములకుఁ దక్క నితరాక్షరములకు దాపలి కడ నాంధ్ర పద మధ్యమునఁ బుట్టదయ్యె, బ్రొట్టు" అను పద్యమున పరుష సరళములకు ముందు దప్ప దెనుగున బిందువు పుట్టదని చెప్పెను. [2]

తృతీయే ప్రథమే వర్ణే పర ఏవహి దృశ్యతే
బిందు ర్వైకృత మధ్యేఽత్ర నాన్య వర్ణే పరే తుసః [3]

1. సం. ప్ర. వ్యాకరణాలు. 420 పు.
2. అప్పక. 2-31 ప.
3. ఒకరు కారికలో 'వర్గాక్షరము లందు' అను దళము లేకుండ 'తృతీయే ప్రథమే' (మూడవ వర్ణము మొదటి వర్ణము పరముగా నున్నపుడు) అనుట అసందర్భ ప్రలాపము వంటిదని భావించిరి. (సం. ప్ర. వ్యాకరణాలు. 421 పుట.) అచ్చులందయిననుఅంతస్థము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అని కారిక పై పద్య భావమునే చెప్పుచున్నది. స్థూలముగా జూచిన నిందు బూరణాదికము కానరాదు. అప్పకవి యీ పద్యమునకు ముందు సిద్ధ సాధ్య బిందువులను సోదాహరణముగా ముచ్చటించెను.[1] ఇందు తెనుగు పదమధ్యంబున పరుష సరళములకు ముందు తప్ప బిందువు పుట్టదనుచున్నాడు.

---

152 పుట అధస్సూచిక తరువాయి

లందయినను తృతీయ ప్రథమ వర్ణములు పరముగా నున్నపుడు బిందువు కనబడునను నపార్థము కారికకు వచ్చుచున్నదని వారి యుద్దేశ్యము.

తైత్తిరీయ ప్రాతిశాఖ్య వర్గాక్షరములకు క్రమముగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థోత్తమములను సంజ్ఞలను విధించినది. ప్రథమ ద్వితీయ తృతీయ చతుర్థోత్తమాః (1-11) వర్గేషు చానుపూర్వ్యేణ తేతే వర్ణాః ప్రథమ ద్వితీయాది సంజ్ఞా భవన్తి' అని యీసూత్రమునకు గార్గ్య గోపాలయజ్వ వ్యాఖ్య, తైత్తిరీయ ప్రాతిశాఖ్యమ్. మైసూర్: గోమఠం శ్రీనివాస జోస్యర్, (1931), 18 పు.

ఇచట సంఖ్యాక్రమము ననుసరించి ప్రథమాది సంజ్ఞలు సిద్ధించుచున్నను మరల విధించుట చేత అచ్చులకు, అంతస్థములకు, ఊష్మములకు నీ సంజ్ఞలుండవని సోమ యార్యుడు తెలిపెను. (అందే. త్రిభాష్యరత్న వ్యాఖ్య 19 పు.) ఇతడు తెలుగువాడని పేరు సూచించుచున్నది. ఈ వ్యాఖ్య ఆంధ్రదేశమున ప్రచారమున నున్నదే. ఆ సంప్రదాయము ననుసరించి కారికా కర్త యిట్లు వ్రాసి యుండును. ఇందసందర్భ ప్రలాప మేమియు లేదు.

1. అప్పక. 2-22 నుండి 30 ప. వఱకు.



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



శబ్దమున సహజముగా నుండునది సిద్ధానుస్వారము. పై పద్యమున 'పుట్టు' ధాతు ప్రయోగముచే నీవిధి సాధ్యానుస్వారమునకు సంబంధించిన దను భ్రమ కలుగును. దానిని నివారించుటకు పై కారిక నథర్వణుడు వ్రాసి యుండును. ఇతడు 'దృశ్యతే' (కనబడుచున్నది) అను క్రియాపదమును వాడెను. ఇది సిద్ధ సాధ్యములకు రెంటికిని వర్తించును.

ప్రాకృతమునందు దద్భవ పదమునందు
దన్త్యములె కాని తాలు జాతములు లేవు.
అని అప్పకవి చెప్పెను. [1]
ప్రాకృతే తద్భవే చాపి చజౌ దంత భవౌ స్మృతౌ

అని కారిక. దీనిలోఁగూడ విశేషము కనబడుటలేదు. 'స్మృతౌ' (స్మరింపబడినవి) అనుమాటచే నిది యితరుల మతముగా దెలియుచున్నది. అప్పకవి తన మతము గనే పద్యమును జెప్పెనుగాని యితరుల అభిప్రాయముగా జెప్పలేదు. కావున నీ కారిక పై పద్యమున కనువాదమని చెప్పవచ్చును. అప్పకవి పద్యములోని 'ప్రాకృత' 'తద్భవ' దంత్య (దంతభవ) పదములు కారికలో జోటు చేసికొనుట గమనింపదగినది.

కాని యిది అప్పకవి స్వతంత్రముగా జెప్పిన లక్షణముగాదు. అంతకు ముం దధోక్షజాచార్యుడు చెప్పినది.

'చజౌ తజ్జే ప్రాకృతేచ దంత్యావేవ నసంశయః'

అని అధోక్షజుని వచనము [2] అందలి వినయ గౌరవముచే నప్పకవి స్వీకరించెను. [3] ఆ హేతువుచేతనే అథర్వణుడు గ్రహించి

1. కవిశిరో. సంజ్ఞ. 11 సూ. వ్యాఖ్యలో, (1965), 156 పు.
2. కవిశిరో. సంజ్ఞ. 11వ సూ. వ్యాఖ్యలో, (1965), 156 పు.
3. అధోక్షజుడప్పకవికి బూర్వుడే. అతని ఫక్కిక నప్పకవి పేరొకొనెను. (అప్పక. 1-౯వ.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



యుండును. అది తన పూర్వుల లక్షణమని సూచించుచు 'స్మృతా' అని వాడినాడు. కావున నిది యితర మత ప్రదర్శన వచనమేగాని చౌర్యముగాదు.

అప్పకవి వెనుకటి శబ్దమునకుఁ, దుదిఁదనరెడు వర్ణమును బై పదమునకు మొదలంగను పట్టు నక్షరంబును సనక స్తుత! కూర్చి పలుక సంధి యనఁ జనుస్ [1] అని సంధిని నిర్వచించెను.

'ఆద్యన్త వర్ణయో రైక్యం సంధి రిత్యుచ్యతే బుధైః'

(పర పదాది వర్ణము పూర్వ పదాంత్య వర్ణము నైక్యమును బొందుట సంధియని బుధులు చెప్పిరి.) అని కారిక. ఇచట నప్పకవి పద్యభావమే కారికలో నున్నది. అప్పకవి నిర్వచనము తన యభిప్రాయము నే చెప్పుచున్నది. కారిక 'బుధై రుచ్యతే' (పండితులచే జెప్పబడుచున్నది) అని యితరుల అభిప్రాయము ననువదించుచున్నట్లు తెలుపుచున్నది. కావున నప్పకవి పద్యము కారికకు మూలముగా వచ్చెను. కారికలో 'బుధైః' అను బహువచనము మరికొందరు పండితులిట్లే నిర్వచనమును జెప్పినట్లు సూచించును.

మొదలి పదము తుది వర్ణము
వదలక పై పదము మొదలి వర్ణముతోడన్
గదియగ సంధులు నాఁదగు
విదితపుఁ దత్సంధు లెల్ల వివరింతుఁదగన్. [2]

అని కేతన సంధిని నిర్వచించెను.

"ఆది శబ్దాంత వర్ణంబు నంత్య శబ్ద
పూర్వ వర్ణంబుతోఁగూడఁ బొత్తు చేత
సంధి యగు"......................... [3]

1. అప్పక. 5-33 ప.
2. ఆం. భా. భూ. 44 ప.
3. కావ్యా. చూ. 9-45 ప,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అని విన్నకోట పెద్దన నిర్వచించెను. వీరందరుపై నిర్వచనమును దమ మతముగా జెప్పినవారే. కారిక యితరుల మతమును జెప్పినది. కారికలో 'బుధైః' అను బహువచనముచేత బై ముగ్గురే తలంపబడి యుందురు. కావున నిది పై ముగ్గురి మతము ననువదించెననవలెను. ఇది గూఢ నితర ప్రదర్శకమగు కారికయే యనుట స్పష్టము.

అప్పకవి

ఆ. 'అరయ శకం ధ్వాదిషు టేః
పర రూపం వాచ్య' మనుచుఁ బ్రక్రియ లోఁ నన్
వరరుచి వాక్యము కలిమినిఁ
బరరూపమె వికృతిఁగానబడు స్వరసంధిన్ [1]

అని తెలుగులో పరరూప సంధిని చెప్పెను.

పూర్వస్య పరరూప త్వ మత్రై (వ నియతం భవేత్

(పూర్వ వర్ణమునకు బరరూపత్వము తెనుగున నియతమగును) అని కారిక చెప్పుచున్నది. ఇచట పద్యమందలి ద్వితీయార్థమునకు గారికకు బోలిక బాగుగా గలదు.

'ఆద్య న్త వర్ణయో ర్రైక్య'మను కారికలోని పూర్వార్థ మిత రుల మతము ననువదించినదని పైన స్పష్టపడుటచే నీ పాదము గూడ ననువాదము కావచ్చును. పై రెండర్థములును గలిపినచో నేర్పడున దొక అనుష్టుప్పు గదా !

ఇచట మరింత లోతుగా బరిశీలింపవలసిన యంశమున్నది. అప్పకవి సంధిని విస్తరముగా వర్ణింపదలచినవాడై 7 పద్యములను వ్రాసెను. [2] అందు సంధి లక్షణములు మూడు కలవు. [3]

1. అప్పక. 5-38 ప.
2. అప్పక. 33 నుండి 39 వరకు.
3. అందే 33, 37, 38 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వెనుకటి శబ్దమునకుఁ దుదిఁ
దనరెడు వర్ణమును బై పదమునకు మొదలం
గను పట్టు నక్షరంబును
సనకస్తుత! కూర్చి పలుక సంధియనఁజనున్.

ఈ లక్షణము కేతన పెద్దన చెప్పిన లక్షణమే యనిగమనించితిమి కదా!

ఎచట సంధి గలుగు నచట బూర్వ పదాంత
హల్లుతోడఁ గూడినట్టి స్వరము
లోపముగ నొనర్చి యా హల్లుతో మీఁది
యక్షరంబు గూర్ప నయ్యె సంధి.

పై దానికి దీనికి భేదమున్నట్లు తోచును. పైన రెండు వర్ణములను కూర్చి (కలిపి) పలుకవలెనని యున్నది. ఇందు పూర్వవర్ణాంత్య స్వరమునకు లోపము చెప్పబడినది. కాని యిందు వైరుధ్యము లేదు. పైన 'కూర్చి పలుక' వలెనని చెప్పిన దానికిది వివరణమన్న మాట. ఎట్లు కూర్చవలెనో ఇందు స్పష్టము చేయబడినది.

అరయ శకంధ్వాదిషు టేః
పరరూపం వాచ్యమను బ్రకీయులోనన్
వరరుచి వాక్యము కలిపిని
బరరూపమె వికృతి గానఁబడు స్వరసంధిన్.

పై వానికి దీనికి వైరుధ్యమున్నదనిపించును. అచట పూర్వ వర్ణమందలి స్వరలోపము వచ్చిన తరువాత నాహల్లు తరువాతి స్వరముతో కూడునని యుండగా నిచట పూర్వ పర స్వరములకు బరరూపము వచ్చుటయే సంధియనుచున్నాడు. వరరుచి వార్తిక వాక్యముచే నిది వికృతిలో గనబడుచున్నదనుచున్నాడు. ఇది కొంత విషయమును గజిబిజి చేయును. వరరుచి శకంధ్వాదులకు బర రూపమును జెప్పినాడు. అది సంస్కృత విషయము. దానికి, తెలుగు సంధికి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



సంబంధమేమి ? ఇంతకు దెనుగున గలుగునది స్వరలోపమా ? పర రూపమా ? ఆద్యంత వర్ణైక్యమా ?

అప్పకవి భావమిది. మొదట ప్రాచీనాంధ్ర లాక్షణికులు చెప్పిన దానిని చెప్పినాడు. దానిని వాస్తవమున కనుగుణముగా వివరించి నాడు. ప్రాచీనులు చెప్పినది సంస్కృత వ్యాకరణ పద్ధతి కనుగుణ ముగ నున్నది. తన వివరణచే నది సంస్కృత వ్యాకరణ సంప్ర దాయమునకు దూరమయినదని భావింతురేమో యని శంకించి, వరరుచి వార్తికమున నిట్టి పద్ధతి కలదనుటకు దాని నుదాహ రించినాడు.

అది గమనించిన అథర్వణుడు పైవాని సారాంశము నొక కారికగా వ్రాసినాడు.

ఆద్యన్త వర్ణయో రైక్యం సంధిరిత్యుచ్యతే బుధైః
పూర్వస్య పరరూపత్వ మత్రైవ నియతం భవేత్,

కావున దీనికి

'ఆద్యన్త వర్ణముల ఐక్యము సంధి యని పండితులందురు. ఈ ఐక్యమును బొందు విషయమునందే పూర్వ స్వరమునకు పర రూపము గలుగుట నియతము" అని భావము చెప్పనగును.[1] పూర్వ స్వరము నకు బరరూపము వచ్చురీతిలో నాద్యంత వర్ణైక్యము గలుగునన్న

1. ఈ శ్లోకమున పూర్వార్థము సంస్కృత సంధిని, ఉత్తరార్థము తెలుగు సంధిని చెప్పుచున్నదని స్థూలముగా జూచిన తోచును. తెనుగు సంధికంటె భిన్నముగా నున్నపుడు దాని నిచట నుదాహ రించుట అసంగతమగును. పై పాదము బుధుల మతమును జెప్పినది. అట్టి లక్షణమును వాచనికముగా నాంగ్ల లాక్షణికులు ముగ్గురు జెప్పిరని ముందు గమనించితిమి వారిచే యిట గ్రహించుట యుక్తము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



మాట. కావున నిచట నథర్వణుడు సంగ్రహీకరణము చేసినాడని చెప్పవలెను.

అప్పకవి
నువు నువ్వు నూవు నూఁబు,
వ్వెఁడే వాఁడెవ్వఁ డేవఁడీతఁడనంగాఁ
బువు పువ్వు పూవు పూమొ,
గ్గవురా వికసించెననఁగ నగు వలయు నెడన్
అని చెప్పెను. [1]

అది 'అద్విత్వంచ భవే ద్విత్వం దీర్ఘో హ్రస్వ శ్చ కేషుచిత్'
(కొన్నిటి యందు ద్విత్వ మద్విత్వ మగును. దీర్ఘము హ్రస్వ మగును). అని కారికగా నయ్యెనని విమర్శకుల వాదము. [2]

పై పద్యమున నువ్వు, పువ్వు, ఎవ్వడు అను 3 పదములలో ద్విత్వము, దీర్ఘము వికల్పముగా నుండుట చెప్పబడినది. కాని పై కారిక కహోబలపతి "ఒకఁడు, చోటు, పై మెద, సయ్యాటము, గయ్యాళి, ఒయ్యారి, నువ్వదవ్వు, నిలుగుచు అని 9 ఉదాహరణముల నిచ్చినాడు. వీని కప్పకవి యిచ్చిన 4ని చేర్చినాడు. కాగా 13 లక్ష్యము లిచ్చినట్లైనది. చిన్నయసూరి ద్విత్వా ద్విత్వ రూపములు గల 107 లక్ష్యములనొక చోట, 22 లక్ష్యముల నొకచోట నిచ్చెను. [3] దీర్ఘము నకు హ్రస్వము వచ్చు లక్ష్యములు వేఱు వేఱు చోట్ల 39 నిచ్చెను.[4] దీనిచే పై కారికలో నున్న లక్షణములు 3, 4 పదములకు జెందినవి గావనియు మిక్కిలి వ్యాప్తి గల్గిన వనియు స్పష్ట పడును. ఈ స్థితిలో పై కారిక అప్పకవి చెప్పిన లక్ష్యములను జూచి బయలు దేరినదో లేక యితర లక్ష్యములను జూచి బయలు దేరినదో నిర్ణయముగా జెప్పుట

1. అప్పక. 2-253 ప.
2. సం. ప్ర. వ్యాకరణాలు 430 పు.
3. బాలవ్యా. ప్రకీర్ణక 8, 6, సూత్రాల లక్ష్యములు.
4. ఆంధ్రే. 2, 11, 12 సూత్రాల లక్ష్యములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కాధారములేదు. ఒకవేళ దానినిచూచి బయలుదేరినను పద్యము కంటె కారిక పరిధి విస్తృతము.

పూర్వ కవుల లక్షణములను సంస్కృతీకరించి కారికావళిని గూర్చిన వాడహోబలపతి యేయని యూహించిన డాక్టర్ ఆకురాతి పున్నారావుగారు చూపిన 22 అప్పకవి లక్షణములను వివేచనతో బరిశీలింపగా పెక్కుకారికలు పూరణాదికమును జేసినట్లు వెల్లడియైనది. రెండు మూడు కారిక లితరుల మతముననువదించినవి లేకపోలేదు. అది లక్షణ కర్తపై గౌరవముచేగాని ఆ లక్షణౌత్కృష్ట్యమును గ్రహించుటచేగాని చేసిన పని ఇట్టి చోట్ల విశేషమును సూచించుటగూడ కలదు.

## కేవలానువాదములనరాదు

"కారికలు అథర్వణోపజ్ఞాలు కావని ...... అహోబలపతికి పూర్వమున్న లాక్షణికుల లక్షణాల, భాషాంతరీ కరణాలే" అను విమర్శకుల అభిప్రాయము నింతవరకు పరిశీలించితిమి. [1]

వారాంధ్ర భాషా భూషణము మొదలు వాసుదేవ వృత్తి వరకు కొన్ని లక్షణ గ్రంథాలలోని పద్యాదులను 79 శ్లోకములకు మూల పాఠములుగా నుదహరించిరి.

వాసుదేవు డథర్వణునకు దరువాతి వాడే కావున నాతని గ్రంథము కారికలకు మూలము కానేరదు. తక్కిన వానిలోగూడ కొన్ని మూలములు కావు. [2] వీరు మొత్తము 79 శ్లోకముల ననువాదములుగా జూపిరి. వికృతి వివేకములో 242 శ్లోకములుకలవని తెలియును. [3] 242 - 79 = 163

1. సం. ప్ర. వ్యాకరణాలు. 390 పు.
2. 'ఇవన్నియు ననువాదములేనా ?' అను వ్యాసము.
3. అథర్వణ. వావిళ్ళ ప్రతి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఒక గ్రంథమున 1/3 శ్లోకాలనువాదముగా గన్పడినంత మాత్రమున గ్రంథము నంతయు ననువాదమనుట సముచితమా? ఈ యనువాదములందుగూడ ఇతరులు చెప్పిన దానిని సవరించి విశేషములను దెల్పుట, పెక్కురు చెప్పిన దాని నొకచో సంగ్రహించుట, మొదలగు పద్ధతులు గలవనుట స్పష్టము.

విమర్శకు లేయే గ్రంథమెన్నెన్ని కారికలకు మూలమనిరో క్రింద తెల్పబడెను.

| గ్రంథము | శ్లోకార్థాలు |
|---|---|
| ఆంధ్ర భాషా భూషణము | 24 |
| కావ్యాలంకార చూడామణి | 24 |
| కవి చింతామణి | 1 |
| లక్షణసార సంగ్రహము | 9 |
| బాల సరస్వతీయము | 15 |
| కవిజన సంజీవని | 30 |
| అప్పకవీయము | 37 |
| వాసుదేవ వృత్తి | 18 |
| మొత్తము శ్లోకార్థములు | 158 |

అనగా నివి 79 శ్లోకములన్నమాట. ఇందు పాదములు గూడ గలవు[1] ఒకదాని కనువాదముగా జూపబడినదే మఱియొక దానికనువాదముగా జూపుట కలదు.[2]

1. 'వికారాచ్చాపి కేచన' సం. ప్ర. వ్యాకరణాలు. 435 పుట.
2. కావ్యాలంకార చూడామణిలో కారికలకు మూల పాఠములుగా జూపబడిన లక్షణములతో తుల్యమైన 11 లక్షణములాంధ్ర భాషా భూషణములో గూడ గలవని యీ విమర్శకులే చెప్పిరి. సం ప్ర. వ్యాకరణాలు. 391 పుట.

(21)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



'బహుత్వం క్వచిదేకత్వం బహుత్వ ప్రత్యయః క్వచిత్'

అను శ్లోక పాదమునకు 'కేలేక వచన మరయగ చాలును దెమ్మెరలు సహజ బహువచనంబుల్" అను పెద్దన పద్య భాగమును మూలముగా నొకచో జూపిరి.[1] పై శ్లోక పాదమునకే 'ఏకవచనంబె కేలున కిరులకెల్ల బహువచనమే తగు' అను ముద్దరాజు రామన్న పద్య భాగము మూలమని మఱియొక చోట జూపిరి.[2] అహోబలపండితీయములో లేనిదియు బరిషత్తువారి బాల సరస్వతీయములో నున్నది యగు కారికను కేతన పద్యమునకు అనువాదమని వీరు చెప్పినారు.[3] అహోబలపండితీయములో లేని యీ కారికను అహోబలపతి సంస్కృతీకరించినవని తాము ప్రతి పాదించు వానిలో జేర్చుటలో వీరి ఉద్దేశ్యమస్పష్టముగా నున్నది. కావున నథర్వణ కారికావళి కేవలానువాద గ్రంథమను వాదము సత్యదూరము. పూర్వలక్షణములకు మెఱుగులు దిద్దుచు వెలువడిన శేష గ్రంథమని నిర్ణయము.

ఇంతవరకు కారికావళి పూర్వలక్షణములకు శేష గ్రంథముగా రచించబడిన రీతిని గమనించితిమి. ఇట్టి రచనను గూడ ననువాదమే యనినచో కేతనకు దరువాత బయలుదేరిన తెలుగు వ్యాకరణముల నన్నిటిని ననువాదములే యనవలసి వచ్చును. విన్నచోట పెద్దన మొదలుకొని పలువురు పూర్వుల లక్షణము నందుకొని విశేషముల నందించిన వారే. ఆ విషయమును గమనింతము.

1. సం. ప్ర. వ్యాకరణాలు. 393 పుట.
2. అందే. 383 పుట.
3. అందే 403 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



## ఆంధ్ర వైయాకరణుల పూర్వానుసరణము

ఈనాడు తెలుగునకు పలు వ్యాకరణములు బయలుదేరినవి. కావున 'ఈ విషయమిట్లు' అని నిశ్చయముగా జెప్పుటకు సాధ్య పడుచున్నది.

వ్యాకరణము యొక్క ప్రారంభదశలో వ్యాకర్తలు పూర్వుల లక్ష్య లక్షణముల నతి నిశితముగా బరిశీలనముచేసి తాము గ్రహించిన విషయములును గ్రథించెడివాడు. ఈ క్రింది సంఘటనము వారి జాగరూకతకు నిదర్శనమగును. కేతన

తెనుఁగు పదంబులపైఁ బెంపొనరఁగసంస్కృతము చెల్లు
నొక్కొక్కచోటన్
మునుసుకవీంద్రులు గృతులన్బసిగొని రచియించినట్టి
పరిపాటి మెయిన్
వాడి మయూఖములనఁగా వేడి పయోధారలనఁగ వింజామర నా
మూడస్త్రంబు లనంగాఁబోఁడిమిఁ గరకంఠనామమున్ బోలితగున్ [1]

అని తెలుగు పదముపై సంస్కృతపదముల నిడి సమాసమును వేయవచ్చునని యుదాహరణము లిచ్చినాడు. కాని పై యుదాహరణములచే ఆచో టెటువంటిదో స్పష్టపడుట లేదు. కేతన యిచ్చిన ఉదాహరణాలలో వేడి, వాడి, ఇకారాన్తములు, మూడు ఉకారాన్తము. కాన విన్నకోట పెద్దన యిట్లు లక్షణమును చెప్పెను.

సుమతి నికారోకారాం
తముపై సంస్కృత పదంబుతగఁగూర్పగ వే
డి మరీచులు వాఁడి శరం
బమరు మనుష్యుండుఁ బేర్చు నశ్వంబనఁగన్ [2]

1. ఆం. భా. భూ. 133, 134 ప.
2. కావ్యా. చూ. 9 ఉ. 138 ప,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వారి మయూఖములు మొదలగు సమాసములలో తెలుగు పదములు చిన్నవిగను తత్సమ పదములు పెద్దవిగను కలవు. కావున నట్టి స్థలములందే కర్మధారయము వర్తించు ననుభావముతో కేతన 'ఒక్కొక చోటన్' అని చెప్పియుండుననుసూహతో గాబోలు

'సంస్కృతములయ్యు దెనుఁగులై బాగు కొన్ని
శబ్దములు వాని చందంబుఁ జను నెఱుంగఁ
బనస పండును గుండలోపల ననంగ
గంధ దుంపలు నాజీర్ణ కజ్జి యన్నఁగ' [1]

అని పెద్దన పనస మొదలగు కొన్ని సంస్కృత పదములతో పరిమితములగు దెనుగు పదములకు సమాసము నంగీకరించి యుండునను నభిప్రాయముతోగాని చింతామణికర్త 'సంస్కృత పదేన పరిమిత మాంధ్ర పదం కర్మధారయో భవతి' (సంస్కృత పదముతో చిన్నదైన ఆంధ్రపదము గూడి కర్మధారయ మగును) అని చెప్పెను. ఇందలి రెండవ పక్షమునే చింతామణికారు డంగీకరించినచో ఉపసర్జన పూర్వ నియమము నిచట నతఁడు పాటింపలేదనవలెను. [2]

ముద్దరాజు రామన తన కాలపు లక్ష్యములను బరిశీలించి యాంధ్రాక్షరముల పరిమితి యయిదారక్షరము లుండవచ్చునని సూచించినాడు.

తెలుగులనైదారక్షర, ములపై -
సంస్కృత పదంబుపొసగింపఁ దగున్
గలిమి చెలి చెలిమి విభునకు
వెలసిరి బదియారువేల ప్రియులు ననంగన్ [3]

1. కావ్యా. చూ, 9 ఉ. 138 ప. సిద్ధాంత కౌముది 653, 654.
2. కవిశిరో. హలంత 48 సూ.
3. కవి. సం. 3-8 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఇందు పదియారువేల ప్రియలను సమాసములో తెనుగు పదమున కారక్షరములు, కలిమి చెలిమి, చెలిమి విభుడు అను సమాసములను వేఱుగా జేసికొనునపుడు దేనియందు నైదాక్షరములును మించలేదు.

ఆ ఉద్దేశ్యముతో రామన వీని నుదాహరించి యుండవచ్చును. లేదా అయిదా రక్షరములను మాట సుమారుగా నను నుద్దేశ్యముతో చెప్పియుండవచ్చును.

ఆరులోనయిదుకలదుగదా ? అయిదును వేరుగా బేర్కొనినచో వేడి పయోధారలనుచోట రెండక్షరములను, చెలిమి విభుడనుచోట మూడక్షరములను వేరే పేర్కొనవలసి వచ్చుననిగాబోలు 'ఆరు వర్ణములు మించని తెనుగు పదము సంస్కృత పదముతో సమసించునని" యథర్వణుడు తెలిపినాడు.

ఆంధ్రం షడ్వర్ణ పర్యన్తం సంస్కృతేన సమస్యతే [1]

కలిమి చెలి చెలిమి విభునితో అను సమాసములో కలిమి చెలి చెలిమి అనుచోట నెనిమిది అక్షరములున్నవి. కావున నీ నియమ మనవసరమనిగాబోలు కూచిమంచి తిమ్మకవి సార్వభౌముడు

'పరిమితంబగు నాంధ్ర శబ్దంబు గృతుల,
సంస్కృత పదంబుతోడ బొసంగి గర్మ,
ధారయంబగు బోడ్పిడ గంధర్వకాంత,
లలరిన ? శైల జాధీశ హార మహేశ' [1]

అని పరిమితమను పదమును మాత్రమే యాదరించినాడు. ఇది యిట్లుండగా నడిదము సూరకవి

1. కవిశిరో. హలన్త, 48 సూ. వ్యాఖ్యలో.
2. సర్వలక్షణసార సంగ్రహము. 2, 3 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



"ఆంధ్ర భాషా భూషణకారుడు వేడిమయూఖముల వాడి శరమ్ముల తనరు మనుష్యుడు పేర్చు నశ్వంబులు ననియు కారోకారాంతమున కే (ముల కే?) యుదాహరించినాడు. ఆ (అ) కారాంతముల మీద గూడ నుండవచ్చునని సిద్ధాంతీకరించుట కొఱకు"

కర్మధారయంబుగావించుతఱినకా
రాంతమైనయట్టి యాంధ్ర పదము
సంస్కృతంబుతోడ సంధి సేయగవచ్చు
చెలుత శశి ధరించె శివుఁడనంగ

అని యకారాంతములగు దెలుగు పదములను సంస్కృత పదములతో కర్మధారయ సమాసముగా నేర్పరుపవచ్చునని తెలిపియున్నాడు.[1] రా మ న

తగు (స్త్రీ) లింగము తెలిగిం
పఁగ నెంత సమాస మధ్యమంబున నైన
న్నగ ధరు లీలా భవనము
లగణిత కాళింది తట వనా వళు లనఁగన్

అని సంస్కృత సమాస మధ్యమున దీర్ఘమును హ్రస్వము చేయవచ్చునని తెలిపినాడు.[2]

ఈ విధి సార్వత్రికముగాదనియు జీవ్ నకు మాత్రమే వచ్చుచున్నదనియు భావించి యథర్వణుడిట్లు సవరించినాడు. హ్రస్వో దీర్ఘస్సమాసే పి క్వచిన్ జీపః ప్రయోగతః[3]

రామన యుదాహరించిన

1. కవిసంశయ. 1-42, 43 ప.
2. కవి. సం. 3-13 ప.
3. కవిశిరో. అజంత. 47 సూ. వ్యాఖ్య.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



నెలకొనియె వేటతమినబ్బలియుఁడు శిశిర నగ రుచిర పరిసర మహిమం
గల తమస తీర సికతా విలసములు డెందమునకు విందొనరింపన్ [1]

అను సూరన ప్రయోగమునందు తమసను పదమును భిన్నపదముగా నన్వయింపవచ్చునని యథర్వణుడు భావించియుండును.

ఇట్లు ప్రాచీనుల లక్ష్య లక్షణములను గ్రహించి మేలేర్చి కూర్చుకొను పద్ధతి కేతన నుండి సీతారామాచార్యులవరకు సాగినది. కేతన తనకు లక్షణ గ్రంథములు దొరకనందున ప్రాచీనుల లక్ష్యములను మాత్రమే గ్రహించినాడు. ప్రాచీన లక్ష్య లక్షణములను గ్రహించి విశేషములను వెల్లడించుటను తప్పుగా వారు భావింపలేదు. ఇతరులననుకొనలేదు. కాని యితరుల లక్షణములను గొన్నింటిని గ్రహించిన యథర్వణుని యాధునికులు గ్రంథచోరునిగా భావించుచున్నారు. అతని కారికావళి నొక గ్రంథమే కాదనుచున్నారు. [2]

కాని పై బరిశీలనముచే నిది గ్రంథచౌర్యముగా దనియు, పూర్వ వైయాకరణులకృషి నందుకొని దానికి స్వకృషిని జేర్చి తరువాత వారికందించుటయే యనియు స్పష్టము. కొన్ని యథర్వణ కారికలు కవిశిరో భూషణములో మనకు కన్పడును. కొన్ని కారికలు, కవిశిరో భూషణ భావములు, వైకృత చంద్రికయందు, వాసుదేవ వృత్తియందు కానవచ్చును. [3] అహోబలపతియే వాసుదేవ వృత్తిలోని

1. రా. పాం. 1-18 ప.
2. సం. ప్ర. వ్యాకరణాలు. 369 పు.
3. ప్రథమే చోత్తమే చైవ క్రియేతో వాథ వేచ్యుతిః
అను కారిక ప్రథమ పురుషైకారమునకు సంధివికల్పమనినది. దీని కహోబలపతి 'కూర్చుండిరి రొండొరుఁగదిసి' అను శ్రీనాథప్రయోగము నుదాహరించెను. (శృం. నైషధము 3-78 ప.) కవిశిరో. సంధి 4 సూ. వ్యాఖ్యలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



విషయముల నథర్వణకారికల పేర సంస్కృతీకరించెనని విమర్శకులా రోపించినారు. వాసుదేవుడహోబలపతి కంటె ప్రాచీనుడగుచో నీ యారోపణములు పరిశీలనార్హములే యగును. వాసుదేవ కవి యర్వాచీనుడగుచో నా యారోపణములను స్పృశింపబనిలేదు. కావున వాసుదేవకవి యే కాలమువాడను విషయమును గమనింతము.

## మంచెళ్ళ వాసుదేవ కవి కాలము

ఆంధ్ర శబ్ద చింతామణికి వాసుదేవ వృత్తి యను టీక గలదు. దీనిని మంచెళ్ళ వాసుదేవకవి వ్రాసెను. ఈయన రచించిన వేఱొక గ్రంథము వైకృత చంద్రిక. ఇతడు బాల సరస్వతికి (1610 ప్రాంతము) అప్పకవికి (1656) నడిమి వాడని రావు బహదూర్ కందుకూరి వీరేశ లింగం పంతులు భావించిరి.[1] ఆచార్య తూమాటి దోణప్ప

167 పుట అధస్సూచికకు తరువాయి

వాసుదేవుడు 'క్వచిత్ ప్రథమ పురుష బహువచ నేపి వైకల్పికః" అని చెప్పినాడు. ఇట్టివి పెక్కు గలవు. (సం. ప్ర. వ్యాకరణాలు 415 పు. నుండి 420 పు. వరకు)

సంతోషంపడి అనుచోట అహోబల వాసుదేవు లిరువురు స్థానివద్భావము నాశంకించి పరిహరించినారు. కవిశిరో. సంధి 16 సూ. వ్యాఖ్య. వై. చం. స్వ. స్వ. మహాగవేషణ వైకృత చంద్రిక ఏకత్వేసస్య వాచిత్వం బహుత్వే ధాన్య వాచితా' ఈ కారిక కవి శిరోభూషణమున (అజంత 85 సూ. వ్యాఖ్య, నాగరిలిపి ప్రతి 416 పు.) వైకృత చంద్రిక యందు గలదు. (వైకృత చంద్రిక అజంత. 41 పు.)

1. అ. క. చ. ప్రథమ. రాజమండ్రి : మనోరమా ముద్రాక్షరశాల (1917), 41 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వాసుదేవ కవి అహోబలపతికి దరువాత వాడనుటకొక చాటువు నాధారముగా జూపిరి.[1]

మంచెళ్ళ వాసుదేవకవి పేర "గంధ వహమను నొక అలంకార శాస్త్ర గ్రంథము కానవచ్చుచున్నది. అది వాసిరెడ్డి రామలింగ ప్రభువు (క్రీ. శ. 1758 ప్రాంతము) ప్రేరణచే రచించబడినది. గంధ వహమును, వాసుదేవ వృత్తిని ఒకడే వ్రాసియున్నచో నతడహోబల పతికి దరువాతి వాడేయని నిశ్చయముగా జెప్పవచ్చును. కాని కళా ప్రపూర్ణ వడ్లమూడి గోపాలకృష్ణయ్యగారు గంధవహకర్త వాసుదేవ

1. "వల్లూరి సంస్థానా స్థానకవి మతుకుమల్లి నరసింహశాస్త్రి తల్లి జనకాంబ మతుకు మల్లి వారి కుటుంబాన్ని ప్రశంసిస్తూ మంచెళ్ళ వారి కవితా విలాసానికి మతుకు మల్లి వారే మూలకారకులని సూచించే పద్యం.

'అతి చమత్కృతి గలిగిన మతుకు మల్లి
వారు శబ్దము కొల్పిన కారణమున
వసుధ లోపల మంచెళ్ళ వారి యిల్లు
శారదాదేవి నాటకశాల యంద్రు
వాసుదేవుని కవితావిలాస మచట
మొలక బంగరు గజ్జెల మ్రోతగాదె'

అని చాటువుగా వినిపిస్తున్నది.

"........ వాసుదేవకవి యహోబలపతికీవల వాడు, పూర్వుడనటానికి కాధారమేమీ లేదు." ఆచార్య తూమాటి దోణప్ప వాఙ్మయ మహాధ్యక్షు వడ్లమూడి గోపాలకృష్ణయ్యకు వ్రాసిన లేఖ తేదీ. 1-5-73.

వై. చం. స్వా. స్వ. మహాగవేషణం.

వైకృత చంద్రిక. LxxIV పు.



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వృత్తికర్త భిన్నులని ప్రతిపాదించు చున్నారు. వారు చూచిన హేతువులివి.

(అ) గంధవహ గద్యలోకంటె వైకృత చంద్రికలో కవి పాండిత్యమును దెలుపు విశేషణము లధికముగా నుండుట. [1]

(ఆ) అహోబల పండితీయము పెద్ద భాష్యము వంటి గ్రంథము. దానిని చూచి కవి టీక వంటి వృత్తిని మహాపండితుడైన వాసుదేవుడు వ్రాసియుండడు. [2]

వాసుదేవ వృత్తికర్త వైకృత చంద్రికా కర్త ఒకడేయని వీరి నిర్ణయము. [3]

గంధవహమును వ్రాసినవాడు వాసుదేవ వృత్తి వైకృత చంద్రికలను వ్రాసినవాడు భిన్నులని వీరి యభిప్రాయము.

ఈ విషయమును మరింత పరిశీలింతము. గంధవహములోనిచివరి గద్య యిది.

"ఇది సకల సుకవి కుల మనోహర కవిత్వ వైభవ మంచెళ్ళ రఘునాథాచార్య తనూభవ వాసుదేవకవి విరచితంబైన గంధవహం బను నలంకార గ్రంథంబునందు సర్వంబును సంపూర్ణము." [4]

వైకృత చంద్రికలోని గద్యయిది.

"ఇతి శ్రీమద్బాలగోపాల కరుణాకటాక్ష సంప్రాప్త భాషా కవిత్వసామ్రాజ్య పట్టభద్రేణ, మంచెళ్ళ వంశ కలశార్ణవ పౌర్ణమాసీ చంద్రేణ, హిమవన్నగ సేతుమధ్యే మహీవలయ విరాజమాన నానా

1. వై. చం. స్వ. వ్య. మహాగవేషణం. వైకృత చంద్రిక LXX VIII
2. అందే LXXXIII పు.
3. అందే Lxxx పుట.
4. వైకృతచంద్రిక 155 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



విధ విద్యా ప్రవీణ విద్వత్కవి వితాన సంస్తూయమాన సాధు పండిత మణినా, వాసుదేవ కవినా విరచితాయాం వైకృత చంద్రికాయాం సుబంత విభాగ స్సమాప్తః [1]

మొదటి గద్యలోకంటె రెండవగద్యలో విశేషణములధికముగా నుండుట, మొదటి గద్యలోని 'రఘునాథాచార్య' నామము రెండవ గద్యలో లేకుండుట నిజమే.

మొదటి గద్యలో నొకకవి మాత్రము కనబడును. రెండవ గద్యలో గొప్పకవి పండితుడు కనబడుచున్నాడు. ఇది ఒక వ్యక్తి జీవితములో గలిగిన క్రమాభివృద్ధి ఏలకారాదు ? అట్లే మొదటి కృతులలో దండ్రిని పేర్కొనినను, తానును వృద్ధుడయిన పిదప తండ్రిని పేర్కొనక పోవుటలో వింతయేమి ? గోపాలకృష్ణయ్యగారే వాసుదేవవృత్తి, వైకృత చంద్రిక యొకని రచనలేయని యంగీకరించిరి గదా ! [2] వాసుదేవ వృత్తి గద్యయిది.

"ఇత్యాంధ్ర శబ్ద చింతామణి వృత్తౌ పంచమః క్రియాపరిచ్ఛేదః" [3]

ఇందు గంధవహ గద్యలో నున్న విశేషణములు గూడలేవు. తండ్రి పేరును లేదు. కావున వాసుదేవ వృత్తికి వైకృత చంద్రికకు కర్తలు వేరందుమా ? కావున వారు చెప్పిన మొదటి హేతువు నిలువదు.

విస్తృతమైన అహోబల పండితీయము తరువాత సంక్షిప్తమైన వృత్తిని వాసుదేవునివంటి పండితుడేల వ్రాయునను హేతువు ప్రబలమైనది. కాని యిదిగూడ మరింత పరిశీలింప దగినది.

1. వైకృత చంద్రిక 155 పుట.
2. వై.చం.స్వ. స్వ. మహాగ వేషణం. వైకృత చంద్రిక LXXX పు.
3. అంధ్ర LXXV పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



చింతామణి 88 ఆర్యల గ్రంథము. దానికి కవిశిరో భూషణము వంటి అతి విస్తృత వ్యాఖ్య అవసరముగాదు. ఆంధ్ర శబ్ద చింతామణి టీకగాని బాలసరస్వతీయముగాని ఆంధ్ర కౌముదిగాని యింత విస్తృత ముగా లేవు.

అహోబలపతి తన గ్రంథమునంత విస్తృతముగా జేయుటకు హేతువులు రెండు. (అ) తన కాలమున దెలుగు కృతులను నిందించు వారియాట కట్టించి తర్క వ్యాకరణాది సకల శాస్త్ర పండితులకు దెలుగు వ్యాకరణముపైన, తెలుగు కృతులపైన మక్కువపుట్టించుట.[1]

(ఆ) తన గ్రంథమును కవులకు శిరోభూషణముగా చేర్చవలె ననెడు నుద్దేశ్యము. ఈ యభిప్రాయములతోనది పెరిగినదిగాని, చింతామణి సిద్ధాంతములను మాత్రమే వెల్లడించుట కంత విస్తృత గ్రంథమవసరము లేదు. కావున వాసుదేవుడు విస్తృత చర్చలను దొలగించి చింతామణి సిద్ధాంతములను మాత్రము వెల్లడించుటకు సంక్షిప్త వృత్తి రచించియుండవచ్చును. అతి విస్తృతమైన మహా భాష్యమునకు దరువాత దాససారము నందించుచు భట్టోజీ దీక్షిత మహాశయుడు సిద్ధాంత కౌముదిని వ్రాయలేదా ? కావున నీ హేతు వులు గ్రంథ సహ వైకృత చంద్రికా కర్తలు భిన్నులని నిర్ణయించుటకు సమర్థములుగావు.

ఈ సందర్భమున వాఙ్మయ మహాధ్యక్షు వడ్లమూడివారు 'సంతోషపడి' అనుచోట వాసుదేవకవి "పొరపాటున దూరాలోచన లేక" స్థానివద్భావ విషయమై చర్చించెననియు, అహోబలపతి "గుడ్డెద్దు చేలోపడ్డట్టు" అతని ననుసరించెనని యూహించిరి.

1. 'శుద్ధాంధ్ర వాగ్గుంఫితా'
అహోబలపతికి దెలుగనిన చిన్నచూపుగలదా ? అను వ్యాసమును చూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కావున నహోబలపతి వాసుదేవునికి దరువాతి వాడని వారి ప్రతిపాదనము. 'సంతోషమును పడి' అనుచోట 'తస్యాస్సి ప్రథమాచ జడ పదానాం స్యాత్' (జడవాచక పదముల ద్వితీయకు బ్రథమ గూడ వచ్చును.) [1] అను సూత్రముచే బ్రథమ వచ్చినది. 'సంతోషము పడి' అయినది. "ప్రథమా వైభక్తిక మోర్బిందు శ్చ మహాన్ పతి క్రియా శేషు" (పడ్వాదులు పరమగునపుడు ప్రథమా విభక్తికి సంబంధించిన ము వర్ణమునకు బూర్ణబిందువు (లోపము) ను వచ్చును. [2] అను సూత్రముచే మువర్ణకమునకు సున్న వచ్చినది. 'సంతోషంపడి' అయినది. అచట స్థానివద్భావముచే సున్న ముకారము వంటిది కావలెను. అయినచో గసడదవాదేశము వచ్చి 'సంతోషంపడి' యను నపరూపమయి పోవునేమోయని వాసుదేవాహోబలపతులు శంకించినారు. స్థానివద్భావ మల్విధిలో ప్రవర్తింపరు. గావున నిట స్థానివద్భావమును రాదు. గసడదవాదేశమును రాదని వారు సమాధానము చెప్పిరి. ఇట అహోబలపతి చర్చ విస్తృతముగను వాసుదేవుని చర్చ ఒక పంక్తి యందు నున్నది.

కళాప్రపూర్ణ వడ్లమూడివారు 'సంతోషంపడి' యనుచోట ద్వితీయస్థానమున వచ్చిన ప్రథమ ఉండుటచే నిచట స్థానివద్భావ శంకయే తప్పనుచున్నారు. ఒకవేళ స్థానివద్భావ శంక కవకాశ మున్నచో ప్రథమ స్థానివద్భావముచేత ద్వితీయవంటిదగును. కావున గసడదవాదేశ ప్రాప్తిలేదు సరికదా సరళాదేశము రావలసి వచ్చునని యు నప్పుడు అల్విధి గనుక స్థానివద్భావము రాదని నిషేధించవలెననియు వారి యభిప్రాయము. [3]

1. కవిశిరో. అజంత. 61 సూ.
2. కవిశిరో. సంధి. 16 సూ.
3. వై. చం. స్వా. స్వ. మహాగవేషణము వైకృత చంద్రిక. Lxxxiiపు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఇచట స్థానివద్భావము గలుగునని వాసుదేవాహోబలపతులు గాని వడ్లమూడి వారుగాని నిర్ణయించుటలేదు. కలుగవచ్చునని యాశంకించి అల్విధి గనుక రాదని సమాధానమును జెప్పిరి.

ఇది ద్వితీయా స్థానమున వచ్చిన ప్రథమయను విషయ మహోబలపతియే చెప్పినాడు.[1] కావున నీ విషయము తెలియనందున నతడు పొరపడెనని చెప్పుటకు వీలులేదు.

స్థానివద్భావము సహజ ప్రథమకే వచ్చుననిగాని, ద్వితీయా స్థానమున వచ్చిన ప్రథమకు రాదని గాని పూర్వ వైయాకరణు లెవరును నిర్ణయించలేదు. 'సంతోషపడి' అనుచోట స్థానివద్భావము వచ్చినచో బిందువు ముపర్ణము సంటెదగును. ఆ ముపర్ణమునకు స్థానివద్భావము వచ్చినచో నది ద్వితీయ వంటెదగును. ఇచట గసడదవాదేశ సరళాదేశములు అల్విధులగునుగాన "స్థానివదాదేశో నల్విధౌ"[2] అనుచోట నున్న 'అనల్విధౌ' అను నిషేధముచే నీ రెండు స్థలములందును స్థానివద్భావములురావు.

కళాప్రపూర్ణ వడ్లమూడివారు చేసిన ఆశంకవంటిదే యహోబలపతి చేసిన ఆశంక. అల్విధి గావున స్థానివద్భావము లేదనియే యిద్దరి నిర్ణయము. కావున నిట అహోబలపతి, వాసుదేవకవి పొరపడలేదు.

ఒకరు 'అహోబలు డిట గసడదవాదేశము వచ్చునని నిర్ణయించెనని భావించి, భయపడి భయంపడి అను రూపములు లేనందున అహోబలపతి నిర్ణయము ప్రామాణికమని వ్రాసిరి.[3] అహోబలపతి

1. కవిశిరో. సంధి 16 సూ. వ్యాఖ్యలో.

2. సిద్ధాంత కౌముది అచ్ సంధి, 49 సూ.

3. డా. చిలుకూరి నారాయణరావుగారు ఆం. భా. చ. 2 భా. వా త్రైదు: ఆం. వి. పరిషత్తు (1937), 1608 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అట్టిచోట్ల గసడదవాదేశము వచ్చునేమోయని యాశంకించి రాదనియే నిర్ణయించెను గావున వారి వ్రాత పొరపాటు.[1]

ఒకరీ స్థానివద్భావాశంక వ్యాఖ్యాత పాండిత్యాతిశయమును వ్యక్తము చేయునదేగాని తెలుగులో స్థానివద్భావమును సంస్కృత వ్యాకరణ మర్యాదలను అన్వయించవలసిన అవసరములేదనియు, క్వచిత్సంస్కృతీయోపి' అను కారికలో సంస్కృతీయ శబ్దమునకు సంస్కృత సమమని యర్థము చెప్పిన పై చర్చ అవసరము లేకుండ సరిపడు ననియు నూహించిరి. అథర్వణుడు చెప్పిన సంస్కృతీయమును చిన్నయసూరి గూడ సంస్కృత సమమని భావించెనని వీరియూహ. ఈ యూహచే ననవసరముగా సంస్కృత వ్యాకరణ మర్యాదలను దెలుగులో జొప్పించెనని వీరహోబలపతిని దప్పుపట్టిరి.[2]

'క్వచిత్సంస్కృతీయోపి ప్రాణోఽప్యత్రచ్యుతో భవేత్' (ఒకానొకచో సంస్కృతీయమైన ప్రాణము గూడ దెనుగున జారిపోవును.) అనునది పైన చేర్కొన్న కారిక.

'సంస్కృత' శబ్దమునకు సంబంధార్థమున ఛ ప్రత్యయము, దానికి 'ఈయా'దేశమును వచ్చుటచే 'సంస్కృతీయ' మను పదమేర్పడును. సంస్కృతమునకు సంబంధించినదని దీని యర్థము. అథర్వణ కారికలో సంస్కృతీయ శబ్దము ప్రాణమునకు విశేషముగా చేయబడెను. కావున సంస్కృతమునకు జెందిన స్వరమను నర్థము వచ్చును. 'గంగా' అను సంస్కృత పదమునకు 'దీర్ఘాణాం హ్రస్వస్స్యాత్' అను తెలుగు వ్యాకరణ విధిచే హ్రస్వము వచ్చి, 'గంగ' అను రూపమగును. ఇందలి చివరి అచ్చు సంస్కృతీయముగాదు. తెనుగు విధిచే వచ్చినది. దీనికి సంస్కృతీయత్వము కావలెనినచో స్థానివద్భావము

1. కవిశిరో. సంధి. 16 సూ. వ్యాఖ్యలో.
2. సం. ప్ర. వ్యాకరణములు. 438, 439 పుటలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



చెప్పక తప్పదు. కావున నహోబలపతి యిచట స్థానినద్భావమును జెప్పుట శాస్త్రీయ పద్ధతి.

రాముడు మొదలగునవి సంస్కృత సమములు. వీనికి నిత్య సంధి వచ్చును. ఇట్లు సంధి వచ్చుట సార్వత్రికమే గాని క్వాచిత్కము గాదు. కావున నిట 'క్వచిత్సంస్కృతీయోపి' అనుకారిక ప్రవర్తింపదు. చిన్నయసూరి పై కారికను "సంస్కృతీయంబునకు సంధి యగునని యథర్వణాచార్యులు చెప్పిరి. అని యనువదించి "దానికి బూర్వకావ్యములు బ్రయోగంబు మృగ్యంబు" అని నిరాకరించెను.[1] రాముడు,అతడు వంటి సంస్కృతసమముల సంధి చిన్నయసూరి కిష్టమే గదా! వానికీ నిరాకరణము పట్టదు. కావుననే చిన్నయ సూరి అథర్వణ వచనమును "సంస్కృతీయమునకు సంధి యగునని యథర్వణా చార్యులు చెప్పిరి." అని యనువదించెనుగాని సంస్కృత సమమునకు సంధియగునని యథర్వణాచార్యులు చెప్పిరి" అని అనువదింపలేదు. కాగా వీరూహించినట్లు చిన్నయసూరి భావించెననుట సత్య దూరము. ఇంతకు నీ విషయము వాసుదేవ కవి యహోబలపతి కంటె పూర్వుడని నిరూపించలేదు.

గంధవహకర్త, వాసుదేవ వృత్తికర్త, వైకృత చంద్రికా కర్త ఒకడే యనుటకు రెండు ప్రబల ప్రమాణములున్నవి. వైకృత చంద్రికను వ్రాసినవాడు "బాలగోపాల కరుణా కటాక్ష సంప్రాప్త భాషా కవిత్వ సామ్రాజ్య పట్ట భద్రు"డని గద్య తెలుపుచున్నది గదా!

గంధవహకర్త "వందిత నందాత్మజుడు"[2] అనగా నీ రెండు గ్రంథములను వ్రాసిన వ్యక్తులు శ్రీకృష్ణ భక్తులే. ఇది కర్త్రైక్యమున కొక ప్రమాణము.

1. బాలవ్యా. సంధి. 4 సూ. వృత్తి.
2. గంధవహము పీఠిక పద్యము ౧, 3 పు. 14 ప.
గంధవహము ముద్రిత ప్రతి నా వద్దగలదుగాని యందు ముద్రణ స్థలము, కాల కర్తల వివరములు లేవు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



గంధవహామున బూర్వ కవిస్తుతిలో నీపద్యమున్నది. "విమల నిహితార్థ వాక్య సూత్రములచేత, నాంధ్ర వాగ్దేవతా దయా పాంగ లతల, మొలకలమరించు కొను కావ్యమూల కందఘనునివానిగను శాసన కవిని గొలుతు" [1] ఇందు "విమల నిహితార్థ వాక్య సూత్రము"లు 'వాగమ శాసన కవి' యనునవి చింతామణిని, తత్కర్తను తెలుపుచున్నవి. వ్యాకరణ రచయితను కవితామూల కందముగా భాసించు సంప్రదాయమున్నది. [2] గంధ వహా మలంకార శాస్త్ర గ్రంథము. కావున పూర్వ గ్రంథకర్తృ స్తుతిలో నాలంకారికులను స్మరింపవలెను. అది తెనుగు పద్యములలో వ్రాయబడుచున్నది. తెలుగు కవులను గూడ స్మరింప వచ్చును. కాని యీ వాసుదేవుడు భానుని, వాగనుశాసనుని స్తుతించెను. [3] భానుడు రసమంజరిని వ్రాసిన వాడు. దానినే గంధవహామను పేర వాసుదేవుడు తెలుగు చేసెను. కావున మూలగ్రంథకర్తను స్తుతించుట ఉచితమే. వాగనుశాసన స్తుతి యేలచేసెను? తిక్కనాదుల నేల స్మరింపలేదు? ఈ ప్రశ్నలకుచిత ములగు సమాధానములను బొందవలెను.

1. అందే. 2వ పుట 8 ప.
2. "యస్మార్త్స్యే కవితామూల కంద వాగను శాసనా"
"నిర్వికార మనస్కాయా వికృతేః కారణే అపి
తౌవన్దే కవితా మూల కన్ద వాగనుశాసనా"
కవిశిరో. పీఠిక 38, 78 శ్లో.
3. అల్లప్రాచేతసు భూమి కన్విడిచి దివ్యద్వీపజాతాకృతు
ల్వోలయంజేసి ఘనోదితావృత తమోలేశంబులంగర్మ భూ
ములుగైకొన్న విదర్భ పూర్వ శిఖరిన్ ముల్లోకముల్ మెచ్చ భా
సిలుచున్నట్టి కవీంద్ర చంద్ర వినుతిన్ శ్రీభానునిన్ గొల్చెదన్.
గంధవహాము కృత్యాది, 2 పుట 7 ప.



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కపి మితభాషి. మిక్కిలి సార్థకమగు పనులను మాత్రమే చేయును. కావున నీ యలంకార గ్రంథమున తిక్కనాదుల నెత్తుకొన లేదు. భానునితో నభేదము చేసి పురాతన కవులయిన వాల్మీకి వ్యాసులను స్మరించెను. [1]

ఇచట వాగను శాసన ప్రసక్తి యేమి కలదు? అతడంతకు ముందే చింతామణికి వృత్తిని వ్రాసియుండును. కావున వాగను శాసనుని స్మరించెను. వాసుదేవ వృత్తి గంధవహముల కర్త యొకడే యనుటకిది ప్రబల ప్రమాణము. ఇచట నీ గ్రంథముల క్రమము గూడ వెల్లడి యగుచున్నది. గంధవహమునకు ముందున్నది వృత్తి. పరిణతిని సూచించు గద్యచే గంధవహమునకు దరువాతిది వైకృత చంద్రిక. మూడు గద్యలలోగూడ నిట్టి క్రమపరిణామము కన్పడు చున్నది. కావున వాసుదేవ కవి యహోబలపతికి దరువాతి వాడనుట నిశ్చయము. శ్రీ హాసిరెడ్డి రామలింగ ప్రభువు ప్రేరణమున గంధ వహమును రచించినందున నితని కాలము క్రీ. శ. 1758 ప్రాంతమగును.

వేరొకరు కూడ వాసుదేవునహోబలపతికి బూర్వునిగ భావించి యాకవి వచనములనే యహోబలపతి సంస్కృతీకరించి యథర్వణుని పేర ప్రకటించెనని ప్రతిపాదించిరి. [2]

కాని పై వివేచనచేనది సరికాదని స్పష్టమగుచున్నది. మరియు పై విమర్శకులు వాసుదేవుడహోబలపతి పండితీయము జూచినచో నందలి యథర్వణ కారికలను దప్పక గ్రహించి యుండెడివాడనియు తెల్పి అట్లు గ్రహింపక పోవుటచే నహోబల పండితీయము కంటె వాసుదేవ వృత్తి ప్రాచీనమని సూచించినారు.

---

1. అందే.

2. సం. ప్ర. వ్యాకరణాలు. 415 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వాసుదేవునిది సూత్రీకరణ నైపుణ్యము గల లేఖిని. అతనికి పాదపూరణ పదములతోఁ గూడిన రచనలు రుచింపవుగాబోలు. అతడు వైకృత చంద్రికలో నొకచో నొకకారిక నుదాహరించెను.[1]

అది పాదపూరణ పదములు లేనిది. వ్యాకరణములను పద్యములందు, శ్లోకములందు వ్రాయునపుడు పాదపూరణ పదములు తప్పవు. కావుననే యతడు సూత్రమున రచన చేసియున్నాడు. అట్టి వాడథర్వణ కారికల నుదాహరింపక, వానిలోని భావమును మాత్రము సంక్షిప్తముగా వెల్లడించుటలో వింతయేమి? ఆచార్య అమరేశం రాజేశ్వర శర్మగారు పలుకారికల భావములను వృత్తికారుడు సంక్షేపముగా దన వాక్యములచే దెల్పినాడని తెల్పియున్నారు.[2] కావున వాసుదేవ వృత్తిలో గారికల నెత్తికొనక పోవుటచే నది యహోబలపండితీయము కంటె ప్రాచీనమనువాదము నిలువదు.

## వాసుదేవ కవి పొరపడెనా?

ఒకరు వాసుదేవ వృత్తిలో నొకచోట స్ఖాలిత్యము గలిగ ననియు, దాని నహోబలపతి సవరించెననియు ప్రతిపాదించి, వాసుదేవు డహోబలపతి కంటె ప్రాచీనుడని నిర్ణయింప బూనిరి.[3] ఆ సందర్భమిది.

దారార్థేఽత ఉదపిరః (ఆలు శబ్దము పరమగునపుడత్వమునకుత్వమును రేఫాగమమును వచ్చును.) అను సూత్ర వ్యాఖ్యలో వాసుదేవుడు 'వికృతౌన' (తెలుగులో నీకార్యమురాదు) అని ప్రతిపాదించి వెలయాలు, ఇల్లాలు అని యుదాహరించెను. అంతకుముందు

1. 'ఏకత్వే సస్య వాచిత్వం బహుత్వే ధాన్య వాచితా'
వైకృత చంద్రిక అజంత. 56 సూత్ర వృత్తిలో 41 పుట
2. ఆం. వ్యా. వికాసము ప్రథమ. 438 పుట.
3. సం. ప్ర. వ్యాకరణాలు 347 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



'క్వచిదుకారే సిద్ధే రేఫ కార్యమేవ' (ఒకచోట ఉకారము శబ్దము నందే ఉన్నందున రేఫ మాత్రమే వచ్చును.) అని వ్రాసి గొడ్డు రాలు అని యుదాహరించెను. గొడ్డురాలు అను వైకృత పదములో నీవిధి వర్తించుటచే అహోబలపతి 'వికృతౌన' అను వాసుదేవ వ్యాఖ్యను వదలి 'సామానాధికరణ స్యా భావాత్ వెలయాలు ఇల్లాలు ఇత్యాదానాయం విధి రిత్యవ గన్తవ్యమ్' (సామానాధి కరణ్యము లేనందున వెలయాలు, ఇల్లాలు ఇత్యాదులలో నీవిధి వర్తింపదని తెలియవలెను.) అని సవరించెననియు, కావున వాసు దేవునికి తరువాతి వాడహోబలపతి యనియు వారు ప్రతిపాదించిరి.

'క్వచిదుకారే సిద్ధే రేఫ కార్యమేవ' అనునది క్వాచిత్క విధి; విశేషవిధి. 'వికృతౌన' అనునది సామాన్యవిధి. గొడ్డురాలు అను చోట తప్ప వికృతి పదములలో ఉత్వ రేఫలు రెండును ప్రవర్తింప నను భావముతో వాసుదేవకవి యిట్లు చెప్పియుండును. అష్టభాషా కవిత్వ సామ్రాజ్య పట్టభద్రుడు, నానావిధ విద్యాప్రవీణుడు, విద్వ త్కవితా సంస్తూయమాన పాండితీమణి యగు వాసుదేవకవి అంతకు ముందే తాను చెప్పిన విషయమున పొరపడెననుటలో నౌచిత్యము లేదు.[1]

పాఠకులు తన భావమును గుర్తింపక ఇట్లు పొరపడుదురని ఆ మహాపండితుడు వైకృత చంద్రికలో నీ విషయమును మరింత స్పష్టము చేసెను. 'వైకృతాల్లోపధాదపిన' (లకారోపధగల తెలుగు పదములకీ కార్యము రాదు.) అని 'లోపధాత్' అను దళము నచట చేర్చినాడు. గొడ్డురాలు లోపధము కాదు. కావున పై శంక కాస్కారము లేదు.

సామానాధికరణ్యము లేనపుడీ విధి ప్రవర్తింపదను విషయము గూడ అతని దృష్టిలో బడకపోలేదు. 'అసామా నాధి కరణ్యేతు

1. వైకృత చంద్రిక గద్య 207 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ప్రియునాలు". (సామానాధికరణ్యము లేనపుడు ప్రియునాలు అను రూపమగును. ఉత్వము, రేఫ రానన్నమాట.) అని వ్రాసెను.[1] కావున నిచట వాసుదేవ కవి పొరపడుటగాని దాని నహోబలపతి నవరించుటగాని జరుగలేదు. ఈ విషయ మహోబల వాసుదేవుల పౌర్వాపర్యమును నిర్ణయించునదియుగాదు.

వైకృత చంద్రిక అథర్వణ కారిక నుదాహరించినదని లోగడ తెలుపబడెను. వైకృత చంద్రిక, వాసుదేవ వృత్తి వ్రాసిన వాడొకడే యయినచో వృత్తికర్త అహోబలపతికన్న అర్వాచనుడేయని నిర్ణయంపవచ్చును. కాని కొందరు పండితులీవృత్తి వాసుదేవునిది కాదనుచున్నారు. అది నిజమయినచో మరల నీ విషయము వివాదాస్పదమగును. అహోబలపతి వృత్తిలోని భావములను సంస్కృతీకరించెనో, వృత్తికారుడు కారికల భావములను, అహోబలపతి ప్రతిపాదనమును దెనిగించెనో నిర్ణయించుటకు వీలులేక పోవునన్నమాట. కన వృత్తి కర్తృత్వమును పరిశీలింతము.

## ఈ వృత్తి వాసుదేవునిదికాదా ?

పండితులు వాసుదేవునిదిగా జెప్పుచున్న వృత్తి గద్యలో వాసుదేవుని పేరులేదు. కావున నీ వృత్తి వాసుదేవుని దనుట కాధారము లేదని పరిశోధకులు తలంచిరి.[2] కాని యీ వృత్తి వాసుదేవ కవిదేయనుటకు కొన్ని ఆధారములు కనబడుచున్నవి.

(అ) గంధవహాకృత్యాదిలో వాసుదేవకవి భానుని, వాగనుశాసనుని స్తుతించెను. తక్కిన కవులను వేఱే స్మరింపలేదు. భానుని గ్రంథమైన రసమంజరిని వాసుదేవకవి యనువదించుటచే నాతనిని స్తుతించుట యుక్తమే. అట్లే వాగనుశాసనుని చింతామణి కతడు

1. వైకృత చంద్రిక సంధి. 3. సూ. వ్యాఖ్యలో.
2. ఆం. వ్యా. వికాసము ప్రథమ 436 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వృత్తిని వ్రాసియున్నచో నాతని స్తుతించుట ఉచితమగును. లేనిచో నా స్తుతి యప్రస్తుత ప్రసంగమగును.

(ఆ) వాసుదేవకవి ప్రాకృత భాషా పండితుడని వైకృత చంద్రిక సాక్ష్యమిచ్చును. వృత్తిలో ననుకరణ సందర్భమున

"సహా మికహా బాణజాల మిసహి సరస్స
కణ్ణమాణేహి' యని రాధ కలవరించు"

అని ప్రాకృతానుకరణ వాక్యము దాహరింపబడినది.[1] దీనిని అనామకుడగు మరొక వ్యక్తి యిచ్చెననుట కంటె ప్రసిద్ధ పండితుడగు వాసుదేవుడే యిచ్చెననుట సముచితము.

(ఇ) గ్రంథాంత గద్యలో వాసుదేవుని పేరు లేకున్నను గ్రంథ నామము వాసుదేవ వృత్తియనియే యున్నది. ప్రామాణిక వ్యాఖ్య యగు దీనిని వేఱొకడెవడో కల్పించి వ్రాసి వాసుదేవ వృత్తియను పేరు పెట్టుకొనెననుటకు హేతువులేదు.[2]

(ఈ) "గంధవహ గ్రంథాంతమున
వసుధగోపల మంచెళ్ళ వారి యిల్లు
శారదాదేవి నాటకశాల యంద్రు
వాసుదేవుని కవితా విలాస మచట
మ్రోల బంగారు గజ్జెల మ్రోతగాదె"

అను పద్యమున్నది. వృత్తికి చివర గూడ నీ పద్యమున్నది.[3] వాసుదేవ సంబంధ మీ కృతికి లేదనునపుడీ పద్యమిచట నుండుటకు కారణమును జెప్పవలెను.

1. ఆం. వ్యా. విలసనము. ప్రథమ. 439 పుట.
2. ఆం. వ్యా. విలాసము, ప్రథమ. 440 పుట.
3. ఆం. వ్యా. విలాసము 436 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



(ఉ) వాసుదేవ వృత్తి ఆచార్య అమరేశం రాజేశ్వర శర్మగారు, డాక్టర్ ఆకురాతి పున్నారావుగారు వంటి పండిత పరిశోధకులు ప్రశంసించు విధముగా రచింపబడినది. [1]

ఇట్టి గ్రంథమును వ్రాసిననాడు తప్పక మంచి పండితుడై యుండవలెను. అయినను దీనిని సామాన్య గ్రంథముగా భావించి గ్రంథాంత గద్యలో దన పాండిత్యాదికమును దెలుపు విశేషమును వేసికొనలేదు. దీనికి కారణమేమి ? అహోబల పండితీయమున కిది సంక్షిప్త రూప మగుటచే మహా పండితుడగు వాసుదేవుడు ఆ రచనచే దనకు గల్గు ప్రతిష్ఠ యుండదని గ్రహించి యుండును. కావుననే అందు గద్యలో దన పేరు గూడ వ్రాసికొనలేదు. వేరొకడెవడైన అట్టి గ్రంథమును వ్రాసియున్నచో గ్రంథాంతమున దనను గూర్చి నామమాత్రముగా జెప్పుకొనకుండడు. కావున వాసుదేవ వృత్తిని మంచెళ్ళ వాసుదేవ కవియే రచించెనని భావింపవలెను. ఏదేని బలీయ ప్రమాణాంతరము లభ్యంతరమును జెప్పనంత వరకు నిదియే నిర్ణయము.

అథర్వణ కారికావళి నొక గ్రంథమే కాదను విమర్శకులు దానికి వ్యాఖ్య వ్రాసిన ద్వితింతి)ని సీతారామ కవిని వదలలేదు. ఆ గ్రంథమునకు వ్యాఖ్య వ్రాసిన పాపమున కాయన వారి విమర్శనాస్త్రములకు గురి కావలసి వచ్చినది.

కాని పలు పూర్వవ్యాఖ్యలను బరిశీలించి చేసిన యీ వ్యాఖ్యాగ్రంథము దురవగాహమైన కారికల భావములను సోదాహరణముగా వెల్లడించినది. కారికావళి కావ్యాఖ్య చేసిన సేవగూడ ఈ సందర్భమున

1. ఆం. వ్యా. వికాసము ప్రథమ, 429 పు.
"ఇది మిక్కిలి యుచితముగా నున్నది ......... సుబోధకముగా నుండునట్లు రచన సాగించినాడు. ............ ఇది ప్రామాణిక వ్యాఖ్యగా నుపకరింపగలదు. సం. ప్ర. వ్యాకరణాలు. 260 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



గమనింపదగినది. ఆ టీకచే కారికావళికి పెక్కు టీకలు కలవని గూడ తెలియును. కావున దానిని గూడ గమనింతము.

## ద్వితింత్రిణి సీతారామ కవి అథర్వణ కారికావళికి చేసినదేమి?

కొందరు "వాటికి (అథర్వణ కారికావళికి) విడిగా వ్యాఖ్యానం వ్రాసినట్లు నటించిన ద్వితింత్రిణి సీతారామాచార్యులు (?) గూడ కేవలం అహోబలపతి వ్యాఖ్యాన భాగాన్నే ఎత్తి వ్రాయడం తప్ప స్వయంగా చేసినదేమిలే" దని భావించారు. [1]

ఈ విషయము పరిశీలింపదగినది. అహోబలపతి కారికలకు సంస్కృతములో వ్రాసినది అతి లఘుటీక. కారికల కన్నిటికి తెలుగులో ప్రతి పదార్థము, తాత్పర్యము, ఉదాహరణము అనువానిని సీతారామ కవి వ్రాసియుండెను.

అహోబలపతి పండితుడు. అతని వ్యాఖ్య ఉచితముగనే కన్పట్టుట వలన దానిలోని చాలా భాగమును సీతారామకవి పరిగ్రహించెను.

"క్రియాన్తే చాన్య వర్ణేచ లఘు రేఫాః ప్రకీర్తితాః
........................................
రేఫయో ర్నిశ్చయ స్తత్ర రేఫ మాత్రైక గోచరః [2]

ఇవి ఆరు శ్లోకములు. వీనిలో 'అన్య వర్ణే' అనుదానికి అద్రువ, చిద్రువ, వత్రువ అనునవి యుదాహరణములనియు, హార్యలఘ్వి శబ్దమునకు బిందు వర్థమనియు అహోబలపతి వ్యాఖ్యానించెను. అతని వ్యాఖ్య ఇంత మాత్రమే.

సీతారామకవి పై కారికలలో ప్రతిపాదమునకు ప్రతిపదార్థము, తాత్పర్యము, ఉదాహరణములను గూడ ఇచ్చినాడు. [3]

1. సం. ప్ర. వ్యాకరణాలు. 390 పు.
2. కవిశిరో. సంజ్ఞ. 9 సూ. వ్యాఖ్యలో.
3. అథర్వణ. సంజ్ఞ. 13 నుండి 19 వరకు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

అహోబలపతి ఉదాహరించిన అథర్వణ కారికలలో నర్థము కుదురని వానిని పరిష్కరించి వ్యాఖ్యానించెను. అహోబలపతి అను కరణ సందర్భమున

శ్లో. అన్త్యస్య గస్య హలో ద్విత్వం భవేదనుకృతౌ పరే
తత్రాచ్యుతో భవేన్నిత్య మత్ర తత్క్వాచి దిష్యతే

(చివరనున్న హల్లునకు అనుకరణ శబ్దము పరముగా నున్నపుడు ద్విత్వము వచ్చును. అచ్చట అచ్చు పరముగా నుండగా ఉకారము నకు నిత్యముగా వచ్చును.) ఇచట అది ఒకానొకచో ఇష్టము. [1] అను కారిక నుదహరించెనుగాని ఏమియు వివరింపలేదు. ఇందలి రెండవ పాదమున కర్థ మేమియు సరిపడుటలేదు. కావున సీతారామకవి

'తతోఽతో పుర్భ వేన్నిత్యం మస్య తత్క్వ చిదిష్యతే'

అని పాఠమును పరిష్కరించి "ఉకారాంత శబ్దమునకు 'వు' కార ముగును. శబ్దాంత నుకారమునకు ద్విత్వము వికల్పముగా నగును. ఉదా:- పాపి చిరాయువనియె, దాసోహ మనియె, దాసోహమ్మనియె ఇత్యాదులు" అని యుదాహరించెను. ఇతని వ్యాఖ్యను చిన్నయసూరి గ్రహించెను. [2]

బహుగ్రంథ పరిశీలనముచే తాను కనుగొనిన విశేషములను గూడ రెండు చెప్పినాడు.

'భవంతి కేచిచ్ఛబ్దాస్తు సాంగత్యైన సాధవః'

(కొన్ని శబ్దములు సంధి చేతనే సాధువులగును.) 'కేచిత్' అనుటచే ఏ వార్థక సంబోధన స్త్రీ వాచక తత్సమంబులకు సంధిరాదు [3] అని

1. కవిశిరో. సంధి. 19 సూ. వ్యాఖ్య.
2. బాలవ్యా. సంధి. 53, 54 సూత్రాలు.
3. అథర్వణ. సంధి. 3 శ్లో.

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



యీతడు తెల్పిన విశేషము. కవిశిరో భూషణములో లేదు. సూరి దీనిని పరిగ్రహించెను. [1]

'క్వచిత్ సంస్కృతీ యోపి ప్రాణో ప్యతిచ్యుతో భవేత్'

(ఒకానొకచోట సంస్కృత సంబంధమైన యచ్చు తెనుగున లోపించును.) "వాతః, ప్రాయస్తు స్యాత్కి మాదిక స్సృతః" అను సూత్రముల యందలి వా, ప్రాయః అనునవి (గంగను కాసె వంటి సంస్కృతీయ సంధులయందు) ఆచార్యునకు నిష్టము గలదని చెప్పుచున్నవి. కాని భారతమునందు ప్రయోగంబులు గానరావు". [2]

అని ప్రయోగ పరిశీలనముచే సాధికారముగా జెప్పినాడు. దాని నంగీకరించి చిన్నయసూరి "సంస్కృతీయంబునకు సంధి యగునని యథర్వణాచార్యులు చెప్పిరి; గాని దానికిం బూర్వ కావ్యములందు ప్రయోగంబు మృగ్యంబు" అని వ్రాసెను. [3] ప్రౌఢ వ్యాకర్త గూడ ద్విత్రింత్రిణి సీతారామకవి టీకనుండి పలు విషయములను గ్రహించెనని పరిశోధకులు తెల్పియున్నారు. [4]

సీతారామకవి కవిశిరో భూషణములో లేని కారికలనుగూడ కొన్నిటిని సంపాదించినాడు.

"ద్వికం చతుష్కం షట్కం నా ప్యష్టకం వాత్ర విన్యసేత్
ఆవృత్తానా మధికతా త్వైచ్ఛికీ సమతా మతా
నైషాం విషమ విన్యాసః కర్తృ నాయక యోర్హితః.

(ప్రబంధాదులయందు రెండు, నాలుగు, ఆఱు, ఎనిమిది అను విధముగా సమ సంఖ్యలో ఆవృత్తులను (?) ఉంచవలెను. అవృత్తుల

1. బాలవ్యా. సంధి. 4 సూ.
2. అథర్వణ. సంధి. 3 సూ. వ్యాఖ్య.
3. బాలవ్యా. సంధి. 4 సూ.
4. ఆం. కా. విమర్శనము, అథర్వణ. పీఠిక. 43 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



నధికము చేయుట కవి యిచ్ఛాధీనము. కాని యవి సరి సంఖ్యలో నుండవలెను. బేసిసంఖ్యలో నుండుట కవికి, కృతిపతికి హితముగాదు.[1]

ఇతడీ కారికలను వ్యాఖ్యానించుటకు కారికావళి యితర వ్యాఖ్యలనుగూడ చూచినట్లున్నాడు.

'భవేద్రత్రాపి శబ్దస్య క్వచిద్యోగే న సాధుతా'

(ఈ తెలుగునందు శబ్దాంతర సంయోగముచే నొకానొకచోట సాధుత్వమగును. ఉదా :-నునుగాల్లు, మీగాల్లు ఇత్యాదులు శబ్దాంతర సంయోగముచే శృంగార రసమందు సాధువులు. ఈ శ్లోకమును గొందరు మరియొక రీతి నన్వయించెదరు. ఈ తెలుగునందు నొకానొక చోట 'నపి' శబ్దముయొక్క సంయోగమున సాధు యగును అని ఇందుకుదాహరణము :-ఇమ్మగ సర్వలోక జనులెవ్వని యేని ముఖామృతాంశు బింబమ్మున' అని ఆచార్య ప్రయోగము. దీనిని లక్ష్యంబుగా నమర్చి యీరీతి నన్వయించిరి.) అని కారికను రెండు విధములుగా వ్యాఖ్యానించెను. ఇందు మొదటి వాఖ్య అహోబలపతిది[2] రెండవ వ్యాఖ్య ఎవరిదో- ఇట్టిది మఱియొకటి.

'ఉత్తమాదానపి భవేత్ ప్రశ్నాద్యర్థ విశేషదః'

అను కారికను వివరించుచు గ్రంథాంతరమందు

'అన్యతశ్చాపి సభవేత్క్వాచి దర్థ విశేషదః'

అని యున్నది. అని వ్రాసి, దానినిగూడ వివరించెను. మొదటి పాఠమే కవిశిరో భూషణములోనున్నది.[4] రెండవ పాద మెచ్చటిదో?[3]

---

1. అథర్వణ. అజంత. 107, 108 శ్లో.
2. అథర్వణ. అజంత. 91 శ్లో. సూ. వ్యాఖ్య.
3. కవిశిరో. అజంత. నాగరలిపి ప్రతి (1965), 436 పు.
4. కవిశిరో. క్రియ. 45 సూ. వ్యాఖ్య.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



మఱియు నితడు కవిమండనము, వైకృత చంద్రికవంటి లక్షణ గ్రంథములను పరిశీలించినాడు.[1] నీలాసుందరీ పరిణయము వంటి ప్రబంధములను చాటువులనుగూడ ఉదాహరణముగా జూపినాడు.[2] ఇక భారతాది ప్రాచీన గ్రంథముల పరిశీలనము మాట సరేసరి.

పై పరిశీలనముచే తేలిన విషయమది.

సీతారామకవి కారికావళికి అహోబలపతి వ్రాసిన అతి లఘు టీకతో వ్యాఖ్యనుగూడ పరిశీలించినాడు. దానిని పరిష్కరించి వ్యాఖ్యానించినాడు. అనేక ప్రయోగ విజ్ఞానముతో నీపని చేయ చేయగల్గినాడు. అతడు తన పరిశోధనలో కనుగొనిన పలువిశేషములనుగూడ తెలిపినాడు. అవి యనంతర ప్రామాణిక వైయాకరణులకు పాదేయ లయినవి. కావున ఆంధ్ర వ్యాకరణ వికాసములో సీతారామకవి టీక, సహాయముగూడ కొంత గలదని చెప్పవలసి యున్నది.

కారికావళి కహోబలపతి వివరణము, వేఱొక వ్యాఖ్య యున్నవనియు, నహోబలపతి వదలిన కొన్ని కారికలా వ్యాఖ్యలో నున్నవనియు సీతారామకవి టీక మనకు దెల్పిన విశేషములు. ఇంతవఱకు నథర్వణ కారికావళికి చెందిన నారోపణములను బరిశీలించితిమి. ఇక కారికావళీ వివేచనమున బయటపడిన విశేషముల నెరుంగుదాము.

## కారికావళీ విశేషములు

### అథర్వణ కారికావళి చింతామణికే శేష గ్రంథమా?

అథర్వణ కారికావళి నాంధ్ర శబ్ద చింతామణికే శేష గ్రంథమని ఒకరు భావించుచున్నారు.[3] కాని దానికి కొన్ని బాధకములున్నవి.

1. అథర్వణ. సంధి. 5 వ్యాఖ్య, అజన్తము, 60 కారికావ్యాఖ్య.
2. అథర్వణ. హలన్తము 17 వ్యాఖ్య.
3. కళాప్రపూర్ణ వఝల చినసీతారామస్వామిశాస్త్రిగారు, వై. పా. విజ్ఞప్తి యనుబంధము; VI పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



'సంస్కృత భాషలో నపశబ్దముచ్చరించినను, వినినను పాణి నిని గాని, పతంజలినిగాని స్మరింపవలెను. షడ్విధ ప్రాకృతములందు నట్టి పని జరిగినచో వాల్మీకినిగాని, మహేశ్వరునిగాని తలంపవలెను. అని చెప్పుచు నథర్వణుడు :

'ధ్యాయే దత్రతు మామేవ స్మరేత్పండిత సత్తమః' (అప శబ్దోచ్చారణ శ్రవణములు జరిగినచో దెలుగున నన్నే స్మరింపవలెను)[1] అని వ్రాసినాడు. సంస్కృత ప్రాకృత వైయాకరణుల నిద్దరిని స్మరింపవలెనని చెప్పిన యితడు తెలుగున దనను మాత్రమే స్మరింపు డని చెప్పుట గమనింపదగినది. కారికావళి చింతామణికే శేష గ్రంథం కావలెనని కవి యుద్దేశించినచో జింతామణీ కర్తనుగూడ స్మరింప వలెనని చెప్పడా ?

ఈయనుపపత్తిని తొలగించుటకై యొకరు 'ధ్యాయే దత్రతు నావేవ' అను పాఠమునూహించిరి.[2] ఇట్లు పాఠములను మార్చినచో మన భావములు వెల్లడియగును గాని గ్రంథకర్త ఉద్దేశ్యమది యని చెప్పుటకు వీలులేదు గదా ! చింతామణి ప్రణాళికతో సంబంధములేని పద్ధతులు కొన్ని వికృతి వివేకములో గానవచ్చుచున్నవి. చింతామణి;

'అస్తి రను బంధక స్స్యాద్భవిష్యదర్థే వివక్షితో ధాతోః'

(ధాతువునకు భవిష్య దర్థమును వివక్షించునపుడు 'కల' అను నది యనుబంధమగును.) అని భవిష్య దర్థమున ధాతువునకు 'కల'అను ననుబంధమును విధించినది.[3] కారికావళి,

'భావిక్రియాసుయస్య స్యా దేత్వ ఏవ ప్రయోగతః'

1. అథర్వణ. సంజ్ఞ - 5 శ్లో.
2. శ్రీ వఝుల చినసీతారామస్వామిశాస్త్రి, వై. పా. 54 పు.
3. కవిశిరో. క్రియా. 12 సూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



(ప్రయోగము వలన భావి క్రియలందు యకారమునకుఏత్వమే వచ్చును. అని 'పోయెదను' వంటి వానినిగూడ భావి క్రియలుగా వ్యవహరించినది. ఇందు 'కల' యను సనుబంధము లేదుగదా![1] చింతామణి;

"లఘ్వేకాక్షర పూర్వ క్రియాన్తిమస్యా నయో భవేదిద్వా"[2] (అయంతము గానిదియు, లఘువైన యేకాక్షరము చివరి వర్ణమునకు పూర్వమందు గలదియు నగు ధాతువుయొక్క చివరి వర్ణమునకు హ్రస్వేకారము వికల్పముగా వచ్చును) అని తత్సమ దేశ్య క్రియల రెండింటి యందును ఘటియించె, ఘటించె, కనియె, కనె అనురూప ద్వయమును సాధించెను. అథర్వణుడు;

'లఘుద్వ్యక్షర ధాతూనా మించుగ్వా సంధి మశ్నుతే,'

(లఘువైన ద్వ్యక్షర ధాతువుల ఇంచుక్కునకు వికల్పముగా సంధి వచ్చును.[3] అని హరించు, హరియించు నను రూపద్వయమును సాధించెను.

ఇచట చింతామణి ఇత్తును వికల్పముగావిధించుకొనుటద్వారా హరించు, హరియించు వంటి రూపములను సాధించుకొనగా, గారికావళి సంధి వికల్పతచే వీనిని సాధించినది. ఈ రెండు సన్నివేశములును చింతామణి కారికావళులకు గల ప్రణాళిక భేదమును దెలుపుచున్నది గదా!

"ఆంధ్ర శబ్ద చింతామణిలో లేని లక్షణ విశేషములు మాత్రమే కారికావళిలో నగపడుచున్న" వని ఒకరి ప్రతిపాదనము.[4]

1. కవిశిరో. సంజ్ఞ, 20 సూ. వ్యాఖ్యలో. 190 పుట.
2. కవిశిరో. క్రియ. ౩౬ సూ.
3. ప. బా. ల. స. 49 పుట.
4. అథర్వణ. అ. కా. విమర్శనము పావిళ్ళ ప్రతి 12 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కాని చింతామణిలోని విషయముల ననువదించుచు విశేషములను దెలుపు పద్ధతి మనకు గోచరించును.

'వర్ణాగమో విశేషః పురుషేష్వర్థేషు చాపి వచనేషు'

(పురుషములందు వచనములందు నర్థములందు వర్ణాగమము విశేషము) [1] అని చింతామణి చెప్పగా,

'వచన పురుషే చార్థే లోపో వర్ణాగమో మతః'

(వచనమందు బురుషమందు నర్థమందు లోపము వర్ణాగమము సమ్మతము) [2] అని యథర్వణుడు చెప్పెను. ఇచట జింతామణి శ్లోక పాదము ననువదించుటయే గాక లోపముగూడ గలుగునని యితడు దెలిపినాడు.

'ఏదంతతా చ నామ్నా మన్యతరస్యా మియాన్తానామ్'

(ఇయాన్తములగు నామములకు వికల్పముగా నేదంతత గలుగును)[3] అని చింతామణి కన్నియ మొదలగువానికి ఏదంతత్వమును విధించి కన్నె నంటి రూపములను సాధించినది. దీనిని కారికావళి 'ఇయాన్తా స్సాధన శబ్దాః క్వచిదేదన్త తాపి వా (ఇయాన్తములగు శబ్దములు సాధువులు. ఒకచో వికల్పముగా ఏదంతతగూడ గలుగును) [4] ఇచట చింతామణిలోని విషయమనువదింప బడి నప్పటికిని 'నామ్నాం' అను జింతామణి దళము కారికావళిలో దొలగినది. దీనిచే కనియె కనె నంటి క్రియారూపములు సిద్ధించు చున్నవి. మఱియు గారికావళిలోని 'క్వచిత్' అను దళముచే నిట్టి

1. కవిశిరో. క్రియ. 51 సూ. 631 పుట.
2. కవిశిరో. క్రియ, 632 పుట,
3. ఆంధ్ర. అజన్త 61 సూ. 407 పుట.
4. కవిశిరో. అజన్త. 81 సూ. వ్యాఖ్యలో, 412 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



రూపములు సార్వత్రికములుగానని చెప్పినట్లైనది. కాన సందియము వంటిచోట్ల నిత్వమురాదు.

ఇంతకును గారికావళి చింతామణికి మాత్రమే శేషమయినచో నందలి విషయముల ననువదింప నేల ? అనుక్తాంశముల జెప్పినచో జాలదా ? కారికావళి చింతామణికి పూరణాదికమును జేసిన పెక్కు చోట్ల పై తీరుగా చింతామణి విషయము ననువదించియే విశేషమును జెప్పినది.

మూలగ్రంథమందలి సన్నివేశము దెలియుట కీయనువాదము జరిగెననవచ్చును. కాని గ్రంథకర్తకా ఉద్దేశ్యమున్నచో మూల గ్రంథమును పేర్కొనవలెను. గ్రంథమును పేర్కొనక విషయమును మాత్రమనువదించి విశేషములను దెలుపుటచేత గారికావళి ఒక్కగ్రంథమునకు పూరణము చేయదలచలేదనియు నితర గ్రంథస్థ విషయములకుగూడ పూరణాదికము చేయదలచెననియు సూచింపబడినది.

చింతామణికి గారికావళిలో సవరణము, పూరణము, వివరణము కనబడుచున్నట్లే కవిజన సంజీవని మొదలగు పూర్వవ్యాకరణములకు గూడ పూరణాదికము గనబడుచున్నది. ముద్దరాజు రామన;

'సంధిఁగూర్పంగఁ బ్రథమాంత శబ్ద వితతి
పైఁగచట తప లకు వికల్పంబు చెల్లుఁ
గాదు సంబోధ నావ్యయ కర్మధార
యంబుల నచేతనంబుల నబ్జనాభ

అని చెప్పినాడు.[1] దీనిని సంస్కృతీకరించుచు నథర్వణుడు పెక్కు విశేషములను దెలిపినాడు.

1. కవిజన. సం. - 1. 12 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



శ్లో. పరుషావా స్వరూపేణ ప్రథమాన్తో పరిస్థితాః
కాకౌ సమ్బోధనే చాపి హ్యవ్యయే కర్మధారయే
అచేత నార్థకే శబ్దే ఇతి శృంగార భూషణః

(కాకు స్వర సంబోధనా వ్యయ కర్మధారయములందు నచేతన మగు నాదిని గల పరుషములు వికల్పముగ గసడదవ లగునని శృంగార భూషణుడు చెప్పెను.) ఇంతవరకు రామన పద్యమున కనువాదము.

శ్లో. కేచిదాద్యస్య పోవ స్సాన్యస్న చ ప్రాసే యతౌతువా
కేచిద్వయోర్వికల్పత్వం యతౌ సర్వత్రి కేచన
వికృతాః పరుషాశ్చ స్స్యుస్సన ఆద్యపదాదిగాః
నవో గసడ దాన్నే పి పరుషాః ప్రథమా హితాత్
స్యుర్భిన్నాన్న దేవ తస్మాత్తే వినాద్వంద్వం హారేర్మతే [1].

(కొందరు ప్రాసమున సంస్కృత పకారమునకు వకారము రాదు; యతి యందు వికల్పముగా వచ్చునని చెప్పిరి. మఱి కొందరు యతి ప్రాసలు రెండింటియందును వికల్పమనిరి. వేఱొక కొందఱు యతి యందంతటను సంస్కృత పదాది యందున్న పరుషములు గసడదవలగు ననిరి. ప్రథమాహితము కంటె బరమగు బరుషములు సమాసము నందు గసడదవలు గావు. హరి మతమున ద్వంద్వమును విడిచి వ్యస్తపదము లందే గసడదవాదేశము ప్రాప్తించును.) అని యథర్వణుడు రామన చెప్పని పెక్కు విషయములను దెలిపెను. కావున కారికావళికిని జ్ఞ సంజీవనికి గూడ శేష గ్రంథమున వలసి యుండును.

కారికావళిలో లేని పెక్కు కారికలు పరిషత్తు వారి బాల సరస్వతీయమునకు గల మాతృకలలో నొకటియైన గంగయ్యగారి

1. కవిశిరో. సంధి, 24 సూ. వ్యాఖ్యలో, 251 పుట.

(25)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ప్రతియందు, గవి జనాంజన మందు గానవచ్చును. వాని నహోబలపతి గ్రహింపలేదు. దానికి కారణ మవి చింతామణి ప్రణాళికకు మిక్కిలి భిన్నముగా నుండుటయే యని తోచును.

చింతామణి 'ఉన్న' యను ననుబంధముతో గూడిన పోషించుచున్నాడు వంటి వానిని వర్తమాన రూపములుగా వ్యవహరించెను.[1] కాని విన్నకోట పెద్దన వర్తమానార్థమున ప్రథమ పురుషంబునకు నేకవచన బహువచనంబులందు 'ఎడిన్, ఎదరు' అను వానిని విధించి, అరిగెడిన్, అరిగెదరు ఇత్యాది రూపములను సాధించెను.[2]

చింతామణి సంస్కృత వ్యాకరణ పద్ధతిలో ధాతువును ప్రత్యయమును విడదీసి నడుమ ఆగమాదులను విధించినది. కావున నే చింతామణి ప్రత్యయములు సామాన్యముగా నేకాక్షర పరిమితములుగా నుండును. ఈ రెండింటికిని ప్రణాళిక పూర్తిగా భిన్నమగుట స్పష్టము. అథర్వణుడు 'ఎడింశ్చ వర్తమానార్థే ఇంచు శ్చాపి క్వచిద్భవేత్'[2]

(వర్తమానార్థమున 'ఎడిన్' గూడ వచ్చును. దీనికొకచో ఇంచుక్' గూడ వచ్చును.) అని పోషించెడిన్, పోయెడిన్ నంటి రూపములను వర్తమాన రూపములుగా సాధించెను.

'చింతామణి ఉత్వోయుతౌ వనకారౌ స్యాతాం మధ్యోత్తమైకవచనానామ్.'[4] (మధ్యమ పురుషైక వచనమునకు 'వు' వర్ణమును ఉత్తమ పురుషైక వచనమునకు 'ను' వర్ణ మును వచ్చును.) ఇది 'వు' 'ను' అను క్రియా ప్రత్యయము ల విధి. అట్లే 'సర్వేషాం బహువచనే రు

1. కవిశిరో. క్రియ, 11 సూ. 555 పుట.
2. కావ్యా. చూ. 9. 151 పు.
3. ప. బాలస. 50 పుట.
4. కవిశిరో. క్రియ, 25

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఇతి స్యాత్' [1] (అన్ని క్రియలకు బహువచనమున 'రు' అనునది వచ్చును.) అని బహువచనమున రు వర్ణకమును విధించెను.

పెద్దన "భవిష్య దర్థంబున నేక వచన బహువచనంబులకు ను, దురు అను వానిని చెప్పినాడు. [2] ఇచట ఉను, దురు విధింపబడెనని మఱియొకచోట స్పష్టమగును. [3] అథర్వణుడు

శ్లో. ఉన్ స్యా ద్భవిష్య దర్థేవా బహుత్వేతు దురుర్భవేత్
తిర్యగ్గజాది కర్తృత్వేవా స్యాదున్నితి భల్లటః [4]

(భవిష్య దర్థమున ఉన్ వికల్పము, బహుత్వమున 'దురు' వచ్చును. తిర్యగ్గజాదులు కర్తలగు నపుడు ఉన్ వికల్పమని భల్లటుడు చెప్పెను.) అని పెద్దన చెప్పిన దనువదించుచు విశేషమును గూడ చెప్పినాడు. చింతామణి మార్గము పెద్దన మార్గము భిన్నములనియు, నిచట నథర్వణుడు పెద్దన దారిని బయనించె ననియు స్పష్టమేగదా !

కావున కారికావళి కేవలము చింతామణికి శేష గ్రంథమనుట తగదు. అది తనకు బూర్వమునందున్న ఆంధ్ర వ్యాకరణములను బరిశీలించి యందలి విశేషములను గ్రహించుచు, వానికి సవరణము, పూరణము, వివరణము, సంగ్రహణము చేయుచు సాగినదని నిర్ణయింప వలెను.

కారికావళిని జింతామణితో నదికి వ్యాఖ్యానించిన అహోబలపతి కారికావళిని శేష గ్రంథముగా భావింపలేదని పండిత పరిశోధకులు శ్రీ వరుల చిన సీతారామస్వామి శాస్త్రి యిట్లు తెల్పిరి. "అథర్వణ

1. కవిశిరో. క్రియ, 26 సూ.
2. కావ్యా. చూ. 9-154 ప.
3. కావ్యా. చూ. 9-158 ప.
4. ప. బాలస. 51 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కారికావళి చింతామణికి శేష గ్రంథమై యుండగా నా విషయము నహోబలపతి గ్రహింపక యయ్యది చింతామణి వలెనే వేఱొక స్వతంత్ర గ్రంథమని యభిప్రాయపడుట." [1] జరిగెనని వారి తలంపు. ఆ యభిప్రాయము లేకున్నను వ్యాఖ్యాన గౌరవమునకై యహోబలపతి వీలయినంత వరకు చింతామణి సూత్రములతో గారికల నదికి వ్యాఖ్యానించినాడు.

పై బరిశీలనముచే గారికావళి కేవలము చింతామణికి మాత్రమే శేషముగా బయలు దేరలేదనియు, దనకు బూర్వమందున్న వ్యాకరణములు బేర్కొన్న విషయమునకు బూరణాదికమును జేసి త్రిలింగ లక్షణ శేషమయ్యెనని చెప్పవలెను. తాను విశేషమును జెప్పదలచిన స్థలములందు బూర్వవ్యాకరణోక్త సామాన్యాంశముల ననువదించుట ప్రౌఢ వ్యాకరణమున లేనిదియు గారికావళిలో మాత్రము గలదియు నగు విశేషము.

## ఆధార పరిశీలనము

కొన్ని కారికలు కారికావళి చింతామణికే శేష గ్రంథమని నిరూపించునట్లు గనబడుచున్నవి. వానిని పరిశీలింపవలెను.

శ్లో. లోపవిభక్తిక వర్ణా ష్టింట్యాదయో భవన్తీహ
ఋల్వాదే ర్నామ్నాం స్యుస్తే హి విభక్తౌ సమాసేచ

(తెలుగులో 'ంటి' 'టి' మొదలగు లోప విభక్తిక వర్ణము లున్నవి. అవి ప్రాతిపదికల 'రు, లు' మొదలగు వర్ణములకు విభక్తి పరమగునపుడు సమాసమునందును వచ్చును గదా! [2] ఈ శ్లోకములో ప్రసిద్ధర్థకమైన హి శబ్దమున్నది. అథర్వణుడు

1. అథర్వణ అ. కా. విమర్శనము 13 పుట.
2. కవిశిరో. సంధి. 39 సూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



శ్లో. బహవోత్రాస్థి భాషాయాం వర్ణా ఔప విభక్తికాః
ప్రవృత్తిశ్చాప్రవృత్తిశ్చ వికల్పశ్చ క్వచిద్భవేత్
తద్వివేకః ప్రయోగైక శరణ స్యాద్ధిశబ్దతః
యత్రైతే తత్ర తత్సంజ్ఞా నామ్నా మన్యత్ర చాన్యథా [1]

అని వ్రాసెను. ఇందలి మూడవ పాదమునకు "ఔపవిభక్తిక వర్ణా'అనుచింతామణి శ్లోకమున ప్రసిద్ధ్యర్థకమైన హి శబ్దము ప్రయోగింపబడుటవలన నౌపవిభక్తికముల వివేకము ప్రయోగైక శరణము" అని యహోబలపతి వ్యాఖ్య చేసెను. [2] దీని నంగీకరించినచో కారికావళి చింతామణికే శేషగ్రంథమని చెప్పవలెను. ఒక చిన్న పదము నందు కొన్ని వివరించుట యితర గ్రంథములలో జరుగదుగదా !

ఇట్లు చింతామణిలోని శబ్దమును గ్రహించి వ్యాఖ్యానించుట కారికావళిలో సామాన్యముగా జరుగలేదు. ఏదైన ప్రధాన శబ్దమును గ్రహించి యిట్లు వ్యాఖ్యానించెననినచో నుచితముగనే యుండును.

సంస్కృత శ్లోకములలో పాద పూరణమునకై తు, హి, చ, స్మ, హ, వై అను నవ్యయములను వాడుచుందురు. చింతామణిలోని 'హి' యను నవ్యయమును మాత్రమే శ్లోకములో నెత్తికొని కారికావళి వివరించుట వింతగా నున్నది.

చింతామణి ప్రణాళిక వేరు. కారికావళి ప్రణాళిక వేరు. చింతామణి చెప్పిన విషయములను గూడ కారికావళి యనువదించినది. శేష గ్రంథము శేషి గ్రంథములోని విషయముల ననువదించు టెందులకు ? కావ్యాలంకార చూడామణి, కవి జన సంజీవని మొదలగు వాని యందలి విషయములను గూడ కారికావళి యనువదించుచు విశేషములను దెల్పినది. కావున కారికావళిని చింతామణికే శేషమనుట గాని,

1. కవిశిరో. సంధి. 39 సూ. వ్యాఖ్యలో.
2. అందే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



చింతామణి శ్లోకస్థ పదములకు వ్యాఖ్యానము చేయు గ్రంథమని గాని చెప్పుటకు వీలులేదు. మఱిపై కారికకు భావమేమి ?

"ఈ తెలుగున నౌపవిభక్తిక వర్ణములు పెక్కు కలవు. వీనికి నొకచోట ప్రవృత్తి వేఱొకచోట నప్రవృత్తి, యింకొకచోట వికల్పము గలుగును. వీనిని ప్రయోగము వలన మాత్రమే తెలిసికొన వలెనుగదా! ఈ యౌపవిభక్తిక వర్ణము లున్న నామములకు (ప్రాతిపదికలకు) ఆవర్ణవాచక శబ్దమునవలన నౌపవిభక్తికములను పేరు గలుగును. ఆ వర్ణములలేని ప్రాతిపదికల క నౌపవిభక్తికములని పేరు" అని వీనికిభావము చెప్పవచ్చును. [1] కావున కారికావళి చింతామణికే శేష గ్రంథమని నిరూపించుటకే కారికలు సమర్థములు గావు.

అప్పకవీయ చింతామణిలో నాంధ్ర లిపి నుద్ధరించుశ్లోకములు మూడు గలవు. అందు పరుష లిపులకు చెప్పబడిన పోలికలను గొన్నింటిని కారికావళి గ్రహించినది. ఈ సన్నివేశము గూడ కారికావళి చింతామణికే శేషమని సూచించునట్టిదిగా గనబడుచున్నది.

1. అపుడు పై శ్లోకములలో రెండవ దానికిట్లు ప్రతి పదార్థమును జెప్పికొనవలెను. తద్వివేకః = ఆ ఔపవిభక్తికములు ఎచట నున్నవను వివేచనము, ప్రయోగైక శరణః స్యాత్ హి = ప్రయోగమే దిక్కుగా గలది గదా ! (ప్రయోగముల వలన మాత్రమే తెలియదగినది.) యత్ర = ఎచ్చట, ఏతే = ఈ యౌప విభక్తిక వర్ణము లున్నవో, తత్ర = ఆ నామములందు, శబ్దతః = ఔపవిభక్తికమను ప్రత్యయ వాచక శబ్దము వలన, తత్సంజ్ఞా = ఔప విభక్తిక సంజ్ఞ వర్తించును, అన్యత్ర = ఔపవిభక్తిక వర్ణములు లేని చోట ప్రాతిపదికలకు, అన్యథా = ఔపవిభక్తిక సంజ్ఞయుండదు. (అనౌప విభక్తిక సంజ్ఞ ఉండునని యహోబలపతి వ్యాఖ్యానించెను. అట్లు గూడ చెప్పవచ్చును.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



"దరశార్ఙ్గ పిప్పల దళాంకుశ పన్నగ సన్నిభాః క్రమాత్పరుషాః" (శంఖము, శార్ఙ్గము, రావియాకు, అంకుశము, పాము అను వానిని పరుషవర్ణ లిపులు పోలియుండును)[1] 'అని శ్లోక పాదము. 'పఞ్చవర్ణాదయో వర్ణా శఙ్ఖ శార్ఙ్గాది సన్నిభా'ః (అయిదు వర్గములకు నాది వర్ణములు శంఖము, శార్ఙ్గము మొదలగు వానిని పోలియుండును.) అని యథర్వణ వచనము[2] చింతామణిలో జెప్ప బడిన శంఖ శార్ఙ్గముల నెత్తికొని, తక్కినవానిని యాది శబ్దముచే సూచించుట వలన చింతామణిలోని లిప్యుపమానములనే కారికావళి గ్రహించిన దనుట స్పష్టము. ఆది శబ్దముచే జెప్పబడినవేవో చింతామణి శ్లోకమును జూచిన గాని తెలియుట లేదు. గాన నీ కారికలు చింతామణి శేషములుగా భావింప దగినవే.

(ప్రక్షిప్త చింతామణిలో వర్గ ద్వితీయ వర్ణాదులకు స్తంభ రేఖాధిక్యము చెప్పబడినది. దీనిచే ద్వితీయములకు ఒకటి, తృతీయములకు రెండు, చతుర్థములకు మూడు, పంచమములకు నాలుగు స్తంభ రేఖలు వ్రాయవలెననెడి భావము గలుగును.

ఇట్టి లిపియందు రేఖలను లెక్కబెట్టుకొనుటలో భ్రమ కలుగు నవకాశమున్నది. కావున నప్పకవి పై లిపికి కొన్ని నగిషీలు చెక్కి మంచి లిపి యాకృతిని గల్గించినాడు.

సీ. శంఖ శార్ఙ్గ ద్విపాశన దళాంకుశ పన్న గా
కృతులను మీఁద నడ్డ రేఖ
వలపల నొక్కటి నిలుపంగ పరుషంబు
లైదును వరుసఁజెన్నారుచుండుఁ

1. అప్పక. అప్పకవీయ చింతామణి 2 ఆ. 5 శ్లో.
2. కవిశిరో. సంజ్ఞ. 43 సూ. వ్యాఖ్యలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



క్రిందఁగంబము పోల్కి గీటొక్క టిడిన
నాద్యములు రెండవ లిపులై పొసంగఁ
బై నున్న గీటు లిబ్బడి సేయఁ బ్రథమా
క్షరంబులు సరళ వర్ణంబు లగును.

గంట మొక్కటి రేఖాయుగంబు క్రింద
వ్రాసినఁదృతీయమును జతుర్థంబు నగును
నిలువు గీటులు రెండునుంగలిసి తమ్ముఁ
గదియఁదొల్లింటి వనునాసికంబులగును. [1]

ఇందు చింతామణి చెప్పిన పరుషములకు పైన వలపల అడ్డగీత (తలకట్టు వంటిది) చేర్చబడినది. చింతామణి చెప్పిన స్తంభ రేఖ క్రింద చేర్చనలెననుటచే 'ఛ, థ' మొదలగు వర్ణముల కిచ్చు ఒత్తు వంటిది అన్ని వర్గ ద్వితీయముల కలదని చెప్పినట్లైనది. ఇవి నేటికిని మన లిపిలో నున్నవే. పైన రెండు గీతలు (స్తంభ రేఖలు) పెట్టినచో ప్రథమ వర్ణములు తృతీయము లగుననియు, క్రింద స్తంభ రేఖలు రెండు వ్రాసినచో తృతీయాక్షరములు చతుర్థములగుననియు, సరళాక్షరములకు, వర్గ చతుర్థాక్షరములకు స్పష్టముగానున్న లిపి నీతడు తెలిపెను. కలిపిన రెండు దండ రేఖలను జేర్చినచో పరుషములే అనునాసికము లగునని యితడు చెప్పెను. ఇతని సంస్కరణములో స్పష్టత ఉన్నది. కాని చింతామణిలో చెప్పబడిన పరుషములకు 'మీద నడ్డరేఖ జేర్చుట' అథర్వణుని కనవసరమన్పించినది. చింతామణి సరిగా చెప్ప కుండ విడిచిన ద్వితీయాదులకు లిపి నేర్పరచిన చాలుగదా! మరల ప్రథమ వర్ణముల కీ మార్పెందులకు? ఈ ఉద్దేశ్యముతో నతడు

శ్లో. పఞ్చవర్గాదయో వర్ణా శ్శృఙ్గ శార్ఙ్గాది సన్నిభాః
తిర్యగ్రేఖాయుజశ్చోర్ధ్వం దణ్డ రేఖాన్వితా అధః
త ఏవచ ద్వితీయా స్స్యుః......

1. అప్పక. 2-34 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



(అయిదు వర్గలకు ఆది యందుండు వర్ణములు శంఖశార్ఙ్గాదుల వలె నుండును. వీనికి పైన అడ్డుగీత, క్రింద దండరేఖ జేర్చినచో వర్గ ద్వితీయములకు కలుగునని చెప్పినాడు. ఈ మార్పుచే యీ లిపి చింతామణిని సహకరించునది గాక పూరించునది యగును.

కాని అప్పకవి లిపి పద్యములను అథర్వణుని లిపి కారికలను జూచిన అహోబలపతి, అప్పకవీయానుగుణముగ కారికలను గూడ వ్యాఖ్యానించుటచే అథర్వణుని అభిప్రాయము వ్యక్తము కాలేదు.[1] 'శిర్యే గ్రేఖాయుజశ్చోర్ధ్వం' అను దళమును పై పాదమున కన్వయించుట అహోబలపతి అప్పకవీయాను గుణముగా జేసిన పని కాని శ్లోక రచనా సరణిని జాగ్రత్తగా బరిశీలించినచో నిది వర్ణ ద్వితీయములలోనికే అన్వయించు ననిపించును.

ఈ సవరణము కొఱకే అథర్వణుడీ కారికలను వ్రాసి యుండును. కావున నీ లిపి కారికలు చింతామణికి శేషములయినవి. కాని యిచట అప్పకవి చెప్పిన లిపి నంపుకొనుటచే చింతామణికే శేషములని చెప్పుటకు వీలులేదు.

అథర్వణ కారికావళిలో కొన్ని కారికలు తచ్ఛబ్దాదికము చేర్చబడినవి. అవి చింతామణి సూత్రములతో నన్వయింపనిచో అర్థ విహీనముల వలె గన్పట్టుచున్నది. అట్టివి గూడ కారికావళి చింతామణికే శేషమని నిరూపించుచున్న వనిపించును. అట్టి వానిలో గొన్నిటిని పరిశీలింతము.

“తత్ర తృతీయా షష్ఠీ చ విభక్తీ సమ్మతే ఉభే” (అచట తృతీయా షష్ఠీ విభక్తులు రెండును మాకు సమ్మతములు.) ఇందలి తత్ర యను దానికి “కర్మణ్యాను బంధ స్యాన్యత్పతిధాతుః కర్తృవచ్చ

1. కవిశిరో. సంజ్ఞ. 43 సూ. వ్యాఖ్యలో.



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



తద్విధయః" యను సూత్రోక్త విధిచే వచ్చిన పడు అనునది పరమగుచుండగా" అని వ్యాఖ్యాత వ్రాసెను.[1]

కాని 'పడు' అను ననుబంధము పరమగునపుడు ఒకే అర్థమున తృతీయా షష్ఠులు వచ్చుట కుదురదని కళాప్రపూర్ణ శ్రీ వఝల చిన సీతారామస్వామి శాస్త్రి చెప్పినారు.[2] 'మాచే ఘటింపబడియె' అను వాక్యమున 'మేము' కర్త అగును. 'మాకు ఘటింపఁబడియె' అను వాక్యమున కర్త అధ్యాహార్యము. 'మాకు = మా కొఱకు' అని చెప్పవలెను. 'నీచే మాకు ఘటింపబడియె' అని యుండవచ్చును. పడ్వనుబంధము పరమగునపుడే కార్థములో తృతీయా షష్ఠు లుపయోగించుట కుదురదని తేలినది. భిన్నార్థములలో 'మా వలన ఘటించబడెను' 'దాని యందు ఘటింపబడియె' అను విధముగా నితర విభక్తులను గూడ నుపయోగింప వచ్చును. కావున పడ్వనుబంధము పరమగునపుడీ విధి వ్యర్థమగుచున్నది. ఈ కారిక ప్రేరణార్థమునకు సంబంధించినదని శ్రీ శాస్త్రిగారు చెప్పిరి.[3] 'అప్రేరణ కర్తృ వాచకము ప్రేరణమున ద్వితీయాంతము కానపుడు కొన్ని యెడల దృతీయాంతమును, గొన్ని యెడల షష్ఠ్యంతమును నగుట సమ్మతి' మని దీనికి వారు తాత్పర్యమును వ్రాసిరి. 'అప్రేరణ కర్తృవాచకము ప్రేరణమున ద్వితీయాంతమగుటయు, గానపుడు తృతీయాంతమగుటయు సంస్కృత వ్యాకరణముల నుండి తెలియగలదు. అట్లు ద్వితీయ రానపుడు తృతీయ మాత్రమే వచ్చుటకాక కొన్ని యెడల షష్ఠివచ్చుటయు గలదని చకార స్వారస్యమున నెన్ననగు'నని వారు వివరించిరి. ఉదా:-అప్రేరణమున:- భరతుడు రాజ్యము నేలెను. ప్రేరణమున :- రాముడు భరతునిచే రాజ్యము నేలించెను.

1. శ్రీ ద్వితింత్రిణి సీతారామకవి. అథర్వణ. క్రియ, 23 శ్లో. వ్యాఖ్య.
2. ఆం వ్యా. సం. సర్వస్వము 2 సం. 974, 975 పు.
3. అందే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఇది తృతీయ కుదాహరణము. ఇక షష్ఠికి అప్రేరణమున :- రాముడు రామాయణమును వినెను. ప్రేరణమున :- కుశలవులు రామునకు రామాయణమును వినిపించిరి. ఈ స్థానములలో సంస్కృత మర్యాదననుసరించి ద్వితీయ వచ్చినచో 'రాముడు భరతుని రాజ్యము నేలించెను. కుశలవులు రాముని రామాయణమును వినిపించిరి' వంటి వాక్యములగును.

వీరి కారిక "నతుణౌ భవేచ్చలోపోన్యార్థే యో న ర్తతే పరే తస్మిన్" అను ప్రేరణార్థ విషయమను దెలుపు సూత్రములకు శేషమను చున్నారు. [1] 'ణిజర్థమున (ప్రేరణార్థమున) వచ్చిన ఇంచుక్ పరమగు నపుడు పూర్వ సూత్రము చే జెప్పబడిన లకారాదేశద్వయము రాదు. ఆ ణిజర్థకమయిన ఇంచుక్ పరమయినపుడు స్వార్థేంచుగాగమము నకు లోపము కలుగును' అని దీని భావము. పై కారికను.

శ్లో. ణిజన్తాదపి కేచిత్తు ణిచమాహు రనీశ్వరాః
కేచిత్తు ణిచ మిచ్ఛన్తి ధాతో శేవా శ్రుతాగమాత్

(కొందరు స్వతంత్రులు ప్రేరణాన్తములకంటే మరల ప్రేరణ ప్రత్యయము వచ్చుననుచున్నారు. మఱికొందరు ప్రేరణ ద్యోతకమగు ఆగనుము శ్రుతము కాని వానికే ప్రేరణ ప్రత్యయమును కోరు చున్నారు) అను కారికలకు గూడ శేషము కానచ్చును. కావున నీ కారిక కాంకాసలి చింతామణికే శేషగ్రంథమని నిరూపింపలేదు.

"తత్రోభయోర్బ వేదేకోలకార ఇతి కేచన" అను సూత్రమును

'రంజతి ఘటాద్యదీనాం బిందోశ్చస్య పిలావు భౌ భవతః' అను సూత్రముచే వచ్చిన లకార ద్వయమందు గొందఱు లకారం బొక్కటియ యగుననిరి. ఉ:- పాటిలి, వర్తిలి, భాసిలి ఇత్యాదులు. అని టీకా కర్త వివరించెను. [2]

1. అందే.
2. అథర్వణ. క్రియ. 13 శ్లో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఈ టీకను బట్టి పై కారిక చింతామణి సూత్రమునకు శేష మనిపించును. అథర్వణుని కారికలు మన కహోబల పండితీయమును గంగయ్యగారి బాలసరస్వతీయ ప్రతియందు, కవిజనాంజనమందు గూడ కానవచ్చుచున్నవి. అహోబల పండితీయములో లేనివి కొన్ని యా గ్రంథములందున్నవి. అహోబలపతి అథర్వణ గ్రంథములో సారమును మాత్రమే గ్రహించుచున్నానని చెప్పెను. [1]

'కేషాంచిదపి ధాతూనా మిల్లుక్ స్వార్థే ప్రకీర్త్యతే'

(కొన్ని ధాతువులకు స్వార్థమున 'ఇల్లుక్' చెప్పబడును) [2] అనుసూత్రము 'రంజిల్లు' ఇత్యాది రూపములను సాధించినది. అచట 'తతోభ భయోర్భవే ద్వేకో లకార ఇతి కేచన' (అచట రెంటికి నొక లకారము వచ్చునని కొందరనిరి.) అను కారిక చే నొక లకారమే నిలి చినది. చింతామణి 'భవతి క్రియా పదానాం త్రివిధానామించుగా గమః' (మూడు విధములగు క్రియలకు ఇంచుగాగమము వచ్చును.) అని ఇంచుగాగమమును విధించెను. [3] ఆ యించుక్కు నందలి బిందు పూర్వక చకారమునకు 'ంజటి ఘట్యాదీనాం' అను సూత్రముచే లకార ద్వయము నాదేశముగా విధించినది. అథర్వణుడీ పద్ధతిని వదలి 'ఇల్లుగాగమమును విధించెను. ఇచట చింతామణి ఒక విధముగా సాధించిన దానిని కారికావళి వేఱొక విధముగా సాధించినది.

ఈ కారికకు చింతామణి ప్రణాళికకు వైరుధ్యము వచ్చినందు వలన దీని నహోబలపతి వీడియుండును. కాన 'తతోభభయోః' ఇత్యాది కారిక చింతామణికి శేషము కాదు.

---

1. కవిశిరో. పీఠిక. 81 శ్లో.
2. ప. బాలస. 46 పుట.
3. కవిశిరో. క్రియ. 13 సూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



"దుదీతిర్యగ్జడ స్త్రీషు శేషస్వర్థే ష్వేకతాంగతౌ; (స్త్రీ తిర్యగ్జడ వాచకములకు ఆయా యర్థములయందు దుది వర్ణకము లేకత్వమును పొందుచున్నవి.) ఇందు "శేషస్వర్థేషు = వ్యతిరేకార్థే ల్పటిల టిడు జ్స్యాత్' (త్రస్యర్థే పునర్దుదీ భవతః అను సూత్రముచే నుక్తంబులైన వ్యతిరేక భవిష్యద్వర్తమానార్థములయందు" అని టీకాకర్త వ్రాసెను. ఈ టీకచే నీ కారిక చింతామణికే శేషమని తోచును.[1]

కాని చిలుక పలికినది అనుచోట భూతార్థమున గూడ దివర్ణకము వచ్చుచున్నది. అది పై వ్యాఖ్య ప్రకారము సాధువు కాక పోవలసి వచ్చును. అథర్వణుడు 'ఉన్ స్యాద్భవిష్యదర్థేవా బహుత్వే తు దురుర్భవేత్' (భవిష్యదర్థమున) ఏకవచనమున ఉన్ వికల్పముగా వచ్చును. ఆ యర్థమున బహుత్వమునందు 'దురు' వచ్చును)[2] 'తిర్యగ్జడాది కర్తృత్వే స్యా దున్నే వేతి భల్లటః (తిర్యగ్జడాదులు కర్తలుగా నున్నపుడు క్రియకు ఉన్ మాత్రమే వచ్చునని భల్లటుడు చెప్పెను.

'దుదీతి తిర్యగ్జడ స్త్రీషు తే ష్వర్థే ష్వేకతాంగతౌ (తిర్యగ్జడ స్త్రీ వాచకములు కర్తలుగా నున్నపుడు ఏకత్వార్థమున 'దు,ది' అనునవి ఆయా యర్థముల యందు వచ్చును) అని వ్రాసెను.[3] చేయును, చేయుదురు వంటి రూపములను చిన్నకోటపెద్దన భవిష్యదర్థకములుగా వ్యవహరించెను.[4] పై కారికలవిధి పెద్దన పద్ధతికి సన్నిహితముగా నున్నది.

చింతామణి 'భూతార్థానాం తు నః క్రియాణాం స్యాత్' అని 'న' వర్ణకమును విధించినది గదా! త్రస్యర్థే పునర్దుదీ భవతః' అను

1. అథర్వణ. క్రియ. 5 శ్లో.
2. కవి. అం. 120 పు.
3. కవి. అం. 121 పుట.
4. కావ్యా. నా. 9 ఉ. 154 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



సూత్రముచే నచట గూడ దివర్ణకము వచ్చినచో నేటి 'చేసింది' అను క్రియా రూపమునకు పూర్వరూపమైన చేసినది వంటి రూపములు గూడ సిద్ధించును.

తచ్ఛబ్దమునకు 'పూర్వ పరామర్శ, బుద్ధిస్థ పరామర్శ' అని రెండు విధములుగా నర్థము చెప్పు సంప్రదాయమున్నది.[1]

'దుదీతిర్యగ్జడ స్త్రీషు' అను కారిక యందలి 'తేష్వర్థేషు' అను దళము చే బుద్ధిస్థ పరామర్శరీతి ననుసరించి చింతామణిలోని సూత్రార్థమును టీకాకారుడు పరామర్శించెను. కాని 'ఆయాయర్థముల యందు' అని మాత్ర మర్థమును చెప్పినచో భూతార్థమునందును దివర్ణకము వచ్చుట కభ్యంతరములేదు. ఉదా :- చేయగలదు, చేసినది, చేయుచున్నది, చేయదు. కావున వీనిని చింతామణి సూత్రముతో నన్వయింపవలసిన అవసరము లేదు.

'ఉన్ స్యాత్' 'తిర్యగ్జడాది కర్తృత్వే' అనెడి

కారికలు కవిశిరోభూషణములో లేవు. అని చింతామణి ప్రణాళికకు విరుద్ధములు చేయున్ వంటి వానిని చింతామణి తద్ధర్మార్థములుగా వ్యవహరించును.

ప్రథమైక వచన లోప స్తద్ధర్మా తీతయోః క్రియాణాం స్యాత్[2] అని యిట్టి వానికి ప్రథమైక వచన లోపమును చింతామణి చెప్పికొనినది. కావుననే యహోబలపతి వీనిని వీడి యుండును.

"యద్వ్యస్య సహయోగస్య ద్రూప మేవం న విద్యతే" అనెడి కారికను టీక యిట్లు వివరించెను. 'తిర్యగ్జడేషు కర్తృషు బహువచనం

1. బాలమనోరమా "తదుక్తిః" అను దళమునకు వ్యాఖ్య; సిద్ధాంత కౌముదీ వ్యాఖ్య వారాణసీ: మోతీలాల్ బనారసీదాస్, (1961), 1 శ్లో. వ్యాఖ్య.
2. కవిశిరో. క్రియ. 18 సూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



చైక వచనమేవ స్యా ద్భూతే తద్ధర్మే చ' అను సూత్రము వలన భూతార్థ తద్ధర్మార్థములయందు దిర్యగ్జడములు కర్తలగు చుండగా బహువచనం బేక వచనము గుననుచో శబ్దద్వయ మేక క్రియ యందన్వయించు నపుడేక వచనము గాదు.

ఉదా :- కాంచిరి తామరయు నెలయు ఘన సుఖ వృత్తుల్ ఇత్యాదులు"[1] ఇచట గూడ టీకా కర్త కారికా పాదమును చింతామణితో నన్వయించెను. కవిజనాంజన కారికలలో "తిర్యగ్జడాది కర్తృత్వే స్యాదు న్నే వేతి భల్లటః"[2] అను దానితో నిది యన్వయింపదగినది. భవిష్య దేకవచనమున (ఇది నేడు తద్ధర్మముగా వ్యవహరింపబడుచున్నది). 'ఉన్' అనునదియు, దాని బహువచనమున 'దురు' అను ప్రత్యయము వచ్చునని చెప్పిన తరువాత తిర్యగ్జడాదులు కర్తలుగా నున్నచో 'ఉన్' మాత్రమే వచ్చుననుటచే బహుత్వమున గూడ ఏకత్వ వాచకమగు నిదియే వచ్చునని చెప్పినట్లైనది. ఈస్థితిలో "రెండు శబ్దము లొకే క్రియ యందన్వయించునపు డేక వచనము గాదని యీ కారిక నిషేధించెను. కావున నిది చింతామణికి శేషము గాదు.

ఈ పరిశీలనము వలన అథర్వణ కారికావళి చింతామణికి మాత్రమే శేషగ్రంథము కాదని తేలినది.

## అథర్వణ కారికావళి సమగ్రముగా లభించినదా ?

గంగయ్యగారి ప్రతిలో క్రియాపరిచ్ఛేదము నుండి మాత్రమే అథర్వణ కారికలు కనబడుచున్నవి. క్రియా పరిచ్ఛేద వ్యాఖ్యాన మాత్రము మద్రాసులోని అముద్రిత గ్రంథాలయము నందున్నది.[3]

1. అథర్వణ. క్రియ. 6 శ్లో.
2. కవి. ఆం. 121 పు.
3. మద్రాసు విశ్వవిద్యాలయమందున్న అముద్రితగ్రంథాలయములో గవ. సి. పి. బ్రౌన్‌దొర సంపాదించి వ్రాయించిన డి. 1237

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



దానికి, ప్రౌఢుద్వార సంపాదించిన బాలసరస్వతీయమునకు భేదమున్నది. కావుననే దానిని గూర్చి విషయసూచికలో ఆంధ్ర శబ్ద చింతామణి స టీకా గ్రంథము అని వ్రాసిరి. అందు గంగయ్యగారి ప్రతిలో నున్న అథర్వణ కారికలు గనబడును. కవి జనాంజనములోగూడ కారికలు కానవచ్చును.

అహోబలపండితుడు వదలినవియు సంజ్ఞా సంధ్య జాత హలంత విశేషములను తెల్పినవియు నగు మఱికొన్ని కారికలుండి యుండ వచ్చును. అవన్నియు నృసింహపండితుడు వ్రాసిన అథర్వణ కారికా వళి వ్యాఖ్య మొత్తము దొరకినగాని లభింపవు. అప్పటివరకు అథర్వణ కారికావళి సమగ్రముగా లభించునని చెప్పుటకు వీలులేదు.

'అన్యత్రాపి భవేదైక్యం క్వచిత్సుకవి సమ్మతేః' (ఒకచో సుకవి సమ్మతిచే ఇతర ప్రదేశమునందుగూడ నైక్యము గలుగును).[1] ఇది యథర్వణ కారిక. "ప్రథములు గపి ద్విసుల్వోః[2] అను సూత్ర ముచే సమీపమున సద్విత్వంబులగు సులు వర్గంబులలో ప్రథమ వర్ణంబులకు లోపము వచ్చునని యుండగా సమాసేతర స్థలమునం దొకానొకచో బూర్వకవి సమ్మతము వలన ప్రథము వర్ణలోపంబు గలుగును. ఉదా :-ఇలుసేకిన్ అని దీనిని టీకాకారులు వివరించిరి.[3]

---

207 పుట అథస్సూచిక తరువాయి

బౌండులో డి. 1737 నన్నయభట్టీయము మూల మాత్రము; 1249 - బాలసరస్వతీయము, ఆంధ్ర శబ్ద చింతామణి స టీకా గ్రంథము (క్రియాపరిచ్ఛేదవ్యాఖ్యానము మాత్రము), 1242-కవి శిరోభూషణము వ్రాత ప్రతులున్నవి.

1. అథర్వణ. సంధి. 29 శ్లో.
2. కవిశిరో. సంధి. 28 శ్లో.
3. అథర్వణ. సంధి. 27 శ్లో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఇట కారిక చింతామణి సూత్రముతో నన్వయింపబడినది. కారికావళి శేషగ్రంథమయినను ఇతర గ్రంథములతో నిట్లన్వయమునందు రీతి దానియందు లేదు. గంగయ్యగారి చింతామణీ వ్యాఖ్యా ప్రతిలో క్రియాపరిచ్ఛేదమునకు పూర్వము కారికలుదాహరింప బడలేదు. కావున దీనితో నన్వయించదగిన కారికగల గ్రంథము లోపించినదని చెప్పవలసి యున్నది.

పరిశీలించినచో పై సూత్రమునకు కారికకు అన్వయము లేదని వెల్లడి యగును. చింతామణి సూత్రము న్న, ల్లు, అనువానిలో నొకదానికి లోపమును విధించినది. కారిక ఇతర స్థలములందు ఏకత్వమును విధించుచున్నది. కారిక చింతామణితో నన్వయించునట్లు రచింపబడవలెనని నచో 'అన్యత్రాపి భవేల్లోపః క్వచిత్సుకవి సమ్మతేః' అను రీతిలో నుండవలెను. అట్లు లేదుగాన పై సూత్రముతో నన్వయించునట్లు కారిక రచింపబడలేదనుట స్పష్టమే.

"అకర్మకేషు తు స్వార్థేంచుకో లోపో విధీయతే."[1] ఇది యథర్వణ కృతిముగాదని భావించి టీకాకారుని యిట్లు విమర్శించిరి.

"అహోబలపతి సందర్భవశమున నొకచో వ్రాసియున్న "అకర్మకేషు స్వార్థేంచుగాగమ లోపో విధీయతే" అను వచనమును టీకాకర్త కారికగా వ్రాసి వ్యాఖ్యానము చేసియున్నాడు. ఈ కారిక "నతుణౌ భవేచ్చ లోపో ణ్యర్థే యో వర్తతే పరే తస్మిన్" అను చింతామణిసూత్రము చెప్పుచున్న విషయమునే ప్రతిపాదించుచున్నది. ఈ కారిక యీ వఱకున్న కారికావళి మాతృకలలో నగపడదు. రెండు గ్రంథములును నేకగ్రంథమే యను తలంపు వీరికి దృఢముగానున్న యెడల నిట్లు వ్యాఖ్యానముచేసి యుండరనియు, మఱియు రెండు గ్రంథములును యథా సందర్భముగా జోడించియే యుందురనియు

1. అథర్వణా. క్రియ. 8 శ్లో. టీక.



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



జెప్పవలసి యున్నది." [1] చింతామణిని కారికావళిని ఏక గ్రంథముగా (అనగా చింతామణికి మాత్రమే కారికావళిని శేష గ్రంథముగా) భావించుటచే వీరిట్లు విమర్శించిరి. కేవలము చింతామణికి మాత్రమే కారికావళి శేషగ్రంథమని చెప్పుటకు వీలులేదు. భాషాభూషణాదికము నకు గూడ గారికావళి శేషగ్రంథముగా వ్యవహరించినది. చింతామణి ప్రణాళిక కారికావళి ప్రణాళిక భిన్నములు. కావున చింతామణి కారికా వళులలో ప్రణాళికా భేదముచే బునరుక్తులు కొన్ని కలిగినవి. "కావున చింతామణి సూత్రము చెప్పుచున్న యర్థమునే ప్రతిపాదించు చున్నందున యీకారిక అథర్వణ కృతము కాద"ని చెప్పుట కుదురదు.

సీతారామకవి పలుగ్రంథములను ఇతర వ్యాఖ్యలను గూడ పరిశీలించినట్లు తెలియుచుండుటచేత కొన్ని కారికలు కారికావళి మాతృకలలో లేకున్నను ఇతర గ్రంథములనుండి స్వీకరించి యుంచ వచ్చును. [2] అహోబలపతి వాక్యమును టీకాకర్త యేమియు సవరించ లేదనియు వ్రాతప్రతులలో నదియిట్లే యున్నదనియు ఆచార్య అమ రేశంరాజేశ్వర శర్మగారు తెలిపియున్నారు.[3] ఇది గంగయ్యగారి ప్రతి యందు గూడ నుండుటచే అహోబలపతి వాక్యము కాదని చెప్ప వలెను. [4] అథర్వణుడు వ్యాకరణ గ్రంథకర్త "ఈ కార్యము కలు గును, కలుగదు" అను రీతిని విధి నిషేధాత్మకముగా చెప్పుటకు స్వతంత్రింపగలడు.

---

1. అథర్వణ. అ. కా. విమర్శనము, 24, 25 పుటలు.
2. ద్వితింత్రిణి సీతారామకవి అథర్వణ కారికావళికి చేసినదేమి ? వ్యా. చూ.
3. ఆం. వ్యా. వికాసము 2 భా. 10 పు.
4. ప. బాలస 47 పు కవి. అం. 114 పుట. ఆంధ్రశబ్ద చింతామణి టీక, క్రియాపరిచ్ఛేదము 85 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అహోబలపతి వ్యాఖ్యాత మాత్రమే. కావున తాను చింతామణియందు, కారికావళియందు ప్రతిపాదించిన విషయములను వివరించును. వైరుధ్యములను సమన్వయించుచు సుదాహరణములను జూపును.

ఆ రెండు గ్రంథములందును లేని విశేషాంశములు తనకు స్ఫురించినను వానిని నన్నయగారి ప్రయోగములను జూపి ప్రమాణీకరించును. అంతియేగాని విధి నిషేధాత్మకముగా జెప్పడు. [1] ఈ కారిక వంటి యథర్వణ కారికలు కవిశిరోభూషణములో మఱికొన్ని కలవు.

క్వచిన్మనుజ సంజ్ఞాయాం డు జ్ఞాన్త్రాన్న విధీయతే [2]
హ్రస్వోహి నాతి సామీప్యే నాతి దూరే విధీయతే [3]
నైపుణ్య వాచకత్వేన పేరుశబ్దో విధీయతే [4]
క్వచిత్ప్రత్యయ యోగేపి తథాత్వ మభిధీయతే [5]

ఇట్టి వాక్యము లహోబలపతి రచనలో మృగ్యములు. పైన విమర్శకులు చింతామణి చెప్పిన యర్థమునే కారిక ప్రతిపాదించుచున్నదనినారు. కాని యిచట ప్రణాళికా భేదమున్నది. నతు ణా విత్యాది సూత్రము అకర్మక సకర్మక క్రియల భేదములను గురించి చెప్పలేదు. కారికలలో వీని ప్రస్తావనము కలదు. [6]

నతుణా భవేచ్చ లోపో న్యర్థే యో వర్తతే పరేతస్మిన్ [7]
(రంజతి ఘట్యాదీనాం బిందోశ్చస్యాపి లావు భా భవతః [8] అను

1. వికృతి వివేకమహోబలపండిత రచితమా ? అను వ్యాసము చూ.
2. కవిశిరో. 483 పు. 3. కవిశిరో. 442 పు.
4. కవిశిరో. 417 పు. 5. కవిశిరో. 220 పు.
6. కవిశిరో. ఆ. ర. సం. (1965), 624, 600 పు.
7. కవిశిరో. క్రియ. 40 సూ. 8, అందే 39 సూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



సూత్రముచే విధించబడిన లకార ద్వయాదేశము ణిజర్థమందురాదు. ణి జర్థకేంచుగాగమము పరముగా నుండగా నంతకుముందున్న యించుగాగమము లోపించును.) అని చింతామణి ణిజర్థకము పరముగా నుండగా ముందున్న యించుక్కునకు లోపమును జెప్పినది. కారిక 'అకర్మకేషుతు స్వార్థేంచుకో లోపో విధీయతే' (అకర్మక ధాతువుల యందు స్వార్థేంచుగాగమునకు లోపము విధింపబడుచున్నది.) అని యకర్మక ధాతువుల స్వార్థేంచుక్కునకు లోపమును విధించినది. 'నతుణౌ' ఇత్యాది చింతామణి సూత్రములో ఇంచుక్కునకు లకార ద్వయాదేశము నిషేధింపబడినది. 'రంజతి' ఇత్యాది సూత్రముచే బిందుపూర్వక చకారమునకు .లకార ద్వయాదేశము విధింపబడినది. 'భనతిక్రియాపదానా' మను సూత్రముచే ఇంచుగాగమము విధింపబడినది.[1] ఇంచుగాగమమును విధింపనేల ? అందలి బిందుపూర్వక చువర్ణమునకు లకార ద్వయాదేశమును చేయుటయేల? యని సౌలభ్యాపేక్షతో 'కేషాంచి దపి ధాతూనా మిల్లుక్ స్వార్థే ప్రకీర్త్యతే'[2] (కొన్ని ధాతువులకు స్వార్థమున ఇల్లుక్ అనునాగమము వచ్చును) అను కారికలో ఇల్లుగాగమము విధింపబడినది. ఈ కారిక చింతామణి ప్రణాళికకు పూర్తిగా విరుద్ధమని గమనించినందువలననే పై విమర్శకులు ఇదియు నాథర్వణీకము గాదని తిరస్కరించిరి.[3]

పై పరిశీలనము వలననీ కారిక అథర్వణునిదేయని తెలియుటయే గాక కారికావళి మార్గమునకు చింతామణి మార్గమునకు గల భేదము గూడ స్పష్టపడినదిగదా !

కవిశిరోభూషణములో లేనికారికలు పలు గ్రంథములలో లభించుటచేత; కారికావళితో నన్వయింపవలసిన కొన్ని కారికలు

1. కవిశిరో. క్రియ. 13 సూ.
2. ప. బాలస. క్రియ. 5వ శ్లో. వ్యాఖ్యలో 48 పు.
3. ఆం. చిం. వి. పరిశోధనము. అనుబంధము 9 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



లభింపకుండుటచేత, కారికావళి మార్గము చింతామణి మార్గము భిన్నములని తెలియుచుండుటచేత కవిశిరోభూషణముద్వారా లభించుచున్న కారికావళి అసమగ్రమని వెల్లడియగుచున్నది.

## అథర్వణ కారికావళి దురవగాహముగ నుండుటకు కారణము

అథర్వణ కారికావళి "యనుక్రమణిక లేని లక్షణ పరంపరలతో నిండి యుండుటచే నిద్దాని యర్థము దురవగాహమై యుండెను."[1]

కారికలను "అహోబలపతి వ్యాఖ్యానం నుండి వేరు చేసి చూస్తే (వీనికి) అర్థ సందర్భాలే తెలియవని ..." పరిశోధకులు తెలిపినారు.[2]

ఇట్లుండుటకు కారణమేమియని పరిశీలింపవలసి యున్నది. తెలుగు వ్యాకరణములలో కవిజన సంజీవని రచనతో నొక కొత్త పద్ధతి బయలుదేరినది. పూర్వ వైయాకరణులు చెప్పనివి తాను గుర్తించినవియు నగు విశేషముల నుదాహరణములతో దెలుపుట ఆ పద్ధతి.

ఇతరులు చెప్పనివి మాత్రమే చెప్పుచుండుటచే నిందొక స్వతంత్ర ప్రణాళిక ఉండు నవకాశము లేదు. దొరికిన విశేషములన్నిటిని వీలయినట్లు కొన్ని విభాగములుగా జేసి గ్రథించుట యీ పద్ధతిలో కనప్పట్టును. కవిజన సంజీవనిలోని యతి పద్ధతి యను పేరు గల ప్రథమ తరంగములో 1, 2 లక్షణములు ప్రాసలకు చెందినవి. (5,9 పద్యాలు) తరువాత గసడదవాదేశ సంధికి చెందిన లక్షణము చెప్పబడినది. (12 పద్యము).

1. శ్రీ వఝుల చిన సీతారామస్వామి శాస్త్రి, 'అ. కా. విమర్శనము అథర్వణ 5 పుట.
2. డా. ఆకురాతి పున్నారావు, సం. ప్ర. వ్యాకరణాలు పుట 390.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఇట్టిచోట సరిగా విభాగము జరుపవలెననినచో ఒక్కొక్క లక్షణమును గూడ ఒక విభాగముగా చేయవలసి రావచ్చును. కావున విశేష లక్షణములను మాత్రము చెప్పు గ్రంథములో విభాగము చేయుట క్లిష్టము. విశేష లక్షణములను మాత్రము చెప్పునపుడు పూర్వులు చెప్పిన దానికి సవరణము, పూరణము గూడ చేయవలసి వచ్చును.

రామన అర్ధబిందు ప్రాస విషయమున "అనంతుడు చెప్పిన రీతి టపల మాత్రమే కాదు. అన్నింటికి జెప్ప వచ్చు"నని,అనంతుని లక్షణమును పూరించెను. [1] అథర్వణుడు రామన వలెనే విశేష లక్షణములను వ్రాయుటతో గూడ పూర్వ లాక్షణికుల మతములను సవరించుట, పూరించుట, చేసెను. అంతియేగాక విస్తృతముగా చెప్పిన వానిని అటనట సంగ్రహించెను. తాళ్ళపాక చిన తిరుమలయ్య వ్రాసిన విస్తృతమైన రేఫ నిర్ణయ పద్యములను మూడు శ్లోకములలో సంగ్రహించెను. [2] ఈ సవరణము మొదలగునవి చేయునపుడు పూర్వులు చెప్పిన దేమియో తెలియకున్నచో తాను చెప్పిన విశేష మర్థము కాదు. కావున ప్రాచీనుల లక్షణముల ననువదించి యాపైన తాను గ్రహించిన విశేషములను తెల్పినాడు.

కం. మను కటు పటు శబ్దాదుల
నొనరింప డుకారమెపుడు నుండదు కవితం
బెనిగించి చెప్పుచోటం
దనరు వుకారంబ యర్థదాయక మగుచున్. [3]

ఇది పెద్దన లక్షణము. 'మనువట్వాది శబ్దానాం నడుజ్ నిశ్చ ప్రయుజ్యతే [4] (మనువటు మొదలగు శబ్దములకు డుజ్, ని అనునవి

1. కప. సం. 1-10 వ.
2. కవిశిరో. సంజ్ఞ. 19 సూ. వ్యాఖ్యలో.
3. కావ్యా. సూ. 9-29 ప.
4. కవిశిరో. అజంత. 44 సూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



రావు). ఇది యథర్వణ లక్షణము. ఇందు 'ని' యనునది రాదనుట అథర్వణుడు పేర్కొన్న విశేషము.

సాధారణముగా నిట్లు విశేషలక్షణములను మాత్రమే తెల్పు గ్రంథములు సామాన్య లక్షణములను దెలుపు పూర్వవ్యాకరణములను జదువనిదే యర్థము కావు. బాలవ్యాకరణము చదువని వారికి ప్రౌఢ వ్యాకరణము సరిగా నర్థము కాదుగదా! కారికావళి దురవగాహ మగుటకిది యొక హేతువు.

అహోబలపతి తన కవిశిరో భూషణమును సమగ్రముగా నొనరించుటకు చింతామణికి కారికావళిని జోడించెను. ఈ జోడింపు సరిగా కుదురుటకు కారికల వరుసను మార్చెను.

ఉభయార్థే భవే దత్వ మర్థ భేదే క్వచిన్నతత్
ప్రార్థనార్థే మురేకత్వే కథ్యతే మధ్యమార్థకః
విభాషాతు వద న్త్యేకే న ప్రాణేతు కదాపిచ
క్వచిద్వ్వ వర్ణకే చాపి కేచిత్ తస్యాస్తితాం జగుః [1]

(ఉభయార్థమునందు అత్వము కలుగును. అర్థ భేదమున్నపు డొకానొకచోట అదిరాదు. ప్రార్థనార్థమున మధ్యమైక వచనమున మువర్ణకము వచ్చును. కొందరిది వికల్పమనిరి. అచ్చు పరమయినపుడీ వికల్పముండదు. ఒకానొకచోట వు వర్ణకము పరముగా నున్నపుడు దాని అస్తిత్వమున్నదని కొందరు చెప్పిరి.) చివరి కారికలోని 'తస్యాస్తితాం' (దాని ఉనికి) అను దానికర్థము తెలియుటలేదు. మువర్ణకము యొక్క ఉనికి యని యర్థము వచ్చును గాని మువర్ణకమున కెపుడు వు వర్ణకము పరముగా నుండదు గదా!

అహోబలపతి వివరణ మిచట నిట్లున్నది. 'తచ్ఛబ్దే నాత్వముచ్యతే 'ఉభయార్థే భవే దత్వమితి పూర్వ సూత్రాత్' [2] (ఇచట

1. కవిశిరో. క్రియ. 35 సూ.
2. కవిశిరో. 593 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



తచ్ఛబ్దముచే అత్వము చెప్పబడును. "ఉభయార్థే భవేదత్వమ్" అను పూర్వ కారిక వలన నీ యర్థము కలుగును.) వు వర్ణకము పరమగు నవుడత్వము వచ్చునని భానమన్న మాట. పై చెదవు ఉదాహృతి. 'క్వచిద్ వు వర్ణకే' అను శ్లోకము యొక్క పూర్వార్థమున 'ఉభయార్థే' అనునది కలదను విషయమీ యహోబలపతి వాక్యముచే స్పష్టమగుచున్నది. కాని యితడు ఆ రెండు పాదములకు నడుమ మఱి యొక శ్లోకము నుంచెను.

డుడ్వాది వర్ణే భూతార్థే చాపి తద్వద్భవేత్సదా (డుడ్వాది వర్ణములు పరమయినపుడు భూతార్థము నందును గూడ నెల్లపుడును నట్లే యగును) అని యథర్వణుడు చెప్పెను. ఇందలి 'తద్వద్భవేత్' అను దానికి 'ఎత్వము వచ్చును' అని యహోబలపతి వ్రాసెను. తానట్లు వ్రాయుటకు హేతువు పూర్వ కారికయగు 'భావి క్రియాసు యస్య స్యాదేత్వమేవ ప్రయోగతః' అను దానిలో ఎత్వ ప్రసక్తి ఉండుటయే యని సమాధానించెను. కాని అతని గ్రంథమున 'భావి క్రియాసు' అను కారిక సంజ్ఞా పరిచ్ఛేదములో నున్నది.[1] 'డుడ్వాది వర్ణే' యను కారిక క్రియా పరిచ్ఛేదములో నున్నది.[2] ఇచట క్రియా పరిచ్ఛేదమందలి కారికను సంజ్ఞ లోనికి బట్టుకు పోయెననుట స్పష్టము. 'శాస్త్ర ప్రయోగ వచసోః' అను కారిక సంజ్ఞా పరిచ్ఛేదమున, క్రియా పరిచ్ఛేదమున గూడ నుదాహరించెను. ఒక గ్రంథమున నొక కారిక రెండు చోటుల నుండదు గదా! అహోబలపతి ఒక చోటనున్న దానిని వేఱొక సందర్భమున గూడ నుదాహరించెనని స్పష్టము. ఇట్టివి మఱి కొన్ని కలవు.[3]

---

1. కవిశిరో. సంజ్ఞ. 20 సూ. వ్యాఖ్య.
2. అందే క్రియ. 35 సూ. వ్యాఖ్య.
3. 17 శ్లో॥ పాదము లిట్లు పునరుక్తమైనవని చింతామణి వికృతి వివేక సూత్రసూచికను బరిశీలించుటచే వెల్లడియగును. కవిశిరో. నాగరి లిపి ప్రతి 6-1 పుటనుండి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

ఇట్లు వరుస మార్చినచో ఏ గ్రంథము దురవగాహము కాదు? కారికావళిలో చింతామణి ప్రణాళికకు విరుద్ధ విషయములు గూడ నున్నవి. దాని నహోబలపతి వదలినాడు. ఈ విషయము మఱియొకచో నిరూపింపబడెను. [1]

నడుమ కొన్ని శ్లోకములను తీసివేయుటచేత క్రమరహితమయి దురవగాహమగుటయే గాక అహోబలపతి వ్యాఖ్యానము నుండి వేరుచేసి చూసిన వీని కర్థసందర్భములు తెలియకుండ పోయినవి.

ఆంధ్ర శబ్ద చింతామణి టీకాకారుడు, (గంగయ్యగారి ప్రతి) కవి జనాంజన కారుడు, చింతామణి వ్యాఖ్యానమున కారికల నుదాహరించినవారేగాని కారికావళి వరుసను గ్రహించినవారు కారు.

కారికావళిటీక అయిన కవిజన మండనము అహోబలపతి వ్యాఖ్యలోని వరుస నవలంబించినది. కారికావళి దురవగాహ మగుటకు పైన చెప్పినవన్నియు హేతువులే అయినను వాని వరుసను మార్చుట, చింతామణి ప్రణాళికకు విరుద్ధమయినవానిని దొలగించుట అను నహోబలపతి కృత్యములు ప్రధాన హేతువులని చెప్పవలెను.

## అహోబలపతి కారికలు

కవిశిరోభూషణములో అథర్వణుని కారికలు, ఇతరుల శ్లోకములు, అహోబలపతి శ్లోకములుగూడ నున్నవి. అహోబలపతి అథర్వణ కారికలచెంత నవి యథర్వణుని వను విషయమును సూచించెను. ఇతరుల శ్లోకముల కడ ఇతరుల పేరులను వ్రాయుటగాని, పేరెత్తక పోయినను, అవి యితరుల రచన లని సూచించుట గాని చేసెను. ఈ రెండు విధముల సూచింపబడనివి తన శ్లోకములు. కొందరు

1. అథర్వణ కారికావళి చింతామణికే శేష గ్రంథమా? అను వ్యాసము చూ.

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అహోబలపతి యుదాహరించిన యితరుల శ్లోకములను గూడ అథర్వణ కారిక లనుకొనిరి.[1] ఒకరు అహోబలపతి కారికనుగూడ అథర్వణ కారిక యని భావించిరి.[2]

ఇచట అహోబలపతి కారిక లేవో గమనింతము. కవిశిరో భూషణమున కాద్యంతములందున్న శ్లోకములాతనివేయని వేరే చెప్ప నక్కరలేదు. ఇక వ్యాఖ్యా మధ్యమున విశేషములను దెల్పు శ్లోకములను మూడింటి నాతడు వ్రాసెను. అందులో నిదియొకటి.

> సూత్రద్వయే సవర్ణత్వాద్ గృహ్యేతే దన్త్య జౌ చజౌ
> సా సంజ్ఞైవ తయో స్తేన నాన్యా సంజ్ఞా ప్రవర్తతే.[3]

(కచటతపాః పరుషాఖ్యాః గజడదబాస్తు సరళాః అను రెండు సూత్రములందు పేర్కొనబడిన తాలవ్య చజలు తమకు సవర్ణములైన దంత్య చజలను గ్రహించును. కావున దంత్య చకారమునకు పరుష సంజ్ఞ,దంత్య జకారమునకు సరళ సంజ్ఞ కలుగును. 'స్థిరాదితరే' అను సూత్రముచే స్థిర సంజ్ఞ వీనికి కలుగదు.) ఈ శ్లోకము చింతామణిలోని పరుష సరళ సంజ్ఞలు దంత్యచజలకు గూడ ప్రవర్తించునని చెప్పినది. చింతామణి, 'అద్దంత్య స్తాలవ్య శ్చ ర్వర్గ స్సాన్య న్మిథ స్సవర్ణశ్చ'[4] (అకారముతో కూడిన దంత్య చవర్గము ఎకారముతో

1. మద్రాసులోని ప్రాచ్య లిఖిత గ్రంథాలయము నందున్న నెం. ఆర్. 1976 అథర్వణ కారికావళిలో కవిశిరోభూషణములో నుదాహరింపబడిన యితరుల శ్లోకములుగూడ చేర్చబడినవి.
2. రమణీయము - బాల వ్యాకరణ వ్యాఖ్య, వాత్రేరు : ఆంధ్ర విశ్వకళాపరిషత్ (1967), పీఠిక 75 పు.
3. కవిశిరో. సంజ్ఞ. 35 సూ. వ్యాఖ్యలో.
4. కవిశిరో. సంజ్ఞ. 23 సూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కూడిన తాలవ్య చవర్గము పరస్పర సావర్ణ్యము నందును.) అని దంత్య తాలవ్య చజలకు సావర్ణ్యమును విధించినది. అహోబలపతి యీ సందర్భమున యతిప్రాసలలో దంత్య తాలవ్య చజలు సవర్ణము లని వ్యాఖ్యానించెను.

యతిప్రాసలు ఛందశ్శాస్త్ర సంబంధులు. వానికొఱకే వ్యాకరణ గ్రంథమున సావర్ణ్యము విధింపబడెననుట న్యాయ్యముగాదు. చజల సావర్ణ్యమునకు నీ వ్యాకరణమునందుగూడ ఏదో ప్రయోజనమును గ్రంథకర్త ఉద్దేశించియుండును. అదియేది! తాలవ్యములకు విధింప బడినవి దంత్యములకుగూడ గలుగుటయే ఆ ప్రయోజనము.

చింతామణి సంస్కృతములో నున్నది. సంస్కృతములో దంత్యములు లేవు గదా! కావున పరుష సరళ సంజ్ఞలు తాలవ్యము లకు సంబంధించినవియే కావలసి వచ్చును. దాని వలన సరళాదేశము గసడదవా దేశము దంత్య చజలకు కలుగకపోవును. దంత్యచజలకు గూడ పరుష సరళసంజ్ఞలు కలుగుట కొఱకు చింతామణి సావర్ణ్యమును విధించుకొని యుండును. ఈ విషయమును తెలుపవలసిన వాడు వ్యాఖ్యాత. కాని యిచట అహోబలపతి యా ఊసెత్తలేదు. అతడేల ఊరకుండెను ?

ఈ విషయము నిచటను జెప్పవచ్చును. పరుష సరళ సంజ్ఞల విధించు నపుడును జెప్పవచ్చును. ఇప్పటి కింకను పరుష సరళముల వివరణము జరుగలేదు. కనుక నిచ్చటకంటె పరుష సరళ సంజ్ఞా విధా నముకడ చెప్పుట యుక్తము. అహోబలపతి యిట్లే చేసెను. అతడచట దంత్య చజల విషయమును పై శ్లోకములో జెప్పి శకట రేఫ, ళకారముల విషయము వచనములో జెప్పెను.

"గురు రలయోరపి విశిష్యాకథనాత్సం జ్ఞాతః, స్థానతశ్చ లఘు రల తుల్యత్వమేవేతి జ్ఞేయమ్" (అకార ళకారములకు వేరే సంజ్ఞ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



లను చెప్పనందువలన సంజ్ఞా స్థాన విషయములందు లకార రేఫలతో నవి తుల్యములు.[1] ఇట్లు వివరించిన పిదప నీ సంజ్ఞలు అచ్చ తెలుగు నకు మాత్రమే వర్తించునను కొందురేమో యని సందేహించి ప్రయోగ విరోధ మేర్పడును గాన తత్సమములందుగూడ వర్తించు నని తెలిపినాడు.[2]

ఇంతకు నిట్టివి వ్యాఖ్యాత చెప్పదగినవే కాని శేషగ్రంథకర్త చెప్పదగినవి కావు. కారికావళిని శేషగ్రంథముగా భావించువా రున్నారు. కాని వ్యాఖ్యాన గ్రంథముగా జెప్పినవారులేరు. ఇది యథర్వణునిదని కాని, యితరులదని కాని, అహోబలపతి సూచింపలేదు. కావున నిది యథర్వణునిదిగాదు. అథర్వణ కారికావళి టీకాకారులైన ద్వితింత్రిణి సీతారామ కవిగూడ దీనిని కారికగా గ్రహింపకుండుట గమనింపదగినది.

ఇట్టిదే మఱియొకటి.

"స్యాత్సంవృతేరుపకృతే రప్యభేదః క్వచిన్మతః,
సయథాశాస్త్రమున్నేయః సాశబ్ద్య జ్ఞాన దక్షిణైః"

(సంస్కృతి క్రియలకు ఉపకృతి క్రియలకును ఒకానొకచో అభేదము కలుగును. సమర్థులగు సాధుశబ్ద విదులెచ్చట అభేదము కలదో శాస్త్రము ననుసరించి గ్రహింపవలెను.)[3] ఇది యథర్వణునిదని యహోబలపతి చెప్పలేదు. ఇతరుల శ్లోకముల నుదాహరించునపుడు 'ఇత్యుక్తేః' ఇత్యాద్యనుకరణ పదములను వాడుట అహోబలపతి కలవాటు. ఇది యథర్వణుని దైనచో ఆ మాటను స్పష్టముగా చెప్పును. పెక్కు వికృతి వివేక కారికలనుదాహరించునపుడు ప్రారంభ

1. కవిశిరో. సంజ్ఞ. 35 సూ. వ్యాఖ్య.
2. కవిశిరో. సంజ్ఞ. 35 సూ. వ్యాఖ్య.
3. కవిశిరో. క్రియ. 15 సూ. వ్యాఖ్యలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



మందే యవి యథర్వణునివని యతడు సూచించెను. శ్లోకము నుదాహరించిన తరువాత దానిని అవసరమైనచో లఘువుగా వివరించి, యుదాహరణముల నిచ్చును. పై రెండు శ్లోకములకు ఇతరులదని సూచించు ననుకరణ పదములుకాని వివరణముకాని, యుదాహరణములుకాని లేవు. అథర్వణుడు మూలగ్రంథకర్త. ఇతడు చెప్పు లక్షణములకు ప్రయోగములు ప్రమాణము లనుచుండును. అహోబలపతి వ్యాఖ్యాత. అతడు చూపు విశేషములకు శాస్త్రమును ప్రమాణముగా జూపును. శాస్త్రము దొరకని సందర్భముననే యితడు ప్రయోగమును జూపవలసి యుండును. పై శ్లోకములో ఉపకృతి పరిణతి క్రియలకు గల అభేదము శాస్త్రము ననుసరించి తెలిసికొనన దగునని చెప్పబడినది. పై హేతువులచే శ్లోకమహోబలపతిదే యని తోచుచున్నది.

చింతామణి హలన్త పరిచ్ఛేదములో అగుణవత్రప్రభృతి, గుణవద్గణము అను గణముల నేర్పరచెను. కాని కొన్ని రూపములలో గుణవ దగుణవ త్కార్యములు రెండును ప్రాప్తించినవని వ్యాఖ్యాతయే తెలిపెను. భగవంతుడను శబ్దమును గుణవ దగుణవద్గణ కార్యముల చేత నతడు సాధించెను.[1] ఇట్లాతడు సాధించినవి మరికొన్ని గూడ గలవు. కావున పై శ్లోకములో చెప్పబడిన అర్థము వ్యాఖ్యాత చెప్పదగినది యని గూడ అనుకొనవచ్చును. కాగా పై రెండు శ్లోకములు అథర్వణునివి కావు. కళలు పట్టికను దెలుపు "తిఙ్మధ్య శేమ షష్ఠీ" ఇత్యాది శ్లోకములలో జివర 'ఆద్యాన్' (మొదలగునవి) అను పదమున్నది. ఆ ఆద్యపదముచే పట్టి, కై, సుమ్ము, కదా, ఏలా, ఇప్పుడు మొదలగునవి గ్రహింపబడునని యహోబలపతి చెప్పెను. తరువాత 'నిబంధనేషు ప్రాచాం చే చ్ఛబ్దోన్యః పరిదృశ్యతే, సూత్ర స్థితాది శబ్దేన గ్రాహ్య స్సజ్ఞ్యైవ దుత్తమైః' (ప్రాచీనుల గ్రంథములం దితర కళా శబ్దము కనబడినచో దానిని పండితులు సూత్రమందున్న ఆది

1. కవిశిరో. 454 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



శబ్దముచే గ్రహింపవలెను.) అను శ్లోక మున్నది.[1] ఇది యథర్వణుని దని యతడు చెప్పలేదు. ఇది కూడ వ్యాఖ్యాత చెప్పదగిన విషయమే గాని విశేషాంశము గానందున నిది యహోబలపతి శ్లోక మని చెప్పవచ్చును.

పై మూడు శ్లోకములను బరిశీలించినచో నీతని శ్లోకముల ప్రత్యేక లక్షణములు వ్యక్తమగును. అథర్వణుని శ్లోకముల కన్న నహోబలపతి శ్లోకములలో ధారాశుద్ధి కానవచ్చును. ఇవి తప్ప కవిశిరోభూషణములో వ్యాఖ్యా మధ్యమున నహోబలపతి వ్రాసిన సంస్కృత కారికలు గానరావు. అహోబలపతి వ్యాఖ్యలో రచించిన శ్లోకములకు చింతామణిలో స్పష్ట సంబంధముండును. ఉ. 'సూత్రద్వయే' అను దళము 'కచటతపాః పరుషాఖ్యాః, గజడదబాస్తు సరళాః'అను సూత్ర ద్వయమును జెప్పుచున్నది. 'స్యాత్సంవృతేః' అను శ్లోకమున చింతామణి చెప్పిన ఉపకృతి సంవృతి అను సంజ్ఞల అభేదమును ముచ్చటించినది. 'నిబంధనేషు' అను శ్లోకము త్రిజ్మధ్య సూత్రమున గల ఆది శబ్దముచే మరికొన్ని కళలను గ్రహించ వచ్చుననినది. ఈ శ్లోకముల కడ ఇవి యాథర్వణికములని చెప్పబడదు. సూత్రమందు చెప్పబడిన విషయము లీ శ్లోకములలో యనువదింపబడవు. అథర్వణ కారికలలో నట్లుగాక చింతామణీ సూత్ర విషయము లనువదింపబడి విశేషాంశములు చెప్పుట కలదు.

## కల్పిత వికృతి వివేక కారికలు

కవిశిరోభూషణము ద్వారా మాత్రమే లోకమునకు వికృతి వివేక కారికలు తెలిసిన వనియు, నందు లేని కారిక లితరులు కల్పించినవే యనియు కొందరభిప్రాయ పడుచున్నారు.[2]

1. కవిశిరో. సంజ్ఞ 40 సూ. వ్యాఖ్యలో.
2. సం. ప్ర. వ్యాకరణాలు 442 పుట. ఆం. వ్యా. వికాసము; 2వ భాగము 14 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అహోబలపండితుడు తానథర్వణ గ్రంథసారమును మాత్రమే గ్రహించితినని చెప్పుకొనెను. అహోబలపతికి బూర్వము కారికావళిపై వ్యాఖ్య కలదని తెలియుచుండెను. కవిశిరోభూషణములోని కారికలు కొన్ని గంగయ్యగారి ప్రతిలోని కారికలకు, కొన్ని కవిజనాంజన మందలి కారికలకు శేషములుగా గనబడుచుండెను.

ఈ హేతువుల చేత గంగయ్యగారి ప్రతిలోనివిగాని, కవిజనాంజన మందలివి గాని కల్పితములుగావనియు, అవియు నథర్వణ కృతములే యనియు నిశ్చయింపవలసి యున్నది.

కాని కర్తపేరు లేకుండ నుదాహరింపబడిన కారికలు కొన్ని దొరకుచున్నవి. 1 ఇట్టివాని నన్నిటి నథర్వణ కృతములని చెప్పరాదు.

దురవగాహముగా నున్న కారికల నుదాహరణానుగుణముగా మార్చిన వ్యాఖ్యాతలు గూడ కలరు. 2 కావున నథర్వణ కారికావళిని బరిష్కరింపవలసిన అవసరమున్నది. అథర్వణుని పేర నున్న కారికల నన్నిటి నొకచోట జేర్చి, వాని పాఠాంతరములను గ్రహించి, పరిశీలించి, వాని పౌర్వాపర్యమునూహించి, ప్రక్షిప్తములను దొలగించి పరిష్కరించినచో నథర్వణ కారికావళి తెనుగునకు జేసిన సేవ మరింత వ్యక్తము కాగలదు.

## ఉప విభక్తులు నౌప విభక్తికములు పర్యాయములా ?

చింతామణి యౌప విభక్తికములను బేర్కొనినది. కారికావళి యౌప విభక్తికములను నుప విభక్తులను గూడ బేర్కొన్నది. ఇవి రెండును బర్యాయములా ? భిన్నములా ? పరిశీలింపవలెను.

శ్లో. "విభాషయా భవన్త్యత్ర భవన్త్యుప విభక్తయః
భవన్తి కుత్రచి న్నైవ నిదానం తత్ర సద్వచః"

1. శ్రీకిమ్మూరి నరసరాజు, కవిజనాంజనము, సంజ్ఞ. 11 సూ. వ్యాఖ్యలో.
2. శ్రీ ద్వితింత్రిణి సీతారామకవి అథర్వణ. సంధి. 10 శ్లో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



(తెలుగున నుపవిభక్తు లొకచోట గలుగును. వేఱొకచోట వికల్పము. ఇంకొకచోట గలుగవు. ఈ విషయమున సత్కవుల ప్రయోగమే ప్రమాణము.) అథర్వణుడుప విభక్తులను గూర్చి చెప్పిన మాటయిది. 1

శ్లో. బహవోఽత్రాన్ధ్రభాషాయాం వర్ణా ఔపవిభక్తికాః
ప్రవృత్తిశ్చాప్రవృత్తిశ్చ వికల్పశ్చ క్వచిద్భవేత్
తద్వివేకః ప్రయోగైక శరణస్స్యాద్ధి శబ్దతః
యుక్తైర్తే తత్ర తత్సంజ్ఞా నామ్నా మన్యత్ర చాన్యథా

(ఈ తెలుగున నౌపవిభక్తిక వర్ణములు పెక్కు గలవు. వీనికి నొకచోట ప్రవృత్తి, వేఱొకచోట నప్రవృత్తి, యింకొకచోట వికల్పము గలుగును. వీనిని ప్రయోగముల వలన మాత్రమే తెలిసికొనవలెను. ఎచ్చట నీ యౌపవిభక్తిక వర్ణములున్నవో అచ్చటనా వర్ణ వాచక శబ్దము వలన నా ప్రాతిపదికల కౌపవిభక్తికములను పేరు గలుగును. ఔపవిభక్తిక వర్ణములు లేని ప్రాతిపదికలనౌపవిభక్తికములు.) 2

అహోబలపతి యీ మూడు కారికలను 'ఔపవిభక్తిక వర్ణాః' అను శ్లోకమును వ్యాఖ్యానించుచు సంగ్రహముగా వివరించెను. ఇట్లు వ్రాయుటచే నుప విభక్తులు నౌప విభక్తికములు పర్యాయములే యనిపించును. ఇవి పర్యాయములే యయినచో రెండవ శ్లోక మనవసరము. మొదటి రెండు శ్లోకము లందును విధి బహుళముగానే యున్నది. ఒక శ్లోకముచేత జెప్పబడిన విషయమును మరల జెప్పుట వ్యర్థము గదా! కావున బర్యాయములు కావని చెప్పవలెను.

మఱి యుప విభక్తులనగా నేవి? ఔప విభక్తికములకు సంబంధించిన కారిక వేఱొకటి గలదు.

1. కవిశిరో. సంధి. ౪౨ శ్లో. వ్యాఖ్యలో.
2. అందే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



విభక్త్యోచ సమాసేప్యు రన్యే ప్యౌప విభక్తికాః
ఆదేశాః కేవలా శ్చైషాం భావో భావః ప్రయోగతః

(విభక్తి పరముగా నున్నపుడు సమాసమందు నౌపవిభక్తికములు గలుగును. ఇంకను నౌపవిభక్తికములు గలవు. ఇవి యాదేశములుగను కేవలములు (ఆగమములుగను) వచ్చును. వీని యునికి లేములు ప్రయోగముల వలన దెలియవలెను.) [1]

దీనిచే నౌపవిభక్తికములు విభక్తిపరమగునపుడు, సమాసము నందును వచ్చునని తెలియుచున్నది. మఱియు నౌపవిభక్తికములాదేశములుగను నాగమములుగను గూడ వచ్చునని చెప్పబడినది.[2]

ఉపవిభక్తులగూర్చి యిట్టి దేమియు జెప్పబడలేదు. ఔపవిభక్తికములను దరువాతి వ్యాకర్తలు పేర్కొనిరి. అవి ప్రసిద్ధములే. ఉపవిభక్తులను పదమున గల ఉపయును దానికి సామ్యము, సమీపమునను నర్థములను మనము గ్రహింపవచ్చును. [3]

విభక్తితో సామ్యముగల దాని నుపవిభక్తియన వచ్చును. కోసము, కన్న మెయి మొదలగునవి విభక్తులుగా బూర్వవైయాకరణులచే గ్రహింపబడలేదు. అవి విభక్తుల వంటివే. కావున వాని నుపవిభక్తులుగా గ్రహింపవచ్చును. కాని యథర్వణుడు ; "కేచిత్తు

1. కవిశిరో ; అజన్త 79 సూ. వ్యాఖ్యలో.
2. ఈ శ్లోకమున 'అన్యేపి' (ఇతరములు గూడ) అనుటచే గొన్ని యౌపవిభక్తికముల నథర్వణుడు పేర్కొనినట్లు తోచును. కాని యట్టి కారిక యేమియు గనబడుటలేదు. కారికావళి సమగ్రముగా దొరుకలేదనుట కిది నిదర్శనము.
3. శబ్దార్థకల్పతరువు 233 పుట.



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వైకృతాశ్శబ్దా విభక్త్యర్థాభిధాయకాః (కొన్ని తెలుగు శబ్దములు విభక్త్యర్థమును దెలుపును)[1] అని విభక్త్యర్థాభిధాయకములను వేఱుగా జెప్పినాడు. కాన వాని నుపవిభక్తులని యీతడుద్దేశించి యుండడు.

తెలుగున ద్వితీయాది విభక్తులు పరమగునపుడు 'ని, ను, ల' అను నాగమములు వచ్చుచున్నవి. ఇవి విభక్తికి సమీపమునందుండునవి గావున నుపవిభక్తులని వ్యవహరింపబడి యుండును. ఉపవిభక్తులకు బ్రవృత్త్యప్రవృత్తి వికల్పములు గలవని మొదట జెప్పబడెను. రామునిచేత, రాముచేత ఇత్యాదులలో నిగాగమము వికల్పము. ప్రథమా విభక్తి పరమగునపుడీయుపవిభక్తులకు బ్రవృత్తి లేదు. అందుః పట్టి, నూర్చి విభక్తులు పరమగునపు డథర్వణుడు 'నుమ్'ను విధించెను. ఇది నిత్యము. బహుళత్వమున వచ్చు లడాగమమును నిత్యమే. వీని నథర్వణు డుపవిభక్తులుగా వ్యవహరించి యుండునని తోచుచున్నది. ఒక రుపవిభక్తులే శేష విభక్తికములని వ్రాసిరి.[2] ఆ పక్షమున ఉప విభక్తి పదమునకు స్వార్థమున 'కన్'ను చేసి దానికి 'ఇక' అను నాదేశమును జేసి, శేష విభక్తిక పదమును తయారుచేయవలసి యుండును. ఉపవిభక్తి పదమునకు స్వార్థమున కన్ ప్రత్యయమును విధించు సూత్రము కానరాదు.

వేరొకరు "ఏ పదముపై నుప విభక్తి ప్రత్యయము చేరునో యా పదము శేష విభక్తికములని చెప్పవలెను. కాని ('శేషవిభక్తిక వర్ణాః' అను) సూత్రము ఇ, టి, ంటి, తి, వర్ణములకే శేషవిభక్తిక ములను సంజ్ఞ నిచ్చుచున్నది." అని విమర్శించిరి.[3] కాని వీరు చెప్పి

1. కవిశిరో. అజన్త. 17 సూ. వ్యాఖ్యలో.
2. 'ఉపవిభక్తి వర్ణములే శేషవిభక్తికము లనంబరగును.' విద్వాన్ దూసి రామమూర్తి శాస్త్రిగారు, గ్రాంథికాంధ్ర కల్పకము బాల వ్యాకరణ వ్యాఖ్యః చెన్నపురి: వావిళ్ళ ప్రతి (1937). 250 పు.
3. ఆం. శా. వ. చింతామణి వ్యాదయము 1619 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



నర్థమున ఉపవిభక్తి పదమునకు ఠక్ వచ్చు సూత్రములు మృగ్యములు. కావున నీ విమర్శ నిలువఁజేఁ.

పరిశీలింపగా నథర్వణుడు ప్రయోగించిన ఉప విభక్తి పదమును, నన్నయ ఉపయోగించిన ఔపవిభక్తిక పదమును వేరు వేరు విధములుగా సాధింపవలెనని తెలియును. 'విభక్తిముపగతః ఉపవిభక్తిః' విభక్తి సమీపమున నున్నది ఉపవిభక్తి; అనువిగ్రహముచే విభక్తికి ముందు చేరున వుపవిభక్తులగును. ఇది యథర్వణుడు వాడినది.

'విభక్తేః సమీపముపవిభక్తిః' (విభక్తి యొక్క సమీపము ఉప విభక్తి) అచట నుండునది అను నర్థమున 'బహ్వచోన్తోదాత్తాట్ఠఞ్'[1] అను సూత్రముచే ఠఞ్ వచ్చి, దానికి 'ఠస్యేకః' అను సూత్రముచే ఇకాదేశము వచ్చుటచే ఔపవిభక్తిక మను పదమేర్పడినది.[2]

ఇవి రెండును విభక్తికి సమీపమున చేరునవైనను, ఉపవిభక్తులు ఔపవిభక్తికములు ఒకటి కాజాలవనియు, ఉపవిభక్తి కల పద మౌపవిభక్తికము కాజాలదనియు పై రూప నిర్మాణము వ్యక్తము చేయును.

చింతామణి ఔపవిభక్తిక సంజ్ఞ టి, ంటి, మొదలగు వర్ణకములకు బెట్టినది. కాని అవి చేరిన పదములకు బెట్టలేదు. కాన 'ఔపవిభక్తిక నామ్నామత్వంస్యాత్' అను చింతామణి సూత్రమున ఔపవిభక్తిక పదములను నర్థము చెప్పుటెట్లని ప్రశ్న.

---

1. ఉప విభక్తిక పద మంతోదాత్తమును, చాలా అచ్చులు కల్గినదియు నగును. 'విభక్తేః సమీపం' అను విగ్రహమున అవ్యయీభావ సమాసమగును. అపుడు "సమాసస్య" (అంత ఉదాత్తస్యాత్) అని అంతోదాత్తమగును సిద్ధాంత కౌముది. 37 84 సూ.

2. సిద్ధాంత కౌముది 1170 సూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఔప విభక్తిక పదమును అర్శ ఆది గణములో వేసికొని 'అచ్' ప్రత్యయమును జేసినచో ఔపవిభక్తిక వర్ణములు గల పదములు గూడ ఔపవిభక్తికములగును.[1] అపుడౌపవిభక్తిక వర్ణములేని పద మనౌపవిభక్తిక మగునను నథర్వణ వ్యవహారము సరిపడును.[2] 'ఔపవిభక్తిక లీనా ఇల్లు గృహాళం తక్షైవ ఘుశ్చ స్యాత్'[3] ఔపవిభక్తిక నామ్నా ముత్వం స్యాత్సప్తమీ తృతీయార్థే,[4] అను సూత్రములందు గూడ ఔపవిభక్తికమను పదములకు ఔపవిభక్తిక నామములను నర్థము చెప్పుట కుదురును.

## కఱకంఠుడు గ్రామ్యమా ?

కేతన సామాన్య జనుల వాడుకలోని గ్రామ్యముల నిట్లుదాహరించినాడు.

"సామి దరమరాజ సప్పన్న బూవులు
మాసిగాడు కట్టి మస్సిగాడు
పోసిగాడు కూడి పోయిరి రేతిరి
సూసి వొచ్చినారు సోద్దెవయ్య" 5

మఱియొకచోట సంస్కృత పదములలో తెనుగు పదములను సమాసముగా కూర్పరాదని తెల్పుచు 'దినకర కొడుకు, అనిమిష మొదవు' వంటి ప్రయోగములను నిరాకరించెను.

---

1. 'అర్శ ఆదిభ్యోచ్' సిద్ధాన్తకౌముది 1933 సూ.
2. "యత్రైతేత్ర తత్సంజ్ఞానామ్నా మన్యత్రచాన్యథా" కవిశిరో. సంధి. 39 సూ. వ్యాఖ్యలో.
3. కవిశిరో. అజంత. 70 సూ.
4. అందే. 79 సూ.
5. ఆం. భా, భూ. 28 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కం. తెలుగు పదంబులపైఁ బెం
పొనరగ సంస్కృతము చెల్లు నొక్కకచోటన్
మును సుకవీంద్రులు గృతులన్
బనిగొని రచియించినట్టి పరిపాటి మెయిన్ [1] అని

ఒక్కొక్కచోట తెనుగు పదము సంస్కృత పదముతో ప్రయోగముల ననుసరించి సమాసమును బొందవచ్చునని తెల్పినాడు.

కం. వాఁడి మయూఖములనఁగా
వేఁడిపయోధార లనఁగ వింజామర నా
మూఁడస్త్రంబులనంగా
బోఁడిమిఁగలు కంఠనామమున్ బోలితగున్. [2]

అని ఉదాహరణము నిచ్చినాడు. ఇందు మొదటివి రెండు కర్మధారయములు. మూఁడస్త్రంబులు ద్విగువు, కలుకంఠ శబ్దము బహువ్రీహి. పెద్దన గ్రామ్యమునకు లక్షణమును జెప్పినాడు.

కం. ఈసడములు గోరడములు
గాసర బీసరలు నైన కట్టిడి పలుకుల్
భాసిల్లు గ్రామ్యములు నా
హాసోక్తులఁ దెగడుచోట నరయును నొప్పున్. [3]

(నిందా వచనములు, గేలిమాటలు, గాసర బీసరగా నున్న వాక్యములు, క్రూరవచనములు గ్రామ్యములు. ఇవి నిందించునపుడు నవ్వు మాటలయందును దగును. [4]

1. అందే 133 ప.
2. ఆం. భా. భూ. 134 ప.
3. కావ్యా. చూ. 9-20 పు.
4. 'గాసర బీసర' నిఘంటువులలో గనబడలేదు. గాసర బీసర గాసట బీసట రూపాంతరములేమో? దీనికి సలక్షణముగాని చదువు, గందర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



నింజావచనములు నిందించునపుడు, కేలిమాటలు హాస్యసందర్భమున, క్రూరపాత్రకు క్రూరవచనములు, గాసర బీసర పలుకులు చదువుకొనని వానికి, అమాయకునకు తగి యుండును. కావున పెద్దన చెప్పిన అన్నిరకముల గ్రామ్యములు హాస్యోక్తులయందు తెగడు చోటను దగుననుట ఉచితము గాదు.

ఈ ఉద్దేశ్యముతోడనే కాబోలు 'గ్రామ్యం త త్తద్విధాసాధు' (గ్రామ్య మాయా విధులందు సాధువగును.) అని యథర్వణుడు చెప్పెను.[1] ఇదే శ్లోక పాదమున 'కరకంఠముఖాహితాః' (కలకంఠ మొదలగునవి హితమయినవి) అని గూడ చెప్పెను.

కేతన వాడిమయూఖములు మొదలగునవికలకంఠ నామమును బోలినవై తగునని చెప్పినాడు. కేతన వాక్యమున ఉపమ కలదు. వాడి మయూఖములు మున్నగున వుపమేయములు. 'కలకంఠ' అనునది ఉపమానము. వానిని దీనితో బోల్చవలసిన అవసరమేమి? కలకంఠ అనునది పేరు. ఇది తమిళమునగూడ గలదు.[2] కావున

329 పుట అధస్సూచిక తరువాయి

గోళము, కలత అనునర్థములున్నవి. (తెలుగు నుడి కడలి 291పు.) ఈ రెండును బర్యాయములే యగుచో గాసర బీసరకు సలక్షణముగాని మాట. గందరగోళపు మాట అనునర్థములను జెప్పుకొన వచ్చును.

1. విధిఃకర్మణి (శబ్దార్థ కల్పతరువు 1324 పుట.) దీని కహోబలపతి వ్యాఖ్య గమనింపదగినది. క్రూరుడు క్రూరముగా మాటలాడును. హాస్యగాడు నవ్వుగల్గునట్లు మాటలాడును. క్రుద్ధుడు తిట్టును. కావున ఆ గ్రామ్యక్తుల స్వభావమును వర్ణించునపుడు గ్రామ్యమును వాడవచ్చునని యహోబలపతి చెప్పెను. కవిశిరో. సంజ్ఞ. 42 సూ. వ్యాఖ్యలో.
2. 'కలైక్కళఞ్జియమ్' సూ. సం. 2 సం. (1939), 159 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ప్రసిద్ధమని చెప్పవచ్చును. వాడిమయూఖములు మున్నగునవి తెలుగున జతగూర్చబడిన సమాసములు.

కేతన సంస్కృత పదముతో తెనుగు పదమునకు సమాసము పనికిరాదనెను గదా! తెనుగు పదమునకు సంస్కృతపదములతో కూడ ప్రయోగములున్నచోట్ల సమాసము సంగీకరింపవలెనని యితని మతము. కావున ప్రసిద్ధమగు కలికంఠ పదమువలె వాడిమయూఖములు మొదలగునవికూడ సాధువులే అని చెప్పినాడు. అనగా వీనికి కూడ ప్రయోగములు కలవన్నమాట. కేతన గ్రామ్యమునకు లక్షణమును జెప్పలేదు. అతడిచ్చిన ఉదాహరణములు పామరులు వాడు భాషలోనివి. కలికంఠ పద మట్టివానిలో చేరదు. కలికంఠ పదమునకు పెద్దన చెప్పిన గ్రామ్యలక్షణము నందలి 'గాసరబీసరలు స్వైర కట్టిడి పలుకుల్' అనునది వర్తింపదా? అని ప్రశ్న. కలికంఠ పదమున లక్షణహీనత ఏమున్నది? 'తెనుగు ప[illegible]తో సంస్కృత పదమునకు బహువ్రీహి వైయాకరణ సమ్మతము కా[illegible] చే...నిది గ్రామ్యమని యొకరనిరి.[1] కేతన యిట్టి సమాధానమును జెప్పలేదు. పెద్దనకూడ చెప్పలేదు. కవి ప్రయోగములను బట్టి కేతన కలికంఠాది సమాసముల నంగీకరించెను. కవి ప్రయోగములేనిచో బట్టి, బహువ్రీహులు సాధువులగునా? కాదా యను ప్రశ్న గలుగుచున్నది. కవి ప్రయోగములుండి, లాక్షణికుల అనుమతిగూడ కల కలికంఠ పదమును గ్రామ్యమనుటకు వీలులేదు. ప్రాచీన వైయాకరణుల మతములను బరిశీలించుటచే గలుగు భావమిది. అథర్వణుడు 'గ్రామ్యం త్త ద్విధా నాధు కరకంఠ ముఖాహితాః' అని యొక కారికలో రెండు విషయములను నిబంధించెను. ఇచట పూర్వార్ధము[illegible] లక్షణము. ఉత్త

1. శ్రీభాష్యం వేంకట నరసింహభాష్యకారాచార్యులుగారు. తత్త్వబోధిని. ప్రౌఢ వ్యాకరణ వ్యాఖ్య, విజయనగరం: (1970), 16 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



రార్థము లక్ష్యము అను భ్రాంతి కలుగవచ్చును. ఆ భ్రాంతి కలిగినచో అథర్వణుడు కఱకంఠ పదమును గ్రామ్యముగా భావించెనని తోచును.

కాని యీ పూర్వోత్తరార్థము లేక విషయమును బోధించుట లేదు. అహోబలపతి కవిశిరోభూషణ సంజ్ఞా పరిచ్ఛేదములో 'గ్రామ్యం తత్ద్విధా సాధు' అను దానికి 'తత్తత్స్వభావ వర్ణనమున గ్రామ్యమును వాడవచ్చునని వ్రాసెను.[1] ఇది భాషను తత్సమతద్భవ దేశ్య గ్రామ్యములుగా విభజించు సందర్భములోనిది.

'కరకంఠ ముఖాహితాః' అనుదానిని సమాస వివరణ సందర్భమున వివరించెను.[2] కరకంఠ పదము నితడు మిశ్ర బహువ్రీహిగా చెప్పెను. అది గ్రామ్యమునకుదాహరణ మని యతడనలేదు. కాని బాలసరస్వతి కఱకంఠపదములోని ఠకారము సమాసాంత కార్యమని తలంచెను. "తెలుగున ఠకారము లేకున్నను స్వభావసిద్ధము కాదు గనుక శబ్దయోగముగానే తెలియునది" అని యితడు వ్రాసెను.[3]

చింతామణిలో సంస్కృతాంధ్రములతో కర్మధారయ మేర్పడునని చెప్పబడెను. మిశ్ర సమాసము చెప్పబడినదిగాని మిశ్ర బహువ్రీహిని గురించి ప్రత్యేకముగా చెప్పబడలేదు. అట్టిది ఉండవచ్చునో ఉండరాదో అహోబలపతికిని సందేహము గల్గెనేమో? బాలసరస్వతి వలె కఱకంఠ శబ్దమందలి ఠకారము సమాసాంతమని వేఱొకచోట వ్రాసెను.[4] కఱకంఠ శబ్దము సాధువను భావమున్నందున బాలసరస్వత్యహోబలపతులు దానిని పై రీతులద్వారా సాధించిరి. దీనిని గ్రామ్యమని కంఠోక్తిగా జెప్పినవాడు కూచిమంచి తిమ్మకవి.

1. కవిశిరో. సంజ్ఞ. 42 సూ. వ్యాఖ్య.
2. అందే హలంత. 43 సూ. వ్యాఖ్య.
3. ప. బాలస. హలంత. 17 శ్లో. వ్యాఖ్యలో.
4. కవిశిరో. హలంత. 43 సూ. వ్యాఖ్యలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



౪౦. దిన వెచ్చము గలకంఠుడు
నను గ్రామ్య పదములు కొన్ని యలరుం గృతులన్
ఘనులైన కవుల రచనల
వనజాత భవాది దివిజ వందిత శర్వా ! [1]

చిన్నయసూరి యీ దారిలో కలకంఠాదుల ననింద్య గ్రామ్యములని సూచించెను. [2] తిమ్మకవి గ్రామ్యలక్షణము కేతన పెద్దనలు చెప్పిన లక్షణమునకు భిన్నము.

'తగిలి వర్ణంబు లెక్కువ తక్కువలుగ
నియమ మెడలి పలికెడునవియె తలంప
గ్రామ్యమగుచుండె నోరులఁ దెగడెడిచోట్లఁ
జెప్పఁ దగునది కలధౌత శిఖరి సదన [3]

కేతన గ్రామ్యమున కిచ్చిన ఉదాహరణములలో 'సామి' శబ్దమున వకారము లోపించినది. దరమ రాజ పదములో ఒత్తు పోయినది. మకార మదనముగా జేరినట్లు కనిపించుచున్నది. 'సూసివొచ్చినోరు, సోద్దెరయ్య' వంటి పదములు పామరుల వాడుకలోనివి. ఇవి లాక్షణికులు సంస్కరించిన భాషకు దూరముగా నుండును. వీనిద్వారా తిమ్మకవి పై లక్షణమును జెప్పియుండవచ్చును. చింతామణి 'అనియమాద్ గ్రామ్యంహి' (లక్షణము లేనందువలన గ్రామ్యమగును గదా ! అని చెప్పినది. [4] ఇదిగూడ తిమ్మన గ్రామ్యలక్షణముపై ప్రభావమును జూపియుండును. తిమ్మకవి కలకంఠ పదమున ఏ రీతిగా లక్షణమెడలినదో స్పష్టము చేయలేదు.

1. సర్వలక్షణ సారసంగ్రహము ౨ ఆ. 20 ప.
2. బాల వ్యా. సంజ్ఞ. 23 సూ.
3. సర్వలక్షణ సార సంగ్రహము 15 పుట.
4. కవిశిరో. సంజ్ఞ. 9 సూ.

(30)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఇట్లు మహాకవి ప్రయోగములను గ్రామ్యమనుట కొందరి కయుక్తముగా దోచినది. 'పూజ్యులు స్వీకరించినది నింద్య మెట్లగును? నింద్యమును స్వీకరించిన వారు పూజ్యులెట్లగుదురు? కావున మహాకవులగు నన్నయ భట్టాదులు ప్రయోగించిన కఱకంఠాది పదములు గ్రామ్యములు కానేర'వని వారు ఖండించిరి.[1]

ఈ విమర్శ వైయాకరణులలో సంచలనమును దెచ్చినట్లున్నది. బాల వ్యాకరణ మనింద్య గ్రామ్యము లనిన వానిలో బెక్కింటిని శ్రీ బహుజనపల్లి సీతారామాచార్యులు గ్రామ్యములు గావని సవరించిరి.[2]

'నన్నయవంటి మహానుభావుడు ప్రయోగించినది గ్రామ్యమెట్లగును? దాని కనింద్యతాకల్పనము వివేకహీనతచే గదా కల్పింపవలయును. కావున నన్నయ భట్టారకుడు 'కరకంటా' అని సాధుశబ్దమునే ప్రయోగించెననుట సమంజసము." అని ఒకరు టకారముతో గూడిన శబ్దమునే సాధువనినారు.[3]

కఱకంఠ శబ్ద విషయమున ప్రౌఢ వ్యాకర్త క్రొత్త పుంత త్రొక్కినారు. ఇది గరకంఠ శబ్దభవమట.[4] గరకంఠ శబ్దము సంస్కృత నిఘంటువులలో గాని తెలుగు నిఘంటువులలో గాని కానరాలేదు. ఆ శబ్దము ప్రచారములో నున్నపుడుగదా దానికి వికృతి యేర్పడును. గరకంఠ శబ్దమునకు విషము కంఠమందు కలవాడని యర్థము చెప్ప

---

1. పారనంది రామశాస్త్రిగారు, ఉద్యోతినీటీక, ఆంధ్రశబ్దచింతామణి 9, 10 పుటలు.
2. ప్రౌఢ. సంజ్ఞ. 12, 13 సూ.
3. వఝల చిన సీతారామస్వామి శాస్త్రిగారు, వై. పా. విజ్ఞప్తి యనుబంధము 15 పుట.
4. ప్రౌఢ. సంజ్ఞ. 9 సూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వలెను. గరమనగా విషము. దీనికి వికృతిగా నూహింపబడిన కఱకంఠ శబ్దమును నన్నయభట్టు ప్రయోగించిన సందర్భమును బరిశీలించినచో నీలగ్రీవుడను స్ఫూర్తి వచ్చుచున్నది. అర్జునుడు శివుని స్తుతించు సందర్భములోనిదీ ప్రయోగము. మూలమందిస్తుతిలో నీలగ్రీవ పదమున్నదిగాని 'విషకంఠ' వంటి పదములు లేనేలేవు.[1] నన్నయ యీ స్తోత్రానువాదమును స్వతంత్ర ధోరణిలో జేసెను. ఈ స్తుతిలో శ్రీకంఠ పదమును, కఱకంఠ పదమును ప్రయోగించెను. ఇవి రెండును నీలగ్రీవ పద పర్యాయములగుట లెస్స. స్తుతించునపుడు విషకంఠుడా! అనుట కంటె నీలకంఠుడా ! అనుటలో నందమున్నది.

తమిళమునగూడ 'కఱైక్కణ్డన్' అను ప్రయోగము కలదు.[2] తమిళమున 'కఱై 'అను పదమునకు నలుపు, విషము అను రెండర్థము లును గలవు.[3] ఈ సందర్భమున కఱకంఠ శబ్దమును గూర్చి బ్రౌను దొర అభిప్రాయము గమనింపదగినది. "కరకంఠుడు (Tel. Form కర black (adJ. "Black throated...."[3]

కావున కఱకంఠ శబ్దము గరకంఠ వికృతి యని చెప్పుట యుక్తముగా దోపదు. ప్రాచీన లాక్షణికులు కఱకంఠ శబ్దమును గ్రామ్యముగా భావింపలేదనియు, ఆధునిక లాక్షణికులట్లు భావించి రనియు, వారి భావనకు అథర్వణుడు

1. శ్రీ వేదవ్యాసః భారత. చెన్నపురి వావిళ్ళ ముద్రణము (1929), అరణ్య. 39 అ. 75 శ్లో.
2. సూ. ని. 2 సం. 159 పు.
3. మిత్రులు శ్రీమాన్ కె. టి. యల్. నరసింహాచార్యులు, గోదా గ్రంథమాల, ముసునూరు వారీ విషయమును దెల్పిరి.
4. ఈముద్రణములో శకటరేఫ బదులు సాధురేఫనే వాడిరి.

చార్లెస్ ఫిలిప్ బ్రౌన్, నిఘంటు తెలుగు ఇంగ్లీష్, సెకండ్ ఎడిషన్ న్యూఢిల్లీ : ఏషియన్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ (1924), 249 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



గ్రామ్యం తత్త్ర ద్విధా సాధు కరకంఠ ముఖాహితాః

అని ఒకే శ్లోకార్ధమున గ్రామ్య కలకంఠ విషయములను దెల్పుట హేతువుగావచ్చుననియు సారాంశము.

'బహుత్వం క్వచిదేకత్వం బహుత్వ ప్రత్యయః క్వచిత్' అను కారికకు నర్థమస్పష్టముగా నున్నది. దాని యర్థమును సరిగా గ్రహించుటకు ఈ కారికకు మూలమయిన ముద్దరాజు రామన పద్యమును బరిశీలించుట అవసరము. కావున నావిషయమును గమనింతము.

## కేలు నిత్యైకవచనమని రామన చెప్పెనా?

ముద్దరాజు రామన

తే. "ఏకవచనంబె కేలున కిరుల కెల్ల
బహువచనమె తగు మురారి బాణుకేలు
తునిమెనని యమ్మహాత్ము భక్తులు భజింతు
రిరులడచు సూర్యుకైవడి దురితమనగ"

'కేలు, ఇరులు' అనువానిని గురించి వ్రాసెను. [1] ఇందు రామన 'కేలు ఏకవచనమే' ఇరులు బహువచనమే' అని నిశ్చయార్థకముతో దెల్పినాడు. దీనిచే కేలు నిత్యైక వచనమనియు, ఇరులు నిత్య బహువచనమనియు దోచును.

కాని రామన దీని కుదాహరించిన ఆముక్త మాల్యద ప్రయోగములో 'కేళ్ళింతికిన్' అని కేలు శబ్దమునకు బహువచనాంతరూపము కానవచ్చుచున్నది. పై లక్షణమునకు లక్ష్యమునకు విరోధమును తొలగించుటకు 'కేలింతికిన్' అని రామన పాఠమేమో అని పరిశోధకు లూహించినారు. [2] కాని యే ప్రతిలోనైన నట్టి పాఠమున్నట్లు కన

1. కవి. సం. 2-29 ప.
2. ఆచార్య అమరేశం రాజేశ్వరశర్మ గారు. ఆం. వ్యాకరణవికాసము 3 భా. 71 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



బడదు. ఆముక్తమాల్యద ప్రతులలో నైన నిట్టి పాఠమున్నట్లు వినబడదు. కావున నిది పరిశీలింప దగినది.

రామన 'కేలునకు' ఏకవచనంబె' అని చెప్పినాడుకాని నిత్యైక వచనమని చెప్పలేదు. కొన్ని సందిగ్ధ స్థలములలో వైయాకరణులు సందేహములను దీర్చుట కానవచ్చును. కాన బహువచనమను భ్రాంతి పడుదురేమో అని దానిని నివారించుటకు "ఏకవచనంబె కేలునకు" అని చెప్పియుండవచ్చును.

ఇట్లే ఇరులు బహువచనాంతమే అని చెప్పియుండవచ్చును. ఇట్లర్థమును జెప్పికొన్నచో బైన పేర్కొనిన లక్ష్యలక్షణ విరోధము తొలగును. ఆముక్తమాల్యద లోని కేళ్ళు అను రూపము 'కేలు' ఏకవచనమే యని నిర్ధారణ మొనర్చుటకు దోడుపడును గదా.

రామన 'కేలు' అనునది యేకవచనమే యనుటకు 'మురారి బాణుకేలు తునిమె' అని స్వీయోదాహరణము నొసగెను. శ్రీకృష్ణుడు బాణుని చేతులు చాలనరికెను. బహువచనముండవలసిన చోట నేక వచనమును బ్రయోగించినాడు. ఇచట జాత్యేకవచనమును వాడి యుండును. నిజమున కీ ప్రయోగము కేలు శబ్ద మేక వచనమే యని నిరూపింప జాలదు. తన ప్రయోగమైన తన లక్షణమున కనుగుణముగా నుండవలదా ? రామన వ్రాసిన యీ పద్యము కవి జనాంజనములో నుదాహరింపబడినది. అందు 'మురారి బాణుకేలు దునిమె' అను పాఠమున్నది.[1]

"అర్ధానుస్వార శకటరేఫ లేఖనమును బాటింపకుండుట, నిత్యములగు సరళాదేశాది సంధి కార్యములను జేయకుండుట, ద్రుత యడాగమ విపర్యాసములు సకల గ్రంథతాళపత్రి మాతృకా

1. శ్రీ కిమ్మూరి వరసరాజు, కవిజనాంజనము, సుదర్శన ముద్రాక్షరశాల, (1911), 99 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



సామాన్య విషయములు" అని తాళపత్రి పరిశోధకులు చెప్పుచున్నారు,[1] కావున 'కేలుదునిమె' అనుచోట లు వర్ణముకు దరువాత అరసున్న జారిపోయినదేమో? అది యున్నచో 'కేలున్' అను రూపము దాని యేకత్వమును నిరూపింప సమర్థమేయగును. ప్రథమాబహువచనమున కేలు శబ్దమునకు ను వర్ణకము చేరదు. ద్వితీయా బహువచనమున లడాగమము వచ్చును. కావున 'కేలున్' అనురూప మదియేకవచన రూపమే యనుటకు ప్రమాణము కాగలదు. తునుముట అను క్రియలో కేలు కర్మము; కనుక నచట ద్వితీయార్థమెట్లును జెప్పవలసి యున్నది. కావున నిచట కవి యభిప్రాయమును 'కేలుఁదునిమె' అను పాఠమే వ్యక్తము చేయుననిపించును.

నిజమునకు కేలు నిత్యైక వచనము కాదు. దానికి కేలులు, కేళ్ళు అను బహువచన రూపములు కానవచ్చుచున్నవని ఆచార్య అమరేశం రాజేశ్వర శర్మగారు తెల్పియున్నారు.[2] కావున పై పద్యమున కేలు నిత్యైక వచనమను నర్థమే ఉన్నదని నమ్మినచో రామన పొరపడెనని చెప్పవలసి వచ్చును. అతడు చెప్పని దానిని చెప్పెననేల? అతనికి నజ్ఞతను గల్గింపనేల?

కావున లు వర్ణమును జూచి బహువచనాంతమను కొందురేమో యని ఆ భ్రాంతిని నివారించుటకు 'కేలు' ఏకవచన రూపమే యని రామన చెప్పియుండ వచ్చును.

## ఇరులు నిత్య బహువచనమని రామన చెప్పెనా?

ఇరులు అనునది మొదట ఏకవచనాంతముగా నున్నది. 'ఇరులన నొంటిఁబో బరసతి నెట్టుట' అనుకేతన ప్రయోగము దీనికి

1. కళాప్రపూర్ణ వఝుల చిన సీతారామస్వామిశాస్త్రిగారు బాలసరస్వతీయ పీఠిక 36 పు.

2. ఆం. వ్యా. వికాసము 2 భా. కామారెడ్డి: ప్రాచ్యవిద్యా పరిషత్తు (1977), 72 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ప్రమాణము.[1] కాని తరువాతి వారు దీనిని బహువచనాంతముగా భావించి ప్రయోగించిరి.[2]

కావున దానిని రామన బహువచనాంతముగా చెప్పియుండును. ఏకవచనంబె కేలున కిరుల కెల్ల బహువచనమెతగు .....' అను రామన పద్యమునకు 'బహుత్వం క్వచిదేకత్వం బహుత్వ ప్రత్యయః క్వచిత్,' (ఇరులు అనుచోట బహుత్వమును, 'కేలు' అను చోట ఏక వచనమును, దవ్వు, దవ్వులు, అనుచోట లు ప్రత్యయము క్వాచిత్క ముగా జేరుటయు గాన వచ్చుచున్నది.) అని యథర్వణు డనువదించెను.[3] ఇట్లు చెప్పవలసిన అవసరమేమియని ప్రశ్న. లువర్ణము తెలుగున బహువచన ప్రత్యయము. 'ఇరులు' కేలు శబ్దముల చివర లు వర్ణము కనబడుచున్నది. బహువచనాంతముగను భావించిరని పైన గమనించితిమి. రామన స్వీయోదాహరణములో బహువచనము వాడ దగినచోట ఏకవచనాంతముగా కేలు శబ్దమును వాడుటచే నది నిత్యైక వచనమనిపించును. కాని ఆముక్తమాల్యదోదాహృతి దానికి బహు వచన ప్రత్యయము చేరునని తెలుపుచున్నది. 'దవ్వున దవ్వుల' అను చోట బహువచన ప్రత్యయము వికల్పముగా జేరుచున్నది. ఆ విషయ మును సూచించుటకే కారిక బయలుదేరి యుండును. అహోబలపతి యీ కారికచే 'కేలు, ఇరులు' అనురూపములనే సాధించెను. కాని అతడీకారికకు వ్రాసిన వివరణ మస్పష్టముగా నున్నది.

---

1. విజ్ఞా. ప్రాయ. 105 ప. ఆం. వ్యా. వికాసము 2 భా. 72 పు.
2. 'ఇరుల కబ్జాక్షి కురుల్ గురులై' చం. పూ. 3-74 ప. 'ఇరుల కిరవగు' ఉ. రా. 3-191 ప. 'ఇరుమోవి' ఆముక్త. 4-135 ప. 'ఇరులగొంగ' నీలా. 3-45 ప. 'ఇరుల దాయ' నైష. 8-201 ప. అండే.
3. కవిశిరో. అజంత. 72 సూ. వ్యాఖ్యలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



'ఏకత్వవాచక శబ్దా దపి బహుతావాచక ప్రత్యయః క్వచిదితి ద్వితీయ పాదార్థః. ఇరులు ఇత్యాద్యా బహువచనాంతాః. కేలు ఇత్యాద్యా ఏకవచనాన్తాః. దవ్వునంగాని, దవ్వులంగాని, ...... ఇత్యాది రూపాణి ప్రయోగతో వగన్తవ్యాని" (ఏకత్వ వాచక శబ్దము కంటె గూడ బహుత్వ వాచక ప్రత్యయ మొకానొకచో వచ్చునని రెండవ పాదమున కర్థము. ఇరులు మొదలగునవి బహువచనాంతములు. కేలు మున్నగున వేకవచనాంతములు. దవ్వునంగాని, దవ్వులంగాని ...... మొదలగు రూపములను ప్రయోగము వలన దెలిసికొనవలెను.) అని వ్రాసెను.[1] ఇచట రెండవ పాదమున కర్థము వ్రాయబడినది. మొదటి పాదమున కర్థమేమి ? 'కేలు' ఏకవచనాంతము. 'ఏకత్వం' అను దళమున కిది యుదాహరణము గదా! లు వర్ణము కనబడుచున్నను నిది యేకవచనాంతమని యిచట అర్థము చెప్పవలెను. అట్లయిన నితడు చెప్పిన ద్వితీయ పాదార్థమునకు దీనికిని భేదమేమి ? ద్వితీయ పాదము చేతనే 'కేలు' రూపము సాధింపబడుచున్నందున 'ఏకత్వం' అను దళము వ్యర్థ మగుచున్నది. ఇక 'బహుత్వం' అని వేరే చెప్పనేల ? అచట బహువచన ప్రత్యయమున్నది; బహుత్వార్థమున్నది. అచట బహుత్వార్థము లేదందుమా ? అట్లును జెప్పవచ్చును. 'చీకటి' యందు ఏకత్వ బహుత్వములు వివక్షాధీనములు. కావున బహుత్వము లేనిచో నహోబలపతి చెప్పిన ద్వితీయ పాదార్థము చేతనే యిదియు సాధింపబడును. కావున 'బహుత్వం' అను దళము గూడ వ్యర్థమే యగును.

ఒకరీ కారిక ఖ'కొన్ని యెడల నిత్యబహువచనాంతతయు, గొన్ని యెడల నిత్యైక వచనాంతతయు నుండును. కొన్ని యెడల ఏకత్వ వాచక శబ్దము మీద బహువచన ప్రత్యయము వచ్చును' అని యర్థమును జెప్పుచున్నారు.[2] కవిజన సంజీవనిలో నుదాహరింపబడిన

1. కవిశిరో. అజంత. 72 సూ. వ్యాఖ్యలో.
2. కవిశిరో. భూషణ చంద్రిక అజంత. 375 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



'కేళ్ళు' అను నాముక్తమాల్యద ప్రయోగమును జూచి కూడ అథర్వణుడట్లే వ్రాయునా ? అతని ఉద్దేశ్య మదియేయైనచో నిత్యైక వచన మని చెప్పలేడా ?

'వేనలి యొక కేల బట్టె' [1] 'పెఱకేలులు' [2] అను ప్రయోగములు గూడ కేలు శబ్దమున కేకవచన బహువచన రూపములు రెండును కలవని నిర్ధారణము చేయుచున్నవి. కావున పై వ్యాఖ్యచే నథర్వణుడీ విషయము నెరుగని వాడని చెప్పవలసి వచ్చును. అతడు చెప్పని దాని నతని భావముగా జెప్పి, అతని కజ్ఞత నంటగట్టుట ఉచిత మగునా ?

ఈ గందరగోళ మంతయు పై కారికకు మూలమును గుర్తించ నందు వలన వచ్చినది. మొదట చెప్పికొన్నట్లు రామన గ్రంథము ననుసరించి యర్థమును జెప్పికొనినచో సరిపడును గదా !

దీని నహోబలపతి యెట్లు గుర్తించును ? అత డథర్వణుడు ప్రాచీనుడని నమ్మిన వాడు గదా ! కావున నెట్లో సరి పుచ్చుటకు ప్రయత్నించినాడు. ఈ కారికకు రామన పద్యము మూలమని భావింప నందున నస్పష్టముగా నున్న యీ కారిక కర్థమును వివరించుటలో తడబాటు తప్పలేదు. ఎవరైన ఆ స్థితిలో నంతకంటె చేయగల్గిన దేమి? ఈ సన్నివేశము కారికావళి కతడు కర్త కాడని మాత్రము మనకు స్పష్టపరచును.

## మృదు భాషణీయ రూపము

వికృతి వివేకమున 'జసిచాత్ర భవేదేని రిత్యాహ మృదు భాషణః (ఇచట జస్సు యందు గూడ ఏని వచ్చునని మృదుభాషణుడు

1. పింగళిసూరన కళా. పూ. 3-119 ప. ఆం. వ్యా. వికాసము.
 2 భా. 71 పు.
2. సంకుసాల నృసింహకవి కవికర్ణ. 4-180 ప. అందే



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



చెప్పెను) అనుకారిక ఉన్నది. జస్సు సంస్కృత ప్రథమా బహువచన ప్రత్యయము. దానికి 'ఏని' వచ్చుట తెలుగులో లేదు. కావున నహోబలపతి "మృదు భాషణీయం రూపంతు న ప్రసిద్ధమ్" (మృదు భాషణుడు చెప్పిన రూపము ప్రసిద్ధము కాదు) అని వ్రాసెను.[1] కాని యా అప్రసిద్ధ రూపమేదియో చూపలేదు.

భాషలో గొన్ని రూపములకు ప్రసిద్ధి యుండును. కొన్ని క్వాచిత్కములుగా నుండును. స్వల్ప ప్రయోగములు కలవాని నథర్వణుడే 'క్వచిత్', 'కుత్రచిత్' మొదలగు పదములచే బలుచోట్ల సూచించెను. ఇచట నట్టి సూచన లేదు. అసలు భాషలో నట్టి రూపమున్నచో దానిని చూపి యది యప్రసిద్ధమన వచ్చును. కాని అట్టి రూపమును నేటి వరకెవరును చూపలేదు. కావున నట్టి రూపము లేదని భావింపవలసి వచ్చుచున్నది. లేని రూపమును వ్యాకర్త సాధింపడు గనుక అహోబలపతి కాలముననే యీ కారికలో నొక లేఖన దోషము పడియుండవచ్చు ననిపించును. అది యేది? అహోబలపతికి పూర్వమే కారికావళి కొక టీక గలదనియు నందు కొన్ని కారికల కుదాహరణములు, అచ్చటచ్చట చర్చలు, వివరణములు గూడ గలవని వేఱొకచో నిర్ణయింపబడెను.[2]

ఆ పూర్వ టీకలో నున్న ఉదాహరణములు కారికకు సంబంధించనివని తోచినను వానికేదో సంబంధమును గల్పించి కారికా వివరణ స్థలమున నహోబలపతి వానిని భద్రపరచు నవకాశమున్నది.

అతడు ప్రాచీన సంప్రదాయము పట్ల నపరిత గౌరవము గలవాడగుటచే నతనికి "పూర్వులే కారణముచే దీని నిచ్చిరో! దీనిని తొలగింప నేల" అను భావము గలుగుట సహజము. అందునను కారి

1. కవిశిరో. అజంత. 52 సూ. వ్యాఖ్యలో.
2. అహోబలపతికి బూర్వమే కారికావళికి వ్యాఖ్య అను వ్యాసము చూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ర్థము సరిగా దెలియ నవుడచ్చటి యుదాహరణములను భద్రపరచుట వాఙ్మయ పరిశోధకు లవశ్యము చేయునట్టి పని. పై కారిక కడనున్న ఉదాహరణములను, ఈ కారిక ఉన్న సందర్భమును బరిశీలించినచో నీ కారికకు సరియగు పాఠము దెలియు నవకాశమున్నది.

శ్లో. "ద్వ్యన్తా త్త దాది శబ్దా త్స్యా ద్బహు త్వేతు వివర్ణకః
దేని ర్దాని ర్దీని రమి వేన్యాది శ్శసితూచ్యతే
జసి చాత్ర భ వేదేని రిత్యాహ మృదుభాషణః
నస్త్రియా మత్తుటాజ్యోశ్చ దాన స్సమ్బో ధనాదికే"

(దివర్ణమంత మందు గల అది మొదలగు శబ్దములకు బహుత్వమున వివర్ణకము వచ్చును. ద్వితీయైక వచనమున దేని, దాని, దీని అను రూపములు, ద్వితీయా బహువచనమున వేని మున్నగు రూపములు నుండును.) ఇది 'జసిచాత్ర' అను కారికకు ముందున్న శ్లోకమునకు భావము. దీనిని బట్టి యిది తదాది శబ్దార్థములగు అది మొదలగు వానికి జేరు ప్రత్యయములకు సంబంధించిన ప్రసంగమని తెలియును. ఇచట మొదటి పాదములో "బహుత్వేతు వివర్ణకః" అని ప్రథమా బహువచన ప్రసంగమున్నది. రెండవ పాదములో ద్వితీయా విభక్తికి చెందిన విధులున్నవి. మూడవ పాదములో మరల జస్సునకు చెందిన విధులను జెప్పుట అసంగతము. జస్ ప్రథమా బహువచనము. ద్వితీయా విభక్తి విధులకు దరువాత మరల ప్రథమా ప్రసంగము చేయుటలో క్రమ రాహిత్యమున్నది. గ్రంథకర్త ఇచట గూడ జస్సుకు చెందిన విధులను జెప్పదలచినచో దీనిని ద్వితీయ పాదముగను, 'దాని ర్దీని ర్దేని రమి' అను పాదమును తృతీయ పాదముగను నిబంధించి యుండును. కావున 'జసిచాత్ర' అను పాదమున 'జసి' అను చోట నేదేని లేఖన దోషముండు నవకాశమున్నది.

ఈ కారికా వివరణమున "ఎంతేనియున్, ఎయ్యేనియున్, ఎద్దియేనియున్ ఇత్యాద్యా వప్యాద్యర్థక ఏని శబ్దః. దాని బుచ్చుకొను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



విధంబు, అయ్యేనేని దాని ననుభవింతు ఇత్యాద్యాచార్య వచనమ్ ... మృదు భాషణీయం రూపంతు నప్రసిద్ధమ్ దానం జేసి, దీనం జేసి ఇత్యాది . . నస్త్రియామేత ద్రూపమ్" అను వాక్యము లున్నవి.[1]

ఇందు మొదటి వాక్యము 'ఎంతేనియున్' మొదలగు వాని యందలి ఏని శబ్దములకు 'అపి' అను సంస్కృతావ్యయమునకున్న అర్థములు గలవని తెలుపును. తరువాత భారత ప్రయోగ మీయబడినది. కారికాకర్త 'జన్ను యందు గూడ 'ఏని' అను రూపము కలదని చెప్పినట్లు కనబడుటచే వ్యాఖ్యాత 'ఏని' శబ్దార్థమును ప్రయోగ సహితముగా జెప్పి యతడు చెప్పిన దానిని నిరాకరింపవలసి వచ్చినది.

తరువాత దానం జేసి, దీనం జేసి అను నుదాహరణములున్నవి. వీనికి కారికకు గల సంబంధము నహోబలపతి తెల్పలేదు.

'జేసిచాత్ర భవేదేనిః' అను రీతిగా నిచటి పాఠమున్నచో దానన్ మొదలగు వానికి 'జేసి' యనునది వచ్చును. 'వేని' అను నర్థమున 'ఏని' అను రూపము గూడ గలదని మృదు భాషణుడు చెప్పినట్లగును.

వేఁన్ అను దానికి మహదర్థమున 'ఏనిన్' అను రూపము గలదని శ్రీమాన్ బహుజనపల్లి సీతారామాచార్యులు చెప్పెను.[1]

దానంజేసి దీనం జేసి యనునవి కారికకు సంబంధించిన వనుటకు వేరొక ప్రమాణమున్నది. అహోబలపతి 'నస్త్రియాం' అను నిషేధము నీయుదాహరణములతో నన్వయించుచు "దానం జేసి దీనం జేసి, నస్త్రియా మేతద్రూపమ్" (స్త్రీలింగమున నీ రూపములుండవు) అని

---

1 అందే
1. ప్రౌఢ వ్యా. సర్వ నామ. 50 సూ. వృత్తిలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



నిషేధించెను. ముందు పాదములో వీనికి ప్రసక్తి లేనిచో నిచట నిషేధముండుట ఉచితముగాదు. ఈ నిషేధము గూడ పూర్వ పాదమున 'జేసిచాత్ర భవేత్' అను పాఠము గలదని సూచించును.

కొందరిచట "జసిచాత్ర భవే దేశిః" అని పాఠమును మార్చి ప్రథమా బహువచనమున ఏని యను ప్రత్యయము వచ్చునని యర్థమును జెప్పిరి.[1] ఇంతలేసి అంతలేసి యని వారిచ్చిన యుదాహరణములు. కాని ముందు వెనుకలందు వేని, దాన నంటివి సాధింపబడుచుండగా నడుమ మానార్థకమైన 'ఏసి' వచ్చుననుట అసందర్భముగా నుండును. 'జసి' అనుదానిని యథాతథముగనే స్వీకరించి ప్రథమా బహువచనమున నను నర్థమును జెప్పినచో ద్వితీయ తరువాత మరల ప్రథమా విధులు చెప్పినట్లగునని పైన యనుకొంటిమి గదా!

'ఏసి' ఏక బహువచనాంతములయిన పలు శబ్దములకంటె మానార్థమున జేరునట్టిది. దానిని ప్రత్యేకముగా అంతలు అను దానికంటె విధించు నవసరము గనబడదు. అథర్వణుడు "మానార్థాచ్చేసి రత్రి స్యా ద్భవే త్సోఽపి విభాషయా" (తెలుగున మానార్థకము కంటె వికల్పముగా 'ఏసి' వచ్చును) అని వేరొకచో విధించెను.[2] మరల దీనిని జస్సున విధించుట పునరుక్తి యగును గదా! కావున 'జసిచాత్ర భవే దేశిః' అను పాఠ కల్పన ముచితముగా దోచుట లేదు. ఇంతకంటె యుక్తతమమగు మార్గము వేరొకటి కనబడనిచో "జేసిచాత్ర భవే దేశిః' అని యుండవలసిన చోట లేఖక దోషముచే 'జసిచాత్ర' అని పడినదనుకొనుట యుక్తతరము.

ఇంతవరకు కారికావళీ విశేషములను గమనించితిమి. కారికావళి పూర్వ లక్షణములకు శేష గ్రంథమైనను అహోబలపతి దీనిని చింతా

1. కవిశిరో భూషణ వివృతి అజంత. 139 సూ. వ్యాఖ్యలో 364 పుట.
2. కవిశిరో. అజంత. 72 సూ. వ్యాఖ్యలో. 391 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



మణితో నదికి వ్యాఖ్యానించుటచే దీని సంబంధము బలపడినది. తరువాతి వ్యాకరణములపై వీని ప్రభావము ప్రసరించినది. ఆ విషయము నరయుదము.

## సూరకవి పై సంస్కృతమున వ్రాయబడిన ఆంధ్ర వ్యాకరణముల ప్రభావము

అడిదము సూరకవి :

గీ. ఆంధ్ర మర్మంబు దెలియంగ ననువు పడునె
ప్రకట సంస్కృత రచిత సూత్రముల చేత
నసని బాణిని ఘటిత సూత్రార్థ సరణి
తెనుగు టీకల చేత సాధింప నగునె. [1]

అని తెనుగు వ్యాకరణమును సంస్కృతములో వ్రాయు పద్ధతి నాదరింపని వాడైనను సంస్కృతము నందున్న ఆంధ్ర వ్యాకరణ స్థ విషయమును గ్రహింపకపోలేదు. కొందరు సూరకవి తెలుగు పద్య పద్ధతిలో రచన సాగించి నందున సూరన రచనపై సంస్కృత భాషాస్థ ములగు దెలుగు వ్యాకరణముల ప్రభావము లేదనుచున్నారు. [2] ఇది పరిశీలనీయము.

కం. అగునను క్రియతోఁబాసియుఁ
దగుఁబెక్కు విభక్తులం బ్రథమఁజెందును భ
క్త గణ దయమాన చిత్తుం
డగ జాధిపు కీర్తి దిశల నలమె ననంగన్ [3]

ఇది "భావ్యర్థ వ్యవధానేతు భేద్యస్య నిఖిలం భవేత్" [4] (అగు మొదలగు వానితో విశేషణ విశేష్యములకు వ్యవధానమున్నచో

1. కవి సంశయ. - 1-5 ప.
2. సం. ప్ర. వ్యాకరణములు 452 పు.
3. కవి సంశయ. 1-43 ప.
4. కవిశిరో. అజన్త. 55 సూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



విశేష్యమున కన్ని విభక్తులును వచ్చును) అను కారికను ననరించు చున్నది. కేతన

కం. అసమస్త లఘుద్వ్యక్షర
లసితములగు తత్సమంబులం జెప్పెడిచోఁ
బొసగు నియించుటయున్ క్రియ
లసదృశ! యించుటయె క్రియల నగుఁబెఱ యెడలన్ [1]

సమాసము నొందనివియు రెండక్షరములు గల్గినవియు నగు తత్సమ ధాతువులందు ఇయించుట ఇంచుట అనునవి రెండును పర్యాయము గావచ్చును. ఇతర క్రియలందు ఇంచుట అనునది మాత్రమే చేరును.[1] అని చెప్పెను.

1. ఇందలి అసమస్త అనుదానిని కొందరు కొన్ని అని వివరించినారు (ఆం. భా. భూ. టీక 156 ప.)
కాని లఘుద్వ్యక్షర ధాతువులకే కార్యము వికల్పమే యని తరువాతి వ్యాకర్తలు గూడ చెప్పినందున కొన్ని అను నర్థము కుదురదు.
"గురు విరహితంబులయి యయాంతంబులయిన యేకస్వర ద్విస్వరంబుల యించు గ్వ్రకంబుల కియుడాగమంబు విభాషనగు" (బాల వ్యా. క్రియ - 50.) సమస్త పదమునకు పూర్ణము, సఫలము, ఉపకరణ సహితము, నిక్షిప్తము, పుంజీకృతము, సంక్షిప్తము, సమాసముగావించిన శబ్దవిశేషము అనునర్థములు గలవు. (శబ్దార్థ కల్పతరువు 1498 పుట). పైన పుంజీకృతము అనునర్థము కుదురును. తెలుగున శబ్ద పల్లవములు, ద్వ్యవయవ క్రియలు గలవు. ఇవి క్రియలలో సమాసమువంటివి. అట్టివానికీ కార్యము కలుగదని కేతన ఉద్దేశ్యము గావచ్చును. (ఆం. భా. భూ. 156 ప.)
2. ఆం. భా. భూ. 156 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఈ విధి యాంతములకు రాదనియు నచ్చు తెలుగు ధాతువులకు గూడ నచ్చుననియు గమనించిన చింతామణి 'లఘ్వేకాక్షర పూర్వ క్రియాన్తిమస్యానయో భవే దిద్వా' (లఘువైన యేకాక్షరము పూర్వముగా గలదియు, యకారాంతము కానిదియునగు క్రియా పదముకంటె వికల్పముగా ఇత్వము వచ్చును) అని సవరించినది.[1]

ఈ రెండు విధులను కలిపి

శ్లో. లఘు ద్వ్యక్షర ధాతునా మించు గ్వా సంధి మశ్నుతే
యాంతానాం నవికల్ప స్స్యా దితి శ్రీ కవి సమ్మతేః

(శ్రీ కవి మతమున లఘుద్వ్యక్షర ధాతువుల యించుక్కునకు వికల్పముగా సంధి గలుగును. యాన్తములకీ వికల్పము లేదు.) అని యథర్వణుడు వ్రాసెను.[2] మఱియు

సప్రాద్యవ్యయ సంబంధ స్తన్నిషేధే ప్రయోజకః (లఘు ద్వ్యక్షర ధాతువులకు వచ్చు ఇంచుగ్వికల్పము ప్ర మొదలగు నవ్యయముల సంబంధముచే ద్వ్యక్షరత్వము తొలగినను ప్రవర్తింపకపోదు) అని సవరించెను.[3]

అడిదము సూరకవి దీనిని గ్రహించి "ఆంధ్రభాషా భూషణ కారుడు (అ) సమస్త లఘుద్వ్యక్షర ధాతువులమీదగాని వికల్పము పుట్టదన్నాడు. తన (చతురక్షరము) మీదను నుండ వచ్చును.[4] అని కేతన వచనము సవరించినాడు.

---

1. కవిశిరో. క్రియ. 36 సూ.
2. కవి. అం. 130 పు.
3. కవిశిరో. క్రియ. 36 సూ, వ్యాఖ్యా.
4. అడిదము సూరకవి, కవిసంశయ. మద్రాసు:(వావిళ్ళప్రతి(1925), 107 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



భారత కర్త శబ్దశాసనుడు. చింతామణి కర్త వాగను శాసనుడు. సూరన భారత కర్తను వాగను శాసనునిగ వ్యవహరించినాడు.[1]

కావున నితనికి సంస్కృతములో తెనుగు వ్యాకరణములను వ్రాయుటచే స్పష్టత ఉండదను నిర్ణయమున్నను చింతామణ్యాదులలో ప్రతిపాదింపబడిన విషయముపై వైముఖ్యము లేదని చెప్పవచ్చును.

1. అందే 1-25 పం.



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"Forwarded free of cost, with the Compliments of the department of Education, Government of India, New Delhi."

# ఆంధ్రముని త్రయ తత్త్వదర్శనము

## చతుర్థ విభాగము

## తృతీయ మునితత్త్వ దర్శనము

ద్వితీయ మునితత్త్వ దర్శనముయినది. కారికావళి కర్తృత్వము కాలము, విశేషములను గమనించితిమి. ఇక మూడవవాడహోబలపతి. చింతామణి కారికావళుల కర్తల చరిత్రలు మనకు దెలిసికొన నాధారములు లేవు. కావున వారదృష్టవంతులు. తన చరిత్రను కొంతి అందించిన అహోబలపతికి అట్లందించుటయే శాపమైనది. అతని పేరు, స్వభావము, విద్య, చేష్టలు, అతని గ్రంథమందున్న విషయములు వివాదమున కాస్పదమయినవి. మొదట సంగ్రహముగా నతని చరిత్రమును జూచి పిదప వివాదాస్పద విషయములను బరిశీలింతము.

అహోబలపతికి ఔబళ పండితుడను వ్యవహారముగూడ కలదు. ఈ నామము కవిచరిత్రకారులకు వింతగా గనబడినట్లున్నది. 'నరసయ్య' అను నామమునే అహోబలపతి యని సంస్కృతీకరించుకొనినాడని వారూహించినారు.[1] కాని యిది ఊహ మాత్రమే, దీనికి ప్రమాణము లేదు. ఇతని యింటిపేరు గాలివారు.[2] దాని నతడు

1. కవిశిరో. కళాప్రపూర్ణ వెంపరాల సూర్యనారాయణ శాస్త్రిగారి పీఠిక 3 పు.
2. కాళిందీ కన్యా పరిణయ పీఠికలో "ఈ కవి కుటుంబము వారు గుంటూరు మండలమున వినుకొండ తాలూకా ముప్పాళ్లడివర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



'ప్రభంజనం' నాతూల' అను పదములతో సంస్కృతీకరించుట మాత్రము సత్యమే. తెలుగున గాలి పదము 'ప్రేతాత్మ' లకు వాడ బడుచుండుటచే దాని నతడు సంస్కృతీకరించుకొని యుండును.[1]

గాలివారు భారద్వాజ గోత్రులు, ఆర్వేల నియోగి బ్రాహ్మణులు, అహోబలపతి మాతామహుడు పోలూరి మాచిరాజు. మేనమామ మాధవ సోమయాజి. అతడే యితని విద్యాగురువు గూడ. మాధవ సోమయాజి పితామహి గంగమాంబ ముక్కు తిమ్మన్న కవి కుమార్తె. అహోబలపతి పితామహుడు భార్యా పుత్రులతో తీర్థ యాత్రలు చేయుచు గోకన కొండకు వచ్చెను. పోలూరి మాచిరాజు అతని నాదరించి కూతునిచ్చి పెండ్లి చేసి వైదవోలు గ్రామకరణీకము

250 పుట అధసూచిక తరువాయి

గ్రామమున నున్నారనియు, కవి వంశస్థులాక పుస్తకమునకు ప్రతి వ్రాసుకొని చివర ప్రభంజనం వెంకట సుబ్బయ్యశాస్త్రిగారి కుమారుడు లక్ష్మీనారాయణ వ్రాసుకున్న కాళిందీ కన్యా పరిణయమును" అని కలదట. మఱియు వినుకొండ తాలూకా కొమ్మాలపాడు పోస్టు పిట్టబండ గ్రామమునుండి కాళిందీ కన్యా పరిణయమునుగూర్చి గాలి లక్ష్మీనారాయణగారు సాహిత్య పరిషత్తున కుత్తరములు వ్రాసిరట. కావున ప్రభంజనము వారే గాలి వారని తెలియుచున్నది." అండే.

1. అహోబలపతికి సంస్కృతమున ఉద్దోలమైన పాండిత్యముండుటచే తెలుగు ఇంటిపేరు, తెలుగుపేరు నచ్చక సంస్కృతీకరించుకొనెనని విమర్శకు లూహించిరి. (శ్రీ ఆరుద్ర సమగ్రాంధ్ర సాహిత్యం 12 సం. 200 పు.) కాని యితని కాంధ్ర భాషాభిమానము కల దనియు, ఆతడు తన పేరును సంస్కృతీకరించుకొన లేదనియు వేరొకచో నిర్ణయింపబడును.) "ఇతని పేరేమి?" "అహోబలపతికి తెలుగు కృతులంటే చిన్నచూపా" అను వ్యాసములు చూ.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



నొసగెను. ఆ ఊరికే మాధవరము, నారాయణపురము అను నామాంతరములు కలవు. గోకనకొండకు సమీపమున ప్రవహించు గుండ్లకమ్మయను నదియొడ్డున గల నృసింహస్వామి గాలివారియిష్టదైవము. నేటికి గాలివారే ఆదేవళమునకు ధర్మకర్తలు.

అహోబలపతి మొదట మైదవోలునందే కాపురముండి,తరువాత నరసరావుపేట మలరాజువారి సంస్థానమునుండి ఉమ్మడివరము నగ్రహారముగా సంపాదించి యచట నివసించెను.

ఇతడు క్రీ. శ. 1700 ప్రాంతము వాడని తెలియుచున్నది. పోలూరి శ్రీరామచంద్రుడు సర్వజిన్నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ తృతీయా శుక్రవారము కవిశిరోభూషణమునకు ప్రతి వ్రాసెను. ఇది క్రీ. శ. 12-2-1708 అయినది. ఇతడహోబలపతి చిన్నమేనమామ కుమారుడు కావున నతనికి సమకాలికుడని గూడ చెప్పవచ్చును. కాగా 1708 కి పూర్వమే కవిశిరోభూషణ రచన పూర్తయినదని చెప్పవలెను.[1]

ఇతని వేరొక రచన కాళిందీ కన్యా పరిణయము. కవిశిరోభూషణములో సాధించిన రూపముల నిందు ప్రయోగించెను. అతని పాండిత్యముగూడ అతని కవితలో గనబడుట సహజము.

ఇతని పద్యములు, శ్లోకములు పండిత హృదయంగమములుగా నుండును.

ఏక దిన మేళనం బూను నెపుడు పూర్వ
పక్షలాలితి గొనుగళల్ పదియునాలు
దాల్చు శశినప్పును తచ్చతుర్దశ కళైక
హారి ప్రార్థింతు మాధవ యజ్వచంద్రు.

1. ఆచార్య అమరేశం రాజేశ్వర శర్మ
కవిశిరో. ఉపక్రమణిక 27 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



(చంద్రుడు పూర్వపక్షమందే (శుక్లపక్షమందే) వికసిల్లును. మాధవయజ్వ పూర్వపక్షమందు (ప్రశ్న వేయుట యందు) సిద్ధాంత మందు గూడ నిపుణుడు. చంద్రుడు పదియు, ఆరును కళలాకరోజున మాత్రమే (పూర్ణిమనాడు) కలిగియుండును. మాధవ యజ్వ అన్ని వేళలందు చతుర్దశ కళలను (విద్యలను) కలిగి యుండును. కావున మాధవయజ్వచంద్రుడు చంద్రునిచూచి నవ్వును. [1] ఇందలి శ్లేష చమత్కృతి మనోహరము.

సీతే సుచ్ఛదనావృతేర్విగళనాన్మన్దానిల వ్యాపృతా
గుచ్ఛద్వన్ద్వ మతుచ్ఛ మృచ్ఛతి మహాన్స్వప్వన్ధయోయం ప్రియః
పశ్యేత్యాలపతి ప్రియే కుచ భరే సాపత్రపా సత్వరం
కుర్వాణా మృదులాంశుకం సురచితం భూనన్దినీ పాతువః

ఇవి సీతతో శ్రీరాముడు పల్కిన పల్కులు.

(సీతా! చిరుగాలిసోకి ఆకులచాటు తొలగినది. వికసించిన విరి జంట చెంత గండు తుమ్మెద చేరుచున్నది." అను శ్రీరాముని మాట లను విని సిగ్గుతో తొందరగా పైట సరిచేసికొను భూనన్దిని మమ్ము కాపాడు గాక) [2] ఇందలి భావము రమణీయ ధ్వని శోభితము.

వన్దే వన్దారు సంగోహ మన్దారం రఘునందనమ్
సదాభజే సుదేహాంతాం విదేహాధిప నందనామ్.

(వందన శీలము గల భక్తులకు మందార కల్పతరువైన రఘు నందనునకు వందనము. విదేహనందిని యగు సుదేహను సదా భజిం తును) [1] ఇందక్షర రమ్యత భాసించును. ఇట్టివీతని శ్లోక పద్యములు.

1. ఇది కాళిందీ కన్యాపరిణయములోనిది. శ్రీ జయంతి రామయ్య పంతులు, 'అహోబలపతి' ఆం, సా. ప. పత్రిక సంపుటము 10 సంచిక 2. 70 పు.
2. కవిశిరో. మాలంత. 1 శ్లో.
3. అంచే సంధి. 1 శ్లో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కవిశిరో భూషణ రచనచే నితనికి అభినవ నన్నయభట్టు బిరుదము లభించినది. దాని నాతడు పరిచ్ఛేదాంత గద్యలలో వాడుకొనెను. ఇది గ్రంథ రచనాంతమున జరిగిన 'మన్నన' (సన్మానము) లో లభించినది. కాని అహోబలపతి తనకు బెట్టు కొనియెనని ఒకరారోపించిరి.[1] ఆ మాట నిరాధారము. చింతామణి సూత్రములకు అథర్వణ కారికలకు నుదాహరణములుగా నితడు నన్నయగారి భారత ప్రయోగముల నిచ్చెను. ఈ రెంటి చేతను సాధింపబడని వానిని పెక్కిటి నీతడు నన్నయ భారత ప్రయోగములచేతనే సాధించెను. నన్నయ భారత ప్రయోగముల నన్నిటి నాపోశనము పట్టిన వాడనుతానే యని యతడు స్పష్టము చేసెను గూడ.[3] దీని తరువాతనే అతని మాటలలో అభినవ నన్నయభట్టు బిరుద ప్రసక్తి కన్పడును. ఒకరీ బిరుదు కవితచే వచ్చినదని యెంచి 'నన్నయగారి (కవితలోని) సారస్యం ప్రసన్నత, అక్షర రమ్యత కంచుకాగడా పెట్టి వెతికినా ఓబయ్య (కవిత) లో కనబడవు." అని ఆక్షేపించినారు.[3] అహోబలపతి పద్యములందు, శ్లోకము లందు గూడ శబ్దార్థ రమ్యత కలదని పై ఉదాహరణములు నిరూపించును. కాళిందీ కన్యా పరిణయమున నితనికి వాడబడిన బిరుదము 'కవి మహోపాధ్యాయ భట్టారక' అనునది. 'మహోపాధ్యాయ భట్టారక' పదములు బోధన నైపుణ్యమును పాండిత్యమును సూచిం

1. "ఔబళ పండితుండు వేలూకడగు శబ్దశాసను డహో యని మన్నన నేను సేయగా" అని అభినవ నన్నయభట్టు బిరుదము నేడు లభించెనని గ్రంథాంత పద్యములలో గలదు. అందే గ్రథాంత పద్యములు. 14 ప.

2. శ్రీ జయంతి రామయ్యపంతులు, 'అహోబలపతి' ఆం. సా. ప. పత్రిక సంపుటము 15. సంచిక 2. 68 పు.

3. శ్రీ ఆరుద్ర, సమగ్రాంధ్ర సాహిత్యం 12 సం. మద్రాసు: ఎమ్ శేషాచలం అండ్ కంపెనీ, (1968), 200 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



చును. 1368 గద్యపద్యములున్న కాళిందీ కన్యాపరిణయమును రచించినను నితడు మహాకవినని చెప్పికొనలేదు.

ఇతనికి బాల్యముననే తల్లిదండ్రులు పోవుటచే మేనమామ పోషించి సంస్కృతాది భాషలను, సంపూర్ణముగా తెలుగు భాషను నేర్పెను. [1]

ఇతని విద్యాశీలములు వివాదాస్పదములుగ నున్నవి. కొందరితనిని సంస్కృత పండితుడనియు, షట్ఛాస్త్రపారంగతుడనియు నూహించుచున్నారు. [2] కాని అతడట్లు చెప్పుకొనలేదు. అతనికి తెలుగు పరిజ్ఞానమల్పమని ఒకరి యూహ. [3] కాని అతడు త్రిలింగజ భాషా సామ్రాజ్య పట్టభద్రుడనని చెప్పికొనెను.

ఇతనికి నౌద్ధత్యమెక్కుడని యొకరనగా [4] వినయము లేక పోలేదని వేరొకరనిరి [5] ఆ విషయములను ప్రత్యేకముగా బరిశీలింతము.

1. కం. "పోషించి మాధవార్యమ
నీషిననున్ సంస్కృతాది నిర్మల భాషా
భాషి నొనర్చి త్రిలింగ జ
భాషా సామ్రాజ్య పట్టభద్రుని జేసెన్." కవిశిరో. గ్రంథాంత. 12 ప.
2. శ్రీ వెంపరాల సూర్యనారాయణశాస్త్రి, కవిశిరో. పీఠిక 5 పు.
3. శ్రీ కొమర్రాజు లక్ష్మణరావు, ఆంధ్రవిజ్ఞానసర్వస్వము 3 సం. 1800 పు.
4. తె. వ్యా. సం. ప్రా. వ్యా. ప్రభావం 194 పు.
5. ఆచార్య అమరేశం రాజేశ్వర శర్మ. కవిశిరో ఉపక్రమణిక. 35 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అహోబలపతి గురువు మాధవ సోమయాజి మహా పండితుడు. ఇతడు షడ్దర్శనీ పారగుడు.[1] నిత్యసత్యవచనుడు;[2] సోమయాజి.[3] అతడు షడ్దర్శనముల నధ్యయనము చేసిన తనకుమారుడగు దక్షిణామూర్తి కంటె అహోబలపతిని ప్రేమతో చూచెను.[4] చిన్ననాటినుండి పోషించి సంస్కృతాది భాషా భాషిగను త్రిలింగ సామ్రాజ్య పట్టభద్రునిగను జేసెను.[5] ఆ గురువు నవరసరస్వతిగా పలువిధముల నుతించి ఆతని ఋణమును దీర్చికొనినాడు మన అహోబలపతి.[6]

ఇతడు శ్రీరామభక్తుడు, కవిశిరోభూషణములోని ఉదాహరణములను శ్రీరామ నామ పరిపూతములుగా జేసినాడు. గ్రంథాద్యంతములందు శ్రీరాముని నోరారం స్తుతించినాడు. ఆ సామిని సీతాపతిగా, శివాది సంసేవ్యునిగా, సకల దేవాభిన్ననిగా, సర్వాంత ర్యామిగా మాయాశబలిత పరబ్రహ్మగా నారాధించి తరించిన అద్వైత భక్తుడీతడు.[7] ఈతనిని తృతీయమునిగా సంభావించుచు ముందుకుసాగుదము. ఇకనీతని నామ శీలాదులను బరిశీలించుదము.

## ఇతని పేరేమి ?

'ఆడంబరంగా ఉండాలని తనపేరునే సంస్కృతీకరించుకున్న వ్యక్తి ఈ వ్యాఖ్యాత... అహోబలపతి పేరు గాలి ఔబళుడు' అని కొందరు భావించిరి.

1. కవిశిరో గ్రంథాంత 12 ప, కృత్యాది 40 శ్లో,
2. అందే 43 శ్లో.
3. అందే 54 శ్లో.
4 అందే 55 శ్లో.
5. కవిశిరో, గ్రంథాంత. 12 ప.
6. కవిశిరో. కృత్యాది 40 నుండి 55 శ్లో. వరకు.
7. అందే 1 నుండి 14 శ్లో. వరకు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వీరి భావన కాధారము 'అకుటిల కీర్తి నిర్మలత నంచితు డౌబళ పండితుండు' [2] అను పద్యము. ఈపద్య మహోబలపతి యాన్నత్యము నంగీకరింపని వ్యక్తి చెప్పినది. ఈ పద్యము చివరిపాదమున 'వికృతికి మూలమై యతడు విశ్రుత వక్ర సమాఖ్య గాంచడే' అని యున్నది. ఇచ్చట అహోబలపతి అతడు అన్న తచ్ఛబ్దముచే జెప్పబడినాడు. ఇందు అహోబలపతికి 'అభినవ నన్నయభట్టు'అనెడు బిరుదము నిచ్చుట సాహసమని చెప్పబడినది. అహోబలపతి 'అకుటిల కీర్తి నంచితు'డని చెప్పుటగూడ సాహసమే యని తెలుపబడినది. ఏ గ్రంథకర్తయు తనను తానిట్టిరీతిలో నిందించుకొనుట జరుగదు. కావున నీపద్యమున కతడు కర్తకాజాలడు.

ఇందహోబలపతిని విమర్శించువాడు అహోబలపతిది విశ్రుత వక్రసమాఖ్య అనియు, ఆ సమాఖ్య వికృతికి మూలమైన దనియు చెప్పెను. సమాఖ్య అనగా పేరు, వక్రమనగా ఓకారము. ఇది యహోబలపతి యను నామమందే కలదు.

అహోబల> ఔబల అనువానిలో రెండవది వికృతి. దానికి మూలము 'అహోబల' పద మనియు నదియే అహోబలపతికి సమాఖ్య అనియు పై పద్యము చెప్పుచున్నది. కావున నహోబలపతి తన పేరును సంస్కృతీకరించుకొనెనను వాదము సరిగాదు.

మరియొక మాట. అహోబలపతి మేనమామ మహాపండితు డగు మాధవయజ్వ. నామకరణ సమయమున బట్టలను పెట్టుట కతడును వచ్చియుండును. పూర్వకాలము కర్మాచరణ మధ్యమున సంస్కృతమునే వాడెడివారు. ఆ విషయము నహోబలపతిగూడ ప్రస్తావించెను. [3] ఈ స్థితిలో నామకరణమనెడు వైదిక కర్మ మధ్య

1. కవిశిరో. గ్రంథాంత. 9 ప.
2. సం. ప్ర. వ్యాకరణాలు 351 పు.
3. కవిశిరో. సంజ్ఞ. 4 సం. వ్యాఖ్యలో.



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



మున అహోబలపతియను సంస్కృత నామమునకు వికృతియైన ఔబళ పదమును గ్రహించి, మాధవ సోమయాజి వంటి నైష్ఠిక పండితుని పర్యవేక్షణములో నామకరణము చేసిరనుట యుక్తిదూరము. కావున నితడు నామమును సంస్కృతీకరించు కొనెననుట సరిగాదు.

ఇతని పేర హోబిలపతియా? అహోబలపతియా అని మఱియొక ప్రశ్న. 'ఆల్ ఇండియా డైరెక్టర్ ఆఫ్ పిన్‌కోడ్' గ్రంథమున అహోబిలమ్ అనెడి యూరు 518548 వరుస సంఖ్యతోనున్నది. హైదరాబాదులో నహోబిల మఠమున్నది. వీనివలన నహోబిల పదమునకు ప్రచారము కలదని తెలియును. 'అహో అనునది ఆశ్చర్య సూచకమైన అవ్యయము. బిలమనగా ఆ కొండలోని ఏ బిలములో స్వామి ఉండెనో అది' యని దీనికి పరిశోధకులు వ్యుత్పత్తిని చెప్పిరి. వారు అహోబలశబ్దమును గూడ అంగీకరించిరి. బల మనగా నృసింహస్వామి బలమని వివరించిరి.[1] ఎఱ్ఱాప్రెగడ మహాకవి వ్రాసిన నృసింహపురాణమున నహోబల పదవ్యుత్పత్తి ఉన్నది.[2] నృసింహస్వామి హిరణ్యకశిపుని పట్టి ఒక మహాశైలముపై నాసీనుడై యుండగా

చం. దివిజులు 'హేనృసింహ భవదీయ మిదం నమ యంచుఁ నంచిత
స్తవములొనర్చ నమ్మునులు సత్య మహోబల రుద్రరూప మా
ధవ భవతే నమోయన నుదగ్ర నిజాంక తలంబు నందు దై
త్యవిభుని నుంచి విశ్వజన తాభయ కారణ ఘోరవీరతన్,

..........................ఆ హిరణ్యకశిపుని జీల్చినాడు. తరువాత దేవాదులాయనను స్తుతించిరి. పిదప నృసింహస్వామి 'మీరు మదీయ బలం బహోబల శబ్దపూర్వకముగా ప్రశంసించితిరి కావున

1. శ్రీ కొమర్రాజు లక్ష్మణరావు పంతులు, ఆం. వి. సర్వస్వము 3వ సం. 1800 పు.

2. నృసింహ. మద్రాసు: వావిళ్ళ ప్రతి, (1968), 5-98 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



నీశీగ్థం బహోబల నామధేయంబుఁ ద్రిభువన పావసంబై వెలయుఁ గాత' అని యనుగ్రహించెను.[1]

ఆ తీర్థమందున్న నరసింహస్వామియే అహోబలపతి. ఆస్వామి పేరునే మన వ్యాఖ్యాతకు పెట్టినారు. మాధవసోమయాజి పర్యవేక్షణలో నితనికి బురాణ ప్రసిద్ధమైన అహోబలపతి యను నామమే పెట్టియుందురు. కావున నితని పేరహోబలపతి యని నిర్ణయింపవచ్చును.

## అహోబలపతి ఔద్ధత్యము కలవాడా ?

అహోబలపతి కవిశిరోభూషణ కృత్యాదియందు గ్రంథాంతమున వ్రాసిన కొన్ని శ్లోకములు పద్యములు నత డౌద్ధత్యము కలవాడని తోపించును. కాని యచ్చటనే గల కొన్ని పద్యము లీతని వినయమును వెల్లడించును.

తప్పనిచోటఁదప్పనుచుఁ దప్పని యారస మానబోకుఁడీ
తప్పినఁదప్పు గల్గెనని తప్పని సత్కృప మీర దిద్దుఁ డీ
యొప్ప దొకింత గల్గ మది నుబ్బఁడు పండితులార మీకు నేఁ
దప్పని శిష్యుడన్ గురులఁ దప్పునె శిష్యు నకీర్తి కీర్తియున్[2]

ఇందీతడు పండితులకు శిష్యుడనని చెప్పుకొనుచున్నాడు.

దోషో మహీయా నణుతాం గుణో త్యల్పో ప్యనల్పతాం
యన్మహిమ్నా భవే త్తస్య బుధస్యాఙ్ఘ్రి వహం లవః

(పండితుని మహిమచే గొప్పదోష మణుమాత్రమగును. బాగా చిన్నగుణ మనల్పమగును. అట్టి బుధుల పాదములందుండు రజస్సును నేను) అని యల్పత్వమును జెప్పుకొనెను.[3]

1. అందే 121 వచనము.
2. కవిశిరో. గ్రంథాంత. 14
3. కవిశిరో. కృత్యాది. 39 శ్లో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఔద్ధత్యము వినయము నొకే వ్యక్తికి నుండుట విరుద్ధము. కావున నీ రెండు లక్షణము లాతనికి సహజ సిద్ధములనుటకు వీలులేదు. పరిస్థితిని బట్టి ఆయాలక్షణములు గల్గియుండవచ్చును. కావున నాతని యౌద్ధత్యము కన్పడు సన్నివేశములను బరిశీలింతము.

> కామంసన్తు పరశ్శతం సుకవయో గమ్భీర వాగ్గుమ్భనా
> రమ్భోజ్జృమ్భిత వైభవా మదుదితం వాక్యం శ్రుణుధ్వం పరం
> విద్వాంసః కవయ స్త్వహోబలపతేః కోవాన్ధ్రభాషామణేః
> విజ్ఞానే సదృశో విచక్షణమణి స్సర్వావనీమణ్డలే

(ఓ సుకవులారా! ఓ విద్వాంసులార! నామాట వినుండు. గంభీర వాగ్గుంభన వైభవము గల సుకవులు పరశ్శతముగా నుండవచ్చును. ఆంధ్రభాషా పండిత శ్రేష్ఠుడయిన అహోబలపతితో సమానుడయిన పండిత శ్రేష్ఠుడవనిలో నెవడున్నాడు? [1] ఈ శ్లోకమునకు ముందు బాలసరస్వతీయాప్ప కవీయములలో నున్న దోషములు చెప్పబడినవి.[2] అట్టి లోపములు లేని వ్యాఖ్య చేయుటకు తన కర్హత ఉన్నదని చెప్పు కొను శ్లోకమిది.

సుకవి, సంస్కృత పండితుడు, ఆంధ్రవిజ్ఞాని అయిన వాడీ చింతామణిని వ్యాఖ్యానింప గలడు. ఈ మూడు లక్షణములు పూర్తిగా తనకు గలవని యహోబలపతి విశ్వాసము. అనగా తానీవ్యాఖ్యను వ్రాయుటకు యోగ్యుడనే అని చెప్పుకొనెనన్నమాట. తనకాలములో నీ మూడులక్షణములు గలవారు తాను గాక మరెవరున్నారని యతని ప్రశ్న. ఈ ప్రశ్న ఔద్ధత్యముగా గన్పట్టినను గ్రంథరచన యోగ్యతను చెప్పుకొను సందర్భమగుటచే నిది యాతని ఆత్మప్రత్యయముగా నెన్నదగును. తెలుగులో నపార ప్రయోగపరిజ్ఞానము, అనేక శాస్త్ర

1. కవిశిరో. కృత్యాది. 77 శ్లో.
2. అందే 78 శ్లో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



పరిచయము, మంచికవిత వ్రాయుశక్తి యితనికి గలవనుట కేమాత్ర మును సంశయము లేదు. ఈ విషయమున కవిశిరో భూషణమందలి ప్రతి పరిచ్ఛేదమునుదాహరణీయమే. పై మూడు లక్షణములలో నొక్కొక్క దానియందీతని మించిన వారు పలువు రుండవచ్చును. మూడింటి యందును నీతని మించిన వాడు వేఱొకడు లేడని భావము.

పై శ్లోకమున 'ఆంధ్రభాషామణేః' అను సమాసముచే ఆంధ్ర భాషా పాండిత్యము, విజ్ఞాన పదముచే సంస్కృత ప్రాకృత శాస్త్ర పరిచయము, సూచితములు. 'కవయః' అనుసంబోధనము, 'సంతు పర శ్శతం సుకవయః' (సుకవులు నందరుమించి యుందురుగాక) అను వాక్యము నహోబలపతికి కవిప్రత్యయము గూడ కలదని ధ్వనింప జేయును. కవిశిరో భూషణములో గల పలు స్వీయోదాహరణములు కృత్యాద్యంత శ్లోక పద్యములు కాళిందీకన్యాపరిణయు మను ప్రబం ధము నీతడు కవియనుటకు ప్రమాణములు. అహోబలపతి వ్రాసిన మఱియొక శ్లోకమిది.

యన్మూర్త్యా కవితా మూలకంద వాగను శాసనా
జాగ్రత్యో హోబలపతీ రాజతే సవిచక్షణః

వాల్మీకియు నన్నయ భట్టారకుడును ఏ అహోబలపతి రూప మున అవతరించిరో ధీశాలియైన ఆ యహోబలపతి దీపించుచున్నాడు. అని యాంధ్రానువాదకులు దీనికి తాత్పర్యమును వ్రాసిరి.[1] ఈ శ్లోక మునకు దాత్పర్యమిదియే యగుచో నహోబలపతి యహంకారము కలవాడని యనిపించును. దీనికి ప్రతి పదార్థము నిట్లు చెప్పవచ్చును.

యన్మూర్త్యా = ఎవని మూర్తిచేత, 'కవితా మూల కంద వాగను శాసనా = కవితకు తల్లి దుంపవంటి వాగనుశాసనులు,

1. శ్రీమాన్ చెలమచర్ల రంగాచార్యులు,
కవిశిరో. కృత్యాది, ఆం. ర సం. ప్రచురణము (1965), 78 శ్లో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



జాగృతః = మేల్కొనిరో, సః = ఆ, విచక్షణః = పండితుడైన, అహో బలపతిః = అహోబలపతి, రాజతే = ప్రకాశించుచున్నాడు.

ఇందలి కవిత తెలుగు కవితయా ? సంస్కృత కవిత్వమా? ప్రాకృతకవితయా? అని ప్రశ్న. నన్నయ తెలుగు కవితకు, వాల్మీకి సంస్కృతకవిత్వమునకు మూలములు. నన్నయ ఆంధ్రశబ్దానుశాసనుడు; వాల్మీకి ప్రాకృత శబ్దాను శాసనుడు. కావున నీశ్లోకమున వాల్మీకి నన్నయలు స్మరింపబడిరని తోచును. కాని వారహోబలపతి వలన మేల్కొనుటేమి? అహోబలపతి చింతామణిని బాగుగా వ్యాఖ్యా నించుటచే నది మిక్కిలి ప్రసిద్ధినందినది. ఆ విషయమునే నన్నయ మేల్కొనుట అని కవి ఉక్తివైచిత్రిచే చెప్పెననవచ్చును. కాని వాల్మీకి విషయములో నిది వర్తించదు. కావున నీ శ్లోకములో వాల్మీకి ప్రసక్తి సరికాదని చెప్పవలెను. ఈ శ్లోక మందు కానవచ్చు 'కవితా మూలకందవాగను శాసనా' అను నీ భాగము నహోబలపతి మఱి యొక చోట వాడెను.

శ్లో. నిర్వికార మనస్కాయా వికృతేః కారణే అపి
తౌవన్దే కవితా మూల కన్దవాగనుశాసనా

(వికృతికి (తెలుగుకు) హేతువు లయినను వికృతి (వికారము) లేని మనస్సు గలవారగు (ఆంధ్ర) కవితా మూలకంద వాగను శాస నులను గూర్చి అభివాదనము చేయుచున్నాను.) [1] ఇది నన్నయాథర్వ ణులను స్తుతించుశ్లోకము. వారిద్దరును తెలుగుకు వ్యాకరణము వ్రాయుట ద్వారా తెలుగుకవితకు మూలమయినారని యహోబలపతి భావము. పై శ్లోకములోని పదబంధమే యిచ్చట గూడ కానవచ్చు చున్నందున దీనివలె మొదటి శ్లోకముగూడ నన్నయాథర్వణుల నుద్దే శించినదని చెప్పవలెను.

1. కవిశిరో. కృత్యాది. ౩౮ శ్లో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అట్లయినచో నన్నయాథర్వణులు అహోబలపతివలన మేల్కొనిరా? యను ప్రశ్న బయలుదేరును. ఇంతకు ముందే నన్నయ విషయమున నీదళము వర్తించుచున్నదని తెలిసికొంటిమి. మఱి యహోబలపతి వలన నథర్వణుడు మేల్కొనుటెట్లు కుదురును? అప్పటికింక నథర్వణునికి పేరురాలేదు. అహోబలపతి ఉద్దేశ్యములో చింతామణి కర్తవలె వికృతి వివేక కర్త గూడ ప్రాచీనుడు. కాని పూర్వలాక్షణికులెవరు నాతనిని స్మరింపలేదు. వికృతి వివేకములో ననేక విశేషవిషయములున్నవి. కావున చింతామణి వ్యాఖ్యతోపాటు వికృతి వివేక విశేషములను వివరించినచో నథర్వణునికి గూడ ప్రసిద్ధి వచ్చునని యతడూహించినాడు. అథర్వణుడు ప్రాచీనుడను నతని భావము పొరపాటయినను కవిశిరోభూషణము ద్వారా వికృతి వివేకమునకు ప్రసిద్ధి వచ్చుట మాత్రము జరిగినది. కావున నహోబలపతి వలన నథర్వణుడు మేల్కొనినట్లే.

ఇంతకు నీప్రసంగము నిపుడెందుకు తెచ్చెను? బాలసరస్వతీయము కంటె, నప్పకవీయము కంటె కవిశిరోభూషణము విశేషాంశములతో నుండుటకు వికృతి వివేకమొక హేతువు. చింతామణి ప్రణాళికకు నాతివిరుద్ధములుగాని కారికల నాతడాసూత్రములతో జేర్చి వివరించెను. సందర్భవశమున నొకటి రెండు చింతామణి ప్రణాళికకు విరుద్ధములు గూడ కవిశిరోభూషణములో జేరినను అట్టి కారికలు పెక్కు వదలబడినవి. ఉద్యానవనములోని మొక్కల నందముగా కత్తిరించి ఆకర్షణీయముగా దయారుచేసినట్లు తనకు నచ్చని చింతామణి శ్లోకములను, వికృతి వివేక శ్లోకములను గూడ వదలి, నచ్చిన వానికి పరస్పర సంబంధమును గల్గించుచు తాను చేసిన వ్యాఖ్య తెలుగు వ్యాకరణమున సూత్రవార్తిక భాష్య గ్రంథము లవతరించిన దను భావమునకు మూలకందమైనది.

తన గ్రంథౌత్కృష్ట్యమును, తన కృషి విశేషమును తెలుపు విషయకు మిచట వ్రాయుట అవసరమే. 'యన్మూర్త్యా' అను శ్లోకము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



బాలసరస్వతీయాప్పకవీయములున్నను చింతామణికి దాను వేఱొక వ్యాఖ్యను వ్రాయుటకు కారణమును సూచించు సందర్భములోనిది.[1] కావున నీశ్లోకముచే గూడ నహోబలపతి యౌద్ధత్యము గల వాడని చెప్పుటకు వీలులేదు.

అహోబలపతి వ్యాఖ్యకాధారము బాలసరస్వతీయము. దాని నాతడు కించపరచినట్లు కనబడు ఘట్టమొకటున్నది. అతడు దానిని కించపఱచినచో నది కృతఘ్నత అగును. అతడట్లు చేసెనా ? లేదా అను విషయమును బరిశీలించెదము.

## శుద్ధాంధ్ర వాగ్గుంఫితా

అహోబలపతి బాలసరస్వతీయము, అప్పకవీయము నను వ్యాఖ్యానము లుండగా తాను కవిశిరోభూషణము నెందుకు వ్రాయ వలసి వచ్చినదో వివరించుచు నొక శ్లోకమును వ్రాసెను.

టీకా బాలసరస్వతీ కవి కృతా శుద్ధాన్ధ్ర వాగ్గుమ్ఫితా
సూత్ర ప్రోక్త పదార్థ మాత్ర కథన ప్రక్షీణ శక్తి స్తతః
కస్తుష్యేద్భువి పండితః కవివరః కించాన్ధ్ర పద్యైర్మితో
గ్రన్థోప్యప్పకవే ర్ముదం దిశతు నో విద్వత్కవీనాం ఘనామ్.

(బాలసరస్వతి టీక శుద్ధాంధ్ర పదములతో గూర్చబడినది. సూత్రమునందున్న పదార్థమును మాత్రము చెప్పుటలో దీని శక్తి క్షీణించినది. (అనగా నిది విశేషములను జెప్పలేదని భావము).ఏ పండిత కవి దీనిచే సంతోషించును? ఆంధ్ర పద్యములతో వ్రాయబడిన అప్ప కవి గ్రంథమును విద్వత్కవులకు గొప్ప సంతోషము నీయజాలదు.[2] ఇంవహోబలపతి బాలసరస్వతి టీకను 'శుద్ధాంధ్ర వాగ్గుంభిత' అనియు

1. కవిశిరో. కృత్యాది. 38 శ్లో.

2. కవిశిరో. పీఠిక 75 శ్లో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



'సూత్రప్రోక్తపదార్థ మాత్ర కథన ప్రక్షీణ శక్తి' అనియు చెప్పినాడు. ఇందలి రెండవ విశేషణము టీకయందలి యొకలోపమును జెప్పు చున్నది. కావున మొదటి విశేషణముగూడ లోపమును జెప్పునదని పించును.

చర్ల నారాయణ శాస్త్రిగారు 'శుద్ధాంధ్రవాగ్గుంభితమనగా దోషరహితమైన ఆంధ్రవాక్కులచే నొప్పుచున్నను' అను నర్థమును వ్రాసినారు.[1] వారు వ్రాసిన అపి శబ్దార్థమగు సముచ్చయార్థమును దెలుపు పదము శ్లోకములో లేదు. ఒకరు 'శుద్ధాంధ్రమంటే శుద్ధ మయిన అచ్చతెనుగని కాదు తాత్పర్యం. శుద్ధమొద్దు శుద్ధబుద్ధావ తారం వంటి వ్యవహారంలోని శుద్ధపదం వంటిది. 'వట్టి' అని అవహేళన న్యూనతను స్ఫురించే నింస శబ్ద పర్యాయమది' అని పై సమాస మును వ్యాఖ్యానించినారు.[2]

శుద్ధమొద్దులోగాని శుద్ధ బుద్ధావతారములోగాని 'శుద్ధ' అను దానికి నీరసార్థమును జెప్పనవసరములేదు. నిఘంటువులలో 'శుద్ధ' పదమునకు నీరసార్థము కానరాదు. పై పదబంధములలో శుద్ధ పదము నకు కేవలమను నర్థమును జెప్పవచ్చును. అచటకల్గుచున్న నిందార్థము విశేష్యము వలన స్ఫురించునట్టిదిమాత్రమే.[3]

ఇంతకు నహోబలపతి యేయర్థమున 'శుద్ధాన్ధ్ర వాగ్గుంభితా' అని వాడెనని ప్రశ్న. సంస్కృతేతరమయిన తెనుగుభాషకును

1. ప. బాలస. పీఠిక 2 పు.

2. సం. ప్ర. వ్యాకరణాలు 355 పు.

3. బుద్ధావతార పదమందు నింద లేదుగాని బుద్ధదేవునియందు గౌర వము లేనివారి యందీ పదబంధ ముదయించి యుండును. నేడు జడ ముగా నుండు వారి నీ పదబంధముతో నిందించుట గలదు.



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



చిన్నయ సూరి 'అచ్చ' (అచ్చ తెనుగు) అని సంకేతించెను.[1] ప్రాచీన వైయాకరణులు 'దేశ్య తద్భవము గలయనివియు నెల్లజనులకు మిగుల తేటపడునవియు' నచ్చ తెనుగన దగునని భావించినారు.[2] గుఱ్ఱములు, ఎద్దులు, పందులు, బండులు మొదలగు వాడుక పదముల నుదాహరించిరి. ఇవి తెనుగు వారందరకు నర్థమగునవియే కదా! అహోబలపతి 'శుద్ధాంధ్రి' పదమునకు పెద్దన తెల్పిన 'అచ్చ తెనుగు' అర్థము కానచ్చును. అగుచో బాలసరస్వతీయము వాడుక భాషలో నందరకు దెలియురీతిగా వ్రాయబడెనను భావము వచ్చును. ఇది యొక లోపమా? అని ప్రశ్న. ఇప్పుడు కాదు. పూర్వముకూడ లోపము కాకపోవచ్చును. 'కస్తుష్యే ద్బుధి పండితః' (పండితుడెవడు దానిని చూచి సంతోషించును?) అని అహోబలపతి ఆక్షేపణము. పండితులు మాత్రము మెచ్చుకొనరు. కావుననే కళాప్రపూర్ణ వఝల చిన సీతారామస్వామి శాస్త్రిగారు పరిష్కరణముచేయునపుడు బాలసరస్వతీయ మందలి వాడుక భాషను గ్రాంథికముగా మార్చినారు.[3] చర్ల నారాయణశాస్త్రిగారు గూడ ఈ యహోబలపండితుని వాక్యమునందు సత్యము లేక పోలేదు' అని యంగీకరించినారు.[5] వీరిద్దరు జగమెరిగిన వైయాకరణులు గదా!

కావున 'శుద్ధాంధ్ర వాగ్గుంభితా' అనుదానికి 'ఎల్లజనులకు మిగుల తేటపడు తెనుగు భాషలో గూర్చబడినది' అను నర్థమును జెప్పుట ఉచితము.

---

1. బాలవ్యా. ఆచ్ఛిక. 1 సూ.
2. విన్నకోట పెద్దన కావ్యా. చూ. 9-18, 19 పం.
3. బాలస. వావిళ్ళప్రతి.
4. ప. బాలస. పీఠిక 2 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



## అప్పకవీయముపై నాక్షేపము

'టీకా బాలసరస్వతీ కవికృతా' అను శ్లోకమున అప్పకవీయము గూడ విద్వత్కవులకు ఘనముదమును గల్గించలేదను నాక్షేపమున్నది. గొప్పముదమును గల్గింపలేనను మాటకు కొంత ముదమును గల్గించెనను ధ్వనియున్నది. ఆ గ్రంథము ఘనముదము నేల కల్గింపలేదు? అది మితమైనది. అందలి 5 ఆశ్వాసములలో ఆంధ్రశబ్ద చింతామణిలోని సంజ్ఞా పరిచ్ఛేదము, సంధి పరిచ్ఛేదము మాత్రము వ్యాఖ్యానింపబడినవి. ఇంకను మూడు పరిచ్ఛేదములు మిగిలినవి. ఈ యసమగ్ర గ్రంథమెట్లు సంతోషమును గల్గించును?

మూలము సంస్కృతములో నుండగా నప్పకవీయ మాంధ్ర పద్యములలో వ్రాయబడెను. కావున వ్యాఖ్యాన లక్షణములయిన పదచ్ఛేదము, ప్రతిపదార్థ కథనము, విగ్రహము, వాక్యయోజనము, ఆక్షేప సమాధానములు దానిలో నుండుటకు వీలులేక పోయినది. కావున దానిని వ్యాఖ్యానమనుటకు వీలులేక పోవుచున్నది. దానికి తోడు అప్పకవీయము చింతామణి భావములు వెల్లడించుటకంటె ప్రయోగానుగుణముగా రచన సాగించుటకే ప్రాధాన్యము నిచ్చినది. మూలానువాద వైరుధ్యముగూడ నిందు కానవచ్చును. చింతామణి తద్ధర్మ కారమునకు సంధిరాదని నిషేధించెను. [1] అప్పకవి తద్ధర్మ క్రియలలో ప్రథమోత్తమైక వచనములకు దప్ప తక్కినవానికి సంధి కలుగునని విధించెను. [2]

1. 'న స్యాత్తద్ధర్మతః' కవిశిరో. సంధి. 8 సూ.
2. ఉర్విఁ దద్ధర్మమునఁ బ్రథమోత్తమాఖ్య
   పురుషముల నేకవచనముల్ వోవ విడిచి
   కడమ పదములు తిఙ్మధ్యకములు గానఁ
   గొమ్ములను బ్రాణ సంధులు గూర్చుటొప్పు. అప్పక. 5-78 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



చింతామణి పదాది యకారమున కజ్వద్భావమును జెప్పెను.[1] అప్పకవి పదాదిని యకార ముండదని నిషేధించెను.[2] కావున నప్ప కవీయమును కేవలానువాదముగా గాని వ్యాఖ్యగాగాని చెప్పుటకు వీలులేదు. కావుననే అహోబలపతి యట్లు చెప్పియుండును.

కొందరు 'తెలుగులో వ్రాయడం వల్ల బాల సరస్వతీయం, అప్పకవీయం' అహోబలపతికి నచ్చలేదని భావించిరి.[3] ఆవిషయమునే పై శ్లోకము సూచించుచున్నదని వారియూహ. కాని యాభావమా శ్లోకములో కానరాదు. అయినను తెలుగులో పుస్తకమును వ్రాయుట కిష్టము లేనివాడు తెలుగునకు వ్యాకరణము వ్రాయునా? కాళిందీ కన్యాపరిణయమను పద్యప్రబంధమును దెలుగులో నిర్మించునా? ఇతడు తెలుగు కవితను నిందించువారిని కృత్యాది పద్యములలో దుయ్యబట్టెను.[4] తెలుగుకవితను తెలుగుకవులను వెనుక వేసికొని వచ్చెను. కావున నహోబలపతికి తెలుగులోనుండుటచే బాలసరస్వతీయాప్పకవీయములు నచ్చలేదనుమాట సత్యదూరము.

ఆంధ్ర శబ్దచింతామణిని వివరించు బాలసరస్వతీయము, అప్పకవీయము నున్నప్పటికి కవిశిరోభూషణము బయలుదేరుటకు హేతువు లివి.

౧. బాలసరస్వతీయము తేలికభాషలో వ్రాయబడినది. అది నాటి వాడుక భాషగావచ్చును.

౨. సూత్రమునకు ప్రతి పదార్థమును జెప్పి ఆగ్రంథమూరకున్నది. వ్యాఖ్యకు ప్రధాన లక్షణమయిన ఆక్షేప సమాధానములు, పూర్వోత్తర వైరుధ్య సమన్వయము నిందులేవు.

1. 'సర్వత్రాజ్వత్కార్యం జ్ఞేయం యస్య' కవిశిరో. సంధి 28 సూ.
2. '...నైకృతోక్తులఀ బదాదుల యకారముండదు. అప్పక. 5-40ప.
3. సం. ప్ర. వ్యాకరణాలు. పుట 355.
4. కవిశిరో. కృత్యాది 82 నుండి 87 శ్లో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



౩. అప్పకవీయములో పైలోపములు లేవుగాని అది యగు మగ్ర గ్రంథము.

ఆ పద్యగ్రంథము చింతామణికి వ్యాఖ్యగా కాక స్వతంత్ర గ్రంథమువలె సాగినది. ఆ లోటును దీర్చుటకు కవిశిరోభూషణము బయలు దేరినది.

## అహోబలపతికి తెలుగు కృతులన్న చిన్నచూపా?

అహోబలపతికి తెలుగు భాషయందు తెలుగు కృతులయందు నెట్టిఅభిప్రాయముగలదో పరిశీలింపవలసియున్నది. ఏలయన 'తెలుగులో నున్నందువలన అప్పకవీయమందు బాలసరస్వతీయమందు నహోబల పతికి తేలిక భావము కల'దని ఒకరు చెప్పినారు.[1]

తనకాలమున దెనుగు కవితను నిందించువారి నాతఁడు 'గాఢాజ్ఞాన విజృంభితు' లని నిందించి, తెనుగు కవిత రసవంతమై యానందింప జేయునని తెలిపెను.[2] మనుష్యులు రచించిన దేశభాషాపురాణములు, కావ్యేతిహాసములు చదువరాదను నిషేధవచనములు కొన్ని కలవు. అవి మాతృభాషకు వర్తింపవనియు, తదితర దేశ భాషలకు వర్తించున నియు నితడు సమన్వయించెను.[3] కృత్యాదిలో గూడ నీవిషయమును ప్రతిపాదించెను.

భాషాకావ్య మనర్హ మన్యవిషయం నోచేత్స్వభాషాం వినా
గీర్వాణోక్తి పురాణ మాత్ర పఠనాత్ నార్థావబోధో నృణాం
వ్యాసాద్యాశ్చ కథం కథా విరచనే వ్యర్థ ప్రయాసా నతే
కోభేదోస్తి పురాణ విత్కవి వర వ్యాఖ్యాన తత్కావ్యయోః

1. సం. ప్ర. వ్యాకరణములు ౩౫౫ పు.
2. కవిశిరో. కృత్యాది. ౮౨ శ్లో.
3. కవిశిరో. సంజ్ఞ. 4 సూ. వ్యాఖ్య.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



(దేశ భాషాకావ్యములను జదువ రాదను నిషేధ మితర దేశ భాషలకు జెందినదే కాని మాతృ భాషావిషయముగాదు. సంస్కృత పురాణము లాభాష రానివారి కర్థము కావు గదా! మరి వ్యాసాదులు వ్రాసిన వాఙ్మయము లోకమున కెట్లు తెలియును? తెలియనిచో వారి ప్రయత్నము వ్యర్థముగాదా? సంస్కృత పండితులు వ్యాసాదుల గ్రంథములను వివరించినచో లోకమునకు దెలియును. కాని యాగ్రంథ ములను సంస్కృత పండితులు వివరించుటకు, ఒక మహాకవి ఆగ్రంథ మును తెనుగులో ననువదించుటకును భేదమేమున్నది?)[1] అని యహోబలపతి తెనుగు కావ్య పఠనమును సమర్థించెను. ఇంతటితో నాగక తెలుగు కవుల నితడు నోరార నెట్లు ప్రశంసించెనో చూడుడు.

కాశ్యే బమ్మెర పోతరాజ సుకవే రాంధ్రే కృతీశ స్స్వయం
కించి త్తస్య సుదుష్కరం రచితవా న్ సర్వజ్ఞ చూడామణిః
లక్ష్మీశ స్స్వరహస్య మాదర భరాత్ పద్యేతి హృద్యే పదైః
యస్యాజ్ఞావశతో వివేక చతురా లోకే భవేయు ర్జనాః

(ఎవని ఆజ్ఞచేత జనులు వివేక చతురులగుదురో, ఆ సర్వజ్ఞ చూడామణి యైన లక్ష్మీపతి తన కంకిత మివ్వబడిన పోతన భాగవత మున తన రహస్య వృత్తమును 'అలవైకుంఠపురంబులో' అను నతి హృద్యపద్యమున తెలిపెను.)[2] అని పోతన మహత్వమును అతని భాగవత మహత్త్వమును ధ్వనింపజేసెను.

శాపానుగ్రహ దక్షతా వసతయో భీమాదయో విశ్రుతాః
కృత్యర్థం భృశ మర్థితా నృపవరై స్తే తిక్కయజ్వాదయః
చక్రు ర్దిగ్విజయం వశీకృత నృపా శ్శ్రీనాథభట్టాదయో
నాన్ధ్రాణామిహ శక్యతేహి మహిమా స్తోతుం కవీనాంబుధైః

1. కవిశిరో. కృత్యాది. 83 శ్లో.
2. కవిశిరో. కృత్యాది. 84 శ్లో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



(వేములవాడ భీమకవి మొదలగువారు శాపానుగ్రహ దక్షులుగా ప్రసిద్ధులు. తిక్కన సోమయాజి మొదలగువారు మహారాజులచే ప్రబంధముల నంకితమందుటకు ప్రార్థింపబడినారు. రాజులను వశము చేసికొనిన శ్రీనాథాదులు దిగ్విజయ మొనరించిరి. ఆంధ్రకవుల మహిమను బుధులుగూడ ప్రశంసింపలేరు)[1]

తెలుగు కవులయందు, తెలుగుకావ్యములందు గౌరవభావము లేనివాడీ శ్లోకములను వ్రాయలేడు. కావున 'నహోబలపతికి దెలుగు కృతులయందు చిన్నచూపు' అనుమాట వాస్తవముగాదు.

## కవిశిరోభూషణము సంస్కృతములో నేల రచింపబడెను ?

కవిశిరో భూషణమునకు మూలమైన చింతామణి సంస్కృతములోనున్నది. దాని వ్యాఖ్య అయిన కవిశిరోభూషణము గూడ సంస్కృతములోనుండుట మూలమున కనుగుణముగా నుండుట కొఱకు గావచ్చును. చింతామణికి గొన్నిచోట్ల శేషపూరణాదికమును జేసిన వికృతి వివేకము గూడ సంస్కృతములో వ్రాయబడినది. ఆవిషయము గూడ నహోబలపతిపై ప్రభావమును జూపి యుండును.

అహోబలపతి కాలమున కొందరు తెలుగు కవితను నిందించుచుండెడివారు. వారు బహుశః సంస్కృత పండితులయి యుండవచ్చును. వారిలో పౌరాణికులు గూడ కలరేమో! వారి నహోబలపతి దుయ్యబట్టినాడు.

ఏతామాంధ్ర పదాఢ్యతాం సుకవితాం నిందన్తి కేచిజ్జనాః
గాఢాజ్ఞాన విజృంభితా నహి తతో న్యూనత్వ మస్యాభవేత్
శైలూషీవ సభాసదో విరచయ త్యానంద పూర్ణాన్ సత
స్సర్వానద్ధ్రిమయీ సువాగ్బహువిధా తత్తద్రసామోదినీ

1. కవిశిరో. కృత్యాది 85 శ్లో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



(కొందరు మిక్కిలి అజ్ఞానముచేత విజృంభించినవారై తెలుగు సుకవితను నిందించుచున్నారు. అంతమాత్రముచేత తెలుగు కవితకు తక్కువదనము రాదు. ఈ అందమైన తెనుగు కవిత ఆయా రసముల నెడు సుగంధముగలదై, అనేక విధ భంగిమలతో నట్టువకత్తె సభాసదుల నానందింపజేసినట్లు సత్పురుషులను సంతోషింపజేయును.[1] ఒక పౌరాణికుని ఆక్షేపణములు, వాని కహోబలపతి చెప్పిన సమాధానములు నీక్రింది శ్లోకములో నున్నవి.

వ్యుత్పత్తి ర్జలవర్ణ పఙ్క్తి సదృశీ (శ్రోతు స్స్వరాద్యైర్ధ్రు)వం
దోషాస్స్య స్సుధియోపి సక్తు రుచితా నోవర్ణనా భూయసీ
ఛన్దోలక్షణశోభితా నరచనా పౌరాణికోక్తిః క్షితౌ
భాషాకావ్య ఇమాని సత్కవి కృతే నైవక్షతాన్యఞ్చితే

('ఈ తెలుగు భాషా కావ్యములను వినువారికి చదువు వారికి కలుగు వ్యుత్పత్తి నీటివ్రాత వంటిది. (భాషాకావ్య శ్రవణమువలన పాండిత్యము రాదని భావము.) పఠిత పండితుడైనను పద్యములను జదువునప్పు డపస్వరము రాక తప్పదు. (తెనుగు పద్యములు సంస్కృత శ్లోకములవలె యతి స్థానములో విరుగవు. వానిని శ్రావ్యముగా చదువుట గాని ఒక్కొక్క వృత్తము నొక్కొక్క రీతిగా బఠించుట గాని శిక్షణ పొందినవానికి దప్ప సాధ్యముగాదు.) తెలుగు కృతులలో వర్ణనము తగినంతగా నుండదు. రచన ఛందశ్శోభితముగా నుండదు' అని పౌరాణికుని ఆక్షేపణములు కాబోలు. 'సత్కవి వ్రాసిన భాషా కావ్యములలో నీ లోపములుండవు' అని అహోబలపతి సమాధానము.[2]

తెలుగు కావ్యములను జదువు వారికి వ్యుత్పత్తి కలుగదనుటచే తెలుగు కవులపండితులను ధ్వని గలుగును. తాను సంస్కృతాంధ్ర

1. కవిశిరో. కృత్యాది. 82 శ్లో.
2. కవిశిరో. కృత్యాది. 86 శ్లో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



లలో కవిపండితులకై యీవ్యాఖ్యానమును వ్రాయుచున్నానని చెప్పుటకు గూడ నహోబలపతి కవిశిరోభూషణమును సంస్కృతములో వ్రాసియుండవచ్చును. పై ఆక్షేపణములు తన వ్యాఖ్య కంటకుండ జాగ్రత్త పడినాడు. తనపుస్తకమును గురించి గ్రంథాంతములో ప్రశంసించుచు తనగ్రంథము తర్క వ్యాకరణ పూర్వోత్తర మీమాంసా శాస్త్రజ్ఞులను, ప్రాకృత వ్యాకరణాలంకార నిఘంటుజ్ఞులను, కవి పండితులను సంతోషపెట్టునని చెప్పెను. [1]

ఒక తెలుగు కావ్యమును వ్రాయుకవికి ఎన్నిరకముల పరిజ్ఞానము కావలెనో అంతయు నందించెను. పీఠికయందు మధ్యమధ్య ఉదాహరణముల కొఱకు సీతారాములను వర్ణించి తన వర్ణన పాటవమును నిరూపించుకొనెను. ఇందులో నతడు వ్రాసిన శ్లోకము లతనికి సంస్కృతాంధ్రములలో గల పద్యరచనా నైపుణ్యమున కద్దము పట్టుచున్నవి. కావుననే 'సత్కవి కృతి'లో ఈ లోపములుండవని ధైర్యముగా చెప్పగలిగెను. ఇచట ప్రబంధ పదమును వాడకుండ 'కృతి పదమును వాడుటలో నిదియే ఉద్దేశ్యము కావచ్చును. వ్యాఖ్య ప్రబంధము కాకున్నను కృతి యగుట కభ్యంతరముండదు గదా! ఇతనికీయభిప్రాయముండుటచేత నే అన్ని శాస్త్రముల పరిచయము కలవారికి దప్ప కవిశిరోభూషణము సమగ్రముగా నర్థము కాని పరిస్థితి యేర్పడినది.

మూలము సంస్కృతమునందుండుటచే తదనుగుణముగ నుండుటకు, తెనుగు కవికి కావలసిన వివిధ శాస్త్రవిషయముల నందజేయుటకు, సంస్కృత పండితులలో తనవ్యాఖ్యకు గౌరవమును గల్గించి తద్ద్వారా తెనుగు భాషకున్నత స్థానమును గల్గించుటకు అహోబలపతి కవిశిరోభూషణమును సంస్కృతములో రచించెనని సారము.

1. కవిశిరో. గ్రంథాంత. 6 ప.



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



## అహోబలపతి సకలశాస్త్ర పండితుడా ?

ఇతనికి సకలశాస్త్ర విజ్ఞానము కలదని కొందరు భావించుచున్నారు. [1] మఱికొందరితడు సంస్కృతమున నధిక పండితుడనియు, తెనుగున తక్కువ ప్రవేశముగలవాడనియు, తెలుగున దన పాండిత్యమును దెల్పుకొనుటకు గ్రంథాద్యంతములలో దెనుగు పద్యములను గూడ వ్రాసెననియు భావించిరి. [2] ఇతడు గురువుకన్న పండితుడని ఒకరు భావించిరి. [3]

కావున నీతని విద్యావిషయము పరిశీలింపదగినది. ఇతని గురువు షడ్దర్శన పారంగతుడని తెలియుచున్నది. [4] కాని యితడు షడ్దర్శనములను పూర్తిగా చదివితినని చెప్పుకొనలేదు. కాని తన కవిశిరోభూషణము తర్క-వ్యాకరణములు, పూర్వోత్తర మీమాంసాదులు, ప్రాకృత వ్యాకరణము, అలంకార శాస్త్రము, కోశములు చదివినవారికి, సరసకవిత నెరిగినవారికి, సంతోషమును గల్గించునని యిట్లు చెప్పుకొనినాడు.

కర్కశ తర్క వాక్తర్కనాకుంఠిత
    విశద మేధా విధా విలసనంబు
ఫణిరాజ ఫక్కికా ప్రముఖ శబ్ద గ్రంథ
    సార సర్వస్వ విజ్ఞాన పటిమ
ఉభయ మీమాంసార్థ విభవాను సంధాన
    బంధుర మేధా ధురంధరతయు

1. వెంపరాల సూర్యనారాయణ శాస్త్రిగారి పీఠిక. కవిశిరో. 5 పుట.
2. శ్రీకొమర్రాజు లక్ష్మణరావుపంతులుగారు. ఆంధ్రవిజ్ఞానసర్వస్వము 3వ సం. 1800 పుట.
3. శ్రీ ఆరుద్ర స. ఆ. సాహిత్యం 12 సం. 206 పు.
4. కవిశిరో. కృత్యాది. 40 శ్లో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వల్మీక సంభవ వ్యాకృత్యలంక్రియా
కోశాది పరిచితీ కౌశలంబు
సరస కవితా మహామార్గ సరసగమన
చతురిమయు గల్గు పండిత జనుల కెలమి
నెలవు కొనజేయు జగతిలో లలితసూక్తి
భూషణంబైన కవిశిరోభూషణంబు [1]

ఆయా శాస్త్రాదులలో పాండిత్యములేనిచో ఆయా శాస్త్ర వేత్తల నానందింప జేయుట కుదురదు. కనుక ఈతడీ శాస్త్రము లన్నియు చదివె ననిపించును. కాని యివి యన్నియు జదివినచో జదివితి నని యేల చెప్పుకొనడు ? తాను మాధవగురుని వలన అష్ట భాషలను చదివితినని చెప్పికొన్నాడు. శాస్త్రవిదుడనని చెప్పెను. [2] కాని యే శాస్త్రమో చెప్పలేదు. అదిగూడ మాధవునివలన అధ్యయనము చేసితినని చెప్పలేదు. అర్చితాఖిలబుధుడు అని చెప్పుకొనినాడు. ఇదంతయు పరిశీలించగా తనగురువు బహుశాస్త్రజ్ఞుడు కనుక నతని వలన ననేక శాస్త్ర సంప్రదాయముల నెరిగెననియు, పండితుల సాంగత్యమువలన ఆ జ్ఞానమును వృద్ధిపొందించుకొనెననియు తోచును. ఆజ్ఞానమునే కవిశిరోభూషణములో వ్యక్తము చేసినాడు. ఇతడు తన విశేషములను దాచుకొనడు. కవిశిరోభూషణమును వ్రాయుటచే అభినవ నన్నయభట్టు బిరుదము వచ్చినట్లున్నది. దానిని గ్రంథాంత గద్యములో వ్రాసికొనినాడు. కాళిందీ కన్యా పరిణయమును వ్రాయుటచే కవిమహోపాధ్యాయ భట్టారక బిరుదము లభించినట్లున్నది. దానినట గద్యలో వ్రాసికొనినాడు. అతడేవేని శాస్త్రములను సంపూర్ణముగా నధ్యయనము గావించినచో నెచ్చటనైన తప్పక తెల్పుకొని యుండును. కాని యెచ్చటను తర్క వ్యాకరణాది శాస్త్రములను

1. కవిశిరో. గ్రంథాంత 6 ప.
2. అందే 79 శ్లో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఫలాని వ్యక్తికడ నధ్యయనము చేసితినని చెప్పికొనలేదు. కావున సకలశాస్త్ర విజ్ఞానము గలవాడనుటకన్న సకలశాస్త్ర సంప్రదాయముల పరిచయము కొంత కలవాడని చెప్పుటయే యుక్తముగా తోచును.

శాస్త్రమును బూర్ణముగా నధ్యయనము చేసినవానికి శాస్త్రములలో గొన్ని విషయములు దెలిసిన వానికి భేదముండును. కొన్ని విషయములు మాత్రము దెలిసికొనిన వాని కట నట ప్రమాదము గూడ గల్గు నవకాశమున్నది.

చింతామణి "ఉర్ద్వంద్వేరః" (ఋకారాంత ద్వంద్వమున రేఫము వచ్చును.) అని చెప్పినది.[1] కాని ఆరేఫ దేనికి వచ్చునో అచట స్పష్టముగా లేదు. పాణినీయమున 'ఆనఙ్ ఋతో ద్వంద్వే' (విద్యాయోని సంబంధమును దెలుపునట్టి ఋకారాంత ద్వంద్వమున ఉత్తరపదముః పరమగునపుడు ఆనఙ్ వచ్చును.) అని చెప్పబడినది.[2] ఈ సూత్రము వలెనే పై చింతామణి సూత్రమున్నది. రెండు సూత్రములకు ఋకారాంత ద్వంద్వమే విషయము. పాణినీయమున ఋకారాన్త ద్వంద్వమున ఆనఙ్ నచ్చును. కావున నిట దానిస్థానముననే రేఫ రావలయును. ఆ విషయమున నథర్వణుని కారిక

ఆనజస్స్యాదృతో దంద్వే రేఫశ్శౌరిక వేర్మతే

(శౌరికవి మతమున ఋరాన్త ధ్వంద్వమున వచ్చు 'ఆనఙ్'నకు రేఫ వచ్చును.) అని వివరించినది.[3]

పాణినీయమున ఆనఙ్ నిత్యము గనుక అథర్వణుని వివరణము యుక్తముగా నున్నదని ఆచార్య అమరేశం రాజేశ్వరశర్మగారు

1. కవిశిరో. అజంత. 66 సూ.
2. సిద్ధాంత కౌముది 921 సూ.
3. కవిశిరో. అజంత. 66 సూ. వ్యాఖ్యలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ప్రశంసించిరి.[1] అథర్వణ విధానమును జూడని బాలసరస్వతి ద్వంద్వ సమాసమందలి ఋకారమునకు గొన్నిచోటుల రేఫమగును. అని వ్యాఖ్యానించెను.[2] కాని అథర్వణ కారికను గూడ జూచిన అహోబలపతిగూడ 'ఋకారాన్త ద్వంద్వమున బూర్వపదసంబంధమైన ఋకారముయొక్క స్థానమున రేఫ వచ్చును' అని వ్యాఖ్యానించెను.[3] అథర్వణుని కారికనుజూడని బాలసరస్వతి యట్లు వ్యాఖ్యానించినజెల్లు గాని యాకారికను జూచికూడ అహోబలపతి యిట్లు వ్యాఖ్యానించు టచేనాతని సకలశాస్త్ర విద్వత్త్వము సంశయాస్పదమని చెప్పవచ్చును.

ఈ సూత్ర వ్యాఖ్యయందే మరియొక పొరపాటు పడినది. "ఆనజ్ఋతో ద్వంద్వే" ఉత్తరపదేన పూర్వపదం నాక్షిప్యత ఇతి మధ్యమ పదస్యాప్యానజ్. తేన హోతృ పోతృ నేష్టోద్గాతారః హోతా పోతా నేష్టోద్గాతార ఇతి భాష్యకైయటాదౌస్థితమ్. తత్రాపి రేఫ ప్రయోగే హోతృ పోతృనేష్ట్రోద్గాతలు. హోత్రపోత్రినేష్ట్రోద్గాతలు ఇతి రూపం జ్ఞేయమ్.

('ఆనజ్ ఋతో ద్వంద్వే' అను సూత్రమునందు ఉత్తర పదముచేత పూర్వపదమాక్షిప్తము కాదు. కాన మధ్యమ పదమునకు గూడ ఆనజ్ వచ్చును. కాన హోతృ పోతృ నేష్టోద్గాతారః, హోతా పోతా నేష్టోద్గాతారః' అను రూపములు సిద్ధించునని భాష్యకైయటాదులందు కలదు. అచటగూడ రేఫను ప్రయోగించినచో హోతృ పోతృనేష్టోద్గాతలు, హోత్రిపోత్రినేష్ట్రోద్గాతలు అనురూపములు కలుగునని యెఱుగనగును.) అని అహోబలపతి వ్రాసెను.[4]

---

1. ఆం. వ్యా. వికాసము ప్రథమ. 430 పుట.
2. ప. బాలస. అజంత. 16 శ్లో. వ్యాఖ్యలో.
3. కవిశిరో. అజంత. 60 సూ. వ్యాఖ్య.
4. కవిశిరో. అజంత. 66 సూ. వ్యాఖ్య.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



'ఆనఙ్ ఋతో ద్వన్ద్వే' యను సూత్రము విద్యాయోని సంబంధమును దెల్పు ఋదంత పదముల దంద్వమున ఉత్తర పదము పరమగునపుడు 'ఆనఙ్' వచ్చునని తెల్పుననుకొంటిమిగదా ! [1]

ఇచట ఉత్తర పదమను దానిచే పూర్వ పదమాక్షేపలభ్యమయినచో హోతృ పోతృ నేష్టోద్గాతారః అను బహుపద ద్వంద్వమున హోతృ పోతృ నేష్టృ శబ్దములు మూడింటికి గూడ ఆనఙ్ రావలెను. అట్లు పూర్వపద మాక్షేప లభ్యము కాదని భాష్యకై యటాదులు నిర్ణయించుటచే ఉత్తర పదమున కవ్యవహిత పూర్వ మందున్న నేష్టృ శబ్దమునకు మాత్రమే ఆనఙ్ వచ్చుచున్నది. దానికి మాత్రమే ఉత్తర పదము పరముగా నుండుట సంభవించును. తక్కిన వానికి ఉత్తరపదమయిన ఉద్గాతృ శబ్దమునకు నడుమ నేష్టృ శబ్దమడ్డముగా నున్నది. కాన నీబహుపద ద్వంద్వమున హోతృ పోతృ శబ్దములకు 'ఆనఙ్' రాదు. వానికి గూడ 'ఆనఙ్' చేయదలచినచో మొదట హోతృ పోతృ శబ్దములకు, నేష్టృద్గాతృ శబ్దములకు వేఱుగా ద్వంద్వ సమాసములను జేసికొనవలెను. అపుడానఙ్ చేసినచో 'హోతా పోతారౌ, నేష్టోద్గాతారౌ' అను రూపములగును. ఆరెండు సమాసపదములకు మరల ద్వంద్వమును జేసినచో 'హోతాపోతానేష్టోద్గాతారః' అని మూడింటికి 'ఆనఙ్' వచ్చిన సమాసము సిద్ధించును.

ఇంతకు నిచట ఉత్తర పదముచే నేష్టృ శబ్దమునకు మాత్రమే ఆనఙ్ వచ్చునని చెప్పవలెను. ఈహేతువు చేతనే మూడు పదములకు

1. విద్యాయోని సంబంధ వాచినాం ఋదంతానాం ద్వంద్వే ఆనఙ్స్యాదుత్తర పదే పరే. హోతా పోతారౌ; హోతృ, పోతృ, నేష్టోద్గాతారః శ్రీ భట్టోజీ దీక్షితులు. సిద్ధాంత కౌముది 921 సూ. వృత్తి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఆనజ్ వచ్చుననుట భాష్య కైయట విరుద్ధము. ఈ విషయమున అహోబలపతి భాష్యకైయట విరుద్ధముగా వ్రాసెననుట స్పష్టము. [1]

ఇట్లే ఋకార దీర్ఘముచే ౠకార దీర్ఘమును గూడ గ్రహించి సంస్కృతమునకు వర్ణము లేబది యని యితడు సాధించినాడు. ఇది గూడ సముచితముగాదని వేఱొకచో నిరూపింపబడినది. [2] మఱి తనకు లేని పాండిత్యము నెట్లు ప్రదర్శింపగల్గెనని ప్రశ్న? అతడు గ్రంథాంత గద్యములలో

'నిరంతరారాధిత సంఖ్యావన్మణినా' [3] 'నిరంతరారాధిత విచక్షణ శశాంకేన' [4] అనియు, గ్రంథాంత పద్యములలో 'పండితులార!

1. ఇచటి భాష్యాభిప్రాయమును కైయట వాక్యములు స్పష్టము చేయును. "యదా బహూనాం సమాస స్తదా సర్వాన్తే ఉత్తర పదే పరత ఏకస్యైవానజ్ భవిష్యతి. ద్వయోర్ద్వయోస్తు సమాసే క్రియమాణే ఏకం వర్జయిత్వా సర్వేషా మానజ్ భావ్యమ్ (కైయటమ్)

కవిశిరో. అజంత. అథసూచిక. హైదరాబాదు: ఆం. ర. సం. ముద్రణము (1965), 377 పు. శ్రీవాసుదేవ దీక్షితుల యీక్రింది పంక్తు లీవిషయమును మరింత స్పష్టముచేయును. "అత్ర హోతృ శబ్దస్య పోతృ శబ్దస్యచ నానజ్. నేష్టృ శబ్దేన వ్యవధానాత్. తథాచ నేష్టృ శబ్దస్యైవానజ్. ఉత్తరపదేనతు నపూర్వపదమాక్షిప్యతే. సమర్థ సూత్రే నేష్టృ శబ్దస్యైవానజ్ దర్శనాత్. బాలమనోరమ సిద్ధాంత కౌముదీ వ్యాఖ్య. 921 సూ. వ్యాఖ్య.

2. సంస్కృత వర్ణములలో ౠకారము కలదా? అను వ్యాసము.
3. కవిశిరో. క్రియ. గ్రంథాంత గద్య.
4. అందే హలంత, పరిచ్ఛేదాంత గద్య.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



మీఁకు నేఁ దప్పని శిష్యుఁడన్ గురులఁ దప్పనె శిష్యునకిస్తి కీర్తియున్' అని చెప్పుకొనినాడు. [1]

వీనిని బట్టి యీతడు పండితులను గౌరవించుచు వారి వలన దనకు కావలసిన విషయములను సంగ్రహించెడి వాడని యూహింప వచ్చును. అట్లు గానిచో 'పండితులను నిరంతర మారాధించుట, ఆ విషయము నొక బిరుదము క్రింద ప్రతి పరిచ్ఛేద గద్యయందు చెప్పుకొనుట సంభవింపదు. షడ్దర్శనీ పారగుడైన మాధవాచార్యుల వలన అష్ట భాషలను గ్రహించితినని గ్రంథాదిలో నాతని ప్రశంసించెను. మరల యీనిరంతర పండితారాధనకు సకలశాస్త్రములలో వలయు విషయమును సంగ్రహించుట తప్ప మరియొక ప్రయోజనము తోచుటలేదు.

ఇట్లు పరపాండిత్యమును దనగ్రంథమున బ్రదర్శించుటలో నౌచిత్య మేమి యని ప్రశ్న. అతనికాలమున తెనుగు కవితను కొందరు నిందించు చుండిరని కృత్యాద్యి శ్లోకముల వలన దెలియును. [2] తెనుగు భాషా కావ్యములలో 'వ్యుత్పత్తి నీటిక్రావాతవంటిది; దోషములుండును. ఛందస్సు వ్యాకరణము సరిగా పాటింపబడవు' అని యానాడు కొంద రాక్షేపించిరి కాబోలు. సత్కవి కావ్యమున నట్టిదోషములుండవని యహోబలపతి ఆ యాంధ్రకావ్యములను సమర్థించినాడు. [3]

తన తరువాత బయలుదేరు కావ్యములలో నట్టి లోపములు కలుగకుండ నుండుటకు కవులకు కావలసిన సమస్త పరిజ్ఞానము నొకచో

1. అందే. గ్రంథాంత. 14 ప.
2. ఏతా మాంధ్ర పదాఙ్కితాం సుకవితాం నిన్దన్తి కేచిజ్జనాః కవిశిరో. కృత్యాద్యి, 82.
3. వ్యుత్పత్త్యుజ్జ్వల వర్ణ పఙ్క్తి సదృశీ ...... దోషాస్సన్య స్సుధీ యోఽపి ... ఛన్దో లక్షణ శోభితా న రచనా ......
అందే 86 శ్లో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



గుదిగ్రుచ్చి, దానికి కవిశిరో భూషణమని పేరిడినాడు. తనది కవులు శిరోలంకారముగా దాల్పవలసిన గ్రంథమన్న మాట.

సంస్కృత గ్రంథములందలి యనేక రహస్యములనిందు చర్చా పురస్సరముగ నుల్లేఖించుటచే తెనుగు కవులకు గావలసిన సకలశాస్త్ర విషయములు నిందు లభించును. ఇట్లు తెలుగు సరస్వతి నారాధించు తలంపుతో జేసిన పని యగుటచే నాయన పరిశ్రమ కొనియాడదగినది. ఇది దంభముతో జేసిన పని కానందువలననే యెచ్చటను నేను సకల శాస్త్రములను జదివితినని చెప్పుకొనలేదు.

ఇతడు నన్నయ భారతములో మిక్కిలి కృషిచేసినాడు. కావున వీలయినంత వరకు భారతలక్ష్యముల నుదాహరించి సాధించినాడు.[1] చింతామణి, కారికావళి సాధించని రూపములను గూడ నితడు భారత ప్రయోగముల ద్వారా సాధించినాడు.[2]

అహోబలపతి సంస్కృతాంధ్రములను షడ్విధ ప్రాకృతములను మేనమామ యగు మాధవ యాజ్వ కడ నధ్యయనము చేసెననియు, నన్నయ భారతము పైన ప్రత్యేక పరిశ్రమ చేసెననియు, పెక్కు కావ్యములను జదివెననియు, చింతామణి వ్యాఖ్య వ్రాయునపుడు తనకు కావలసిన అనేక శాస్త్రవిషయములను పండితులను సేవించి గ్రహించెననియు పై పరిశీలనముచే వెల్లడి యగును.

1. కవిశిరో. హలన్త 10 సూ. ఈ సూత్రము క్రిందనున్న వ్యాఖ్యలో 17 నన్నయ ప్రయోగములుదాహరింపబడినవి. ఇట్టివి పెక్కు కలవు.

2. 'ఉడిగించెద దొలగి చూచుచుండుడు మీరల్' (ఆది. 7-193) ఇత్యాచార్య వచనాత్ మీరల్ ఇతి ప్రయోగోపి సాధుః కవిశిరో. హలన్త. 14 సూ. వ్యాఖ్యలో.



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కావున నితని 'సకల శాస్త్ర పండితు'డని యెత్తివేయుట, కేవల సంస్కృత పండితుడు, తెనుగున దక్కువ ప్రవేశము కలవాడ'ని దించుట యుక్తము కాదు. గురు ముఖమున అష్ట భాషల నధ్యయనము చేసి, నన్నయ భారతమును లక్ష్యగ్రంథముగా బరిశోధించి, తెనుగు కవులకు వలయు సంస్కృత శాస్త్ర విషయములను సేకరించి, ఆంధ్ర సరస్వతి నారాధించిన మనీషిగా గుర్తించుట న్యాయము.

## అహోబలపతి వ్యాఖ్యాపద్ధతికి పునాదులు బాలసరస్వతి వేసినవి

ఆంధ్ర సాహిత్య పరిషత్తువారు ప్రకటించిన బాలసరస్వతీయమున చింతామణిలో ఏ శ్లోక మెన్ని సూత్రములుగా విభజింప వచ్చునో శ్లోక టీకలో చెప్పబడినది. అర్థము శ్లోకము మొత్తమునకు కలిపి వ్రాయబడినది. ఏ సూత్రమున కా సూత్రమును విడివిడిగా వ్రాసి దానికి వ్యాఖ్య వ్రాసిన వాడహోబలపతి.

చింతామణిని వ్రాసినవాడు భారతకర్తయగు నన్నయ అని బాలసరస్వతి యెచటను వాచనికముగా చెప్పలేదు. కాని భారత కర్తకు చింతామణి కర్తకు గల నామ సామ్యముచే వారిద్దరొకరు కావచ్చునన్న భావము బాలసరస్వతి కుండి యుండవచ్చును.

ఉదంత మహాత్ములకు ప్లుతమును విధించు సందర్భమున "జగత్కారూ౩ మునిశ్రేష్ఠ" అని భారతప్రయోగము నతడుదాహరించెను.[1] భారతకర్తయే చింతామణిని వ్రాసెనని పూర్తిగా నమ్మిన అహోబలపతి పెక్కు చింతామణి సూత్రములకు భారత ప్రయోగముల నుదాహరించెను. అవి దొరకని సందర్భమున ఇతర కవిప్రయోగముల నుదాహరించెడివాడు.

1. ప. బాలస. 27 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



"స్వస్రాదీనాం నః" అను శ్లోకమునుండి [1] 'బహువచనే' అను పదము తరువాతి శ్లోకములోని కనువర్తించు చున్నదని బాలసరస్వతి వ్రాసెను. అహోబలపతి అనువృత్తిపద్ధతి పెక్కు సూత్రములకు విస్తరింప జేసెను.

ఇట్లు బాలసరస్వతి వేసిన వ్యాఖ్యామార్గములను అహోబలపతి చాలాచోట్ల అనుసరించెను. కాని చింతామణిని అథర్వణ కారికలను కలిపి వ్యాఖ్యానించు సంప్రదాయమును చెందుర్తి ప్రతి టీకనుండి ఇతడు గ్రహించెనని చెప్పవలెను. సరియగు బాలసరస్వతీయముగా నిర్ణయింపబడుచున్న కృష్ణాపురాగ్రహార ప్రతిలో అథర్వణ కారికలే లేవు. ఇతర కవుల ప్రయోగములను కొన్నిటిని తిరస్కరించుట అను మార్గము కూడా చెందుర్తి ప్రతిలో కానవచ్చును. [2] అహోబలపతి ఈ మార్గమునుకూడా విస్తరించినాడు. [3]

## బాలసరస్వతి నహోబలపతి పూర్తిగా అనుసరించెనా ?

అహోబలపతి బాలసరస్వతి చేసిన వ్యాఖ్యానము నెచటను తిరస్కరింపలేదని యొకరు భావించినారు. [4] మరియొకరు 'బాలసరస్వతి చింతామణికి చేసిన వ్యాఖ్యామార్గమునుండి ఏ కొద్దిగా తొలగినా ఏమి ప్రమాదమో'అనే భయంతో అహోబలపతి వ్యవహరించాడనియు' [5] బాలసరస్వతీయానికి "అనంతర వ్యాఖ్యానాలన్నీ బాలసరస్వతీయానికి చాలవరకు ప్రతిధ్వనులే" అనియు,"కొన్ని కొన్ని

1. అందే 17 శ్లో.
2. ప. బాలస క్రియా. 16 శ్లో. వ్యాఖ్య 65 పు.
3. కవిశిరో. అజన్త. 23 సూ. వ్యాఖ్య.
4. ప. బాలస. పీఠిక 10 పుట.
5. సం. ప్ర. వ్యాకరణాలు 282 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



సందర్భాలలో మాత్రం బాలసరస్వతి ఏర్పరచిన ధోరణికి లోబడి నూతనాంశాల వివరణకు యత్నించాయని" భావించినారు.[1]

మహాపండితుడగు బాలసరస్వతి మహోపాధ్యాయుని వ్యాఖ్యను అహోబలపతి అనుసరించెననుట కొంతవరకు నిజమే. అతనికిని బాల సరస్వతికి అభిప్రాయ భేదములు లేవనిగాని వానినాతడు తిరస్కరింప లేదనిగాని చెప్పుటకు వీలులేదు.

అహమాదులకు అనుకరణమున ద్విత్వమును విధించు సందర్భమున "సున్నకు ద్విత్వము రానేరదు గనుక మకారము చేసికొనునది"[2] అని బాలసరస్వతి వ్రాసెను. దీనిని తరువాత పలువురు పండితులు ఖండించినారు. వారిలో మొదటి వాడహోబలపతియే.

"బాలసరస్వత్యాత్వత్ర అహమాది శబ్దానాం అంత్య గస్యాను స్వారస్య ద్విత్వాయోగాత్ తత్ స్థానే మకారం కృత్వా తస్య ద్విత్వ మిత్యుక్తమ్ ...... రామదాసోహమిత్యాది సంస్కృత వాక్యానాం హల్ పరత్వా భావే మాంతత్వం నిర్వివాద మితి న తేషా మనుకరణే ఏతదావశ్యకమ్"

(ఇచట బాలసరస్వతి అహమాది శబ్దముల చివరి యను స్వారమునకు ద్విత్వము వచ్చుట కుదురదు గనుక దాని స్థానమందు మకారమును జేసికొని దానికి ద్విత్వమును చేయవలెనని చెప్పెను. ...... రామదాసోహమ్ మొదలగు సంస్కృత వాక్యములకు హల్లుపరముగా లేనపుడు అవి మకారాంతములుగానుండుట నిర్వివాదము గాన వానిననుకరించు నపుడీ సూత్ర మవసరము కాదు.)[3] అని యాతని ఖండనము.

1. అందే 306 పుట.
2. ప. బాలస. సంధి. 3 శ్లో.
3. కవిశిరో. సంధి. 19 సూ. వ్యాఖ్య.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



టాది విభక్తులు పరముగానున్నపుడు కొందరి మతమున నివర్ణకము రాదనుచు 'రాముకు' అని బాలసరస్వతి యుదాహరించెను.[1] అహోబలపతి యిట్టి రూపములను నిరాకరించుచు "రామాయణముగ రచించి ప్రాచేతసుకు" అను భాస్కర రామాయణ ప్రయోగమును గూడ నిరాకరించెను.[2]

"ఓయిాత్యామన్త్రిణ ఇచ్చ వికృతౌ స్యాత్" అనుచోట బాలసరస్వతియు, నథర్వణుడు ఓయి యను ద్వ్యక్షర శబ్దమునే చెప్పియుండగా తాను 'ఓఇత్యా మన్త్రిణ ఇచ్చ' అను పాఠము నంగీకరించెను. దీనివలన ప్రక్రియా సౌలభ్యమును సంపాదించెను. బాలసరస్వతి అథర్వణుడు ద్వ్యక్షర పాఠమునే యంగీకరించిరని గూడ అతడు తెల్పియున్నాడు.[3] బాలసరస్వతి పదాది యకారమును సమర్థించెను.[4] ఉచ్చారణ విరుద్ధముగా నున్నందున ప్రయోజనాంతరము లేకున్నను బదాది యకారము నంగీకరింపవలసినదే యని యితని వాదము.

అహోబలపతి పదాది యకారమును నిరాకరించెను.[5] ఉచ్చారణ విరోధమున్నను పదాది యకారమును వీడినందువలన వ్యాకరణ పరమైన యిబ్బందు లేవియునుండవనియు, నట్టి పదాది యకారము కొఱకు కల్పనాగౌరవము నంగీకరించుట అనుచిత మనియు నహోబలపతి వాదము. ఇచట చింతామణిని, కారికావళిని ప్రయోగములను తనకనుకూలముగా వ్యాఖ్యానించుకొని నాడీ పండితుడు. కావున నహోబలపతి బాలసరస్వతిని గుడ్డిగా ననుసరింప లేదనియు, తనకు

1. ప. బాలస. 24 పు.
2. కవిశిరో. అజంత. 24 సూ. వ్యాఖ్య.
3. కవిశిరో. అజన్త. 8 సూ. వ్యాఖ్య.
4. బాలస. వానిళ్ళప్రతి, సంధి. 27 సూ. వ్యాఖ్య.
5. కవిశిరో. సంజ్ఞ. 20 సూ. వ్యాఖ్య.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



నచ్చుని వాటిని వ్యక్తము చేయుచునే బాలసరస్వతీయము నాదర్శముగా గొని తన కవిశిరోభూషణమును దీర్చుకొనెనని నిర్ణయింపవలెను.

## చెందుర్తి ప్రతికారికలు కొన్ని కవిశిరోభూషణములో నేల లేవు ?

ఆంధ్రసాహిత్యపరిషత్తు వారు ప్రకటించిన బాలసరస్వతీయమునకు కృష్ణాపురాగ్రహార ప్రతి, చెందుర్తి ప్రతి అనురెండు లిఖిత ప్రతులు మూలములు. బాలసరస్వతీయము నాధారముగా గొనిన అహోబలపతి చెందుర్తి ప్రతియందలి కారికలను కొన్నిటి నేలనో వీడినాడు. ఈ చెందుర్తి ప్రతిప్రభావము కవిశిరోభూషణముపై నున్నది. కావున కొన్ని కారికల నేల వదలెనను విషయమును బరిశీలింతము.

"తచ్ఛబ్ద స్యాన్వవాయస్యా ద్భవిష్య ద్వర్తమానయోః' అను విశేషవచనము గలుగుటచేత ఘటింపగలవాడు, ఘటించుచున్నా (న్నవా) డు, ఘటింపగలయది, ఘటించుచున్నయది అను రూపములు గ్రహించునది"[1] అని చెందుర్తి ప్రతిలో నున్నది. ఇది కవిశిరోభూషణములో లేదు.

క్రియా జన్య విశేషణములకు తచ్ఛబ్దాన్వయము భవిష్యద్వర్తమానములందు మాత్రమే కాక భూతమునందుగూడ గలుగుచున్నది. ఉ :- ఘటించినవాడు. కావున పై కారిక సమగ్రము గాదు. అందువలననే యహోబలపతి దీనిని విడిచి యుండవచ్చును. కారికను వదలినను దాని యర్థమును మాత్ర మతడిట్లు చెప్పెను. "ఘటింపు చున్నవాడు ఘటింపగలవాడు, ఘటింపుచున్నయది. ఘటింపగలయది ఇత్యాదౌ తచ్ఛబ్దాన్వయో బోధ్యః" (ఘటించుచున్నవాడు... మొదలగు రూపములలో తచ్ఛబ్దాన్వయము కలదని ఎఱుగవలెను)[2]

1. చెందుర్తి ప్రతి. ప. బాలస. క్రియ. 7 శ్లో.
2. కవిశిరో. క్రియ. 20 సూ. వ్యాఖ్య.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కారిక విధి రూపము. అది భవిష్యద్వర్తమానములందే తచ్ఛబ్దాన్వయమును చెప్పినది. కాన అచట అసమగ్రతా దోషము గలుగును. అహోబలపతి వచనము ఘటించుచున్నవాడు మొదలగు చోట్ల తచ్ఛబ్దాన్వయము కలదని మాత్రమే తెలిపెను. అతడు "ఇత్యాదౌ తచ్ఛబ్దాన్వయోబోధ్యః" అని చెప్పుటచేత మరి కొన్ని శబ్దము లిట్టి యన్వయము గలవి యున్నవని సూచించెను. కావున కారికలోని లోటు దీనిలో కొంత తీరినది.

"కేషాంచిద్దేశ్య శబ్దానామిం (నేం) చుగిల్లుగపేష్యతే' అను కారికచే అనవుడు ఇత్యాదులలో ఇంచుక్ రాలేదని చెందుర్తి ప్రతి వ్యాఖ్యాత తెల్పెను.[1] దీనిని గూడ నహోబలపతి గ్రహింపలేదు.

చింతామణి "భవతి క్రియాపదానాం త్రివిధానా మించుగాగమః" అని తత్సమ క్రియలకే స్వార్థమున 'ఇంచుక్' ను విధించినది. "రంజతి ఘట్యాదినాం బిందోశ్చస్యాపి లావుభా భవతః" అని రంజత్యాది తత్సమ ధాతువుల 'ఇంచు' లోని బిందు పూర్వక చువర్ణమునకు లకార ద్విత్వము విధించినది. "అత్వాది తత్సమానామివ

1. "కేషాంచిద్దేశ్య శబ్దానామించుగిల్లుగ పేష్యతే" కొన్ని దేశ్య శబ్దములకు ఇంచుక్ ఇల్లుక్ ఆగమములు రెండును వచ్చును" అని యించుగాగమము రాకపోయినదని చెందుర్తి ప్రతి టీకాకర్త చెప్పెను. (ప. బాలస. క్రియ. 7 శ్లో. టీక) అనవుడు ఇత్యాదులలో ఇంచుక్ రాలేదని చెప్పు వచనమిది. కాని కారికలో నిషేధార్థక శబ్దము లేదు. క్రియాపరిచ్ఛేద టీకలో

"కేషాంచిద్దేశ్యశబ్దానాం నేంచుగిల్లు గపేష్యతే" అను పాఠమున్నది. (క్రియా. టీక 91 పు.) ఇందు నిషేధార్థకమైన 'నఞ్' ప్రయోగింపబడెను. చెందుర్తి ప్రతి వ్యాఖ్యాత గూడ నిషేధార్థమునే యుద్దేశించుటచే నీపాఠమే సరియైనదని తేలుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



దేశ్యానాం క్రియా పదానాఞ్చ" అను నతిదేశముచే లకారద్విత్వము దేశ్యక్రియలకు ప్రాప్తించును. ఈ సందర్భమున చింతామణి పద్ధతి వేఱు. అథర్వణ ప్రక్రియ వేఱు.

చింతామణి ప్రకారము దేశ్యక్రియలకు స్వార్థేంచుగాగమ ప్రాప్తియే లేనందువలన దానికి నిషేధమును విధించు పై కారిక నహోబలపతి వదలుట సముచితమే.

"క్రియామాత్రయా గోచరార్థ స్తద్ధర్మ ఇతికథ్యతే
ధాతోర్ధర్మ ఇతి ప్రోక్తో వికృతౌ పూర్వసూరిభిః

అను విశేష వచనము వలన భూతాద్యర్థత్రయ విలక్షణమైన ఒకానొక ధర్మము తద్ధర్మ మనిపించుకొనును. అది యేదంటేని వాచ్యార్థమాత్రమైన ధాతు ధర్మమే. అటువంటి ధాతు ధర్మము మీదను "అన్యస్మై..... భవతించుక్" అని యించుగాగమము వచ్చిన పోషించు అనియుండ" [1] అని చెందుర్తి ప్రతి పాఠము. అహోబలపతి యీ కారికను గ్రహింపలేదు గాని దాని యర్థమును గ్రహించి వివరించెను.

"భూతాద్యర్థత్రయ విలక్షణః కశ్చిదర్థః తద్ధర్మాఖ్య ఇత్యాచార్యై ర్వ్యవహ్రియతేవికృతౌ. వర్తమాన భవిష్య దర్థయోః క్రియాయా స్సానుబంధకత్వం, భూతార్థే ఏకత్వే ఎత్వం, బహుత్వే ఇత్వఞ్చ వర్తత ఇత్యేత దభావా దస్య తత్త్రితయ విలక్షణత్వమ్ తత్రాచార్యైః కాల మవివక్షిత్వైవ ధాత్వర్థమాత్రే వివక్షాక్రియతే. అత ఏవ తద్ధర్మ ఇత్యన్వర్థ సంజ్ఞా, తస్యధాతోర్ధర్మః వాచ్యార్థమితి"

( తెలుగున భూత కాలార్థము మొదలగు వాని కంటె వేఱైనదగు నొక అర్థము తద్ధర్మమని ఆచార్యులచే వ్యవహరింపబడు

1. ప. బాలస. క్రియ. 7 శ్లో. వ్యాఖ్య.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



చున్నది. వర్తమాన భవిష్యదర్థములందు ధాతువునకు అనుబంధములు చేరును. భూతార్థమున ఏకత్వమున ఎత్వము, బహుత్వమున ఇత్వమును వచ్చును. ఇవేమియు లేనందువలన తద్ధర్మము భూత వర్తమాన భవిష్యదర్థములకంటె విలక్షణమని చెప్పబడెను. తద్ధర్మమున కాలమును వివక్షింపకుండ ధాత్వర్థ మాత్రమునే ఆచార్యుడు చెప్పదలచెను.

తస్య = ఆధాతువుయొక్క, ధర్మః = వాచ్యార్థమాత్రమని యర్థము. కావున నిది యన్వర్థమైన సంజ్ఞ.[1] చెందుర్తి ప్రతి టీకాకారుడు క్రియామాత్రయా గోచరమని మాత్రము చెప్పి యూరకుండగా నహోబలపతి "కాలవివక్ష లేకుండ ధాత్వర్థ మాత్రమును చెప్పునది తద్ధర్మ మని ఆర్థిక వైలక్షణ్యమును, వర్తమానాది క్రియలకు గల యనుబంధాదులు దీనికి లేవని స్వరూప వైలక్షణ్యమును గూడ వివరించినాడు. ఇట్లు విషయమును గ్రహించి అహోబలపతి యీ కారికను వదలుట కొక హేతువు కన్పడును.

"ప్రథమశ్లో(?)త్తిమశ్చైన తాసు తద్ధర్మ సంజ్ఞికా
భూతాద్యవిషయా తత్ర చైకత్వార్థాభిధాయకా
ఉదన్తా చ సదా నాన్తా న సంధిస్తత్ర కల్ప్యతే".

అని తద్ధర్మ క్రియలలో కొన్నిటికి సంధిని నిషేధించు కారికలున్నవి. అహోబలపతి వీనిని తద్ధర్మ సంజ్ఞను నిర్వచించునవిగా భావించినాడు.[2] అతని భావన సరియగుచో చింతామణికి, అథర్వణ

1. కవిశిరో. క్రియ. 9 సూ. వ్యాఖ్య.
2. ద్వితీయా చార్యేణాపి తద్ధర్మార్థస్య భూతాద్య విషయ మేవోక్తమ్. మతద్వయేయం భేదః ప్రథమోత్తమైకవచనాన్తయో ర్మధ్యమయోః పదయో రేవ తద్ధర్మ సంజ్ఞికత్వ ముక్తంతేన"
కవిశిరో. క్రియ. 9 సూ. వ్యాఖ్య.



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కారికావళికి మత భేద మేర్పడినట్లే యగును. దానినతడు స్పష్టముగ చెప్పినాడు.[1] అంతే గాక "క్రియామాత్రయా గోచరార్థః" ఇత్యాది కారికలకు "ప్రథమ శ్చోత్తమశ్చైవ" ఇత్యాది కారికలకు వైరుధ్య మేర్పడును. ఇద్దరు వ్యక్తుల వచనములకు మత భేదములుండవచ్చును గాని ఒకేవ్యక్తి వచనములలో పూర్వోత్తర వైరుధ్యముండరాదు. కావున "క్రియామాత్రయా గోచరార్థః" ఇత్యాది కారికల నహోబలపతి వదలి యుండును. కాని యాతడు భంగ్యంతరములో స్వీకరించుటచే చింతామణికి అహోబలపతి వచనములకు వైరుధ్యము మాత్రము తొలగినది. నిజమునకు "ప్రథమ శ్చోత్తమ శ్చైవ" ఇత్యాది కారికలు తద్ధర్మ సంజ్ఞను నిర్వచించునవని చెప్పనక్కరలేదు.[2]

ఉన్ స్యా ద్భవిష్య దర్థేవా బహుత్వేతు దురు ర్భవేత్
తిర్యగ్జడాది కర్తృత్వే వాస్యా దున్నితి భల్లటః

(భవిష్యదర్థమున ఉన్ వికల్పముగా వచ్చును. బహువచనమున 'దురు' వచ్చును. తిర్యగ్జడాదులు కర్తలుగా నున్నపుడు 'ఉన్' వికల్ప ముగా వచ్చునని భల్లటుడు చెప్పెను.) ఈ కారిక క్రియాపరిచ్ఛేద

1. అందే.

2. "క్రియలయందు భూతాదులకు విషయములు కానివియు, తద్ధర్మ సంజ్ఞ కలవియు నయిన ప్రథమోత్తమైకవచనములు ఉదంతములు నకారాంతములు నయి యున్నవి. వీనికి 'అచాం సన్ధౌ ద్రుతో దృశ్యః స్థితోపిచ భవేత్సదా' [ఎల్లప్పుడు నుండునదయినను అచ్చులకు సంధి చేయునపుడు ద్రుతమదృశ్య మగును) అను కారికచే ద్రుతము లోపించుటచే ఉకార సంధి రాదు" అని యీ కారి కలకర్థము చెప్పవచ్చును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



టీకలోను, [1] కవిజనాంజనమందు, [2] చెందు ర్తి ప్రతిలోను గూడ గలదు. [3] అహోబలపతి దీనినిగూడ గ్రహింపలేదు. ఇందు భవిష్యదర్థకములుగా గ్రహింపబడిన చేయున్, చేయుదురు వంటి రూపములు చింతామణి ప్రకారము తద్ధర్మ క్రియాపదములగును. కారికావళి 'ఉన్' 'దురు' అనువానిని ఏకవచన బహువచన ప్రత్యయములుగా తెల్పినది. చింతామణి 'రు'వర్ణమును బహువచన ప్రత్యయముగను 'చు' వర్ణము నాగమముగను విధించినది. [4] ప్రథమైక వచన ప్రత్యయమునకు లోపమును చెప్పినది. [5] కావున చేయు అనునదియే చింతామణి ప్రకారము ప్రథమైక వచనరూపమగును. ఇది ద్రుతప్రకృతికములలోనిది గావున చివర నకారము చేరును.

కాన తద్ధర్మ రూప సాధనమున చింతామణి పద్ధతికిని పై కారికావళి పద్ధతికిని ప్రణాళికా భేదమున్నది. అందువలననే పై కారికల నహోబలపతి వదలియుండును. రెండు వర్ణములను కలిపి క్రియా ప్రత్యయములుగా విధించు నాచార మాంధ్ర భాషా భూషణమున నున్నది. [6] కావ్యాలంకారచూడామణిలో గూడ ఇట్టి ఆచార

1. ఇది మద్రాసులోని ప్రాచ్య లిఖిత భాండాగారమున ఆంధ్ర శబ్ద చింతామణి టీక యను పేరుతో నున్నది. డి 1237 బౌండులో బాలసరస్వతీయము తరువాత నిది ఉన్నది. 89 పు.
2. కవి. అంజ. 120 పు.
3. ప. బాలస. 51 పుట.
4. "సర్వేషాం బహువచనే రుఇతిస్యాత్" కవిశిరో. క్రియ. 2 6సూ. "దుతివర్ణకౌ క్రమాత్ స్తః" కవిశిరో. క్రియ. 26 సూ.
5. ప్రథమైక వచన లోప స్తద్ధర్మాతీతయోః క్రియాణాం స్యాత్. కవిశిరో. క్రియ. 18 సూ.
6. ఆం. భా. భూ. 141, 143 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



మున్నది. [1] "ఏత్వం భూత క్రియాయాం స్యా దేక త్వే పించుగిల్లుకౌ" (భూతక్రియయందేకవచనమున నెత్వము వచ్చును. ఇట ఇంచుక్, ఇల్లుక్ ను గూడ వచ్చును.) ఈ కారికను గూడ నహోబలపతి గ్రహింప లేదు. [2] చింతామణి భూతార్థ ప్రథమైక వచనమున నెత్వమును విధించినది. [3] పై కారికలో ప్రథమ పురుష విషయము కనబడుట లేదు. ఏకత్వమున ఇంచుక్కును ఇల్లుక్కును వచ్చుననుట మరింత అస్పష్టముగా నున్నది.

చింతామణి త్రివిధ ధాతువులకు ఇంచుక్ ను విధించి [4] రంజించు మొదలగువానిలో బిందుపూర్వక చకారమునకు రెండు ల కారములను విధించినది. [5] దీనినే అథర్వణ కారిక ఇల్లుగాగమముగా వ్యవహరించినది. ఇచట చింతామణికి కారికావళికి ప్రణాళికా భేదము కలదన్న మాట.

తిర్యగ్జడములు కర్తలుగా నున్నపుడు భూత తద్ధర్మములందు బహువచన మేక వచనమగునని చింతామణి చెప్పెను. [6] ఉదా:- ధేనువులు వచ్చెను. ఇట్టి చోట్ల 'రంజ్' మొదలగు ధాతువులకు లకార ద్వయము రాగా ధేనువులు రంజిల్లె వంటి రూపము లేర్పడును. పై అథర్వణకారికలో ద్వితీయార్ధమున కీరూపము లుదాహరణములు. ఇచటగూడ చింతామణికి కారికావళికి ప్రణాళికలో భేదమున్నది గదా ! చింతామణి ఇంచుగాగమములోని బిందుపూర్వక చకారము

1. కావ్యా. చూ. 9 ఉ. 150 ప .
2. ప. బాలస. 52 వుట.
3. "ప్రథమైక స్యైద్భవేచ్ఛ భూతార్థే" కవిశిరో. క్రియ. 30 సూ.
4. కవిశిరో. క్రియ. 13 సూ.
5. అందే.
6. అందే 22 సూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



నకు లకారద్వయము నాదేశము చేయుచుండగా కారికావళి ధాతువు కంటె ఇల్లుగాగమమునే విధించుచున్నది. భిన్న ప్రణాళికలలోని విషయమును కలిపి వ్యాఖ్యానించినచో క్లిష్టత గలుగును. కావున అహోబలపతి దీనిని వదలియుండును.

ఎడింశ్చ వర్తమానార్థే ఇంచుక్చాపి క్వచిద్భవేత్ (వర్తమానార్థమున ఎడిన్ గూడవచ్చును. ఒకానొకచో ఇంచుక్ గూడవచ్చును)[1] ఈ కారికనుగూడ నహోబలపతి వీడెను. చింతామణి వసధాత్వనుబంధముతో గూడినవానిని వర్తమానార్థములుగా చెప్పెను.[2] కారిక 'అరిగెడిన్'నంటి రూపములు వర్తమానార్థకములని చెప్పినది. పెద్దన గూడ నిట్లే చెప్పినాడు.[3] కాన ఇచటగూడ కారికావళికి చింతామణి ప్రణాళికకు భేదమున్నది.

బహుత్వే వర్తమానార్థే రుస్స్యాద్ద్విత్వేతథైవహి
స్త్రీజడానాం రువిస్స్యాతాం ద్విత్వే చాపి తథైవహి.

(వర్తమానార్థమున ద్వివచన బహువచనములందు రువర్ణకము వచ్చును. స్త్రీవాచకముల కీవచనములందు రు వర్ణకమును జడవాచకములకు వి వర్ణకమును వచ్చును.)[4] ఈ కారిక నహోబలపతి గ్రహింపలేదు. తెలుగు నొక ప్రాకృతముగా ప్రాచీనులు భావించిరి.[5] ప్రాకృతమున సంస్కృత ద్వివచనమునకు బహువచనము విధింపబడెను.[6]

1. ప. బాలస. క్రియ. 5 శ్లో. టీక.
2. కవిశిరో. క్రియ. 11 సూ.
3. కావ్యా. చూ. 9-150
4. ప. బాలస. 49 పుట.
5. కావ్యా. చూ. 9-8 ప.
6. 'ద్వివచనస్య బహువచనమ్' ప్రాకృత శబ్దాను శాసనము 2-3-34 సూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



'అనుక్త మన్యశబ్దాను శాసనవత్' ... ప్రాకృత వ్యాకరణమున చెప్పబడని విషయమును సంస్కృత వ్యాకరణముద్వారా గ్రహింప వలెనని ప్రాకృత వ్యాకరణ నియమము.[1] ప్రాకృత వ్యాకరణమున కడుగు జాడలలో నడచిన చింతామణి ద్వివచన ప్రసక్తిని తీసికొని రాలేదు. తద్భిన్న మార్గమున నడచిన కారికావళి యిచట ద్వివచనమున గూడ రువివర్ణకములను విధించినది. కావున యీ కారిక అహోబలపతిచే త్యజింపబడెను.

జడానాఞ్చ దుదీ స్యాతా మితి శ్రీకవిసమ్మతేః

(శ్రీకవిమతమున జడ వాచకములకు 'దుది' వర్ణకములు వచ్చును.)[2] అహోబలపతి వదలిన కారికలలో నిది యొకటి. చింతామణి స్త్రీ తిర్యగ్జడవాచకములకీ దు ది వర్ణకములను విధించెను.[3] పై కారికలో స్త్రీతిర్యక్కుల ప్రసంగములేదు. కావున నిది యసమగ్రము. అందుకే వదలబడి యుండును.[4]

---

1. ప్రాకృత శబ్దానుశాసనము 1-1-2
2. ప. బాలస. 49 పుట.
3. కవిశిరో. క్రియ. 20, 24 సూ.
4. ఇట్టి యసమగ్ర కారిక నేల వ్రాసెనని ప్రశ్న. అథర్వణున కితరుల మతమును జూపు నలవాటున్నది. (గసడదవాదేశ విధికారికలు కవిశిరో. సంధి. 24 సూ. వ్యాఖ్య.) శ్రీకవి మతమును జెప్పుటకు దీనిని వ్రాసియుండును. ఈ విషయమున సమగ్రార్థమును జెప్పు కారిక యిది.
   'దుదీ తిర్యగ్జడ స్త్రీషు తేష్వ ర్థేష్వేకతాం గతౌ' (స్త్రీ తిర్యగ్జడ వాచకములకు వ్యతిరేక భావ్యర్థములందేక వచనమున దు వర్ణకమును వర్తమానార్థమున దివర్ణకమును వచ్చును.)
   కవిశిరో. క్రియ. 20 సూ. వ్యాఖ్య.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



"లఘు ద్వ్యక్షర ధాతూనా మించుగ్వా సంధి మశ్నుతే
యాంతానాం నవికల్పస్యాదితి శ్రీకవి సమ్మతేః

(లఘువులైన రెండక్షరములు గల ధాతువున కించుక్కు వచ్చును. దానికి సంధి వికల్పము. యాంత ధాతువులకీ వికల్ప సంధి లేదు.)[1] ఉదా :- హరించె, హరియించె, నయించె.

చింతామణిలో నీవిధి వేఱొక విధముగా నున్నది.

'లఘ్వేకాక్షరపూర్వ క్రియాన్తిమ స్యానయోభ వేదిద్వా' (లఘువయిన యే కాక్షరము దేనియందు చివరి యక్షరమునకు పూర్వ మందుండునో అట్టి క్రియా పదమునకు ఇత్వము వచ్చును; 'అయ్' అంతముగా గల ధాతువునకు రాదు.)[2] చింతామణిలో ఇత్వముగా పేర్కొనబడినదే కారికలో 'ఇంచుక్'గా చెప్పబడెను. కారిక కంటె చింతామణి సూత్రము స్పష్టముగా నున్నది.

హరి + ఇంచు అని కారిక ప్రకారము విశదీయపరెచు గాబోలు. సంధి వచ్చినచో హరించు అనియు, సంధి రానిచో యడాగమము వచ్చి హరియించు అనియు నగును. ఇందు హరి అనుచోట ఇ కారమును విధించు విధి కానరాలేదు. 'నీ' ధాతువునకు 'నయ్' అను రూపమేర్పడగా, నయి + ఇంచు అనుచోట సంధివచ్చి నయించు అయినది. ఇచటకూడ 'నీ' ధాతువునకు నయి అనురూపమెట్లేర్పడెనో కారికలో లేదు. కారిక పద్ధతికంటె చింతామణి పద్ధతి నిర్దుష్టముగా కన్పించును. కారిక పద్ధతి చింతామణి ప్రణాళికకు పూర్తిగా భిన్నము. ఈ కారిక లథర్వణుని వని టీకా కర్త చెప్పలేదు. అహోబలపతి ఇక నెట్లు గ్రహించును ?

'చు రేవ వర్తమానార్థే కవి భల్లట సమ్మతేః'

1. ప. బాలస. 49 పుట.
2. కవిశిరో. క్రియ. 36.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



(కవిభల్లటుని సమ్మతివలన వర్తమానార్థమున 'చు' వర్ణకము మాత్రము వచ్చును.)[1]

ఈ కారికలోని యర్థమును "చురితి క్రియా పదానాం సర్వేషాం వర్తమాన కాలే స్యాత్" (అన్ని క్రియలకు వర్తమాన కాలమున 'చు' అను వర్ణకము వచ్చును.)[2] అను చింతామణి సూత్రము చెప్పును. కారికలో ఏవ అను నిశ్చయార్థకము కలదు. దీనిచే తెలుపబడు విశేషమేమో అచట తెలియుటలేదు. కావున ఇదియు వహోబలపతిచే విడువబడినది.[3]

శ్లో. కేషాంచిదపి ధాతూనామిల్లుక్ స్వార్థే ప్రకీర్త్యతే
కేషాంచిదపి ధాతూనాం రిల్లుక్స్యాత్ కవి సమ్మతేః

(కొన్ని ధాతువులకు స్వార్థమున 'ఇల్లుక్' అనునదియు, కొన్నింటికి రిల్లుక్ అనునదియు శ్రీకవి సమ్మతిచే గలుగును.)[4] ఈ కారికలో ఇల్లుక్, రిల్లుక్ అనునవి యాగమములు. లుక్ అను పదము సంస్కృత వ్యాకరణమున ప్రత్యయాదులు తొలగుటకు సంకేతము. 'ఇల్లుక్' అనుదానికి ఇకార లోపమును నపార్థము వచ్చు నవకాశమున్నది. చింతామణి రంజిల్లు ఇత్యాదులలో లకార ద్వయమును విధించు కొనెను గాని 'ఇల్లుక్'ను చెప్పలేదు. కాన కారికలోనున్న అస్పష్టత చింతామణిలో లేదు.

---

1. ప. బాలస. 46 పుట.
2. కవిశిరో. హలంత. 30 సూ.
3. కేతనాది ప్రాచీన వైయాకరణులు చేసెదరు వంటి ఎదగాగమ యుత రూపములను వర్తమానార్థకములని చెప్పిరి. ఆధునికులు వీనిని తద్ధర్మ రూపములుగా జెప్పి, 'చు' వర్ణక యుతములను వర్తమానార్థములుగా జెప్పుచున్నారు. 'చురేవ వర్తమానార్థే' అని చెప్పుటచే నిట్టిపద్ధతికి కవిభల్లటుడే ఆద్యుడేమో! చువర్ణయుతములే వర్తమానార్థకములు. ఇతరములు కావు. (ఎదగాగమయుతములు తద్ధర్మార్థకములు.) అని యీ 'ఏవ' అను నిశ్చయార్థకము సూచించును.
4. ప. బాలస. 46 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



తేజరిల్లు ఇత్యాదులలో రేఫ వచ్చుట అథర్వణుడు చెప్పిన విశేషము; కాని కారికను గ్రహించినచో చింతామణి ప్రణాళికకు సంబంధింపని 'రిల్లుక్' ను గురించి వివరించవలసి యుండును. కావున అహోబలపతి ఈ కారికను గ్రహింపలేదు. చెందుర్తి ప్రతిలోని అథర్వణ కారికలలో కొన్నింటిని అహోబలపతి వదలినాడనియు, అవి చింతామణి ప్రణాళికకు విరుద్ధముగా నుండుటయు, చింతామణి సూత్రముల కంటె ఆకారికలలో తఱచుగా విశేషము కాన రాకుండుటయు వానిని వదలుటకు హేతువులని సారాంశము.

అహోబలపతి అథర్వణ కారికలను తానెట్లుపయోగించుకొనినదియు నొక శ్లోకములో చెప్పినాడు.

యస్సారోథర్వణ గ్రంథే సోప్యత్రైవ విధీయతే
తేన తత్ఫక్కికాలోక లాలసా త్యజ్యతాంబుధైః

(అథర్వణుని గ్రంథ మందలి సారమిందే సంగ్రహింపబడినది. కాన అథర్వణ ఫక్కికను చూచు లాలసను పండితులు వదలవచ్చును.)[2]

కవిశిరో భూషణము ఆంధ్రశబ్ద చింతామణికి వ్యాఖ్య.[3] చింతామణిలో లేనివియు, నథర్వణ కారికావళిలో నున్నవియు నగు విశేషములను గ్రహించి యహోబలపతి కవిశిరోభూషణమును సమగ్రాంధ్ర వ్యాకరణముగా చేయుటకు ప్రయత్నించినాడు. అహోబలపతి గ్రహించిన కారికలు తెలుగునకు సంబంధించిన అనేక విశేషాంశములను తెలిపినవి. అథర్వణుడు మరికొన్ని కారికలనుగూడా వ్రాసినాడు. అవి చింతామణి ప్రణాళికకు సరిపడనివి. అట్టి వానిని చింతామణితో జోడించుట క్లిష్టకార్యము. ఒకవేళ ఎట్లో జోడించినను

1. కవిశిరో. పీఠిక. 81 శ్లో.
2. కవిశిరో. గద్య.



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఆ వ్యాఖ్య జటిల మగును. కావున అహోబలపతి కొన్నిటిని వదలక తప్పలేదు.

అథర్వణ కారికావళి ఆంధ్ర భాషాభూషణము మొదలుకొని అప్పకవీయము వరకు గల ప్రాచీనాంధ్ర వ్యాకరణములలోని కొన్ని అంశములను అనువదించుచు అందు చేర్పదగిన విశేషాంశమును చెప్పినది. కావున కారికావళిలో చింతామణి ప్రణాళికకు సంబంధింపని విశేషములుగూడ ఉండుట తటస్థించినది.

చెందుర్తి ప్రతిలో చివర 'ఈ చెప్పిన సూత్రార్థముకంటె విశేషము లథర్వణ వచనమువలన దెలియునది' అని వ్రాయబడినది.[1] ఇది దేశ్యక్రియలకు తత్సమ క్రియా విధుల నతిదేశించు సందర్భము లోనిది. ఈవచనము చదివినవారికి అథర్వణ కారికవలన నింకను దేశ్య క్రియా విశేష విధులు తెలియగలవను నాశయంకురించును. కాని అందుగల కొన్ని కారికలను, కొన్ని కారికల సారాంశమును గ్రహించిన అహోబలపతి అందు విశేషము నేమియు మిగల్చలేదు. కావున అందలి సారమంతయు తన గ్రంథములో గ్రహించబడెనని చెప్పికొనెను.[2]

---

1. ప. బాలస. 66 పుట.

2. కొందరు కారికలకు కర్త తానే అని స్ఫురించుటకు అహోబలపతి ఈ శ్లోకమును వ్రాసెనని భావించిరి. (సం. ప్ర. వ్యాకరణాలు 359 పుట.) మరికొందరు "తనను కర్త అనుకుంటారేమోనని అహోబలపతి బుజాలు తడుముకోడమే" ఈ శ్లోక రచన అని యూహించినారు. (తె. సం. ప్రా. వ్యా. ప్రభావం 168 పుట.) అహోబలపతియే కారికాకర్తయని భావించుటచే నిట్టి యూహలు వెలువడినవి. అతడు కారికావళికి కర్త కాడని వేరొకచోట నిరూపింప బడెను. ("కొన్ని యాంతరంగిక ప్రమాణములు" అను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



## అహోబలపతి చింతామణి సూత్రములను కొన్నింటినే గ్రహించెను

ఇంతకుముందహోబలపతి కొన్ని కారికలనే గ్రహించెనని చెప్పుకొంటిమి. అతడు చింతామణి సూత్రములను గూడ కొన్నిటినే గ్రహించెను. బాలసరస్వతీయమున అప్పకవీయమున చింతామణి కలదుగదా ! అతడు తాను తలచుగా బాలసరస్వతి పాఠమునే గ్రహించితినని చెప్పినాడు.[1] అట్లని అప్పకవి పాఠముల నన్నిటి నాతడు వదలెననుటకు వీలులేదు. అందలి పాఠములను గొన్నింటిని గ్రహించినాడు. కొన్ని శ్లోకములను ప్రమాణముగా చూపినాడు గూడ.

"అద్యః క్రియాసు భూతాద్యర్థ సము ద్యోతినం వినా సర్వః" అను నప్పకవీయ పాఠమే సముచితముగా నున్నదని యితడు వ్రాసినాడు. పదాది య కారము నంగీకరించు బాలసరస్వతీయ చింతామణీ పాఠమును ద్రోసి రాజనినాడు.[2] అట్లే బాలసరస్వతియు నథర్వాణుడును గ్రహించిన "ఓ యిత్యామంత్రణఇచ్చ వికృతౌ స్యాత్" అను పాఠము నావలకు విసరి ఎచటనుండి సంపాదించెనో యేమో! "ఓ ఇత్యా మన్త్రిణఇచ్చ వికృతౌ స్యాత్"అను దానిని గ్రహించెను.[3] "శుభవర్ణా శ్శుభ శబ్దా యేచ శుభగణా" అను నప్పకవీయ చింతా

298 పుట అధస్సూచిక తరువాయి

వ్యాసము) పై వ్యాసమున తెలుపబడిన విషయమునుబట్టి అహోబలపతి చెప్పిన ఈశ్లోకము ప్రత్యక్షర సత్యమే అని స్పష్టమగుచున్నది.

1. కవిశిరో. కృత్యాది 72 శ్లో.
2. కవిశిరో. సంజ్ఞ. 20 సూ. వ్యాఖ్య.
3. కవిశిరో. అజన్త. 8 సూ. వ్యాఖ్య.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



మణిని నన్నయభట్టు రచనముగానే భావించి ప్రమాణముగా చూపినాడు.[1]

పెక్కు అప్పకవీయ చింతామణి పాఠములను వదలినాడు. కొన్ని పాఠములలోని విషయము నథర్వణ కారికల ద్వారా సాధించితి నని చెప్పుకొనినాడు.[2] కాని అప్పకవీయ చింతామణిలోలేని విశేష ములు కొన్ని అథర్వణ కారికలలోనున్నవి. అట్టివానిలో కొన్నిటి నహోబలపతి గూడ గ్రహింపలేదు. క్రింది దప్పకవీయ చింతామణి సూత్రము.

ధాతు పద సంభవానాం విశేషణానా ముత స్తథా నుమచి

(ఉదంత ధాతుజ విశేషణమున కచ్చు పరమగునపుడు నుమ్ వచ్చును.)[3]

క్వచిదపి న స్త ఉదోతౌ దంతోష్ఠ భవస్య వికృతి శబ్దాదౌ

(వుగా వోవోలు తెలుగుమాటలకు మొదట నెపుడునుండవు)[4] చిన్నయసూరిచే గ్రహింపబడిన యీ విశేషముల నహోబలపతి గ్రహింపలేదు.[5] 'అన్యే ద్రుతప్రకృతయః' అను సూత్రముచే కళా భిన్నములకు ద్రుతమును చివర విధించువారి మతమున ఉదంతధాతుజ విశేషణములకు 'నుమ్' విధాన మనవసరము. కావున "ధాతు పద సంభవానామ్" అను శ్లోకార్థమును వదలియుండవచ్చును.

1. కవిశిరో. సంజ్ఞ. 1 సూ. 38 పుట.
2. అప్పార్య పుస్తకారూఢ పాఠ భేదాద్య దుత్థితమ్
   మయా సంగృహ్యతే రూపం తదప్యాథర్వణో క్తితః
   కవిశిరో. కృత్యాది. 23 శ్లో.
3. అప్పక. 5 ఆ. మొదటిశ్లోకములలో 7 శ్లో.
4. అందే 13 శ్లో.
5. బాలవ్యా. సంజ్ఞ. 17 సూ. సంధి. 33 సూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



దీనిచే సీతని ప్రవృత్తిని మన మిట్లర్థము చేసికొనవలెను. అతడు తరచుగా బాలసరస్వతీయ చింతామణినే యనుసరించెను. కాని తన కయుక్తమని తోచినచోట దానిని వదలి యప్పకవీయ చింతామణిని గూడ గ్రహించెను.

అప్పకవీయ చింతామణిలో దనకు మంచిదని తోచిన భాగమును గ్రహించెను. కొన్ని యందున్న విశేషములు కారికలలోగూడ నున్నందున కారికలను గ్రహించి అప్పకవి పాఠములను వదలెను. అప్పకవీయ చింతామణిలో నథర్వణుని పేరున్నందున అందలి పాఠములలో కొన్ని ప్రక్షిప్తములని యాతనికి తోచి యుండవచ్చును. "నుమ్చోత్తో హాల్యథర్వణాచార్య మతాత్" అను నప్పకవి పాఠము సమంజసముగా లేదని యాతడు నిరాకరించెను గూడ. [1]

"వికృతి పదాదౌ ప్రథమాన్తస్థ తృతీయాను నాసికౌ న స్తః" (తెలుగు పదాదియందు యకారణకారములు లేవు.) [2] అను సూత్రార్థములోని పదాదియకారమును 'ఆద్య వర్ణాస్తు హ త్త్వేన నగృహ్య న్తే కదాపిచ' అను కారిక చేతను [3] "వికృత్యాదౌ భవేన్న ణః" అను కారిక చేతను [4] గ్రహించెను.

ఇట్లు ప్రధానముగా బాలసరస్వతీయ చింతామణినే గ్రహించినను, అందు తనకు నచ్చని వానిని వదలి, అప్పకవీయ చింతామణిలో దనకు నచ్చినవానిని మాత్రము గ్రహించుచు నీతడు రచన సాగించెనని స్పష్టము. తాను ప్రధానముగా జింతామణికి వ్యాఖ్య వ్రాయు సందర్భములోనే యిట్లు ప్రవర్తించినపుడు చింతామణికి బూరకముగా

1. కవిశిరో. సంధి. 31 సూ. వ్యాఖ్యలో.
2. అప్పక. 2 ఆ. మొదటిశ్లోకములలో 9 శ్లో.
3. కవిశిరో. సంజ్ఞ. 19 సూ. వ్యాఖ్యలో.
4. అందే. 21 సూ. వ్యాఖ్యలో.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



గారికావళిని గ్రహించిన యితడు తన ప్రణాళికలో నిముడని కారికలను, చింతామణి ప్రణాళికకు విరుద్ధముగా నున్న కారికలను వదలివేయుటలో వింత యేమున్నది?

కావున నాతడు చెప్పుకొన్నట్లు అథర్వణ కారికావళి సారమును మాత్రమే గ్రహించెను గాని మొత్తము కారికలను గ్రహింపలేదనుటలో సందేహింపవలసిన విషయము లేదు.

## అహోబలపతి రామన లక్షణము నేల దూషించెను?

ఒకచో నహోబలపతి ముద్దరాజు రామన లక్షణమును దూషించెను. అహోబలపతిచే ప్రామాణికునిగా గ్రహింపబడిన అథర్వణుడు గూడ రామన మతమును ప్రమాణముగా జూపుటచే నహోబలపతి రామన మతమును ఖండించుట అనుచితమనిపించును. ఆ సందర్భమును జూతము.

సంస్కృత పదంబు గృతుల తత్సమము సేయు
నపుడు ముత్వంబగున్ దీర్ఘమైనఁజెల్లు
భానుకులుఁడగ్గెఁ బరుని ప్రాణాన కనఁగ
మానులు భజింతు రతని సాఖ్యాన కనఁగ.[1]

ఈలక్షణ మవ్యాప్త్యతివ్యాప్తి దోషములు కలది. తెలుగున ప్రథమావిభక్తిలో అదంతమైన అమహన్నపుంసకములకు మువర్ణకము వచ్చుచున్నది. వానికి మువర్ణేతర విభక్తి పరమగునపుడు ముగాగమము వచ్చును. లులనలు పరమగునపు డొకానొకచో ముగాగమమునకు లోపమును దత్పూర్వస్వరమునకు దీర్ఘమును విభాషగా వచ్చును.[2] ముగాగమమునకు లోపమును తత్పూర్వ స్వరమునకు దీర్ఘమును వచ్చుటకు ప్రయోగములు విరళములని చిన్నయసూరి

1. ముద్దరాజు రామన కవి. సం. 1-25 ప.
2. శ్రీ చిన్నయసూరి బాలవ్యా. తత్సమ. 39, 40, 43 సూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కంఠోక్తిగా జెప్పెను.[1] రామన లక్షణమును యథాతథముగా నంగీక రించినచో 'ప్రాణా' వంటి రూపములు ప్రథమైక వచనమున నేర్ప డును. ఇవి సార్వత్రికములుగా నేర్పడు రూపములని గూడ భ్రాంతి కలుగును. ఈవిధి తత్సమములందు మాత్రమే వర్తించునని యీతని పద్యముచే దోచును. ఈలోపములను గుర్తించిన అథర్వణుడు

ఉతామత్ర భవే ద్వావు రస్త్రీయాంల్వాదివర్ణకే
ప్రాయశో వైకృత పదే లోపో దీర్ఘశ్చ మోరతః.

(తెలుగున స్త్రీవాచక భిన్నమైన ఉదంత శబ్దములకు లు మున్నగు వర్ణకములు పరముగా నున్నపుడు వికల్పముగా వు వర్ణకము వచ్చును. వైకృత పదమునందు లు వర్ణకము మొదలగునవి పరముగా నున్నపుడు ము వర్ణకమునకు లోపమును తత్పూర్వమందున్న అత్తు నకు దీర్ఘమును తఱచుగా గలుగును.)[2] అని చెప్పెను. చింతా మణిలో 'వికృతౌక్వచిచ్చలోపోమోర్దీర్ఘశ్చాత ఆదిమస్య భవేత్' (వికృతి యందొకానొకచో ము వర్ణమునకు లోపమును, దానికి ముందున్న అత్తునకు దీర్ఘమును గలుగును) అని కలదు.[3]

1. అందే 43 సూ. వృత్తి.
2. ఈ కారికలో 'ల్వాదివర్ణకే' అను దానిని ఉత్తరార్థముతోడనే అన్వయించినవారు ద్విత్రింత్రిణి సీతారామకవిగారు. (అథర్వణ. అజంత. 24 శ్లో. టీక.) కవిశిరోభూషణాంధ్ర వ్యాఖ్యాతలు పూర్వార్థముతోడనే అన్వయించినారు. (కవిశిరో. అజంత. 40సూ. వ్యాఖ్య)లు మొదలగు వర్ణకములు పరము గానున్నప్పుడే 'వు, ము' లు లోపించుచున్నందున రెండుపాదములలోనికిఆదళము నన్వయించుట ఉచితము, ఆ రెండులక్షణములకు నడుమ ఆదళము నుంచుట గమనింపదగినది.
3. కవిశిరో. అజంత. 42 సూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఇందలి 'క్వచిత్' ఈవిధి సార్వత్రికముకాదని తెలుపును. వికృతి వివేకమును జూచిన అహోబలపతి యీ విధి ల్వాది వర్ణక ములు పరముగా నున్నపుడే వచ్చునని తెలిపెను. చింతామణి యందలి వికృతౌ అనుదానికి 'వైకృత పదమందు' అను నర్థమును జెప్పెను. అనగా 'సంస్కృతసమేతరములందు' అని అతని వ్యాఖ్య.

'ఇచ్చట వికృతి శబ్దముచే సంస్కృత సమేతరంబులని గ్రహింపవలయు' నని వేఱొక సందర్భములో శ్రీ చిన్నయసూరి జెప్పి నాడు.[1] వికృతి శబ్దమునకట్టి వివరణమిచ్చుట సంప్రదాయమే అన్నమాట.

ఇక ప్రాణాన "నిటలాన' అను తత్సను పదములు కారికలోని ప్రాయశ్శబ్దముచే సాధువులగునని అహోబలపతి చెప్పెను.

నిజమునకిన్ని పాటు లవసరములేదు. "వికృతౌచ స్త్రీలిఙ్గాః ..." అను సూత్రములో చింతామణి ఆంధ్రభాషకు బర్యాయముగా వికృతి పదము నుపయోగించెను.[2] కావున నిచటగూడ నట్టి యర్థమును జెప్పుకొనవచ్చును. ఇచట రామన లక్షణము కంటె చింతామణి లక్షణము పరిణతముగ గన్పించుటచే దానికంటె చింతామణి నవీన మనిపించును. కాని చింతామణిలో లేని విశేషములు పెక్కు కవిజన సంజీవనిలో గలవు. రామన

సంధి గూర్పంగఁ బ్రథమాంత శబ్దవితతి
పైఁ గచటతపలకు వికల్పంబు చెల్లు
కాకు సంబోధనావ్యయ కర్మధార
యంబుల నచేతనంబుల నబ్జనాథ.

1. బాలవ్యా. తత్సమ. 46 సూ. వృత్తి.
2. కవిశిరో. అజంత. 57 సూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అని గసడదవా దేశమే యే స్థలములలో వికల్పమో చెప్పి, పిదప నుదాహరణముల నిచ్చినాడు.[1] చింతామణిలోనీ విశేషములు లేవు. రామన 'రఘు, రాహు, బాహు, ఊరు, మేరు' అని వువర్ణములేని రూపములను గూడ సాధించినాడు.[2] వీనిని చింతామణి చెప్పలేదు. ఇట్లే రామన ధూర్తు, నీచు, మూర్ఖు, వృద్ధు అను వానిని గూడ నంగీకరించెను.[3] వీనినిగూడ చింతామణి చెప్పలేదు. ఇట్లు చింతామణిలో లేని పెక్కు విశేషములను కవిజన సంజీవనిలో జూపవచ్చును. కవిజన సంజీవని నవ విశేషాంశములను మాత్రము చెప్పుటకు బయలుదేరిన దగుటచే నందు లేని విషయములు చింతామణిలో నుండవచ్చును. కావున 'సంస్కృత పదంబు' 'వికృతౌ క్వచిచ్చ' అను సంజీవనీ చింతామణుల లక్షణములను బట్టి యీ గ్రంథముల పౌర్వాపర్యములను నిర్ణయింపరాదు.

ప్రకృతమునకు వత్తము. ముద్దరాజు రామన నాధునికునిగను అథర్వణుని ప్రాచీనునిగను భావించిన అహోబలపతి రామన లక్షణము లోని లోపములను జూచి 'ఆధునికుల యీలక్షణము మిక్కిలి దూషణ గ్రస్తము'ని నిందించెను.[4] ఇచట అథర్వణునికంటె రామన నాధునికు డనుకొనుటచే గలిగిన పొరపాటిది. మొన్న మొన్నటివరకు కొందరట్లే విశ్వసించినందున చారిత్రక విజ్ఞానమున కనుకూల పరిస్థితులు లేని యానాడు అహోబలపతి కిట్టి భ్రాంతి కలుగుటలో వింత యేమి?

అహోబలపతియే కారికలను వ్రాసెనని నమ్మిన కొందరీ సందర్భమున అహోబలపతి నిట్లు నిందించినారు. 'ఇక్కడ అహోబల

1. కవి. సం. 1-12 ప.
2. అండే 2-1 ప.
3. కవి. సం. 2-41 ప. తరువాతి వచనము.
4. కవిశిరో. అజంత. 42 సూ. వ్యాఖ్య.



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



పతి కుటిలప్రాగల్భ్యం చూపాడు. సూత్ర వ్యాఖ్యానంలో చింతా మణి సూత్రం కేవలం అచ్చ తెలుగు పదాలకే అన్వయిస్తుందని సూత్రస్థ వికృతి శబ్దంతో నిర్ణయించి, (ఈనిర్ణయం నిరాధారం) అక్కడే రామన్న లక్షణాన్ని ఉటంకించి, అది దూషణగ్రస్తమని నిరసించి, తిరిగి దాని సంస్కృతీకరణాన్నే కారికగా ఇవ్వడం దురన్యాయం'[1] అని వారి విమర్శ.

వికృతి పదముచే సంస్కృత సమేతర భాష నాతడు గ్రహించుటకు కారణము పైన చూపబడినది. అహోబలపతికి క్వాచిత్కముగ నైన తత్సమపదములకు గూడ ముపర్ణలోప దీర్ఘములు వచ్చుట సమ్మతమే కదా!

అహోబలపతికి ముద్దరాజు రామన్నపై ద్వేషము లేదు. అతనిని గూడ నీతడొకచోట ప్రమాణముగా జూపినాడు.[2] కారికావళి అహోబలపతికృతము కాదని వేఱొకచో నిర్ణయింపబడినది.[3] రామన్న లక్షణములో నతివ్యాప్త్యవ్యాప్తు లుండుటచేతనే అహోబలపతి యతని లక్షణమును దూషించినాడు.

కొందరికి బూర్వులపై నభిమానముండును. వారు పూర్వులలో లోటులున్నను వానిని గణింపరు. ఆధునికులలో లోటులు కనపడి నపుడు వానిని చెప్పుటకు జంకరు. అహోబలపతి రామన నాధునికునిగ భావించుట చేతనే అతని యాలక్షణము దుష్టమని చెప్పినాడు.

1. సం. ప్ర. వ్యాకరణాలు 377 ప.
2. 'పూంచెన్' అనుచోట పూర్ణబిందువును గూడిన రూపముండును గాని అరసున్నతో గూడిన రూపముండదనుటకు నితడు రామన లక్షణమునుదాహరించెను. కవిశిరో. అజంత. 85 సూ. వ్యాఖ్య ఆ.ర.సం. (1965), 434 పు.
3. 'కొన్ని ఆంతరంగిక ప్రమాణములు' అను వ్యాసము చూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఇతరుల గుణములను జేర్కొనునపుడు వారి పేరు నెత్తి గౌర వించుట, దోషములను జూపవలసినపుడు వారి పేరెత్తక విషయ ఖండనమును మాత్రముచేసి వదలుట సంస్కృత వ్యాఖ్యాతల మర్యాద. ఇచట అహోబలపతి ఆమర్యాదనుగూడ పాటించినాడు. కావుననే ఇచ్చట ముద్దరాజు రామన పేరెత్తలేదు. కావున ఇచట అహోబలపతి చేసిన దురన్యాయ మేమియు లేదనియు నథర్వణుని కంటె రామన నాధునికు డనుకొనుట మాత్రము పొరపాటనియు చెప్పవలెను.

అహోబలపత్యాచార్యుని దర్శించితిమి. ఆయనలో కనుపట్టిన వెలుగు నీడలను, వానికి కారణములను గూడ గమనించితిమి. ఇక ఆయన వ్యాకరణగ్రంథమైన కవిశిరోభూషణ దర్శనమున బయట పడిన విశేషములను బరికింతము.

## అహోబలపతి ప్రమాదాభాసములు

పొరపాటు లెవరికైన కలుగవచ్చును. వానిని సరిచేయ వచ్చును. కాని విషయమును సరిగా గమనింపక ఇతరులఅభిప్రాయము లను ఖండింపరాదు.

అహోబలపతి వ్యాఖ్యావిషయములు కొన్ని యట్లు ఖండనము నకు గురయినవి. అహోబలపతి రచనలో లోపములు లేవనలేము.[1] కాని విమర్శకులు పొరపాటులని యెత్తిచూపినవానిలో గొన్ని ప్రమాదాభాసములు మాత్రమే. వానిని గమనింతము.

బాలసరస్వతి

శ్లో. "ద్విగు కర్మధారయౌ తత్పురుష ద్వంద్వౌ బహువ్రీహిః
అన్యేచ కేచి దుపమానోత్తరపద లోప రూప కాఖ్యాద్యాః

1. అహోబలపతి సకలశాస్త్ర పండితుడా ? అను వ్యాసము చూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



(తెలుగున ద్విగుకర్మధారయములు, బహువ్రీహి ఇతరములగు ఉపమాన సమాసము, ఉత్తరపదలోపము, రూపకము మొదలగునవి కొన్ని కలవు.) అను శ్లోకమును వ్యాఖ్యానించుచు ఆద్య శబ్దముచే తావి మొల్ల, ఉప్పునీళ్ళు మొదలగు మతుప్సమాసములను గ్రహింపవలెనని చెప్పెను.[1] అహోబలపతి యిచటి ఆద్య శబ్దముచే అరగన్ను, కేల్గన్ను మొదలగు ఏకదేశి సమాసములను గ్రహించెను. బాలసరస్వతి తావి మొల్ల మొదలగు మతుప్సమాసములను గ్రహింపవలెననెను గదా! వాని నీతడు 'ఉత్వమిత్వం, తథైవాత్వం సమాసే మతుబర్థకమ్' (సమాసమున ఉత్వము, ఇత్వము, అత్వము మతుబర్థము కలవగును.) అను కారికచే మతుబంత కర్మధారయములుగా సాధించెను.[2]

రవ్వమానిసి (రవ్వ + అ + మానిసి = రవ్వగల మానిసి) అను దానిని గూడా మతుబంత కర్మధారయమనెను.[3] నడ గుఱ్ఱము (నడ + అ + గుఱ్ఱము = నడకగల గుఱ్ఱము) అనుచోట నితడిట్టి పద్ధతినే యవలంబించెను.[4] ఇది నచ్చని విమర్శకులు "సమాసమధ్యమున బూర్వపదాంతిమ వర్ణమునే ప్రత్యయముగా గల్పించియున్న రూపునే సాధించి, వానికి మతుబర్థమును గల్పించుట యనావశ్యకము. అచట షష్ఠీ సమాసముతోనే యట్టి యర్థమును సంపాదింప వచ్చును. (285 విమ.) (270 విమ.) 257 విమ.) కుసుమరసపక్షే పువ్వునీరు ఇత్యత్ర షష్ఠీ సమాసో బోధ్యః అని యహోబలపతియే చెప్పెను' అని వ్రాసిరి.[5]

1. ప. బాలస. హలంత. 16 శ్లో. వ్యాఖ్య.
2. కవిశిరో. హలంత. 43 సూ. వ్యాఖ్య. ఆ.ర.సం. సంపుటము (1965), 531 పు.
3. అందే 45 సూ. వ్యాఖ్య.
4. అందే.
5. ఆం. వ్యా. సం. సర్వస్వము 2 సం. 1285 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



రవ్వ శబ్దమునకు నింద, దాష్ట్యము అను నర్థములు కలవు.[1] నిందయొక్క మనిషి, దాష్ట్యము యొక్క మనిషి అను విధముగా నర్థము చెప్పుటయందు స్పష్టత లేదు. గుణములను గుణికి చెందినవిగా చెప్పుట వాడుక. మానిసియొక్క నింద, మానిసియొక్క దాష్ట్యము అనురీతిగా మాత్రమే షష్ఠీ తత్పురుష సమాసములో విగ్రహము చెప్పుట ప్రసిద్ధము. కావున స్పష్టత కొఱకు మహోపాధ్యాయుడగు బాలసరస్వతి, అహోబలపత్యాచార్యుడుఅకారాదులకు మతుబర్థమును జెప్పిరి. ఇది సంప్రదాయ విరుద్ధము కాదు.

విభక్తాః, పీతాః మొదలగు పదములలో చివరి అకారము మత్వర్థీయమని పతంజలి ముని జెప్పెను.[2]

కావున బాలసరస్వతి, అహోబలపతి చెప్పినదారికంటె ఉత్తమ మార్గమును జూపనందున విమర్శకులు ప్రాచీన వ్యాఖ్యాతల మతమును దిరస్కరించుట యుక్తము కాదు. కుసుమరసము (మకరందము) అను నర్థమున పువ్వునీరు అను షష్ఠీ తత్పురుషము నహోబలపతి యంగీకరించెనని వీరనిరిగదా! పువ్వు, నీరు అను రెండును ద్రవ్యములే. తావి మొల్ల మొదలగు వానిలో తావి మొ॥ గుణములు. మొల్ల మొదలగునవి గుణులు. పువ్వునీరు అనుదానికి తావి మొల్ల మొ॥వానికి భేదమున్నందున వీనికన్నిటి కొకేరీతి యుపలంబింపవలె నను నియమము లేదు,

ఒకరు "జడ వాచకములగు ప్రకృతులపైని హేతు తృతీయ చోట'చే, 'చేత'వర్ణకములు రావనియు, ద్వితీయగాని నవర్ణకముగాని

1. సూ. ని. 6 సం. ఆం. ప్ర. సా. అ. (1982), 685 పు.
2. "అకారో మత్వర్థీయః. విభక్త మేషా మస్తీతి విభక్తాః, పీత మేషా మస్తీతి పీతాః." వ్యాకరణ మహాభాష్యమ్ కర్తరికృత్ 3-4-6 సూ. కవిశిరో. అజంత. 72 సూ. ఆం. ర. సం. ముద్రణము. (1965), 386 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



నిల్చుననియు నట్టివాని పైని 'చేసి' శబ్దము తఱచుగా నిల్చుననియు, నహోబలపతి చెప్పెనని తెల్పి, ఇది సరికాదని ఖండించిరి.[1] ఈ విషయమున నహోబలపతి వ్రాసిన వాక్యములివి.

"తృతీయాపక్షే జాడ్యము చేత బద్ధుడు. కర్తృ కరణయో స్తృతీయా ఇత్యాది సూత్ర విహిత తృతీయాస్థానే టాసశ్చేతః ఇతి విధానాత్. తత్వం జడ ప్రకృతిభ్య స్తృతీయాస్థానే 'అన్యస్యాః క్వచిద్భవేచ్చాన్యా' ఇతి సూత్రోక్త రీత్యా విహితే ద్వితీయా సప్తమ్యావేవ హేతు తృతీయేతి వ్యవజహార స్వయమాచార్యః తత్రాపిచేసి శబ్దం ప్రాయశః ప్రాయుఙ్క్త"

(తృతీయా పక్షమున 'కర్మకరణయో స్తృతీయా' మొదలగు సూత్రములచేత విధింపబడిన తృతీయా స్థానమున 'టాసశ్చేతః' అను విధానము వలన జాడ్యముచేత బద్ధుడు అనియగును. జడ ప్రకృతుల తృతీయా స్థానము నందు 'అన్యస్యాః క్వచిద్భవేచ్చాన్యా' అను సూత్రమున జెప్పబడిన ద్వితీయా సప్తములనె హేతు తృతీయలుగా ఆచార్యుడు (నన్నయభట్టు) స్వయముగా వ్యవహరించెను. అచట గూడ చేసి శబ్దమును తఱచుగా ప్రయోగించెననునదితత్త్వము) ఇందు 'జాడ్యము చేత బద్ధుడు' అను ప్రయోగము నహోబలపతి ఉదాహరించుటచే జడవాచకములపై 'చేత'వచ్చుట అహోబల పతికిసమ్మతమే అనుట స్పష్టము. అతని వాక్యములలో జడ వాచక ప్రకృతులపై హేత్వర్థమున 'చే, చేత' వర్ణకములురా వనుమాటలేదు. ఇది చింతామణికి చెందిన విషయము. ఇక ఆంధ్ర భారతమున నన్నయభట్టు తృతీయా స్థానమున వచ్చిన ద్వితీయా సప్తములకు చేసి శబ్దమును జేర్చి హేతు తృతీయగా వ్యవహరించెనని చెప్పి "భారత భారతీ శుభ గభస్తి చయంబున జేసి" "పరార్థ పరిగ్రహ బుద్ధిజేసి పాపంబగు" "శమ హీనుడైన విశ్వామిత్రు చేసిన

1. ఆం. వ్యా. సం. సర్వస్వము 2 సం. 986 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



యపకారమున జేసి" అను భారత ప్రయోగముల నుదాహరించి నాడహోబలపతి. [1] ఆ ప్రయోగములు నన్నయ్యవే. కనుక నీ విషయములో గూడ అహోబలపతి వాక్యములలో దోషములేదు.

అహోబలపతి చెప్పిన పైరెండు విషయములను జదువుటవలన జడ వాచక ప్రకృతులపై హేత్వర్థమున చే, చేత, వర్ణకములను నన్నయభట్టు ప్రయోగించలేదని తెలియును. అట్టి ప్రయోగములను నన్నయభట్టు చేసెనని యీ విమర్శకులు గూడ నిరూపింపలేదు. కావున నిట అహోబలపతి చెప్పిన దానిలో దోషములేదు.

## ఇది సరికాదా ?

అహోబలపతి 'అస్తమ్ అహమ్' మొదలగు నవ్యయములను నామధాతువులుగా సాధించెను. శబ్దస్తోమ మహానిధి వీనిని ఉణాది ప్రత్యయములచే సాధించినది. "అహమ్ అస్తమ్ అనువానిని సాధించు 'ఉణాది' సూత్రములు లేకున్నను

'సంజ్ఞాసుధాతు రూపాణి ప్రత్యయాశ్చ తతః పరే
కార్యాద్విద్యా దనూబన్ధ మేతచ్ఛాస్త్ర ముణాదిషు'

అను భాష్యోక్తి చొప్పున శబ్దస్తోమ మహానిధి కోశమున నట్టివి కల్పింపబడుటలో ననుపపత్తిలేదు" అని విమర్శకులు చెప్పిరి. [2]

"పయిరీతి (అస్తమ్ మొదలగు వానిని నామ ధాతువులుగా) నహోబల పండితుడుద్దేశించి యుదాహరించినను భట్టారకుడు పాణిని సాధించిన కృదంత సదృశ రూపములే యుపకృతులని వచింపలేదు గదా !

1. కవిశిరో. అజంత. 29 సూ. వ్యాఖ్య.
2. ఆం. వ్యా. సం. సర్వస్వము 2 సం. 1543 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ధాతువుపైని తిఙ్ భిన్న ప్రత్యయము వచ్చుటచే నేర్పడిన నామమెల్ల గృదంతమె యనదగియుండును గాన నట్టి యుణాద్యంత ప్రాతిపదిక సదృశ రూపములును నుపకృతులేయని భట్టారక హృదయమై యుండునని తోచుచున్నది. పాణిని ముని యొక్క 'ఉణాదయో బహుళమ్' అను సూత్రమునకు విస్తరమె శాకటాయన మునిచే నుణాదులు విపులముగా ప్రదర్శింప బడినంత మాత్రమున నట్టి యుణాద్యంత సదృశము లుపకృతులు కానేరవనుట యుక్తము గాదని తోచెడిని" అని విమర్శకు లహోబలపతి మతము సరికాదని తెల్పిరి.[1]

పాణినిముని 'అస్తమ్' మొదలగునవి ఉణాదులని చెప్పలేదు. పాణినీయమును బూరించిన శాకటాయన ముని ఉణాదులను విపులముగా వివరించినను అందు 'అస్తమ్' 'అహమ్' అను వానిని జేర్చలేదు. తరువాత శబ్దస్తోమ మహానిధి అను నిఘంటువు 'అస్తమ్' మొదలగు వానికి గూడ ప్రకృతి ప్రత్యయ కల్పన జేసి వానిని గూడ ఉణాదులతో జేర్చినది.

ఇది నిఘంటువుకాని వ్యాకరణముకాదు. దీని నహోబలపతి యంగీకరించి తీరవలెనను నియమము లేదు. ఈ నిఘంటువు కల్పించిన ఉణాది కల్పనము చింతామణి కర్తకు సమ్మతమనుటకుగూడ వీరాధారమును జూపలేదు. కావున నీ విషయమున నహోబలపతిని దప్పు పట్టుట యుక్తము కాదు.

## అహోబలపతి సవరించిన యపపాఠములా ?

ఒకరహోబలపతి యొకచోట చింతామణి పాఠమును సవరించె ననియు నది యపపాఠ మనియు భావించిరి.[2] ఆ సందర్భమిది. కవిశిరోభూషణములో

1. ఆం. వ్యా. సం. సర్వస్వము 2 సం. 1549 పు.
2. ఆం. వ్యా.సం. సర్వస్వము.2 సం. 1412 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



'సంప్రార్థనార్థ కాదీదే దాతౌ ప్రశ్నలక్షణౌ భవతః'

ప్రార్థనార్థక క్రియ కంటె ఈకారము వచ్చును. 'ఏ ఆ,' అనునవి ప్రశ్నార్థకములు) అను చింతామణి శ్లోకార్థమున్నది.[1] పరిషత్తువారి బాల సరస్వతీయములోగల 4095 సంఖ్య ప్రతిలో గూడ నిట్లే యున్నది.[2] ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారములోని 25-6-9 నెంబరు గల మాతృకలోగూడ నై పాఠమే గ్రహింపబడినది.[3]

ప్రాచ్య లిఖిత భాండాగారము నందలి 11-12-5 నెంబరు గల మాతృక యందు, రావుసాహెబు గిడుగు రామమూర్తిగారి మాతృక యందు, కవిజనాంజనమందు, కాకినాడ మాతృకయందు

సంప్రార్థనార్థక ముఢు జ్వర్ణాన్యంతా త్క్రియా పదాదిత్వాస్యాత్
వ్యతిరేకేతు సుబంతాదేదాతౌ ప్రశ్నలక్షణౌ భవతః

అను పాఠమున్నది.[4] ఇది కవిశిరోభూషణములోని 'సంప్రార్థనార్థక ముఢు జ్వర్ణకాన్తా త్క్రియాపదాదీత్వాస్యాత్, వ్యతిరేకేతు సుబన్తాదపి' అను నహోబలపతి వాక్యమును చూచి బయలుదేరిన ప్రక్షేపమని కళాప్రపూర్ణ వఝుల చిన సీతారామస్వామి శాస్త్రిగారే భావించినారు.[5] విజయనగర మాతృక యందు, గరకపలస మాతృక యందు

---

1. కవిశిరో. క్రియ. 13. 44 సూ.
2. వ. బాలస. క్రియ. 15 శ్లో.
3. కళాప్రపూర్ణ వఝుల చిన సీతారామస్వామి శాస్త్రిగారు బాలస. బాలసరస్వతీయ పీఠిక, మదరాసు: వావిళ్ళప్రతి, (1971),54,56పు.
4. అందే. 56, 57 పు.
5. అందే. 60 పు.

(40)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



సంప్రార్థనార్థ కాదీశోచ్చదాతౌ ప్రశ్నలక్షణౌ భవతః
ఏదోతౌ వ్యతిరేకాదపి సంప్రార్థన పరా క్రియాణాం స్తః

అను పాఠమున్నది.[1] అథర్వణుడు

అచ్చతుష్కం భవేత్ప్రాణి స్థితం ప్రశ్నాది వాచకమ్
తత్రాదిచ్చ భవేద్దీర్ఘ ఏదోతౌ పృథయాత్మకౌ
క్వచిదూచ్చ భవేదర్థ విశేష ఇతి కేచన

(ప్రాణులపై జేర్చిన నాలుగచ్చులు ప్రశ్నాది వాచకములు. వానిలో అత్, ఇత్ అనువానికి దీర్ఘము వచ్చును. ఏ, ఓ అనునవి హ్రస్వదీర్ఘాత్మకములుగా నుండును. ఒకచో నర్థవిశేషమున ఊ అను నదియు వచ్చునని కొందరందురు) అని చెప్పెను.[2]

పైన చూపిన చింతామణి పాఠములలో విజయనగర మాతృక పాఠమును విమర్శకులు 'సంప్రార్థ నార్థకాదీచోచ్చదాతౌ ప్రశ్న లక్షణౌ భవతః' అని సవరించి యీ పాఠము యుక్తమనిరి.

వారు 'సంప్రార్థనార్థకాదీచోచ్చదాతౌ'

(సంప్రార్థనార్థకము కంటె ఈ, ఉ, అ, ఆ అనునవి వచ్చును)

'ప్రశ్నలక్షణౌ భవతః ఏదోతౌ వ్యతిరేకాదపి సంప్రార్థన పరాః క్రియాణాం స్తః'

(వ్యతిరేక క్రియలమీద ఏత్, ఓత్ అనునవి చేరి ప్రశ్నార్థకములు, ప్రార్థనార్థకములునగును.) అని సూత్ర విభజనము చేసి తాత్పర్యమును జెప్పిరి.[3] ఈ పాఠమే యుక్తమనుటకు వారు చూపిన హేతువులివి.

---

1. అం.దే. ౧5 పు.
2. కవిశిరో. అం.త. 3౧ సూ. వ్యాఖ్యలో నారసింహ (19౩౧), 132పు.
3. ఆం. వ్యా. సం. సర్వస్వము, 2 సం. 1412 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



(1) కవిశిరోభూషణ శ్లోకములో 'సంప్రార్థనార్థకాదీత్' అను మొదటి భాగము, 'ఏదోత్తా న్యతిరేకాదపి సంప్రార్థన పరాక్రియాణాం స్తః' అను చివరి భాగము ప్రార్థనార్థక రూపములను గూర్చి చెప్పు చుండగా నడిమి 'ఏదాత్తౌ ప్రశ్నలక్షణౌ భవతః' అనుసూత్రము ప్రశ్నార్థక రూపమును గూర్చి చెప్పుట అసంగతము.

(2) ఇట్టి పాఠమే చింతామణిలో నున్నచో నథర్వణుడు ఏదాత్తులను ప్రశ్నార్థకములుగా బూరించి పునరుక్తము చేసియుండడు. కావున 'సంప్రార్థనార్థకాదీచ్చోదాత్తౌ ప్రశ్నలక్షణౌ భవతః' అను చింతామణిని బాలసరస్వతి గాని లేఖక పాఠకులుగాని తప్పుగా విభజించి పొరపాటు వ్యాఖ్య చేసిరనియు, బాల సరస్వతీయములోని తప్పు పాఠమును నహోబలపతి సవరించెననియు నీ విమర్శకు లూహించిరి.[1]

అనేక ప్రతులయందు కనబడుచున్న పాఠమే కవిశిరోభూషణములో నున్నది. అచట నాతడు చింతామణిని సవరించెననుటకు నూహయే తప్ప ప్రమాణములేదు. అథర్వణుని రచనలో చింతామణి చెప్పిన దాని ననుసదించి విశేషమును జెప్పునలవాటు గూడ కనబడును.

'నిత్యమనుత్తమ పురుషక్రియా స్వితః' (ఉత్తమ పురుషేతర క్రియల యందలి ఇత్తునకు సంధి నిత్యము)[3] అను చింతామణి సూత్రమును

ప్రథమే చోత్తమే చైవ క్రియే తో వా భవేచ్ఛ్వితిః
నిత్యమన్యస్య వికృతౌ క్త్వార్థేతో న భవేత్సదా

((ప్రథమోత్తమ పురుష క్రియల యందలి ఇకారమునకు సంధి వికల్పము. మధ్యమ పురుషేకారమునకు సంధినిత్యము. క్త్వార్థేకార

1. అండే.
2. కవిశిరో. సంధి. 4 సూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



మున కెపుడును సంధిరాదు) అని యథర్వణు డనువదించియే విశేషమ్ములను జెప్పెను,

పై చింతామణి సూత్రములలో మొదటిదానిలో సంప్రార్థనార్థకముల గుఱించి. రెండవ దానిలో ప్రశ్నార్థకముల గుఱించి మూడవదానిలో వ్యతిరేకార్థములపై జేరు సంప్రార్థనార్థకముల గుఱించి చెప్పబడెను. కావున 1, 3 సూత్రములకు సంప్రార్థనార్థక సామ్యమున్నను మూడవ సూత్రమున వ్యతిరేకార్థకములపై జేరుట యను విశేషమున్నది. ఇట్లు సూత్రములు మూడును భిన్న విశేషములను జెప్పుచుండుటచే నడుమ ప్రశ్నార్థకములు బడెనని వ్యథపడవలసిన పనిలేదు.

ఇంతకును ననేక పాఠములు లభించునపుడు మనకు నచ్చిన పాఠమును గ్రహింతుము. మనకు లభించిన పాఠ మహోబలపతికి లభించెనో లేదో మనకు తెలియదు. ఈ స్థితిలో ఒక తప్పుల తడకగా నున్న పాఠమును గైకొని, దానిని మనము సవరించి, దానికి భిన్నముగా నున్నందున అహోబలపతి చింతామణి పాఠమును సవరించె ననియు,నది యప పాఠమనియు నిర్ణయము చేసికొనుటలో నౌచిత్యము లేదు.

## ఈ సమన్వయము సరికాదా ?

ఒక రహోబలపతి సమన్వయము నధిక్షేపించినారు. "అహోబలపతి డుడ్యాది వర్ణ ఇత్యాది సూత్రము ...... భావి క్రియాసు యస్యస్యాదిత్యా ద్యథర్వణ కారికకె తరువాయి సూత్రముగా సమన్వయించెను ...... ఈ సమన్వయము సరికాదు..... అద్యః క్రియాస్విత్యాది చింతామణి సూత్రమును సవరించుటకయి వచింపబడిన భావి క్రియాస్విత్యా ద్యథర్వణ కారిక సందర్భమున దాని యనుపదమందె డుడి వర్ణకములను విధించునట్టియు (యకారాంతములకె కాక యెల్ల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ధాతువులకును) నవి పరమగునపుడు ఎత్వమును విధించు నట్టియు సూత్రములను సంజ్ఞాపరిచ్ఛేదమున నథర్వణు డుపదేశించెననుట కేవలము నసంగతము" అనునది వారి విమర్శ.[1] ఏ చింతామణి సూత్రమున కేకారిక శేషమో ఆ సూత్రము క్రింద నా కారిక నథర్వణుడు వ్రాసినట్లు మన కెచ్చటను దెలియుటలేదు. మనకు దెలిసినంతలో చింతామణిని కొన్ని యథర్వణ కారికలను సంధించి వ్యాఖ్య చేసిన వారిలో నహోబలపతి ప్రథముడు. అతడు కారికల వరుసను మార్చి వానిని చింతామణి సూత్రములకు సంధించినట్లు తెలియుచున్నది.[2] 'భావిక్రియాసు' మొదలగు కారికలో సంజ్ఞ లేవియు జెప్పబడలేదు. క్రియా విషయము చెప్పబడుచున్నది. కావున నిది క్రియా పరిచ్ఛేదమున నుండవచ్చును.

'డుడ్వాది వర్ణే భూతార్థే చాపి తద్వద్భవేత్సదా'

(డుడ్వాది వర్ణములు పరమయినప్పుడును భూతార్థమునందును గూడ నట్లేయగును.)[3] అను కారిక యందు 'తద్వత్' అనునది కలదు. ఇది పూర్వకారిక యందలి విషయమును దెల్పును. కావున దీనికి పూర్వమందున్న కారిక యేదియో చెప్పవలసిన అవసరము వ్యాఖ్యాతకు గలిగినది. అతడు తన రచన కనుగుణముగా నీ కారికల వరుసను మార్చినాడు.[4] అయినను కారికార్థ వివరణ సందర్భమున డుడ్వాది కారిక యందలి 'తద్వత్' అనుదానిచే అంతకు ముందున్న

భావిక్రియాసు యస్యస్యా దేత్వమేవ ప్రయోగతః

1. ఆం. వ్యా. సం. సర్వస్వము 2 సం. 1340 పు.
2. అథర్వణ కారికావళి దుర్విగాహముగానుండుటకు కారణము అనువ్యాసము.
3. కవిశిరో. ఆం. ర. సం. ముద్రణము (1965), సంజ్ఞ. 190 పు.
4. కవిశిరో. క్రియా. ఆం. ర. సం. ముద్రణము (1965), 59 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



(ప్రయోగము వలన భావిక్రియల యందలి యకారమునకు ఏత్వమే ఉండను) అను కారిక యందలి 'ఏత్వము కలుగును' అను వ్యమును జెప్పినాడు.[1] 'భావిక్రియాసు' ఇత్యాది కారికకు దరువాతిది 'డుడ్యాదివర్ణే' ఇత్యాది కారిక అని స్పష్టము చేసినాడు. అనగా నతనికి లభించిన కారికావళి ప్రతిలో నా విధముగానున్నదన్న మాట. కావున నీతడిందులో చేసిన దురన్వయము లేదు.

కారికావళి చింతామణికి మాత్రమే శేషగ్రంథము కాదు: అందనేక పూర్వ వ్యాకరణ విషయము లెత్తుకొనబడినవి: విశేషాంశములు చెప్పబడినవి. కావున నట్టి గ్రంథమును చింతామణి వరుసలో నుండి తీరవలెనని నియమించుటకు వీలులేదు.

ఒకరు చింతామణిలోని "ఔపవిభక్తిక లీనా మిల్లుగ్బహుళం తత్రైవ డుశ్చస్యాత్" (ఔప విభక్తిక లివర్ణాంత శబ్దముల తుది యిత్తునకు బహువచన లు ల వర్ణములు పరమగునపుడు బహుళముగా లోపము గలుగును. అట్లే డు వర్ణకమును గలుగును)[2] అను సూత్రమును వ్యాఖ్యానించుచు 'డు వర్ణమన బిందు పూర్వడువర్ణమని వ్యాఖ్యాతలు వ్రాయుటకు చింతామణి యందాధారము లేదు' అని పూర్వ వ్యాఖ్యాత నాక్షేపించిరి.[3] వీరిచే ఆక్షేపింపబడిన వ్యాఖ్య అహోబలపత్యాచార్యునిది.[4] కాని అహోబలపతి మతము నిరాధారము గాదు. ఈ సూత్రమున 'తత్రైవ డుశ్చస్యాత్' (అట్లే డు వర్ణకము వచ్చును) అని యున్నది. ఎట్లని ప్రశ్న. ఈ శ్లోకము 49 సంఖ్య కలది. 47 శ్లోకమున 'సలలోర్బిందుయుతో డుర్వాలులయోః

1. కవిశిరో. క్రియ ఆం. ర. సం. ముద్రణము (1965), 59 పు.
2. ఆం. భా. చరిత్రము 2 సం. 1643 పు.
3. అందే.
4. కవిశిరో. అజంత. 76 సూ. వ్యాఖ్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



(లు, ల, లు పరమగునపుడు 'ల్లు' అనుదానికి బిందుపూర్వక డు వర్ణకము వికల్పముగా ఆదేశమగును) అను సూత్రము కలదు.[1] అందలి బిందు పూర్వకత్వమే ఇచట 'తథైవ' అను దానిచే చెప్ప బడినది. కావున అహోబలపతి సరిగానే వ్యాఖ్యానించెనవలెను.

బిందువును చింతామణి చెప్పలేదను నీ విమర్శకులుదాహరించిన కొండవల్లు, కొండవడులు అనునవి తరువాతి వైయాకరణులు పరిగ్రహిం చినవి కావు.[2] చింతామణి అపరూపములను సాధించినదనుటకు మాత్రమే వీరి వ్యాఖ్య యిట యత్నించెనన్నమాట.

## ఇవి అసంగతములా ?

ఒకరు 'చింతామణిలో సరళాదేశ సందర్భమున ద్రుతమునకు స్వత్వరూప ముండుననియు, బూర్ణ బిందువులు గలుగుననియు, సంశ్లే షము గలుగుననియు, చెప్పునర్థము లసంగతములు. చింతామణియందు ద్రుతమునకు స్వత్వ రూపమును గూర్చిన ప్రశంసయే లేదు' అని వ్రాసిరి.[1] ఈ విషయములను బరిశీలింతము.

చింతామణిలో 'పరుషాద్రుత ప్రకృతికాత్సరళాస్స్యుస్తద్ధితశ్చ బిన్దుస్స్యాత్, అపకాంగతే తస్మిన్నపి సరళా ఏవ సన్తితే పరతః'

(ద్రుత ప్రకృతికము కంటె పరముగా నున్న పరుషములు సరళములగును; ఆ ద్రుతము బిందువగును. ద్రుతము మార్పును బొందకపోయినను దానికి పరముగా సరళములే ఉండును.)

1. కవిశిరో. (1965), 379 పు.
2. "కొండవలి - కొండపండులు. ఉష్ణోపులు - కొండపండ్లు" (శ్రీ చిన్నయ సూరి బాలవ్యా. ఆచ్ఛిక 16 సూ. వృత్తి.
3. ఆం, భా చ. 2 సం. 142 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



(అనగా నివి మరల పరుషములుగా మారవన్నమాట) అను శ్లోకము సరళాదేశమును జెప్పునది.[1] ఇచట ద్రుతము వికారము పొందకుండ నుండు స్థితి యొకటి గలదని తెల్పబడినది. అదియే స్వత్వము. స్వత్వమను పదమునకు 'స్వస్య భావః' అను వ్యుత్పత్తిచే తన సహజరూప మర్థము కాన స్వత్వమను పదమును వాడక పోయినను చింతామణి స్వత్వస్థితి నంగీకరించుచున్నదని స్పష్టమగుచున్నది.

సరళాదేశములో సంశ్లేషమును జింతామణి చెప్పలేదు. చింతామణి సరళ స్థిర వర్ణములు పరముగా నున్నపుడు సంశ్లేషమును విధించుట చేత 'భారతీ వంశ వివర్ధనుం ద్రిదశవందితు' 'విజయుం బోలితి' మొదలగు నన్నయభట్టు ప్రయోగములలో బిందు సంశ్లేషములు రెండు నంగీకరించుటకు ఆటంకము లేనందున అహోబలపతి సంశ్లేష రూపము గూడ గలుగ వచ్చునని ప్రతిపాదించెను. అది యతని భావము.[2] దానిని తరువాతి వైయాకరణులంగీకరించిరి.[3]

ఇక పూర్ణార్ధ బిందువుల మాట. పూర్ణార్ధ బిందువులను జెప్ప రాదనుటకు వీరు చెప్పు వివరణమిది. "తద్ద్రిత ఇచ్చ బిన్దు స్స్యాత్' అను నపుడు చింతామణి పరిభాష ప్రకారము (పూర్ణ, అర్ధ) అను స్వారోచ్చారణమునే గ్రహింపవలెను గాని నిండు సున్న అరసున్నల (లిపుల) ను గ్రహింపగూడదు. అర సున్నకు గుఱుతు నాడేకాక యీనాటి వఱకు నెన్నడును లేదు" అని వారు వ్రాసిరి.

పూర్ణార్ధానుస్వారోచ్చారణములకు లిపి సంకేతములు నిండు సున్న అరసున్న అనునవి. వీనిలో అరసున్నను పూర్వ మొకతీరుగా వ్రాసెడివారు. ఇపుడు వేఱొక తీరుగా వ్రాయుచున్నారు.

---

1. కవిశిరో. సంధి. 21, 22 సూ.
2. అందే 22 సూ. వ్యాఖ్య.
3. శ్రీ చిన్నయసూరి బాలవ్యా. సంధి. 17 సూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఇక నిండుసున్న నేల గ్రహింపరాదు? తెలుగులో నిండుసున్న 4వ శతాబ్ది నుండి కనబడుచున్నదని పరిశోధకులు తెల్పుచున్నారు.[1]

అర్ధానుస్వారమునకు ఈనాటి లిపి సంకేత మర్వాచీన మయినను నిండు సున్ననే తేల బల్కుట, ఊది బల్కుట అను భేదముచే అర్ధానుస్వార పూర్ణానుస్వారముల నానాడు చ్చరించెడివారు. వ్రాతలో గూడ పూర్ణానుస్వారమును బలుకవలసిన చోట సున్నకు దరువాత నున్న హల్లును ద్విత్వముగా జేయుట, అర్ధానుస్వారము బలుకవలసిన చోట సున్నకు దరువాత నున్న హల్లునకు ద్విత్వము వ్రాయకుండుట జరిగెడిదని మనకు వైయాకరణుల లక్షణముల వలన తెలియును.[2]

నేటి అరసున్నకు లిపి యేర్పడిన పిదప ఆ భేదమును మరింత స్పష్టముగా గుర్తించుటకు వీలగుచున్నది. కావున పూర్ణార్ధానుస్వారములను చింతామణి వ్యాఖ్యాతలు నిండు సున్న అరసున్నలుగా గుర్తించుటలో అనౌచిత్యము లేదు.

1. 'పరుష సరళాలకు ముందు అనుస్వారం వాడటమనేది ఆర్య భాషా ప్రభావం వల్ల చాలా ప్రాచీన కాలంలోనే తెలుగులోకి వచ్చిన సంప్రదాయం. పదాంశాల్లో, వాటి అవధుల దగ్గిరా, పదాంతంలోను పరసవర్ణా దేశం చేయటమో అనుస్వారాన్ని దానికి బదులుగా వాడటమో క్రీ. శ. నాలుగో శతాబ్ది నుంచీ కనిపిస్తుంది. పదాంశంలో పట్టూర, కంగూర, పదాంశావధి వద్ద: విలెంబలి, చెఇ్చెలువ, పదాంతంలో: ఏళన్; ప్రవర్తమానం" డాక్టర్ బూదరాజు రాధాకృష్ణ తెలుగు భాషా చరిత్ర 'ప్రాచీనాంధ్రం. శాసన భాషాపరిణామం' హైదరాబాదు: ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి సంకలనం (1974), 61 పు.

2. కం. కుఱుచల తుది హల్లులకున్
బిఱుదన్నెలకొన్నయట్టి బిందువు లెల్లన్



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఈ సందర్భమున విమర్శకులు "'న్' అను నకారపు పొల్లు నిలుచునపుడు గలుగు సంధిరూపమే సంశ్లేషరూప మగుటచేత సంశ్లేషను గూర్చి ప్రత్యేకముగా దెలుపుటయు ననావశ్యకము" అని వ్రాసిరి. 1 'అలుకిచ సంశ్లేష స్స్యాత్' అను సూత్ర వ్యాఖ్యలో గూడ "ఈ సూత్రము నభిప్రాయము స్పష్టముగా లేదు. లుగ్వా అను సూత్ర ప్రకారము లోపము గలుగునపుడు ద్రుతమగు నకారపు పొల్లుపై సరళమో స్థిరమో నిలుచునపుడు సంశ్లేషమే యగుచున్నది. 'వచ్చెన్ ధాత్రీపతి 'యనుటకును, 'వచ్చెద్ధాత్రీపతి' యనుటకును వ్రాతలో దప్ప నుచ్చారణములో నెట్టి భేదము లేదు. అట్టియెడ నీ సూత్ర ప్రయోజనము గానరాదు.' అని వ్రాసినారు.

చింతామణిలోని ద్రుత సంశ్లేష స్వత్వముల స్వరూపమును గుర్తింపకుండుటచే ఈ అస్పష్టత, సూత్రము నిష్ప్రయోజనమగుట సంభవించినవి. కాపున చింతామణి ప్రకారము వాని స్వరూపమును గమనించెదము.

---

321 పుట అధస్సూచిక తరువాయి

నెఱయగ నూదుచు దేలుచు
నొాఱపై యిరు దెఱగు జెల్లు చుండుం గృతులన్

కం. నను గను నన్నుంగనుఁ దా
ఘనుండు ఘనుండ్డనగ జెల్లుఁగవ్యనుమతిచేఁ
దను బోంటి లోభి వాండి తం
డన నిడుపుల మీాది బిందులర బిందులగున్

కేతన ఆం. భా. భూషణము. 56, 57 ప.

పై పద్యములచే ఆనాడు ఘనుండు అని వ్రాసి తేల్చి ఘనుడని పల్కెడి వారనియు, ఘనుండ్డు అని వ్రాసి ఘనుండనెడి వారనియు స్పష్టము.

1. ఆం. భా. చరిత్రము. 2 సం. 1612 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



## ద్రుత సంశ్లేష స్వత్వములు

చింతామణి 'ద్రుతాఖ్యోనః' అని చెప్పినది. [1] ఆ గ్రంథము ననుసరించి ద్రుతస్వరూప మేమి ? 'నుమోచ్ఛతః' [2] 'షష్ఠ్యాఉతో చినుమ్నే' [3] అను సూత్రములలో 'నుమ్' అనునది కనబడును. 'కూర్చిలనునయో భవేద్ద్వితీయాతు' [4] అనుచోట 'ను, ని' అనునవి కలవు. "కవిభల్లసైః క్రియాణాం నామ్నాంచోల్లోప ఇష్యతేహ్యేషు' ప్రథమైక వచన మాత్రే వికృతౌ నాన్తాదయోపి కథ్యన్తే,[5] అను సూత్రమున ఉత్వము లోపింపగా మిగిలిన నకారము గూడ ద్రుతముగా జేర్కొనబడినది. 'నః కౌ' [6] అనుచోట నవర్ణము చెప్పబడినది. "రామునకు' ఇత్యాదులలో చేరు నవర్ణకమిది. దీనికి దప్ప తక్కిన వానికి ద్రుతకార్యములు ప్రవర్తించుచున్నవి. కావున 'ను; ని, న్' అను వానిని చింతామణి ద్రుతముగా చెప్పినదని భావింపవచ్చును.

చింతామణి పొల్లు నకారమునకు ద్రుతమను పేరువెట్టినది. పై మూడింటిలో పొల్లు నకారమున్నది. కావున వీనికి ద్రుతనామము చెల్లును. చింతామణిగాని కారికావళిగాని స్వత్వ సంశ్లేషములను నిర్వచింపలేదు. చింతామణి సంశ్లేషపదమును [7] కారికావళి స్వత్వ పదమును వాడినవి. కారికావళి సంశ్లేషతా, [8] స్వతా. [9] అని వీనికి

1. కవిశిరో°. సంజ్ఞ. 32 సూ.
2. అండే సంధి. 31 సూ.
3. అండే 17 సూ.
4. అండే అజంత. 2 సూ.
5. అండే హలంత. 23 సూ.
6. కవిశిరో°. అజంత. 24 సూ.
7. 'అలుకిచ సంశ్లేష స్స్యాత్' కవిశిరో°. సంధి. 26 సూ.
8. 'స్వత్వం సంశ్లేషతా బిందు స్సమాసే న ప్రయోగతః' అండే వ్యాఖ్య.
9. 'ద్రుతస్య హాలి బిందుస్స్యా చ్ఛిష్టత్వంచ కచిత్స్వతా' అండే 27 సూ. వ్యాఖ్య.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



పర్యాయములను గూడ వాడినది. కావున నివి పరిభాషలు గావనియు, ద్రుతముయొక్క వేరువేరు స్థితులను దెల్పు పదములనియు భావింప వచ్చును.

వీని వ్యుత్పత్తులే వీని యర్థమును వెల్లడించగలవను నూహ తోడనే ఆ వ్యాకర్తలు వీనిని నిర్వచింపలేదని తలంపవచ్చును. వీని వ్యుత్పత్తులను వీని స్వరూపములను గమనింతము.

'సంశ్లేష మనగా లెస్సగా కూడుట' అని యర్థము.[1] హల్లు అచ్చుతో కలియుట సామాన్యమైన శ్లేషము. హల్లు హల్లుతో కలియుట సంశ్లేషము. కావున సంశ్లేషమనగా ద్రుతము మీది హల్లుతో కలియుట అని యహోబలపతి సూచించెను. ఇది సముచితమే.[2]

---

1. సమ్యక్ శ్లేషణం సంశ్లేషః, అమర సంస్కృతాంధ్ర వ్యాఖ్య 358, సంకీర్ణ వర్గము 30 శ్లో. 713 పుట వ్యాఖ్య.
2. "లుగ భావే నస్యపర వర్ణేన సాకం సంశ్లేషశ్చ భవేత్. చకారేణ స్వరూపేణా వస్థితిః; వర్ణాన్తరత్వేన సందర్భవేళాయాం, పృథక్పరి గణనం తస్యఫలమ్. అతఏవ 'అమలిన తారకా సముదయంబుల నెన్నను, సర్వవేదశాస్త్రముల యశేషపారము ముదంబున బొందను బుద్ధి బాహువిక్రమమున' ఇత్యాది పద్యేష్వాచార్యేణ వర్ణాన్తరత్వముపపాదితమ్ "(లోపము రానపుడు నకారమునకు పరవర్ణము (హల్లు) తో సంశ్లేషము గూడ గలుగును. 'అలుకిచ సంశ్లేషస్స్యాత్' అను సూత్రమందలి చకారముచే తన స్వరూపముతో గూడ నుండును. అవసరమయి నపుడు ప్రత్యేక వర్ణముగా లెక్కింపబడుట ఈ స్వత్వప్రయోజనము. ఇందుచేతనే ఆచార్యుడు 'అమలిన తారకా సముదయంబుల నెన్నను—'ఇత్యాది పద్యములందు 'ను' అని వర్ణాంతరముగా నుపపాదించెను.) కవిశిరో. సంధి. 26 సూ. వ్యాఖ్య.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



దీనిని పలువురు వైయాకరణు లంగీకరించిరి.[1] ఒకరు ద్రుతము పూర్వాచ్చునంటియుండుట సంశ్లేషమని చెప్పుచు కొన్ని ప్రాతిశాఖ్య సూత్రముల నుదాహరించిరి. కాని దానికి, చింతామణి చెప్పిన సంశ్లేషమునకు సంబంధము లేదు.[2]

ద్రుతమునకు మఱియొక స్థితిస్వత్వము. "స్వస్యభావః స్వత్వమ్" తన సహజ స్థితిస్వత్వము. ద్రుతము ద్వితీయలో 'ను, ని' అను రూపములతో నున్నది. 'అన్యేద్రుతప్రకృతయః' అనుదానిచే సాధారణముగా 'న్' అను పొల్లు రూపముతో జేరుచున్నది. సంధిలో 'ను' అనురూపముతో విధింపబడినది.[3] కావున విహిత కార్యముల నందుటకు పూర్వమచట ద్రుతమే రూపముతోనుండునో ఆ రూపమచట స్వత్వమగును. చింతామణి స్వత్వమును పేర్కొనలేదు. కాని యథర్వణుడు పేర్కొనెను. ఆ పద వ్యుత్పత్తినిబట్టి పై విధముగా దాని స్వరూపమును గ్రహింపవచ్చును.

---

1. అప్పకవి 'అలుకిచ సంశ్లేషస్స్యాత్' అనుదానిని 'లలి సరళ స్థిరముల డా, పలి నాంతపదంబు లూది పలికెడుచో సంధులు గాంచును..........." అని యనువదించెను.

   ఇదికూడ అహోబలపతి చెప్పిన సంశ్లేషమును బలపరచును. నకారమునకు సరళ స్థిరములకు సంధి వచ్చుట యనగా యహోబలపతి చెప్పిన సంశ్లేషమే యగును కదా !

   అప్పక. 5 ఆ. 146 ప. 'సంశ్లేషంబనగా మీది హల్లుతో గూడికొనుట' శ్రీ చిన్నయసూరి బాలవ్యా. సంధి. 17 సూ. వృత్తి.
2. చూ. అనుబంధము 2
3. 'నుమ్-చోతః' కవిశిరో. సంధి 31 సూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అథర్వణుడు కొన్ని పద్యముల తుదిని నకారమునకు 'శ్లిష్టతను' జెప్పెను.[1] పద్యావసానమున స్వత్వముండదనెను.[2] ఈ లక్షణము లెట్లు కుదురునని ప్రశ్న. ద్రుతము అచ్చుతో కూడుటను శ్లిష్టత అన వచ్చును. ద్రుతము హల్లుతో గూడుటను సంశ్లేషమన వచ్చును. లేనిచో 'సం' అను నుపసర్గ ప్రయోగమునకు ప్రయోజనముండదు. గుర్వవసాయి యగు పద్యములందు చివర ద్రుతము పూర్వాచ్చు నంటి యుండుటను గూడ శ్లిష్టత యనవచ్చును. దానినే అథర్వణుడు చెప్పియుండును.

హల్లునకు వ్యంజనమని పేరు. పరస్వరము చేత వ్యక్తము చేయబడునది గావున దీనిని వ్యంజనమందురు.[3] నకారముగూడ వ్యంజనమే. కావున దీనికిగూడ తరువాతి స్వరము చేత వ్యక్తము చేయబడు స్వభావము గలదు. ఈ లక్షణము పద్యాంతమున తగదు. ఆ లక్షణ మచట ప్రసక్తవలె ననినచో దరువాతి పద్యమున కాది యందున్న స్వరముతో కూడనలెను. ఇది ఉచితము గాదని యథర్వణుడు నిషేధించి యుండవచ్చును. అట్లని యన్నిచోట్ల పరస్వరముతో గూడుటను స్వత్వమని నిర్ణయింపరాదు. ఇది యొక పారిభాషిక పదముగా నిర్వచింపబడనందున వ్యుత్పత్త్యర్థము ననుసరించి యిట్లు కూడ ప్రయోగింపబడినదని తోచును.

తరువాతి కాలమున స్పష్టతకై అహోబలపతి స్వత్వ సంశ్లేష ములకు గూడ ఒక నియతి నేర్పరచి పారిభాషిక పదములుగా నొన

1. 'పద్యభేదావసానేషు శ్లిష్టతా నస్యకథ్యతే' అండే 27 సూ. వ్యాఖ్య.
2. 'పద్యావసానే సర్వేషాం స్వత్వం నాప్నోతి సాధుతామ్' అండే
3. "పరేణ స్వరేణ వ్యజ్యత ఇతి వ్యఞ్జనమ్' సోమయార్యుడు 'త్రిభాష్యరత్నమ్' తై. ప్రాతిశాఖ్య వ్యాఖ్య 1 అ. 8 సూ. వ్యాఖ్య.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



రించెను.[1] తరువాత నీ పద్ధతియే ప్రసిద్ధి చెందినది. ద్రుతస్వత్వ సంశ్లేషముల రూపము లీ విధముగా నుండుటచేత 'ను, ని' లను నాకారములతో ద్రుతమున్నపుడు సంశ్లేష విధాన మావశ్యకమే యగుచున్నది. కావున సంశ్లేష విధాన మనావశ్యకము గాదు.

## కవి శిరోభూషణ విశేషములు

కవి శిరోభూషణము చింతామణికి వ్యాఖ్యానము. దీనిని సమగ్రము చేయుటకు తత్కర్తయగు నహోబలపతి సందర్భోచితముగా నథర్వణ కారికలను దన వ్యాఖ్యలో పొదుగుటకు యత్నించినాడు. కాన వీనిలో నేగ్రంథమును స్పృశించినను రెండవ దాని ప్రసక్తి వచ్చుచుండును.

ఇంతకు ముందు చింతామణి కారికావళుల పరిశీలనావసరమందే కొన్ని కవిశిరోభూషణ విషయములు గూడ వచ్చినవి. ఇపుడు ప్రత్యేకముగా కవి శిరోభూషణ విశేషములను కొన్నిటిని గమనింతము.

'షష్ఠీ భవే ద్వితీయా తుల్యా తత్పురుష సంస్థితా నామ్నామ్' దీని నహోబలపతి యుద్దేశించిన యర్థమేమి? నేడు లభించుచున్న ఆంధ్రసాహిత్య పరిషత్తువారి బాలసరస్వతీయ ప్రతికి మూలమైన లిఖిత ప్రతులలో గ్రంథపాతము గలుగుటచే నీ సూత్రమునకు బాలసరస్వతి యేమి వ్యాఖ్యను వ్రాసెనో మనకు దెలియదు.[2]

అహోబలపతి 'నామ్నాం తత్పురుష సమాసే యాషష్ఠీ సాహి ద్వితీయా తుల్యాస్యాత్' అని యర్థమును వ్రాసెను.[3] దీనికితత్పురుష

1. కవిశిరో. సంధి. 26 సూ. వ్యాఖ్య.
2. ప. బాలస. హలంత. 13 శ్లో. వ్యాఖ్య.
3. కవిశిరో. హలంత. 34 సూ. వ్యాఖ్య.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



సమాసమున నామములకు చెందిన షష్ఠి ద్వితీయవంటిదగుననికాని, నామములకు జెందిన షష్ఠి తత్పురుష సమాసమునందలి షష్ఠిద్వితీయా తుల్యములనికాని అర్థమును జెప్పవచ్చును. ఈ సూత్రము క్రింద నతడు 'రాముని గుణములు' వంటి షష్ఠీ తత్పురుష సమాసోదాహరణములనే యిచ్చుటచే మొదటి యర్థమునే అహోబలపతి ఉద్దేశించె ననవచ్చును. కాని 'రాజు బంటు' మొదలగు వానికి సంబంధార్థమున దివర్ణకమును జేయుచు 'సర్వత్ర షష్ఠ్యా ద్వితీయా తుల్యత్వమ్' (అంతట షష్ఠికి ద్వితీయా తుల్యత్వము గలుగును) అని వ్రాసెను.[1] అనగా 'షష్ఠీ భవేత్' ఇత్యాది సూత్రము వర్తించు నన్నమాట. ఇచటగూడ ఆసూత్రము ప్రవర్తింపవలయుననినచో రెండవ యర్థమే అహోబలపతి ఉద్దేశించినదని చెప్పక తప్పదు.

ఇట్లు చెప్పినచో రాజుయొక్క అనుదానికి సంబంధార్థమున దివర్ణకమురాగా షష్ఠికి ద్వితీయా తుల్యత వచ్చి 'రాజునుది' అను రూపమగును. ఇచట ద్రుతలోపము "వరుణ ధనేశ్వరులదైన వైభవ యుక్తిన్' అను నన్నయ భారత ప్రయోగము వలన గలుగునని యతడు చెప్పెను.[2] ఇంతకంటె 'సర్వత్రలుక్సమాసేషు' అను సూత్రముచే ద్రుతలోపమును జేయుట అత్యుత్తమము. ఈ విషయము మఱియొక చోట విస్తరింపబడినది.[3]

## బాలరఁగనియెన్

చింతామణిలో "లాంతాత్తురరా తయోః క్రమేణ స్తః" (లకారాంత శబ్దముకంటె పరముగా నున్న 'లు ళ' లకు రురలు వచ్చును.) అను సూత్రముచే 'బాలురు' అనురూపమున 'లు'

1. కవిశిరో. హలంత. 25 సూ. వ్యాఖ్య.
2. కవిశిరో. హలంత. 25 సూ. వ్యాఖ్య.
2. అనుచిత సూత్ర విభాగమును వ్యాసము చూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వర్ణమునకు రేఫ వచ్చినది. ఈ సూత్ర వ్యాఖ్యలో నహోబల పండితీయమున "స్త్రియామపి బాలురఁగనిమెన్" అని యున్నది.[1]

చిన్నయసూరి "అదంతంబయి దీర్ఘ పూర్వ లోపధంబయిన మహత్తుమీఁది విభక్తి లకారంబునకు రేఫంబగు" అని మహద్వాచకములకు మాత్రమే యీ రేఫ వచ్చునని తెలిపెను.[2]

పై పండితీయవాక్యములో "బాలురగనిమెన్" అనుచోట లకారమునకు రేఫ, అత్వమున కుత్వము గూడ గానవచ్చుచున్నవి. ఈ ఉత్వము మహతీ వాచకములకు ప్రాప్తింపదుగాన పై యుదాహరణము తప్పనిపించును. కావుననే పండితీయము ననువదించిన ఆచార్య అమరేశం రాజేశ్వర శర్మగారు 'దీనికిచ్చట సమన్వయము కనిపించుటలే'దని అధస్సూచికలో వ్రాసినారు.[3]

ఇచట ఉత్వము వచ్చుట లేఖక ప్రమాదము. "మహతోఽత ఉద్విభక్తౌ" అని మహద్వాచకముల అత్తునకే ఉత్వము విధింపబడెను.[4] సి. పి. బ్రౌను ద్వార వ్రాయించిన అముద్రిత కవిశిరోభూషణ ప్రతిలో 'బాలరఁగనిమున్' అనియే కలదు.[5] మంచెళ్ళ వాసుదేవ కవి గూడ 'బాలరఁగనిమెన్' అను రూపమునుదాహరించుట గమనింపదగినది.[6]

1. కవిశిరో. అజన్త. 15 సూ. వ్యాఖ్య.
2. బాలవ్యా. తత్సమ. 38 సూ.
3. కవిశిరో. అజన్త. ఆం. ర. సం. (1965), ముద్రణము 300 పుట.
4. అందే. 11 సూ.
5. మద్రాసు విశ్వవిద్యాలయములోనున్న ఓరియంటల్ మాన్యుస్క్రిప్టు లైబ్రరీ డి. 1237 ప్రతి, 198 పుట.
6. "బాలాదేః లోపధా ద్రోలః", లోపధాద్బాలాది శబ్దాత్ పరస్యలః రేఫాదేశస్స్యాత్" వైకృత చంద్రిక అజంత. 30 సూ. 32 పుట. "లస్య రేఫే బాల, బాలరు ఇత్యాది, అందే, అజంత. 80 సూ. వృత్తి 48 పుట.



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



నిజమునకు చింతామణిలో నిచట మహత్ప్రాసక్తి లేదు. కావున బాలరువంటి మహతీ రూపములను చింతామణి అంగీకరించెనని చెప్ప వచ్చును. అందా విషయము వాచనికముగా లేదు గాని అహోబల పత్యాచార్యుడు మంచెళ్ళ వాసుదేవ కవి అట్టి రూపముల నంగీకరించి రనుట మాత్రము సత్యము.

## సంస్కృత వర్ణములలో ౡ కారము కలదా?

చింతామణి సంస్కృతమునకు వర్ణములేబది యని చెప్పినది.[1] అవి యేవియని చర్చించుచు నహోబలపతి కొందరమతమున అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ౠ, ఌ, ఏ, ఐ, ఓ, ఔ, ం, ః అనునచ్చులు 15, స్పర్శాక్షరములు 25, అంతస్థములు 4, ఊష్మములు 4, క్ష, ళ 2, అనునవానర్ణములని వివరించెను. (15 + 25 + 4 + 4 + 2 = 50)

కొందరకు ఌ వర్ణదీర్ఘమును గ్రహించుట, ళ వర్ణమును గ్రహింప కుండుట సమ్మతమని యతడే చెప్పెను. క్ష కారము సంయుక్తవర్ణము గాని దానిని వర్ణాంతరముగా గ్రహింపరాదని యతడు తిరస్కరించెను. దానిని తీసివేయుటచే 49 వర్ణములే వచ్చినవి. ఏబదియవ వర్ణ మేది?

ద్విధాక ఏచోనుస్వారః విసర్గ ష్షోడశస్వరాః

(రెండు విధములగు అ, ఇ, ఉ, ఋ, ఌ వర్ణములు ఏ, ఓ, ఐ ఔ, ం, ః అని స్వరములు పదునారు) అను వరరుచి వాక్యమునుదాహరించి ఌ వర్ణమునకు ద్వైవిధ్యము కలదనెను.

ఌ వర్ణమునకు దీర్ఘము లేదని భట్టోజీ దీక్షితులు చెప్పెను.[2] కావున ఌ వర్ణమునకు ద్వివిధత్వమెట్లు కుదురును? ప్లుతమును గూడ లెక్కించినచో సరిపడునని కొందరనిరి. దూరాహ్వానాదులందు పాణినీ

1. కవిశిరో. సంజ్ఞ 13 సూ.
2. సిద్ధాంత కౌము. సంజ్ఞ 9 సూ. వృత్తి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



యమున విధింపబడిన ప్లుతమును వర్ణములలో లెక్కించుట సరికాదని అహోబలపతి వ్రాసియిచ్చెను.

వరరుచి ఋ, ౡ వర్ణములకు సావర్ణ్యము విధించెను.[1] కాన హోతృ + ౡకారః అనుచోట సవర్ణదీర్ఘము రావలసియున్నది. ౡకారమునకు దీర్ఘము లేనందువలన ఋకార దీర్ఘమే యచటగలిగి హోతౄకారః అను రూపమేర్పడును. ఇట్లు ౡకారాదేశముగా వచ్చిన ౠకారమునే ౡకార దీర్ఘముగా కొందరు చెప్పిరి. అహోబలపతి దీనినే ఆమోదించెను.[2]

ఇది పరిశీలనీయము. ఈయాదేశముగా వచ్చిన ౠకారమునకు సహజమగు ౠకారమునకు స్థాన ప్రయత్నకరణ భేదము నెవరును చెప్పలేదు. ౡకారమునకు దీర్ఘము లేదనిన పాణినీయములోగూడ వీనిని రెండు వర్ణములుగా లెక్కించినట్లుకానరాదు. హోతృ ౡకారః అను చోట దీర్ఘము రావలసియున్నది. ౡకారమునకు దీర్ఘము లేకుండుట ఋ, ౡ వర్ణములకు సావర్ణ్యముండుట అను హేతువులచే ౠకారమాదేశముగా వచ్చెనని వారు చెప్పిరి.

కావున ౡకారమునకాదేశముగా వచ్చిన ఋకార దీర్ఘమునే ౡకార దీర్ఘముగా భావించి దానిని వర్ణాంతరముగా లెక్కించుట యుక్తముగా కనిపించదు. 'ఋతిసవర్ణేఋవా' ౡతి సవర్ణేౡవా' అను వార్తికములచేత వికల్పముగా విధింపబడిన ఋ, ౡవర్ణములు హల్లుల వంటివి. ఇందలి ఋ వర్ణమునకు నడుమ రేఫద్వయమును ౡ వర్ణమునకు నడుమ లకారద్వయమును గలవని భట్టోజీ దీక్షితులు చెప్పెను.[3]

1. కవిశిరో. సంజ్ఞ. 13 సూ. వ్యాఖ్య
2. అందే సంజ్ఞ. 12 సూ. వృత్తిలో.
3. సిద్ధాంత కౌముది. అచ్ సంధి. 85 సూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఇచట ఆదేశముగా వచ్చిన వర్ణములు ఈషద్వివృతములు. ఇందలి ఌ కారమునకు దీర్ఘముండవచ్చునని నాగేశభట్టు తెలిపెను.[1]

ఈ ఌకార దీర్ఘమును వర్ణములలో లెక్కించి 50 వర్ణములు సరి పెట్టవచ్చును. కాని యిందలి ఌకార దీర్ఘమును వేఱు వర్ణముగా లెక్కించినచో ఇట్టి ప్రత్యేకతయే గలిగిన ఋ కార దీర్ఘమును ఇంకొక వర్ణముగా లెక్కింప వలసియుండును. అపుడు 51 వర్ణములు వచ్చును. కావున నీ పద్ధతిని గ్రహింపరాదు.

మంత్రశాస్త్రము ఌకార దీర్ఘము నంగీకరించినది.[2] అప్పకవి మాతృకాన్యాసము, న్యాసప్రకారములందు మంత్రశాస్త్రప్రోక్త రీతిలో ౡకారము గ్రహించినాడు.[3]

హేమచంద్రాచార్యుడు సంస్కృతాక్షరములలో నేవి తగ్గినచో ప్రాకృత వర్ణములేర్పడునో తెల్పునపుడు హ్రస్వ దీర్ఘ ఋ ఌ వర్ణములను గూడ పేర్కొనెను.[4] చింతామణి సంస్కృతమునకు పఞ్చాశద్వర్ణములని చెప్పినది. ఈ సంఖ్య గూడ మంత్రశాస్త్రము నందలి వర్ణమాలా రూపిణి యగు వాగ్దేవతధ్యాన శ్లోకమున ప్రసిద్ధము.[5]

1. 'ఌతిౢవేతి విధేయస్య షత్సౢప్తస్యదీర్ఘత్వేపినక్షతిః' లఘుశబ్దేన్దుశేఖరము సంజ్ఞ. 'ఌ వర్ణస్యద్వాదశ' అను వాక్య వ్యాఖ్య బెనారస్: కాశీ సాంస్క్రిట్ సీరీస్ పార్ట్ 1, (1927), 31 పు.
2. 'అంౢాంనమః' శ్రీ పద్మపాదాచార్యులు, వివరణమ్ శ్రీ శఙ్కర భగవత్పాదకృత ప్రపఞ్చసారతన్త్రవ్యాఖ్యా, కలకత్తా: సంస్కృత ప్రెస్ డిపాజిటరీ భవనమ్, (సంవత్ 1992), 4 పు.
3. అప్పక. 2-393, 395 పు.
4. అప్పక. 2-56 ప.
5. పఞ్చాశల్లిపిభిర్విభక్తముఖదోః పన్మధ్యవక్షస్థలామ్
భాస్వన్మౌలినిబద్ధ చన్ద్రశకలా మాపీన తుఙ్గ స్తనీమ్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



మరి మంత్రశాస్త్ర ప్రసిద్ధమైన వర్ణములలో ఉన్నయీ ళ్వాకారమును వైయాకరణు లేలత్యజించిరి? ళ్వాకారముతో గూడిన పదములేనందు వలన వర్జించియుందురు. పాణినీయము ప్రధానముగా యజ్ఞకాల ప్రయోగార్హమైన భాషనేర్పరచెనని కళా ప్రపూర్ణ వర్యుల చిన సీతారామస్వామి శాస్త్రి నిర్ణయించి యున్నారు[1]

యజ్ఞములలో వేదమంత్రము లుపయోగింపబడును. వేదములకు ప్రత్యేక వ్యాకరణము లయిన ప్రాతిశాఖ్యలు తమ తమ వర్ణముల నేర్పరుచుకొనినవి. కావుననే ప్లుతములను గూడ వర్ణములలో నొక ప్రాతిశాఖ్య లెక్కించినది.[2] ప్రాతి శాఖ్యలలో ౡకార దీర్ఘమును గ్రహింపకుండుట గూడ వైయాకరణులు దీనిని వదలుటకు హేతువు.[3]

---

332 పుట అధసూచిక తరువాయి

ముద్రా మక్షగుణం సుధాఢ్య కలశం విద్యాఞ్చ హస్తామ్బుజై
ర్బిభ్రాణాం విశదప్రభాం త్రినయనాం వాగ్దేవతా మాశ్రయే.
శ్రీ లక్ష్మణ దేశికః, శారదా తిలకమ్. 6 పటలమ్, బెనారస్: చౌఖామ్బా సంస్కృత సీరిజ్, (1934), 4 శ్లో.

1. ఆం. చిం. వి. పరిశోధనము 119 పు.

2. 'హ్రస్వ దీర్ఘప్లుతా వర్ణేఽగ్నౌ సర్ణా ఋ ౠ ఌ చ, ఏ ఐ ఓ ఔ ఇతి జ్ఞేయాష్షోడశైహోదితా స్స్వరాః
శ్రీ గార్గ్య గోపాల యజ్వ, వైదికాభరణమ్, తై. ప్రాతిశాఖ్య వ్యాఖ్యా, మైసూరు: శ్రీ గోమఠం శ్రీనివాస జోస్యర్, (1931), 1 అ. 1 సూ. వ్యాఖ్య. 9 పు.

2. 'మన్త్రశాస్త్రేతు మాతృకాన్యాసాదౌ దీర్ఘ వర్ణో యద్యపి స్వీకృత స్తథాపి ప్రాతిశాఖ్య న్యాయేన అన్యత్రాసౌ నోప యుజ్యత ఇత్యవధేయమ్' శ్రీ భట్టోజీదీక్షితులు శబ్దకౌస్తుభః బెనారస్: చౌఖామ్బా సాంస్క్రిట్ సీరిజ్ (1898), 1-1-2 సూ. వ్యాఖ్య, 53 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కావున బీజాక్షర ప్రాధాన్యమున్న మన్త్రశాస్త్రమున వర్ణములందు ప్రసిద్ధమైన ౡకారమును పదములందు లేకుండుటచే కొందరు వైయాకరణులు వదలి రనియు, ఆ వైయాకరణుల నిర్ణయమునకు, ౡకార దీర్ఘము నంగీకరించిన హేమచంద్రాదుల వాక్యమునకు సమన్వయమును గలిగించుటకు అహోబలపతి "ౠకారదీర్ఘముచేతనే ౡకారదీర్ఘమును గూడ గ్రహింపవలె" నను దారినవలంబించెననియు తెల్లము. పరస్పర వైరుధ్యముగల యీ రెండు పక్షములను భిన్నములుగా గుర్తించుటయందే స్పష్టత గలదు. సమన్వయమునకై కలిపివేసినచో విషయమర్థముగాదు.

ౡకార విషయమున ఆగమజ్ఞుల (మంత్రశాస్త్రజ్ఞులు) మతము నంగీకరించనపుడు ౡకారవిషయమున మాత్రము వారి మతము ననుసరించుట యుక్తము గానుండదని యహోబలపతి యీ మార్గమును ద్రొక్కియుండును. కాని ౡకార దీర్ఘమును సంస్కృత వర్ణమాలలోనే గాక దాని ననుసరించిన ఆంధ్రవర్ణమాలలో గూడ తెలుగు వైయాకరణులు గ్రహించిరి. అది మన్త్రశాస్త్ర ప్రసిద్ధమైనదే యని గూడ చెప్పినారు. [1] ప్రాచీనాంధ్ర వైయాకరణుడైన అనంతుడే పఞ్చాశద్వర్ణములలో ౡకారమును చేర్చెను. [2]

కావున పదములలో లేకున్నను ఇతర ప్రయోజనములకై సంస్కృత వర్ణమాలలో 'ౡకార' ము గ్రహింపబడుచున్నదనియు దానిని ఆంధ్రవైయాకరణులు గ్రహించిరనియు సారాంశము.

1. ప్రౌఢ. సంజ్ఞ. 1 సూ.
2. "తగు హ్రస్వదీర్ఘంబులగు అ,ఇ, ఉ, ఋ, ఌ ను, ఛందోదర్పణము 4 ఆ. 124 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"Forwarded free of cost, and with the Compliments of the department of Education, Government of India New Delhi."

# ఆంధ్రముని త్రయ తత్త్వదర్శనము

## పంచమ విభాగము

## సింహావలోకనము

ఆంధ్ర వ్యాకరణ చరిత్ర పథమున సుమారు 900 సంవత్సరములు వెనుక కేగి చేసినఅన్వేషణముచే బయటపడిన విషయజాతమిది.

నన్నయభట్టు అథర్వణాచార్యుడు అహోబలపత్యాచార్యుడు ఆంధ్ర మునిత్రయ మనదగినవారు. వీరి కాలాదులను, వీరి గ్రంథము లను సమీక్షించినదీ సిద్ధాంత వ్యాసము.

ఆంధ్ర శబ్ద చింతామణి తెలుగులో ప్రాథమిక వ్యాకరణ మనియు, దీనిని ఆంధ్ర భారతకర్త నన్నయభట్టు రచించెననియు జన శ్రుతి. కాని అవి ప్రాథమిక మనుటకు పండితులు చూపిన హేతువులు ప్రాథమికత్వ నిరూపకములు కాలేదు.

పైపెచ్చు చింతామణి నాంధ్ర భారత కర్త వ్రాయలేదనియు పెక్కు హేతువులు నిరూపించుచున్నవి. చింతామణి నాంధ్ర భారత కర్త వ్రాసెనని చెప్పుటకు మొదటి గ్రాంథిక ప్రమాణమప్పకవి కల. అది కలయేగాని వాస్తవము కానందున ప్రమాణము కాబోదు. తరువాతి వారా కలను యథార్థమనుకొనిరి. అది భ్రాంతి మాత్రమే.

కొందరు చింతామణిని బాల సరస్వతి వ్రాసి, నన్నయభట్టు పేరు పెట్టెనని భావించుచున్నారు. గ్రంథకర్త వివరించిన గాని కొన్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కుడు పడని సూత్రములు చింతామణిలో పెక్కు కలవనియు, వానిని బాలసరస్వతి వివరించుటచే నతడే మూలగ్రంథకర్త కావలెననియు వారూహించినారు. [1]

కాని మూలగ్రంథకర్తకు దప్పు అర్థము కావని వారు చెప్పిన సూత్రములట్టివి కావు. మరియు బాల సరస్వతీయము చింతామణీ హృదయమును వెల్లడించని చోటులున్నవి. గ్రంథకారుడుద్దేశించిన అర్థములను జెప్పక పోవుట, అతడుద్దేశించని యర్థములను జెప్పుటగూడ జరిగినది.

బాల సరస్వతి ప్రతారణ స్వభావము కలవాడు కాడు. అతడీ టీకను వ్రాయకపోయినను మహాపండితునిగా మహాకవిగా ఆంధ్ర వాఙ్మయములో సమున్నత స్థానము నందదగిన వాడే. అతనికి చింతామణి కర్త ఎవరో తెలియదు. అతడా విషయమునుగూడ సూచించెను.

బాలసరస్వతికి ముందే చింతామణి కొక టీక ఉన్నది. దానికి ప్రచారము గూడ కలదు. కావున బాలసరస్వతి చింతామణీ కర్త కాదని నిర్ణయమయినది.

ఆంధ్రభారత కర్తకు బాలసరస్వతికి చింతామణి కర్తృత్వముతో సంబంధము తెగిపోవుటచే ఆ గ్రంథాంత గద్యలో నున్న రీతిగా చింతామణికర్త 'సకల భాషా వాగను శాసనుడగు నన్నయ భట్టు' అని చెప్పవలెను.

ఇక దీని కాలము మాట. చింతామణి 16వ శతాబ్ది ముందే కలదు. చిత్రకవి పెద్దన వ్రాసిన లక్షణసార సంగ్రహమును చింతామణి సంస్కృతీకరించెనని యొకరు భావించిరి. [2] లక్షణ సార సంగ్రహమునకు మూలము లక్షణసారము. దానిని వ్రాసిన చింతామణి కర్త

1. సం. ప్ర. వ్యాకరణాలు 276 పు.
2. సం. ప్ర. వ్యాకరణములు 278, 279 పుటలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



పెద్దనకన్న బూర్వుడే. చింతామణి కర్త వ్రాసిన లక్షణ సారమును తాతంభట్టు చూచెను. ఆంధ్రశబ్ద చింతామణికి కవి చింతామణికి బోలికలు కలవు. ఆంధ్రశబ్ద చింతామణి లక్షణములను సంస్కరించుచు బయలుదేరినది కవి చింతామణి. అప్పకవీయమువలె ఆంధ్రశబ్ద చింతామణిలోని స్వల్పాంశములను విస్తరించిన ఘట్టములుగూడ నిందు కానవచ్చును. కావున చింతామణి తాతంభట్టునకు పూర్వ మందలిదని చెప్పవలెను.

సంస్కృతాలంకారికులయిన మమ్మట విశ్వనాథ కవిరాజుల కావ్యనిర్వచనములకు చింతామణి కర్త నన్నయభట్టు సమన్వయ మొనరించెను కేతన, విన్నకోట పెద్దన అనునాంధ్ర లాక్షణికుల కీతడు మెలుగులు దిద్దెను. అనంతుని లక్షణముల నీతడు పరిష్కరణము చేయుట కానవచ్చును. కావున చింతామణి కర్త అనంతునకు తాతం భట్టునకు నడిమివాడని చెప్పవచ్చును.

నన్నయభట్టు పేరనున్న గ్రంథములలో లక్షణసారముగూడ ఇటీవలి రచనయే కాని ఇంద్ర విజయాదులు మాత్రము కావు.

ఇట్లాంధ్రభారతకర్తకు చింతామణి కర్తృత్వభారముతొలగినను ఆతని వైయాకరణత్వమునకు మాత్రము భంగములేదు. ఏలయన చింతామణ్యవతరణమునకు బూర్వమే ఆంధ్ర భారతకర్తను కొందరు శాబ్దికునిగా బ్రశంసించి యున్నారు.[1]

విమర్శకులు భారతకర్తకుచింతామణి కర్తృత్వ భారమును తొలగించుటకయి చింతామణి పూర్వాంధ్ర లాక్షణికుల లక్షణముల కనువాదమే అనియు, నందు పలులోపము లున్నవనియు బ్రతిపాదించిరి.[2] చింతామణి పూర్వలక్షణములందుకుని విశేషాంశములను

1. జక్కన, విక్రమార్క చరిత్ర పీఠిక. సం. ప్ర. వ్యాకరణాలు, 6పు.
2. ఆం. భా. చ. 2 సం. 1583 పు. సం. ప్ర. వ్యాకరణాలు. 193. పు

(43)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వెల్లడించినది గాని కేవలమనువదించి యాగిపోలేదు. చింతామణిలో లోపములుగా జెప్పబడినవి లోపాభాసములు మాత్రమే. అందు లోపములను జూపు నభినివేశముతో కొందరు "చింతామణి సూత్రార్థములు స్వసంకేతితములు. తత్కర్తకు సంప్రదాయము తెలియదు. చింతామణిలో కొన్ని సూత్రములనావశ్యకములు. ఇందు ఛందోభంగము లున్నవి. చింతామణి యొక ఉత్కృష్ట గ్రంథము కాదు. అనుచు నిట్లు పలు విమర్శలు గుప్పించిరి.[1] చివరకు చింతామణికి చిన్నయసూరి వలననే ప్రసిద్ధి వచ్చిన దనువరకు వీరి విమర్శలు చెలరేగినవి. అవన్నియు చింతామణిని దక్కువ చేయుటకు నారోపించిన విషయములే కాని యాదోషములు చింతామణి కంటవు.

ఈ పరిశోధనచే పలు చింతామణి విశేషములు వెలుగు జూచినవి. చింతామణికి పలు పాఠములున్నవి. అందు ఆంధ్ర సాహిత్య పరిషత్తువారి బాలసరస్వతీయమునకు మూలమయిన కృష్ణాపురాగ్రహార ప్రతియే సరియైనది. అప్పకవీయ చింతామణిలో ప్రక్షేపములున్నవి. ఆ ప్రక్షేపములను జేసిన వాడప్పకవి కాదు. అతడు ఉత్తమశీల సంపన్నుడే కాని ప్రక్షేపములను జేయువాడు కాదు. చౌడేశ్వరీ విలాస కర్త హస్తలాఘవముచే నప్పకవీయమునకు మూలమయిన చింతామణి రూపొందినది. అతడు పూర్వలాక్షణికుల లక్షణములను సంస్కృతీకరించి చింతామణిలో జేర్చినాడు. తెలుగు లిపిని సంస్కరించిన వాడతడే.

చింతామణి సంక్షిప్త గ్రంథము. అందల్పాక్షరములలో ననల్ప విషయములు పొదుగ బడినవి. చింతామణిలోనున్న నామము, వక్రవక్రతమములు, ద్రుత ద్రుత ప్రకృతులు, పరుష సరళములు మొదలగునవి సార్థకమయిన సంజ్ఞలు. చింతామణిని జదువదలచినవాడు సంస్కృత వ్యాకరణమును జదువుట అవసరము. ఆంధ్ర శబ్ద

1. అందే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



చింతామణి సూత్రగ్రంథము కాదు; శ్లోకగ్రంథము. చిన్ని చిన్ని మాటలతో నున్న అది సూత్రములుగా విరిగినది. కాని శ్లోకరూపముగా జూచినప్పుడు దాని వాస్తవ స్వరూపము గోచరమగును. చింతామణి సంస్కృత సమసాధన ప్రవణమని కళాప్రపూర్ణ వఝల చిన సీతారామస్వామి శాస్త్రిగారు గుర్తించిరి. అది అట్టిది కాదని విమర్శలు వచ్చినవి. కాని గ్రంథప్రణాళిక అది సంస్కృత సమసాధన ప్రవణమని సాక్ష్యమిచ్చుచున్నది.

తెనుగునకు ప్రాకృత వ్యవహారము కలదని విన్నకోట పెద్దన చెప్పెను. అపభ్రంశ ప్రాకృత వ్యవహార మున్నదని చింతామణి వలన తెలియును. తెలుగునాట పూర్వమపభ్రంశ ప్రాకృత వ్యవహార మున్నది. దాని ప్రభావము తెలుగుపై బడినది. ప్రాకృత శబ్దానుశాసన ప్రభావము తెలుగు వ్యాకరణమయిన చింతామణిపై బాగుగా నున్నది.

ఇట్లు చింతామణిని బరిశీలనము చేసిన తరువాత చింతామణికి ప్రసిద్ధ వ్యాఖ్యానమయిన బాలసరస్వతీయము పైకి దృష్టిని సారింపవలసిన అవసరమేర్పడినది. ఏలయన బాలసరస్వతీయ మూలపాఠమే గ్రంథకర్త హృదయమును వెల్లడించగలదని తేలినది.

కాని చింతామణికి వలె బాలసరస్వతీయమునకు గూడ పాఠాంతరములున్నవి. అందు కృష్ణాపురాగ్రహార ప్రతియే బాల సరస్వతీయము.

ఆంధ్ర సాహిత్య పరిషత్తువారి బాలసరస్వతీయ ప్రతికి మరొక ఆధారమయిన చెందుర్తి ప్రతిగూడ ప్రాచీన మయినది. అహోబలపతి దానినిగూడ ఆధారముగా గైకొనెను.

బాల సరస్వతీయము కవిశిరోభూషణమునకు మూలము. బాల సరస్వతీయ విషయములు కొన్ని పొరపాటులని విమర్శకులచే తిరస్కరింపబడినవి. [1] కాని అవికూడ ప్రమాదాభాసములే.

1. ప. బాలస. పీఠిక 12 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



లక్ష్మీనృసింహ కవి వ్రాసిన ఆంధ్రకౌముదియొక స్వతంత్ర వ్యాకరణమని స్థూలదృష్టికి దోచును. కాని అది ఆంధ్రశబ్ద చింతామణికి రూపాంతరమే. ఇట్లు ప్రథమ మునితత్త్వ దర్శనమున చింతామణికి చెందిన పలునూతన విషయములు దృగ్గోచరము లయినవి.

ద్వితీయముని యథర్వణుడు. త్రిలిఙ్గశబ్దానుశాసనమును వ్రాసిన అథర్వణుడు వికృతి వివేక కర్తయగు నథర్వణుడు భిన్నులు. ఈ రెండు గ్రంథములందు విషయము, విధానము భిన్నములు. ఈ గ్రంథ కర్తల స్వభావములును భిన్నములే. అందు పేర్కొనబడిన వైయాకరణులిందు, ఇందు పేర్కొనబడిన వారందు కానరారు. గ్రంథ విషయమును బట్టి త్రిలింగ శబ్దానుశాసనమతి ప్రాచీనమనియు, వికృతి వివేక మప్పకవీయమునకు దరువాతిదనియు జెప్పవచ్చును,

ఈ వ్యాసమున గ్రహింపబడినవాడు వికృతి వివేక కారుడు. వికృతి వివేక మహోబలపతి రచించెనని కొందరు భావించిరి. కాని అది సరికాదు.[1] ఈ రెండు గ్రంథములను వ్రాసిన వారి స్వభావము లొకతీరుగా లేవు. అహోబలపతి శైలి వికృతి వివేక శైలి భిన్నములు. అతనికి నితనికి నభిప్రాయములలో వైరుధ్యము గలదు. అథర్వణుని మతము నహోబలపతిఖండించిన చోటుగూడ గలదు. కొన్ని వికృతి వివేక కారికల భావముల నహోబలపతి సరిగా గుర్తింపలేదు. కవిశిరోభూషణమునకు బూర్వమే కారికావళిపై నొకటీక వెలువడినది. దానిని పలుచోట్ల నహోబలపతి ఉదాహరించినాడు. కొన్నిచోట్ల టీకాకారుని అభిప్రాయముల నీతడు ఖండించినాడు గూడ. ఆ టీకలో నుదాహరణములు, సంగ్రహ వివరణము కలవు.

కావున కారికావళి నహోబలపతి వ్రాసెననుట !సత్యదూరము.

1. సం. ప్ర. వ్యాకరణములు, 436 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అథర్వణ కారికావళిలోని శేష అకార కారికలీయ థర్వణుడు తాళ్ళపాక తిరుమలయ్యకు, చిత్రకవి పెద్దనకు దరువాతి వాడని నిరూపించును. మండ లక్ష్మీనరసింహాచార్యుని ఆంధ్రకౌముదికి, అప్పకవీయమునకు గూడ శేషగ్రంథముగా కారికావళి వ్యవహరించినది. కావున నథర్వణు డప్పకవికి నహోబలపతికి నడిమివాడని చెప్పవలెను.

అథర్వణ కారికావళి కూటసృష్టియనియు, నందలి లక్షణము లన్నియు బూర్వుల లక్షణములకు ననువాదములే యనియు నారోపణములున్నవి. కాని కారికావళిలో పూర్వుల లక్షణములను గొంత యనువదించి సవరించుట, విసరించుట, సంక్షేపించుట, పూరించుట జరుగుచుండను. ఇట్టిదానిని కేవలానువాద గ్రంథముగా బరిగణించిన చో బాలప్రౌఢ వ్యాకరణములను గూడ ననువాద గ్రంథములన వలసి వచ్చును. అందును కొన్ని పూర్వుల లక్షణము లనువదింపబడినవి. కారికావళిలో 242 శ్లోకములున్నవి. ఇతర లక్షణముల కనువాదములుగా 79 శ్లోకములను జూపుచున్నారు. వారి మత ప్రకార మాలోచించినను 163 శ్లోకములు మిగిలియున్నవి. ఇవి త్రిలింగ శబ్దానుశాసన శ్లోకములకంటె, ఆంధ్రశబ్దచింతామణి శ్లోకములకంటె ఎక్కువయే. కావున కారికావళిని కేవలానువాద గ్రంథమనుట తగదు.

వాసుదేవ కవివృత్తివాక్యములు కొన్ని కారికావళి శ్లోకములకు మూలమని ఒకరనిరిగాని యది సరిగాదు.[1] వాసుదేవకవి అహోబలపతికి దరువాతి వాడు. ఇతడు వాసిరెడ్డి రామలింగ ప్రభువు ప్రేరణచే (క్రీ. శ. 1758 ప్రాంతము) గంధవహమను నలంకార శాస్త్రమును రచించెను. ఇది భానుని రసమంజరి కనువాదము. వాసుదేవుడు ఆంధ్రశబ్ద చింతామణి కొకవృత్తిని వ్రాసెను. గంధవహములో తన రెండు గ్రంథములకు మూలగ్రంథములను వ్రాసిన భానుని, వాగను

1. సం. ప్రి. వ్యాకరణాలు 415 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



శాసనుని మాత్రము వాసుదేవకవి స్తుతించెను. కావున ఆంధ్రశబ్ద చింతామణికి వృత్తిని, గంధవహమును వ్రాసిన వాసుదేవకవి 1750 ప్రాంతము వాడని స్పష్టమగుచున్నది. అహోబలపతి 1700 ప్రాంతము వాడు. కావున కారికాభావమునే వాసుదేవకవి గ్రహించెనని చెప్పవలెను.

కారికావళి కొక ప్రణాళిక లేదనియు, దీనినొక గ్రంథముగా భావించి వ్యాఖ్యచేసిన ద్వితింత్రిణి సీతారామకవి అహోబలపతి వ్యాఖ్యాన భాగముల నెత్తివ్రాయుట తప్ప మరేమియు చేయలేక పోయెననియు నారోపణములున్నవి.

పూర్వలక్షణములలోని కొఱతలను బూరించు శేషగ్రంథము వికృతి వివేకము. తదనుగుణముగనే దాని రచన ఉండును. అది కవి జన సంజీవని వంటిది. సీతారామకవి అథర్వణ కారికావళికి గల పలు వ్యాఖ్యలను బరిశీలించి సోదాహరణముగా విస్తృత టీకను వ్రాసెను. అహోబలపతి ముఖ్య పదములను వివరించెనేగాని కారికల కన్నిటికి నర్థతాత్పర్యములను వ్రాయలేదు. అతని గ్రంథమాంధ్రశబ్ద చింతామణి వ్యాఖ్యగాని వికృతి వివేక వ్యాఖ్య కాదు. చింతామణిలో లేని విశేష లక్షణములను జేర్చి తన గ్రంథమునకు బరిపూర్ణత్వమును గలిగింపనెంచెనే గాని యతడు కారికావళిని సమగ్రముగా వ్యాఖ్యానింప బూనలేదు. అతడు చింతామణి ప్రణాళిక కనుగుణముగా కారికల క్రమములను గూడ మార్చెను. కావున కారికావళికి ప్రణాళిక లేదని గాని, దానికి వ్యాఖ్యాతగా సీతారామకవి చేసిన పని లేదనిగాని చెప్పుట ఆ గ్రంథకర్తల పట్ల అపచారమగును.

అథర్వణ కారికావళిని చింతామణికే శేష గ్రంథమని కొందరు భావించిరి. నిజమునకు కారికావళిలోని పెక్కు కారికలు చింతామణి సూత్రములతో నన్వయింపవు. ఆంధ్ర భాషాభూషణము మొదలు కొని అప్పకవీయము వరకు గల పలు లక్షణ గ్రంథముల లక్షణములకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కారికావళి శేషగ్రంథముగా వ్యవహరించినట్లు పలు నిదర్శనములు గలవు కావున దీనిని త్రిలింగ లక్షణ శేషమనవలెను గాని చింతామణీ శేషమనరాదు. కారికావళిలోని సారమునే అహోబలపతి గ్రహించెను. అతడు బాలసరస్వతీయాప్పకవీయములలో నుండు చింతామణి పాఠములను బరిశీలించి, తనకు నచ్చిన చింతామణి సూత్రములనే గ్రహించెను. కాని కవిశిరో భూషణమహత్త్వముచేత కారికావళి,దాని టీక మరుగున బడినవి. కారికావళి ప్రత్యేకతాస్థితి తొలగిపోయినది. కొందరు కవిశిరో భూషణములో నహోబలపతి వ్రాసిన శ్లోకములను, అతడుదాహరించిన యితరుల శ్లోకములను కారికలుగా భావింపజొచ్చిరి. అహోబలపతి కారికావళి శ్లోకముల వరుసను మార్చి చింతామణి సూత్రములతో నడుకుటకు యత్నించుటచే కారికావళి వ్యాఖ్య లేనిదే దుర్విగాహమైనది. కారికావళి శ్లోకములు కొన్ని యితర గ్రంథములందు గూడ దొరకుచుండుటచే కారికావళి గ్రంథకర్త ఉద్దేశించిన వరుసలో సమగ్రముగా లభింపలేదను విషయము వెల్లడియైనది. కారికావళి సమగ్ర పాఠమును పరిష్కరించి ప్రకటించుట కింకను బరిశ్రమింపవలసి యున్నది.

కారికావళి పరిశీలనముచే బలువిషయములు తెలిసినవి. ఉపవిభక్తులు నామవిభక్తికములు భిన్నములు. కలకంఠుడు గ్రామ్యము గాదు. కేలు నిత్యైకవచనము, ఇరులు నిత్య బహువచనమని ముద్దరాజు రామన చెప్పలేదు. మొదలగు విశేషములట్లు తెలిసినవే.

కవిశిరో భూషణమున 'జసి చాత్ర భవేదేని రిత్యాహమృదుభాషణః' అను కారిక కాన వచ్చుచున్నది. ఇచట లేఖక వశమున పొరపాటు పడినది. 'జసి చాత్ర భవే దేని రిత్యాహ మృదుభాషణః' అని యిచట పాఠముండి యుండును. ఇవి ద్వితీయముని తత్త్వదర్శనమున కనబడిన విశేషములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



తృతీయముని అహోబలపతి. ఇతని అసలు పేరు అహోబలపతి యని ఒకరు, ఓబయ్య అని మఱియొకరు, నరసయ్య యని వేఱొకరు ఊహించినారు. అట్టి పేరు సామాన్యముగా నెవరును బెట్టుకొనకుండుటచే వారట్లు భావించియుందురు. అహోబలపతి పేరదియే. అతడు పేరును సంస్కృతీకరించుకొనెనని గాని మార్చుకొనెననిగాని చెప్పుటకాధారములు లేవు.

కొన్ని సందర్భములలో నితడుద్ధతుడని తోచును. మఱికొన్ని చోట్ల నీతడు పరమ వినయము గలవాడనిపించును. కాని ఔద్ధత్యమును వినయమును నీతని సహజలక్షణములు గావు. సన్నివేశమును బట్టి యేర్పడినవే.

ఇతడు బాలసరస్వతీయము నప్పకవీయమును దేలికగా జూచెననియు, నితనికి దెలుగు కృతులన్న తేలిక భావమున్నదనియు నొకరూహించిరి.[1] బాలసరస్వతీయము వాడుక భాషలో వ్రాయబడినది. అప్పకవీయ మసమగ్రము. కావున తాను చింతామణికి విస్తృత వ్యాఖ్య వ్రాయవలసి వచ్చినదని యితడు చెప్పుకొనెను; గాని యితడు బాలసరస్వతీయమును గాని అప్పకవీయమును గాని నిందింపబూనలేదు. ఇతనికి తెలుగు కృతులన్న చాల మక్కువ. ఆంధ్రకవుల మహిమ నితడు నోరారగొనియాడినాడు.

చింతామణి తెలుగునకు వ్యాకరణము కదా! దానికి సంస్కృతములో వ్యాఖ్య వ్రాయుటచే నహోబలపతిపై విమర్శకుల కిట్టి యనుమానములు బయలుదేరినవి. ఆకాలమున సంస్కృత పండితులలో దెలుగుపైన, తెలుగు వ్యాకరణముపైన మక్కువను గల్గించుటకే అహోబలపతి దీనిని సంస్కృతములో వ్రాసినాడు.

కొందఱహోబలపతి సకలశాస్త్ర పండితుడని భావించిరి. కాని సకల శాస్త్రములనధ్యయనము చేసితినని అతడు చెప్పుకొనలేదు.

1. సం. ప్ర. వ్యాకరణములు ౭౬౬ పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఆతడు తన విద్యను దాచుకొనలేదు. సంస్కృతాంధ్రములను, షడ్విధ ప్రాకృతములను మేనమామయగు మాధవ సోమయాజి కడ చదివితి నని చెప్పుకొనినాడు. కవిశిరోభూషణమును వ్రాసిన తరువాత నితడు అభినవ సన్నయభట్టు బిరుదము నందినాడు. కాళిందీ కన్యా పరిణయ మును వ్రాసి కవి మహోపాధ్యాయుడైనాడు. ఇట్టివాడు షడ్దర్శనము లను చదివినచో దప్పక చెప్పికొని యుండును.

ఒక చోట నహోబలపతి ముద్దరాజు రామన మతమును ఖండించెను. అట్లు ఖండించుటకు రామన లక్షణము లోపయుతముగా నుండుటయే కారణము.

కవిశిరోభూషణము కవిశిరోభూషణము కావలయునని నిర్మింపబడినది. అది పండితుల ప్రశంసల నందుకొన్నది. అందలి వ్యాఖ్యా పద్ధతులు పండితాభిలషణీయములు. ఆ పద్ధతుల నీతడు బాల సరస్వతి నుండి అందుకొనినాడు. ఆ మార్గమునందే మరింత ప్రతిభాసంతముగా రచన సాగించి గురువును మించిన శిష్యుడైనాడు. అట్లని యాతడు బాలసరస్వతిని గ్రుడ్డిగా ననుసరింపలేదు. లోపములను బరిహరించుచు గుణములను విస్తరించుచు సాగినాడు. అతడు కారికాస్వీకరణములో నవలంబించిన పద్ధతియు నిట్టిదే. చింతామణి ప్రణాళికకు భిన్నములయిన కారికలను వదలినాడు. కారికావళీ సారమునే గ్రహించుచున్నానని స్పష్టము చేసినాడు.

ఇట్టి సార గ్రాహిత్వ మాయనకు స్వభావము కాబోలు. బాల సరస్వతీయు చింతామణి అప్పకవీయ చింతామణి యనువానిలో దనకు నచ్చినసూత్రములనే ఏరి తెచ్చుకొనినాడు. ఆ ఎంపికలో తఱచుగా బాల సరస్వతి పాఠములే అతనికి నచ్చినవి. కొన్నిచోట్ల అప్పకవీయ పాఠములే విశేషార్థ ద్యోతకములయినవి. అట్టివానినే అతడు స్వీకరించెను. అహోబలపతి కొన్నిచోట్ల పొరపడెనని యొకరు భావించిరి.[1] అతని

1. ఆం. వ్యా. సం. సర్వస్వము. 2 సం. 1285 పు.



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



రచనలో పొరపాటులు లేవనలేము. కాని వారు ప్రమాదములన్న వానిలో కొన్ని ప్రమాదాభాసములు మాత్రమే.

ఈ పరిశీలనమున గొన్ని కవిశిరోభూషణ విశేషములు గోచరించినవి. 'షష్ఠీ భవేద్ద్వితీయా తుల్యా తత్పురుషసంస్థితానామ్నామ్' అను సూత్రమునకు తత్పురుషము నందలి షష్ఠీవిభక్తి, ఇతర నామము లందున్న షష్ఠి, ద్వితీయవంటి వగునను నర్థము సహోబలపతి ఉద్దేశించెను. రాజుయొక్క + ది అనుచోట షష్ఠికి ద్వితీయాతుల్యత నీ సూత్రము చేతనే అతడు సాధించెను. బాలరన్ అను మహాతీ రూపము సహోబలపతి సాధించెను. మంచెళ్ళ వాసుదేవకవి గూడ ఈ రూపము నంగీకరించెను.

సంస్కృత వర్ణమాలలో ౡ వర్ణమును చదువు నలవాటు శతాబ్దుల తరబడి కలదు. దాని ననుసరించి తెలుగులోగూడ దీనికి లిపి ఏర్పడినది. చింతామణి సంస్కృతమునకు వర్ణము లేబది యని చెప్పినది. అందు ౡ వర్ణమును లెక్కింపనిచో ఆ సంఖ్య పూర్తియగుట లేదు. కాని భట్టోజీ దీక్షితులు సంస్కృత భాషలో ౡ కారయుక్త పదములు లేనందున ఆ వర్ణము నంగీకరింపలేదు. ఈ స్థితిలో సహోబలపతి ౠకార దీర్ఘముచే ౡకార దీర్ఘమును వర్ణాంతరముగా లెక్కించెను. ఇది తగదు. సంస్కృత వైయాకరణులు గ్రహింపకపోయినను సంస్కృత మన్త్రి శాస్త్రజ్ఞులు ౡ కారమును గ్రహించిరి. అదియే తెలుగునకు వచ్చినది. వర్ణమాల అన్ని శాస్త్రముల వారికి చెందినదగుటచే అందు ౡ కారము గ్రహింపబడుటలో దోసగు లేదు.

పందల సంవత్సరములుగా తాటాకులపై, కాగితములపై ననేక లేఖకుల చేతులలోబడి మార్పులనందిన గ్రంథములలో సమగ్రముగా సందేహములను దీర్చుట, సత్యము నావిష్కరించుట కష్టసాధ్యమయిన పని. అయినను ఆమూల చూడముగా నా గ్రంథములను దర్శించినపుడు కనబడిన సత్యములను యథాశక్తిగా నావిష్కరించుట యైనది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



## అనుబంధము అ

### కేతన 'మల్లె' ను, నిషేధించెనా?

అహోబలపతి, కూచిమంచి తిమ్మకవి వంటి ప్రాచీనులు మల్లె లంజె గద్దె వంటి రూపములను కేతన నిషేధించినట్లు భావించిరి.[1] వారు "మల్లెయు లంజెయు గద్దెయు నొల్లెయు" అను కేతన ప్రయోగమున నీ పదముల కన్నిటికి జేర్చిన యువర్ణములను పాదపూరకములుగా భావించి యుందురు.[2] కాని మల్లెవంటి రూపములను కేతన నిషేధించినచో

తీవెల ప్రాకుల పేరులు
పూవులకున్ జేర్పు మొగలి పూవులు దరటన్
గ్రోవులు మల్లెలు జాజులు
దావిరవాదులని చెప్పదగు బెక్కులుగన్.[3]

అనుచోట 'మల్లెలు' అని ప్రయోగింపడుగదా! కావున నిచట మల్లెవంటి వానిని కేతన నిషేధింపలేదనిపించును.

కొందరు మల్లెయు ఇత్యాది కేతన పద్యమున 'ఒల్లెయు నను పగిది పలుకు లొప్పవు కృతులన్' అను పాఠము నంగీకరించి (ఒప్పు + అవున్) కేతన మల్లెవంటి వానిని సాధువు లనెనని చెప్పుచున్నారు.[4] 'ఒప్పవు కృతులన్' అనుచోట నడుమ అకసున్న లేఖక ప్రమాదముచే తొలగిపోయి యుండునని వారి యుద్దేశ్యము.

1. సర్వలక్షణ సార సంగ్రహము. 1-9, కవిశిరో. అజంత. 81 సూ. వ్యాఖ్య. ఆం. ర. సం. ముద్రణము (1965), 412 పు.
2. ఆం. భా. భూ. 177 ప.
3. ఆం. భా. భూ. 188 ప.
4. డా. వల్లమూడి గోపాలకృష్ణయ్యగారు ఆం. భా. భూ. పీఠిక, కళాకృష్ణుల కావ్యమాల 111 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అహోబలపతి 'ఒప్పవు కృతులన్' అను పాఠమునే యుదాహరించెను. [1] తిమ్మకవి.

"మల్లెయు లంజెయు గద్దెయు
నొల్లెయునను పగిది వలుకు లొప్పవటంచన్
బొల్లెను మ్రానయు కేతన
తెల్లంబుగ నవియు గలవు త్రిపురారాతీ" [2]

అని వ్రాసినాడు. ఒప్పవున్ + అటంచున్ అనుచోట ఇకారాదులకుదప్ప ద్రుత ప్రకృతికంబులకు సంధిలేదు. [3] అను చిన్నయ సూరి లక్షణము చేత, 'నస్యాత్తద్ధర్మేతః' అను చింతామణి లక్షణముచేత గూడ సంధి నిషేధింప బడెను. [4] కావున తిమ్మకవి గూడ 'ఒప్పవు కృతులన్' అను పాఠమునే చూచెననవలెను. 'ఒప్పవున్ + కృతులన్' అను పాఠమున్నచో బహుగ్రంథ పరిశోధకులయిన వీరి కంటబడకుండునా ? కంటబడినచో నన్యాయముగా కేతన నాడి పోసి కొందురా ? కేతన పై పద్యమునకు సమీపముననే

అటఁబోయెడి నిట వచ్చెడి
నెటకరిగెడి ననుట యుచిత మిటువలెఁగాదే
యటనాడెడి నిట బాడెడి
నెట గూర్చున్నాఁడనంగ నెసగవు కృతులన్.

అని వేఱొక పద్యమున వ్రాసెను. [5] ఇచటగూడ పద్యమున నొక సగముచే సాధు రూపములను, మరియొక సగముచే అసాధు

1. కవిశిరో. అజంత. 81 సూ. వ్యాఖ్య.
2. సర్వలక్షణసార సంగ్రహము 1 ప.
3. బాలవ్యా. సంధి. 9 సూ.
4. కవిశిరో. సంధి. 6 సూ.
5. ఆం. భా. భూ. 185 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



రూపములను జెప్పినాడు. అసాధు రూపములని చెప్పునపుడిటగూడ "ఎసగవు కృతుల్" అని వ్రాయుట గమనింపదగినది. దీనిఁబట్టి చూచినచో 'ఒప్పవు కృతుల్' అనియే కేతన వ్రాసెననిపించు చున్నది.

కాగా కేతన 'మల్లెయు' వంటి భ్రాంతి జన్యరూపములనే నిషే ధించెననుట సముచితము.

## అనుబంధము ఆ

## ద్రుతము పూర్వాచ్చు నంటియుండుట సంశ్లేషమగునా?

ఒకరు ద్రుతము పూర్వాచ్చు నంటియుండుట సంశ్లేషమనియు, పరాచ్చున కంగమై పలుకబడుట స్వాత్వమనియు జెప్పిరి.[1] దీనికివారు చూపిన ప్రమాణములలో

పద్యభేదావసానేషు శ్లిష్టతాఽనస్య కథ్యతే

(పద్యభేదముల అంతములందు నకారమునకు శ్లిష్టత్వము చెప్ప బడుచున్నది.) అను నథర్వణ కారిక యొకటి. పద్యాంతమున శ్లిష్టత్వము కలుగునను మాటకు ద్రుతము పూర్వాచ్చునత్తి యుండు టయే సంశ్లేషమను నర్థము వచ్చుచున్నదని వారు తెల్పిరి.[2]

'లుక్సంశ్లేషౌనాచి' (అచ్చుపరమగునపుడు లుక్సంశ్లేషములు లేవు) అని చింతామణి చెప్పుచున్నది.

'స్వరాంతరే వ్యంజనాన్యుత్తరస్య'(ఋక్ ప్రాతిశాఖ్య 1 పట లము) (దీనికి పార్షద వ్యాఖ్య) యాని వ్యంజనాని స్వరయోర్మధ్య గతాని తాని ఉత్తరస్యైవాఙ్గం భవన్తి నపూర్వస్య. (ఏ వ్యంజ నములు స్వరములకు నడుమ నున్నవో అవి తరువాత నున్న స్వరము

1. ఆం. చిం. వి. పరిశోధనము 208 పు.
2. అందే 210 పు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



లకే అంగము లగును గాని పూర్వమందున్న అచ్చున కంగములు గావు) అని ప్రాతిశాఖ్య చెప్పినది.

'ఇచట ప్రాతిశాఖ్య చెప్పిన విషయమునే చింతామణికర్త చెప్పియుండును. ప్రాతిశాఖ్య అచ్చుపరమగునపుడు పరస్వరాంగత్వ మును విధింపగా చింతామణి సంశ్లేషమును నిషేధించినది. అనగా చింతామణి పూర్వ స్వరాంగముగా నుండుటను నిషేధించు చున్న దన్న మాట. కాన చింతామణి మతమున ద్రుతము పూర్వ స్వరాంగముగా నుండుట సంశ్లేషమగు'నని వారు సూచించిరి.[1]

సంయోగము సంయుక్తము అను పదములు సంపూర్వకమయిన యుజిర్ ధాతువు నుండి యేర్పడినవి. వీనికి యోగము, కలయిక అర్థములు.[2] సంపూర్వకమయిన శ్లిష ధాతువు నుండి సంశ్లేష పదమేర్పడినది. దీనికి కూడిక అర్థము.[3] ఇవన్నియు నొకరీతి యర్థమునే చెప్పుచున్నట్లు తోచును. ఇవి అచ్చులతో వ్యవధానము లేని హల్లులను దెలుపును.[4] దీనియందు లెస్సగా వర్ణములు (హల్లులు) కలియును కాన సంయోగమని వ్యుత్పత్తి.[5] కావున హల్లుల కలయికనే సంశ్లేషమన దగును కాని అచ్చును హల్లు అంటి యుండుట సంశ్లేష మనిపించుకొనదు.

అథర్వణుడు 'పద్యభేదాన సానేషు శ్లిష్టాతానస్య కథ్యతే' అను కారిక యందు ప్రయోగించినది శ్లిష్టత. ద్రుతము పూర్వాచ్చునంటి

1. అందే 213 పు.
2. శబ్దార్థ కల్పతరువు 1213 పు.
3. సిద్ధాంతకౌముది 1575 ధాతువు.
4. అందే. సంజ్ఞ. 30 సూ.
5. 'సంయుజ్యన్తే వర్ణా అత్రేతి సంయోగః' అందే తత్త్వబోధిని వ్యాఖ్య.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



యుండుట కూడ శ్లిష్టత కావచ్చును. కాని సంశ్లేషము కానేరదు. కాన ఈ శ్లిష్టత సంశ్లేష నిరూపకమని చెప్పనక్కరలేదు.

ఇక ఋక్ప్రాతి శాఖ్యలో అచ్చుపరమగునపుడు వ్యంజనము పరస్వరమునకే అంగమగునను విషయము. ఇచట ఋక్ప్రాతిశాఖ్యకు 'లుక్సంశేషో నాచి' అను చింతామణి సూత్రమునకు సంబంధము చెప్పనక్కరలేదు. ప్రాతిశాఖ్య యందలి విషయమునే చింతామణి చెప్ప దలచినచో అందున్నట్లే ఇందును నుండవలెను. ప్రాతిశాఖ్యమున 'స్వరాంతరే వ్యంజనా న్యుత్తరస్య' అని విధిరూపముగా నున్నది. చింతామణి 'లుక్సంశ్లేషోనాచి' అని నిషేధరూపముగా నున్నది. కావున నీరెండు గ్రంథములందలి విషయము నొకటే యనుకొనవలసిన అవసరము లేదు.

ఈ సందర్భమున ఋక్ప్రాతి శాఖ్యయందలి 'సంయోగాదిర్వా' (ఋ. ప్రా. 1 పటలము) (పార్షద వ్యాఖ్య) సంయోగాది భూతో వర్ణః స్వరాన్తరే వర్తమానః పూర్వస్యవా స్వరస్యాంగం భవతి పరస్యవా ......" (సంయోగమున కాదిగా నున్న వర్ణము స్వరాంతరమున నున్నపుడు పూర్వ స్వరమునకు గాని పరస్వరమునకు గాని అంగమగును) అను సూత్రమునుదాహరించిరి. [1]

ఇట్లు ద్రుతము పూర్వ స్వరాంగముగా నుండుటను సంశ్లేషమనియు పరస్వరాంగముగా నుండుటను స్వత్వమనియు చింతామణి చెప్పినదని వీరియభిప్రాయము.

చింతామణి 'అలుకిచ సంశ్లేషస్స్యాత్' (ద్రుతమునకు సరళ స్థిరములు పరమగునపుడు దానికి లోపము రానిచో సంశ్లేషమగును.) అని సంశ్లేషమును విధించినది. [2]

1. ఆం. చిం. వి. పరిశోధనము 203 పు.
2. కవిశిరో. సంధి. 26 సూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కాని ప్రాతిశాఖ్య అంతస్థవర్ణము పరముగానున్న అంతస్థేతర హల్లు పూర్వ స్వరాంగము కాదని నిషేధించినది.[1] దీని ప్రకారము కాంచెన్ + రాముని అనుచోట నకారము పూర్వ స్వరాంగము కాకూడదన్నమాట.

అట్లే ఊష్మవర్ణము పరముగానున్న స్పర్శ వర్ణము పూర్వ స్వరాంగము కాదని తెల్పినది.[2] కాంచెన్ + సీతను అనుచోట దీని ప్రకారము నకారము పూర్వ స్వరాంగము కాకూడదన్నమాట. ఇట్టి స్థలములలో చింతామణి సంశ్లేషమును విధించినది గదా! కావున ప్రాతిశాఖ్య చెప్పిన పూర్వ స్వరాఙ్గోచ్చారణమునకు చింతామణి చెప్పిన సంశ్లేషమునకు సంబంధమును జెప్పుటకు వీలులేదు.

ఇచట పూర్వ స్వరాంగమగుట అనగా ద్రుతమునకు, తరువాత నున్న పరుషాదులకు నడుమ కాలవ్యవధానముండునని యర్థము కాదు. అట్లు కాలవ్యవధానమును బాటించుట అనుభవ విరుద్ధము. వ్యంజనము పూర్వ స్వరాంగముగా బలుకవలసినచోట వ్యాఖ్యాత గార్గ్య గోపాల యజ్వ 'ఉచ్ఛుష్మః' అను పదము నుదాహరణముగా నిచ్చెను.[3] వేదమున దీనిని 'ఉచ్ ఛుష్మః' అని చకార ఛ కారములకు నడుమ విరామముతో ఉచ్చరించుట లేదు. లోకమునందును తోచెన్ + నాతి అనుచోట నకారములకు రెండింటికి నడుమ విరామము నుంచుటలేదు.

1. 'నాంతస్థాపరమసవర్ణమ్' అంతస్థా పరం తస్యా అంతస్థాయా అసవర్ణం వ్యంజనం నపూర్వస్య స్వరంభజతే,' వైదికాభరణమ్. తై. ప్రాతిశాఖ్య వ్యాఖ్య 21 అ. 7 సూ.
2. 'స్పర్శశ్చోష్మ పర ఊష్మా చేత్పరస్య' ఊష్మపరః స్పర్శశ్చ పూర్వస్య స్వరంనభజతే,స చేత్ప రస్యాఙ్గం భవతి. వైదికాభరణమ్ తై. ప్రాతిశాఖ్య 21 అ. 9 సూ. వ్యాఖ్య
3. వైదికాభరణమ్ తై. ప్రాతిశాఖ్యవ్యాఖ్య 21 అ. 4 సూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఈ సంయుక్తాక్షరమున ఆది హల్లుయొక్క ఊత పూర్వస్వర ముపై నధికముగా బడుచున్నదను భావముతో నీ విధి యేర్పడి యుండును. కావున చింతామణి చెప్పిన సంశ్లేషమునకు ప్రాతిశాఖ్య చెప్పిన పూర్వ స్వరాంగత్వమునకు సంబంధము లేదు. ద్రుతము పూర్వ స్వరాఙ్గముగా బలుకబడుట సంశ్లేషమను వాదము యుక్తముగా దోపదు.

## అనుబంధము - ౩

ఒకరు ఆంధ్రశబ్ద చింతామణి ఆంధ్రభాషా భూషణమున కను వాదమని చెప్పిరి. [1] కాని చింతామణి స్పృశింపని లక్షణము లాంధ్ర భాషా భూషణములో పెక్కు కలవు. కేతన చెప్పిన కొన్నిటిని చింతా మణి స్పృశించినను, అందు విశేషములను జేర్చి, అందలి విషయము లను దన ప్రణాళిక కనుగుణముగా మార్చి గ్రహించెను. [2]

| | |
|---|---|
| ఆంధ్ర భాషా భూషణములోని మొత్తము పద్యములు | 193 |
| చింతామణి గ్రహింపని కేతన పద్యాలు | 63 |
| మిగిలిన ఆంధ్రభాషా భూషణ పద్యాలు. | 130 |

వీనిలో సుమారుగా సగము లక్షణములు సగము లక్ష్యములు గను నున్నవి. చింతామణి లక్ష్యములను జెప్పలేదు. చింతామణి ఆంధ్ర భాషా భూషణము ననువదించెనను వారే 63 పద్యములను చింతామణి వదలుటకు హేతువును జూపవలెను. తాను పూరణాదికము జేయ దలచిన ఆంధ్ర భాషా భూషణ లక్షణములనే చింతామణి గ్రహించె ననియు, ఆ అవసరము లేనందున ఈ 63 టిని వీడెనని చెప్పుట యుక్తము.

1. సం. ప్ర. వ్యాకరణాలు 270 పు.
2. 'చింతామణి యనువాద గ్రంథమా' అను వ్యాసము చూ.

(45)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



చింతామణిలో లేని ఆంధ్రభాషా భూషణ పద్యములివి.

16, 17, 18, 22, 23, 30, 33, 44, 46, 52, 59, 67, 80, 99, 100, 114, 123, 124, 125, 126, 127, 129, 130, 131, 132, 135, 162, 163, 164, 165, 166, 167, 170, 171, 172, 174, 175, 178, 179, 180, 181, 182, 183, 184, 185, 188 (= 46)

ఆంధ్రభాషా భూషణమున క్రియలను గూర్చి 25 పద్యము లున్నవి. (139 నుండి 161 వరకు) అందు 141, 142, 147, 148, 152, 153, 154, 155, అను ఎనిమిది పద్యములు చింతామణితో సంబంధము గల లక్షణమును జెప్పుచున్నవి. తక్కిన 17 కి చింతామణి సంబంధమును జెప్పనక్కరలేదు. కావున 46 + 17 = 63 పద్యములు చింతామణికి సంబంధించని వన్నమాట. విషయ మీతీరుగా నుండుటచే ఆంధ్రభాషా భూషణమునకు జింతామణి కేవలానువాదమని చెప్పుట సత్యదూరము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

# ఉపయుక్త గ్రంథాలు


అథర్వణుడు : త్రిలింగ శబ్దాను శాసనము మద్రాసు : ప్రాచ్యలిఖిత భాండాగారము, D/1245

అనంతుడు : అనంతుని ఛందము మద్రాసు : వావిళ్ళ ప్రెస్, 1968.

అనుభూతి స్వరూపాచార్యులు : సారస్వత వ్యాకరణము ముంబ ఈ : క్షేమరాజ్ శ్రీకృష్ణదాస్, 1978.

అప్పయ్య దీక్షితులు : సిద్ధాంతలేశ సంగ్రహము మైసూరు : ధర్మాధికారి చక్రవర్త్యయ్యంగారు, 1904.

అమరుడు : అమర కోశము సంస్కృతాంధ్ర వ్యాఖ్యా సహితము, చెన్నపురి : వావిళ్ళ ప్రెస్.

అరుణాచలశాస్త్రి, ఆకెళ్ళ : కవిశిరోభూషణ వివృతి విజయనగరం : 1972.

ఆరుద్ర : సమగ్రాంధ్ర సాహిత్యము మచిలీపట్టణము : ఎమ్. శేషాచలం, 1965, 1968.

ఎఱ్ఱాప్రెగడ : నృసింహ పురాణము చెన్నపురి : వావిళ్ళ ప్రతి, 1968

కృష్ణమూర్తి, తురగా : రెడ్డియుగమున ఆంధ్ర గీర్వాణ సాహిత్య వికాసం పిట్టల వేమవరం : 1962.

కృష్ణమూర్తి, భద్రిరాజు : తెలుగు భాషాచరిత్ర హైదరాబాదు : ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, 1974.

కృష్ణాచార్యులు, గరణి వైయాకరణ : శబ్దరత్నావళి పూర్వ ముద్రణము, మద్రాసు : 1978.

కేతన : ఆంధ్ర భాషా భూషణము పొన్నూరు : కళాకృష్ణుల కావ్యమాల, 1958.


CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కేదారః : వృత్తరత్నాకరః చెన్నపట్టణము : వావిళ్ళ, 1898.

గణపతిశాస్త్రి, చర్ల : సాహిత్య సౌందర్య దర్శనము హైదరాబాదు : లలితా ప్రెస్, 1972.

గార్గ్య గోపాలయజ్వ : వైదికాభరణమ్ తై. ప్రాతిశాఖ్యవ్యాఖ్య. మైసూరు : గోమఠం శ్రీనివాస జోస్యర్, 1931

చినసీతారామస్వామిశాస్త్రి, ఆంధ్ర శబ్ద చింతామణి విషయపరి వర్షుల : శోధనము కాకినాడ : 'కాకినాడముద్రా క్షరశాల, రెండవ కూర్పు 1937.

" ఆంధ్రవ్యాకరణ సంహితా సర్వస్వము 2 సంపుటములు వాల్తేరు : ఆంధ్రవిశ్వకళాపరిషత్తు. 1952.

" వైయాకరణపారిజాతము, వాల్తేరు : ఆంధ్రవిశ్వకళా పరిషత్తు 1957.

" అథర్వణ కారికావళి 3వ కూర్పు, 'అథర్వణ కారికావళీ విమర్శనము', చెన్నపురి : వావిళ్ళ ముద్రణము 1967.

చిన్నయసూరి, పరవస్తు : సంస్కృత సూత్రాంధ్ర వ్యాకరణమ్

" సూత్రాంధ్ర వ్యాకరణములు. కాకినాడ : ఆంధ్రసాహిత్య పరిషత్ ముద్రణము, 1931.

" 'పద్యాంధ్ర వ్యాకరణము' సూత్రాంధ్ర వ్యాకరణములు కాకినాడ : ఆం. సా. ప. ముద్రణము, 1931.

" బాలవ్యాకరణము (దూసివారి టీకాప్రతి) చెన్నపురి : వావిళ్ళ, 1937.

" బాలవ్యాకరణము చెన్నపురి : వావిళ్ళ ముద్రణము, 1937.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



చిన్నయసూరి, పరవస్తు : బాలవ్యాకరణము తెనాలి: ది ఓరియంట్ పబ్లిషింగ్ కంపెనీ, 1940.

" బాలవ్యాకరణము (బులుసువారిటీకతో కూడినది) చెన్నపురి : వావిళ్ళ,

చార్లిస్ ఫిలిప్ బ్రౌన్ : నిఘంటు ఇంగ్లీషు - తెలుగు రెండవకూర్పు న్యూఢిల్లి : ఏషియన్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్, 1984.

జోగి సోమయాజి, గంటి : ఆంధ్రభాషా వికాసము మచిలీపట్నం : త్రివేణి పబ్లిషర్సు. 1971.

తాతంభట్టు, వెల్లంకి : కవిచింతామణి హైదరాబాదు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయము, 1982.

తిక్కన : ఆంధ్ర మహాభారతము మద్రాసు : వావిళ్ళ, 1968.

తిమ్మకవి, కూచిమంచి : సర్వలక్షణసార సంగ్రహము ఏలూరు : మంజువాణీ ప్రెస్, 1927.

తిమ్మన, లింగమగుంట : సులక్షణసారము చెన్నపురి : వావిళ్ళ,1950.

తిరుమలయ్య, తాళ్ళపాక : రేఫఱకారనిర్ణయము కాకినాడ : ఆంధ్ర సాహిత్యపరిషత్ పత్రిక, కలువలపల్లి సత్యానందంగారి గ్రంథాలయము, ఏలూరు 147 సం.

త్రివిక్రముడు : ప్రాకృతశబ్దానుశాసనము పోడూరు : రామచంద్ర గ్రంథాలయములోనిది.

దండి : కావ్యాదర్శ హైదరాబాదు : ఆం. ప్ర. సా. అకాడమి, 1981.

దొరసామిశర్మ, రావూరి : భావప్రకాశిక అప్పకవీయ వ్యాఖ్య, మద్రాసు : త్రివేణి పబ్లిషర్స్, 1970.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



నన్నయభట్టు : శ్రీ మదాంధ్ర మహాభారతము మద్రాసు : వేమూరి వేంకటకృష్ణశెట్టి అండ్ సన్స్, 1915.

" సటీకాంధ్ర శబ్ద చింతామణి చెన్నపురి : వావిళ్ళ ముద్రణము, 1968.

నరసరాజు, కిమ్మూరి : కవిజనాంజనము మద్రాసు : ప్రాచ్యలిఖిత గ్రంథాలయము, నెం. 322.

నవకిశోరకరశాస్త్రి : కిశోరకేళి అభిజ్ఞానశాకుంతల వ్యాఖ్య; వారాణసీ : చౌఖామ్బా సాంస్కృిట్ సీరీస్, 1964.

నాగేశభట్టు : పరిభాషేన్దు శేఖరః కలకత్తా : జీవానన్ద విద్యాసాగర భట్టాచార్య 1892.

నాగేశభట్టు : బృహచ్ఛబ్దేందుశేఖరః వారణాసి : సరస్వతీభవన గ్రంథమాల, 1969.

నారాయణరావు, చిలుకూరి ; ఆంధ్రభాషా చరిత్రము వాల్తేరు : ఆంధ్ర విశ్వకళా పరిషత్, 1937.

పతంజలి : వ్యాకరణమహాభాష్యమ్ కాశీ ; నారాయణశాస్త్రి, 1943.

పతంజలి ; వ్యాకరణమహాభాష్యమ్ కాశీ : శ్రీ రాజరాజేశ్వరీ ప్రెస్, 1943.

పున్నారావు, ఆకురాతి : సంస్కృతంలోని ప్రసిద్ధాంధ్ర వ్యాకరణాలు గుంటూరు : పద్మా ప్రచురణలు, 1982.

పురుషోత్తం, బొడ్డుపల్లి : తెనుగు వ్యాకరణవికాసము గుంటూరు : శ్రీ గిరిజా ప్రచురణలు, 1969.

పురుషోత్తమకవి, నాదెళ్ళ : పురుషోత్తమకవీయము మచిలీపట్టణము : 1918.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



పెద్దన, చిత్రకవి : లక్షణసార సంగ్రహము కాకినాడ : ఆం. సా. ప. ముద్రణము, 1938.

పెద్దన, విన్నకోట : కావ్యాలంకారచూడామణి మదరాసు : వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్. 1936.

ప్రభాకరశాస్త్రి, వేటూరి : ఉత్తరహరివంశముపీఠిక చెన్నపురి : వావిళ్ళ, 1967.

బాలకృష్ణ అనంతపద్మనాభశాస్త్రి, : ఆంధ్రవ్యాకరణవివేకము అనంతపురం : 1985 వారణాసి.

బాలసరస్వతి, ఎలకూచి : ఆంధ్రశబ్దచింతామణిటీక (బాలసరస్వతీయము) కాకినాడ : ఆంధ్రసాహిత్యపరిషత్తు, 1932.

భట్టోజి దీక్షితులు : సిద్ధాంతకౌముది షష్ఠావృత్తి ముంబయి: పాండురంగ జావజీ శ్రేష్ఠి,

భర్తృహరి : 'సుభాషితత్రిశతి' భర్తృహరిసుభాషితము భీమవరము : కన్యకాపరమేశ్వరీ బుక్ డిపో, 1929.

భర్తృహరి : వాక్యపదీయము హైదరాబాదు : తెలుగు అకాడమి, 1980.

మమ్మటుడు : కావ్యప్రకాశము మద్రాసు : వావిళ్ళ, 1891.

రంగాచార్యులు, చెలమచర్ల : ఆంధ్ర శబ్ద రత్నాకరము విజయవాడ : వెంకట్రామా అండ్ కో, 1 సం. 1982, 2 సం. 1968, 3 సం. 1980.

రాజేశ్వరశర్మ, అమరేశం : ఆంధ్ర వ్యాకరణవికాసము కామారెడ్డి : ప్రాచ్యవిద్యా పరిషత్తు, 1973 (1 సం.) 1977 (2సం.)

రాధాకృష్ణ, బూదరాజు : 'ప్రాచీనాంధ్రం; శాసనభాషాపరిణామం' తెలుగుభాషా చరిత్ర భద్రిరాజు కృష్ణమూర్తి, సం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



హైదరాబాదు : ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, 1974.

రామన, ముద్దరాజు : కవిజన సంజీవని చెన్నపురి : వావిళ్ళ, 1972.

రామబ్రహ్మం, బేతవోలు : తెలుగు వ్యాకరణాలపై సంస్కృత ప్రాకృత వ్యాకరణాల ప్రభావం నాగార్జుననగర్ : డా. బేతవోలు రామబ్రహ్మం, 1983.

రామమూర్తిశాస్త్రి, దూసి : గ్రాంథికాంధ్రకల్పకము బాలవ్యాకరణ టీక, చెన్నపురి : వావిళ్ళ, 1937.

రామయ్యపంతులు, జయంతి : సూర్యరాయాంధ్ర నిఘంటువు కాకినాడ : ఆంధ్రసాహిత్య పరిషత్, 1936.

,, ,, : 'అహోబలపతి' ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక కాకినాడ : సంపుటము 15, సంచిక 2.

రామరాజభూషణుడు : వసుచరిత్ర, రాజమండ్రి : కొండపల్లి వీరవెంకయ్య.

రామశాస్త్రి, పారనంది . ఉద్యోతిని ఆంధ్రశబ్ద చింతామణి టీక, మద్రాసు : శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు, 1923.

లక్ష్మణరావు, కె. వి. : ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము, మదరాసు : ఆంధ్రవిజ్ఞానసర్వస్వకార్యాలయము, 1925.

లక్ష్మీకాంతము, పింగళి : ఆంధ్రసాహిత్య చరిత్ర, విజయవాడ : కప్పగంతుల మురళీకృష్ణ, గంగాధరాపబ్లికేషన్స్, 1925.

లక్ష్మీనారాయణశాస్త్రి, శ్రీపాద : కవిశిరోభూషణ చంద్రిక పోడగట్లపల్లి, 1983.

లక్ష్మీనృసింహకవి, మండ : ఆంధ్ర కౌముది విశాఖ : ఆర్షా ప్రెస్, 1895.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వరరుచి : ప్రాకృత ప్రకాశము పర్వతీయ ఉదయరామ డవరవాల ప్రాస్తావిక ముతో కూడినది, విక్రమ సంవత్ 1977.

వామన జయాదిత్య : కాశికావృత్తి, వారణాసి : ప్రాచ్య భారతీ ప్రకాశన్, 1966.

వాల్మీకి : శ్రీమద్రామాయణము చెన్నపురి : వావిళ్ళ, 1925.

వాసుదేవకవి, మంచెళ్ళ : వైకృత చంద్రిక హైదరాబాదు : ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంటు ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్ లైబ్రరీ అండ్ రీసెర్చి ఇనిస్టిట్యూట్, 1975.

వాసుదేవకవి : గంధవహము నాదగ్గరనున్న ఈ ప్రతిలో ప్రచురణ వివరములు లేవు.

వాసుదేవ దీక్షితులు : బాలమనోరమ సిద్ధాంతకౌముదీ వ్యాఖ్య, వారణాసి : మోతీలాల్ బనారసీదాస్, 1961.

విశ్వనాథకవిరాజు : సాహిత్యదర్పణము వారణాసి : చౌఖాంబా సాంస్క్రిట్ సీరీస్, 1927.

విశ్వనాథపంచాననుడు : సిద్ధాన్తముక్తావళీ ముంబఈ : పాండురంగ జావజీ, 1933.

వీరేశలింగం, కందుకూరి : ఆంధ్రకవులచరిత్ర రాజమంద్రి : మనో రమా ముద్రాక్షరశాల, 1917.

వెంకటరమణకవి, పాత్తపి : లక్షణశిరోమణి హైదరాబాద్ : ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి, 1979.

వెంకటరమణశాస్త్రి, దువ్వూరి : రమణీయము బాలవ్యాకరణవ్యాఖ్య వాల్తేరు : ఆంధ్రవిశ్వకళాపరిషత్తు, 1967.



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వెంకటరావు, నిడుదవోలు : 'అనుబంధము' శబ్దరత్నాకరము చెన్న పట్టణము : దేశభాషా గ్రంథకరణసభ, 1969.

వెంకటశాస్త్రి, ముసునూరి : తెలుగునుడికడలి (ఉత్తర భాగము) రాజమండ్రి : 1982.

వెంకటార్యుడు, మామిడి : శబ్దార్థ కల్పతరువు మచిలీపట్టణము : శ్రీ వాసవీ గ్రంథప్రచురణ సమితి, 1961.

వేంకటకవి, గణపవరపు : ఆంధ్రకౌముది : కాకినాడ : ఆం. సా. ప. ముద్రణము, 1935.

వేంకటకవి, చేమకూర : విజయవిలాసము రాజమహేంద్రవరము : ఈశ్వరి బుక్ డిపో, 1939.

వేంకట నరసింహ భాష్యకారాచార్యులు, శ్రీభాష్యం : తత్త్వదర్శిని ఛందోదర్పణవ్యాఖ్య, కాకినాడ : శ్రీపతిప్రెస్, 1968.

వేంకట నరసింహభాష్యకారాచార్యులు, శ్రీభాష్యం : తత్త్వబోధిని ప్రౌఢవ్యాకరణవ్యాఖ్య విజయనగరము : శ్రీభాష్యం వేంకటనరసింహభాష్యకారాచార్యులు, 1970.

వేంకటనరసింహాచార్యులు, పంచాంగం
సూర్యనారాయణశాస్త్రి, చంద్రాభొట్ల } ఆంధ్రీకృత లఘు సిద్ధాంత కౌముది చెన్నపురి: వావిళ్ళ, 1932.

వేంకటనారాయణరావు, కె. : ఆంధ్రవాఙ్మయ చరిత్ర సంగ్రహము చెన్నపురి : వావిళ్ళ, 1967.

వ్యాసుడు : హరివంశః పూనా : శంకర నరహరి జోషి, 1857.

వ్యాసుడు : శ్రీమద్భాగవతము మద్రాసు : వావిళ్ళ, 1927.

వ్యాసుడు : శ్రీమహాభారతమ్ ప్రథమసంపుటము, చెన్నపురి: వావిళ్ళ, 1929.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri




శంకరాచార్యులు : ఉపనిషద్భాష్యము పూనే : అష్టేకర్ కంపెనీ, 1918.

శివనారయ్య, నల్లపాటి : తెలుగు సాహిత్యకోశము హైదరాబాదు : తెలుగుఅకాడమి, 1980,

శివశంకరస్వామి, తల్లావజ్ఝల ; 'శాకటాయనాదులవాద ప్రతివాదములు' శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు సమ్మాన సాహిత్య సంచిక విశాఖపట్నం : డా. లకంసాని చక్రధరరావు, 1978.

శేషయ్య, చాగంటి : ఆంధ్రకవి తరంగిణి కపిలేశ్వరపురము: హిందూ ధర్మశాస్త్రగ్రంథనిలయము, 1969.

శ్రీకృష్ణదేవరాయలు : ఆముక్తమాల్యద మద్రాసు : వావిళ్ళ,1969.

శ్రీనాథుడు : శృంగారనైషధము రాజమండ్రి : దాసరి వీరభద్రుడు అండ్ బ్రదర్స్.

శ్రీరామమూర్తి, కొర్లపాటి : 'అపరనన్నయభట్టు- లక్షణసారము - ఆంధ్రశబ్దచింతామణి' భారతి మార్చి 1983.

సత్యనారాయణాచార్య, ఉత్పల : తెలుగువాచకము 9వ తరగతి హైదరాబాదు : ఆం. ప్ర. ప్రభుత్వప్రచురణ, 1983.

సర్వమంగళశాస్త్రి, నడిమింటి : 'సమాసకుసుమావళి' శబ్దమంజరీ హైదరాబాదు : శ్రీరామాబుక్ డిపో.

సీతారామాచార్యులు, బహుజనపల్లి : శబ్దరత్నాకరము చెన్నపట్టణము : దేశభాషాగ్రంథకరణ సభ, 1969.

సీతారామాచార్యులు, బహుజనపల్లి : ప్రౌఢవ్యాకరణము ద్వితీయ ముద్రణ, విజయనగరము: వేంకటనరసింహభాష్యకారాచార్యులు, 1970.


CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



సుబ్బారావు, వావిలికొలను : సులభవ్యాకరణము చెన్నపురి: బ్రిటీష్ మోడల్ ప్రెస్, 1927.

సూరకవి, అడిదము : కవిసంశయ విచ్ఛేదము మద్రాసు : వావిళ్ళ ప్రెస్, 1925.

సూరన, పింగళి : రాఘవపాండవీయము మద్రాసు : ఆర్. వెంకటేశ్వర అండ్ కో.

సూరన, పింగళి : కళాపూర్ణోదయము మద్రాసు : వావిళ్ళ, 1968.

సోమన, నాచన : ఉత్తరహరివంశము చెన్నపురి : వావిళ్ళ, 1977.

సోమయార్యుడు : త్రిభాష్యరత్నమ్ మైసూరు : గోమఠం శ్రీనివాస జోస్యర్ అండ్ సన్స్, 1931.

– ఉపయుక్తాంశ సంగ్రహము మైసూరు : ధర్మాధికారి చక్రవర్త్యయ్యంగారు, 1905.

– క్రియాపరిచ్ఛేద టీక (ఇది ఆంధ్ర శబ్దచింతామణి టీకయను పేరుతో నున్నది) మద్రాసు ప్రాచ్య లిఖిత భాండాగారము, డి. 1237 బౌండు.

భావనోపనిషత్, 27, 28 మంత్రములు, శ్రీవిద్యాసపర్యా పద్ధతి, మద్రాసు : శ్రీ యన్. సుబ్రహ్మణ్య అయ్యర్ సంకలితం, 1938.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

# సవరణములు

## ద్వితీయార్ధము

| పుట | పంక్తి | ఉన్నది | ఉండవలసినది |
|---|---|---|---|
| 1 | 1 | వికృత | వికృతి |
| 2 | 18 | లెను | వలెను |
| 11 | 9 | సంస్కృత | సంస్కృతసమాసము |
| 13 | 6 | తెలుగువ్యాకరణంబు | తెలుఁగున్ వ్యాకరణంబు |
| 15 | 6 | చ + ఇ + య | చను + ఇ + య |
| 17 | 13 | అథస్సంయోగా | అధస్సంయోగా |
| 18 | 17 | ంతోషపాటు | సంతోషపాటు |
| 20 | 12 | మఱియువాడు | ఇట్టివాడు |
| 20 | 21 | 184 | 168 |
| 26 | 12 | ప్రయోగించెచు | ప్రయోగించెను |
| 27 | 26 | 10శ్లో | 10 శ్లో. వ్యాఖ్య |
| 28 | 23 | 35 | 38 |
| 28 | 24 | 30 | 36 |
| 30 | 15 | శ్లో | శ్లో. |
| 34 | 24 | హృతఞ్చ | హృతఞ్చ అందే. |
| 37 | 16 | చెప్పన | చెప్పిన |
| 42 | 2 | గ్రామ్యమునకు | గ్రామ్యతకు |
| 42 | 13 | గ్రామ్యత | గ్రామ్యతను |
| 42 | 22 | నర్థాం | నర్థాంత |
| 50 | 23 | ఆం. సా. ప | ఆం. సా. అ. |
| 53 | 10 | వదన్తి | వదన్తి |

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



| పుట | పంక్తి | ఉన్నది | ఉండవలసినది |
|---|---|---|---|
| 55 | 25 | నిణయము | నిర్ణయము |
| 56 | 24 | రాం. పాం | రా. పాం. |
| 57 | 23 | 62 | 162 |
| 58 | 1 | వనము | వనంము |
| 58 | 14 | వనము | వనంము |
| 58 | 20 | పవర్ణము | వర్ణకము |
| 62 | 5 | యదేతియోరతద్వితడు | యదేతయో కేతద్వితడు |
| 62 | 22 | 353 | 357 |
| 63 | 17 | నివర్ణకం | వివర్ణకం |
| 64 | 22 | 383 | 382 |
| 67 | 1 | సమసమున | సమసనమున |
| 68 | 13 | నాలుగు | మూడు, నాలుగు |
| 68 | 22 | 28 | 25 |
| 70 | 17 | ఆర్వాచీన | అర్వాచీన |
| 70 | 23 | 162 | 102 |
| 77 | 5 | దళమున | దళముచే |
| 84 | 25 | 81 | 91 |
| 87 | 1 | నిల్లును | విల్లును |
| 89 | 25 | వ్యా. చూ. | కావ్యా. చూ. |
| 99 | 22 | ఆం.భా.భూ. 182 ప | — |
| 100 | 4 | మజ్జింత | ముజ్జింత |
| 103 | 23 | 125 | 126 |
| 105 | 6 | దెలియజెప్ప | దెలియఁజెప్ప |
| 106 | 24 | 445 | 446 |
| 112 | 23,24 | 428 | 112;117;426 |
| 113 | 25 | 31 | 11 |

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



| పుట | పంక్తి | ఉన్నది | ఉండవలసినది |
|---|---|---|---|
| 115 | 13 | 428 | 429 |
| 119 | 8 | నంగ్రహించ్ఛి | సంగ్రహించి |
| 129 | 20 | 1-47 | ౧-47 |
| 131 | 14 | స్థల | స్థలి |
| 131 | 16 | 120 | 130 |
| 132 | 3 | స్వత్యం | స్వత్వం |
| 133 | 15 | దగార | దశార |
| 139 | 14 | సుసేత్యేకే | సుసీత్యేకే |
| 139 | 24 | 20 | 25 |
| 140 | 15 | అవలంబిబడె | అవలంబింపబడె |
| 140 | 20 | 'ఇర్విద్దరో' సమాసః | ఇర్విద్దఓోఃసమాస. 15 |
| 145 | 23 | 113 | 133 |
| 148 | 19 | శజఝ | శజ్ఝ |
| 149 | 18 | విశేఖ్యా | విశేఖా |
| 154 | 21 | వినయ | విషయ |
| 155 | 4 | వెనుకటి | 'వెనుకటి |
| 155 | 6 | జనున్ | జనున్' |
| 156 | 5 | ఇతరప్రదర్శక | ఇతరమత ప్రదర్శక |
| 156 | 14 | పూర్వార్థ | పూర్వార్ధ |
| 157 | 17 | వర | పర |
| 157 | 20 | పూర | పూర్వ |
| 158 | 23 | నాంగ్ల | నాంధ్ర |
| 160 | 16 | నుదహరించిరి | నుదాహరించిరి |
| 161 | 17 | శ్లోకార్థములు | శ్లోకార్ధములు |
| 162 | 2 | చాలును | భాలును |
| 163 | 11 | బసి | బని |

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



| పుట | పంక్తి | ఉన్నది | ఉండవలసినది |
|---|---|---|---|
| 163 | 16 | వేయవచ్చు | జేయవచ్చు |
| 163 | 18 | ఉదాహరణ | ఉదాహరణము |
| 164 | 1 | వారి | వాడి |
| 164 | 5 | బాగు | భాగు |
| 164 | 4 | గాబోలు | కాని |
| 171 | 1 | విద్యుత్కవి | విద్వత్కవి |
| 172 | 23 | గుంఫితా | గుంభితా |
| 185 | 19 | సాంగత్యనైన | సాంగత్యనైప |
| 186 | 17 | నాప్యష్టకం | వాప్యష్టకం |
| 186 | 21 | అవృత్తుల | ఆవృత్తుల |
| 187 | 3 | ఇతడి | ఇతడీ |
| 187 | 10 | సయోగమున సాధు | సంయోగముచే సాధుత |
| 187 | 6 | సయోగముచే | సంయోగముచే |
| 188 | 5 | విపయమది | విషయమిది |
| 188 | 11 | పాదేయులయినవి | పాదేయములయినవి |
| 189 | 1 | నన | నప |
| 190 | 5 | లఘ్వ్యకాక్షర | లఘ్వేకాక్షర |
| 190 | 19 | దెలుపుచున్నది | దెలుపుచున్నవి |
| 191 | 3 | వదనేషు | నచనేషు |
| 192 | 16 | గూడి | గూడ |
| 197 | 6 | వర్ణాః | వర్ణాః |
| 199 | 4 | పఞ్చవర్గాదయో | పఞ్చనర్గాదయో |
| 200 | 23 | శార్ఙ్గాది | శార్ఙ్గాది |
| 201 | 4 | సహాకరించునది | సవరించునది |
| 201 | 10 | నర్గ | వర్గ |
| 201 | 18 | చున్నది | చున్నవి |

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



| పుట | పంక్తి | ఉన్నది | ఉండవలసినది |
|---|---|---|---|
| 203 | 7 | పీరి | పీఠి |
| 303 | 12 | కారికను | కారిక |
| 205 | 4 | డుజాన్స్యత్ | డజాన్స్యత్ |
| 205 | 3 | ల్పటి | ల్పటి |
| 206 | 6 | తిర్గజ్జడ | తిర్యగ్జడ |
| 206 | 14 | అని | అవి |
| 207 | 11 | పత్యయము | ప్రత్యయము |
| 208 | 3 | ఆని | అని |
| 208 | 10 | లభించునని | లభించెనని |
| 208 | 13 | ప్రథము | ప్రథమ |
| 208 | 15 | వర్గంబు | వర్ణంబు |
| 208 | 19 | సేరిన్ | సేరెన్ |
| 208 | 23,24 | 29, 28 | 27, 36 |
| 210 | 18 | నిధి | విధి |
| 211 | 20 | వికృతి వివేక మహాబల పండితరచితమా ? | ఆంతరంగిక ప్రమాణములు |
| 211 | 11 | నైపుణ్య | వైపుల్య |
| 211 | 21 | 483 | 453 |
| 214 | 22 | డుజ్ | డుజ్ |
| 217 | 3 | దాని | వాని |
| 226 | 13,20 | జౌపవిభక్తిక | ఔపవిభక్తిక |
| 227 | 8 |ముప విభక్తిః | ముపవిభక్తి |
| 228 | 22 | 70 | 76 |
| 231 | 13 | పద తో | పదముతో |
| 231 | 14 | కాకు చే | కాకుండుటచే |
| 232 | 26 | 43 | 45 |

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



| పుట | పంక్తి | ఉన్నది | ఉండవలసినది |
|---|---|---|---|
| 236 | 26 | 3 | 2 |
| 242 | 21 | నపరిత | నపరిమిత |
| 245 | 5 | వసి | వసి |
| 246 | 17 | అగు నమ | అగునను |
| 247 | 21 | 1496 | 1497 |
| 250 | 5 | వారదృష్టంతులు | వారదృష్టవంతులు |
| 251 | 13 | ప్రాసుకొని | ప్రాసికొని |
| 251 | 1 | నాతూల | వాతూల |
| 253 | 21 | 1 | 3 |
| 253 | 23 | 10 | 15 |
| 254 | 10 | 2 | 3 |
| 254 | 22 | 14 | 9 |
| 256 | 19 | 1[illegible] | 7 |
| 257 | 4 | [illegible] | యున్నది. 1 |
| 260 | 25 | 78 | 76 |
| 259 | 24 | 39 | 59 |
| 264 | 24 | 75 | 76 |
| 266 | 16 | 5 | 4 |
| 267 | 21 | 8 | 6 |
| 269 | 19 | పురాణ | పురాణ |
| 274 | 24 | 206 | 200 |
| 283 | 3 | దించుట | నిందించుట |
| 282 | 18 | పుతము | ప్లుతము |
| 291 | 6 | చు పర్ణము | దువర్ణ ము |
| 291 | 22 | 126 సూ. | 31 సూ. |
| 310 | 10 | కర్మ కరణయో | కర్తృకరణయో |

पुस्तकालय 07484 गुरुकुल कांगड़ी विश्वविद्यालय

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



| పుట | పంక్తి | ఉన్నది | ఉండవలసినది |
|---|---|---|---|
| 318 | 2 | అనున | అనునర్థ |
| 318 | 16 | యందారము | యందాధారము |
| 326 | 24 | వ్యజ్యత | వ్యజ్యతే |
| 328 | 2 | షషి | షష్ఠి |
| 328 | 22 | సూత్రము జే | సూత్రము చే |
| 331 | 12 | హోతృ ఇకారః | హోతృ + ఋకారః |
| 348 | 22 | 1 ప. | 1-9 ప. |
| 360 | 20 | 1925 | 1985 |

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

GURUKUL KANGRI LIBRARY
Accession
Class on
Cat on
Tag etc.
Checked
Any Other

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

# గ్రంథకర్త సంక్షిప్త పరిచయము

పేరు : డా. చిఱ్ఱావూరి శివరామకృష్ణశర్మ.

జనన స్థలం : అయిభీమవరం, పశ్చిమగోదావరి జిల్లా.

పుట్టిన తేది : 14-3-51.

తల్లిదండ్రులు : 'వ్యాకరణ వేదాంత విశారద, 'గీతా వ్యాఖ్యాతృ చక్రవర్తి' అనంతపద్మనాభశాస్త్రిగారు, శ్రీమతి సుబ్బలక్ష్మమ్మగారు.

దర్శకగురువులు : ఆచార్య బొడ్డుపల్లి పురుషోత్తం M.A. Ph.D. గారు

గురువులు : తండ్రిగారు, 'వేదాధ్యాపన తపస్వి' గుళ్ళపల్లి సీతా రామావధానులుగారు, 'వ్యాకరణాచార్య' జయంతి సూర్యనారాయణశాస్త్రిగారు, విజయనగరాస్థాన పండితులు 'అభినవ విద్యారణ్య' ఘండికోట సుబ్రహ్మణ్య శాస్త్రిగారు, వ్యాకరణ వేదాంతశాస్త్ర పండితులు పరిమి విశ్వనాథశాస్త్రిగారు, కొత్తపల్లి వెంకటకృష్ణ సిద్ధాంతిగారు మొదలగువారు.

07484

విద్య : శ్రీకృష్ణ యజుర్వేదము, అద్వైత వేదాంతశాస్త్రము, వ్యాకరణశాస్త్రము.

పట్టములు : భాషాప్రవీణ, M. A., (తెలుగు) P. O. L. (సంస్కృతము) Ph. D.

కృషి : శ్రీమద్రామాయణ, భారత, భాగవతములపై సహస్రాధిక ప్రసంగములు, అష్టావధాన నిర్మాణము, నేత్రావధానాది సాంకేతికావధానములను చేయుట, పలువురకు నేర్పుట, వివిధరచనలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar